మానవ ధర్మ చంద్రిక

MOHAN PUBLICATIONS

Mohanpublication.com

Granthanidhi.blogspot.in

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆరోగ్యాది అనేక విషయాలు తెలుసుకోండి... ఫేస్‌బుక్

FB@mohanpublications

మోహన్ పబ్లికేషన్స్

కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట,

రాజమహేంద్రవరం – 533 101.

Mohanpublications.com

MANAVA DHARMA CHANDRIKA

BY

TENMATAM VEMKATACHARYA PANDIT.

మానవధర్మచంద్రిక.

ఆయుర్వేదచికిత్సాసంగ్రహసహితము.

ఇది

ఆంధ్రతాత్పర్యముతోడ

తెన్మఠం వేంకటనరసింహాచార్యులచే

ముద్రింపించి ప్రచురింపఁబడియె.

Printed At the Vasuratnakara Press.

14 Vadamalaimaistry Street.

Madras.

1893

Registered Copy right

విషయసూచిక

ప్రథమాధ్యాయము.

శ్రీకృష్ణప్రార్థన ... ౧
లక్ష్మీప్రార్థన ... ,,
ధర్మనిరూపణము ... ౨
ఆచారప్రశంస ... ,,
సదాచారలక్షణము ... ౩
ధర్మశాస్త్రప్రశంస ... ౪
ధర్మానుష్ఠానఫలము ... ,,
సృష్టిక్రమము ... ౫
వర్ణవివరణము ... ౬
బ్రాహ్మణలక్షణము ... ,,
బ్రాహ్మణధర్మములు, వృత్తులు ,,
క్షత్రియధర్మములు ... ౭
వైశ్యధర్మములు ... ౮
శూద్రధర్మములు ... ౯
బ్రాహ్మణశ్రైష్ఠ్యము ... ౧౧

ద్వితీయాధ్యాయము.

(దినచర్య.)

ప్రాతస్స్మరణీయము ... ౧౩
నిద్రమేల్కాంచినపిమ్మట చూడదగిన వస్తువులు.
మలాదివిసర్జనగుణము ... ౧౪
మలాదినిరోధావగుణము ... ౧౫
శౌచాదికగుణము ... ,,
శౌచవిధి ... ,,
హస్తపాదప్రక్షాళనగుణము ... ౧౭
దంతధావనవిధి ... ,,
ప్రశస్తదంతకాష్ఠగుణము ,,
నిషిద్ధదంతకాష్ఠములు ... ౧౮
దంతధావనమంత్రము ... ,,
దంతకాష్ఠప్రమాణము ... ౧౯
నాలుకగీచికొనుట ... ,,
గండూషవిధి ... ౨౦
స్నానవిధి ... ,,
స్నానగుణము ... ౨౧
స్నాననిషేధము ... ౨౨
అభ్యంగవిధి ... ,,
అభ్యంగయోగ్యాయోగ్యకాలఫలము.
అభ్యంగగుణము ... ౨౩
వస్త్రధారణము ... ౨౩
ఊర్ధ్వపుండ్రధారణవిధి ... ౨౪
సంధ్యావందనము ... ౨౬
చతుర్విధేచ్ఛలు ... ,,
భోజనేచ్ఛావిఘాతజదోషములు ,,
విహారేచ్ఛా ... ౨౭
నిద్రా ,, ... ,,
వ్యాయామ ,, ... ,,
భోజనవిధి ... ,,
భోజనస్థానము ... ౨౮
భోజనకాలనిషిద్ధదృష్టి ,,
శుభదృష్టి ... ,,
దృష్టిదోషనివారణోపాయము ౨౯
భోజనపాత్రము ... ,,
భోజనపాత్రగుణము ... ,,
భోజనమునకుముందుభుజింపదగినవి ౩౦
చతుర్విధాన్నపరత్వభోజనము ౩౧
స్థలశుద్ధి ... ౩౨
అన్నాదిస్థాపనక్రమము ౩౩
భోజనసమయనియమము ,,
భోజనప్రమాణము ... ౩౫
జలప్రమాణము ... ,,
భుజించినపిదప క్షీరపానము ౩౬
ఆవుపాలగుణము ... ,,
గోజాతివర్ణక్షీరగుణము ,,
బఱ్ఱెపాలగుణము ... ౩౮
క్షీరపాననిషేధకాలము ,,
ద్రవ్యసంయుక్తక్షీరగుణము ,,
భోజనానంతరకృత్యము ... ౪౦

సుగంధలేపనము ...	౪౧
పుష్పధారణము ...	--
భూషణాదిధారణగుణము	౪౨
తాంబూలగుణము ...	--
శయనక్రమము ...	౪౫
వామపార్శ్వశయనము ...	--
పాదుకాదిగుణము ...	--
పాదసంవాహనగుణము	--
గాలిగుణము ...	--
పగటినిద్రకునిషేధము	౪౬
పగటినిద్రకు ఆజ్ఞ ...	--
భోజనానంతరనిద్రాగుణము	౪౭
అజీర్ణహరణోపాయము	--
భోజనానంతరవర్జ్యకార్యములు	--
దివాస్వాపమైథుననిషేధము	--
ఉష్ణీషధారణగుణము ...	౪౭
పాదరక్షాధారణగుణము	--
ఛత్రధారణగుణము ...	౪౮
దండధారణగుణము ...	,,
గజారోహణ ,, ...	౪౯
అశ్వారోహణ ,, ...	,,

తృతీయాధ్యాయము.

గృహస్థధర్మములు ...	౫౦
యుగచతుష్టయసుకరపురుషార్థహేతుధర్మనిరూపణము ...	౫౧
ఆధునికబ్రాహ్మణస్వరూపము	౫౨
కర్మచండాలలక్షణము	,,
అతిథినిరూపణము ...	౫౩
కర్మకృల్లక్షణము ...	,,
గృహస్థమహత్వకారకములు	,,
నవసుధలు ...	౫౪
నవైష్ణవ్యయములు ...	౫౫
నవకర్మములు ...	--
నవవికర్మములు ...	--
నవగోప్యములు ...	--
నవప్రకాశ్యములు ...	--
నవసఫలంబులు ...	౫౬
నవనిష్ఫలంబులు ...	[illegible]
అదేయములు ...	--
కృషియందువర్జనీయబలీవర్దనిరూపణము	౫౭
బలీవర్దస్నానానంతరకర్తవ్యవిధి	--
కర్షకపాపనిరూపణము	--
పాపనివృత్త్యుపాయము	౫౮
తైలక్షీరాదిశుద్ధి ...	--
సురీక్షురికాదిశుద్ధి ...	౫౯
వ్యభిచారస్త్రీశుద్ధి—నదీశుద్ధి	--
వాపీకూపాదిశుద్ధి ...	౬౦
గజదంతాదిశుద్ధి ...	--
పాషాణమృణ్మయపాత్రశుద్ధి	--
కేశాది ,, ...	--
సతూలశయ్యాది ,, ...	--
మార్జారమక్షికాదిస్పర్శమునందు	౬౧
భూమిస్పృష్టోదకమునందు	--
తాంబూలాది ,, ...	--
ముఖాదిగతభారాదిశుద్ధి	--

చతుర్థాధ్యాయము.

సామాన్యనీతి ...	౬౨

పంచమాధ్యాయము.

(రాత్రిచర్య)

సంధ్యాకాలవర్జనీయకృత్యములు	౬౭
వెన్నెలగుణము ...	౬౮
మంచు ...	--
చీకటి ...	--
రాత్రిభోజనవిధి ...	--
స్వాపవిధి ...	--
శయ్యాలక్షణము ...	౬౯
వ్యాయామవిధిగుణము ...	--
సంభోగాయోగ్యపురుషులు	౭౦
సంభోగయోగ్యపురుషులు	--
స్త్రీలక్షణము ...	౭౧
పద్మినీస్త్రీ ...	--
చిత్రిణీ ...	--

శంఖినీ -- ... --
హస్తినీ -- ... ౨౨
చిత్రిణ్యాదులకు సుఖతిథులు --
చంద్రకళానిరూపణము ... --
పద్మినీసుఖతిథులు ... --
చిత్రిణీ -- ... ౨౩
శంఖినీ -- ... --
హస్తినీ -- ... ౨౪
స్త్రీబాల్యాదివయఃప్రమాణము --
బాలాదితృప్తికరోపాయములు --
ప్రకృతిలక్షణము ... ౨౫
కఫ ప్రకృతి ,, ... --
పిత్త ప్రకృతి ,, ... --
వాత ప్రకృతి ,, ... --
దేవసత్వస్త్రీలక్షణము ... --
గంధర్వసత్వ ,, --
యక్షసత్వ ,, --
మనుష్యసత్వ ,, ౨౬
పిశాచసత్వ ,, --
నాగసత్వ ,, --
కపిసత్వ ,, --
ఖరసత్వ ,, --
కాకసత్వ ,, --
మధ్యదేశస్త్రీలక్షణము ... --
మాళవదేశస్త్రీ ,, --
ఆభీరదేశస్త్రీ ,, --
లాటదేశస్త్రీ ,, ౨౭
ఆంధ్రకర్ణాటదేశస్త్రీ ,, --
కోసలదేశస్త్రీ ,, --
పాటలీపుత్ర, మహారాష్ట్రదేశస్త్రీ --
వంగ, గౌడదేశస్త్రీ ,, --
ఉత్కళదేశస్త్రీ ,, --
కామరూపదేశస్త్రీ ,, --
వనదేశస్త్రీ ,, ౨౮
ఘూర్జరదేశస్త్రీ ,, --
సింధు,అవంతిదేశస్త్రీ ,, --
ద్రవిడ, సౌవీర, మలయదేశస్త్రీ ,, --
కాంభోజ,పాండ్రదేశస్త్రీ ,, --
పర్వత, గాంధార, కాశ్మీరమ్లేచ్ఛదేశస్త్రీ --
సుఖసాధ్యస్త్రీ ,, --
స్త్రీగమనవిధి ... ౨౯
సమ్భోగానర్హస్త్రీలు ... --
రజస్వలాగర్భిణీగమన ప్రాయశ్చిత్తము ౩౦
సమ్భోగనియమములు ... --
పరదారగమననిషేధము --
సమ్భోగనిషేధకాలము ౩౧
స్త్రీవిహారవిధి ... --
సమ్భోగారోగ్యస్థానము --
విహితప్రదేశము ... ౩౨
ఋతుపరత్వ సమ్భోగనియమము --
మైథునానంతరక్రియ ... --
సద్యఃప్రాణకరంబులు ౩౩
సద్యఃప్రాణహరంబులు --
అయోగ్యమైథునగుణము ౩౪
ఋతుపరత్వకామస్థానము --
ఋతుపరత్వ స్త్రీవిచారము --
నిద్రకుముందు భక్షింపదగిన ద్రవ్యము ౩౫
నిద్రాగుణము ... --
రాత్రిజాగరణము ... --
ప్రాతఃకాలమున జలపానగుణము --
నాసికాద్వారా జలపానగుణము --

షష్ఠాధ్యాయము.

(ఋతుచర్య)

కాలము ౩. ౩౬
సంవత్సర నిమేషాదులు --
ఋతునామవిభాగము ... ౩౭
ఆయనవిభాగము ... --
హేమంతర్తువర్ణనము ... ౪౦
హేమంతర్తువునకు శ్రమత్వవర్ణనము --
హేమంతఋతుచర్య ... ౪౨
హేమంతర్తువునందు పథ్యము ౪౪
హేమంతమునందపథ్యము ౪౬
శిశిరఋతుచర్య ... ౪౭

వసంతఋతుచర్య ... ౯౯
వసంతఋతువునందు పథ్యము ... ౧౦౫
గ్రీష్మఋతుచర్య ... ౧౦౬
గ్రీష్మఋతువునందు పథ్యము ... ౧౧౦
వర్షఋతుచర్య ... ౧౧౧
వర్షాకాలమునందు పథ్యము ... ౧౧౨
వర్షఋతువునందు పథ్యము ... ౧౧౩
శరదృతుచర్య ... ౧౧౪
శరదృతువునందు పథ్యము ... ౧౧౭
హంసోదకలక్షణము ... --
శరదృతువునందు పథ్యము ... ౧౧౯

సప్తమాధ్యాయము.

సంసారప్రకరణము.

నిషేకము ... ౧౨౧
గర్భాధాన వర్జకాలము ... ౧౨౨
పుంసవనము ... --
సీమంతము ... ౧౨౩
జాతకర్మము ... --
నామకరణము ... ౧౨౪
నిష్క్రమణము ... ౧౨౫
డోలారోహణము ... --
అన్నప్రాశనము ... ౧౨౬
కేశఖండనము ... ౧౨౭
కర్ణవేధనము ... --
చౌలము ... ౧౨౮
క్షౌరకర్మము ... ౧౨౯
అక్షరాభ్యాసము ... ౧౩౦
విద్యారంభము ... ౧౩౧
ఉపనయనము ... --
ఉద్వాహవిధి ... ౧౩౬
కన్యాలక్షణము ... --
వరలక్షణము ... --
పురుషసాముద్రికము ... ౧౩౭
వివాహము ... ౧౪౩
ఏకవింశతి మహాదోషములు ... ౧౫౫
నూతనవధూగృహప్రవేశము ... ౧౫౯
వధూప్రవేశమునకు నక్షత్రవారాములు ... ౧౬౦
నూతన వస్త్రధారణము ... --
కంచుకధారణము ... --

అష్టమాధ్యాయము.

లౌకికకార్యముహూర్త ప్రకరణము.

వాపీకూపతటాకాది నిర్మాణము ... ౧౬౧
వృక్షలతాదిరోపణము
వృక్షరోపణమంత్రము ... ౧౬౨
పశువులగొనుట, అమ్ముట ... --
సర్వవస్తు విక్రయము ... --
సర్వవస్తు క్రయము ... --
గృహక్షేత్రాది భూమిక్రయ విక్రయము ... --
వాణిజ్యము ... ౧౬౩
ద్రవ్యప్రయోగము ... --
ఋణగ్రహణ నిషేధము ... --
ధాన్యవిక్రయము ... ౧౬౪
హలప్రవాహము ... --
బీజోప్తి ... --
సస్యారోపణము ... ౧౬౫
ధాన్యచ్ఛేదనము ... --
కణమర్దనము ... --
ధాన్యస్థాపనము ... ౧౬౬
ఔషధకరణము, తత్సేవనము ... --
ప్రాయిచ్చివేయుట మొదలగునవి ... --
గృహాంగణమున వేయదగినవృక్షములు ... ౧౬౭
" వేయదగనివృక్షములు ... --
ప్రయాణము ... --
పంచాంగములు ... ౧౬౮
చంద్రబలము ... --
తారాబలము ... --
పంచకము ... ౧౬౯
ప్రయాణమునకు, తిథులు, వారశుద్ధి, నక్షత్రములు, వారశూల ... ౧౭౦
ప్రయాణమునకు లగ్నములు ... ౧౭౧
చలాటయోగము ... --
యోగిని ... ౧౭౨

లగ్న త్యాజ్యములు	--
గౌరి చెప్పిన ముహూర్తములు	౧౭౩
అమృతయోగము	--
మరణయోగము	--
రాహుకాల నిర్ణయము	౧౭౪
ప్రయాణమునందు శుభశకునములు	--
,, అశుభశకునములు	--
దుశ్శకునశాంతి	౧౭౫
గృహనిర్మాణము	--
గృహప్రవేశము	౧౭౬
లగ్నశుద్ధిక్రమము	౧౭౭

నవమాధ్యాయము.

ఆశ్రమధర్మసంగ్రహ ప్రకరణము	--
స్త్రీరక్షణక్రమము	౧౮౫
మద్యపానగర్హణము	౨౧౧

దశమాధ్యాయము.

ఆశౌచప్రకరణము.

ఆశౌచస్వరూపము	౧౯౦
ఆశౌచవర్జనీయ కృత్యములు	--
ఆశౌచభేదములు	--
సపిండాదులజాతాశౌచ నిర్ణయము	౧౯౧
సపిండాదిస్వరూపము	౧౯౨
చాతుర్వర్ణ్యాశౌచనిర్ణయము	--
పితృగృహమున పుత్రిక ప్రసవించినపుడు	౧౯౩
మృతశిశుజాతాశౌచము	--
శిశుమరణమునందు	౧౯౪
బాలవిధులలో	--
స్త్ర్యాది మరణమునందు	౧౯౯
అనుపనీత భ్రాత్రాది మరణమునందు	--
భగినీమరణమునందు	--
దత్తపుత్ర మరణమునందు	--
ఆత్మబంధ్వాది మరణమునందు	౨౦౦
సాపత్న్య యమాతృవర్గ	--
దత్తప్రతిగ్రహీతృవర్గ మాతులాది	--
సపత్నిపుత్రాది ,,	--
అసపిండ ,,	--
మాతృ ,,	--
గురుశిష్యులకు	--
అతిక్రాంతాశౌచనిరూపణము	--
ప్రతియోగినుల స్వరూపము	౨౦౪
అనేకాశౌచ సన్నిపాతాశౌచ నిర్ణయము	౨౦౬
దేశాంతరలక్షణము	౨౦౯
ఆత్మబంధువులవివరణము	౨౧౦
పితృబంధువులు	--
మాతృబంధువులు	--
అశౌచానంతర కృత్యము	--
శ్రాద్ధకర్తృ నిరూపణము	౨౧౧

ఆయుర్వేదచికిత్సాసంగ్రహము.

సద్వైద్యప్రశంస	౨౧౩
కువైద్యగర్హణము	--
కువైద్యబహిష్కరణము	౨౧౪
నాడీపరీక్షాక్రమము	--
నాడీపరీక్షా సమయము	౨౧౫
వైద్యదూత శుభాశుభశకునము	--
దూతలక్షణము	౨౧౫
నాడీస్థాన నిర్ణయము	౨౧౬
వాతాదినాడీపరీక్ష	--
వాతపిత్తశ్లేష్మ శరీరస్పర్శ వర్ణములు	౨౧౭
వాతపిత్తశ్లేష్మరోగి స్వరభేదములు	--
జిహ్వాపరీక్ష	--
మూత్రపరీక్ష	౨౧౮
రోగాశుభతిథివార నక్షత్రములు	౨౧౯
శుభాశుభ నక్షత్రములు	--
వాతాదిజ్వర లక్షణములు చికిత్సలు	--
పిత్తజ్వర చికిత్స	౨౨౦
శ్లేష్మ ,, ,,	--
వాతపిత్త ,,	--
శ్లేష్మవాత ,,	--

[illegible]శ్లేష్మ ,, ,,	౨౨౧
ఏకాహికజ్వర చికిత్స	—
మహాపాశుపతాస్త్ర రసము	—
ద్వ్యాహిక, చాతుర్థికజ్వరచికిత్స	—
అస్థిగత, శుక్రగతజ్వర చికిత్స	౨౨౨
విషమజ్వర చికిత్స	—
శీతజ్వర ,,	—
విషమశీతజ్వర ,,	—
విషూచిజ్వరమునకు అగ్నికుమారరసము	—
పురాణజ్వరములకు, మాలినీవసంతము	—
స్వచ్ఛందభైరవము	౨౨౩
జ్వరాంకుశము	—
సూతరాజీయము	—
జ్వరాతిసారములకు మేఘనాదరసము	—
రక్తాతిసారములకు కషాయము	౨౨౪
చండభానురసము	—
సంజీవనీరసము	—
తాళీశచూర్ణము	—
తాళీశమాత్రలు	౨౨౫
సన్నిపాతజ్వరములకు తైలము	—
చలిజ్వరములకు	—
తైలము	—
,,	౨౨౬
ఘృతము	—
కషాయము	—
శీతజ్వరమునకు మాత్రలు	—
సన్నిపాతాద్యవిషమజ్వరములకు చికిత్స	—
పైత్యమంటలకు	—
చంద్రశేఖర రసము	౨౨౭
జ్వరమాత్రలు	—
ప్రతాపమార్తాండ రసము	—
బ్రహ్మాండనాయకరసము	—
మన్మథసుందర రసము	—
భైరవీసన్నికి	—
గండభేరుండరసము	౨౨౮
బడబానలరసము	—
జ్వరవెక్కిళ్లకు	—
పైత్యజ్వరశాంతికి	—
మరియొకక్రియ	—
అమోఘాస్త్రరసము	౨౨౯
గరుడాస్త్రరసము	—
తాళకమాత్రలు	—
సుధాకరరసము	—
సర్వజ్వరములకు చికిత్స	—
మరియొకక్రియ	౨౩౦
సన్నిపాతజ్వర లక్షణము	—
,, కషాయములు	—
చూర్ణము	—
సన్నిపాతభైరవ రసము	౨౩౧
గండభేరుండ రసము	—
కాలకూటరసము	—
శీతాంశురసము	౨౩౨
సమగరళ తరుణార్కము	—
అమృతసంజీవనీరసము	—
రసానందభైరవి	౨౩౩
లంఘనక్రమము	—
పథ్యద్రవ్యములు	—
అపథ్యపదార్థములు	—
అతిసారరోగ లక్షణము	—
చికిత్స	౨౩౪
శిశువుల అతిసారములకు, జ్వరములకు	—
అతిసారములకు మాత్రలు	౨౩౫
అభ్రకపంచామృతము	—
పథ్యాపథ్యము	—
గ్రహణీకవాటము	౨౩౬
కపిత్థాష్టక చూర్ణము	—
గ్రహణీగజకేసరిరసము	—
అర్శోరోగలక్షణము	౨౩౭
చికిత్స	—
కషాయము	—

అగ్నికుమారము	౨౩౭	మహాచంద్రకళారసము	౨౪౮
సూరణగుటికలు	౨౩౮	అమ్లపిత్తలక్షణము	--
సూరణాది చూర్ణము	--	చికిత్సలు	--
బాహుశాలగుడము	--	సుర్గావటకములు	౨౪౯
కాదిశలేహము	౨౩౯	ఖండకూష్మాండలేహము	--
అజీర్ణరోగలక్షణము	--	మహాపార్శ్వేశ్వరరసము	--
చికిత్సలు	--	శీతపిత్తలక్షణము	--
అజీర్ణకంటకరసము	౨౪౦	చికిత్సలు	౨౫౦
క్రవ్యాదరసము	--	శీతారిరసము	--
మహాఫిరంగి లేహ్యము	--	అసృగ్దరలక్షణము	--
విషూచిలక్షణము	౨౪౧	చికిత్సలు	--
చికిత్సలు	--	ధాత్రీఘృతము	--
అగ్నిముఖరసము	--	ప్రదరనాశనరసము	౨౫౧
విషూచికారసయోగము	౨౪౨	బాలసూర్యోదయము	--
క్రిమిరోగలక్షణము	--	ఫలఘృతము	--
చికిత్సలు	--	క్షయరోగలక్షణము	--
కీటమర్దనరసము	--	చికిత్సలు	౨౫౨
పాండురోగలక్షణము	--	తాళీశచూర్ణము	--
చికిత్సలు	--	ధాత్రీలేహ్యము	--
తాళీశచూర్ణము	౨౪౩	అగ్నికుమారరసము	౨౫౩
లవంగాదిచూర్ణము	--	పూర్ణచంద్రోదయము	--
ఏకోత్తరవృద్ధి లక్ష్మీవిలాసరసము	--	రాజమృగాంకరసము	--
సిద్ధమండూరము	౨౪౪	గుల్మరోగలక్షణము	౨౫౪
లఘుఖండార్ద్రక లేహ్యము	--	చికిత్సలు	--
పూర్ణచంద్రరసము	--	నారంగరసాయనము	౨౫౫
రససిందూరభూషణము	౨౪౫	నారాచరసము	--
శోఫలక్షణము	--	వజ్రక్షారము	--
చికిత్సలు	౨౪౬	శంఖద్రావకము	౨౫౬
శోఫారిరసము	--	ఉదరరోగలక్షణము	--
రసభూపతి	--	చికిత్సలు	--
కామిలారోగలక్షణము	--	వంగేశ్వరరసము	౨౫౭
చికిత్స	--	త్రైలోక్యడంబరరసము	--
లవంగాదిచూర్ణము	--	బ్రహ్మవటికములు	--
కషాయము	౨౪౭	విద్రధిరోగలక్షణము	--
శ్వేతచాస్యతరసము	--	చికిత్సలు	--
రక్తపిత్తరోగలక్షణము	--	ఫలత్రికగుగ్గులయోగము	౨౫౮
చికిత్సలు	--	మూత్రకృచ్ఛ్రలక్షణము	౨౫౯

పంచవిధమేహములకు	౩౦౨	దాక్షాదిచూర్ణము	౩౦౭
ఖర్జూరాదిచూర్ణము	౩౦౩	అండవాయువులకు ,,	౩౦౮
సర్వశైత్యములకును దాక్షాదిచూర్ణము	—	శిరోవాయువులకు	—
శిశువులఉబ్బసమునకు	—	చెవిలోచీముకారుటకు	—
శిశువులకుగలిగెడిశక్తిదోషములకు	—	కర్ణశూలలకు	—
ఆర్తవములేనిస్త్రీలకుచికిత్స	—	నేత్రరోగమునకు, చెవుడుకు	—
పుట్టుకుట్టుకు	—	చెవుడుకు	—
దగ్గులకు	౩౦౪	మేహకారకమునకు తైలము	౩౦౯
వాంతులకును భేదులకును	—	చలవఆముదము	—
తెలుపువ్యాధికి	—	తలనొప్పికి తైలము	౩౦౯
గర్భమునిలుచుటకు	—	వాసనతైలము	—
గర్భస్రావములకు	—	రోగనాశనమునకు	—
ఆడుశిశువుజనించుటకు	—	దూరదృష్టికి	—
మొగశిశువుజనించుటకు	—	నేత్రాంజనము	—
గర్భిణీశూలలకు	—	కంఠనాదముకలుగుటకు	౩౧౦
శిశువులఅతిసారములకు జ్వరములకును	—	నత్తికి,కంఠనాదమునకును	—
జిహ్వావిరేచనము	౩౦౫	పండ్లనొప్పికి	—
పాదవిరేచనము	—	చిగురువాచినందుకు	—
సేనాకములను భేదికిచ్చువిధము	—	మహావాయువులకు లేహ్యము	౩౧౧
రాజయోగ్యవిరేచనమునకు	—	శైత్యవాయువులకు	—
ఇచ్ఛాభేదికి	—	భుజించినతరువాతవాంతియగుటకును నెత్తురుబంకపడుటకును చికిత్స	౩౧౧- ౩౧౨
అసిరికకాయలభేదిక్రమము	౩౦౬	వాంతులకు	—
తీవ్రముగభేదియగుటకు	—	ద్రవ్యశుద్ధిక్రమము	౩౧౨ - ౩౧౪
అన్నముసహించకవాంతియగుటకు	—	నవరత్నాదులశుద్ధులు. తద్భస్మములు	౩౧౬, ౩౨౦
మూలవ్యాధికి	—		
చలువతైలము	—		

ముగిసెను.

—※—

ఓం శ్రీర్విజయతే.

మానవధర్మచంద్రిక.

ప్రథమాధ్యాయము.

* శ్రీకృష్ణప్రార్థన. *

శ్లో॥ ప్రాదాద్యః పరమాం శ్రియం ప్రముదిత స్సఖ్యుః కుచేలస్య యః
స్సంతుష్ట స్తపసా ధ్రువస్య చ తథా రాజ్యం చ తస్మై ప్సితం।
యో రక్ష ద్ధృశ మంబరాణి వితర న్సంప్రార్థితః కృష్ణయా
సోవ్యా న్నః కృపయా దద త్స్వభిమతం కృష్ణః కృపాంభోనిధిః॥

తా॥ ఎవ్వాడు బాల్యసఖుండగు కుచేలునికి బ్రీతితో సకలైశ్వర్యంబులొసంగెనో, ఏవాడుధ్రువుని తపంబునకుమెచ్చి యఖండరాజ్యంబును, మండలాధిపత్యంబు నొసంగెనో, ఎవ్వడు ద్రౌపది మొర నాలకించి యక్షయంబుగ వలువల నొసంగి రక్షించెనో, అట్టి కృపాసముద్రుండగు శ్రీకృష్ణుండు దయచే నభీష్టార్థంబుల నొసంగి మమ్ము బ్రోచుగాత.

* లక్ష్మీప్రార్థన. *

శ్లో॥ దంతైః కోరకితా స్మితై ర్వికసితా భ్రూవిభ్రమైః పత్రితా
దోర్భ్యాం పల్లవితా నఖైః కుసుమితా లీలాభి రుజ్జ్వలితా।
ఉత్తుంగ స్తనమండలేన ఫలితా భక్తాభిలాషే హితా
కాచి త్కల్పలతా సురాసురనుతా పాయా త్సుధాబ్ధే స్సుతా॥

తా॥ దంతములనెడి మొగ్గలుగలదియు, చిఱునవ్వులనెడి వికాసముగలదియు, కనుబొమలనెడి యాకులుగలదియు, కరములనెడి చిగురుటాకులుగలదియు, గోళ్లనెడి పుష్పములుగలదియు, విలాసములచే వృద్ధి

పొందినదియు, స్తనమండలమాలనెడి ఫలిములుగలదియు, భక్తులకోర్కె లొసఁగెడునదియు, సురాసురులచే స్తోత్రముచేయబడినదియు, క్షీరసము ద్రునాకుమారునగు లక్ష్మీదేవియనెడికల్పలత మమ్ము బ్రోచుగాక.

శ్లో॥ భజేహం బాలగోపాలం సేనాన్యం విఘ్నశాంతయే।
గౌతమాన్వయవార్ధీందుర్వేంకటాచార్యకోవిదః॥

తా॥ గౌతమవంశంబునఁబుట్టిన, వేంకటాచార్య నామధేయుఁడనెడు నేను శ్రీరాజగోపాలదేవుని భజించి నాచే జేయంబడుగ్రంథము నిర్విఘ్నంబుగ బరిసమాప్తినొందుటకు,విష్వక్సేనులను ధ్యానించెదను.

శ్లో॥ మనుపరాశర గౌతమకశ్యపప్రముఖ యోగిమతానివిలోక్యవై।
పురుషధర్మకదంబకసంగ్రహస్సకలలోకహితాయమయోచ్యతే॥

తా॥ మనువు, పరాశరుడు, గౌతముడు, కశ్యపుడు మొదలగు మహర్షులచే జెప్పబడిన పురుషవిధాయక ధర్మములలో ముఖ్యములగు వానిని సకలలోకహితార్థము సంగ్రహముగ జెప్పుచున్నాను

ధర్మనిరూపణము.

తత్రాదౌధర్మోనిరూప్యతే—

వ్యాసః॥ సత్యందమస్తపశ్శౌచం సంతోషోహ్రీఃక్షమార్జవం।
జ్ఞానంశమోదయాధ్యానమేషధర్మస్సనాతనః॥

తా॥ సత్యము, ఇంద్రియనిగ్రహము, తపము, ఆచారము,సంతోషము, సిగ్గు, ఓర్పు, ఋజుత్వము, (వక్రస్వభావముగాక శిష్టాచారముననుసరించుట) బ్రహ్మవిషయకజ్ఞానము, మనశ్శాంతి, దయ, ధ్యానము,ఇవి కలిగియుండుటయే సనాతనధర్మము.

ఆచారప్రశంస.

పరాశరః॥ చతుర్ణామపివర్ణానామాచారోధర్మపాలకః। ఆచారభ్రష్టదేహానాంభవేద్ధర్మఃపరాఙ్ముఖః॥ వసిష్ఠః॥ ఆచారహీనంనపునంతి వేదాయద్యప్యధీతాస్సహషడ్భిరంగైః। ఛందాంస్యేనం మృత్యుకాలేత్యజంతినీడంశకుంతా ఇవజాతపక్షాః॥ భారతే॥ అనుశాసనికే॥ ఆచారా

ల్లభ తేచాయురాచారాల్లభ తేశ్రియం । ఆచారాల్లభతే కీర్తింపురుషః ప్రేత్యచేహచ ॥ పారిజాతే ॥ సదాచారేణ దేవత్వమృషిత్వంచతత్త్వతః । ప్రాప్నువంతికుయోనిత్వంమనుష్యాస్తద్విపర్యయాః ॥ బృహస్పతిః ॥ శౌర్యవీర్యార్థరహిత స్తపోజ్ఞానవివర్జితః । ఆచారహీనఃపుత్రస్తుమాతృచ్చారసమస్మృతః ॥

తా ॥ నాలుగువర్ణములవారికిని ధర్మమును కాపాడునట్టిది ఆచారము, అట్టియాచారములేనివారలకు ధర్మముమరలిపోవును. షడంగముల తోడవేదమును అధ్యయనముచేసినను, ఆచారములేనియెడ పరిశుద్ధులు కానేరరు. "ఱెక్కలువచ్చినవెనుక పక్షులు గూళ్ళను విడుచునట్లు, ఆచారహీనుడగుపురుషుడు మరణించినపుడు వేదములువానిని విడిచిపోవుచున్నవి, ఆచారమువలననాయువును, సంపదను, కీర్తిని, ఉభయలోకములయందును పొందుచున్నాడు, సదాచారమువలన జన్మాంతరంబున దేవత్వమును ఋషిత్వమును, దురాచారమువలన హీనజన్మములను పొందును. పరాక్రమము, బలము, పురుషార్థచతుష్టయము, తపస్సు, జ్ఞానము, ఇవిలేనివాడును, ఆచారహీనుడునగు పురుషుడు వానితల్లికి పుత్రుండనబడక మాత్రసమానుండనబడును.

స దా చా ర ల క్ష ణ ము .

సంసారమంజర్యాం ॥ యస్మిన్ దేశేయ ఆచారః పారంపర్య క్రమాగతః । శ్రుతిస్మృత్యవిరోధేన సదాచారస్స ఉచ్యతే ॥ మనుః ॥ ధర్మవ్యతిక్రమోదృష్టోమహతాం సాహసంతథా । తదన్వీక్ష్యప్రయుంజానస్సంసీదత్యవరోబలః ॥ తేజోమయానిపూర్వేషాంశరీరాణీంద్రియాణిచ । దోషైస్తేనోపలిప్యంతే పద్మపత్రమివాంభసా ॥ బోధాయనః ॥ అనుష్ఠితంతుయద్దేవైర్మునిభిర్యదనుష్ఠితం । నానుష్ఠేయంమనుష్యైస్తదుక్తంకర్మసమాచరేత్ ॥

తా ॥ ఏదేశమునందేయాచారము శ్రుతిస్మృతులననుసరించిశిష్టానుచరణంబుగవచ్చుచున్నదో అదియేసదాచారమనబడు. స్మృత్యుక్త

ముల్లగు ధర్మములకు విరుద్ధముగ మహర్షులాచరించినట్లు గనబడిన యెడల వానినిఁ జూచి జ్ఞానతేజోమహిమలచే గౌరవపడినయబలుండగు మనుష్యుండట్టి యాచారముల నాచరించిన క్లేశమునొంది చెడిపోవును. పూర్వులశరీరంబులు ఇంద్రియములును, తేజస్స్వరూపంబులగుటంజేసి "ఉదకములు, తామరాకునువలె" దోషములువారినంటవు, కావునదేవతలు ఋషులును అనుష్ఠించిన ధర్మములను మనుష్యులాచరింపక వారుచెప్పిన ధర్మములనాచరింపవలయును.

ధర్మశాస్త్రప్రశంస.

శ్లో॥ పరాశరః॥ కల్పేకల్పే క్షయోత్పత్త్యా బ్రహ్మవిష్ణుమహేశ్వరాః। శ్రుతిస్మృతిసమాచారనిర్ణేతారశ్చసర్వదా ॥ సంగ్రహే ॥ ఏతైర్యాని ప్రణీతాని ధర్మశాస్త్రాణివైపురా । తాన్యేతాని ప్రమాణాని నహంతవ్యాని హేతుభిః ॥ యస్తాని హేతుభిర్హన్యాత్సోంధతమసిమజ్జతి ॥

తా॥ బ్రహ్మవిష్ణుమహేశ్వరులవలెనే శ్రుతిస్మృతి సమాచారనిర్ణేతలగు మన్వాదిమహర్షులును, ఉత్పత్తిక్షయములనొంది ధర్మసంస్థాపనార్థము శ్రుతులననుసరించి ధర్మశాస్త్రములను చేయుచున్నారు. కావునట్టివారేర్పఱచిన శాస్త్రములను హేతువాదములచేతను కుయుక్తులచేతను కొట్టివేయగూడదు. అట్లొనర్చినవాడు అంధతమస్సనునరకమునబడును.

ధర్మానుష్ఠానఫలము.

శ్లో॥ మనుః॥ ధర్మంశనైస్సంచినుయాద్వల్మీకమివపుత్తికా। పరలోకసహాయార్థం సర్వభూతాన్యపీడయన్ ॥ నాముత్రహిసహాయార్థం పితామాతాచతిష్ఠతః । నపుత్రదారానజ్ఞాతిర్ధర్మస్తిష్ఠతికేవలః ॥ ఏకఃప్రసూయతేజంతురేకఏవప్రమీయతే । ఏకోనుభుంక్తేసుకృతమేకఏవచ దుష్కృతం ॥ మృతంశరీరముత్సృజ్యకాష్ఠలోష్టసమంక్షితౌ । విముఖాబాంధవాయాంతి ధర్మస్తమనుగచ్ఛతి ॥ తస్మాద్ధర్మంసహాయార్థంనిత్యంసంచినుయాచ్ఛనైః ॥ ధర్మేణహిసహాయేన తమస్తరతి దుష్కృతం ॥ ఆపస్తంబః ॥ సర్వవర్ణానాం స్వధర్మానుష్ఠానే పరమపరిమితంసుఖం తతఃపరివృత్తౌకర్మ

సవిశేషేణ జాతిం రూపం వర్ణం బలం మేధాం ప్రజ్ఞాం ద్రవ్యాణి ధర్మానుష్ఠానమితి ప్రతిపద్యతే । తచ్చక్రవదుభయోర్లోకయోస్సుఖప్రవర్తతే ।

తా॥ మనుష్యుండెట్టి జంతువులకును బాధను గలుగంజేయక పరలోకసహాయము నిమిత్తము "చెదలుపురుగు పుట్టనువలె" మెల్లమెల్లగ ధర్మమును సంగ్రహింపవలయు. తలిదండ్రులు, పుత్రులు, భార్య, జ్ఞాతులు మొదలగువారెవ్వరును పరలోకసహాయార్థము కూడ రాజాలరు. ధర్మమొక్కటియే కూడవచ్చును. మనుష్యుడు పుట్టునపుడు తానొక్కడే పుట్టుచున్నాడు. మరణించునపుడు తానొక్కడే మృతిబొందుచున్నాడు. తానుజేసిన పుణ్యపాపముల దానొక్కడె యనుభవించుచున్నాడు. మృతశరీరమును కొయ్యనువలెను, మట్టిపెళ్ళనువలెను, నేలపైబారవైచి దేహబంధువులు వెనుకకు దిరిగిపోవుచున్నారు. కావున మనుజుడు పాపసమూహమును దొలగించుకొని పరలోకసుఖానుభవము జెందుటకై, అతిప్రయత్నముచే ధర్మము నార్జింపవలయు. సకలవర్ణములవారికిని స్వధర్మానుష్ఠానము సలిపినమాత్రముననే పరలోకమునం దపరిమిత సౌఖ్యము గలుగును. అట్టిసుఖానుభవము జెందినపిదప తిరిగి భూలోకమున జనించి శేషించిన కర్మఫలముచేత ఉత్తమజాతిని సౌందర్యాదులను, శరీరవర్ణమును, బలమును, ధారణాశక్తిని, బుద్ధిని, ధనాదివస్తువులను, ధర్మానుష్ఠానమును పొందుచున్నారు కావున నుభయలోకములయందును సుఖమే మనుజుని జెంది చక్రమువలె తిరుగుచుండును.

సృష్టిక్రమము.

శ్లో॥ హారీతః॥ నారాయణః పురా దేవో జలం సృష్ట్వా జలోపరి । సుప్త్వా పభోగిపర్యంకే శయనే తు శ్రియా సహ । తస్య సుప్తస్య నాభౌ తు మహత్పద్మమభూత్కిల । పద్మమధ్యేఽభవద్బ్రహ్మా వేదవేదాంగభూషణః । స చోక్తస్తేన దేవేన జగత్సృష్టౌ పునః పునః । సోఽపి సృష్ట్వా జగత్సర్వం స దేవాసురమానుషం । యజ్ఞసిద్ధ్యర్థమనఘాన్ బ్రాహ్మణాన్ ముఖతోఽసృజత్ ।, అసృజత్క్షత్రియాన్ బాహ్వోర్వైశ్యానప్యూరుదేశతః । శూద్రాంశ్చ

పాదయోస్సృష్ట్వా తేషాం చైవాను పూర్వశః। యథాప్రోవాచ భగవాన్ బ్రహ్మయోనిః పితామహః ॥

తా॥ శ్రీమన్నారాయణుడు తొలుత జలములు సృజించి ఆజలముపైని శేషశయనమునందు లక్ష్మితోఁగూడి నిద్రించుచుండు నపుడు నాభియందు మహాపద్మ మొకటియుత్పన్నంబై భగవత్సంకల్పంబునం జేసి యాపద్మమధ్యంబున చతురాననుండుద్భవిల్లి వేదవేదాంగముల బ్రవర్తింపజేసెను భగవదాజ్ఞచే దేవాసురమనుష్యులతోఁ గూడిన ప్రపంచమును సృజించుచు యజ్ఞసిద్ధికొఱకు, పాపరహితులగు బ్రాహ్మణులను ముఖమునుండి సృజించెను. బాహువులనుండి క్షత్రియులను, తొడలనుండి వైశ్యులను, పాదములనుండి శూద్రులను సృజించి వారలకు క్రమముగ ధర్మముల నుపదేశించె.

వర్ణవివరణము.

శ్లో॥ దేవలః॥ బ్రాహ్మణ్యాం బ్రాహ్మణాజ్జాత స్సంస్కృతో బ్రాహ్మణో భవేత్ । ఏవం క్షత్రియవిట్ఛూద్రా జ్ఞేయా స్స్వేభ్యస్స్వయోనిజాః॥

తా॥ బ్రాహ్మణస్త్రీయందు బ్రాహ్మణునివలన జనించి ఉపనయనాదులచే సంస్కరింపబడినవాఁడు బ్రాహ్మణుండగును. ఇట్లు క్షత్రియవైశ్యశూద్రులలో సజాతి స్త్రీపురుషులకు జనించి తత్తద్వర్ణోచిత కర్మసంస్కృతులైనవారు క్షత్రియ వైశ్యశూద్రులగుదురు.

బ్రాహ్మణలక్షణము.

శ్లో॥ శాతాతపః॥ తపోదమోదయాదానం సత్యంధర్మం శ్రుతం ఘృణా । విద్యావిజ్ఞానమాస్తిక్య మేతద్బ్రాహ్మణలక్షణం ॥

తా॥ కృచ్ఛ్రచాంద్రాయణాది వ్రతానుష్ఠానము, ఇంద్రియనిగ్రహము, భూతదయ, త్యాగము, నిజముచెప్పుట, స్నానసంధ్యాద్యనుష్ఠానము, వేదశాస్త్రాధ్యయనము, కరుణ, బ్రహ్మవిద్య, శాస్త్రజన్యజ్ఞానము, ఆస్తిక్యబుద్ధి - ఇవి బ్రాహ్మణలక్షణములు.

బ్రాహ్మణధర్మములు, వృత్తులు.

శ్లో॥ పరాశరః॥ సంధ్యాస్నానం జపో హోమో దేవతానాంచ

పూజనం । ఆతిథ్యంవైశ్వదేవంచ షట్కర్మాణిదినేదినే॥ మనుః॥ అధ్యాపనంచాధ్యయనం యజనం యాజనంతథా। దానంప్రతిగ్రహశ్చైవషట్కర్మాణ్యగ్రజన్మనః ॥ షణ్ణాంతుకర్మణామస్యత్రీణికర్మాణిజీవికా ।యాజనాధ్యాపనేచైవ విశుద్ధాచ్చప్రతిగ్రహః । షట్కర్మసహితోవిప్రఃకృషికర్మ చకారయేత్ । గౌతమః॥ తదలాభేక్షత్రియవృత్తిస్తదలాభేవైశ్యవృత్తిః॥

తా ॥ కాలత్రయమునందు సంధ్యావందనము, స్నానము, గాయత్రీజపము, ఔపాసనాగ్నిహోత్రాది కర్మములు, దేవతారాధనము, అతిథిపూజ, వైశ్వదేవము, అనునీయాఱు కర్మంబులును నిత్యముగ్రృహస్థుడు జరుపవలయు. మఱియు, శిష్యులకు వేదము జెప్పుట, తాను అధ్యయనముచేయుట, యజ్ఞముచేయుట, ఇతరులచే జేయించుట, దానము, ఒకరివలనగవాదుల బ్రతిగ్రహించుట, ఈయాఱుకర్మంబులు బ్రాహ్మణగృహస్థునకర్మంబులు. వీనిలో, యాజనము, అధ్యాపనము, పరిశుద్ధునివలన దానముగొనుట, అనునీమూడుకర్మంబులును, జీవనోపాయంబులు - ఒకవేళ ఈయాజనాదులవలన జీవనముజరుగనియెడల షట్కర్మములసలుపుచు, కృషికర్మమును జరిగింపవచ్చును. అదియు సంభవింపనియెడ రాజునాశ్రయించి క్షత్రియవృత్తిచేతను, అదియుసంభవింపనియెడ, వైశ్యవృత్తియగువాణిజ్యాదులచేతను జీవింపవచ్చును.

క్షత్రియధర్మములు.

శ్లో ॥ మనుః ॥ త్రయోధర్మానివర్తంతే బ్రాహ్మణాత్క్షత్రియంప్రతి। అధ్యాపనంయాజనంచతృతీయశ్చప్రతిగ్రహః ॥ పరాశరః ॥ క్షత్రియోహి ప్రజారంజన్ శస్త్రపాణిః ప్రచండవాన్ । నిర్జిత్యపరసైన్యాని క్షితిం ధర్మేణపాలయేత్ ॥ యాజ్ఞవల్క్యః॥ బ్రాహ్మణేషుక్షమీస్నిగ్ధేష్వజిహ్మః క్రోధనోరిషు । స్యాద్రాజాభృత్యవర్గేషు ప్రజాసుచయథాపితా । అన్యాయేననృపోరాష్ట్రాత్స్వకోశంయోభివర్ధయేత్ ॥ సోచిరాద్విగతశ్రీకోనాశమేతిసబాంధవః ॥ మనుః ॥ అదణ్డ్యాన్దండయన్రాజా దండ్యాంశ్చైవాప్యదండయన్ । అయశోమహదాప్నోతి నరకంచాధిగచ్ఛతి ॥ శాతాతా

ర్యస్సుహృన్మాతా భార్యా పుత్రః పురోహితః । నాదండ్యోనామ రాజ్ఞోస్తి యస్స్వధర్మేణతిష్ఠతి ॥ దుష్టానాం శాసనాద్రాజా శిష్టానాం పరిపాలనాత్ । ప్రాప్నోత్యభీప్సితాన్ లోకాన్ వర్ణసంస్థాకరో నృపః ॥

తా॥ క్షత్రియునకు బ్రాహ్మణులకు జెప్పబడిన షట్కర్మములలో అధ్యాపనము, యాజనము, ప్రతిగ్రహము, ఈమూడు దప్ప తక్కిన యజన అధ్యయన దానంబు లనుష్ఠేయంబులు, క్షత్రియుడు, ప్రజలను సంతోషపెట్టుచు, ఆయుధమును చేతబూని, శత్రుసైన్యమును జయించి ప్రజలను ధర్మముచే బరిపాలింపవలయు. బ్రాహ్మణులయందు ఓర్పును, మిత్రులయందు నిజముగావర్తించుటయు, శత్రువులయందు కోపమునుగలిగి భృత్యులను ప్రజలను తండ్రివలె ప్రేమముతో బాలింపవలయు, లోభులవలన నన్యాయముగ ద్రవ్యమార్జించి బొక్కసము పెంచినయెడల సంపదబోగొట్టుకొని బంధువర్గముతోడ శీఘ్రముగ నశించును. దండింపదగనివారల దండించినను, దండనార్హుల దండింపకుండినను, అపకీర్తిపాలై నరకమును జెందును, తల్లి, తండ్రి, గురువు, మిత్రుడు, భార్య, పుత్రుడు, పురోహితుడు వీరలలోనెవరైనను, ధర్మముదప్పిరేని రాజుదండింపవచ్చును. తప్పొనర్చినవారందరు రాజదండనార్హులెయగుదురు, రాజువర్ణాశ్రమ ధర్మములనిలుపుచు, దుష్టశిక్షణమును, శిష్టపరిపాలనమును సేయుచుండిన కోరినపుణ్యలోకముల జెందును.

వైశ్యధర్మములు.

శ్లో॥ మనుః॥ పశూనాంరక్షణందానమిజ్యాధ్యయనమేవచ। వణిక్పథంకుసీదంచ వైశ్యస్యకృషిమేవచ ॥ వైశ్యస్తుకృతసంస్కారః కృత్వా దారపరిగ్రహం । వార్తాయాంనిత్యయుక్తస్స్యాత్పశూనాంచైవరక్షణే॥ మణిముక్తాప్రవాళానాం లోహానాంతాంతవస్యచ । గంధానాంచరసానాంచ విద్యాదర్ఘబలాబలం ॥ బీజానాముప్తివిచ్చస్యాత్క్షేత్రబీజగుణస్య చ । మానయోగాంశ్చజానీయాత్తులయోగాంశ్చసర్వదా ॥ సారాసారంచభాండానాం దేశానాంచగుణాగుణం। లాభాలాభంచపణ్యానాం పశూ

నాంచవివర్ధనం । భూతానాంచభృతింవిద్యాద్భాషాంశ్చవివిధాన్నృణాం ॥ ద్రవ్యాణాంస్థానయోగంచక్రయంవిక్రయమేవచ । ధర్మేణచద్రవ్యవృద్ధావతిష్ఠేద్యత్నముత్తమమ్ ॥ హారీతః ॥ దానందేయంయథాశక్త్యా బ్రాహ్మణానాంచభోజనమ్ ॥

తా॥ వైశ్యుడు పశుపాలనము, దానము, యజ్ఞము, వేదాధ్యయనము, వర్తకము, వడ్డివ్యాపారము, కృషికర్మము ఈధర్మములననుష్ఠించవలయు. వైశ్యుడు ఉపనయనాదులచే సంస్కృతుడై, వివాహముచేసికొని, అధ్యయనము, యజనము, దానము ఈమూడుకర్మముల సలుపుచు, నిత్యమువర్తకమును పశుపాలనమును జేయవలయు. మఱియు, మణులు, ముత్యములు, పగడములు, సువర్ణాదిలోహములు, వస్త్రములుపరిమళద్రవ్యములు, రసములు, వీనియొక్కవెలలతారతమ్యమును బాగుగనెఱుంగవలయు. భూమియందు విత్తులుచల్లునట్టినేర్పును, క్షేత్రగుణమును, బీజగుణమును నెఱిగియుండవలయు. కొలతలను తూనికెలను, ద్రవ్యములయొక్క మంచిచెడుగులను, దేశములయొక్క గుణాగుణములను, అమ్మదగినవస్తువులలాభాలాభములను, పశువులవృద్ధిని, భూతసంరక్షణమును, మనుష్యులయొక్క భూషణములను చేయించువిధమును, వస్తువులనునిచేడితావులను, కొనుటను, విక్రయించుటను, బాగుగనెఱింగి, ధర్మబుద్ధిచేతనే ద్రవ్యవృద్ధియందు యత్నముగలవాడైయుండవలయు. శక్తికొలది నిత్యము దానమును, బ్రాహ్మణభోజనమును సలుపవలయు.

శూద్రధర్మములు.

శ్లో॥ శూద్రస్య ద్విజశుశ్రూషా పరమోధర్మఉచ్యతే । అన్యథాకురుతేకించిత్తద్భవేత్తస్యనిష్ఫలం ॥ లవణంమధుతైలంచ దధితక్రంఘృతంపయః । నదుష్యేచ్ఛూద్రజాతీనాం కుర్యాత్సర్వేషు విక్రయం । విక్రీణన్మద్యమాంసాని హ్యభక్ష్యస్యచభక్షణం । అగమ్యాగమనంకుర్వన్ శూద్రఃపతతితత్క్షణాత్ । కపిలాక్షీరపానేన బ్రాహ్మణీగమనేనచ । వేదాక్షరవిచారేణ శూద్రశ్చండాలతాంవ్రజేత్ ॥ మనుః ॥ అశక్నువంస్తుశుశ్రూ

షాం శూద్రఃకర్తుంద్విజన్మనాం । పుత్రదారాత్యయంప్రాప్తో జీవేత్కా-
రుకకర్మభిః ॥ యైఃకర్మభిస్సుచరితైః శ్శుశ్రూష్యంతే ద్విజాతయః । తా
ని కారుకకర్మాణి శిల్పానివివిధానిచ । శూద్రస్స్వధర్మమాకాంక్షన్ క్షత్ర
మారాధయేదిహ ॥ ధనినంవాప్యుపారాధ్య వైశ్యంశూద్రోజిజీవిషేత్ ।
స్వర్గార్థముభయార్థంవా బ్రాహ్మణానేవధారయేత్ । శుశ్రూషైవతు
శూద్రస్య ధర్మోనైశ్రేయసఃపరః ॥ శుచిరుత్కృష్టశుశ్రూషుర్మృదువాగ
నహంకృతః । బ్రాహ్మణాద్యాశ్రయోనిత్య ముత్కృష్టాంజాతిమశ్నుతే॥

తా ॥ శూద్రునకు బ్రాహ్మణ శుశ్రూషయేపరమ ధర్మము, అటులచేయనియెడల వాడు చేయుకర్మంబులు నిష్ఫలములు - ఉప్పు, తేనె, నూనె, పెరుగు, మజ్జిగ, నేయి, పాలు వీనిలోఁజనినైనను, అన్నిటినిగాని విక్రయించుకొనవచ్చును. మద్యమాంసవిక్రయము, అభక్ష్యభక్షణము, అగమ్యాగమనము, కపిలగోవుపాలు త్రాగుట, బ్రాహ్మణస్త్రీగమనము, వేదాక్షరవిచారము, ఇవిచేయుటవలన శూద్రుడుపతితుడై చండాలుడగుచున్నాడు. ఒకవేళ పెండ్లాము బిడ్డలులేక బ్రాహ్మణపరిచర్యచేయుటకసమర్థుడయ్యెనేని, ద్విజులకుపయోగించునట్టి నానావిధములగు వడ్లపనులు, వస్త్రక్షాళనాదికృత్యములు, అనేకవిధములగు చిత్రపుపనులు, వీనిమూలముగ జీవింపవలయు. ఇదిసంభవింపనిచో స్వధర్మమునువదలక క్షత్రియులనుగాని ధనికుండగు వైశ్యునిగాని యాశ్రయించి పైజెప్పిన శిల్పకర్మాదులవలన జీవింపవచ్చును. ఇహ పరలోకసుఖంబుల గోరువాడు విప్రులనాశ్రయించి యహంకారములేక,మృదువాక్యములుగలిగిబ్రాహ్మణశుశ్రూషచేయుచుండిన దేహావసానంబునం బుణ్యలోకంబులబొంది జన్మాంతరమున గొప్పకులమునబుట్టును.

శ్లో ॥ వ్యాసః ॥ ఉచ్ఛిష్టమన్నందాతవ్యం శూద్రాయా గృహమే
ధినే । గృహస్థాయతుదాతవ్య మనుచ్ఛిష్టంద్విజేదినే ॥

తా ॥ వివాహముగాని గృహదాసునకు భుక్తశేషాన్నమునుఇయ్యవచ్చును. వివాహితుండగు గృహదాసునకు నుచ్ఛిష్టము నియ్యగూడదు.

శ్లో ॥ యాజ్ఞవల్క్యః ॥ భార్యా రతిశ్శుచిర్భృత్య భర్తా శ్రాద్ధక్రియారతః । నమస్కారేణమంత్రేణ పంచయజ్ఞాన్నహాపయేత్ ॥ స్మృత్యంతరః ॥ శూద్రస్యాపినిషేకపుంసవన సీమంతోన్నయన జాత కర్మనామకరణోపనిష్క్రమణాన్న ప్రాశన చౌళాన్యమంత్రకాణి యథోక్తాలము పదిష్టాని ॥ ఉశనాః ॥ సచ్ఛూద్రస్స్నాయాదసచ్ఛూద్రః పాణిపాదౌప్రక్షాళయేచ్ఛ్రాద్ధకర్మామావాస్యాదౌ ఆమశ్రాద్ధం మంత్రవర్జంకర్తవ్యం ॥ స్కాందే ॥ శూద్రోవానుపనీతోవాస్త్రీయోవాపతితోపివా । కేశవంవా శివంవాపి స్పృష్ట్వానరకమశ్నుతే ॥

తా ॥ శూద్రుడు పరస్త్రీసంగమమువదలి, స్వభార్యారతుండును, స్వభృత్యులబోషించువాడును, శ్రాద్ధక్రియల జరుపువాడునై, పంచయజ్ఞములను, నిషేక, పుంసవన, సీమంత, జాతకర్మ, నామకరణ, నిష్క్రమణ, అన్నప్రాశన, చౌళములను ఆయాకమములకు జెప్పబడిన కాలములందు వేదమంత్రవర్జితముగ, "నమః" అనుమంత్రముతో సలుపవలయు. సచ్ఛూద్రుడు రెండుకాలములయందును స్నానముసేయవలయు. అసచ్ఛూద్రులు కాలు చేతులుగడుగుకొనవలయు. అమావాస్య, శ్రాద్ధదినము, మొదలగు పర్వదినములయందు, బియ్యముమొదలైనయపక్వద్రవ్యములతో శ్రాద్ధముసలుపవలయు. శూద్రుడు, అనుపనీతుడు, స్త్రీలు, జాతిభ్రష్టులు, వీరు భగవద్విగ్రహములను శివవిగ్రహములను, సాలగ్రామాదులను, తాకినయెడల నరకమునబడుదురు.

బ్రాహ్మణశ్రేష్ఠ్యము.

శ్లో ॥ ఆపస్తంబః ॥ చత్వారోవర్ణాబ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్రాస్తేషాం పూర్వఃపూర్వోజన్మతశ్శ్రేయాన్ ॥ మనుః ॥ ఉత్తమాంగోద్భవాజ్జైష్ఠ్యాద్బ్రాహ్మణశ్చైవధారణాత్ । సర్వస్యైవాస్యసర్గస్య ధర్మతోబ్రాహ్మణః ప్రభుః ॥ తంహిస్వయంభూస్స్వాదాస్యాత్తపస్తప్త్వాదితోసృజత్ । హవ్యకవ్యాదివాహ్యాయసర్వస్యాస్యచగుప్తయే॥ యస్యాస్యేనసదాశ్నంతి హవ్యానిత్రిదివౌకసః । కవ్యానిచైవపితరః కింభూత

మధికంతతః ॥ ఉత్పత్తిరేవవిప్రస్య మూర్తిర్ధర్మస్యశాశ్వతీ । సహిధర్మార్థముత్పన్నోబ్రహ్మభూయాయకల్పతే । తపస్తప్త్వాసృజద్బ్రహ్మా బ్రాహ్మణాన్ వేదగుప్తయే । తృప్త్యర్థం పితృదేవానాం ధర్మసంరక్షణాయచ॥ శాతాతపః ॥ జన్మనైవమహాభాగో బ్రాహ్మణోనామజాయతే । మాతాసౌసర్వభూతానాం వర్ణశ్రేష్ఠఃపితాగురుః ॥ నాస్త్యేషాంపూజనీయోన్యస్త్రిషులోకేషుకశ్చన । వేదవిద్యావిశేషేణపూజయంతఃపరస్పరం ॥ తేన్యోన్యగురవోవిప్రా అన్యోన్యాతిథయస్స్మృతాః। అన్యోన్యముపకుర్వాణాస్తారయంతితరంతిచ ॥ యోహియాందేవతామిష్టామారాధయితుమీహతే । సర్వోపాయప్రయత్నేన సంతోషయతుతద్విజాన్॥ దేవతాదివ్యభూతేషు క్వచితాఃచిత్ప్రతిష్ఠితా । బ్రాహ్మణోదేవతాస్సర్వాస్తస్మాత్సంపూజయేత్సదా ॥ శ్రుతిః ॥ బ్రాహ్మణోవైసర్వాదేవతాః । యావతీర్వైదేవతాస్తాస్సర్వావేదవిదిబ్రాహ్మణేవసంతి ॥ మనుః ॥ భూతానాం ప్రాణినశ్శ్రేష్ఠాః ప్రాణినాంబుద్ధిజీవినః । బుద్ధిమత్సునరాశ్శ్రేష్ఠానరేషుబ్రాహ్మణాస్స్మృతాః॥బ్రాహ్మణేషువిద్వాంసోవిద్వత్సుకృతబుద్ధయః॥ కృతబుద్ధిషుకర్తారః కర్తృషుబ్రహ్మవేదినః ॥

ఇతి శ్రీ మానవధర్మచంద్రికాయాం
ధర్మాదిస్వరూపకథనంనామ
ప్రథమాధ్యాయః.

తా ॥ జగత్సృష్ట్యారంభమున నేర్పడిన బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రులనెడు నాలుగుజాతులలోక్రిందనుండి యొకరికంటెనొకరు జన్మముచేతనేశ్రేష్ఠులగుచున్నారు. భగవంతుని యుత్తమాంగమునందుబుట్టుటవలనను, వేదమునుధరించుటవలనను, అన్నిటికిధర్మముగా బ్రాహ్మణుడే ప్రభువు. దేవతలు పితృదేవతలును హవ్యకవ్యములను బ్రాహ్మణముఖమునగాభుజించుచున్నారు. అట్లగుటంజేసి ఇతరవర్ణములవారికంటె విప్రులధికులు. బ్రాహ్మణజన్మమేశాశ్వతధర్మమయొక్కశరీరము. కావునబ్రాహ్మణుడు ధర్మమునిలుపుటకై పుట్టితుదిని మోక్షమునకు సమర్థుండగుచున్నా

ములగాపాటుటకును, పితృదేవతల దృప్తి నొరిదించుటకును, ధర్మములర క్షించుటకును, బ్రాహ్మణులసృజించెను. గనుకజన్మముచేతనే శ్రేష్ఠులైనసకల భూతములకును తల్లియు, తండ్రియు గురువునై సకలవర్ణములకు శ్రేష్ఠుడుగానున్నందున, ముల్లోకములయందును, వీరలకంటె బూజనీయుడు మఱియొకడులేడు. వేదవిద్యావిశేషముచేత దమలో నొకరినొకరు పూజించుకొనుచు, నొకరికొకరు గురువులై అతిథులై పరస్పరముపకరించుకొనుచు, తాముతరించి యితరుల దరింపజేయుచున్నారు. కావుననిట్టి మహిమలచే బ్రత్యక్ష దేవతలైయున్న యీబ్రాహ్మణ　　జేసినమొడల వారలు సకలదేవతా స్వరూపులగుటంజేసి, వారివా　　నైవములును, బ్రాహ్మణసత్కారముచే దనివినొందును. కావున నందరు సకలదేవతాస్వరూపుడగు విప్రునిదైవబుద్ధితో బూజించవలయు. మఱియుసకల భూతములలో ప్రాణులుశ్రేష్ఠములు. వానికంటెచేతనములుశ్రేష్ఠములు. వానిలో మనుష్యులు శ్రేష్ఠులు. వారిలోబ్రాహ్మణులును, బ్రాహ్మణులలో విద్వాంసులును, విద్వాంసులలో వేదార్థపరిజ్ఞాతలును, వారిలోకర్తానుష్ఠాతలును, వారిలోబ్రహ్మవేత్తలును శ్రేష్ఠులగుదురు.

ద్వితీయాధ్యాయము.

దినచర్య.

ప్రాతఃస్మరణీయము.

శ్లో ॥ బ్రాహ్మేముహూర్తేబుధ్యేతస్వస్థోరక్షార్థమాయుషః । తత్రసర్వాఘశాంత్యర్థంస్మరేచ్చమధుసూధనం ॥ స్మృతేసకలకల్యాణభాజనంయత్రజాయతే । పురుషస్తమజంనిత్యం వ్రజామిశరణంహరిం ॥ పుణ్యశ్లోకోనలోరాజాపుణ్యశ్లోకోయుధిష్ఠిరః । పుణ్యశ్లోకాచవైదేహీపుణ్యశ్లోకోజనార్దనః ॥ అశ్వత్థామాబలిర్వ్యాసోహనూమాంశ్చవిభీషణః । కృపఃపరశురామశ్చసప్తైతేచిరజీవినః ॥ సప్తైతాన్‌సంస్మరేన్నిత్యం మార్కం

జేయము థాష్టమం । జీవేద్వర్షశతంసోపి సర్వవ్యాధివివర్జితః॥ అహల్యా ద్రౌపదీ సీతా తారామందోదరీతథా । పంచకన్యాస్స్మరేన్నిత్యం మహాపాతకనాశనం ॥

తా ॥ మనుష్యుడు ఆయుష్యమును కాపాడుకొనుటకు చక్షురాదీంద్రియములకు బహిర్వ్యాప్తికలుగనీయక నిర్మలచిత్తుడైఅరుణోదయకాలమునందులేచి సకల పాపములుహరించుటకు శ్రీమన్నారాయణుని ధ్యానించుచు "పుణ్యశ్లోకోనలోరాజా" అనుమొదలగు శ్లోకములను పఠించవలయు.

నిద్రమేల్కొనిన పిమ్మట చూడదగినవస్తువులు.

శ్లో ॥ దధ్యాజ్యాదర్శసిద్ధార్థం బిల్వగోరోచనస్రజం । వాజివారణగోవిప్రహరిద్రాశతపర్వకాం ॥ దర్శనంస్పర్శనంకార్యంప్రబుద్ధేనశుభావహం । స్వమాననంఘృతేపశ్యేద్యదీచ్ఛేచ్చిరజీవితం ॥ ఈక్షేతతతఉత్థాయవహ్నింగాంశ్రోత్రియంశుభం । హిత్వా చాంధంచపాపిష్ఠం నగ్నముత్కృత్తనాసికం ॥

తా॥ నరుడుదయకాలమునందు నిద్రలేచినతోడనే, పెరుగు, నేయి అద్దము; తెల్లావాలు, మారేడు, గోరోచనము, పుష్పమాలిక, గుఱ్ఱము, ఏనుగు, ఆవు, అగ్నిహోత్రము, శ్రోత్రియబ్రాహ్మణులు, పసపు, వెదురు, వీనినిచూచినను స్పృశించినను శుభకరము. మఱియు దీర్ఘాయువుగోరెడివాడు, నేతియందుతనముఖమును చూచుకొనవలయు- గ్రుడ్డివానిని, పాపిష్ఠుని, దిగంబరుని, ముక్కులేనివానిని, చూచినయెడల పాపము సంభవించును.

మలాదివిసర్జనగుణము.

శ్లో ॥ ఆయుష్యముషసిప్రోక్తంమలాదీనాంవిసర్జనం । తదంత్రకూజనాధ్మానోదరగౌరవవారణం ॥

తా ॥ ఉదయకాలమున మలమూత్రాదులవిసర్జించిన, పేగులరచుట, కడుపుబ్బరము, కడుపులోగురుత్వము మొదలగునవిహరించును.

మలాది నిరోధావగుణము.

శ్లో ॥ వాతమూత్రపురీషాణాం సంగో ధ్మానంక్లమోరుజా ।జఠరే వాతజాశ్చాన్యేరోగాస్స్యుర్వాతనిగ్రహాత్ ॥

తా ॥ అపానవాతమును, ఉదయకాలమునందు మలమూత్రముల న్ను, విసర్జింపక అడ్డగించినయెడల, కడుపుబ్బరము, బడలిక, ఉదరమునందు నానావిధవాతరోగములు, కలుగును.

శౌచాదికగుణము.

శ్లో ॥ గుదాదిమలమార్గాణాం శౌచంకాంతిబలప్రదం। పావిత్ర్యకరమాయుష్యమలక్ష్మీకలిపాపహృత్ ॥

తా ॥మలమూత్రాదులవిసర్జనమునచేసి ప్రక్షాళనాదులచే శుద్ధిగనైనయెడల,నిర్మలత్వము,ఆయుష్యముగలిగి, దారిద్ర్యము, పాపముతొలగును.

శౌచవిధి.

శ్లో ॥ పూర్వోక్తబ్రాహ్మేముహూర్తే ఉత్థాయాచమ్యేష్ట దేవతాంనమస్కృత్య ప్రాతస్స్మరణం విధాయరవింగురూన్ నమస్కృత్య గ్రామాద్బహిర్నైఋత్యాందిశి పాత్యమేశుద్ధ మృత్తికాంససికతాంజలపాత్రంచాదాయ కీటాదిరహితస్థలంగత్వా మృజ్జలపాత్రేనిధాయాయజ్ఞియైరనార్ద్రైస్తృణైర్భూమిమాచ్ఛాద్యప్రావృతశిరాః పృష్ఠతః కంఠలంబితయజ్ఞోపవీతః, ఏకవస్త్రశ్చేద్దక్షిణకర్ణేనిహితయజ్ఞోపవీతో మౌనీభూత్వానాస్యేపిధాయదివోదఙ్ముఖోరాత్రౌదక్షిణాభిముఖోమూత్రపురీషేఉత్సృజ్యలోష్ఠాదినాగుదంపరిమృజ్య గృహీతశిశ్నఉత్థాయ పూర్వగృహీతమృజ్జలపాత్రేగృహీత్వా ద్రామలకమాత్ర మృజ్జలైర్ద్వివారం లింగశౌచం కృత్వార్ధప్రసృతి తదర్ధార్ధ మృజ్జలైస్త్రివారమపానంసంశోధ్య పునర్జలైరేవ లింగగుదేప్రక్షాళ్యశుద్ధమృత్తికయైకవారంహస్తం, ప్రక్షాల్య శుద్ధభూమిమాగత్యాన్య మృజ్జలైర్దశవారం వామకరం ప్రక్షాల్య తతః కరద్వయం సప్తవారంతావద్భిరేవమృజ్జలైః ప్రక్షాల్యావామదక్షిణపాదౌప్రత్యేకశ్శస్త్రిః ప్రక్షాళ్యాన్యజలేన ద్వాదశగండూషాన్ వామభాగే కృత్వాజల

పాత్రం త్రిః పర్యుక్ష్య జలబిందూన్ జలేనిక్షిప్యోపవీతీ ద్విరాచామేత్ ॥

తా॥ పూర్వోక్తప్రకారము, మనుష్యుడు అరుణోదయకాలంబున లేచి, ఆచమనముచేసి యిష్టదేవతకు నమస్కరించి ప్రాతస్స్మరణీయ శ్లోకములఁ బఠించి, సూర్యుని, గురువులను నమస్కరించి గ్రామమునకు వెలుపట నిరృతిమూలను, బాణముపోవునంతటి దూరముపోయి, యిసుక కలిసిన శుద్ధమృత్తికను, జలపాత్రమును తీసికొని, పురుగులులేని చోటను నిచి, యజ్ఞసంబంధముకాని యెండిన గరికపోచలను, భూమిపైగప్పి, పైవస్త్రమును శిరమునకు జుట్టుకొని, యజ్ఞోపవీతమును దండవలెచేసికొని, ఏకవస్త్రమును ధరించియున్నయెడల యజ్ఞోపవీతమును కుడిచెవిని చుట్టుకొని, మౌనియై ముక్కును నోటిని మూసికొని, పగలుత్తరముఖముగను, రాత్రియందు దక్షిణముఖముగను కూర్చుని మలమూత్రోత్సర్జనముచేసి, మట్టిపెళ్ల గడ్డిపోచలు మొదలగువానిచే గుదమునుతుడిచి, లింగమును వస్త్రమునకు తగులకుండ కరతలముచే గ్రహించి, లేచి తాను తెచ్చి యునిచియున్న మృజ్జలపాత్రములో నుసిరికాయంత మృత్తును తీసికొని జలముచే రెండుమారులు లింగశౌచముచేసి, అరపుడిసిలి (లేక) అందులో సగము మట్టినీళ్ళచే మూడుమార్లు గుదమును కడిగి, మరల నీళ్లచే లింగమును గుదమును కడిగి, శుద్ధమృత్తికచే నొకమారు చేతిని కడుగుకొని మంచిచోటికి వచ్చి, యితరమృజ్జలములచే బదిమారులు ఎడమచేతిని కడుగుకొని పిమ్మట రెండుచేతులను ఏడుమారులు మృజ్జలములచే గడుగుకొని, కుడియెడమ పాదములను ప్రత్యేకముగ ముమ్మారు కడుగుకొని యితరజలములచే బండ్రెండు మారులు గండూషముచేసి యెడమపార్శ్వమున నుమిసి, జలపాత్రమును ముమ్మారు కడిగి మిగిలిన యుదకమును నుదకమునందు వైచి జందెమును జకట్లుగ ధరించి రెండుమార్లు ఆచమనము చేయవలయు.

శ్లో॥ దివాయద్విహితం శౌచం తదర్ధం నిశి కీర్తితం । తదర్ధమాతురే ప్రోక్తమాతురస్యార్ధమధ్వని ॥ స్త్రీశూద్రాదేరశక్తానాం గంధలేపక్షయో భవేత్ ॥

తా ॥ ఇట్లుపగటిశౌచవిధి, రాత్రియందయిన నెడల పైజెప్పిన శౌచాచమనవిధిలో సగముజరిగింపవలయు. దానిలోసగము రోగులును, దానిలోసగముమార్గస్థుడును చేయవలయు. అశక్తులు బాలురు స్త్రీలు శూద్రులు వీరలు దుర్గంధమునశించువరకు శౌచకర్మను చేయవలయు.

హస్తపాదప్రక్షాళనగుణము.

శ్లో ॥ ప్రక్షాళనం మృదాపాణ్యోః పాదయోశ్శుద్ధికారకం। మల శ్రమహరంవృష్యం చక్షుష్యంరాజసాపహం ॥

తా ॥ హస్తపాదములను మృజ్జలములచే శుద్ధిచేసికొనుటవలన పరిశుద్ధి ధాతువృద్ధి మంచి దృష్టిగలిగి, మలము - శ్రమము -రజోగుణమువి హరించును.

దంతధావనవిధి.

శ్లో ॥ ప్రక్షాళ్య చరణౌ హస్తౌ ముఖంచాథయథావిధి । అవక్య ప్రాఙ్ముఖస్థిత్వాదంతధావనమాచరేత్ ॥

తా ॥ ఇట్లు హస్తపాదముఖములను శోధించి యాచమనముచేసి తూర్పుముఖముగ గొంతుగూర్చుని కుడిచేతిని మోకాలిలోపల వేసికొని దంతధావనము చేయవలయు.

శ్లో ॥ భక్షయేద్దంతకాష్ఠంచ ద్వాదశాంగుళమాయతం । కనిష్ఠి కాగ్రవత్ స్థూల మృజ్వగ్రంధిరధాత్రణం ॥ ఏకైకంఘర్ష యేద్దంతంమృదునాకూర్చకేనచ ।

తా ॥ ౧౨ అంగుళముల, పొడవును, చిటికెనవ్రేలి కొనయంతటి లావును గలిగి బుడుపులు వుండులేక సమముగనుండుదంతకాష్ఠముయొక్క కొనను మెత్తగనగునట్లునమిలి యొక్కొక్కపంటిని తోమవలయు.

ప్రశస్తదంతకాష్ఠగుణము.

శ్లో ॥ అర్కే వీర్యంవట్యే దీప్తిః కరంజేవిజయోభవేత్ । ప్లక్షేచై వార్థసంపత్తి ర్బదర్యాం మధురోధ్వనిః ॥ ఖదిరేముఖసౌగంధ్యం బిల్వేతు విపులంధనం ॥ ఉదుంబరేతువాక్సిద్ధి రామ్రేత్వారోగ్యమేవచ ॥ కదంబేతు

ధృతిర్మేధాశ్చంపకేతుద్భృఢామతిః। శిరీషకీర్తిసౌభాగ్యమాయురారోగ్య
మేవచ॥అపామార్గేధృతిర్మేధాః ప్రజ్ఞాశక్తిస్తథాధ్వనిః। దాడిమ్యాంసుంద
రాకారఃకకుభేకుటజేత్తథా। జాతీతగరమందారైర్దుస్స్వప్నంచవినశ్యతి॥

తా॥ జిల్లేడుపుల్లతో దంతధావనముచేసిన, బలముగలుగును. మ
ద్దిపుడకకాంతిని, కానుగు - గెలుపును, జువ్వి - ధనమును, రేగు - మధు
రమైనకంఠధ్వనిని, చండ్ర - నోటికిమంచివాసనను, మారేడు - విశేషధ
నమును, అత్తి - వాక్సిద్ధిని, మామిడి - ఆరోగ్యమును, కడిమి - ధైర్యము
నుధారణాశక్తిని, సంపెంగ-దృఢమైనబుద్ధిని, దిరిసెన - కీర్తిని, సౌభాగ్య
మును, ఆయువును, ఆరోగ్యమును, ఉత్తరేణి- ధైర్యమును, ధారణాశక్తి
ని, బుద్ధిని, బలమును, కంఠధ్వనిని, దానిమ్మ- మద్ది- కొడిసె ఇవిసుందరా
కారమును, జాజి- గ్రంధితగరము - మందారము ఇవి దుస్స్వప్నముల
నశింపజేయును.

నిషిద్ధదంతకాష్ఠములు.

శ్లో॥ గువాకస్తాలహింతాలౌ కేతకశ్చ బృహత్తృణః। ఖర్జూ
రంనారికేళంచ సప్తైతేతృణరాజకాః॥ తృణరాజసముత్పన్నంయఃకుర్యా
ద్దంతధావనం। సరశ్చండాలయోనిస్స్యా ద్యావద్గాంనైవపశ్యతి॥

తా॥ పోక, తాటి, గిరుకతాడి, మొగలి, ఈత, ఖర్జూరము,కొ
బ్బరి, ఈయేడువృక్షములును తృణరాజములనబడును. వీనిపుడకలతో పం
డ్లుతోమినవాడు గోవునుచూచువరకు చండాలుడగును.

దంతధావన మంత్రము.

శ్లో॥ ఆయుర్బలం యశోవర్చః ప్రజాఃపశువసూనిచ। బ్రహ్మప్ర
జ్ఞాంచమేధాంచ త్వన్నోదేహివనస్పతే॥ ఇత్యాదిస్తుతివాక్యేన వృక్షేగృ
హ్ణాంతివనస్పతిం। తత్ప్రియచ్ఛంతుసంస్కర్తు రాయుర్ధీశ్రీర్యశస్థితిః॥

తా॥ "ఆయుర్బలం" అనుస్తోత్రవాక్యశ్లోకమునుచ్చరించి చెట్టు
నుండి పుడకను విరిచినయెడ వారికి, ఆయుష్యము బుద్ధి, సంపద, కీర్తి
ఇవికలుగును.

దంతకాష్ఠ ప్రమాణము.

శ్లో ॥ ద్వాదశాంగుళంవిప్రాణాం క్షత్రియాణాం దశాంగుళం। అష్టాంగుళంతువైశ్యానాం శూద్రాణాంతుషడంగుళం ॥

తా ॥ దంతకాష్ఠము బ్రాహ్మణులకు, ౧౨ అంగుళములును, రాజులకు ౧౦ అంగుళములును, వైశ్యులకు ౮ అంగుళములును, శూద్రులకు ౬ అంగుళములును పొడవుగలిగియుండవలయు.

శ్లో ॥ ఇష్టకాలోష్టపాషాణై రితరాంగుళిభిస్తథా। ముక్త్వాచానామికాంగుష్ఠౌ వర్జయేద్దంతధావనం ॥

తా ॥ ఇటికె, మట్టిపెళ్ళ, పెంకు, బొగ్గు, బూడిదె మొదలగు వానిచేతను, బొటనవ్రేలు పవిత్రపువ్రేలుతప్పతక్కిన మూడువ్రేళ్లచేతనుదంతధావనము చేయగూడదు.

నాలుకగీచికొనుట.

శ్లో ॥ జిహ్వానిర్లేఖనంహైమం రాజతంతామ్రజంతథా। పాటితంమృదుతత్కాష్ఠం మృదుపత్రమయంతథా। దశాంగుళంమృదుస్నిగ్ధం తేనజిహ్వాంలిఖేత్సుఖం। తజ్జిహ్వామలవైరస్య దుర్గంధజడతాహరం॥ జిహ్వానిర్లేఖనంకుర్యా త్ప్రాఙ్ముఖోవాఉదఙ్ముఖః। అభావేదంతకాష్ఠస్యనిషిద్ధదివసేషుచ ॥ అపాంద్వాదశగండూషైర్ముఖశుద్ధిర్విధీయతే ॥

తా ॥ నాలుకను- బంగారము, వెండి, రాగి, వీనిలోదేనిచేనైనను, చీల్చినపుడకతోనైనను, మెత్తని ఆకులతోనైనను, తూర్పుగ (లేక) ఉత్తరముగకూర్చుని, గీచుకొనవలయు. నాలుకగీచుకొనుసట్టిది ౧౦ అంగుళములపొడవుగలదిగను, మెత్తనిదిగను, నునుపుగనుండిన సుఖముగనుండును, దానివలన నాలికెయందలిమలము, అరుచి, కంపు, జడత్వము ఇవి హరించును. దంతకాష్ఠను దొరకనప్పుడును, నిషిద్ధదినములయందును, ౧౨ మారులునీటితోగండూషమునుజేసికొనిన ముఖశుద్ధియగును. నిషిద్ధదినములగు, పాడ్యమి, పంచపర్వములు, షష్ఠి, చతుర్దశి, నవమి, ఆదివారము,

జులేక, సుఖోష్ణోదకస్నానము క్షీరపానము, నవయౌవనస్త్రీలు, నేయి మొదలగువానిచే స్నిగ్ధంబై స్వల్పంబగు భోజనమును, హితకరములు- ఉసిరికపప్పుచే స్నానముచేసిన శరీరమునందు ముదిమివలనగలుగుముడతలు వెండ్రుకలు నెరియుట ఇడిపోవును.

స్నాననిషేధము.

శ్లో॥ స్నానంజ్వరేతిసారేచ నేత్రకర్ణానిలార్తిషు। అధ్మానపీనసాజీర్ణ భుక్తవత్సుచగర్హితం ॥

తా॥ జ్వరము, అతిసారము, నేత్ర- కర్ణ- వాతరోగములు, కడుపుబ్బరము, పీనస, అజీర్ణము, ఈరోగములుగలవారును, అప్పుడుభుజించినవారును, స్నానముచేయకూడదు.

అభ్యంగవిధి.

శ్లో॥ అభ్యంగంకారయేన్నిత్యం సర్వేష్వంగేషుపుష్టిదం। శిరశ్శ్రవణపాదేషుతంవిశేషేణశీలయేత్ ॥

తా॥ తైలాభ్యంగమువలన సర్వాంగములకు పుష్టికలుగును. శిరము, చెవులు, పాదములు వీనియందు విశేషముగ తైలముతో మర్దనముచేసిన నారోగ్యముగలుగును,

అభ్యంగమునకువారఫలము,

శ్లో॥ రవిస్తాపం కాంతింవితరతిశశీభూమితనయోమృతిం లక్ష్మీం సౌమ్యస్సురపతిగురుర్విత్తహరణం । విపత్తిందైత్యానాంగురురఖిలభోగానుగమనం నృణాంతైలాభ్యంగాత్సపదికురుతేసూర్యతనయః॥

తా॥ భానువారమునం దభ్యంగము చేసికొనిన తాపము,సోమవారమునకాంతి, మంగళవారమునందు మరణము, బుధవారమునందు సంపత్తు, గురువారమునందు దారిద్ర్యము, శుక్రవారమునందు ఆపద, శనివారమునందు సకలభోగములును గలుగును.

అభ్యంగగుణము.

శ్లో॥ అభ్యంగోవాతకఫహృచ్ఛ్రమంకాంతింబలంసుఖం । నిద్రావర్ణమృదుత్వాయుఃకురుతే దృఢపుష్టికృత్ ॥ అద్భిస్సంసిక్తమూలానాం తరూణాంపల్లవాదయః । వర్ధంతేవతథానౄణాం స్నేహసంసిక్తధా

తెవః ॥ ఉద్వర్తనంకఫహరంమేదోఘ్నంశుక్రదంపరం । బల్యంశోణితకృత్కాంతి త్వక్ప్రసాదమృదుత్వకృత్ ॥

తా ॥ అభ్యంగమువలన వాతకఫము, బడలికహరించి బలము సుఖము, నిద్ర, కాంతి, మృదుత్వము, ఆయుస్సు, మంచిపుష్టికలుగును, శిరస్సు, చెవులు, పాదములు వీని యందు తైలముచేమర్దించినయెడల సకలేంద్రియములకు పుష్టికలిగి, శిరోరోగములు కర్ణరోగములు, మార్గాయాసరోగములు, పోవును. "క్రొత్తఉదకముచేతడిసినయెడల వృక్షములయందు చిగురుటాకులు మొదలగునవివృద్ధి జెందినట్లు" శరీరమునందు తైలము చేనభ్యంగమొనర్చిన ధాతువులు వృద్ధిబొందును. శరీరమున నలుగు పెట్టుకొనుటవలన కఫము, మేదస్సు హరించి, శుక్రశోణితములు వృద్ధిజెంది బలముకాంతి మృదుత్వము నిర్మలత్వముగలుగును.

వస్త్రధారణము.

శ్లో ॥ సితంమాంజిష్ఠపీతంచ నీలంబ్రాహ్మణతః క్రమాత్ । అక్షతం స్తంవంశ్వేతం సదశంనాన్యధారితం ॥ అహతంతద్విజానీయాత్సర్వకర్మసుపావనం । శీతకాలేతుకౌశేయంకషాయంఘర్మనాసకే ॥ వర్షాసు శ్వేతవస్త్రంస్యాదేవంవస్త్రాణిధారయేత్ ॥కదాపినజనైస్సద్భిర్ధార్యం మలినమంబరం । తత్తుకండూక్రిమికరంగ్లాన్యలక్ష్మీకరంపరం ॥

తా ॥ బ్రాహ్మణుడు, తెల్లనివస్త్రమును, క్షత్రియుడు మిక్కిలిమెఱుపుకలిసినకుసుమ వన్నెగల వస్త్రమును, వైశ్యుడు పచ్చని వస్త్రమును, శూద్రుడు నల్లనివస్త్రమును, ధరించవలయు. ఈ మూరలుగలదియు,క్రొత్తదియు, తెల్లనిదియు, చిరుగులులేనిదియు,ఇతరునిచే ధరింపబడనిదియునగు వస్త్రము సర్వకర్మములయందును పావనమగును. శీతకాలమునందు పట్టువస్త్రమును ఉష్ణకాలమునందు కాషాయవస్త్రమును, వర్షాకాలమునందు తెల్లనివస్త్రమును ధరించవలయు. మలినవస్త్రము,దురదపేనుపురుగులను శ్రమను దారిద్ర్యమును గలిగించును గనుక దానిని సత్పురుషులు ఎప్పుడును ధరింపగూడదు.

ఊర్ధ్వపుండ్ర ధారణవిధి.

శ్లో॥ పాద్మే—సస్నాతస్సర్వతీర్థేషు సర్వయజ్ఞేషుదీక్షితః । ధారయేదూర్ధ్వపుండ్రాణితు మృదాశుభ్రేణవైష్ణవః ॥ పర్వతాగ్రేనదీతీరేబిల్వమూలేజలాశయే ॥ సింధుతీరేచవల్మీకే హరిక్షేత్రేవిశేషతః। విష్ణోస్స్నానోదకంయత్ర ప్రవాహయతినిత్యశః । శ్రీకృష్ణతులసీమూలే మృదమాహాయభక్తిమాన్ । ధారయేదూర్ధ్వపుండ్రాణి హరిస్తస్యప్రసీదతి । శ్యామంశాంతికరంప్రోక్తం రక్తంవశ్యకరంభవేత్ । శ్రీకరంపీతమిత్యాహుశ్శ్వేతంమోక్షప్రదంశుభం ॥ ఊర్ధ్వపుండ్రమృజుంసౌమ్యం సుపార్శ్వం సుమనోహరం । ఆరభ్యనాసికామూలం లలాటాంతంలిఖేన్మృదా । అశ్వత్థపత్రసంకాశం వేణుపత్రాకృతింతథా । పద్మకుట్మలసంకాశం మోహనంత్రితయంస్మృతం । అంగుష్ఠఃపుష్టిదఃప్రోక్తో మధ్యమాయుష్కరీభవేత్ । అనామికాన్నదానిత్యం ముక్తిదాచప్రదేశినీ । ఏతైరంగుళిభేదైస్తుకారయేన్ననఖైస్స్పృశేత్ ॥

తా ॥ శుభ్రమృత్తికచేనూర్ధ్వపుండ్రమును ధరించినవాడు, సర్వతీర్థములయందు స్నానమాచరించినవాడును, సర్వయజ్ఞములొనర్చినవాడును అగును. పర్వతాగ్రము, నదీతీరము, బిల్వవృక్షమూలము, సముద్రతీరము, వల్మీకము, హరిక్షేత్రము, విష్ణుస్నానోదకము ప్రవహించెడిస్థలము, కృష్ణతులసీమూలము ఈస్థానములయందలి మృత్తికచే నూర్ధ్వపుండ్రమును ధరించినవానికి విష్ణువుప్రసన్నుడగును. ఈమృత్తికశ్యామల వర్ణమగునేని శాంతిని, రక్తవర్ణమగునేని వశ్యమును, పీతవర్ణమగునేని సంపత్తును, శ్వేతవర్ణమగునేని మోక్షమును గలుగజేయును. ఊర్ధ్వపుండ్రము, నాసికామూలముమొదలుకొని లలాటాంత్యభాగమువరకు, వంకరలేనిదిగను, చూచుటకు సౌమ్యముగను, మనోహరముగను, వ్యత్యస్తములులేని పార్శ్వములుకలదిగను రావియాకు, వెదురాకు, తామరమొగ్గ,వీనియాకృతిగలదిగను నుండవలయు. ఊర్ధ్వపుండ్రమును, ధరించుటయందుబొటనవ్రేలుపుష్టిని, నడిమివ్రేలు ఆయుష్యమును, అనామిక- అన్నమును, ప్రదేశినిముక్తినిఇచ్చును. ఇట్లువ్రేళ్లతో నేధరింపవలయు. గోళ్లచేతాకకూడదు.

శ్లో ॥ ఏకాంతినో మహాభాగా స్సర్వభూతహితేరతాః । సాంతరాళం ప్రకుర్వీరన్ పుండ్రం హరిపదాకృతి ॥

తా ॥ సమస్తజీవహితరతులును, పరమైకాంతులునగువారు ఊర్ధ్వపుండ్రమును, విధ్యుక్తరీతిగ, శ్రీహరిపాదాకారముగను, నడుమ అంతరాళముతో గూడినదిగను ధరించవలయు.

శ్లో ॥ అత్రిః— ఊర్ధ్వపుండ్రస్యమధ్యేతు రజనీచూర్ణముత్తమం । లక్ష్మీరూపంధరేన్నిత్య మన్యద్రవ్యం ననిక్షిపేత్ ॥

తా ॥ ఊర్ధ్వపుండ్రమునడుమ లక్ష్మీరూపంబగునుత్తమంబైనహరిద్రాచూర్ణమునుధరించుకొనవలయు. ఇతరద్రవ్యములనుధరించకూడదు.

శ్లో ॥ పాద్మే— లలాటే కేశవంధ్యాయేన్నారాయణమథోదరే । వక్షస్స్థలేమాధవంతు గోవిందంకంఠకూబరే ॥ విష్ణుంచదక్షిణేకుక్షౌబాహౌకేమధుసూదనం । త్రివిక్రమంస్కంధదేశే వామనంవామపార్శ్వకే । శ్రీధరంచాహుమధ్యేతు హృషీకేశంతుతద్భుజే । పృష్ఠేతు పద్మనాభంచ త్రికేదామోదరంన్యసేత్ । ఏవంద్వాదశపుండ్రాణి బ్రాహ్మణస్సతతంధరేత్ । తత్తత్పుండ్రేషుతన్మూర్తిం ధ్యాత్వామంత్రేణధారయేత్ ॥

తా ॥ ఊర్ధ్వపుండ్రములధరించుకొనునప్పుడు, లలాటమున కేశవుని, కడుపున నారాయణుని వక్షస్స్థలమున మాధవుని, కంఠమున గోవిందుని, ఉదరమున దక్షిణభాగమందు విష్ణువును, కుడిభుజమున మధుసూదనుని, దక్షిణస్కంధమున త్రివిక్రముని, ఉదరమున వామభాగమున వామనుని, వామభుజమున శ్రీధరుని, వామస్కంధమున హృషీకేశుని, పృష్ఠమున పద్మనాభుని, త్రికమున (వీపు వెముకయొక్క క్రిందిభాగము) దామోదరుని, ధ్యానించుచు నాయాస్థానములయం దూర్ధ్వపుండ్రముల ధరించవలయు.

శ్లో ॥ అర్ధచంద్రాకృతిస్త్రీణాం ధార్యంపుండ్రంభ్రువోరధః । తన్మధ్యే దీపవద్ధార్యం శ్రీచూర్ణంశ్రీప్రియంశుభం ॥

తా ॥ స్త్రీలు, కనుబొమలకు నడుమక్రిందుగా నర్ధచంద్రాకృ

శిఖా పుండ్రములను, ధ్వాకినదుమ, లక్ష్మీప్రియంబగు శ్రీచూర్ణమును దీపాకారముగా ధరించవలయు.

సంధ్యావందనము.

శ్లో ॥ కులాచారంతుకుర్వీత సంధ్యోపాసనమాదృతః । సూర్యోపాస్తింతతఃకుర్యాదిష్టదేవస్యచార్చనం ॥

తా ॥ కులాచారప్రకారము ఆదరణతోడ త్రికాలములయందు సంధ్యావందనమును, సూర్యోపాస్తిని, ఇష్టదేవతారాధనమును, చేయవలయు

చతుర్విధేచ్ఛలు.

శ్లో ॥ శరీరేజాయతేనిత్యం దేహినాం ప్రాణినాంచతుర్విధా । బుభుక్షాచపిపాసాచ సుషుప్తాసురతస్పృహా ॥

తా ॥ మనుష్యునికి -భోజనేచ్ఛ, ఉదకపానేచ్ఛ, నిద్రాసక్తి, సంభోగేచ్ఛ ఇవిశరీరమున నిత్యముకలుగుచుండును.

భోజనేచ్ఛావిఘాతజదోషములు.

శ్లో ॥ భోజనేచ్ఛావిఘాతాత్స్యాదంగమర్దోఽరుచిశ్శ్రమః । తంద్రాలోచనదౌర్బల్యం ధాతుదాహోబలక్షయః ॥

తా ॥ ఆకలిగొన్నపుడు భుజించనియెడల ఒడలువిరుపు, అరుచి, శ్రమము, కునుకుపాట్లు, ఆలోచన, దౌర్బల్యము, రసాదిధాతువులు దహించుట, బలహీనతకలుగును.

శ్లో ॥ బుభుక్షితోనయోశ్నాతి తస్యాహారేంధనక్షయాత్ । మందీభవతికాయాగ్నిర్యథాచాగ్నిర్నిరింధనః ॥ ఆహారంపచతి శిఖీదోషానాహారవర్జితః పచతి । దోషక్షయేచధాతూన్ పచతిచధాతుక్షయేప్రాణాన్ ॥

తా ॥ ఆకలిగొన్నవాడన్నమును భక్షింపనియెడల, "కట్టెలులేక అగ్నినశించునట్లు" జాఠరాగ్ని, అన్నాద్యాహారమనుకాష్ఠములులేమిం జేసి మందమగును. ఆహారమును జఠరాగ్నివండును. ఆహారములేనివాడు వాతపిత్తాదిదోషముల నశింపజేయును. అవినశించిన రసాదిధాతువులు నశించును. అందువలన ప్రాణములు శరీరమును వదలును. కావున భోజనేచ్ఛాకాలమునందు తప్పకభుజించుచుండవలయు.

పిపాసేచ్ఛాభిఘాతజదోషములు.

శ్లో ॥ విఘాతేనపిపాసాయాః శోషః కంఠాస్యయోర్భవేత్ । శ్రవణస్యావరోధశ్చ రక్తశోషో హృదివ్యథా ॥

తా ॥ దప్పిని ఆపుటవలన, కంఠము, నోరు రక్తము ఎండుట చెవులువినరాకుండుట, హృదయమునపీడ కలుగును.

నిద్రాభిఘాతజదోషములు.

శ్లో ॥ నిద్రావిఘాతతో జృంభా శిరోలోచనగౌరవం । అంగమర్ద స్తథాతంద్రా స్యాదన్నాపాకపవచ ॥

తా ॥ నిద్రగాచుటవలన, ఆవలింతలు; శిరమునందును కన్నులయందును బరువు, ఒడలువిరువు, తూగుట, అన్నము జీర్ణింపకుండుట, ఇవికలుగును.

వ్యవాయవిఘాతజదోషము.

శ్లో ॥ అవ్యవాయాన్మేహమేదో వృద్ధిశ్శిథిలతా తనోః ॥

తా ॥ స్త్రీసంభోగములేకుండిన, మేహము మేదస్సు వృద్ధిజెందును, అవయవములుసడలిపోవును.

భోజనవిధి.

శ్లో ॥ యామమధ్యేనభోక్తవ్యం యామ్యయుగ్మం నలంఘయేత్ । యామమధ్యేరసోత్పత్తి ర్యామయుగ్మాద్బలక్షయః ॥

తా ॥ ఉదయమున జాములోపల రసాద్యుత్పత్తి కాలమగుటంజేసి అప్పుడుభుజింపక, ఒకజామునకుపైగా రెండుజాములకులోపలభుజింపవలయు. రెండుజాములు దాటిన బలముక్షీణించును.

శ్లో॥ యథోక్తగుణసంపన్నముపసేవేతభోజనం ।విచార్యదోషకాలాదీన్ కాలయోరుభయోరపి ॥ సాయంప్రాతర్మనుష్యాణామశనంశ్రుతినోదితం । నాంతరాభోజనంకుర్యా దగ్నిహోత్రసమోవిధిః॥

తా ॥ రెండుకాలములయందును, దోషకాలములను విచారించి శాస్త్రోక్తగుణములచేనిండిన భోజనమును చేయవలయు. పగటిపూటను

రాత్రిపూటను మాత్రము భుజించవలయు.తోగాని యితర కాలములయందు భుజింపఁగూడదని శ్రుతిచే జెప్పబడియున్నది.

శ్లో॥ఆహారేవిసర్జనేకుర్యా న్నిర్హారమపిసర్వదా। శుభాభ్యాంలక్ష్మ్య పేతస్స్యా త్ర్పకాశే హీయతేశ్రియా ॥ ఆహారనిర్హారవిహారయోగాస్స దైవసద్భిర్విజనేవిధేయాః ॥

తా॥ భోజనమొనర్చుట, మలమూత్రముల విసర్జించుట,సంభోగము ఇవిజనులు లేనిచోటచేసిన లక్ష్మీకరముగనుండును. జనులుగలచోట నొనర్చిన లక్ష్మీనాశముగలుగును.

భోజనస్థానము.

శ్లో॥ స్వచ్ఛంవ్యజకరంలిప్తం గోమయాద్యైర్మనోహరం। సుధా ధవలితంసమ్యక్ప్రతిమాద్యైర్విచిత్రితం ॥ దుష్టశబ్దాదిరహితం తచ్ఛస్తం భోజనాలయం ॥

తా॥ శుభ్రముగా నూడ్చ బడినదియు, గోమయాదులచే నలకబడినదియు, మనోహరమైనదియు, తెల్లనిసున్నముచే పూయబడినదియు, చిత్తరువులు అద్దములు మొదలగువానిచే జిత్రితమైనదియు దుష్టశబ్దములు మొదలగునవిలేనిదియునగు భోజనాలయము ప్రశస్తమైనది.

భోజనకాలనిషిద్ధదృష్టి.

శ్లో॥ హీనదీనక్షుధార్తానాం పాపపాషండరోగిణాం। కుక్కుటాహిశునాందృష్టిర్భోజనేనైవశోభనా ॥

తా॥ అల్పుడు, దీనుడు, ఆకలిచే బీడింపబడినవారు, పాపులు, పాషండులు, రోగులు వీరిదృష్టియు, సర్పములు, కోళ్లు, కుక్కలు వీనిదృష్టియు, భోజనకాలమునందు అశుభకరము.

శుభదృష్టి,

శ్లో॥ పితృమాతృ సుహృద్వైద్యపాకకృద్ధంస బర్హిణాం। సారసస్యచకోరస్య భోజనే దృష్టిరుత్తమా ॥

తా॥ తల్లి, తండ్రి, స్నేహితులు, వైద్యుడు, వంటవాడు, వీరి

దృష్టియు, హంసలు, నెమళ్లు, బెగ్గురు, చకోర పక్షులు, పశుదృష్టియు భోజనకాలమునందు శుభకరము.

దృష్టిదోషనివారణోపాయము.

శ్లో ॥ అన్నంబ్రహ్మరసోవిష్ణు ర్భోక్తాదేవోమహేశ్వరః। ఇతిసం చింత్యభుంజానో దృష్టిదోషైర్నలిప్యతే ॥ అంజనీగర్భసంభూతం కుమారంబ్రహ్మచారిణం। దృష్టిదోషవినాశాయ హనుమంతంస్మరామ్యహం ॥

తా॥ ఈశ్లోకములు రెంటినిధ్యానించి పఠించిన భోజనకాలమునందలి దృష్టిదోషము తొలగును.

భోజనపాత్రము.

శ్లో ॥ హైమేవా రాజతేకాంస్యే ఆయసేకాచనిర్మితే। పాత్రే పత్రమయేవాపి నరఃకుర్వీతభోజనం ॥

తా ॥ బంగారు, వెండి, కంచు, ఇనుము, గాజు, లొయ్య, వీనిసంబంధమయిన పాత్రములయందుగాని ఆకులయందుగాని భోజనముచేయవలయు.

భోజనపాత్రగుణము.

శ్లో ॥ దోషహృద్దృష్టిదం పథ్యంహైమంభోజనభాజనం। రౌప్యం భవతిచక్షుష్యం పిత్తహృత్కఫవాతకృత్ ॥ కాంస్యంబుద్ధి ప్రదంరుచ్యం రక్తపిత్తప్రసాదనం। పైత్తలంవాతకృద్రూక్షముష్ణం కృమికఫప్రణుత్ ।। ఆయసేకాచపాత్రేచభోజనం సిద్ధికారకం। శోథపాండుహరంబల్యం కామలాపహముత్తమం। శైలజేమృణ్మయేపాత్రే భోజనంశ్రీనివారణం। దారూద్భవంవిశేషేణరుచిదంశ్లేష్మకారిచ। పాత్రంపత్రమయంరుచ్యం దీపనం విషపాపనుత్ ॥

తా ॥ బంగారు పాత్రమునందు భుజించిన దోషములుహరించి మంచిదృష్టికలుగును. పథ్యకర్మంబుగనుండును. వెండిపాత్రము నేత్రములకు మేలును, పిత్తశాంతిని, వాతప్రకోపమును చేయును. కంచుపాత్రము బుద్ధిని రుచిని ఇచ్చును. రక్తపిత్తమును బోగొట్టును. పిత్తమును వాతము

న్ని త్రాణముసు ఉష్ణమును చేయును, కృములను కఫమునుపోగొట్టును. ఇను ము గాజు పాత్రములు బుద్ధి బలమును వృద్ధి చేయును, వాత- పాండు- కామిలి - శిరోగములహరింపజేయును. తాతిమరిగెలు - మట్టిపాత్రము లుసంపదనుతొలగించును. కొయ్యపాత్రములు రుచిని కఫమును చేయును, పత్రములతో గూర్చబడిన పాత్రములు రుచిని అగ్నిదీపనమును చేయును, విషపాపముల హరింపజేయును.

శ్లో॥ కంభాపత్రేశనంహృద్యంరుచ్యం వృష్యంబలాగ్నిదం। విషత్రమానిలాస్రేష్యహితం పాండానశస్యతే ॥ పాలాశపత్రంచమరుత్శ్లేష్మగుల్మోదరక్రిమీన్ । నిహన్త్యాత్పీనసంకాసం జ్వరంచైవాతిదారుణం । పత్రంతుక్షీరవృక్షాణాం తృష్ణాదాహాస్రపిత్తనుత్ । నలినాదిదలంరూక్షంనిందితంభోజనేహిమం ॥

తా॥ అరటియాకునందు భుజించిన హృద్యముగను రుచికరముగను, ధాతువృద్ధి కరముగనునుండును. బలము అగ్నిదీపనము కలుగును. విషము- బతలిక- వాతరక్తరోగము వీనియందు హితముగను, పాండురోగమునం దహితముగనునుండును. మోదుగాకు, వాతము కఫము గుల్మము ఉదరము క్రిములు పీనస కాసము అతిదారుణజ్వరము వీనిని పోగొట్టును. మఱ్ఱి, జువ్వి మొదలగు క్షీరవృక్షపత్రములు - దప్పి, తాపము, రక్తపిత్తము శిరోగముల హరింపజేయును, తామర మొదలయిన యాకులు రూక్షను చలువనుచేయును - భోజనమునందు నిందితములుగనుండును.

భోజనమునకు ముందు భక్షింప దగినవి.

శ్లో॥ భోజనాగ్రేసదాపథ్యం లవణార్ద్రక భక్షణం । రోచనం దీపనంవహ్నే జిహ్వాకంఠ విశోధనం ॥

తా॥ భోజనమునకుముందుగ అల్లమును, సైంధవలవణమును చేర్చిభక్షించిన రుచి అగ్నిదీపనముగలుగును, నాలుకకంఠము ఇవిపరిశుద్ధియగును.

శ్లో॥ శ్రమాదర్ఘ్యంతు చేత్సైవెత్తత్రాంబునపిబేద్బహు । షుత్త్యేతుకటినేభుక్త్యే యద్దత్తం తస్యతేజలం । తథాచభోజనస్యాంతే పీతమంఖుబలప్రదం ॥

తా॥ ద్రవపదార్థముతో జేర్పబడిన అన్నమును భుజించునప్పుడు విశేషముగనుదకమును త్రాగగూడదు, గట్టిగాను పానముతో భుజించునప్పుడు యథేష్టముగను దకమును త్రాగవచ్చును, అల్పభోజనాంతమున జలపానముచేసిన బలముగలుగును.

శ్లో॥ గురుపిష్టమయంద్రవ్యం తండులాన్ పృథుకానపి । నజాతుభుక్తవాన్ ఖాదేన్మాత్రాం ఖాదేద్బుభుక్షితః ॥ ఘృతపూర్వం సమశ్నీయాత్కఠినం ప్రాక్తతో మృదు। అంతే పునర్ద్రవాశీతు బలారోగ్యంనముంచతి ॥

తా॥ అన్నమును భుజించినపిదప గురుత్వకర పదార్థములు పిండిపదార్థములు వేపుడుబియ్యము అటుకులు వీనిని ఎప్పుడును భక్షింపగూడదు, ఆకలిగొన్నవారుకొంచెముగ భక్షింపదగును, భోజనారంభమున రొట్టెలు భక్ష్యములు మొదలగు కఠినపదార్థములను నేతితోడను, భోజనమధ్యమున అన్నముమొదలగు మృదుపదార్థములను, భోజనాంతమున పెరుగు పాలు మొదలగు ద్రవపదార్థములతోడను భుజించిన శరీరమునకు బలారోగ్యములు గలుగును.

శ్లో॥ అత్యుష్ణాన్నం బలంహంతి శీతంశుష్కం చదుర్జరం । అతిక్లిన్నంగ్లానికరం యుక్తియుక్తం హిభోజనం । అతిద్రుతాశితాహారో గుణాన్ దోషాన్నవిందతి ।భోజ్యంశీతమహృద్యంచ స్యాద్విలంబితమశ్నతః ॥

తా॥ మిక్కిలి వేడియన్నము, బలమును నశింపజేయును. మిక్కిలి చల్లనిది ఎండినది శరీరశైథిల్యమును గలుగజేయును. మిక్కిలితడిసిన అన్నము బడలికను గలిగించును. కావున మనుష్యుడు యుక్తియుక్తముగ, కొంచెముష్ణముగలిగి భోజ్యంబైనయన్నమును భుజింపవలయు. మిక్కిలిశీఘ్రముగ భుజించువాడు ఆహారముయొక్క గుణదోషముల నెరుంగజాలడు, మిక్కిలి యాలస్యముగ భుజించిన భోజ్యపదార్థములు చల్లనై రుచిదప్పునుగావున అత్యంతాలస్యము అత్యంతవేగము లేక సమకాలమున భుజించవలయు.

చతుర్విధాగ్నిపరత్వభోజనవిధి,

శ్లో॥ మందస్తీక్ష్ణోవిషమస్సమశ్చేవహ్నిశ్చతుర్విధఃప్రాణినాం । లఘుమందేగురుతీక్ష్ణేస్నిగ్ధంవిషమేసమేసమంభోజ్యం ॥

తా ॥ మనుష్యులకు జఠరాగ్ని మందము, తీక్ష్ణము, విషమము, సమము, అని నాలుగువిధములుగనుండును. మందాగ్నిగలవాడు లఘుపదార్థములను, తీక్ష్ణాగ్నిగలవాడు గురుపదార్థములను, విషమాగ్నిగలవాడు స్నిగ్ధపదార్థములను. సమాగ్నిగలవాడు గురులఘుత్వములులేని సమపదార్థములనుభక్షించవలయు.

శ్లో ॥ పత్న్యంవిహితశృంగారాం ప్రాప్యభోజనమండపం । యథాచాగ్నిబలంవీక్ష్య కుర్యాద్భోజనకంనరః । ఏకఏవనభుంజీత యదీచ్ఛేత్సిద్ధిమాత్మనః । ద్విత్రిభిర్బహుభిస్సార్థంభోజనంతుదివానిశం ॥

తా ॥ గృహస్థుడు, భోజనమండపమునజేరి తగినయలంకారముతో నొప్పుచున్న భార్యచేవడ్డింపబడిన యన్నాది పదార్థములను తనయగ్నిబలమునుచూచి భుజింపవలయు. ఆయురారోగ్యాది సిద్ధుల నపేక్షించువాడు తానొకడుగా భుజింపగూడదు. ఇద్దరు ముగ్గురితోగాని బహుమందితోగాని రాత్రింబగళ్లు భుజింపవలయు.

స్థలశుద్ధి.

శ్లో ॥ ఉపలిప్తేశుచౌదేశేచతురస్రంత్రికోణకం । వర్తులంచార్ధచంద్రంచవిప్రాదీనాంచమండలం ॥

తా ॥ అలుకబడిన పరిశుద్ధస్థానమందు భోజనపాత్రముంచుటకు బ్రాహ్మణులు చచ్చౌకముగను, క్షత్రియులు ముక్కోణముగను, వైశ్యులు గుండ్రముగను, శూద్రులు అర్ధచంద్రాకారముగను, నుదకముచే మండలములను చేయవలయు.

శ్లో ॥ పంచాశత్పలికంకాంస్యం స్థాపయేత్తత్రరాజతం । సౌవర్ణంవాథపత్రైర్వాని క్షిప్తంభోజనంశుభం ॥

తా ॥ ఏబదిపలములయెత్తు, కంచు, వెండి, బంగారు లోహములలో దేనిచేనైనను పత్రములచేనైనను నిర్మింపబడిన పాత్రములయందు భోజనము శుభకరము.

అన్నాదిస్థాపనక్రమము,

శ్లో ॥ శాకాదీన్పురతస్స్థాప్య భక్ష్యంభోజ్యంచ కామతః । అన్నం మధ్యే ప్రతిష్ఠాప్య దక్షిణేఘృతపాయసౌ ॥ హస్తౌపాదౌతథైవాస్యం ప్రక్షాల్యాన్నంప్రణమ్యచ । తతోగ్రాసాన్సముద్ధృత్య గవాంచవినివేదయేత్ ॥ బాలాన్సువాసినీవృద్ధ గర్భిణ్యాతురకన్యకాః । సంభోజ్యాతిథివృద్ధాంశ్చ దంపత్యోశ్శేషభోజనం ॥

తా ॥ శాకాదిపదార్థములను ముందరను, భక్ష్యభోజ్యపదార్థములను ఇచ్ఛానుసారముగను, అన్నమునునడుమను కుడిప్రక్కన ఘృతపాయసములను, ఉనిచి, హస్తపాదములను శోధించుకొని యాచమనముచేసి అన్నమును బ్రహ్మస్వరూపముగా ధ్యానించి కబళములనెత్తి గోవులకునివేదనచేసి బాలురను ముత్తయిదువలను వృద్ధులను గర్భిణులను రోగులను కన్యకలను అతిథులనుభుజింపజేసి మిగిలినదానినిదంపతులుభుజించవలయు.

భోజనసమయనియమము.

శ్లో ॥ భుంజానోనబహుబ్రూయాన్ననిందేదపికించన । జుగుప్సితకథాంనైవశృణుయాదపివావదేత్ ॥

తా ॥ భోజనముచేయునప్పుడు విశేషసంభాషణము పరనిందచేయగూడదు. నీచకథలనుచెప్పుట వినుటకూడదు.

శ్లో ॥ ఈర్ష్యాభయక్రోధపరిప్లుతేనలుబ్ధేనరుగ్దైన్యనిపీడితేన । విద్వేషయుక్తేనచ సేవ్యమానమన్నంనసమ్యక్పరిపాకమేతి ॥

తా ॥ భుజించునపుడు, ఈర్ష్య, భయక్రోధములు, లుబ్ధత్వము, రోగము, దైన్యము, ద్వేషయుక్త మనస్సు ఇవికలిగియుండినయెడఅన్నము జీర్ణింపదు.

శ్లో ॥ యోవేష్టితశిరాభుంక్తే యోభుంక్తే దక్షిణాముఖః । వామపాదకరస్థిత్వా తద్వైరక్షాంసి భుంజతే ॥

తా ॥ శిరమునకు వస్త్రమును చుట్టుకొనియు, దక్షిణముఖముగ గూర్చుండియు ఎడమకాలిమీద చేయినునిచికొనియు, నిలుచుండియు భుజించిన ఆయన్నము రాక్షసులకుచెందును.

శ్లో॥ ఆయుష్యం ప్రాఙ్ముఖో భుంక్తే యశస్యం దక్షిణాముఖః। శ్రియం ప్రత్యఙ్ముఖో భుంక్తే ఋతింభుంక్తే హ్యుదఙ్ముఖః॥

తా॥ తూర్పుముఖముగా గూర్చుని భుజించిన ఆయుర్వృద్ధి, దక్షిణముఖమునందు - యశస్సు, పడమటి ముఖంబున- సంపద, ఉత్తరముఖమున మరణమునుగలుగును.

శ్లో॥ పాదుకస్థోన భుంజీత పర్యంకస్థస్థితోపివా। శ్వానచండాల దృక్చైవభోజనం పరివర్జయేత్॥

తా॥ పాదరక్షలు తొడిగికొనిగాని, మంచము పైనగూర్చునిగాని. కుక్కలు మాలవాడు చూచుచుండగగాని భుజింపగూడదు.

శ్లో॥ అన్నాద్యేకీటసంయుక్తమక్షికాకేశ దూషితే। తదంతరాస్పృశేచ్చాప స్తదన్నం భస్మనా స్పృశేత్॥

తా॥ అన్నమును, పురుగులు, వెంట్రుకలు ఇవితాకిన యెడల, జలమును కొంచెము భస్మమును చల్లవలయు.

శ్లో॥ ఏకపంక్త్యుపవిష్టానాంవిప్రాణాం సహభోజనే। యద్యేకోపిత్యజత్పాత్రం శేష మన్నంనభోజయేత్॥

తా॥ ఒకపంక్తిగా గూర్చుని భోజనము చేయువారిలో నొకడు ముందుగ పాత్రనువిడిచి లేచిపోయిన మిగిలినవారు తమపాత్రముల యందు మిగిలిన యన్నమును తినగూడదు.

శ్లో॥ బహుస్తోకముకాలేవా జ్ఞేయంతద్విషమాశనం। ఆలస్యగౌరవాటోపశబ్దాంశ్చకురుతేభృశం। హీనమాత్రంతనోః కార్శ్యంకరోతిచ బలక్షయం॥

తా॥ మిక్కిలిస్వల్పముగభుజించినను, అకాలమున భుజించినను అది విషమాశనమనబడును. అటులజేయుటవలన - ఆలస్యము, గురుత్వము కడుపులోసడగుడమనుట ఈదోషములనుజేయును కేవల స్వల్పాహారము శరీరమును కృశింపజేసి బలమునుక్షయింపజేయును.

శ్లో॥ నాప్రాప్తకాలంభుంజీతహీనాధికమథాపివా। అప్రాప్తకాలే భుంజానో అసమర్థతనుర్నరః॥ తాంస్తాన్ వ్యాధీనవాప్నోతి మరణంచాధిగచ్ఛతి। కాలేతీతేశ్నతోజంతో ర్వాయునోపహతేనలే॥ కృచ్ఛ్రాద్విపచ్యతేభుక్తంనస్యాద్వోచ్ఛిత్తం పునస్స్పృహా। తస్మాత్సం

సత్పృతింయుక్త్యాదోషైరేతైర్వివర్జితః । సుఖాసనోగుణైర్యుక్త ముపసేవేతభోజనం । దౌర్మనస్యం భయంక్రోధంభుంజానః పరివర్జయేత్ ॥

తా ॥ కాలముకాకమునుభుజించినను, ఎక్కువతక్కువగా భుజించినను, శరీరసామర్థ్యముచెడి యనేకవ్యాధులనుజెంది మరణమును సగా పొందును. కాలమతిక్రమించినయెడల వాయుప్రకోపముచే జఠరాగ్నిచెడి ఆలస్యముగనతికష్టముచేత జీర్ణముకనవచ్చును. మరలభుజించుట కిష్టముగలుగదు. కావునమనుజుడు బాగుగ సంస్కరింపబడిన యన్నము పూర్వోక్త దోషములులేక, సుఖాసీనుడైయుక్తిచే భుజింపవలయు. భుజించునపుడు ఈర్ష్యాదులచే మనస్సును జెరుచుకొనుట, భయము క్రోధమువీనిని వర్జింపవలయు.

భోజనప్రమాణము.

శ్లో ॥ కుక్షేర్భాగద్వయంభోజ్యైస్తృతీయంవారిపూరయేత్ । వాయోస్సంచరణార్థాయ చతుర్థమవశేషయేత్ ॥

తా ॥ తనకుక్షిలో రెండుభాగములను భోజ్యపదార్థములచే నింపవలయు. మూడవభాగము నుదకముచే నిండించవలయు. వాయువు సంచరించు నిమిత్తము నాలవభాగమును మిగిలించవలయు.

జలప్రమాణము.

శ్లో ॥ అత్యంబుపానాన్నవిపచ్యతేన్నం నిరంబునాపానాచ్చసఏవ దోషః । తస్మాన్నరోవహ్నివివర్ధనాయ ముహుర్ముహుర్వారిపిబేదభూరి ॥ భుక్తస్యాదౌజలంపీతం కార్శ్యమందాగ్నిదోషకృత్ । మధ్యేగ్నిదీపనం శ్రేష్ఠమంతేస్థౌల్యకఫప్రదం ॥

తా ॥ భుజించునపుడు జలమును మిక్కిలి త్రాగినను, త్రాగకుండినను అన్నముబాగుగ పక్వముకాదు కావున అన్నముజీర్ణించి యగ్నిదీపనముగలుగుటకు, పలుమారుస్వల్పముగజలమును త్రాగవలయు, భోజనమునకు ముందు జలపానముచేసిన శరీరకార్శ్యము అగ్నిమాంద్యము కలుగును. భోజనమధ్యమున నుదకమును త్రావిన అగ్నిదీపనముగలుగును. భోజ

ప్రాంతమున బుచ్చుకొనిన శరీరమును బలియజేసికఫమును బుట్టించును.

భుజించినపిదప క్షీరపానము.

శ్లో॥ విదాహీన్యన్నపానాని యానిభుంక్తేహిమానవః। తద్విదాహప్రశాంత్యర్థం భోజనాంతేపయఃపిబేత్ ॥ కుర్యాత్ క్షీరాంతమాహారంనదధ్యంతంకదాచన। లవణామ్లకటూష్ణాని విదాహీన్యత్తియానితు। తద్దోషంహర్తుమాహారంమధురేణ సమాపయేత్ ॥

తా॥ భోజనాంతమునక్షీరపానమొనర్చిన, అన్నపానాదులవలన గలిగినవిదాహాదిదోషములుశమించును, భోజనమును పాలతోముగించవలయునుగాని పెరుగుతోముగింపగూడదు. ఉప్పు-పులుసు,కారముగలపదార్థములు, ఉష్ణవిదాహకరపదార్థములు వీనిని భక్షించిన యెడలవాని దోషముశమించుటకై మధురాహారముచే భోజనమును ముగింపవలయు.

ఆవుపాల గుణము.

శ్లో॥ గోదుగ్ధం మధురంశీతం గురుహృద్యంరసాయనం। వయసస్థాపనంస్వాదుస్నిగ్ధంపథ్యతమంమతం। రుచ్యంబల్యంశుక్రలంచ మేధ్యంపుష్టిప్రదాయకం। కాంతికృత్తృప్తిజనకంవాతేపిత్తేవిషేభ్రమే। రక్తపిత్తేవాతరక్తే దాహేచైవాతిసారకే। ఉదావర్తేమదేకాసే శ్వాసేజీర్ణజ్వరేతృషి। ఉదరేమూత్రకృచ్ఛ్రేచగుల్మేశూలేఽమ్లపిత్తకే। అధావర్ణస్యపస్మారేక్షయేపాండావతిశ్రమే। యోనిరోగేగర్భపాతేనేత్రరోగేహితావహం॥ పథ్యంప్రవాహికాయాంచప్రవదంతిభిషగ్వరాః॥

తా॥ ఆవుపాలుమధురముగను శీతముగను మనోహరముగనునుండును. గురుత్వమునుచేయును, ముదిమినిపోగొట్టును, వయస్సునునిలుపును స్నిగ్ధముగను, పథ్యకారిగనునుండును. రుచిని, బలమును, శుక్రమును బుద్ధిని పుష్టిని వృద్ధిచేయును, కాంతిని తృప్తిని ఇచ్చును. వాతము, పిత్తము, విషము, భ్రమ,రక్తపిత్తము, వాతరక్తము, తాపము, అతిసారము, ఉదావర్తము, మదము, కాసము,శ్వాసము, జీర్ణజ్వరము, దప్పి,ఉదరము, మూత్రకృచ్ఛ్రము, గుల్మము, శూల, ఆమ్లపిత్తము, అర్శోరోగము, అప

స్మారము, క్షయము, పాండువు, యోనిరోగము, గర్భపాతము, నేత్రరోగము, ప్రవాహికారోగము ఈరోగములయందు ఆవుపాలుపథ్యకరము.

గోజాతిపరత్వక్షీరగుణము.

శ్లో ॥ కృష్ణాయాగోర్భవేద్దుగ్ధం వాతపిత్తకఫప్రణుత్ । పీతాయాః వాతపిత్తఘ్నం రక్తాయావాతహృత్పరం । వాతఘ్నంచిత్రవర్ణాయాశ్శ్వేతాయాః కఫకృద్గురు । బాలవత్సావివత్సానాంగవాంక్షీరంత్రిదోషకృత్ । బష్కయిణ్యాస్త్రిదోషఘ్నం తర్పణంబలదంపయః । పిణ్యాకకార్పాసభోక్తౄణాం క్షీరంగురుకఫప్రదం । నిద్రారేతోబలస్థౌల్య వహ్నిమాంద్యకరంహితం । గవాంపలాలభోక్తౄణాం దుగ్ధంయవసభోక్తౄణాం । కథితంమునిభిర్వైద్యైస్సర్వరోగహితావహం । తరుణీనాంగవాందుగ్ధం మధురంచరసాయనం । త్రిదోషనాశకంచైవ వృద్ధాయాదుర్బలంస్మృతం । సగర్భాయాస్సముద్దిష్టంత్రిమాసోర్ధ్వంచపిత్తలం । క్షారంచమధురంచైవ స్మృతంవైశోషకారకం । ధారోష్ణంతుగవాందుగ్ధం వృష్యంధాతుప్రవర్ధనం । నిద్రాకాంతికరంస్నిగ్ధం పథ్యంస్యాద్వహ్నిదీపనం । అమృతేనసమంప్రోక్తం సర్వాతంకవినాశనం । సపాదప్రహరాదూర్ధ్వం త్రిదోషజనకంభవేత్ ॥

తా ॥ నల్లగోవుపాలుశ్రేష్ఠమైనది - వాతపిత్తకఫదోషములహరించును. పచ్చగోవుపాలు పిత్తమునుహరించును. ఎఱ్ఱనిదిచిత్రవర్ణముగలదియగు గోవుపాలు వాతమునుహరించును. తెల్లగోవుపాలు గురుత్వమునుకఫమునుచేయును. లేతదూడగలదియు, దూడలేనిదియునగు ఆవుపాలు త్రిదోషములనుచేయును. చిరకాలమునకీనగోవుపాలు త్రిదోషముల హరించజేయును. తృప్తినిబలమును ఇచ్చును. తెలికపిండి, ప్రత్తిగింజలు అన్నము తినిన ఆవుపాలు గురుత్వమునుకఫమునుచేయును, నిద్రను రేతస్సును, బలమును స్థౌల్యమును అగ్నిమాంద్యమునుకలుగజేయును చలువగనుండును. మాంసమును గడ్డిని తినిన ఆవుపాలు సర్వరోగములయందు హితకరము. తొలియీతగల ఆవుపాలు మధురముగనుండును. ముదిమిచేపోగొట్టును, త్రిదో

ఘ్నములహరించును. ముసలియావుపాలు బలహీనమునుచేయును. మూడు నెలలుకడచిన గర్భముగలయావుపాలుపిత్తరోగమును శోషనుపుట్టించును. ఉప్పగనుండును. అప్పుడుధారగా పితకబడుచున్నపాలు ధారోష్ణమన బడును. అదివీర్యపుష్టిని సప్తధాతువుల వృద్ధిని, నిద్రనుకాంతినిచేయును. స్నిగ్ధముగ పథ్యకరముగ రుచిగనుండును. అగ్నిదీపనమునుచేయును, సమస్తరోగములును పోవును. ౧। జాముకుపైన బుచ్చుకొనిన త్రిదోషములఁ బుట్టించును.

బఱ్ఱెపాలగుణము.

శ్లో॥ మహిష్యామధురందుగ్ధం పాకేశీతంచపౌష్టికం। స్నిగ్ధంనిద్రాకరంబల్యంగురువృష్యంచశుక్రలం । పిత్తదాహశ్రమఘ్నంచ కఫాలస్యరుచిప్రదం । అభిష్యందిచ సంప్రోక్తమగ్నిమాంద్యకరంమతం ॥

తా॥ బఱ్ఱెపాలు మధురముగను, పాకకాలమున శైత్యముచేయునదిగనునుండును. పుష్టినిమెఱుగును నిద్రనుబలమును గురుత్వమును ధాతువృద్ధిని శుక్రవృద్ధినిచేయును. పిత్తము- దాహము - శ్రమము - వీనినిహరించును- కఫమును- ఆలస్యమును- రుచిని అగ్నిమాంద్యమును చేయును,

క్షీరపాననిషేధకాలము.

నవజ్వరేచాగ్నిమాంద్యే కుష్ఠేచైవామదోషకే । ప్రశస్తంనపయః పానంకృమిరోగేవిశేషతః ॥

తా॥ నూతనజ్వరము, అగ్నిమాంద్యము, ఆమదోషము, వీనియందును, విశేషముగ క్రిమిరోగమునందును, పాలుత్రాగగూడదు.

ద్రవ్యసంయుక్తక్షీరగుణము.

శర్కరాసహితంక్షీరం రుచికృద్వాతనాశనం । తథాసితోపలాయుక్తం శుక్రదందోషనాశకం । సగుడంమూత్రకృచ్ఛ్రఘ్నంపిత్తశ్లేష్మకరంమతం ॥

తా॥ పాలలోచక్కెరగలిపి పుచ్చుకొనినరుచినిగలిగించును, వాతముహరించును. కలకండచేర్చిన శుక్రవృద్ధిగలిగి త్రిదోషములు నశించును.

బెల్లమును జేర్చిన మూత్రకృచ్ఛ్ర రోగముపోవును, పిత్తశ్లేష్మములు ప్రకోపించును.

శ్లో ॥ పక్వమామ్రంసుమధురం గోస్తనీమాక్షికంఘృతం । నవనీతం సశృంగబేరంశ్యామాచశ్యామధూషణం ॥ సితాశివాచపృథుకాపటోలం నాగరాశివాః । క్షీరేణసహసంసేవ్యాహితాస్స్యస్సర్వితాఇమే॥

తా ॥ తియ్యమామిడిపండు, ద్రాక్షపండు, తేనె, నెయ్యి-, వెన్న, అల్లము- పిప్పళ్లు-మిరియాలు-చక్కెర- కరక్కాయ, అటుకులు- పొట్లకాయ- సొంటి, నెల్లికాయ- ఈపదార్థములతో పాలను త్రాగిన హితముగ నుండును.

శ్లో ॥ మత్స్యమాంసపటుముద్గమూలకైఃకుష్ఠమావహతి సేవితం పయః । శాకజాంబవసురాదికైస్తథామారయత్యబుధమాశుసర్పవత్ ॥ నైకథ్యంపయసాశ్నీయాత్సర్వముష్ణం ద్రవాద్రవం । తైలంకపిత్థంజంబీరం పనసంమాతులుంగకం । వాంశంకరీరంబదరంకదల్యామ్లంచదాడిమం ।ఫలమీదృగ్విధంచాన్యంశద్వద్బిల్వఫలానిచ । జనఃక్షీరవిరుద్ధానిభుంజీయాశ్చేద్ధితత్సహ । బాధిర్యంమూకతాంచైవ వైరూప్యంచాగ్నిమందతాం । మరణంచాప్యవాప్నోతి తస్మాత్తత్పరివర్జయేత్ ॥

తా ॥ మత్స్యమాంసము, ఉప్పు, పెసలు, ముల్లంగి, వీనిని చేర్చి పాలను త్రాగిన కుష్ఠరోగముగలుగును - వంకాయలు మొదలగు పదార్థములతోడను, నేరేడుపండు- మద్యము- వీనితోడను పాలను త్రాగినయెడల సర్పమువలె మృత్యుతుల్యముగనుండును. అన్నివిధములగు ద్రవపదార్థములు- గట్టిపదార్థములు- ఉష్ణపదార్థములు వీనితోగూడ పాలను త్రాగగూడదు-నూనె- వెలగ- పనస- నిమ్మ- మాదీఫలము- వెదురుమొలకలు, రేగు అరటి- పుల్లదానిమ్మ- మారేడు ఈపండ్లుపాలకు విరుద్ధపదార్థములు- వీనిని పాలతోగూడ భక్షించిన చెవుడు- మూగతనము - కురూపము - అగ్నిమాంద్యము కలుగును. విశేషముగభక్షించిన మృత్యుతుల్యముగ నుండును.

శ్లో ॥ క్షీరంనభుంజీతకదాప్యతప్తంతప్తంచనైతల్లవణేనసార్ధం ।

పిష్టాన్నసంధానకపాయముద్గకోశాతకీకందఫలాగికైశ్చ ॥

తా ॥ పాలనుకాచకుండా ఎప్పుడును త్రాగకగూడదు. కాచిన పాలను ఉప్పువేసి త్రాగకగూడదు. ఉప్పువేసిచేయబడిన పిండిపదార్థము లు- ఊరగాయలు- వగరు పదార్థములు- పెసలు- బీరకాయ, కంద-పం డ్లు- వీనితోడపాలనుత్రాగకగూడదు.

భోజనానంతరక్రియ.

శ్లో ॥ ఆచమ్యజలయుక్తాభ్యాం పాణిభ్యాంచక్షుషీస్పృశేత్ ।భు క్త్వాపాణితలేఘృష్ట్వాచక్షుషోర్యదిదీయతే । అచిరేణైవతద్వారితిమిరా ణివ్యపోహతి ॥

తా ॥ ఇట్లుభుజించినవెనుక లేచి ఆచమనముచేసిహస్తపాదముల శోధించుకొని తడిచేతులతో కన్నులదుడుచుకొనవలయు. దానివలననేత్ర ములయందలి తిమిరరోగములుహరించును.

శ్లో ॥ అగస్త్యంకుంభకర్ణంచ శనించబడబానలం। ఆహారపాచనా ర్థాయస్మరేద్భీమంచపంచమం ॥ ఇత్యుచ్చార్యస్వహస్తేన పరిమార్జ్యతథో దరం । అనాయాసప్రదాయాని కుర్యాత్కర్మాణ్యతంద్రితః ॥

తా ॥ భోజనముచేసినపిదప "అగస్త్యంకుంభకర్ణంచ" అనుశ్లో కమునందు జెప్పబడిన యగస్త్యాదులను ధ్యానించి యుదరమునుజేతదడవి కొని,ఆయాసకరకార్యముల జేయక యు,వెంటనేనిద్రింపకయునుండవలయు.

శ్లో ॥ భుక్త్వాశతపదంగచ్ఛేచ్ఛనైస్తేనతుజాయతే । అన్నసంఘాత శైథిల్యం గ్రీవాజానుకటీసుఖం । భుక్త్వోపవిశతస్తుందం శయానస్యతుపు ష్టతా । ఆయుశ్చంక్రమమాణస్యమృత్యుర్ధావతిధావతః ॥

తా ॥ భోజనముచేసినపిమ్మట, నూఱడుగులు మెల్లగనడచిన అన్న ముస్వస్థానమునజేరి, మెడ, మోకాళ్లు, కటిప్రదేశము, వీనియందు సౌఖ్య ముగలుగును, భుజించినతోడనే కూర్చుండిన కడుపుపెద్దదియగును, పండు కొనిన మేదస్సధికంబై పుష్టికలుగును, మెల్లగతి రిగినయెడల ఆయువు వృద్ధి యగును. పరుగెత్తిన ఆయువుక్షీణించును.

శ్లో॥ భుక్త్వోపస్థాయమార్తాండం పురాణానిసదాపఠేత్ । భావశుద్ధ్యాహరౌభక్తిః పురాణశ్రవణాద్భవేత్ । ఇతిహాసపురాణాని ధర్మశాస్త్రాణిచాభ్యసేత్ । వృథావివిధవాక్యానిపరివాదాంశ్చవర్జయేత్॥

తా॥ భుజించిలేచి సూర్యునిసేవించి వ్యర్థవాదములవదలి, హరిభక్తికలుగుటకై భావశుద్ధిగ, ఇతిహాసపురాణ ధర్మశాస్త్రాదుల బఠించవలయు.

సుగంధలేపనము.

శ్లో॥ కుంకుమంచందనంచాపి కృష్ణాగరువిమిశ్రితం । ఉష్ణంవాతకఫఘ్నంసి శీతకాలేతదిష్యతే । చందనంఘనసారేణ వాలకేనచమిశ్రితం । సుగంధిపరమంశీతముష్ణకాలేప్రశస్యతే । చందనంఘుసృణోపేతం మృగనాభిసమాయుతం । నచోష్ణంనచవాశీతం వర్షాకాలేతదిష్యతే । గంధేనోద్వర్తనంచాదౌ తతోలేపం ప్రకారయేత్ । అనులేపస్తృషామూర్ఛాదుర్గంధశ్రమదాహజిత్ । సౌభాగ్యతేజస్త్వగ్వర్ణ ప్రీత్యోజోబలవర్ధనః । స్నానానర్హమనుష్యాణామనులేపోపినోహితః ॥

తా॥ శీతకాలమునచందనమును కుంకుమపువ్వు, కృష్ణాగరు వీనితోజేర్చి మేన బూసికొనిన ఉష్ణవాతకఫముల నశింపజేయును. ఎండకాలమునందు పచ్చకర్పూరము, కురువేరుపొడి వీనిని చందనములోగలిపిపూసికొనిన దేహమునకు చలువకలుగును. వర్షాకాలమునందు కుంకుమపువ్వు కస్తూరి వీనితోజేర్చిన చందనమును పూసికొనిన ఉష్ణము - శైత్యములేక హితముగనుండును- గంధముచేముందుగనలుగిడిపిదప పలచనగబూసికొనవలయు. దీనివలన, దప్పి, మూర్ఛ దుర్గంధము, శ్రమము, తాపము ఇవిపోవును - సౌభాగ్యము తేజస్సు, కాంతి, ప్రీతి, అంతస్సారము బలముఇవికలుగును- స్నానముచేయదగని మనుష్యులకు చందనాను లేపనంబునుదగదు.

పుష్పధారణము.

శ్లో॥ సుపుష్పాణిసుగంధీని నిత్యంశీర్షేప్రధారయేత్ ।సుగంధీపుష్ప

పత్రాణాం ధారణం కాంతికారకం । క్లేశాయాససముత్థాతి స్వేదదు
ర్గంధనాశనం । చక్షుష్యం దాహశమనం సౌమనస్యంచజాయతే ॥ అ
స్నాతైర్మల్లికాధార్యాస్నాతైర్జాతిబిల్వజం।అభ్యంగే కేతకీధార్యా
ధార్యంచోత్పలకంసదా ॥

తా ॥ మనుష్యుడు మంచిపరిమళముగల జాజి, పాదిరి, పొగడ మల్లె, మందారము మొదలగు పుష్పములను, మరువము మొదలగుపరిమళపత్రములను నిత్యము ధరించుకొనవలయు. పుష్పాదిధారణము, కాంతినిచ్చును, దుఃఖ ఆయాసము లవలనగలిగిన చెమటను, దుర్గంధమును, తాపమును హరించును. నేత్రములకు మేలుచేయును, మనస్సుకు నిర్మలత్వమును గలుగజేయును. స్నానముచేయనివారు మల్లెపుష్పమును, స్నానము చేసినవారు, జాజిమారేడుపుష్పములను, అభ్యంగముచేసికొనినవారు మొగలిపూవును, ఎల్లప్పుడుకలువపుష్పములను ధరించవలయు.

భూషణధారణగుణము.

భూషణైర్భూషయేదంగం యథావిభవసారతః । శుచిసౌభాగ్య
సంతోషదాయకం కాంచనంస్మృతం ॥

తా ॥ ఐశ్వర్యముకొలదిభూషణములచే శరీరమునలంకరించుకొనవలయు, బంగారు, శుచిత్వమునుసౌభాగ్యమునుసంతోషమునుఇచ్చును.

తాంబూలగుణము.

శ్లో ॥ కామంప్రదీపయతిరూపమభివ్యనక్తి సౌభాగ్యమావహతివ
క్త్రసుగంధితాంచ । ఊర్జంకరోతికఫజాంశ్చనిహంతిరోగాంస్తాంబూల
మేవముపరాంశ్చగుణాన్కరోతి ॥

తా ॥ తాంబూలము కామాగ్నిని ప్రకాశింపజేయును, రూపమును స్పష్టముచేయును. సౌభాగ్యమును, నోటికిబరిమళమును ఉత్సాహమునుగలిగించును. కఫజరోగములపోగొట్టును ఇంకను కొన్నిగుణములను కూడకలుగజేయును.

శ్లో ॥ చంద్రంచంద్రనిభానసేవఖదిరం త్వక్పత్రమేలాసుధా । జాతీ

పత్ర్యాయుపత్రయుక్తపదనేకంకోలజాతిఫలం । కస్తూరీచలవంగమేణనయుతే
బాహ్లీకపూగీఫలం। ద్రవ్యైరేభిరపిత్రయోదశమితైస్తాంబూలమిత్యుచ్యతే॥

తా ॥ పచ్చకర్పూరము, కాచు, తమలపాకు, లవంగపుచెక్క, ఏల
కులు, సున్నము, జాపత్రి, కంకోలము, జాజికాయ, కస్తూరి, లవంగము, కుం
కుమపువ్వు, పోక ఈ ౧౩ పదార్థములుచేరి తాంబూలమనబడును.

శ్లో ॥ తాంబూలంకటుతిక్తముష్ణమధురం క్షారంకషాయంకరం రు
చ్యం వీర్యకరంలఘుప్రియతమేవైశద్యసౌగంధ్యకృత్ । ఆస్యస్యాభరణం
ప్రసేకశమనం దౌర్గంధ్యహృచ్ఛుద్ధికృజ్జంతుశ్లేష్మమరుద్గలామయహరం
కాంతిప్రదంవశ్యకృత్ ॥ హృద్యందంతవిరంజనం శ్రమహరంసౌభాగ్యదం
కీర్తితం । జిహ్వాజాడ్యగదాపహంమునివరైర్దృష్టత్రగుణ్యంమతం ॥

తా॥ తాంబూలము కారముగ, చేదుగ, ఉష్ణముగ, మధురముగ,
క్షారముగ, వగరుగ, రుచిగ, వీర్యకారిగ, లఘువుగనుండును, నిర్మలత్వ
మును సౌభాగ్యమును ఇచ్చును. ముఖమునకలంకారముగనుండును. నోట
నీళ్లూరుటను, దుర్గంధమును పోగొట్టును. హృదయమును శుద్ధిజేయును.
జంతువులను, శ్లేష్మమును, వాతమును గళరోగమును, హరించును. కాంతి
నివశ్యమును చేయును, శ్రమమునుపోగొట్టును సౌభాగ్యమునిచ్చును, నాలు
కయందలిరోగములహరించును. ఇట్లు తాంబూలము ౧౩ గుణములుగలిగి
యుండును.

శ్లో ॥ ఏకపూగంసుఖారోగ్యం ద్విపూగంనిష్ఫలంభవేత్ । అతిశ్రే
ష్ఠంత్రిపూగంతు అర్ధకంనైవదూష్యతే ॥

తా ॥ ఒకవక్క సుఖారోగ్యములనిచ్చును. రెండువక్కలు దారిద్ర్య
మునుగలిగించును. మూడువక్కలు మిగులశ్రేష్ఠము, అరవక్క దూష్యము
కానేరదు.

శ్లో ॥ పర్ణమూలేభవేద్వ్యాధిః పర్ణాగ్రేపాపసంభవః । చూర్ణప
ర్ణంహరత్యాయుస్సిరాబుద్ధివినాశినీ । తస్మాదగ్రంచమూలంచసిరాంచైవ
విశేషతః । చూర్ణపర్ణంవర్జయిత్వా తాంబూలంఖాదయేన్నరః ॥

తా ॥ తమలపాకు మొదలువలనవ్యాధియు, కొనవలనపాపమును, సున్నపు ఆకువలన ఆయుఃక్షీణమును, నరములవలన బుద్ధినాశమును గలుగునుకావున, ఆకుకొన మొదలు, నరములు, సున్నపాకు వినినివర్జించి తాంబూలమునుభక్షించవలయు.

శ్లో ॥ అనిధాయముఖేపర్ణం పూగంఖాదతియోనరః । సప్తజన్మదరిద్రస్స్యాన్నరకేషునిమజ్జతి ॥

తా ॥ ముందుగనోటియందాకువేసికొనక వక్కనునమిలిన ఏడుజన్మములవరకు దారిద్ర్యమునసుభవించి, తుదినినరకమునబడును.

శ్లో ॥ ప్రాతఃకాలేఫలాధిక్యం చూర్ణంమధ్యందినేధికం । సాయంపర్ణస్యచాధిక్యంత్రిధాతాంబూలభక్షణం ॥

తా ॥ ప్రాతఃకాలమున వక్కలధికముగను, మధ్యాహ్నమునసున్నమధికముగను, సాయంకాలమున ఆకులధికముగను వేసికొనవలయును.

శ్లో ॥ రతౌసుప్తోత్థితేస్నాతే భుక్త్వాంతేచసంగరే । సభాయాంవిదుషాంరాజ్ఞాం కుర్యాత్తాంబూలచర్వణం ॥

తా ॥ స్త్రీసంభోగసమయమందును, నిద్రలేచినవుడును, స్నానము, భోజనము జేసినపిదపను, వాంతిచేసికొనినపుడును యుద్ధమునందును, పండిత రాజసభలయందును, తాంబూలచర్వణము చేయదగినది.

శ్లో ॥ తాంబూలంనాతిసేవేత నవిరిక్తోబుభుక్షితః । దేహాదృక్కేశదంతాగ్నిశ్రోత్రవర్ణబలక్షయః । శోషఃపిత్తానిలాస్రంస్యాదతితాంబూలభక్షణాత్ ॥

తా॥ తాంబూలమును పలుమారు భక్షింపగూడదు. విరేచనము జేసికొనినవాడును, ఆకలిగొనినవాడును, విశేషముగ తాంబూలమును భక్షింపగూడదు. భక్షించిన- దేహము, నేత్రములు, వెండ్రుకలు, దంతములు, అగ్ని, చెవులు, వీనివర్ణముబలమునశించును. శోష, పిత్తము, వాతరక్తము ఈరోగములుకలుగును.

శయనక్రమము.

శ్లో ॥ శ్వాసానస్తాసముత్తానస్తాద్విః పార్శ్వేతుదక్షిణే । తత స్సుద్విగుణాన్వామే పశ్చాత్తు స్వాప్యద్యథాసుఖం ॥

తా ॥ వెల్లకిలపరుండి ౮ శ్వాసములను, కుడిప్రక్కనతిరిగి ౧౬ శ్వాసలను, ఎడమప్రక్కనతిరిగి ౩౨ శ్వాసములను విడిచి పిదప స్వేచ్ఛాను సారముగా పరుండవలయు.

వామపార్శ్వశయనము.

శ్లో ॥ వామదిశాయామనలోనాభే రూర్ధ్వేస్తిజంతూనాం । తస్మాత్తువామపార్శ్వే శయీతభుక్తప్రపాకార్థం ॥

తా ॥ ప్రాణులకు నాభికిపైగా - ఎడమప్రక్కన జాఠరాగ్ని యుండును గావున భుజించిన యన్నము జీర్ణించుటకై ఎడమప్రక్కబరుండవలయు.

ఖట్వాదికగుణము.

శ్లో ॥ త్రిదోషశమనీ ఖట్వా తూలీవాతకఫాపహా । భూశయ్యా బృంహణీ వృష్యా కాష్ఠపట్టీతువాతలా ॥

తా ॥ మంచముమీద శయనించిన వాతపిత్తశ్లేష్మప్రకోపము శమించును. దూదిమెత్త, వాత కఫముల బోగొట్టును. భూశయ్య బలుపును ధాతువృద్ధిని ఇచ్చును. కొయ్యపలకలమీద పరుండినవాతమును జేయును.

పాదసంవాహనగుణము.

శ్లో ॥ సంవాహనం మాంసరక్తత్వక్ప్రసాదకరం పరం । ప్రీతినిద్రాకరం వృష్యం కఫవాతశ్రమాపహం ॥

తా ॥ కాళ్లుపిసికించుకొనిన, మాంసము, రక్తము, చర్మము ఇవి నిర్మలత్వమునొందును. ప్రీతిని నిద్రను ధాతువృద్ధిని కలిగించును. కఫము వాతము శ్రమము వీనిని పోగొట్టును.

గాలిగుణము.

శ్లో ॥ ప్రవాతం రౌక్ష్యవైవర్ణ్యస్తంభకృద్దాహపిత్తనుత్ । స్వేదమూర్ఛాపిపాసాఘ్న మప్రవాతమతోన్యథా ॥

తా ॥ శయనించినపిమ్మట గాలిసోకుటవలన రూక్ష వైవర్ణ్యము స్తంభనము వీనినికలుగజేయును తాపము,పిత్తము, చెమట,మూర్ఛ దప్పి వీనినిపోగొట్టును. గాలిలేనియెడల పైదానికి విపరీతగుణములు గలుగును.

శ్లో ॥ సుఖంప్రవాతంసేవేత గ్రీష్మేశరదిచాంతరా । నిర్వాతమాయుషేసేవ్య మారోగ్యాయచసర్వథా ॥

తా ॥ గ్రీష్మశరత్కాలములయందు శరీరమునకుహితమైన గాలిని సేవింపవలయును. ఆయుష్యమును ఆరోగ్యమును గోరువాడు,ఎక్కువగాలి, గాలియేమి లేకమితమైనగాలిగలచోట బరుండవలయు.

పగటినిద్రకు నిషేధము.

శ్లో ॥ దివాస్వాపంనకుర్వీతయతోసౌస్యాత్కఫావహః । గ్రీష్మవర్జ్యేషుకాలేషుదివాస్వాపోనిషిధ్యతే ॥

తా ॥ పగటినిద్రవలన కఫమువృద్ధిజెందును. గ్రీష్మకాలమునందు దప్పతక్కినకాలములయందు పగలునిద్రించకూడదు.

పగటినిద్రకు ఆజ్ఞ.

శ్లో ॥ ఉచితోహిదివాస్వాపో నిత్యంయేషాంశరీరిణాం । వాతాదయః ప్రకుప్యంతితేషామస్వపతాందివా ॥ వ్యాయామప్రమదాధ్వవాహనరతాన్ క్లాంతానతీసారిణశ్శూలశ్వాస వతస్తథాపరిగతాన్ హిక్కామరుత్పీడితాన్ । క్షీణాన్ క్షీణకఫాన్ శిశూన్మదహతాన్వృద్ధాంస్తథా జీర్ణినోరాత్రౌ జాగరితాన్నరాన్నిరశనాన్ కామందివాస్వాపయేత్ ॥

తా ॥ పగలునిద్రించుటకభ్యస్తులైనవారు పగలునిద్రించనియెడల వాతాదులు ప్రకోపించును. సంచారము,స్త్రీసేవ, మార్గమునడుచుట, అశ్వాద్యారోహణము ఇవికలవారును, బడలిక, అతిసారము, శూల, శ్వాసము, వెక్కిళ్లు, వాతము, వీనిచేబీడితులైనవారును, క్షీణులు, క్షీణించిన కఫముగలవారును, బిడ్డలును, మదకరపదార్థముల భక్షించినవారును, వృద్ధులు, అజీర్ణరోగులును, రాత్రిమేల్కొనినవారు,ఉపవాసమున్నవారు, వీరందఱుయథేష్టముగ పగలునిద్రింపవచ్చును.

భోజనానంతరనిద్రాగుణము.

శ్లో ॥ భోజనానంతరంనిద్రావాతం హరతిపిత్తకృత్ । కఫంకరోతివపుషఃపుష్టింసౌఖ్యంతనోతిహి ॥

తా ॥ భుజించినపిదప నిద్రించినవాతముహరించి పిత్తముకఫమువృద్ధిచేయును. పుష్టి, సౌఖ్యముకలుగును.

అజీర్ణహరణోపాయము.

శ్లో ॥ ప్రాతరాశేత్వజీర్ణేఽపి సాయమాశోనదుష్యతి । సాయమాశేత్వజీర్ణేఽచ ప్రాతర్భుక్తంవిషోపమం ॥

తా ॥ ప్రాతఃకాలమున భుజించినయన్నము, జీర్ణించకుండిన సాయంకాలమున భుజించినదోషముగలుగదు. రాత్రిభుజించినయన్నముజీర్ణించనప్పుడు, ఉదయమునభక్షించినవిషతుల్యమగును.

శ్లో ॥ భవేద్యదిప్రాతరజీర్ణశంకాతదా భయానాగరసైంధవాభ్యాం । విచూర్ణితాంశీతజలేనభుక్త్వాభజేత్తతోన్నంమితమన్నకాలే ॥

తా ॥ రాత్రిభుజించినయన్నము జీర్ణించనియెడల కరక్కాయ, శొంఠి, సైంధవలవణముపిసినిచూర్ణముచేసి చన్నీళ్ళతోబుచ్చుకొని, యథాకాలమున మితముగ భుజించవలయు.

భోజనానంతరవర్జ్యకార్యములు.

శ్లో ॥ అగ్న్యాతపప్లవనయాననిషేవణైశ్చవ్యాయామమైథునవిధావనయుద్ధగీతైః । పక్షైశ్చతక్షణకృతైర్విషమాశనాచ్చహ్యన్నంన పాకముపయాత్యపిజాగరాచ్చ ॥

తా ॥ భుజించినపిదప అగ్నిసేవనము - ఎండలోతిరుగుట, ఈదుట, మార్గమునదుముట, దండకసరతు, మైథునము, పరుగెత్తుట, యుద్ధము, గానము- అన్యపదార్థముల మిక్కుటముగ భుజించుట మేల్కొనుట ఈపనులవలన అన్నము జీర్ణింపదుగావున భుజించినతరువాత రెండుగడియల కాలమువరకు పైజెప్పినపనులజేయగూడదు.

దివాస్వాపమైథుననిషేధము.

శ్లో ॥ అత్రిః— దివాస్వాపనంకుర్వీత గచ్ఛేన్నైవదివాస్త్రియం । ఆయుఃక్షయకరీనిద్రాదివాస్త్రీ పుణ్యనాశినీ ॥

తా ॥ పగటి నిద్ర - స్త్రీసంభోగము కూడదు. నిద్రవలన ఆయుః క్షీణము. స్త్రీసంభోగమువలన పుణ్యనాశమును గలుగును.

ఉష్ణీషధారణగుణము.

శ్లో ॥ ఉష్ణీషంకాంతికృత్కేశ్యంరజోవాతకఫాపహం । లఘుతచ్ఛస్యతేయస్మాద్గురుపిత్తాక్షిరోగకృత్ ॥

తా ॥ తేలికతలపాగాను ధరించుటవలనకాంతి వెంద్రుకలకు మేలుగలుగును ధూళితొలగును - వాతముకఫముహరించును-బరువుగనుండుపాగా, పిత్తమును నేత్రరోగమునుగలుగజేయును.

పాదరక్షధారణగుణము.

శ్లో ॥ ఉపానద్ధారణంనేత్ర్యమాయుష్యంపాదరోగహృత్ ।సుఖప్రచార మోజస్యం వృష్యంచపరికీర్తితం॥పాదాభ్యామనుపానద్భ్యాంసదాచంక్రమణంనృణాం।అనారోగ్యమనాయుష్యమింద్రియఘ్నమదృష్టిదం.

తా ॥ పాదరక్షలను ధరించుటవలన నేత్రములకుమేలు, ఆయుష్యముగలుగును. పాదరోగములుపోవును. గమనసౌఖ్యముబలము ధాతువృద్ధిగలుగును. పాదరక్షలులేక తిరిగినయెడల శరీరమునకువ్యాధి, ఆయుఃక్షీణము, ఇంద్రియనాశము, దృష్టినాశముకలుగును.

ఛత్రధారణగుణము.

శ్లో ॥ ఛత్రస్యధారణంవర్షాతపవాతరజాపహం । హిమఘ్నంహితమక్ష్ణోశ్చమాంగల్యమపికీర్తితం ॥

తా ॥ గొడుగునుధరించుటవలన వర్షము, ఎండ,గాలి, దుమ్ము, మంచు వీనిబాధలేక నేత్రములకు మేలుగలుగును మంగళప్రదముగనుండును.

దండధారణగుణము.

శ్లో ॥ సత్వోత్సాహబలస్థైర్యధైర్యవీర్యవివర్ధనం । అవష్టంభకరంచాపిభయఘ్నందండధారణం ॥ విశ్వామిత్రాహిపశ్వాదీన్వారయత్యపిసర్వదే । అంధేశమసివాధర్క్యే దండందశేగుణంభవేత్ ॥

తా॥ దండమును ధరించుటవలన సత్వము, ఉత్సాహము, బలము, స్థైర్యము, ధైర్యము, వీర్యము ఇవివృద్ధియగును. పూనికగలుగును. భయము తొలగును. మఱియు, దండముచేత పక్షులు, కుక్కలు, శత్రువులు, సర్పాదులు, పశ్వాదులు నివారింపబడును. ఉదకమునందు లోతు తెలియును, బురదయందుపూనికనిచ్చును. గ్రుడ్డితనమునందును చీకటియందును, ముసలితనమునందును ఉపయోగించును కావున దండము పదిగుణములు గలిగియుండును.

గజారోహణ గుణము.

శ్లో॥ పిత్తానిలకరోహస్తిలక్ష్మ్యాయుఃపుష్టివర్ధనః ।

తా॥ ఏనుగునెక్కిన వాతపిత్తములు వృద్ధిబొందును. సంపద ఆయుష్యము, పుష్టికలుగును.

అశ్వారోహణగుణము.

శ్లో॥ ఘోటకారోహణంవాత పిత్తాగ్నిశ్రమకృన్మతం । మేదోవర్ణకఫఘ్నంచ హితంతద్బలినాంవరం ॥

తా॥ గుఱ్ఱమునెక్కిన వాతపిత్తప్రకోపము,అగ్నిదీపనము, శ్రమ ఇవికలుగును. మేదస్సు,వర్ణము,కఫము ఇవిహరించును. బలవంతులకుహితకరముగనుండును.

ఇతి శ్రీ మానవధర్మచంద్రికాయాం
దినచర్యాకథనం నామ
ద్వితీయోధ్యాయః.

తృతీయాధ్యాయము.

గృహస్థధర్మములు.

శ్లో ॥ సుఖార్థాస్సర్వభూతానాం మతాస్సర్వాః ప్రవృత్తయః ।
సుఖంచనవినాధర్మాత్తస్మాద్ధర్మపరోభవేత్ ॥

తా ॥ సకలజనులును సుఖముకొఱకు ప్రవర్తింతురు. అట్టిసుఖము ధర్మములేక కలుగదుగనుక మనుష్యుడుధర్మపరుడుకావలెను.

శ్లో ॥ గృహస్థఃపాలయేద్దారాన్ విద్యామభ్యాసయేత్సుతాన్ । గోపయేత్స్వజనాన్బంధూనేషధర్మస్సనాతనః ॥

తా ॥ గృహస్థుడు భార్యను పోషించవలయు. పుత్రులనుచదివించవలయు. స్వజనులను బంధువులనుగాపాడవలయు. ఇదిసనాతనధర్మము.

శ్లో ॥ మాతరంపితరంచైవ సాక్షాత్ప్రత్యక్షదేవతాం । మత్వా గృహీనిషేవేతసదాసర్వప్రయత్నతః ॥

తా ॥ గృహస్థుడు తలిదండ్రులను సాక్షాత్తుగ ప్రత్యక్షదేవతలని భావించి సర్వకాలసర్వావస్థలయందువారికి ప్రీతికరములగు కార్యముల నొనర్చుచు వారిని సేవించుచుండవలయు.

శ్లో ॥ భ్రాతాజ్యేష్ఠస్సమఃపిత్రా భార్యాపుత్రస్స్వకాతనుః । ఛాయాస్స్వదాసవర్గశ్చ దుహితాకృపణంపరం ॥ తస్మాదేతైరధిక్షిప్తస్సహేతాసంజ్వరస్సదా ॥

తా ॥ పురుషునకు, అన్నతండ్రితోసమానుడు - పెండ్లాము - కొమరుడు- కూతురు వీరు తనశరీరమై మిక్కిలి ప్రేమాస్పదులైయున్నారు పరిచారకసమూహము తననీడతోసమానము, కావునవీరిచేత తాను అవమానింపబడిననుపరితాపమునొందకఓర్చుకొనిదయాళుడైయుండవలయు.

శ్లో ॥ అతివాదాంస్తితిక్షేతనావమన్యేతకంచన । నచేమందేహమాశ్రిత్యవైరంకుర్వీతకేనచిత్ ॥

తా ॥ అతివాదములను సహింపవలయు. ఎవనినిగాని అవమానిం

పగూడదు. ఈమనుష్యదేహమును ధరించినవాడు ఒకరినితోడనువైరమ్ము సేయక పరోపకారము సేయుచుండవలయు.

యుగచతుష్టయసుకరపురుషార్థహేతు ధర్మనిరూపణము.

శ్లో॥ తపఃపరంకృతయుగే త్రేతాయాంజ్ఞానముచ్యతే। ద్వాపరే యజ్ఞమిత్యాహుర్దానమేవకలౌయుగే॥

తా॥ కృతయుగమునందు తపస్సును (అనగా ఉపవాసాదులవలన శరీరమును శోషింపజేయుట) త్రేతాయుగమునజ్ఞానంబును ద్వాపరమునందు యజ్ఞంబును, కలియుగంబున దానమును మిక్కిలిముఖ్యంబులు.

శ్లో॥ త్యజేద్దేశంకృతయుగే త్రేతాయాంగ్రామముత్సృజేత్। ద్వాపరేకులమేకంతు కర్తారంతు కలౌయుగే॥

తా॥ కృతయుగమునందు పతితుడుండినదేశమును, త్రేతాయుగమునందట్టిగ్రామమును, ద్వాపరమునందుకులమును, కలియుగంబునపతితుడైనవానిని విడువవలయు.

శ్లో॥ కృతేసంభాషణాదేవత్రేతాయాంస్పర్శనేనచ। ద్వాపరేత్వన్నమాదాయకలౌపతతికర్మణా॥

తా॥ కృతయుగమునందు పతితునితోసంభాషించుటవలనను, త్రేతయందు వానిని తాకుటవలనను, ద్వాపరమునందుపతితుని అన్నముతినుటవలనను, కలియుగంబున స్వయముగ పాపకర్మముల నొనర్చుటవలనను పతితుడగును.

శ్లో॥ కృతేతత్క్షణికశ్శాపస్త్రేతాయాందశభిర్దినైః। ద్వాపరేచైకమాసేన కలౌసంవత్సరేణతు॥

తా॥ కృతయుగంబున శాపము తత్క్షణమునను, త్రేతయందుపది దినములకును, ద్వాపరంబున ఒకమాసమునకును,కలియుగమునందొకసంవత్సరమునకునుఫలించును.

శ్లో॥ అభిగమ్యకృతేదానం త్రేతాస్వాహూయదీయతే। ద్వాపరేయాచమానాయ సేవయాదీయతేకలౌ॥

తా ॥ కృతయుగమునందు దాతలు పరిగ్రహీతలున్న చోటికిబోయిగాని, త్రేతయందువారిని బిలపించియు, ద్వాపరమునందు యాచించినవారికిని, కలియుగంబున కొలువుగొల్చినవానికిని దానమొసంగుదురు.

శ్లో ॥ అభిగమ్యోత్తమందానమాహూయైవతుమధ్యమం । అధమంయాచమానాయ సేవాదానంతునిష్ఫలం ॥

తా ॥ పరిగ్రహీతలదగ్గరకుబోయియిచ్చుటయుత్తమము. పిలిపించియిచ్చుటమధ్యమము. యాచించువానికిచ్చుట అధమము. సేవకునికిచ్చుట నిష్ఫలము.

అనధీతబ్రాహ్మణస్వరూపము.

శ్లో ॥ యథాకాష్ఠమయోహస్తీ యథాచర్మమయోమృగః । బ్రాహ్మణస్త్వనధీయానస్త్రయస్తేనామధారకాః ॥ గ్రామస్థానం యథాశూన్యం యథాకూపస్తునిర్జలః । యథాహుతమనగ్నౌచ అమంత్రబ్రాహ్మణాస్తథా । యథాషండోఫలస్త్రీషు యథాగౌరూషరాఫలా । యథాచాజ్ఞేఫలందానం తథావిప్రోనృచోఫలః ॥

తా ॥ కొయ్యతోజేయబడిన యేనుగు- చర్మముతోజేయబడిన మృగము, వేదముచదువని బ్రాహ్మణుడు వీరుముగ్గురును పేరునుమాత్రము వహించినవారు. జనశూన్యస్థలము గ్రామమనియు, జలములేనిది బావియనియు, వెలిమిడియందువేయుట హోమమనియు జెప్పబడినట్లే వేదము చదువనివారుబ్రాహ్మణు లనబడుచున్నారు. నపుంసకుడు స్త్రీలయందునిరర్థకుడగునట్లును, చౌటిభూమియందు ఫలించనట్లును, మూర్ఖులకిచ్చినదానమునిష్ఫలమగునట్లును వేదముజదువని విప్రుడువ్యర్థుడగును.

కర్మచండాలలక్షణము.

శ్లో ॥ నకార్యమాపసధ్యేననాగ్నిహోత్రేణవాపునః । సోభవేత్కర్మచండాలో యస్తుధర్మపరాఙ్ముఖః ।

తా ॥ అగ్నిచేతను, అగ్నిహోత్రాదికర్మలచేతను, ఈలోకమునఫలములేదు, పరలోకమున ఫలముకలదోలేదో ఎవరెఱుగును అని వేదోక్త ధర్మములనాచరింపనివాడు కర్మచండాలుడగును.

అతిథినిరూపణము.

శ్లో॥ ఇష్టోవాయది వాద్వేష్యోమూర్ఖఃపండితఏవవా । సంప్రాప్తోవైశ్వదేవాంతే సోతిథిస్స్వర్గసంక్రమః । నపృచ్ఛేద్గోత్రచరణేనస్వాధ్యాయంశ్రుతంతథా ॥ హృదయేకల్పయేద్దేవం సర్వదేవమయోహిసః॥

తా॥ వైశ్వదేవాంతమునవచ్చిన అతిథి- ప్రియుడైనను, శత్రువైనను మూర్ఖుడైనను, ప్రాజ్ఞుడైనను, వానికి అర్ఘ్యాసనాదు లొసంగి పూజించి ఆతిథ్యంబొసంగిన స్వర్గములభించును - గృహస్థుడు సర్వదేవస్వరూపుఁడగు అతిథిని, గోత్రము- ఆచారము-శాఖ- శాస్త్రము-మొదలగువాని నడుగక మనంబున దేవునిగ భావించవలయు.

శ్లో॥ దద్యాచ్చభిక్షాత్రితయంపరివ్రాడ్బ్రహ్మచారిణాం । ఇచ్ఛయాచ తతోవిద్వాన్ విభవేసత్యవారితం ॥

తా॥ పేదలు- సన్యాసులు, బ్రహ్మచారులు వచ్చినయెడలముగ్గురికైన యథాశక్తి భిక్షపెట్టవలయు- కలిగియుండినలేదనకుండపెట్టవలయు.

శ్లో॥ అకృత్వావైశ్వదేవంతుభుంజతేయేద్విజాధమాః । సర్వేతే నిష్ఫలాజ్ఞేయాఃపతంతినరకేశుచౌ ॥ వైశ్వదేవవిహీనాయే ఆతిథ్యేనబహిష్కృతాః । సర్వేతేనరకంయాంతి కాకయోనిం వ్రజంతిచ ॥

తా॥ వైశ్వదేవముచేయక భుజించిన బ్రాహ్మణులు అధములును నిరర్థకులునై యశుచియగు నరకమునబడుదురు. మఱియు వైశ్వదేవము, అతిథిసత్కారము లేనివారు నరకములననుభవించి కాకిజన్మమెత్తుదురు.

కర్మలక్షణము.

శ్లో॥ పితృదేవమనుష్యాణాం దీనానాంచతపస్వినాం । గురుమాతృపితౄణాంచసంవిభాగీహికర్మకృత్ ॥

తా॥ పితృదేవతలకు-దేవతలకు, మనుష్యులకు, దీనులకు, యతులకు, గురువులకు, తల్లిదండ్రులకు, ద్రవ్యమునువిభజించువాడు నిత్యనైమిత్తికకామ్యకర్మంబుల లెస్సగాజేయువాడగును.

గృహస్థమహత్త్వకారకములు.

శ్లో॥ సుశీలస్యగృహస్థస్య సద్వ్యయాసినస్త్వైవచ । నవస్నాతస్త

తా॥ ఋణము చేయుట-ఋణమును తీర్చుట- దాయాదుడు - వస్తువులగొనుట-అమ్ముట-కన్యాదానము-వృషోత్సర్గము ఇవి ప్రకాశములు కావలయు.

నవసఫలంబులు.

శ్లో॥ మాతాపిత్రోర్గురౌమిత్రేవినీతేచోపకారిణి। దీనానాథవిశిష్టేషుదత్తంచసఫలంభవేత్ ॥

తా॥ తల్లి-తండ్రి-గురువు- మిత్రుడు- అణకువగలవాడు -ఉపకారముచేసినవాడు - దీనుడు - అనాథజనుడు - శిష్టుడు - ఇట్టివారలకిచ్చెడి దానములు సఫలంబులు.

నవనిష్ఫలంబులు.

శ్లో॥ ధూర్తేవందిని మల్లేచ కువైద్యేకితవేశఠే। చేటచారణచోరేషు దత్తంభవతినిష్ఫలం ॥

తా॥ధూర్తుడు, స్తుతిపాఠకుడు, జెట్టి, దుష్టవైద్యుడు, జూదరి, శఠుడు, కుంటెనగాడు, చారణుడు, దొంగ ఇట్టివారికిచ్చిన దానములు నిష్ఫలములు.

అదేయములు.

శ్లో॥ సామాన్యంయాచితంన్యాస ఆధిర్దారాస్సుహృద్ధనం। భయార్దితంచనిక్షేపస్సర్వస్వంచాన్వయేసతి। ఆపత్స్వపినదేయాని నవవస్తూని సర్వదా। యోదదాతిసమూఢాత్మాప్రాయశ్చిత్తీయతేనరః ॥

తా॥ సామాన్యద్రవ్యము, ఎరవుసొమ్ము, దాచబెట్టినది, కుదువయుంచినది, పెండ్లాము, మిత్రధనము, భయహేతువైనది, నమ్మకముమీదనొకడుతనయొద్దనునిచినది-వంశమువారుండగా సర్వధనము ఇట్టిధనమును ఆపత్కాలమునందైనను దానముచేయగూడదు. దానముచేయు మూఢుడు ప్రాయశ్చిత్తార్హుడగును.

శ్లో॥ నవనవకవేత్తారమనుష్ఠానపరంనరం। ఇహలోకేపరత్రాపి శ్రీశ్చైతంనైవముంచతి ॥

తా॥ పైజెప్పబడిన తొమ్మిదితొమ్మిదులనెఱింగి ప్రవర్తించువానికి- ఇహలోకమునందును పరలోకమునందును లక్ష్మియభివృద్ధియగును.

కృషియందువర్జనీయబలీవర్దనిరూపణము.

శ్లో ॥ క్షుధితంతృషితంశ్రాంతం బలీవర్దంనయోజయేత్ । హీనాంగంవ్యాధితంక్లీబంవృషంవిప్రోనవాహయేత్ ॥

తా ॥ కృషికర్మయందు- ఆకలిగొన్నది-దప్పిజెందినది - అలసినది- కుంటిది- తెవులుకొన్నది- మగతనముచేనిది ఇట్టియెద్దులను బ్రాహ్మణుడు ఉపయోగింపగూడదు.

శ్లో ॥ స్థిరాంగంనీరుజంతృప్తం సునర్దంషండవర్జితం। వాహయేద్దివసస్యార్ధంపశ్చాత్స్నానం సమాచరేత్ ॥

తా ॥ దృఢావయవములుగలదియు, వ్యాధిలేనిదియు, మేతమేసి తృప్తిజెందినదియు,బలిసి అంకెలువేయునదియు, మగతనముకలదియునగు ఎద్దులచే రెండుజాములుదున్ని తరువాతస్నానము చేయించవలయు.

బలీవర్ద స్నానానంతరకర్తవ్యవిధి.

శ్లో॥ జప్యందేవార్చనం హోమం స్వాధ్యాయంచైవమభ్యసేత్। ఏకద్విత్రిచతుర్విప్రాన్ భోజయేత్స్నాతకాన్ద్విజః ॥

తా ॥ ఈదోషములోలగుటకై బ్రాహ్మణుండు తనశక్తికొలది, జపము, దేవపూజ- హోమము- వేదపారాయణము వీనిలో దేనినేనిచేసి- ఒకరిద్దరుముగ్గురునలుగురు*స్నాతకులను భుజింపజేయవలయు.

కర్షకపాపనిరూపణము.

శ్లో ॥ సంవత్సరేణయత్పాపం మత్స్యఘాతీసమాప్నుయాత్ । అయోముఖేనకాష్ఠేన తదేకాహేనలాంగలీ ॥

తా ॥ సంవత్సరమువరకు చేపలనుపట్టెడి వాడెంతపాపమునుజెం

---

* సంతతికొరకు పెండ్లిచేసికొనుటకుద్రవ్యమార్జించు వాడును, యజ్ఞమునందు ద్రవ్యమునంతయు దక్షిణగానొసంగి దరిద్రుడై సొమ్మపేక్షించువాడును, తెరువరియు,యజ్ఞముచేయుటకు ద్రవ్యమునుయాచించువాడును,గురువునుతల్లిదండ్రులను పోషింప ధనమార్జించెడువాడును,వేదము చదువనెరవేర్చుకొనగోరువాడును- రోగియుస్నాతకు లనబడుదురు.

యునో, ఇనుపకఱ్ఱవేసిన నాగిటితోనా కర్రోజుదున్నినయెడల అంతపాపమును జెందును.

శ్లో ॥ పాశకోమత్స్యఘాతీచ వ్యాధశ్శాకునికస్తథా । అదాతాకర్షకశ్చైవ సర్వే తేసమభాగినః ॥

తా ॥ వలపన్ని మృగములబట్టెడువాడును- చేపలనుపట్టెడివాడును, కిరాతుడును, పిట్టలజంపువాడును, కృషియొనర్చికళ్లముదగ్గరకు వచ్చినవారికి పెట్టనివాడును తుల్యమైనపాపము బొందుదురు.

శ్లో ॥ యోనదద్యాద్ద్విజాతిభ్యో రాశిమూలముపాగతః । సచోరస్సచపాపిష్ఠో బ్రహ్మఘ్నంతంవినిర్దిశేత్ ॥

తా ॥ కళ్లమునందు బ్రాహ్మణులకు ధాన్యము పెట్టనివాడు దొంగయనియు, పాపిష్ఠుడనియు, బ్రహ్మహత్యచేసినవాడనియు జెప్పబడును-

పాపనివృత్త్యుపాయము.

శ్లో ॥ వృక్షాన్ఛిత్వామహీంభిత్వాహత్వాతుక్రిమికీటకాన్ । కర్షకఃఖలయజ్ఞేన సర్వపాపైః ప్రముచ్యతే ॥

తా ॥ పొలముదున్నెడువాడు, చెట్లనుగొట్టుటవలనను, నేలనుపగులగొట్టుటవలననుచీమలనుపురుగులనుచంపుటవలనను, కలిగినపాపములను, కళ్ళముదగ్గరకువచ్చి యాచించినవారికి ధాన్య దానముజేయుటవలన తొలగింపజేసికొనవలయు.

శ్లో ॥ రాజ్ఞేదత్వాతుషడ్భాగం దేవానాంచైకవింశకం। త్రింశద్భాగం బ్రాహ్మణానాం కృషింకుర్వన్నదోషభాక్ ॥

తా ॥ వ్యవసాయముజేయువాడు రాజునకు ఆరవపాలును, దేవతలకు ఇరువదియొకటవభాగమును, బ్రాహ్మణులకు ముప్పదియవభాగమును, ఇచ్చినదోషములుతొలగును.

*

తైలలక్ష్మీరాదిశుద్ధి.

శ్లో ॥ స్నేహోవాగోరసోవాపి తత్రశుద్ధిఃకథంభవేత్ । అల్పంపరి

త్యజేత్తత్ర స్నేహస్యపచనేన చ। అనలజ్వాలయాశుద్ధిర్గోరసస్యవిధీయతే॥

తా॥ నేయి - ఆవుపాలు- వీనినికుక్కలు మొదలగునవి తాకినయెడల కొంచెముగనుండిన పరిత్యజింపవలయు. విశేషముగనుండిన నేయికాచుటచేతను, పాలు నిప్పుమంటయందు తాకించుటచేతనుశుద్ధియగును.

సువర్ణాదిశుద్ధి.

శ్లో॥ దారవాణాంచపాత్రాణాం తక్షణాచ్ఛుద్ధిరిష్యతే। భస్మనాశుద్ధ్యతేకాంస్యం తామ్రమమ్లేనశుద్ధ్యతి॥

తా॥ కొయ్యవస్తువులు చెక్కుటవలన శుద్ధియగును. కంచుబూడిదచేతను, రాగి- పులుసుచేతను శుద్ధియగును.

శ్లో॥ గవాఘ్రాతానికాంస్యానిశ్వకాకోపహతానిచ। శుద్ధ్యంతి దశభిఃక్షారైశ్శూద్రోచ్ఛిష్టానియానిచ॥

తా॥ కంచును ఆవుమూరొనినను, శూద్రుడెంగిలిచేసినను, కుక్కలు,కాకులు,తాకినను, పదిమార్లుబూడిదెతోదోమినపవిత్రమగును.

శ్లో॥ గండూషంపాదశౌచంచ కృత్వావై కాంస్యభాజనే। షణ్మాసాన్భువిసంక్షిప్యోద్ధృత్యపునరాహరేత్। ఆయసేష్వాయసానాంచ సీసస్యాగ్నౌవిశోధనం।

తా॥ కంచుపాత్రమున ఆచమనము చేసినను కాళ్లుకడిగినను, ఆరుమాసములు, నేలలోపాతిపెట్టిమరలయెత్తివాడు కొనవలయు. ఇనుపవస్తువులు ఇనుపపనిముట్లతో నొరయుటచేతను, సీసముఅగ్నినితాకించుట చేతను పరిశుద్ధములగును.

వ్యభిచారస్త్రీశుద్ధి నదీశుద్ధి.

శ్లో॥ రజసాశుద్ధ్యతేనారీ వికలంయానగచ్ఛతి।నదీవేగేనశుద్ధ్యేత లేపోయదినదృశ్యతే॥

తా॥ వ్యభిచరించినస్త్రీ గర్భమునుధరించకుండిన తిరిగిరజోదర్శనమువలన శుద్ధినొందును. ఏరుప్రవాహ వేగముచేత కలకపోయినతోడనే శుద్ధియగును.

వాపీకూపాదిశుద్ధి.

శ్లో ॥ వాపీకూపతటాకేషు దూషితేషుకథంచన। ఉద్ధృత్యావైకుంభశతం పంచగవ్యేనశుధ్యతి ॥

తా ॥ నడబావులు, నూతులు, చెరువులు, ఇవియపవిత్రతనొందిన నూఱుకుంభములనీళ్లుతోడి పారబోసిపంచగవ్యముచల్లిన పరిశుద్ధములగును

గజదంతాదిశుద్ధి.

శ్లో ॥ దంతమస్థితథాశృంగం రౌప్యసౌవర్ణభాజనం । మణిపాత్రాణిశంఖశ్చేత్యేతాన్ ప్రక్షాళయేజ్జలైః ॥

తా ॥ దంతములు, ఎముకలు, కొమ్ములు, వెండి, బంగారు, రత్నములు, వీనితోజేయబడినవస్తువులును, శంఖమునునీటితోగడిగినశుద్ధములగును.

పాషాణమృణ్మయపాత్రశుద్ధి.

శ్లో ॥ పాషాణేతుపునర్ఘర్షశ్శుద్ధిరేషాహ్యుదాహృతా । మృణ్మయేదహనాచ్ఛుద్ధిర్ధాన్యంవై మార్జనాదపి ॥

తా ॥ రాతిమరిగెలు మరియొకరాతితో రాచికడిగిన శుద్ధమగును. మట్టికుండలు కాల్చుటచేతను, ధాన్యమునీళ్లు చల్లుటచేతను శుద్ధమగును.

వేణ్వాదిశుద్ధి.

శ్లో ॥ వేణువల్కలచీరాణాం క్షౌమకార్పాసవాససాం । ఔర్ణనేత్రపటానాంచ ప్రోక్షణాచ్ఛుద్ధిరిష్యతే ॥

తా ॥ వెదురుచాపలు మొదలగునవియు, నారచీరెలు, తెల్లపట్టుబట్టలు- దూదిబట్టలు- కంబళి- భుజపత్రచర్మములు ఇవి - ఉదకముచల్లుటచేశుద్ధియగును.

సతూలశయ్యాదిశుద్ధి.

శ్లో ॥ తూలికాద్యుపధానానిరక్తవస్త్రాదికానిచ । శోషయిత్వాతపేనైవ ప్రోక్షణాచ్ఛుద్ధితామియాత్ ॥

తా ॥ దూదిమెత్తలు- తలగడలు- రంగుబట్టలు, మొదలయినవి, ఎండవేసినపిమ్మటనీళ్ళుచల్లినశుద్ధికలుగును.

మార్జారమక్షికాదిస్పర్శమునందుశుద్ధి.

శ్లో ॥ మార్జారమక్షికాకీటపతంగక్రిమిదర్దురాః। మేధ్యామేధ్యం స్పృశంతోపి నోచ్ఛిష్టంమనురబ్రవీత్ ॥

తా ॥ పిల్లులు, ఈగలు, పురుగులు, పిట్టలు, కప్పలు ఇవి యపవిత్రములను తాకి పవిత్రములను తాకినయెడల ఎంగిలిలేదు.

భూమిస్పృష్టోదకస్పర్శమునందుశుద్ధి.

శ్లో ॥ మహీంస్పృష్ట్వాగతంతోయం యాశ్చాన్యోన్యస్యవిప్రుషః। భుక్త్వోచ్ఛిష్టం తథాస్నేహం నోచ్ఛిష్టంమనురబ్రవీత్ ॥

తా॥ పాదప్రక్షాళనము మొదలగువానులవలన క్రిందబడివచ్చిననీరు నుతాకినను, ఒకరొకరి నోటితుంపురులు పైనబడినను భోజనానంతరము చేతులుకడిగినపిదప చమురంటుకొనియున్నను ఎంగిలిలేదు.

తాంబూలాదిశుద్ధి.

శ్లో ॥ తాంబూలేక్షుఫలేచైవ భుక్తస్నేహానులేపనే। మధుపర్కేచసోమేచ నోచ్ఛిష్టంధర్మతోవిదుః ॥

తా ॥ తాంబూలము, చెఱకు, పండ్లు, పెండ్లికాలమునందు తినబడు పెరుగు మొదలైనవి, యజ్ఞమునపానముచేయబడు సోమరసము, భుజించికడిగికొనిన తరువాత అంటుకొనిన చమురువీనియందు ఎంగిలిలేదు.

ముఖాదిగతధారాదిశుద్ధి.

శ్లో ॥ అదుష్టాస్సంతతాధారావాతోద్ధూతాశ్చరేణవః। స్త్రియోవృద్ధాశ్చబాలాశ్చ నదుష్యంతికదాచన ॥

తా ॥ కమండలు మొదలగు నుదకపాత్రములనుండెడ తెగనిధారగాపడెడు నుదకంబును- గాలికెగిరినదుమ్మును, స్త్రీలు, వృద్ధులు, బాలురునువీరు ఎప్పటికిని అశుచిలేనివారు.

ఇతి శ్రీమానవధర్మచంద్రికాయాం
గృహస్థధర్మాధికథనంనామ
తృతీయోధ్యాయః.

చతుర్థాధ్యాయము.

సామాన్యనీతి.

శ్లో ॥ కులీనైస్సహసంపర్కం పండితైస్సహమిత్రతాం । జ్ఞాతిభిశ్చ సమంమేళం కుర్వాణోనవినశ్యతి ॥

తా ॥ మంచివంశమునబుట్టిన వారితోసహవాసము- విద్వాంసుల తోమైత్రి- దాయాదులతోకలయిక- చేసినవాడు మేలునుపొందును.

శ్లో ॥ ఆపదర్థంధనంరక్షేద్దారాన్రక్షేద్ధనైరపి। ఆత్మానంసతతం రక్షేద్దారైరపిధనైరపి ॥

తా ॥ ఆపదలు తొలంగుటకు ధనమును, ఆ ధనముచే భార్యను, ధనభార్యల రెండిటిచే,దనను ఎల్లప్పుడు కాపాడుకొనవలయు.

శ్లో ॥ కుదేశంచకువృత్తించకుభార్యాంకునటీంతథా । కుద్రవ్యంచ కుభోజ్యంచవర్జయేత్తువిచక్షణః ॥

తా ॥ నిందితదేశమును, నిందితవ్యాపారమును,కల్పితురాలగుభార్యను, వేశ్యను, నిందితద్రవ్యమును, నిందితభోజనమును బుద్ధిమంతుడగు వాడువర్జింపవలయు.

శ్లో ॥ ఋణశేషోగ్నిశేషశ్చ వ్యాధిశేషస్తథైవచ । పునశ్చవర్ధతే యస్మాత్తస్మాచ్ఛేషంనకారయేత్ ॥

తా ॥ ఋణమును, అగ్నిని, వ్యాధిని నిశ్శేషముగబోగొట్టవలయు. ఏలననగా- కొంచెముమిగిల్చినయెడ అవివృద్ధినొందెచెరుపునుగలుగజేయును.

శ్లో ॥ చింతాజ్వరోమనుష్యాణాంవస్త్రాణామాతపోజ్వరః । అసౌభాగ్యంజ్వరస్స్త్రీణామశ్వానాంమైథునంజ్వరం ॥

తా ॥ మనుష్యులకుచింతవలనను, వస్త్రములకు నెండవలనను, స్త్రీలకుసౌభాగ్యములేమివలనను, గుఱ్ఱములకు మైథునమువలనను శరీరదౌర్బల్యముగలుగును.

శ్లో ॥ అతిదర్పేహతాలంకా అతిమానేచకౌరవాః । అతిదానేబలిర్బద్ధస్సర్వమత్యంతగర్హితం ॥

తా॥ అతిదర్పము (రావణుని క్రొవ్వు)వలన లంకాపట్టణము హతమయ్యె, అతిగర్వమువలన కౌరవులు హతులైరి. అతిదానమువలన బలిచక్రవర్తి బద్ధుండయ్యెగావున నన్నిటియందును అతిని వర్జించవలయు.

శ్లో॥ యోధ్రువాణి పరిత్యజ్య అధ్రువం పరిషేవతే। ధ్రువాణి తస్య నశ్యంతి అధ్రువం నష్టమేవచ॥

తా॥ స్థిరకార్యములఁగాదని అస్థిరకార్యంబుల నవలంబించినవానికి, స్థిరాస్థిరకార్యంబులు రెండును జెడును గావున స్థిరకార్యంబులనే చేయవలయు.

శ్లో॥ సింహాదేకం బకాదేకం షట్ఛునస్త్రీణి గర్దభాత్। వాయసాచ్చ చతుశ్శిక్షేచ్చత్వారి కుక్కుటాదపి॥

తా॥ సింహమువలన నొకగుణమును, కొంగవలన నొకటిని, కుక్కవలన ఆఱును, గాడిదవలన మూడును, కాకి కోడి వీనివలన నాలుగునాలుగు గుణంబులును అభ్యసింపవలయు.

శ్లో॥ ప్రభూతమల్పకార్యం వా యోనరః కర్తుమిచ్ఛతి సర్వారంభేణ తత్కార్యం సింహాదేకం ప్రకీర్తితం॥

తా॥ గొప్పపనియైనను, కొద్దిపనియైనను, చేయఁదలంచినవాఁడు, ఫలముగలుగువరకు జేయవలయు. ఈగుణము సింహమువలన గ్రహింపదగినది.

శ్లో॥ సర్వేంద్రియాణి సంయమ్య బకవత్పతితో జనః। కాలదేశోపపన్నాని సర్వకార్యాణి సాధయేత్॥

తా॥ ఒకకార్యమునందు ప్రవర్తించినవాఁడు, సర్వేంద్రియములఁ బంధించి కొంగవలెనె కాచినయెడ, కాలదేశ ప్రాప్తములగు కార్యముల సాధింపవచ్చును.

శ్లో॥ బహ్వాశీ స్వల్పసంతుష్టస్సునిద్రశ్శీఘ్రచేతనః। ప్రభుభక్తశ్చ శూరశ్చ జ్ఞాతవ్యాష్షట్ఛునోగుణాః॥

తా॥ అన్నమును ఎక్కువగ భుజించుట- అల్పసంతుష్టి- మంచినిద్ర- శీఘ్రముగ తెలివిదెచ్చుకొనుట- యజమానునియందు విశ్వాసము, శౌర్యము ఈయాఱుగుణంబులు కుక్కవలన గ్రహింపదగినవి.

శ్లో॥ అవిశ్రాన్తమంవహేద్భారం శీతోష్ణంచనవిందతి । ససంతోషస్తథానిత్యం త్రీణిశిక్షేతగర్దభాత్ ॥

తా॥ ఎల్లప్పుడుభారమునువహించుట, శీతోష్ణసహనము సదాసంతోషముగలిగియుండుట- ఈమూటినిగాడిదెవలనగ్రహింపవలయు.

శ్లో॥ గూఢమైథునధర్మంచ కాలేకాలేచసంగ్రహం । అప్రమాదమనాలస్యంచతుశ్శిక్షేచవాయసాత్ ॥

తా॥ రహస్యస్థలమున స్త్రీసంభోగముచేయుట - తగినకాలములయందు తగినపదార్థములసంగ్రహించుట, జాగ్రత్త - ఆలస్యములేమి ఈనాలుగును కాకివలనగ్రహింపదగినవి.

శ్లో॥ యుద్ధంచప్రాతరుత్థానం భోజనంసహబంధుభిః । స్త్రియమాపద్గతాంరక్షేచ్చతుశ్శిక్షేతకుక్కుటాత్ ॥

తా॥ యుద్ధంబొనర్చుట- ప్రాతఃకాలమునలేచుట- బంధువులతోగూడభుజించుట- ఆపదనుజెందినస్త్రీనిరక్షించుట ఈనాలుగును కోడివలనగ్రహింపదగినది.

శ్లో॥ ఆపదాంకథితఃపంథా ఇంద్రియాణామసంయమః । తజ్జయస్సంపదాంమార్గోయేనేష్టంతేనగమ్యతాం ॥

తా॥ చక్షురాదీంద్రియములను వారియిచ్చవచ్చినట్లు పోనిచ్చుట ఆపదలకుగారణము, ఆయింద్రియములను స్వాధీనపఱచికొనుట సంపదలకుగారణంబుగావున నీరెంటియందేదియిష్టమో దానినిపురుషుండవలంబించవలెయు.

శ్లో॥ నచవిద్యాసమోబంధుర్నచవ్యాధిసమోరిపుః । నచాపత్యసమస్స్నేహోనచదైవాత్పరంబలం ॥

తా॥ విద్యతోసమానమగుబంధువు- రోగముతో సమానమగు శత్రువు- పుత్రులవంటిస్నేహితుడు- దైవబలముతోదుల్యమైన బలమును లేదు.

శ్లో॥ ఘృతకుంభసమానారీ తప్తాంగారసమఃపుమాన్ । తస్మాద్ఘృతంచవహ్నించనైకత్రస్థాపయేద్బుధః ॥

తా ॥ స్త్రీనేతికుండతోసమానురాలు- అగ్నితోసమానుడుపురుషు డు-కావున బుద్ధిమంతుడగువాడు ఇరువురనొక్కచోటనుంచజనదు.

శ్లో ॥ జీర్ణమన్నంప్రశంసీయాద్భార్యాంచగతయౌవనాం । రణా త్ప్రత్యాగతంశూరం సస్యంచగృహమాగతం ॥

తా ॥ జీర్ణించినతరువాత అన్నమును, యౌవనముదాటినతరువా త భార్యను, యుద్ధముచేసివచ్చినతరువాత శూరుని, పండి యింటికివచ్చిన తరువాతసస్యమును ప్రశంసించవలయు.

శ్లో ॥ అసంభావ్యంనవక్తవ్యం ప్రత్యక్షమపిదృశ్యతే। శిలాతరతిపా నీయంగీతంగాయతివానరః ॥

తా ॥ రాయినీళ్లనుదాటుచున్నదనియు, కోతిపాటపాడుచున్నద నియు నిట్లు ఊహింపదగనియర్థమును పలుకగూడదు.

శ్లో ॥ పరోక్షేకార్యహంతారం ప్రత్యక్షేప్రియవాదినం । వర్జ యేత్తాదృశంమిత్రం విషకుంభంపయోముఖం॥

తా॥ ప్రత్యక్షమునప్రియవాక్యములబలికి పరోక్షమునగార్యహానిసే యుమిత్రుని, అడుగునవిషము- పైనపాలునిండించిన ఘటమునువలె బరి త్యజింపవలయు.

శ్లో ॥ పరదారంపరద్రవ్యంపరీవాదంపరస్యచ । పరీహాసంగురో స్థానేచాపల్యంచవివర్జయేత్ ॥

తా ॥ పరస్త్రీ పరద్రవ్యములనాశించుటను - పరునియొక్క అప వాదమును- గురువునొద్దపరిహాసంబును- చపలత్వమునువర్జింపవలయు.

శ్లో ॥ లుబ్ధమర్థేనగృహ్ణీయాత్క్రుద్ధమంజలికర్మణా । మూర్ఖంఛం దానువృత్తేనతథాతథ్యేనపండితం ॥

తా ॥ లుబ్ధునిధనముచేతను కోపగించినవానినమస్కారము చేత ను, మూర్ఖుని వానియిష్టమునను సరించుటచేతను, పండితుని సత్యవాక్య ములచేతను స్వాధీనపరచికొనవలయు.

శ్లో ॥ అర్థనాశంమనస్తాపం గృహేదుశ్చరితానిచ । వంచనంచాప మానంచమతిమాన్నప్రకాశయేత్ ॥

తా ॥ ద్రవ్యనాశము, మనస్తాపము, గృహచ్ఛిద్రములు, వంచనము, అవమానము వీనిని బుద్ధిమంతుడగువాడు ప్రకాశపరచజనదు.

శ్లో ॥ ధనధాన్యప్రయోగేషు తథావిద్యాగమేషుచ । ఆహారేవ్యవహారేచత్యక్తలజ్జస్సదాభవేత్ ॥

తా ॥ ధనధాన్యములసంగ్రహించుటయందును, విద్యనభ్యసించుటయందును, ఆహారమునందును, వ్యవహారమునందును లజ్జనువదలవలయు.

శ్లో ॥ ధనినశ్శ్రోత్రియోరాజానదీవైద్యస్తుపంచమః । పంచయత్రనవిద్యంతేతత్రవాసంనకారయేత్ ॥

తా ॥ ధనవంతుడు శ్రోత్రియుడు, పరిపాలించెడిరాజు, నది, వైద్యుడు, ఈయైదుగురులేనిచోటనివసింపగూడదు.

శ్లో ॥ యస్మిన్దేశేనసన్మానం నప్రీతిర్నచబాంధవాః । నచవిద్యాగమఃకశ్చిత్తందేశంపరివర్జయేత్ ॥

తా॥సన్మానము,ప్రీతి,బంధువులు,విద్య యివిలేనిదేశముననివసింపగూడదు.

శ్లో ॥ మనసాచింతితంకర్మవచసానప్రకాశయేత్ । అన్యలక్షితకార్యస్యయతస్సిద్ధిర్నజాయతే ॥

తా ॥ మనస్సున ఆలోచించినకార్యమును వాక్కుచేజెప్పగూడదు, చెప్పినయెడల ఇతరుడదితెలిసికొనుటచే కార్యముసిద్ధింపదు.

శ్లో ॥ మాతాశత్రుఃపితావైరీయేనబాలోనపాఠితః । నశోభతేసభామధ్యేహంసమధ్యేబకోయథా ॥

తా ॥ పుత్రునికివిద్యాభ్యాసముజేయింపని తలిదండ్రులుశత్రువులు. విద్యలేనివాడుహంసలనడుమ కొంగవలె, సభయందు ప్రకాశింపడు, కావున తలిదండ్రులవశ్యము కుమారునికి విద్యాభ్యాసము చేయింపవలెను.

శ్లో ॥ లాలయేత్పంచవర్షాణి దశవర్షాణితాడయేత్ । ప్రాప్తేతుషోడశేవర్షేపుత్రంమిత్రవదాచరేత్ ॥

తా ॥ కుమారుని ఐదుసంవత్సరములవరకు లాలించవలయు- తరువాత పదిసంవత్సరములు శిక్షాపూర్వకముగ విద్యనునేర్పవలయు - పది

యీఅవ సంవత్సరము మొదలుకొని మిత్రునివలె భావించి హితము సెప్పు చుండవలయు.

శ్లో ॥ లాలనేబహవోదోషాస్తాడనేబహవోగుణాః । తస్మాత్పుత్రంచశిష్యంచ తాడయేన్నతులాలయేత్ ॥

తా ॥ లాలించుటవలన బహుదోషంబులును, శిక్షించుటవలనననేకసుగుణంబులును గలుగును గావున,పుత్రుని శిష్యుని లాలింపజనదు.

శ్లో ॥ విషాదప్యమృతంగ్రాహ్యమమేధ్యాదపికాంచనం । నీచాదప్యుత్తమాంవిద్యాంస్త్రీరత్నందుష్కులాదపి॥

తా ॥ అమృతమువిషములోబడినను స్వర్ణము అమేధ్యమునందు బడినను, విద్యనీచునియందున్నను, ఉత్తమస్త్రీ దుష్కులజనితురాలైనను గ్రహింపదగును.

ఇతి శ్రీమానవధర్మచంద్రికాయాం
సామాన్యనీతికథనం నామ
చతుర్థోధ్యాయః.

పంచమాధ్యాయము.

రాత్రిచర్య.

సంధ్యాకాలవర్జనీయకృత్యములు.

శ్లో ॥ ఏతానిపంచకర్మాణి సంధ్యాయాంవర్జయేద్బుధః । ఆహారంమైథునంనిద్రాంసంపాఠంగతిమధ్వని ॥ భోజనాజ్జాయతేవ్యాధిర్మైథునాద్గర్భవైకృతిః । నిద్రాయాంనిస్వతాపాఠా దాయుర్హానిర్గతేర్భయం ॥

తా ॥ సాయంకాలమునందు భోజనము, మైథునము, నిద్ర, చదువుట, త్రోవనడుచుట,అనునియైదుకర్మలను బుద్ధిమంతుడగువాడువర్జింపవలయు. భోజనమువలన వ్యాధియు, మైథునమువలనగర్భమునకు వికార

ము, నిద్రవలన దారిద్ర్యమును, చదువుటవలన ఆయుఃక్షీణమును, గమన మువలన భయమును సంభవించును.

వెన్నెలగుణము.

శ్లో ॥ జ్యోత్స్నాశీతాస్మరానందప్రదాతృట్పిత్తదాహహృత్ ।

తా ॥ వెన్నెలచల్లదనమును, కామోద్రేకమును, ఆనందమును కలుగజేయును. దప్పి, పిత్తము, తాపమువీనినిపోగొట్టును.

మంచుగుణము.

శ్లో ॥ తతోహీనగుణఃకుర్యాదవశ్యాయోనిలంకఫం ॥

తా ॥ మంచువెన్నెలకంటెతక్కువగుణముగలిగియుండును- వాతమునుకఫమునుచేయును.

చీకటిగుణము.

శ్లో ॥ తమోభయావహంమోహద్దిఙ్మోహజనకంభవేత్ । పిత్తహృత్కఫకృత్కామవర్ధనంక్లమకృచ్ఛతత్ ॥

తా ॥ చీకటిభయమును దిగ్భ్రమమునుకలుగజేయును. పిత్తమును హరించును, కఫమునుచేయును, కామమునువృద్ధిచేయును, శ్రమమును కలిగించును.

రాత్రిభోజనవిధి.

శ్లో ॥ తాత్రిచభోజనంకుర్యాత్ప్రథమప్రహరాంతరే । కించిదూనంసమశ్నీయాద్దుర్జరంతత్రవర్జయేత్ ॥

తా ॥ రాత్రియందొకజాములోపల దుర్జరపదార్థములవదలియించుకతక్కువగాభుజించవలయు.

స్నానవిధి.

శ్లో ॥ శుచిదేశంవివిక్తంతుగోమయేనోపలేపయేత్ । వైదిక్త్వాగరుద్రైర్మంత్రైరభిమంత్ర్యస్వపేత్తతః । మాంగల్యంపూర్ణకుంభంచశిరస్థానేనిధాపయేత్ । ఉపానహౌవేణుదండమంబుపాత్రంతథైవచ॥ తాంబూలాదీని రమ్యాణిసమీపేస్థాపయేద్గృహీ॥ ప్రాచ్యాంవాదక్షిణాయాంవాశిరఃకృత్వాస్వపేద్గృహీ ॥

తా ॥ పడకటింటికి సమీపమునజనములేని శుచిప్రదేశమున, గోమయముచేనలికి, వేదోక్తగారుడమంత్రములచే నభిమంత్రించి, యచ్చట శిరస్సువైపున మంగళకరములగు పుష్పాదివస్తువులను, జలపూర్ణకుంభమును శయ్యకు సమీపమున పాదరక్షలు, వెదురుకఱ్ఱ, ఉదకిపాత్రము వీనిని, తనదగ్గర తాంబూలాదులను ఉనిచికొని, తూర్పుగా, లేక, దక్షిణముగా శిరస్సును నిడికొని నిద్రింపవలయు.

శ్లో ॥ స్వగృహే ప్రాక్ఛిరాశ్శేతే శ్వాశుర్యే దక్షిణాశిరాః । ప్రత్యక్ఛిరాః ప్రవాసే తు న కదాచి దుదక్ఛిరాః ॥

తా ॥ స్వగృహంబున తూర్పుశిరస్సుగను, మామగారియింట దక్షిణశిరంబుగను అన్యదేశయాత్రయందు పడమర శిరస్సుగను శయనింపవలయు- ఉత్తరదిక్కు శిరస్సుగ ఎప్పుడును శయనించగూడదు.

శ్లో ॥ పూర్వరాత్రేవ్యతీతేతు సగచ్ఛేద్రతిమందిరం । పాదౌ ప్రక్షాళయేత్పూర్వం పశ్చాచ్ఛయ్యాం సమావిశేత్ ॥

తా ॥ పూర్వరాత్రినిగల్లాపాదులచేగడిపి పరరాత్రియందు పాదప్రక్షాళనముచేసికొని రతిమందిరముచొచ్చి శయ్యమీదబరుండవలయు.

శయ్యాలక్షణము.

శ్లో ॥ చతురశీతిపర్వాణి దైర్ఘ్యే ణ పరికల్పయేత్, । షష్ట్యంగుళాని విస్తారం మంచకం హస్తసమ్మితం ॥

తా ॥ ౮౪ అంగుళములపొడవు, ౬౦ అంగుళముల వెడల్పుగ, ఒకహస్తప్రమాణము ఉన్నతమునుగలుగునట్లుమంచము నేర్పఱచవలయు.

వ్యవాయవిధిగుణము.

శ్లో ॥ శరీరే జాయతే నిత్యం దేహినాం సురతస్పృహా । అవ్యవాయాన్మేహమేదో వృద్ధిశ్శిథిలతా తనోః ॥

తా ॥ జనులకునిత్యముస్వభావముగ శరీరమునందు సంభోగేచ్ఛకలుగుచుండును, సంభోగములేనియెడల మేహము, మేదస్సువృద్ధియై శరీరమునకు శైథిల్యముగలుగును.

౬. శ్లో ॥ తస్మాదవశ్యం పురుషో నియతశ్చ స్త్రియం వ్రజేత్ । యస్తు కామకళాం జ్ఞాత్వా స్త్రీభేదాదీన్ విచక్షణః । సురతే తర్పయేన్నారీం తస్యా సా నత్యజేత్పతిం। అత స్త్రీస్త్రీజాతిభేదాది స్సంగ్రహేణత్విహోచ్యతే ॥

తా ॥ కావున పురుషులు శాస్త్రోక్తనియమముచే స్త్రీలనుపొందవలయు. పురుషులు శృంగారశాస్త్రమునందుకుశలులై, స్త్రీజాతిభేదములను, కళాస్థానములను కాలములను బాగుగ నెఱింగి సురతంబున స్వస్త్రీల నత్యంతతృప్తిపరచినయెడల వారిని స్త్రీలు ప్రేమించి పతిభక్తిగలిగి పరపురుష సాంగత్యమునందు మనంబుంచక పతివ్రతలై యుందురు కావున, పురుషునకు తెలియదగిన స్త్రీలయొక్క జాతిభేదములు మొదలగువిషయములు సంగ్రహముగ జెప్పంబడుచున్నవి.

సంభోగాయోగ్యపురుషులు.

శ్లో ॥ అత్యాశితో ధృతిః క్షుద్వా న్వ్యధాంగః పిపాసితః । బాలో వృద్ధో న్యరోగార్తస్త్యజేద్రోగీచ మైథునం ॥

తా ॥ మిక్కిలి భుజించినవాడును, ధైర్యములేనివాడును, ఆకలిచే బీడింపబడినవాడును, శరీరమునందు బాధగలవాడును, దప్పిగొన్నవాడును, బాలుడును, వృద్ధుడును, ఇతరరోగములుగలవాడును, సంతతరోగియు, సంభోగమును వర్జింపవలయు.

సంభోగయోగ్యపురుషులు.

శ్లో ॥ స్నాతశ్చందనలిప్తాంగ స్సుగంధస్సుమనోన్వితః । భుక్తవృష్యస్సువసన స్సువేషస్సమలంకృతః ॥ తాంబూలవదనః పత్న్యామనురక్తోధికస్మరః । పుత్రార్థీ పురుషో నారీముపేయాచ్ఛయనే శుభే ॥

తా ॥ పురుషుడు, స్నానాదులచే బరిశుద్ధుడై, చందనాది సుగంధిద్రవ్యముల బూసికొని, మంచిమనసుగలిగి, మంచివస్త్రాభరణాదులచే నలంకృతుడై, ఇంద్రియవృద్ధికరపదార్థముల భుజించి తాంబూలచర్వణము చేసి భార్యయందు ప్రేమగలవాడై కామాతురుడై పుత్రునిగోరుచు శుభకరంబగు శయనంబున భార్యనుగూడవలయు.

స్త్రీలక్షణములు.

శ్లో॥ పద్మినీ చిత్రిణీ చాథ శంఖినీ హస్తినీ తతః।
క్రమాచ్చతుర్థా నారీణాం లక్షణాని బ్రువే ధునా॥

పద్మినీస్త్రీలక్షణము.

తత్ర తావన్నలినీ స్వరూపం నిరూపయతి॥

శ్లో॥ ప్రాంతారక్తకురంగశాబనయనా పూర్ణేందుతుల్యాననా, పీనోత్తుంగకుచా శిరీషమృదులా స్వల్పాశనా దక్షిణా। ఫుల్లాంభోజసుగంధి కామసలిల వ్యావర్తినీ మానినీ। శ్యామా కాపి సువర్ణపంకజనిభా దేవాదిపూజారతా॥

శ్లో॥ ఉన్నిద్రాంబుజకోశతుల్యమదనచ్ఛత్రా మరాళస్వనా, తన్వీ హంసవధూగతి స్సులలితం వేషం సదా బిభ్రతి। మధ్యం వాపి వళిత్రయాంకితమిదం శుక్లాంబరా కాంక్షిణీ, సుగ్రీవా సుమనాసికేతి గదితా నార్యుత్తమా పద్మినీ॥

చిత్రిణీలక్షణము.

శ్లో॥ తన్వంగీ గజగామినీ చపలదృక్సంగీతశిల్పాన్వితా, నోర్హ్రస్వా న బృహత్తరా థ సుకృశా మధ్యా మయూరస్వనా। పీనశ్రోణి పయోధరా సులలితే జంఘే వహంతీ కృశే, కామాంభో మధుగంధి దృష్టమపి సా తుచ్ఛోపస్థం వత్సలా॥

శ్లో॥ కామాగారమసాంద్రలోమసహితం వద్వే మృదుప్రోయశో, బిభ్రత్యుల్లసితం చ వర్తులమథోరసాగుణాఢ్యా సదా। భృంగశ్యామలకుంతలాచ థ జలజగ్రీవా ప్రభోగేరతా, చిత్రాసక్తమతీ రతేల్పరుచిరా జ్ఞేయాం గనా చిత్రిణీ॥

శంఖినీస్త్రీలక్షణము.

శ్లో॥ తను రతను గపి స్యా ద్దీర్ఘదేహాంఘ్రిమధ్యా। హ్యరుణకుసుమవాసః కాంక్షిణీ కోపశీలా। అనిభృతసిరమంగం దీర్ఘనిమ్నం వహంతీ, స్ఫురత్స్పృహమతిలోమ క్షారగంధి స్మరాంబు॥

శ్లో ॥ సృజతి బహు నఖాంకం సంప్రయోగే లఘీయ, స్మరసలి లస్పృష తాపాకించి దుత్తప్త గాత్రీ । న లఘు బహుకచా త్తి పాపాయశః పి త్తలా స్యా, త్స్వపున మలిన చిత్తా శంఖినీ రాసభోక్తిః ॥

హస్తినీస్త్రీలక్షణము.

శ్లో ॥ స్థూలా పింగళకుంతలా చ బహుభుకూర్కరా క్రపాదద్ధి తా । గౌరాంగీ కుటిలాంగుళీకచరణా హ్రస్వా నమత్కంధరా । బిభ్రత్యేవ మదాంబు గంధి రతిజం తోయం భృశం మందగా । దుస్సాధ్యా సురతే తిగద్గదరవా స్థూలోష్ఠికా హస్తినీ ॥

చిత్రిణ్యాదులకుసుఖతిథులు.

శ్లో ॥ నయన (౨) యుగ (౪) శర (౫) ర్తు (౬) బ్రహ్మ (౧౨) ది (౧౦) జ్వాల (౮) సంఖ్యా, తిథయ ఇహ భవంతి ప్రీతయే చిత్రిణి నాం । గ్రహ (౯) తిథి (౧౫) భువనాఖ్యా (౧౪) ద్వీప (౭) యుక్తాః కరిణ్యా, స్తదితర తిథయ (౧-3-౧౧-౧3) స్స్యుశ్శంఖినీ నాంచతస్రః॥

చంద్రకళానిరూపణము.

శ్లో ॥ సీమంతాద్యధరే కపోలగలకే కక్షే కుచోర స్థ్సలే, నాభి శ్రోణి వరాంగ జాను విషయే గుల్ఫే పదేంగుష్ఠకే । కృష్ణా కృష్ణ వియోగతో మనసిజ స్తిష్ఠే త్కిమా ద్యోషితాం, వామాంగే పురుష చోర్ధ్వ తో భిగమనా న్నాసస్య పక్షద్వయే ॥

పద్మినీసుఖతిథులు.

శ్లో ॥ కంఠే సంశ్లిష్య గాఢం మృదుకరజచయం గండపాళ్యాం నితంబే, కక్షౌ పార్శ్వోదరే వా విదధతి రదనైః ఖండయేద్దంతవాసః। ప్రేష్ణా చుంబన్ లలాటం వపుషి చ జనయన్ రోమహర్షం నితాంతం, సీత్కార ప్రాయ వక్త్రాం ప్రతిపది నలినీం ద్రావయేత్తాం విదగ్ధః ॥

శ్లో ॥ సంచుంబ్యదంతవసనంజఘనేకపోలె, పాదద్వయే స్తనయుగే చనఖానిదత్వా । ప్రాయశ్ప్రబుధ్యమదనంయుగళాఖ్యతిథ్యాం, కామీర మేద్ద్రవదశాంనలినీంసహర్షామ్ ॥

శ్లో॥ గాఢాలింగనపూర్వకం కుచయుగం సంపీడ్య దంతచ్ఛదం, దష్ట్వా చాశు రవైః రథోరుఫలకే యచ్ఛన్నఖా న్యాదరాత్ । దోర్మూలే సహసా సకృచ్ఛ్రుఘుతం కుర్వం శృతుర్థ్యాం తిథౌ, కామం సంప్రతి చోద్య చంద్రకలయా కుర్యాన్నిజాం పద్మినీం ॥

శ్లో॥ దష్ట్వా ధరం తదను పీడ్య కుచం వికర్ష్య, ప్రేమేణ చూచుకయుగం పరిచుంబ్య రాగాత్ । కేశాన్ సుదక్షిణకరేణ విఘృష్యమందం, కుర్యాత్స్వవిహ్వలతనుం కిల పంచమీషు ॥

చిత్రిణీసుఖతిథులు.

శ్లో॥ అధరం పరిచుంబ్య కంధరా మథ సంశ్లిష్య నఖై ర్వితంబకం । విలిఖన్ ద్రుత మేవ చిత్రిణీం నను షష్ఠ్యాం ద్రవతాంనయేద్బుధః॥

శ్లో॥ కంఠే సంపరిరభ్య బాహులతయా నాభిం లిఖన్ పాణిజైః, దష్ట్వా చాపి రదచ్ఛదం సపులకం గృహ్ణన్నురోజద్వయం । కుర్వన్మన్మథమందిరే కరికరక్రీడాయితం బుద్ధిమానష్టమ్యాం స్మరవారి నిర్ఝరవతీం కుర్వీత చిత్రప్రియాం ॥

శ్లో॥ కర్ణోరు స్తన మధ్య దృష్టి వదనా గారేషు కట్యాం తథా, కామిన్యాం నిజపాణి యుగ్మకమలం కాంత స్సమాలోడయేత్ । గ్రీవాం పాణిరుహైర్లిఖం శ్చ శనకై శ్చుంబన్ లలాటం భృశం, కుర్యాద్దాశు విశ్లిష్టమన్మథజలాం రామాం దశమ్యాం తిథౌ ॥

శ్లో॥ గాఢం సంపరిరభ్య గండఫలకా చుంబన్ దశం శ్చాధరం, కర్ణ శ్రోణి నఖ ప్రధాన రసికః కుర్వన్నిమేషం దృశోః । సంకృష్యం శ్చికురాన్ విలాసకుశల స్సీత్కారయుక్తాం ప్రియాం, ద్వాదశ్యాంత్వరయా తివిహ్వలతనూం కుర్యాత్ప్రమాం శ్చిత్రిణీమ్ ॥

శంఖినీసుఖతిథులు.

శ్లో॥ బాహుభ్యాం పరిరభ్య గాఢ మధరం దంతై ర్దశ న్నిర్దయం, దోర్మూలే కరపాణిజ క్షతచయం యచ్ఛన్ యథేష్టం భృశం। సంకుర్వం శ్చురితం కుచద్వయతటే నూనం తృతీయాస్వలం, ముక్తానంగజలాం స్వకీయవశగాం కుర్యాన్నర శ్శంఖినీం ॥

శ్లో॥ గాఢం విమృజ్య మదనాలయ మాశు నారీం, సంద్రావయే న్నరవరః కిల సప్తమీషు వక్షః కపోల గళ కర్ణ ప్రదేశ యచ్ఛన్, ప్రాయోంసకాని పరిరభ్య కృతాస్యపాణిః॥

శ్లో॥ పరిరభ్య దృఢం రదచ్ఛదం సకరాఘాతరతో వరాంగకే। నఖరైః పరితో విదారయన్ స్వవశాం విష్ణతిథా నయేత్ప్రియాం॥

శ్లో॥ విలిఖ న్నఖరై శ్శిరోధరా మథ గృహ్ణం శ్చ కుచౌ ససీత్కృతం।పరిచుంబ్య కపోల మంగనాం శ్లథయే దాశు తిథౌ మనోభువః॥

హస్తినీసుఖతిథులు.

శ్లో॥ మదనసదన ముచ్చై ర్మర్దయన్ పాణిమూలే, తరళితని జపాణి ర్దంతవాసో నిపీడ్య। మృదుతరకరజాగ్రై స్సంలిఖన్ పార్శ్వదేశాన్, కలికులజనితా సావల్లభా స్యాన్నవమ్యాం॥

శ్లో॥ నయనే పరిచుంబ్య కక్షయో ర్నకరాఘాతరత స్స్మరాలయే। రచయన్ కరికేళి మానయే త్స్వవశాం శంభుతిథౌ ద్విపాంగనాం॥

శ్లో॥ నానా లింగన చుంబనాని రచయన్ ప్రేమ్ణా తీక్ష్ణై ర్నఖైః, కఠోర స్తన మండలా న్యకరుణం సంధారయే త్కేళిషు। కామాగార ముమాళి క్రాంచితకర స్సంత్యక్త రత్యంబుకాం, దశే పూర్ణతిథౌ చ నిస్సహాతనూం కుర్యా న్నరో హస్తినీం॥

స్త్రీబాల్యాదివయఃప్రమాణము.

శ్లో॥ బాలా స్యా త్షోడశాబ్దా తదుపరి తరుణీ వింశతే ర్యావ దూర్ధ్వం, ప్రౌఢా స్యాత్పంచ పంచాశదవధి పరతో వృద్ధతా మేతినారీ। దీర్ఘా కృష్ణా చ తన్వీ చిరవిరహవతీ నిమ్నకక్షా శ్లథా స్యాత్। స్థూలా గౌరీ చకార్వా పతితరతి రపి వ్యాధకక్షా ఘనా స్యాత్॥

బాలాదితృప్తికరోపాయము.

శ్లో॥ బాలా తాంబూలమాలాద్యై స్తరుణీ భూరి భూషణైః। సుప్రేమ్ణా రజ్యతే ప్రౌఢా వృద్ధా స్వాలాపగౌరవైః॥

ప్రకృతి లక్షణము.

శ్లో॥ కఫప్రకృతి రుత్తమా పిత్తలా మధ్యమా స్మృతా । అధమా వాతలా నారీ తల్లక్ష్మా ణ్యభిదధ్మహే ॥

కఫప్రకృతిలక్షణము.

శ్లో॥ సుస్నిగ్ధ దంత నఖ లోచన పద్మయుక్తా, మానోన్నతా ప్రియతమే సుదృఢానురాగా । శ్యామా సశీత మృదు మాంసల శుభ్ర రంధ్రా, ప్రోక్తా కఫప్రకృతి రేవ వరా పురంధ్రీ ॥

పిత్తప్రకృతిలక్షణము.

శ్లో॥ స్యాత్పిత్తలా ధ గౌరాంగీ శోణ లోచన పాణిజా । క్షణ క్రోధ ప్రసన్నా చ పీన శ్రోణి పయోధరా ॥ బిభర్తి ఘర్మసలిలం మిశ్ర గంధి సుగంధికా । శ్లథ కోష్ణ వరాంగీ చ కుశలా సురతే మృదుః ॥

వాతప్రకృతిలక్షణము.

శ్లో॥ మేధావినీ సుకుశలా వహతి రతే చ నిశ్చితం మృదుతాం। పవనప్రకృతిః పరుషభ్రమరా స్యాద్బహుప్రలాపా చ ॥ దరదగ్ర ద్రుమ ధూసర వర్ణా బహుభోజనా చ కఠినాంగీ । స్ఫుటితాగ్ర వక్రకేశీ కఠిన రతా శ్యామ నఖ నయనా ॥ గోజిహ్వాగ్ర స్పర్శా కఠినవరాంగా ధమా నారీ । సంకీర్ణలక్షణేన చ సంకీర్ణ ప్రకృతి రేవ విజ్ఞేయా ॥

దేవసత్వాస్త్రీలక్షణము.

శ్లో॥ ప్రసన్నవక్త్రాంబుజసౌరభాంగీ సంతోషయుక్తా శుచికర్మ దక్షా। ప్రియంవదా భూరిజనాధ వాధ్యా నారీ యు ముక్తా కిలదేవసత్వా ॥

గంధర్వసత్వాస్త్రీలక్షణము.

శ్లో॥ సంగీతలీలా గతికాంతి శీలా సుగంధమాల్యాది రుచి శ్శుభాంగీ । విలాసినీ నిర్మలచారు దేహా గంధర్వసత్వా వనితా ప్రదిష్టా ॥

యక్షసత్వాస్త్రీలక్షణము.

శ్లో॥ అపేగలజ్జా మధుమాంసభోక్త్రీ పీనస్తనీ చంపకగౌర దేహా దోషాన్వితా సంతతభోగవాంఛా ప్రోక్తా మునీంద్రైః ఖలుయక్షసత్వా॥

మనుష్యసత్వాస్త్రీలక్షణము.

శ్లో ॥ అతీ వ సఖ్యాదిషు బద్ధభావా సురాగిణీ నిర్మలచిత్తవృత్తిః ।
నానావ్రతైరేతి చ యా ప్రయాసం మనుష్యసత్వా పరికీర్తితాసా ॥

పిశాచసత్వాస్త్రీలక్షణము.

శ్లో ॥ దుశ్చారిణీ కుత్సితభూరిభోజ్యా హృష్టాతితుష్టా పరితప్త
గాత్రీ।ఖర్వా త్రికుత్సాఙ్గసవికారవక్త్రామాలిన్యయుక్తేతి పిశాచసత్వా॥

నాగసత్వాస్త్రీలక్షణము

శ్లో ॥ వ్యాకులీ భ్రాంతశీలా చ సోచ్ఛ్వాసం బహు జృంభతే ।
నిద్రాసక్తా చ సతతం నాగసత్వేతి చోచ్యతే ॥

కపిసత్వాస్త్రీలక్షణము.

శ్లో ॥ అత్యంతచపలా యా తు సతతోద్భ్రాంతలోచనా । దంత
సంగరరక్తా చ కపిసత్వేతి చోచ్యతే ॥

ఖరసత్వాస్త్రీలక్షణము.

శ్లో ॥ స్వభావగుప్త వాక్యాని విషయే నైవ గాహతే । అపేత
రాగా స్వానాదా ఖరసత్వేతి చోచ్యతే ॥

కాకసత్వాస్త్రీలక్షణము.

శ్లో ॥ ఉద్వేగం నిష్ఫలం కుర్యా న్నేత్రే చ భ్రామయే న్ముహుః।
అప్రతీతా చ సతతం కాకసత్వేతి చోచ్యతే ॥

అథ దేశజాలక్షణాని — మధ్యదేశస్త్రీలక్షణము.

శ్లో ॥ విచిత్రవేషా శుచికర్మదక్షా సుశీలినీ దంతనఖాది రక్తా। మ
నోజసంగ్రామ వినోదరంగా స్యా న్మధ్యదేశ ప్రభవా పురంధ్రీ ॥

మాళవదేశస్త్రీలక్షణము.

శ్లో ॥ ఉపభోగకళాసు రాగిణీ చిరసంభోగరస ప్రతోషితా ।క
రఘాతన తుష్టమానసా వనితా మాళవదేశ సంభవా ॥

ఆభీరదేశస్త్రీలక్షణము.

శ్లో ॥ అభిఘాతరుచి ర్నరజ్యతే నఖదంతైః పరిరభ్య లాలసా ।
బహుచుంబనహార్యమానసా వనితాభీరసముద్భవా స్మృతా ॥

లాటదేశస్త్రీలక్షణము.

శ్లో॥ పరిరంభణలోలుపా రదచ్ఛదఘాతైర్ద్రవమేతి సత్వరం। సుకుమారతను ర్మనోరమా సురతే నృత్యతి లాటకామినీ॥

ఆంధ్రకర్ణాటదేశస్త్రీలక్షణము.

శ్లో॥ మృద్వీ దురాచారరతా వహంతీ రతార్తిముచ్చైరతినర్మదక్షా। త్రపావిహీనా తనుమనోరమాంగీ స్యాదాంధ్రకర్ణాటభవాపురంధ్రీ॥

కోసలదేశస్త్రీలక్షణము.

శ్లో॥ నితాంతకండూతియుత స్మరాలయా ద్రవంతీ చండధ్వజఘాతనాచ్చిరం। రతిప్రయోగే చతురా శ్చ యోషితః ప్రకీర్తితాః కోసలరాష్ట్రసంభవాః॥

పాటలీపుత్రమహారాష్ట్రదేశస్త్రీలక్షణము.

శ్లో॥ ఈ హాద్యామ మనోరమా స్సనిరతా స్సాక్షేప వాగ్విభ్రమా, నిర్లజ్జా శ్చపలాః కలాసు కుశలా గాఢానురాగాన్వితాః। నార్యః పాటలిపుత్రజా అపి మహారాష్ట్రోద్భవా స్సంతతం, నానావేష వినోదభావ రసికా స్సంకీర్తితాః పండితైః॥

వంగగౌడదేశస్త్రీలక్షణము.

శ్లో॥ కుసుమమృదు శరీరా చుంబనాలింగనాఢ్యా, బహుతర ధృతభావా క్రూరచేష్టా విరక్తా। విషయవిశిఖయుద్ధే స్తోకవేగా పురంధ్రీ, భవతి తరళనేత్రా వంగజా గౌడజా చ॥

ఉత్కలదేశస్త్రీలక్షణము.

శ్లో॥ విపరీతరతాభిలాషిణీ గతలజ్జా నఖదానతోషిణీ। నితరామనురాగశాలినీ మదనార్తోత్కలదేశసంభవా॥

కామరూపదేశస్త్రీలక్షణము.

శ్లో॥ ప్రియంవదా కోమలదేహవల్లీ భృశం ద్రవంతీ స్మరకేళిరంగే। విహీనలజ్జా ప్రచురానురాగా స్యాత్కామరూపప్రభవా పురంధ్రీ॥

వనదేశ స్త్రీలక్షణము.

శ్లో॥ నిజదోషనిగోపనే రతా వరదోష గ్రహణేషు తత్పరా। వనితా వనవాససంభవా దృఢదేహా పరికీర్తితా బుధైః॥

ఘూర్జరదేశస్త్రీలక్షణము.

శ్లో॥ ఉపభోగరతా సులోచనా లఘుసంభోగవిధి ప్రతోషితా। శుభవేషధరా విచక్షణా గదితా సాఖలు ఘూర్జరీ బుధైః॥

సింధు, అవంతిదేశస్త్రీలక్షణము.

శ్లో॥ ప్రచండవేగాహ్యతికష్టసాధ్యాస్సకోపవత్యశ్చలనేత్రపాతాః। భవంతి దుష్టాః కిల సింధుజాతా అవంతికావాసభవాశ్చనార్యః॥

ద్రవిడ-సౌవీర-మలయ దేశస్త్రీలక్షణము.

శ్లో॥ మృదుస్సువాచ్యో లఘుభోగసాధ్యా స్ససాహసా వీతభయత్రపాశ్చ। సమానరూపా ద్రవిడప్రజాతా సౌవీరదేశే మలయే చ నార్యః॥

కాంభోజ-పౌండ్రదేశస్త్రీలక్షణము.

శ్లో॥ నఖాదివిన్యాసకళా విహీనా స్సంభోగసమ్మర్దనజాతతోషాః। స్వభావతో దుష్టతమాః ప్రచండాః కాంభోజ పౌండ్రప్రభవాశ్చనార్యః॥

పర్వత, గాంధార, కాశ్మీర, మ్లేచ్ఛదేశ, స్త్రీలక్షణము.

శ్లో॥ దుర్గంధ గాత్రా లఘుభోగతుష్టా స్సచుంబనాశ్లేషణ భావహీనాః॥ మ్లేచ్ఛాంగనా పర్వతజాశ్చ నార్యో గాంధార కాశ్మీర భవాస్తథైవ॥

సుఖసాధ్యస్త్రీ

శ్లో॥ మార్గాదిక్రాంతదేహా చిరవిరహవతీ మాసమాత్రప్రసూతా గర్భాలస్యా చనవ్య జ్వరయుతతనుకా త్యక్తమానా ప్రసన్నా। స్నాతా పుష్పావసానేనవరతిసమయే మేఘకాలేవసంతే ప్రాయస్సంపన్నరాగా మృగశిశునయనా నాస్వల్ప సాధ్యారతేస్స్యాత్॥

స్త్రీగమనవిధి.

శ్లో ॥ భార్యాంరూపగుణోపేతాం తుల్యశీలకులోద్భవాం । అభి కామోభికామాంతు హృష్టో హృష్టావలంకృతాం । సేవేత ప్రమదాం యుక్త్యావాజీకరణబృంహితః ॥

తా ॥ పురుషుడువాజీకరణాద్యౌషధములభక్షించి, సౌందర్యాది గుణములుగలదియు, నానాభరణాలంకృతురాలును, కామాభిలాషగలది యు, సంతుష్టహృదయురాలును, అగుభార్యనుపొందవలయు.

శ్లో ॥ స్త్రీయాశ్శుక్లాధికేస్త్రీస్యాత్పుమాన్ పుంసోధికేభవేత్, తస్మాచ్ఛుక్లవివృద్ధ్యర్థం వృష్యం స్నిగ్ధంచ భక్షయేత్ । లఘ్వాహారాంస్త్రీ యంకుర్యాదేవంసంజనయేత్సుతం ॥

తా ॥ స్త్రీశోణితంబధికమైన యెడకన్యకయు పురుషునిశుక్రంబధిక మైనయెడపురుషుడ్నుబుట్టునుగావున స్నిగ్ధంబులగుశుక్లవృద్ధికరౌషధంబు లను పురుషుడుభక్షించి స్త్రీనిలఘ్వాహారను...కల వానిగజేసిన పుత్రుడుగ లుగును.

సంభోగానర్హస్త్రీలు.

శ్లో ॥ నానిష్టాంనప్రకుపితాంనాప్రశస్తాంనరోగిణీం। నాదక్షిణాం నాన్యకామాంనాకామాం నాన్యయోషితం । క్షుత్క్షామాంనాతిభుక్తాంవా స్వగుణంచైతైర్గుణైర్యుతః ॥

తా ॥ ఇష్టములేనిదియు, కోపమునుజెందినదియు, రోగముగల దియు, అసమర్థురాలును,ఇతరునిప్రేమించియున్నదియు, ఇష్టములేనిదియు ఆకలిచేగృశించినదియు, మిక్కిలిభుజించినదియునగుస్త్రీని, పరభార్యను గూడజనదు. పురుషుడును, పైజెప్పిన స్త్రీగుణంబులులేక మంచిగుణములు గలిగియుండవలయు.

శ్లో ॥ ఋతుస్నాతాంతుయోభార్యాం సన్నిధౌనోపగచ్ఛతి ఘో రాయాం భ్రూణహత్యాయాం యుజ్యతేనాత్రసంశయః ॥

తా॥ ఋతుస్నానముచేసినభార్యను, దగ్గరనుండియు పొందనివాడు, ఘోరంబగుశిశుహత్యా పాపమునొందును.

రజస్వలాగర్భిణీగమనప్రాయశ్చిత్తము.

శ్లో॥ రజస్వలాంచయోగచ్ఛేద్గర్భిణీమష్టమాసికీం । తస్యపాపస్య శుద్ధ్యర్థమతికృచ్ఛ్రంవిశోధనం ॥

తా॥ పురుషుడు- రజస్వలను- అష్టమమాస గర్భిణినిగూడినయెడ తనపాపముపోవుటకు అతికృచ్ఛ్రమునుచేయవలయు.

సంభోగనియమము.

శ్లో॥ ఋతుకాలాభిగామీస్యాత్స్వదారనిరతస్సదా। పర్వవర్జంవ్రజేచ్చైనాం తద్వ్రతోరతికామ్యయా ॥ ఋతుస్స్వాభావికస్త్రీణాంరాత్రయష్షోడశస్మృతాః । చతుర్భిరితరైస్సార్థమహోభిస్సద్విగర్హితైః। తాసామాద్యాశ్చతస్రస్తునిందితైకాదశీచయా । త్రయోదశీచశేషాస్తు ప్రశస్తాదశరాత్రయః । యుగ్మాసుపుత్రాజాయంతేస్త్రియోఽయుగ్మాసురాత్రిషు । తస్మాద్యుగ్మాసుపుత్రార్థీసంవిశేదార్తవేస్త్రియం । అమావాస్యామష్టమీంచపౌర్ణమాసీంచతుర్దశీం । బ్రహ్మచారీభవేన్నిత్యమప్యృతౌస్నాతకోద్విజః ॥

తా॥ పురుషుడు స్వదారలయందు ఋతుకాలమున పర్వదినములవదలి రతికోరికతో గూడవలయు. స్త్రీలకు స్వభావముగ ఋతువైనదినము మొదలుకొని పదునారురాత్రులు ఋతుకాలము- వానిలో మొదటినాలుగురాత్రులును ౧౧.౧౩ రాత్రులును నిందితములు- తక్కిన పదిరాత్రులు ప్రశస్తమైనవి, వానిలోసరిదినములయందు గూడినేని పుత్రులును, బేసిదినములయందు గూడినేని పుత్రికలును, గలుగుదురు. కావున పుత్రునిగోరువాడు సరిదినములయందు స్త్రీనిగూడవలయు. ఋతుకాలమునడుమ వచ్చెడి - అమావాస్య, అష్టమి, పౌర్ణమి, చతుర్దశి ఈ తిథులయందు స్త్రీని గూడజనదు.

పరదారగమననిషేధము.

శ్లో॥ పరదారాన్నగచ్ఛేత మనసాపికథంచన । పరదారరతిఃపుం

సాముభయత్రాపిఘతిదా। ఇతిమత్వాస్వదారేషు ఋతుమత్సుబుధోవ్రజేత్॥

తా॥ పురుషుడు, పరదారగమనమును మనస్సునైనదలప గూడదు. పరభార్యాగమనము, ఇహపరముల రెండిటియందును భయము నిచ్చును కావున, స్వభార్యయందు ఋతుకాలమునందు గూడవలయు.

శ్లో॥ లంకేశ్వరోజనకజాహరణేనవాలీ తారాపహారకతయాప్యథ కీచకాఖ్యః। పాంచాలికాగ్రహణతో నిధనంజగామ తచ్చేతసాపి పరదారరతింనకాంక్షేత్॥

తా॥ సీతాపహరణముచే రావణుడును, తారాపహరణముచే వాలియు, ద్రౌపదీహరణముచే కీచకుడును, మరణమునొందిరి కావున పరస్త్రీలను మనస్సునైన గోరగూడదు.

సంభోగనిషేధకాలము,

శ్లో॥ నోపేయాత్పురుషోనారీం సంధ్యయోర్నచపర్వసు। గోసర్గేచార్ధరాత్రేచ తథామధ్యందినేపిచ॥

తా॥ ప్రాతస్సాయంకాలములయందును, పర్వములయందును, గోవులవిడుచునపుడును, అర్ధరాత్రియందును, మట్టమధ్యాహ్నమునందును, స్త్రీసంభోగముసేయగూడదు.

స్త్రీవిహారవిధి.

శ్లో॥ విహారంభార్యయాకుర్యాద్దేశేతిశయమావృతే। రమ్యేశ్రావ్యాంగనాగానే సుగంధేసుఖమారుతే॥

తా॥ శ్రావ్యమైనస్త్రీలగానముచేనొప్పుచురమ్యమై, మంచివాసన సుఖమైనగాలికలిగి యేకాంతమైన మంచి ప్రదేశమున భార్యతోడ విహరింపవలయు.

సంభోగాయోగ్యస్థానము.

శ్లో॥ దేశేగురుజనాసన్నే వివృతేతిత్రపాకరే। శూన్యమాణ వ్యథాహేతు వచనేచరమేన్నచే। వహ్నిబ్రాహ్మణపూజ్యార్గనికటేన ద్యాంచదేవాలయే దుర్గాదౌచచతుష్పథే పరగృహేరణ్యేశ్మశానేదివా।

సంక్రాంతౌశశిసంక్షయేపిచతథాగ్రీష్మేజ్వరార్తాత్రవతే । సంధ్యాయాం చపరిశ్రమేషుసురతంకుర్యాన్న విద్వాన్క్వచిత్ ॥

తా ॥ గురుజనులకు సమీపప్రదేశమునను, లజ్జకలుగఁజేయు బయలునందును, మనస్సుకు దుఃఖమునుగలిగించు వాక్యములు వినబడుచోటను, అగ్నిహోత్రము, బ్రాహ్మణులుపెద్దలు, వీరిసమీపమునందును, నది- దేవాలయము- కోట- చతుష్పథము, పరగృహము- అరణ్యము- శ్మశానము వీనియందును, పగలు- సంధ్యాకాలములు- సంక్రాంతి- అమావాస్య- గ్రీష్మఋతువు వీనియందును, జ్వరము - బడలిక- వ్రతాదులు వీనియందును స్త్రీసంభోగముసేయఁగూడదు.

విహితప్రదేశము.

శ్లో ॥ విస్తీర్ణేసజలేసుధా ధవళితేచిత్రాదినాలంకృతే, రమ్యేపోన్నతచత్వరేగరు మహాధూపాది పుష్పాన్వితే । సంగీతాంగవిరాజితే స్వభవనే దీపప్రభాభాసురే । నిశ్శంకంసురతంయథాభిలషితంకుర్యాత్సమం కాంతయా ॥

తా ॥ విశాలమైయున్నమున్నాయుటచే దెల్లనైచిత్తరువులచేనలంకృతమై రమ్యమైయెత్తుగలిగి నలుచదరమై; అగరుధూపము పుష్పముపరిమళద్రవ్యములు మొదలగువానిచేవాసితమై సంగీతముచేనొప్పుచు దీపములచేబ్రకాశించుచున్న నిజభవనమునందు శంకలేక, స్వేచ్ఛానుసారముగ స్త్రీతోసంభోగమొనర్చవలయు.

ఋతుపరత్వసంభోగనియమము.

శ్లో ॥ త్రిభిస్త్రిభిరహోరాత్రైస్సమీయాత్ప్రమదాంనరః । సర్వేష్వృతుషుఘర్మేతుపక్షాత్పక్షాద్వ్రజేద్బుధః ॥

తా ॥ అన్నిఋతువులయందును మూఁడుదినముల కొకసారియు, గ్రీష్మఋతువునందు ౧౫ దినముల కొకసారియు స్త్రీనిగూడవలయు.

మైథునానంతరక్రియ.

శ్లో ॥ ఋతౌతుగర్భశంకిత్వా త్స్నానంమైథునినస్మృతం । అనృతౌతుయదాగచ్ఛేచ్ఛౌచంమూత్రవదిష్యతే ॥

తా ॥ ఋతుకాలమునందు మైధునమొనర్చిన, గర్భముగలుగునను శంకచేస్నానముచేయవలయు. ఇతరకాలమునందు గర్భముగలుగదుగను కశౌచమును మూత్రమునకువలె ముమ్మారుచేయవలయు.

శ్లో ॥ మిథునీభూయనశయీసహసర్వాంరాత్రిం సంవిశేత్ ॥

తా ॥ పురుషుడుమైథునమొనర్చిన పిదపరాత్రియంతయు స్త్రీతో గూడీపరుండగూడదు.

శ్లో ॥ స్నానంసశర్కరంక్షీరం భక్ష్యమైక్షవసంస్కృతం । వాతోమాంసరసస్స్వప్నోవ్యవాయాంతేహితాఅమీ ॥

తా ॥ సంభోగానంతరము స్నానముసేయుట, శర్కరతోగూడినపాలుద్రాగుట, బెల్లముకలిసినభక్ష్యముల భుజించుట, గాలినిమాంసరసమునుఅనుభవించుట, నిద్రించుట ఈకార్యములు హితకరంబులు.

శ్లో ॥ సద్యోబలహరానారీ సద్యోబలకరంపయః । స్త్రియంగచ్ఛేత్పయఃపీత్వాతాంచక్త్వాపునఃపిబేత్ ॥

తా ॥ స్త్రీ, బలమునుతత్క్షణమునహరించును. పాలుతత్క్షణమున బలమునుకలుగజేయును. కావునస్త్రీనిపొందుటకుపూర్వమును, అంతమునందును, పాలనుత్రాగవలయు.

సద్యఃప్రాణకరంబులు.

శ్లో ॥ సద్యోమాంసం నవంచాన్నం బాలాస్త్రీ క్షీరభోజనం । ఘృతముష్ణోదకస్నానం సద్యఃప్రాణ కరాణిషట్ ॥

తా ॥ నూతనమాంసము, అప్పుడువండినయన్నము, బాలస్త్రీ, క్షీరము, ఘృతము, ఉష్ణోదకస్నానము, ఇవిసద్యః ప్రాణకరంబులు.

సద్యఃప్రాణహరంబులు.

శ్లో ॥ పూతిమాంసం స్త్రియోవృద్ధా బాలార్కస్తరుణందధి । ప్రభాతే మైథునంనిద్రా సద్యఃప్రాణ హరాణిషట్ ॥

తా॥దుర్గంధమాంసము, వృద్ధస్త్రీలు, బాలసూర్యుడు, కూడికూడనిపెరుగు,ప్రాతఃకాలమునందుమైథునము,నిద్రఇవిసద్యః ప్రాణహరంబులు

అయోగ్యమైథున గుణము,

శ్లో ॥ క్షుధితః క్షుబ్ధచిత్తశ్చ మధ్యాహ్నే తృషితో బలః । స్థిరశ్చహీనింశుక్రస్య వాయోః కోపం చ విందతి । వ్యాధితస్య రుజాప్లీహా మూర్ఛామృత్యుశ్చజాయతే ॥

తా ॥ ఆకలిగొన్నవాడు, కలతనొందిన మనస్సుగలవాడు, దప్పిగొన్నవాడు, బలహీనుడు, నిలచియున్నవాడును, మైథునము చేయగూడదు. అట్లు చేసిన, శుక్రహానియు, వాతప్రకోపమును కలుగును. రోగి సంగమమొనర్చిన, ప్లీహరోగమును మూర్ఛారోగమును పొందుటయేగాక మృత్యువునుసగా పొందును.

శ్లో ॥ ధాతుక్షయో రోగవృద్ధిరశ్రీస్సత్కర్మవిప్లవః । సౌభాగ్యాయుర్యశో నాశః పుంసాం స్త్రీప్రసక్తి సంగినాం ॥ శూలకాసజ్వరశ్వాసకార్శ్య పాండ్వామయక్షయాః । అతివ్యవాయాజ్జాయంతే రోగాశ్చాక్షేపకాదయః ॥

తా ॥ స్త్రీలను మిక్కిలి గూడుటవలన, ధాతుక్షయము, రోగవృద్ధి, అలక్ష్మి, సత్కర్మభంగము, సౌభాగ్య-ఆయుః కీర్తులకు నాశము, శూల, దగ్గు, జ్వరము, శ్వాస, కృశత్వము, పాండువు, క్షయము, ఆక్షేపకాదిరోగములు జనించును.

ఋతుపరత్వ కామస్థానము.

శ్లో ॥ శీతే రాత్రౌ దివా గ్రీష్మే వసంతే తు దివానిశి । వర్షాసు వారిదధ్వానే శరత్సు సరసిస్స్మరః ॥

తా ॥ శీతకాలమునందు రాత్రియందును, గ్రీష్మకాలమునందు పగటియందును, వసంతకాలమున రాత్రింబగళ్లును, వర్షాకాలమునందు మేఘము ఉరిమినప్పుడును, శరత్కాలమున సరస్సునందును మన్మథుడుండును.

ఋతుపరత్వ స్త్రీవిచారము.

శ్లో ॥ నిదాఘశరదోర్బాలా హితా విషయిణో మతా । తరుణీశీతసమయే ప్రౌఢా వర్షావసంతయోః । నిత్యం వా సేవ్యమానా హి బాలావ

ర్ధయతేబలం ॥ తరుణీహ్రాసయేచ్ఛక్తిం ప్రౌఢాద్బాఢయతేజరాం ॥

తా ॥ గ్రీష్మశరత్కాలములయందు బాలస్త్రీతోడను, శీతకాలమునందు యౌవనస్త్రీతోడను, వర్షావసంత కాలములయందు ప్రౌఢస్త్రీతోడను, గూడవలయు, బాలతోనెల్లప్పుడు గూడినను, బలముగలుగును. యౌవనస్త్రీబలమునుహరించును. ప్రౌఢస్త్రీముదిమిని కలుగజేయును.

నిద్రకుముందుభక్షింపదగినద్రవ్యము.

శ్లో ॥ యోలేఢిశయనసమయేవధుమిశ్రంబీజపూరదలచూర్ణం । సచపీడాకరవాతప్రసరనిరోధాత్సుఖంస్వపితి ॥

తా ॥ పండుకొనునప్పుడు మాదీఫలపుఆకును పొడిచేసి తేనెగలిపి నాకినవాతము శాంతినొందిసుఖముగనిద్రగలుగును.

నిద్రాగుణము.

శ్లో ॥ నిద్రాతుసేవితాకాలేధాతుసామ్యమతంద్రితాః । పుష్టివర్ణబలోత్సాహవహ్నిదీప్తింకరోతిచ ॥

తా ॥ రాత్రియందు సమకాలమునని ద్రించిన, ధాతువులు స్వస్థానమునచేరును. జాగ్రత్తగలుగును. దేహపుష్టి, కాంతి, బలము, ఉత్సాహము అగ్నిదీపనముగలుగును.

రాత్రిజాగరణము.

శ్లో ॥ రాత్రౌజాగరణంరూక్షంకఫదోషవిషార్తిజిత్ ॥

తా ॥ రాత్రిమేల్కొనుటవలన రూక్షగనుండును. కఫదోష, విషపీడలుతొలగును.

ప్రాతఃకాలమునజలపానగుణము.

శ్లో ॥ అంభసః ప్రసృతీరష్టౌ రవావనుదితేపిబేత్ । వాతపిత్తకఫాన్జిత్వా జీవేద్వర్షశతంసుఖీ ॥

తా ॥ నాలవజామున సూర్యోదయము కాకమునుపు రాత్రిసంగ్రహించి పెట్టుకొనిన జలమును ౮ పుడిసెళ్లు నిత్యముత్రాగిన వాతపిత్త కఫదోషములు హరించి నూరుసంవత్సరములు సుఖముగజీవించును.

శ్లో ॥ అర్శశ్శోధగ్రహణ్యో జ్వరజఠరజరా కోష్ఠమేదోవికారా మూత్రాఘాతాస్రపిత్త శ్రవణగళ శిరశ్శ్రోణి మూలాక్షిరోగాః । యే చాన్యేవాతపిత్తక్షతజ కఫకృతా వ్యాధయస్సంతి జంతో స్తాంస్తానభ్యాస యోగాదపహరతిపయః పీతమంతేనిశాయాః ॥

తా ॥ మఱియు మూలరోగము, వాపు, గ్రహణి, జ్వరము, జఠరరోగము, ముదిమి, కోష్ఠరోగము, మేదోవికారము, మూత్రాఘాతము, రక్తపిత్తము, కర్ణ, గళ, శిర, శ్రోణి, నేత్రరోగములు, వాత, పిత్త, కఫ, దోషములు, గాయపు రోగములుమానును.

నాసికాద్వారా జలపానగుణము.

శ్లో ॥ విగతఘననిశీథేప్రాతరుత్థాయనిత్యంపిబతిఖలునరోయో నాసికా రంధ్రవారి । సభవతిమతిపూర్ణ శ్చక్షుషాతార్క్ష్యతుల్యోవలిపలిత విహీనస్సర్వ రోగైర్విముక్తః ॥ పాతవ్యం నాసయానీరం ప్రసృతి త్రయ మాత్రకం ॥ వ్యంగంవలీ పలితఘ్నం పీనసవైస్వర్యకాస శోధహరం । రజనీక్షయేంబునస్యం రసాయనం దృష్టిసంజననం ॥

తా ॥ ప్రాతఃకాలమున, ముక్కు ద్వారమునుండి యుదకపానముచేసిన, మంచిబుద్ధి, గరుడదృష్టితో దుల్యమైనదృష్టిగలుగును. వణుకు, వెండ్రుకలనెరవు, ముదిమి, ఉదరరోగములు, పీనసము, స్వరభేదము, కాసము, వాపుమొదలగు రోగములును పోవును.

ఇతి శ్రీ మానవధర్మచంద్రికాయాం
రాత్రిచర్యా కథనం నామ
పంచమోధ్యాయః.

షష్ఠోధ్యాయము.

ఋతుచర్య.

కాలము.

వా॥ కాలోహి నామ భగవాన్ స్వయంభూరనాదిమధ్యనిధనో౽త్ర రసవ్యాపత్సంపత్తీ జీవితమరణేచ మనుష్యాణా మాయత్తే స సూక్ష్మామపి కలాంనలీయత ఇతి కాల స్సంకలయతి వా భూతానీతి కాలః॥

తా॥ కాలము భగవత్స్వరూపము. స్వయముగ నేర్పడినది. ఆదిమధ్యాంతములు లేనిది. మధురాదిరసముల యొక్క కలిమిలేములను, మనుష్యుల జీవనమరణములను చేయుచున్నది. అట్టికాలము సూక్ష్మాంశమునైన [illegible]ంచనేరదు (అనగా గొంచెమైన విడువక గణింపబడుననుట) మఱియు సకలజంతువుల నేకకాలమున సుఖదుఃఖానుభవమునం దొకటిగా జేర్చును. మరణమునకును బ్రేరేపించును.

వా॥ తస్య సంవత్సరాత్మనో భగవానాదిత్యో గతి విశేషేణాక్షినిమేష కాష్ఠా కలా ముహూర్తాహోరాత్ర పక్ష మాస ర్త్వయన సంవత్సర యుగ ప్రవిభాగం కరోతి॥

తా॥ సంవత్సరస్వరూపంబగు ఆకాలమునకు - సూర్యభగవానుడు - తనగమనవిశేషముచే - ఱెప్పపాటు - కాష్ఠ - కల - ముహూర్తము - అహోరాత్రము - పక్షము - మాసము - ఋతువు. అయనము - సంవత్సరము - యుగము అనునట్టి విభాగమును జేయుచున్నాడు.

సంవత్సరనిమేషాదులు.

వా॥ తత్రలఘ్వక్షరోచ్చారణమాత్రో౽క్షినిమేషః। పంచదశాక్షినిమేషాః కాష్ఠా। త్రింశత్కాష్ఠాః కలా। వింశతికలో ముహూర్తః, కలాదశభాగశ్చ। త్రింశన్ముహూర్తమహోరాత్రం। పంచదశాహోరాత్రాణి పక్షః। స వద్విధశ్శుక్లః కృష్ణశ్చ, తౌ మాసః॥

తా ॥ "క" అని ఒకలఘువును మాత్రముచ్చరించునట్టి కాలము ౧ తెప్పపాటు అనబడును. ౧౫ తెప్పపాట్లు ౧ కాష్ఠ. ౩౦ కాష్ఠలు. ౧ కల. ౨౦ కలలును, కలలో ౧౦వ భాగమును చేరి ౧ ముహూర్తము. ౩౦ ముహూర్తములు ౧ అహోరాత్రము. ౧౫ అహోరాత్రములు ౧ పక్షము. అదిశుక్లము - కృష్ణము అని రెండువిధములు. ౨పక్షములు ౧ మాసము.

ఋతునామవిభాగము.

వా ॥ తత్రమాఘాదయోద్వాదశమాసాద్విమాసకమృతుంకృత్వా షడృతవోభవంతి, తేశిశిరవసంతగ్రీష్మవర్షాశరద్ధేమంతాః ॥ తేషాంతప స్తపస్యౌశిశిరః, మధుమాధవౌవసంతః, శుచిశుక్రౌగ్రీష్మః, నభోనభస్యౌ వర్షా, ఇషోర్జౌశరత్, సహసహస్యౌహేమంతః ఇతి ॥

తా ॥ అందు - మాఘమాసము మొదలు ౧౨ మాసములను రెం డేసిమాసములొక ఋతువుచొప్పున లెక్కించిన నాఱు ఋతువులేర్పడుచు న్నవి. అనగామాఘఫాల్గుణములు శిశిరర్తువు, చైత్రవైశాఖములు వసం తము, జ్యేష్ఠాషాఢములు గ్రీష్మము, శ్రావణభాద్రపదములు వర్షర్తువు, ఆశ్వయుజ కార్తీకములు శరదృతువు, మార్గశీర్ష పుష్య మాసములు హేమంతఋతువు.

అయనవిభాగము.

వా ॥ తఏతే శీతోష్ణవర్షలక్షణాశ్చం ద్రాదిత్యయోః కాలవిభాగక రత్వాదయనేద్వేభవతో దక్షిణముత్తరంచ ॥

తా ॥ శీతము- ఉష్ణము- వర్షము- ఇవిలక్షణములుగాగల ఋతు వులు చంద్రసూర్యులయందు కాలవిభాగము చేయుటవలన దక్షిణాయన ము- ఉత్తరాయణము అని రెండయనము లేర్పడుచున్నవి.

వా॥ తయోర్దక్షిణం వర్షాశరద్ధేమంతాస్తేషు భగవానాప్యాయ తేసోమో, ఒ మ్లలవణ మధురాశ్చరసాబలవంతో భవంత్యుత్తరోత్తరంచ సర్వప్రాణి నాంబలమభివర్ధతే ॥

తా ॥ అందు దక్షిణాయనమనగా- వర్ష- శరత్- హేమంతము లు- దీనియందుచంద్రుడు ఆప్యాయత నొందుచున్నాడు- పులుసు- ఉప్పు- తీపు-గలపదార్థములు బలిష్ఠములగును- ప్రాణులకును క్రమక్రమముగ బల మువృద్ధి నొందును.

వా ॥ ఉత్తరంచ శిశిరవసంతగ్రీష్మాస్తేషుభగవానాప్యాయతేరక్ష స్తిక్తకషాయ కటుకాశ్చరసా బలవంతో భవంత్యుత్తరోత్తరంచ. సర్వ ప్రాణినాం బలమపహీయతే ॥

తా ॥ ఉత్తరాయణమనగా, శిశిరవసంత గ్రీష్మఋతువులు, వీని యందు సూర్యుడుఆప్యాయత నొందుచున్నాడు. చేదు, వగరు, కార ము ఈరసములు బలిష్ఠములగును, సర్వప్రాణులకు నుత్తరోత్తరమున బలముతగ్గును.

శ్లో ॥ శీతేగ్ర్యం వృష్టి ఘర్మే ల్పం బలంమధ్యం తు శేషయోః ।

తా ॥ హేమంత శిశిర ర్తువుల యందు జనులు అధికబలము గలిగి యుందురు, వర్ష, గ్రీష్మర్తువులయందు అల్పబలమును, తక్కినఋతువు లయందు మధ్యమబలమును గలిగియుందురు.

శ్లో ॥ శీతాంశుః క్లేదయత్యుర్వీం వివస్వాన్ శోషయత్యపి ॥ తావు భావపిసంశ్రిత్య వాయుః పాలయతిప్రజాః ॥

తా ॥ భూమిని చంద్రుడు తడుపుచున్నాడు, సూర్యుడు ఎండిం చుచున్నాడు,వీరిరువురినాశ్రయించివాయువుజనులను పాలించుచున్నాడు.

వా ॥ అథఖల్వయనేద్వే యుగప త్సంవత్సరోభవతి । తేతుపం చ యుగమితి సంజ్ఞాంలభంతే । సపష నిమేషాదియుగ పర్యంతః కాల శ్చక్రవత్పరివర్తమానః కాల చక్రమిత్యుచ్యత ఇత్యేకే ॥

తా॥ ౨అయనములుగసంవత్సరము,౫సంవత్సరములు. ౧యుగము అనబడును. ఇట్లు నిమిషము మొదలు యుగ పర్యంతముగల కాలము చక్ర మువలె తిరుగుచుండుట వలన కాలచక్రమని చెప్పబడు చున్నదని కొందరు పెద్దలుచెప్పెదరు.

హేమంతఋతువర్ణనము.

వా ॥ యత్ర తుషారగిరి వినిర్గత జనితజాడ్య జనపదసందీపిత హుతాశనధూమ ధూళిధూసర దర్పిత ఖడ్గకుంజర మహిష మేషవాయసౌఘ లోధ్రప్రియంగు పున్నాగ పుష్పరాజివిరాజితో దమనక మరువకక్షము త్థిత బహుళపరిమళపవనరమణీయోద్యానస్స హేమంత ఇతిజానీయాత్ ॥

తా ॥ ఏఋతువునందు, హిమాలయ పర్వతమునందు బుట్టినమంచుగలిగి, దేశములు జడత్వమును బొందియుండునో, మంచునుండెడి అగ్నియొక్క పొగయు, ధూళియు వ్యాపించి రెండవ యాకాశమువలె నుండునో, ఖడ్గమృగము, పనుగు, దున్నపోతు, మేక, కాకి, మొదలగుజంతువులు హర్షముతో గూడియుండునో, లొద్దుగు, ప్రేంకణము, పున్నాగము, ఈ వృక్షములు బాగుగ బుష్పించియుండునో, దవనము, మరువము వీనిమీదుగ లేచిమిగుల పరిమళించుచున్న గాలికలిగిన ఉద్యానవనములు గలిగియుండునో, అది హేమంత ఋతువని తెలియంగవలయు.

శ్లో ॥ వాయుర్వాత్యుత్తరశ్శీతో రజోధూమాకులాదిశః । ఛన్నస్తుషారైస్సవితాహిమానద్ధాజలాశయాః । దర్పితాధ్వాంక్షఖడ్గాహ్వామహిషోరభ్రకుంజరాః । విస్తీర్ణశాలికేదారా నీలధాన్యోజ్జ్వలామహీ। లోధ్రప్రియంగుపున్నాగాః పుష్పితాశ్చహిమాహ్వయే ॥

తా ॥ హేమంతఋతువునందు మిక్కిలిచలిచేత రోమములునిక్కబొడుచుకొనియుండును. ఉత్తరపుగాలి చల్లగవీచును. దిక్కులు దుమ్ముచేతను పొగచేతను నిండియుండును. సూర్యమండలముమంచుచే గప్పబడియుండును. పల్లె చెఱువులు మొదలగునవి మంచుచేవ్యాప్తములై యుండును. కాకి-ఖడ్గమృగము-దున్నపోతు-గొఱ్ఱెలు- పనుగు- ఇవిమిగుల హర్షముతోనుండును. పొలములయందు వరిమొదలగుపెద్దధాన్యములు-నల్లధాన్యములు- ఇవిచక్కగఫలించును. లొద్దుగు- ప్రేంకణము- పున్నాగము ఈ వృక్షములుబాగుగబుష్పించును.

హేమంతఋతువున కుత్తమత్వవర్ణనము.

శ్లో ॥ దీర్ఘప్రచారసురతాకిలయత్ర రాత్రిస్సుశీతలంవారివినాచయ

తాత్ । యః ప్రేయసీకుచయుగం పరిరభ్య శేతే స్వర్గోపితస్య హృదయే తృణవద్విభాతి ॥

తా॥ హేమంతఋతువునందు రాత్రులుబహుకాలపర్యంతముసురతయోగ్యములై యుండును. జలములు అప్రయత్నముగమిక్కిలిచల్లనై యుండును. ఇట్టిరాత్రులయందుసంసారులు నిజభార్యాకుచద్వయా లింగనముతోడ, శయనించిస్వర్గసుఖమునుగూడతృణప్రాయముగనెంచియుండెదరు.

శ్లో॥ పృథుజఘనకుచాభిర్యౌవనోన్మాదినీభిర్నవమృగమదమిశ్రైః కుంకుమైశ్చర్చితాభిః । భవతిశిశిరకాంతిస్త్రీభిరాలింగితాభిర్నిశినిశిపురుషాణాంజన్మసాఫల్యభాజాం ॥

తా॥ స్థూలజఘనస్తములుగలవారును యౌవన మదోన్మత్తులును, మంచికస్తూరికుంకుమపువ్వుకలసిన చందనమును పూసికొనినవారునగునిజవనితలను పురుషులాలింగనముచేసికొనిశాలువలుకప్పుకొని రాత్రులయందుశయనించిన చలియణగును.

శ్లో॥ హేమంతేబహుదోషాఢ్యేద్వౌగుణౌసర్వసమ్మతౌ । అయత్నశీతలంవారిసురతంస్వేదవర్జితం ॥

తా॥ అనేకదోషములతోగూడిన హేమంత ఋతువునందుసర్వసమ్మతములగు గుణములురెండుకలవు. అప్రయత్నముగనీళ్లుచల్లగ నుండుటయొకటి. స్త్రీసంగమమునందు చెమటపట్టకయుండుటయొకటి.

శ్లో॥ హేమంతేదధిదుగ్ధసర్పిరశనా మాంజిష్ఠవాసోభృతః, కాశ్మీరద్రవలిప్తచారువపుషఃఖిన్నావిచిత్రైరసైః । వృత్తోరుస్తనకామినీజనకృతాశ్లేషాగృహాభ్యంతరే । తాంబూలీదళపూగపూరితముఖా ధన్యాస్సుఖంశేరతే ॥

తా॥ హేమంతఋతువునందు- జనులు- పెరుగు-పాలు- నేయి- వీనినివిశేషముగ ననుభవించవలయు - ఎఱ్ఱనివస్త్రములధరించవలయు. కుంకుమ పువ్వుచేర్చిన చందనంబలదికొని, మంచితాంబూలముల వేసికొని, భార్యలనాలింగనముచేసికొనిచిత్రరతులొనర్చిసుఖంబుగశయనించవలయు

హేమంతఋతుచర్య.

శ్లో ॥ బలినశ్శీతసంరోధాద్ధేమంతే ప్రబలోనలః। భవత్యల్పేంధనోధాతుస్సపచేద్వాయునేరితః । అతోహిమేఽస్మిన్సేవేత స్వాద్వమ్లలవణాన్రసాన్ ॥

తా ॥ హేమంతమునందు బలవంతుడగు పురుషునికి శీతలప్రభావమువలన జఠరాగ్ని ప్రబలమగును అప్పుడు, ఆహారము నెడికట్టెలను పొందని యెడల-వాతప్రేరితమైరసరక్తాది ధాతువులనశింపజేయును గావునఉప్పు పులుసుతీపురసముల విశేషముగననుభవించవలయు.

శ్లో ॥ దైర్ఘ్యాన్నిశానామేతర్హి ప్రాతరేవబుభుక్షితః । అవశ్యకార్యంసంభావ్యయథోక్తంశీలయేదను ॥

తా ॥ హేమంతమునందు రాత్రులు ప్రొద్దు ఎక్కువగనుండుట వలన ప్రాతఃకాలమందు, ఆకలిగొనినవారు, అవశ్యకార్యములగు మలవిసర్జనాది కృత్యములదీర్చుకొని భోజనముసేయవలయు, పిదప అభ్యంగనాదులు చేసికొనవలసిన యెడల చేసికొనవచ్చును.

శ్లో ॥ముహుర్ముహురజీర్ణేపి భోజ్యాన్యస్యోపహారయేత్ । నిరింధనోంతరంలబ్ధ్వాయథైనం నవిపాదయేత్ ॥

తా ॥ జఠరాగ్ని అన్నాదిపదార్థములనెడికట్టెలు లేనియెడ మనుజునిజంపును గావున నట్లుగాక, అజీర్ణముగనుండినను భక్షించుచుండవలయు.

శ్లో ॥ వాతఘ్నతైలైరభ్యంగంమూర్ధ్ని తైలవిమర్దనం ।

తా ॥ వాతఘ్నములగు - నారాయణీ- ప్రసారణీ - విషగర్భాది తైలములచే దేహమునమర్దనముచేసికొనిపిదపశిరమునుమర్దించుకొనవలయు

శ్లో ॥ మస్తకాభ్యంగశేషేణక్వచిన్నోద్వర్తయేత్తనుం । పుణ్యహానిరలక్ష్మీస్స్యాత్తస్మాత్తత్పరివర్జయేత్ ।

తా ॥ శిరమునకుఅంటుకొనగా మిగిలినతైలమును శరీరమునకు

బూసికొనిన, పుణ్యహాని- దారిద్ర్యము కలుగును. గావున ముందుగ తైలము సుశరీరమునకు బూసికొని పిదప శిరమునకు అంటుకొనవలయు.

శ్లో॥ నియుద్ధం కుశలైస్సార్ధం పాదాఘాతంచయుక్తితః ।

తా॥ సామునేర్చిన పురుషులు ఈ ఋతువునందు తన బోటి సమర్థులతో కుస్తీలుపట్టుట- దండసరతు మొదలగు పనుల జేయవలయు.

శ్లో॥ పాదాఘాత స్తథాయుక్తో దీపనో దేహపుష్టికృత్ । శుక్రౌజస్తేజసాం వృద్ధి కరశ్శ్రోత్రవిశోధనః । దృష్టికోద్ఘర్షణం వర్ణ్యం కండూకోష్ఠమలాపహః ॥

తా॥ శరీరమును తైలముచేమర్దించుకొని దండకసరతు చేసిన, అగ్ని దీపనము, దేహపుష్టి, శుక్రము, బలము, కాంతి ఇవి వృద్ధియగును, చెవులు కన్నులు వీనికి శుద్ధి కలుగును, దురద, కోష్ఠమలము పోవును.

శ్లో॥ కషాయా పహృతస్నేహస్తత స్స్నాతో యథావిధి । కుంకుమేన సదర్పేణ ప్రదిగ్ధోగురుధూపితః ॥

తా॥ శీకాయ మొదలగువానిచే చమురును బోగొట్టుకొని యథావిధిగ స్నానముచేసి, కస్తూరి కుంకుమ పువ్వు కలిపిన చందనమును పూసికొని అగరు ధూపము వేసికొనవలయు.

శ్లో॥ వ్యాయామాదౌ తదంతేచ క్షీరాన్నాముద్గమాషజం ॥

తా॥ దండకసరతుకు ముందుగాని, పిమ్మటగాని, నానబోసిన పెసలనుగాని, మినుములనుగాని భక్షింపవలయు.

శ్లో॥ గోధూమపిష్టమాషేక్షు క్షీరోత్థ వికృతీశ్శుభాః ॥

తా॥ గోధుమపిండి పదార్థములు, పగోడలు, అటుకులు, అప్పడములు, వడియములు, లడ్డు మొదలగువానిని, క్షీరమిశ్రిత పదార్థములను పెరుగును ఈ ఋతువునందు భక్షింపవలయు.

శ్లో॥ లఘూష్ణమంబరం సేవ్యం చందనాగురుధూపితం। తథాచ। ప్రావారాజినకౌశేయ ప్రవేణీ కౌచవాస్తృతం। ఉష్ణస్వభావైర్లఘుభిః ప్రావృతశ్శయనం భజేత్ ॥

తా॥ చందనాగరు ధూపము వేసిన తేలికవస్త్రమును ధరించవలయు. మఱియు ఉష్ణస్వభావము తేలికగల కవచములు అనగా (చొక్కాయలు;) మృగచర్మము, వ్యాఘ్రచర్మము, పట్టుతాప్తా వస్త్రములు, చిత్రకంబళులు; మృగరోమములవలన జేయబడిన శాలువలుకంబళివస్త్రములు మొదలగు వానిని ధరించి శయనించవలయు.

శ్లో॥ సేవనంసూర్యరశ్మీనాంహుతాశస్యచమాత్రయా । యథారుచిస్తుకిరణాన్ నిర్ధూమంచహుతాశనం । పృష్ఠతోర్కం నిషేవేత జఠరేణ హుతాశనం । నాత్యుష్ణశీతసలిలైశ్శౌచంకుర్యాత్ప్రయత్నతః ॥

తా॥ సహించదగునట్టు సూర్యకిరణముల సేవనమును, పొగలేని నిప్పునెగకాచుకొనుటను, చేయవలయు. సూర్యునికి వీపుప్రక్కగను, అగ్నికికడుపుప్రక్కగను కూర్చొనవలయు. మిక్కిలి వేడి మిక్కిలి చల్లనిగాని నీళ్లతోశౌచాదులను చేయవలయు.

శ్లో॥ పీవరోరు స్తనశ్రోణ్యస్సునుదాః ప్రమదాః ప్రియాః । హరంతి శీతముష్ణాంగ్యోధూపకుంకుమయౌవనైః। అంగారతాపసంతప్తగర్భభూవేశ్మచారిణః । శీతపారుష్యజనితోనదోషోజాతుజాయతే ॥

తా॥ ఉన్నతోరుకుచశ్రోణులుగలవారునుయౌవనమదోన్మత్తులును, అగరుధూపము వేసికొన్నినవారును, కుంకుమపువ్వు చందనమునుపూసికొనినవారునగు స్త్రీలు తమయౌవనాగ్నిచే చలినిపోగొట్టుదురు - నిప్పుకుంపట్లుగలిగి గాలి తగులని లోపలి గృహములయందు నివసించిన శీతబాధ నివర్తించును.

హేమంతమునందు పథ్యము.

శ్లో॥ శివశ్శివా బ్ధిజాఫలంహరీతకీగుడాన్వితా విభీతమజ్జకార్ద్రకం జయాచవిశ్వభేషజం । లవంగమాంసమష్టామమబ్జలోచనేకపిత్థకం । కణాశతాహ్వకాచమేధికారవింధబీజకం ॥ పయోందనాదమూరిహేమరీ ధాన్యబాహ్లీకంప్సుతంచపాయసం సు జశాశపరిణానివై । ఫలానివాతిరాబ్దరావత్తి త్తిరాణిచాంగనేపటోలకంరసోనకోహితాఅనిహిమాహ్వయే ॥

తా ॥ నెల్లికాయ కరకాయ-మా రేడుపండు-బెల్లముతో గూడిన కరకాయ- తానికాయ- కూరనెల్లి-అల్లము- శొంఠి-లవంగము- మాదిఫలకాయ-వెలగ- పిప్పళ్లు- సోపు- మెంతులు- తామరగడ్డ-కుంకుమపువ్వు- నీరుచిట్టికూర-మిరియాలు-ధనియాలు- ఇంగువ-నేయి-పరమాన్నము-మద్యము- మేక-కుందేలు-జింక- వెలిసెపిట్ట- నెమలి- తిత్తిరిపక్షి వీనిమాంసములు పొట్లకాయ-వెల్లుల్లి- ఈ పదార్థములు హేమంతఋతువునందు హితకరములు.

శ్లో ॥ సైంధవమేలా చిత్రకశాక జాజీఫలం చంచూదధితక్రౌ ।సూరణకందా ద్రాక్షామపికాంతే కుండలికామాన్యాచహిమాహ్వే ॥

తా ॥ సైంధవలవణము- ఏలకులు- చిత్రమూలము- జాజికాయ- పొలముబచ్చలికూర- పెరుగు- మజ్జిగ- కందగడ్డ- ద్రాక్ష- జిలేబిభక్ష్యములు ఈ పదార్థములును హేమంతమునందు హితకరంబులు.

శ్లో ॥ కౌశేయాస్తరణే శయనంచ శ్యామాస్త్రీసురతం శుచిగంధం। తాంబూలంబహుభోజనమిష్టం హేమంతేహితమాహురితీదం ॥

తా ॥ పట్టువస్త్రములు పరచినపాన్పునందు శయనంబును, షోడశవర్ష స్త్రీసంభోగంబును, సువాసనతోగూడిన తాంబూలంబును, తృప్తికరభోజనంబులును ఇవి హేమంతంబునందు పథ్యకరంబులు.

శ్లో ॥ పక్వంకలింగం గ్రఫుసంచపక్వం కౌశాతకీవాస్తుకముద్గతైలం । క్షుద్రాఝషాశ్ఛాగపయోఽగ్నిసేవా హేమంతకేమీ సుహితాశ్చనిత్యం ॥

తా ॥ పుచ్చపండు- ములుదోసపండు- బీరకాయ- చక్రవర్తికూర- పెసలు- నూనె- చిన్నచేపలు- మేకపాలు - అగ్నిసేవనము ఇవిహేమంతంబునహితకరంబులు.

శ్లో ॥ క్వాథలిక్వథితాసుఘృజంబీరందాడిమీఫలం । జీవనంనైర్ఝరందివ్యం వాప్యంకౌప్యంచసారసం ॥ వ్యాయామంజీర్ణగోధూమాషష్టికారక్తశాలయః । హేమంతేమీహితాబాలే పీనోత్తుంగపయోధరే ॥

తా ॥ ముల్లంగిమొదలగువానినివేసి వండినమజ్జిగపులుసు - నిమ్మకాయ- దానిమ్మ-(ద్రాక్ష-అక్రోటుకాయలు) ప్రవాహజలము-వర్ష

దకము-నడబావి- నూయి- గుంట వీనియందలి యుదకము-సాముచేయుట-ప్రాతర్గోధుమలు- అరువదిదినములకు ఫలించినధాన్యము- ఎఱ్ఱధాన్యము ఇవిహేమంతమునందు హితకరంబులు.

శ్లో॥ ప్రాతర్భోజ్యంనవంచాన్నమమ్లంఘుక్ష్మతిలశ్రమాః। అభ్యంగంచప్రశంసంతిహేమంతేభిషగుత్తమాః ॥

తా॥ ప్రాతఃకాలభోజనము- వేడిఅన్నము- పులుసు పదార్థములు- సూర్యకిరణములు- నువ్వులు- పాటుచేయుట- శరీరమునకు నూనెను చరుముకొనుట- ఇవిహేమంతమునందు హితకరంబులు మఱి, శొంఠి కరక్కాయవీనిని చూర్ణముచేసికలిపిభక్షించవలయు.

హేమంతమునందపథ్యము.

శ్లో॥ హేమంతశ్శీతలస్స్నిగ్ధస్స్వాదుర్జఠరవహ్నికృత్। అతిశీతాస్తతస్త్యాజ్యాఃపదార్థానవయావనే ॥

తా॥ హేమంతఋతువు.శీతలముగ-స్నిగ్ధముగ-స్వాదువుగనుండును జఠరాగ్నిదీపనమును జేయునుగాన అతిశీతలపదార్థములను వర్జించునది.

శ్లో॥ కశేరుంనాడికాశాకం శృంగాట.కదలీఫలం। ఆలుకంఖాఖసంమాషారాజకోశాతకీప్రియే। నాదేయంపాల్వలంనీరంక్షైదారంమాహిషంపయః। రాజమాషోయవామేషస్యామిషంచమకుష్ఠకం। దివానిద్రాపురాణాన్నంకుభోజనమభోజనం॥ లఘుపాకిచశైత్యాన్నం శీతనీరావగాహనం। ప్రవాతంనియతాహార ముదమంథంహిమాగమే। కషాయకటుతిక్తానిరూక్షాణిచలఘూనిచ ॥ వర్జయేచ్ఛీతసంస్పర్శాఞ్శీతాన్యుపవనానిచ। వహ్నిసంతప్తహేమాభే హేమంతేమానిసంత్యజేత్॥

తా॥ తుంగముస్తెలు, నాడికాశాకము, పరికెగడ్డలు, అరటిపండు, సొరకాయ, చారకంద, మినుములు, పెద్దబీర, నది మడుగు పొలములువీనియందలి యుదకము, బఱ్ఱెపాలు, అలచందలు యవధాన్యము, మేకమాంసము, పెనుగుపెసలు, పగటినిద్ర, చద్ది అన్నము, కుత్సితభోజనము, లంఘనము, శీఘ్రముగ జీర్ణమగు భోజనము, చల్లని అన్నము, చన్నీళ్లస్నా

నము, గాలిసేవనము, ఒంటిపూట భోజనము, పేలపిండి, వగరు, కారము, చేదు, మాత్ర, లఘుత్వముగల పదార్థములు, శీతలవస్తువులను, తాకుట, చల్లనితోటలు, ఇవి హేమంతఋతువునందు అపథ్యకరంబులు.

శిశిర ఋతు చర్య.

శ్లో॥ శిశిరే శీతమధికం వాతవృష్ట్యా కులాదిశః। శేషం హైమంతవత్సర్వం విజ్ఞేయం లక్షణం బుధైః।

తా॥ శిశిరఋతువునందు, శీతమధికముగనుండును, గాలి, వాన వీనిచే దిక్కులు వ్యాప్తములై యుండును, మిగిలినదంతయు హేమంతఋతువుతో సమానముగనుండును.

శ్లో॥ బహుళశిశిరవాతాత్కించిదుద్ధూతసస్యాభవతి వసుమతీయం పక్వసస్యైస్తుపీతా। కథమపి తుహినం స్యాల్లింగవై శేషికం స్యాత్ పవనకఫవికారో జాయతే శైశిరే చ॥

తా॥ మిక్కిలిచల్లనిగాలి కొట్టుటవలన భూమియందు పచ్చికకొంచెముగా మొలుచును. అట్లే భూమిపండినకసువుచేత పసిమివర్ణముగలదై యుండును. మంచుమిక్కిలియధికమై యుండును. మఱియు వాతశ్లేష్మజనితరోగములుకలుగును.

వా॥ యత్రశీతాద్భయంభవతి చంద్రచరణనిచయరుచిరతర తుషారసంకుశల సలిలాశయోయ స్సశిశిర ఇతివిజానీయాత్॥

తా॥ ఏఋతువునందు శీతమువలనభయమును, చంద్రకిరణముల వలన అతిశయించిన మంచుచేతవ్యాప్తమైన జలాశయములునుగలిగియుండునో అదిశిశిర ఋతువనబడును.

శ్లో॥ సర్వంహేమోక్తం శిశిరే ప్రయోజ్యం పథ్యాకణాతుల్యతమా చసేవ్యా। అభుజ్య సేవేత జలం సుఖోష్ణం కాంతాయుతో వాసగృహే వసేత్తు। తత్రైవభక్ష్యాః సుకృతాః ప్రలేపాః స్యాత్సారణం వైవటకాశ్చరుచ్యాః। పిష్టాన్నమన్నం చరభోజనాని సేవేత సర్వాణితిశీతకాలే॥

తా ॥ శిశిరఋతువునందు - హేమంతఋతువునకు చెప్పిన అన్నక్రియలను చేయవలయు. మఱియు- పిప్పిళ్లు - కరక్కాయ - వీనిని పొడిచేసి కలిపి భక్షించవలయు, భోజనానంతరము సుఖోష్ణజలము ద్రాగవలయు. బాగుగ జేయబడిన పచ్చళ్లు కందగడ్డ - అప్పడములు - వడియములు- వగోడాలు-అటుకులు - గోధుమపిండిపదార్థములు-పాలు -మీగడ -పెసరపిండి భక్ష్యములు- పూరీలు మొదలగు పదార్థముల నుపయోగించుకొనవలయు.

శ్లో ॥ సార్ద్రకాద్రాసుసంధానా సబాష్ణాకాససైంధవా । సస్నేహాఃకామినీసేవ్యంకృసరాశిశిరేహితా ॥

తా ॥ అల్లముతోగూడఊరినమామిడికాయ[illegible]మొదలగు ఊరగాయలు,ఇంగువ- సైంధవలవణము- నేయివీనితోగూడినపదార్థములు,ప్రీతితోగూడినస్త్రీ-పొంగలి ఇవిశిశిరఋతువునందుహితకరములు- (పొంగలియందు- అల్లము-ఇంగువ- మంచినేయి వీనినివేయవలయు- భక్షించునపుడు- పెఱుగును ఊరగాయను చేర్చుకొనవలయు. బియ్యము- సెనగపప్పు- ముంతమామిడిపప్పు-ద్రాక్షపండు- పలుకులు- కలకండపొడి- పాలుపీనినికలిపివండిన చక్కెరపొంగలియగును దీనినివిశేషముగ ధనుర్మాసమునందుచేసి భక్షించవలయు.)

శ్లో ॥ మత్తేభకుంభపరిణాహినికుంకుమార్ద్రకాంతాపయోధరతటేరతిఖారఖిన్నే । వక్షోనిధాయభుజపంజరమధ్యవర్తీధన్యఃక్షపాంక్షపయతిక్షణవత్సధన్యః ॥

తా ॥ మత్తగజకుంభస్థలముల దిరస్కరించుచున్నవియు, కుంకుమపువ్వుచేపూయబడినవియు, రతభారముచే నలసినవియునగు నిజకాంతకుచములపైనతన యురమునునిచికొని యాలింగనముచేసికొని రాత్రినిక్షణకాలముపలెగడపువాడు ధన్యుడు.

శ్లో ॥ మందంమందందినాంతే జ్వలతిహుతవహః పృష్ఠతఃపార్శ్వతోవా, ధన్యోలోకస్తరుణ్యాస్తనజఘనపరీరంభసంభోగసక్తః । ఉచ్చైస్త్వాలీవిలాసంసులలితశయనం క్వాపితైలంసుగంధంతాంబూలంతత్తథోజ్యంగరుణివిరచితంవాసరేశైశిరేస్మిన్ ॥

తా॥ శిశిర ఋతువునందు- సాయంకాలమున కొంచెముగ ప్రజ్వలించుచున్న అగ్నిని వెనుకగానైనను ప్రక్కగానైనను ఉనిచికొనవలయు. యౌవనస్త్రీచే వండబడిన అన్నాదులభుజించి, ఎత్తు తలగడలువేసిన మంచిపాన్పునందు- అత్తరుమొదలగు సుగంధద్రవ్యముల బూసికొని మంచి తాంబూలములొనర్చి నిజకాంతయొక్క- స్తనజఘనంబుల నాలింగనము చేసికొని సురతంబునకు బ్రవర్తించువాడుధన్యుడు.

వసంతఋతుచర్య.

వా॥ యత్రవకులతిలక నవమల్లికా కురవక ముచుకుంద సమూహసముత్థసద్రాక్షామోదాన్మత్తకోకిల కూజితాన్యాకర్ణ్య మకరకేతు శర నికర పుంజజర్జరీకృతవిరహిణీ సంఘాతో ముహుర్ముహుర్మోహముపైతి, అపి చ మలయాచలవాతచలిత చూత మంజరీనిచయనిపతిత రేణురంజిత శరీరషట్పదకుల కోలాహలాకులితవనాంతో యస్స వసంత ఇతివిజానీయాత్ ॥

తా॥ ఏఋతువునందు- వకుల (పొగడ) తిలక వృక్షములయొక్కయు, విరజాజి- ఎఱ్ఱనిపుష్పములగోరింట- ముచుకుందను- ద్రాక్ష వృక్షములయొక్కయు, వాసనచేత దించిన కోయిలలధ్వనులను వినుటవలన, మన్మథబాణములునాటిన విరహిణీజన సమూహము పలుమారు మోహమునుపొందుచున్నదో, మలయానిలముచే కదలి రాలిన మామిడి పుప్పొడి శరీరమునబడుటవలన వన్నెగలిగిన తుమ్మెదలఝుంకారములచే సంకులంబగు వనాంతములుగలదో అదివసంతఋతువనబడును.

శ్లో॥ దిశోవసంతేవిమలాః కాననైరుపశోభితాః । కింశుకాంభోజవకుళ చూతాశోకాదిపుష్పితైః ॥ కోకిలాషట్పదగణైరుపగీతామనోహరాః । దక్షిణానిలసంవీతాస్సుముఖాః పల్లవోజ్జ్వలాః ॥

తా॥ వసంతర్తువునందు దిక్కులు స్వచ్ఛములై వనములచే బ్రకాశించుచుండును. పుష్పించిన- మోదుగ- తావర - పొగడ - మామిడి- అశోకవృక్షములుగలిగియుండును. తుమ్మెదలు- కోయిలలు మనోహ

రముగ శబ్దించుచుండును. దక్షిణానిలముచే వ్యాప్తములై సుందరముల గుచిగురుటాకులుగల వృక్షములుగలిగియుండును.

శ్లో ॥ మల్లీవల్లీసమూహేసముదితకుసుమామోదమత్తాలిమాలా, మూర్ఛాఝుంకారనాదాకులపథికజనోవ్యాకులప్రోషితా । మాకందానందమాద్యన్మధురపికకులాలాపదర్పోమనోజః, ప్రాప్తః కాంతోవసంతస్త్రిభువనవిజయాప్రాణబంధుస్స్మరస్య ॥

తా ॥ మల్లెతీగెల సమూహమునందుబుట్టిన పుష్పహాసనవలన మదించినతుమ్మెదల ఝుంకారనాదమునకు ఆకులమునొందినబాటసారులును, వ్యాకులమునొందిన ప్రోషితభర్తృకాస్త్రీలును, (పతిదేశాంతరమునకేగియుండువారు) మామిడిపూదేనెను గ్రోలిమదించిన కోయిలల మధురాలాపములచే దర్పమునొందిన మన్మథుండునుగలదియు, మన్మథునికిప్రాణబంధువును, త్రిలోకముల జయించునదియునైన వసంతఋతువు మనోహరముగనుండును.

శ్లో ॥ కదళీదళనీలకోకిలాభిఃకృతకోలాహలకాకలీప్రపంచః । మలయానిలమత్తవారణస్థోమదనశ్చైత్రచకారజైత్రయాత్రాం ॥

తా ॥ అరటియాకులవలె నీలములగు కోయిలలమధురధ్వనులు గలవాడై మలయానిలమనెడి మత్తగజంబుపైనెక్కి మన్మథుడు వసంతర్తువునందు దిగ్విజయయాత్రకుబైలు వెడలును (రాజులుజైత్రయాత్రకు వెడలునప్పుడు, సేనలుజయశబ్దములు చేయునట్లు మన్మథుడు దిగ్విజయయాత్రకు వెడలునపుడు కోయిలలు శబ్దించును. రాజుమత్త గజంబుపైనెక్కి ప్రకాశించునట్లు, మన్మథుడుమలయానిలమనెడి మత్తగజంబుపైనెక్కి ప్రకాశించుననుట.)

శ్లో ॥ కఫశ్చితోహిశిశిరే వసంతేరాశుతాపితః । హత్వాగ్నిం కురుతేరోగానతస్తంత్వరయాజయేత్ ॥

తా ॥ శిశిరర్తువునందు వ్యాప్తమైనకఫము వసంతర్తువునందు సూర్యకిరణములవలనకరిగి నీరై జఠరాగ్నినినష్టపరచి యానేకరోగములగ

బుగఁజేయును గావున నీదుష్టకఫమును శీఘ్రముగ జయించు ప్రయత్నము సేయవలయు.

శ్లో ॥ తీక్ష్ణైర్వమనస్యాద్యై ర్లఘురూక్షైశ్చభోజనైః । వ్యాయామోద్వర్తనాఘాతై ర్జిత్వాశ్లేష్మాణముల్బణం ॥ స్నాతోనులిప్తః కర్పూరచందనాగరుకుంకుమైః । పురాణయవగోధూమ క్షౌద్రజాంగలశూల్యభుక్ ॥ సహకారరసోన్మిశ్రానాస్వాద్య ప్రియయార్పితాన్ । ప్రియాస్యసంగసురభీన్ప్రియానేత్రోత్పలాంకితాన్ । సౌమనస్యకృతోహృద్యాన్వయస్యైస్సహితఃపిబేత్ ॥

తా ॥ తీక్ష్ణద్రవ్యములచేతను, వమనస్యాదులచేతను, లఘువులును రూక్షములునగు భోజనములచేతను, సంచారము, నలుగు పెట్టుకొనుట. సాముచేయుట, వీనిచేతను, కఫమును బోగొట్టుకొని, పిదప స్నానముచేసి, పచ్చకర్పూర, చందన అగరు, కుంకుమపుష్పాదులనుశరీరమునకుబూసికొని, పాతయవలు, గోధుమలు, తేనె, అడవిజంతువులమాంసము, వీనినిభక్షించవలయు. తనప్రియురాలిచే గొంచెముభక్షించియియ్యబడినవియు, ప్రియురాలివదనము దాకుటవలన సువాసనగలవియు, ప్రియురాలినేత్రములకు ఇంపైనవియు, మనోహరములునగు మామిడి పండ్లరసము మొదలగువానిని వసంతర్తువునందు భక్షించవలయు.

శ్లో ॥ శృంగబేరాంబుసారాంబు మధ్వంబుజలదాంబువా॥

తా ॥ సొంటిపొడి, చందనపొడి, తేనె, తుంగముస్తెలు, ఇవిప్రత్యేకముగ నొక్కదినుసువేసి కాచినజలమును త్రాగవలయు.

శ్లో ॥ రూక్షంకషాయకటుకంచతిక్తం తాంబూలకర్పూర మనోజ్ఞవేషం। క్షౌద్రేణపథ్యాసహసేవనీయం స్నేహేనతిష్ఠేద్వనితాసహాయః॥

తా ॥ రూక్ష-వగరు-కారము- చేదురసములననుభవించుట- పచ్చకర్పూరముతోగూడిన తాంబూలము వేసికొనుట, తేనెలో కరకపొడిని కలిపిభక్షించుట- వనితతో ప్రీతిగగూడియుండుట- ఈకార్యములనువసంతర్తువందు జేయువలయు.

శ్లో॥ దక్షిణానిలశీతేషు పరితోజలవాహిషు। అదృష్టనష్టసూర్యేషు మణికుట్టిమకాంతిషు॥ పరపుష్టవిఘుష్టేషు కామకర్మాంతభూమిషు। విచిత్రపుష్పవృక్షేషు కాననేషు సుగంధిషు। గోష్ఠీకథాభిశ్చిత్రాభిర్మధ్యాహ్నంగమయేత్సుధీః॥

తా॥ దక్షిణపుగాలిచే జల్లనై చుట్టు ప్రవహించెడి జలాశయములు గలవియు, వృక్షములు దట్టముగనుండుటవలన సూర్యరశ్మి లేనివియు, మణులు చెక్కిన గృహములుగలవియు, కోయిలలధ్వనులుగలవియు, సురతార్హములైనవియు, విచిత్రపుష్పవృక్షములయొక్క పరిమళముగలవియు నగు ఉద్యానవనములయందు చిత్రకథలు చెప్పుకొనుచు మధ్యాహ్నకాలము నుగడపవలయు.

శ్లో॥ గీతాంతరేచవిధివత్సురతంనిషేవ్యం డోలావిలాసశయనే హరిణేక్షణాభిః। సంవాహితోరణఝుణత్కరహస్త...వైర్ధన్యస్సవహర్మ్యసమయేవిచినోతినిద్రాం॥

తా॥ ప్రథమమున ప్రియురాలి మనోహరగానమును వినుచును రతంబొనర్చి భార్యతోగూడ విలాసముగ నుయ్యాలలూగి ఝుణంఝుణయనికరతాళంబులొనర్చి నిజహర్మ్యంబులయందు నిద్రించువాడుధన్యుడు.

శ్లో॥ స్నిగ్ధశ్చందనకుంకుమప్రభృతిభిఃకర్పూరసమ్మిశ్రితైశ్శయ్యాం ధూపితధౌతవస్త్రరచితాం మాస్థాయరమ్యేగృహే। గాఢాలింగనచుంబనాదిరచితైస్సంపర్కన్మథసేవిత్వాం ప్రమదాం వసంతసమయేశ్లేష్మక్షయార్థంపుమాన్॥

తా॥ కుంకుమపువ్వు - పచ్చకర్పూరముచేర్చినచందనమును పూసికొని. అగరుధూపాదులు వేసిన తెల్లనివస్త్రములుపరచిన పాన్పునందు గాఢాలింగనచుంబనాది పూర్వకముగ మన్మథోద్రేకముగలిగించి భార్యను గూడవలయు. ఇట్లువసంతర్తువునందు జేసిన- ప్రబలమైనకఫముపశమించును.

శ్లో॥ ఉద్వర్తనంవాంతి విరేకనస్యాన్యస్యమేప్రియే చంక్రమణంవ్యవాయం। వ్యాయామమేణాక్షివసంతకాలే బాలేహితాన్యాహుహురమూనివైద్యాః॥

తా ॥ దేహమునకు నలుగుపెట్టుకొనుట, వమనవిరేచనములకు దీసికొనుట, నస్యకవళ, సంచారము, సురతము, సాము, ఇవివసంతఋతువందుహితంబులు.

శ్లో ॥ కాశ్మీరకృష్ణాగరుచందనైశ్చ కృతోవిలేపోవిహితోహితాయ । అగ్ర్యాణిశాకానికముస్తులానికటుత్రయం గ్రంధికమశ్వగంధా॥ యవానికాజీరకమాత్రకం చఫనస్యవాసూరాలకపోతికాచ । కూష్మాండకం రామఠమేధికేచ హితాయతుంబిప్రఫసంయుక్తం ॥

తా ॥ కుంకుమపువ్వు, కృష్ణాగరుకలసిన చందనమును పూసికొనుట, కరక, తాడి, ఉసిరిక, పసపు, అడ్డసరము, జనపవిత్తులు, సొంటి, పిప్పలి, మిరియాలు, మోడి, పెన్నేరుగడ్డ, ఓమము, జీలకర్ర, అల్లము, గజ్జరు, ముల్లంగి, బచ్చలిపూర బూడిదగుమ్మడికాయ, ఇంగువ, మెంతులు, సొరకాయ, దోసపండు, ఇవివసంతఋతువందు హితకరములు.

శ్లో ॥ దుగ్ధికాచవాస్తుకఃకాంచనారోద్భవఃకుట్మల స్సార్ధితానైవన్యానాంప్రియమే । తండులీయఃపటోల స్తథా సూరణోమారిషఃకారవేల్లంచకోశాతకీ ॥

తా ॥ పిన్నపాల-చక్రవర్తికూర- మందారపుమొగ్గలు, చిర్రికూర, పొట్లకాయ, కంద, నీరుచిర్రికూర, కాకరకాయ, బీరకాయ, ఈపదార్థములువసంతమునందు హితకరములు.

శ్లో ॥ మాగధీక్షౌద్రయుక్తాతథా పూతనాజాంగలానాం పలంషష్టికాసర్షపాః । వాజినంధోఎకుష్ఠోదవో ముద్గకోవర్తులశ్చైణకీకోద్రవాస్సుభ్రిహితాః ॥

తా ॥ తేనెతోగూడిన పిప్పలికరకాయలపొడి- అడవిజంతువుల మాంసము- అరువదిదినములలో ఫలించెడిధాన్యము- తెల్లావాలు- సెనగలు-ఫనుగపెసలు-యవలు-పెసలు-లంకధాన్యములు-కందులు-ఆరికెలు- ఇవి వసంతమునందు హితంబులు.

శ్లో ॥ తృణధాన్యంవరారోహే మసూరీరక్తశాలయః । రాజికా

జుణాలీవంచూశ్రిగ్రుఃపక్వంకళింగకం ॥ వృంతాకంశిగ్రుపుష్పాణిరసోనంర సికశ్రితమే । లఘురూక్షంకటూష్ణంయద్ధితంతత్కుసుమాగమే ॥

తా ॥ చామలుమొదలగు తృణధాన్యములు, అనుములు, ఎఱ్ఱరాజనాలు, నల్లావాలు, జొన్నలు, పొలముబచ్చలికూర, మునగకాయ, పుచ్చపండు, వంకాయ, మునగపూలు, వెల్లుల్లి, లఘువులును రూక్షములును, కారములును, ఉష్ణకరములునగు పదార్థములు ఇవియున్నియు వసంతమునందు హితకరములు.

శ్లో ॥ రసస్తీక్ష్ణఃకషాయశ్చ క్షారశ్చారుష్కరంతథా । స్వేదనం ధూమపానంచగండూషఃప్రతిసారణం । ప్రావరణంప్రథమనంహస్త్యశ్వైర్గమనంభృశం । నియుద్ధంమాక్షికంమధ్యం జీర్ణముష్ణంగవాంపయః॥ తాంబూలమరిజవంలాజాక్ష్ణింతాజాగరణంశ్రమః । వసంతేచగణోగుణ్యోవాసంతీసుమకోమలే ॥

తా ॥ తీక్ష్ణ,కషాయ, క్షారరసములును, జీడిమానె, స్వేదనకర్మ (చెమటదీయుట) ధూమపానము, (ఉక్కాకుపట్టుట) గండూషము-నస్యకర్మ, ఏనుగ గుఱ్ఱము వీనిమీద ఎక్కితిరుగుట, కుస్తీపట్టుట, పాతతేనె, సుఖోష్ణక్షీరము, తాంబూలము,కన్నులకు కాటుకపెట్టుకొనుట, పేలాలు, దింతించుట, మేలుకొనుట, శ్రమపడుట. ఇవివసంతర్తువునందు హితకరములు.

శ్లో ॥ పానీయం నైర్ఘురం వాష్యం కౌష్యం హంసోదకం వరం। గోధూమాశ్చైత్సమశ్నీయాత్తథావర్షోపితానపి॥ కఫామయహారీఖ్యాతా తత్రాప్యంగారకర్కటీ। నటీవానందదానాట్యేతాళాంతేచలకుండలా ॥

తా ॥ సెలయేటి, కోనేరు, నూయివీనియందలిజలము, హంసోదకము, ప్రాతగోధుమలు, నిప్పుమీదకాల్చిన గోధుమరొట్టె, వేశ్యానృత్యదర్శనము, ఇవివసంతమునందు హితంబులు.

శ్లో ॥ వ్యోషక్షారయుతం తక్రం క్వధితా క్వధలీ తథా । శశాజహారిణంమాంసం తైత్తిరం వార్తికంవరం ॥ గృహచటకస్యచ మాంసం

నీరదరావస్యచామిషం మత్స్యాః ॥ నాదేయా స్తాడాగాశ్చోద్యా స్తే
ష్ఠాశ్చ మత్స్యకాః క్షుద్రాః ॥

తా ॥ సొంటి, పిప్పలి, మిరియాలు, యవక్షారము ఇవికలిపిన మ
జ్జిగ, మజ్జిగపులుసు- కుందేలు, మేకపోతు, జింక, తిత్తిరిపక్షి, వెలిసెట్టి,
ఇంటిపిచ్చుక, నెమలి, వీనిమాంసము, నది చెఱువు వీనియందలి మత్స్య
ములు, చిన్నచేపలు ఇవివసంతకాలమున హితంబులు.

వసంతఋతువునందపథ్యము.

శ్లో ॥ నాడికా పోదికా రాజకోశాతకీ మాషదధ్యాలుకాసేక్షు
శృంగాటకా । రాజమాషాంశ్చ నీవారకల్మాషకాః కూలకం మేష
మాంసం త్యజేత్కుక్కుటం ॥

తా ॥ నాడికాశాకము, పెద్దబీర, మినుములు, పెరుగు, తెల్లసా
రకాయ, చెఱుకు, పరికెగడ్డ, అలచందలు, నివ్వరిధాన్యము, కారామణులు,
గొఱ్ఱెపోతు కోడిపీనిమాంసము, ఈపదార్థములువసంతమునందపథ్యము.

శ్లో ॥ కృసరా పృథుకేక్షువికారమయే మహిషీభవదుగ్ధ మురోజ
ఘనే। వటకాన్నపిమాషకృతాంశ్చ పలాండుమితీహ వసంతఉశంత్యహితం ॥

తా ॥ నువ్వులు (లేక) పప్పువేసివండినపులగము, చెఱకురసము, కల
కండ, బఱ్ఱెపాలు, మినపవడలు, ఉల్లిగడ్డలు, ఇవివసంతమునందపథ్యములు.

శ్లో ॥ అమ్లం స్నిగ్ధం దివాస్వాపం దుర్జరం భోజనం ప్రియే। త్యా
జ్యమాహు రయే వైద్యా వసంతర్తౌ హితేప్సుభిః ॥

తా ॥ పులుసు, జిగటగలవియు అజీర్ణములునగు పదార్థములు, ప
గటినిద్ర, వీనిని వసంతఋతువునందువర్జింపవలయు.

శ్లో ॥ స్నాతఃకవోష్ణనీరై రాభూషితోనిజకాంతయా । సార్థం
గత్వోపవనేపశ్యే ద్రమేచ్చ తత్రైవనిర్జనేదేశే ॥

తా ॥ ఈఋతువునందు సుఖోష్ణ జలస్నానముచేసివస్త్రాదులచే
నలంకృతుడై, నిజభార్యతోగూడయుద్యానవనమునకేగి నిర్జనప్రదేశమున
క్రీడించుచు సుఖముగనుండవలయు.

గ్రీష్మఋతుచర్య.

వా ॥ తీవ్రతర దినకర సంజాత సంతాప సంతాపిత శరీర పాంథసార్థ సంసేవిత మార్గ పాదపచ్ఛాయా విపులపిపాసావిధురమృగయూథ మరుస్థలీస్థాన పరుషతరవిచలిత మారుత నికటతటినీతట తరుపత్రనికర కలుషితసలిలాశయో య స్స నిదాఘ ఇతి విజానీయాత్ ॥

తా ॥ మిక్కిలితీక్ష్ణముగనుండుసూర్యునివలనగలిగినసంతాపమువలనతపించినబాటసారులచేనాశ్రయింపబడినమార్గమునందలిచెట్లునీడగలదియు మిక్కిలిదప్పిచేడస్సినమృగసమూహముగలదియు, చౌటిభూములయందు కఠోరముగా వీచుచున్న గాలిగలదియు, గట్టునందలి వృక్షములనుండి రాలిన ఆకులచే గలుషితములైన జలాశయములు గలదియునగు ఋతువుగ్రీష్మర్తువని యెఱుంగవలయు.

శ్లో ॥ గ్రీష్మే తీక్ష్ణాంశు రాదిత్యో మారుతో నైరృతో ఽసుఖః । భూ స్తప్తా సరిత స్తన్వ్యో దిశః ప్రజ్వలితా ఇవ॥ భ్రాంతచక్రాహ్వయుగళాః పయఃపానాకులామృగాః ధ్వస్తవీరుత్తృణలతావికీర్ణాంకితపాదపాః॥

తా ॥ గ్రీష్మఋతువునందుసూర్యుడుమిక్కిలితీక్ష్ణములగుకిరణములుగలిగియుండును, గాలినిరృతిమూలనుండియసౌఖ్యముగలుగునట్లువిసరును. భూమికాలినదులు శుష్కములై దిక్కులుప్రజ్వలితములై యుండును, చక్రవాక పక్షులు వేఱువేఱైతిరుగుచుండును, మృగములు దప్పిగొని నీళ్లకుదిరుగుచుండును. పొదలు, గడ్డి, తీగెలు, ఇవియెండిపాడైయుండును, చెట్ల ఆకులు ఎండిరాలిపోవును.

శ్లో ॥ తీక్ష్ణాంశురతితీక్ష్ణాంశు ర్గ్రీష్మే సంక్షిపతీవయత్ । ప్రత్యహం క్షీయతే శ్లేష్మ తేన వాయుశ్చ వర్ధతే ॥ అతో ఽస్మిన్ పటు కట్వమ్ల వ్యాయామం ఽర్కకరాం స్త్యజేత్ । భజే న్మధుర మేవాన్నంలఘుస్నిగ్ధంహిమం ద్రవం । సుశీతతోయసిక్తాంగో లిహ్యాత్సక్తూన్ సశర్కరాన్ ॥

తా ॥ ఈఋతువునందు సూర్యుడు మిక్కిలి తీక్ష్ణములైన కిరణములుగలవాడై భూమియందలి జిగటను హరించుటవలన నిత్యముకఫము క్షీణించి వాతమువృద్ధియగును, కావున, ఉప్పు, పులుసు, కారముఈరసములు, దండకసరత్తు, ఎండవీనిని వర్జించవలయు,మధురాన్నము, లఘు, స్నే

సా, శీతల ద్రవపదార్థములను, శీతోదకస్నానమును, చక్కెరకలిపిన పే
పిండిపదార్థములను భక్షించవలయు.

శ్లో ॥ కుందేందుధవళం శాలి మశ్నీయా జ్జాంగలైః పలైః । పిబే ద్రసం నాతిఘనం రసాలాం రాగఖాండవౌ । పానకం పంచసారం వా నవ మృద్భాజనేస్థితం । మోచచోచదలై ర్యుక్తం సామ్లం మృణ్మయశుక్తిభిః ॥

తా ॥ తెల్లనిబియ్యపు అన్నమును అడవిజంతువుల మాంసముతోడ, భుజింపవలయు. మిక్కిలిగట్టిలేక పలచనగనుండు మాంసరసమును త్రాగవలయు. రాగఖాండవములను (అనగా, చక్కెర - తేనె - మామిడిపండు మొదలగుమధురరసములు రాగములనబడును. వీనియందు పులుసుకలిపిన ఖాండవములనబడును.) ద్రాక్ష - ఖర్జూరము - ఈత - దానిమ్మ మొదలగు వాని రసములతో జేయబడిన పానకములను, క్రొత్తకుండలోబోసి కొంచె ము సేపునిచితీసి, అరటి (లేక) పనసఆకులదొన్నెలలోనైనను మట్టిపిడతలలోనైననుపోసి కొంచెముపులుసుకలిపి పానము చేయవలయు.

శ్లో ॥ పాటలావాసితం చాంభ స్సకర్పూరం సుశీతలం । శశాంక కిరణా న్భక్ష్యా న్రజన్యాం భక్షయ న్పిబేత్ ॥ ససితం మాహిషం క్షీరం చంద్రనక్షత్రశీతలం ॥

తా ॥ వెన్నెలసోకినవియు, పచ్చకర్పూరము, పాదిరిపువ్వునీనివా సనపట్టించినవియునగు జలమును త్రాగవలయు, రాత్రులయందు - పచ్చకర్పూరమిశ్రితభక్ష్యములను, చక్కెరతోగూడినబర్రెపాలను సేవించవలయు

శ్లో ॥ అభ్రంకషమహాశాల తాలరుద్ధోష్ణరశ్మిషు । వనేషు మాధవీశ్లిష్ట ద్రాక్షాస్తబకశాలిషు । సుగంధహిమపానీయ సిచ్యమాన పటాలికే । కాయమానేచితే చూతప్రవాలఫలలుంబిభిః ॥ కదళీదలకల్హార మృణాలకమలోత్పలైః । కల్పితే కోమలై స్తల్పే హసత్కుసుమపల్లవే । మధ్యందినే ర్కతాపార్త స్స్వప్యా ద్ధారాగృహేథవా । పుస్తస్త్రీస్తన హస్తాస్య ప్రవృత్తోశీరవారిణి ॥

తా ॥ మిక్కిలియున్నతములగు ఏపి, తాటిచెట్లచే కానరాకుండెడి సూర్యకిరణములుగలవియు, మల్లెతీగెలు అల్లుకొనిన ద్రాక్షగుత్తులు గలవియు నగువనములయందు, సుగంధముగల పన్నీరుచేదడపబడిన వస్త్రములపరదాలుగలదియు, లేతచిగుళ్లపిందెలుగలమామిడిమండలు, అరటి

రియాకులు, కొంచెము ఎఱ్ఱనికలువపువ్వులు, తామరగడ్డలు, తామరపూలు, కలువపూలు, వీనిచేనేర్పరచబడిన పాన్పుమీద, పుష్పములను, చిగురుటాకులనుపరచి గృహమునకుచుట్టుస్త్రీప్రతిమలనేర్పరచి యాప్రతిమల స్తన, హస్త, ముఖములగుండా సన్ననియుదకధారలుపడునట్లేర్పరచిమధ్యాహ్నకాలమునందు, ఎండచేదపించినవాఁడు శయనించవలయు.

శ్లో॥ సరాంసి వాపీ సరితో వనాని ప్రక్చందనం శీతగృహం చ సేవ్యం। గుడేన పథ్యాసహ సేవనీయా మంథః ప్రయోజ్యః కిల ఘర్మకాలే॥

తా॥ సరస్సులు-కోనేర్లు-నదులు-వనములు-పుష్పమాలలు-చందనము- చల్లనియిండ్లు - వీనిని ఎండకాలమునందనుభవించవలయు. బెల్లములోకరక్కాయ పొడికలిపిభక్షించవలయు. పిండిలోనేయి కొంచెముచన్నీళ్ళు పోసికొంచెముగట్టిగనుండునట్లు కలిపిభక్షించవలయు.

శ్లో॥ ప్రోతో నిదాఘసమయే సితసూక్ష్మవాసో హేమాహ్వచంపక నిపీడితకేశపాశః। శ్రీఖండతోయ మృగనాభి విలుంఠితాంగో ధన్యః క్షపాం క్షపయతే క్షణలబ్ధనిద్రః॥ అతిశిశిరపయోభిః క్షాళితే సౌధపృష్ఠే సురభికుసుమయుక్తాం సమ్యగాస్థాయ శయ్యాం। శశధరకిరణౌఘైస్తారుతైశ్చ ప్రసక్తైః ప్రశమితపరితాపో ఉగ్లానియోగ్యం శయీత॥

తా॥ దేహమునందుష్ణముచేసినపుడు - తెల్లనిసన్ననివస్త్రములు ధరించవలయు. పద్మకేసరములు-సంపెంగపూలు వీనిని శిఖయందుధరించవలయు. కస్తూరికలిపినచందనమును పూసికొనవలయు. ఇట్లాచరించి శీఘ్రముగనిద్రించువాఁడైగ్రీష్మఋతురాత్రులను గడపువాఁడుధన్యుఁడు. మఱియు మిక్కిలిచన్నీళ్లతోగడిగిన మేడలో చంద్రకిరణములు- గాలిప్రసరించుప్రదేశమునందుసుగన్ధపుష్పశయ్యయందుశ్రమగలుగకుండునట్లుశయనించవలయు.

శ్లో॥ వర్జయే ల్లవణామ్లోష్ణం కటు వ్యాయామ మైథునం। ధారయే న్మధురసాహారం సూక్ష్మవస్త్రధరో భవేత్॥ ప్రాప్తమధ్యాహ్నసమయే ఉశీరస్యోపవీజనం। శయీత భూగృహం గచ్ఛేదథవా రుచిరం వనం॥

తా॥ గ్రీష్మర్తువునందు- ఉప్పు-పులుసు-కారము ఊరసములు- ఉపదార్థములు - సంచారము- సురతము -వీనినివర్జించవలయు-ముత్యాలసరమును తెల్లవస్త్రమునుధరించవలయు. మధ్యాహ్నసమయమున వట్టి

వేళ్ళవిసనకఱ్ఱతో విసరుకొనవలయు. భూగృహములయందుగాని, మంచి వనములయందుగాని నివసించవలయు.

శ్లో ॥ మద్యం న పేయం పేయం వా స్వల్పం సుబహు వారి వా। అన్యథా శోఫ శైథిల్య దాహ మోహాన్ కరోతి తత్ ॥

తా ॥ గ్రీష్మర్తువునందు మద్యమును త్రాగగూడదు. వాతప్రకృతి గలవాడు- వాతమునశించుటకు త్రాగునెడల కొంచెముగ త్రాగవలయు. కఫపిత్త ప్రకృతిగలవాడు కఫమునశించుటకు మిక్కిలినీళ్ళుకలిపి త్రాగవలయు- అటుగాకవిపరీతముగ త్రాగినయెడ- వాపు- శైథిల్యము-తాపము- మోహము మొదలగురోగములుగలుగును.

శ్లో ॥ శాలయ షష్టికా గ్రీష్మకాలే యవా జుర్ణలీ ముద్గ నీవార గోధూమకాః । వర్తుల శ్చాఢకీ కోద్రవా వల్లకాః ఖండికా స్సుగ్రీష్మే త్వాద్యమసూరి ప్రియే ॥

తా ॥ శాలిధాన్యము, అరువదిదినములకు ఫలించినధాన్యము, యవలు, జొన్నలు, పెసలు, నివ్వరిధాన్యము, గోధుమలు, లంకలు, కందులు, ఆరికెలు, అనుములు,బోడసెనగలుఇవిగ్రీష్మర్తువునందుహితకరములు.

శ్లో ॥ కాలింగంస్యాదపక్వం త్రపుసమపితథా కర్కటీచాప్యపక్వా కూశ్మాండం కారవేల్లంఘనకుచరుచిరే వాస్తుకో మేఘనాదః । చంచూతుంబీ పటోలం దధి మధుర మయే శర్కరామిశ్రితంవైతద్వత్తక్రం సితాఢ్యం నవనలినకరే గ్రీష్మకాలే హితాస్స్యుః ॥

తా ॥ పుచ్చకాయ-దోసపండు-సక్కదోసకాయ-బూడిదెగుమ్మడుకాయ- కాకరకాయ- చక్రవర్తికూర-చిత్రకూర - పాలముబచ్చలికూర-సొరకాయ-పొట్లకాయ- చక్కెరగలిపినమీగడ పెరుగు- కలకండగలిపినమజ్జిగ- ఇవిగ్రీష్మమునందు హితంబులు.

శ్లో ॥ ప్రియే కోశాతకీశ్రేష్ఠా మారిష శ్చాప్యుపోదికా । గ్రీష్మర్తౌ సుహితా బాలే శృంగాటకకశేరుకా ॥ పానీయం నైర్ఘరం వాప్యం కౌప్యం శ్రేష్ఠం నిదాఘకే । సితా చేక్షుగణో బాలే పూజిత స్తద్రసోపిచ ॥ సేవికా స్సితయాసార్థం భక్షితాస్సుహితామతాః । శృతశీతం పయోనీరం శీతలం పానకంహితం ॥

తా ॥ బీరకాయ- నీరుచిక్రికూర- పొలము బచ్చలికూర - పరికెగడ్డ-నన్నదుంప- తుకూరలు, సెలవేములు- కొనేరు- నూయివీనియందలినీళ్లు- కలకండ-చెఱుకురసము- పెసరపిండితో జేయబడి చక్కెరతోగూడినసేవికమను భక్ష్యములు- కాగిచల్లారినపాలు- జలము- శీతలపానకముఇవిగ్రీష్మర్తువునందుహితంబులు.

శ్లో ॥ చంద్రపాదా దివాస్వప్నం చందనం తరణంచకే । లఘుస్నిగ్ధం ద్రవం పథ్యం కాయస్థా సగుడా హితా ॥ ఉశీరై స్సృపితంగేహం సిక్తై శ్శీతై స్సుగంధిభిః । శీతలంచ తరుచ్ఛాయా ద్రాక్షా చోశీరవీజనం। దుగ్ధాంధశ్చ ప్రసూనాని బాలాయా అధరామృతం, హితా న్యాహు ర్వరమే బాలే గ్రీష్మే వైద్యా ఇమాని హి ॥

తా ॥ వెన్నెల- పగటినిద్ర- చందనలేపనము- నీళ్లలోనీదుట - లఘుస్నిగ్ధపదార్థభోజనము-బెల్లములో గలపినకరకాయపొడి - సువాసనగలజలములచేదడిపిన వట్టివేళ్లుకట్టిన శయనగృహము - శీతలపదార్థములు- చెట్లనీడ-ద్రాక్ష-వట్టివేళ్ల పంఖాలు - పాలఅన్నము- పుష్పములు-బాలయొక్క అధరామృతము- ఇవిగ్రీష్మమునందుహితంబులు.

గ్రీష్మర్తువునందపథ్యము.

శ్లో ॥ క్షారామ్లకటుఘర్మాణిక్లేమద్యం తీక్ష్ణం పటు ప్రియే । లఘూష్ణ తిలతైలాని త్యాజ్యా న్యాహు ర్భిషగ్వరాః ॥

తా ॥ ఉప్పగనుండుపదార్థములు- ఉప్పు-పులుసు - కారము-ఎండ- మద్యము-తీక్ష్ణ-లఘు- ఉష్ణపదార్థములు-నూనెఇవిగ్రీష్మమునందువర్జ్యములు.

శ్లో ॥ వృంతాకంచ కలింగంచ పక్వం శిగ్రూశ్చగృంజనం మాషాః। నిష్పావ కంగు కృసరా భయ శుక్క్రోధా ఇమే ఒహితా గ్రీష్మే ॥

తా ॥ వంకాయ-పుచ్చపండు-మునగ- వెల్లుల్లి-మినుములు- అనుములు- కొఱ్ఱలు- పొంగలి-భయము- దుఃఖము-క్రోధము, ఇవిగ్రీష్మర్తువునందు వర్జ్యంబులు.

శ్లో ॥ సపణాహా రాజికా మస్తు వటకా మాషసంభవాః । క్వథితా మేష మాంసంచ విదగ్ధాన్నం చ మైథునం ॥ ఉపవాసోపగమన మాయాసో దధి పిణ్యాక మతసీకా కాంతే । కథితం వా ఇవ మహితంబాలే అయి గోధాపిశిత మపీష్టం స్యాత్ ॥

తా॥ ఆవాలు-తెల్లావాలు-మీగడ-మినపవడియములు-మజ్జిగపులుసు మేకపోతుమాంసము- చెడిపోయినఅన్నము, సురతము-ఉపవాసముండి ట్రోవనడుచుట- శ్రమము-వెలుగు-తేకపిండి- అగసికూర- ఉష్ణమాంసము ఇవి గ్రీష్మర్తువునందు వర్జ్యంబులు.

తా॥ ఉన్నిద్రతా వహ్నిసేవాం త్యజేత్ తీవ్రం సమీరణం। సూర్యతప్తజలస్నానం గ్రీష్మకాలే ఘటస్తని ॥

తా॥ రాత్రిమేలుకొనుట- అగ్నిసేవ- పెనుగాలి -ఎండకుకాగిన నీళ్లతో స్నానము- ఇవి గ్రీష్మమునం దహితంబులు.

వర్షర్తుచర్య.

వా॥ అభినవ తమాలపల్లవ నీలజలధర ధ్వనిత ముదితమయూర సంఘుష్టవిస్తార స్వనముఖరిత కానన గహన కేతకీ కదంబ కుసుమనిచయాతిశయ సుగంధ రమణీయ మారుతసందీపిత మదన దావానల దాహ వేదనా విధురిత విరహిజన నికరో గగనతల పతిత విపుల సలిల పరిపూర్ణ బహుల జల కల్లోల సంఘట్ట ఘటిత సవాహినీ సంఘాతో యస్స వర్షా ఇతి విజానీయాత్ ॥

తా॥ చీకటిమ్రానుల చిగురుటాకులవలె నల్లనైన మేఘముయొక్క గర్జనమునకు సంతోషించిన నెమళ్ల సమూహముయొక్క ధ్వనిగల యరణ్యములును, మొగలి, కడిమి వీనిపుష్పముల వాసనగలిగి రమణీయముగా వీచుచున్నగాలి వలననతిశయించిన మదనాగ్నివేదనగల విరహిజనులును, ఆకాశమునుండిపడిన విస్తారజలము నిండుటవలన గొప్పతరంగములతోగూడిన నదులును గలిగియుండునది వర్షర్తువని యెఱుంగునది.

శ్లో॥ తత్రవర్షాసునద్యంభః పూరోద్భగ్న తటద్రుమాః। వాప్యః ప్రోత్ఫుల్లకుముద నీలోత్పలవిరాజితాః॥ భూరవ్యక్తస్థలశ్వభ్రా బహుసస్యోపశోభితాః। నాతిగర్జత్సవస్త్రే ఘనిరుద్ధార్క గ్రహంనభః॥

తా॥ వర్షర్తువునందు, ప్రవాహజలమతి వేగముగవచ్చుటవలన నదులు విరిగినగట్లు గలవైయుండును, కోనేటులయందు తెల్లకలువ, నల్ల

కలువ, ఇవిబాగుగవికసించియుండును, భూమిపల్లములుబడి నీళ్లునిండికనబడకయుండును, మిక్కిలిపచ్చికగలిగియుండును, మిక్కిలిగర్జించక వర్షించుచున్న మేఘములచే నాకస మాచ్ఛాదింపబడి సూర్యుడు నక్షత్రములు గనబడకయుండును.

శ్లో॥ కేకీ కూజతి కాననే చ సరసీ మ్లానాంబు పూర్ణా తథా। హంసామానస మావ్రజంతి కమలానిమ్లానతాంయాంతి చ । గర్జన్మేఘమహీధ్రకందరదరీసస్యావృతా శ్యామలా । భాత్యేవంపవనప్రకోపనకరీ వర్షాంబుతుర్శ్రేయసీ ॥

తా॥ వనములయందు నెమళ్లు ధ్వనించుచుండును, సరస్సులయందు జలములు కలకబారియుండును, హంసలు మానససరస్సునకేగును, పద్మములుముకుళించియుండును, గర్జించుచున్న మేఘముల ధ్వనులు పర్వత గుహలయందునిండి ప్రతిధ్వనులుగలు గలుగును, భూమిపచ్చికగలిగి పచ్చనై యుండును, ఇట్టివర్షర్తువు జనులకు వాతమును ప్రకోపింపచేయును,

వర్షాకాలమునందుపథ్యము.

శ్లో॥ గోధూమా షష్టికామాషాః కులుత్థా రక్తశాలయః। రాజికాప్రావృషిశ్రేష్ఠాతసీసిద్ధార్థ ఇత్యపి ॥ కూష్మాండం త్రపుసంపక్వం తథాపక్వం కలింగకం । కోశాతకీచ వృంతాకంవాస్తుకో మారిషోపిచ । చంచూపటోలౌలశునః పలాండు స్సైంధవంతక్రముపోదికా చ। మద్యంసితాశిగ్రురమే రసాలా చౌద్యం ప్రియే సారసమంబుపథ్యం ॥

తా॥ గోధుమలు, అరువది దినములకు ఫలించెడి ధాన్యము, మినుములు, ఉలవలు, ఎఱ్ఱబియ్యము, ఆవాలు, అగసిపిత్తులు, తెల్లఆవాలు, బూడిదె గుమ్మడికాయ, దోసపండు, పుచ్చపండు, బీరకాయ, వంకాయ, చక్రవర్తికూర, నీరుపిట్టికూర, పొలముబచ్చలికూర, పొట్లకాయ, తెల్లగడ్డలు, ఉల్లిగడ్డలు, సైంధవలవణముకలిపినమజ్జిగ, మద్యము, తెల్లచక్కెర, మునగకాయ, దోనగుంటపీనియందలినీళ్లు ఇవివర్షర్తువునందుహితంబులు-

శ్లో॥ సగుడందధి చేక్షుగణం కృసరాఘృత పూరక పాయసకం సఘృతం । క్వథితాహారిణా జకపోతపలం శశతిత్తిరవార్తికమాంసమపి ॥

తా॥ బెల్లముకలిపిన పెరుగు, చెఱకు, పొంగలి, ఘృతపూరభ

ష్యము, నేయిపోసినపాయసము, మజ్జిగపులుసు, జింక మేక పావురా
యి, కుందేలు, తిత్తిరిపక్షి, వెలిసెపిట్ట వీనిమాంసము, ఇవివర్షర్తువునందు
హితంబులు.

శ్లో॥ శృతందుగ్ధంచధాన్యాక మగ్నిసేవాచవాస్తుకః । పద్మబీజం
చఖర్జూరం బీజపూరశ్చమారిషః । మహాకోశాతకీచంచూ సుపక్వంకరమ
దకీకం॥ తూతమంజీరకంపక్వం సుపక్వంబదరీఫలం। ఆమ్రమామ్రంతథా
పక్వం నారికేలంగవాంపయః । దుగ్ధమాజంజలందివ్యం పనసఃకదళీఫలం।
దధికోశాతకీఖండం తక్రగోధూమముద్గకాః । పాయసంలప్సికాపూపేష్ట
ష్టికారక్తశాలయః । క్షుద్రమత్స్యస్తథాహర్మ్యేశయనంలలనోత్తమే ।
మనుష్యాణాంహితాన్యేతే వర్షర్తౌస్యురహర్నిశం ॥

తా॥ కాచినపాలు, ధనియాలు, నిప్పుసెగకాచుకొనుట - చక్ర
వర్తికూర, తామరగడ్డ, ఖర్జూరపండు, మాదీఫలము,నీరుచిత్రికూర-నేతి
బీరకాయ-పొలముబచ్చలికూర, కలివిపండ్లు, సీమఅత్తిపండు, రేగుపండు
మామిడికాయ,మామిడిపండు, కొబ్బెర, ఆవుపాలు, మేకపాలు, వర్షో
దకము, పనసపండు, అరటిపండు, పెరుగు, బీరకాయ, చక్కెర, మజ్జి
గ, గోధుమలు, పెసలు, పరమాన్నము, లప్సికభక్ష్యము, అప్పము, అరు
వదిదినములకు ఫలించినధాన్యము- ఎఱ్ఱధాన్యము- చిన్నచేపలు,మేడలలో
శయనించుట, ఇవివర్షాకాలమునందు హితకరంబులు.

వర్షర్తువునందపథ్యము.

శ్లో॥ ఆమాంకర్కటికాం తుంబీ మాషంచ త్రపుసంయవాన్ ।
రాజకోశాతకీంనాడీం డిండిసంకారవేల్లకం । కర్కోటకం చపాలక్యా
శృంగాటం చకశేరుకం । ఆలుకం మాహిషం క్షీరం ప్రావృట్కాలే వివ
ర్జయేత్ । నిష్పావం వర్తులంకంగు రాజమాషం మకుష్టకం । త్రిపుటాం
శ్చణకాన్ ముద్గాన్ మసూరీమాఢకీంత్యజేత్ ॥

తా॥ నక్కదోసకాయ, సొరకాయ, పుచ్చకాయ, యవలు, నే
తిబీరకాయ, నాడీశాకము, కాకరకాయ, ఆగాకరకాయ, పాలకీకూర,

పరికెగడ్డ, సమ్మదుంప, చేమగడ్డ, బఱ్ఱెపాలు, అనుములు, లంకధాన్యము, కొఱ్ఱలు, అలచందలు, పనుగుసెనగలు, బోడసెనగలు, సెనగలు, చిఱుసెనగలు, కందులు, వీనిని వర్షర్తువునందు వర్జింపవలయు.

శ్లో॥ వల్లూరం కోద్రవాః శ్యామే శ్యామాకంజుర్ణలీమపి । నీవారంలంఘనంచైవ కుల్మాషానపివర్జయేత్ । అతివ్యావాయమేణాక్షి బలవద్విగ్రహంతథా । అతివ్యాయామకంచైవ వాధ్యశనం పరివర్జయేత్ ॥

తా॥ ఎండినమాంసము, ఆరికెలు, చామలు, జొన్నలు, నివ్వరిధాన్యము, అలచందలు, లంఘనము, అతిమైథునము, బలవంతునితోవిరోధము, జీర్ణముకాకమును భుజించుట వీనినివర్షర్తువునందు వర్జింపవలయు.

శ్లో॥ ప్రధావనంప్రతపన మభిఘాతం ప్రపీడనం । ప్లవనంతరణం రాత్రి జాగరంవిషమాశనం । భారప్రహరణంవాత మూత్రవర్చోనిరోధనం । క్షుధధూద్గారబాష్పాణాం నిరోధంఛర్ది శుక్రయోః । శీతవీర్యంకషాయంచ కటుతిక్తలఘూనిచ । రూక్షంచశుష్కశాకంచ వర్జయేత్ప్రావృషిప్రియే । మాయూరమామిషంచర్యాం గజాశ్వరథపత్త్రికైః । ఏతానివర్జయేన్నిత్యం ప్రావృట్కాలే శుభాననే ॥

తా॥ వేగముగఖరుగెత్తుట, తాపమునుబొందుట, గాయము తగిలెడిపనులజేయుట, దేహమ్ముకు పీడగలిగెడి కార్యములనొనర్చుట, ఈదుట- దాటుట-రాత్రిమేల్కొనుట, అధికముగభుజించుట, బరువుమోసికొనినడుచుట,. అధోవాయువు- మలమూత్రములు తుమ్ము- తేనుపు-కన్నీళ్లు-వాంతి-శుక్రము వీనినిఅడ్డగించుట, శైత్యము- కషాయము-కారము - చేదు లఘువ్యము, రూక్షగలపదార్థములు- ఎండినకూరలు- నెమలి మాంసము, గజాశ్వరథయానము - ఈకార్యములను వర్షర్తువునందువర్జింపవలయు.

శ్లో॥ గోజిహ్వాండిండిసంచామం పనసంచిర్భటంగుడం । మకుష్ఠం కర్కటింపక్వాంభంగ్యాంచిత్రఫలంతథా। వృంతాకంత్రపుసంపక్వంపక్వం చాపికలింగకం । తౌషారంపాల్వలంనీరం కేదారంతటనీభవం దివానిద్రాంచమాయూరం మాంసం పౌర్వంసమీరణం । వృష్టిఘర్మశ్రమాః

రూక్షం శీతంచైవాశనంప్రియో । వర్జయేదరవిందాక్షవర్షర్తౌవసుజో౽నిశం॥

తా ॥ బరివెంక, పనసకాయ, బుడమకాయలు, బెల్లము, పెసర పెసలు, నక్కదోసపండు, గంజాయిఆకు, పొపరబుడముకాయ, వంకాయ, దోసపండు, పుచ్చపండు. మంచునీళ్లు, ఊటపువడినీళ్లు, పడియకుంటనీళ్లు, ఏటినీళ్లు, పగటినిద్ర, నెమలిమాంసము, తూర్పుగాలి, వానలోదడియుట, ఎండలో దిరుగుట, శ్రమపడుట, రూక్షములు శీతములునగు పదార్థములు వీనిని వర్షాకాలమునందు వర్జింపవలయు.

శ్లో ॥ అపాదచారీ సురభిస్సతతం ధూపితాంబరః । హర్మ్యపృష్ఠేవసేద్బాష్పశీతశీకరవర్జితే ॥

తా ॥ వర్షర్తువునందు మనుజుడు కాళ్లతో సంచరించక వాహనములనెక్కి సంచరించవలయు, పరిమళజలముచే స్నానముచేయవలయు సువాసనపట్టించిన వస్త్రములధరించవలయు. వేడి- చలి-వానతుంపురులు లేని మేడలయందు నివసింపవలయు.

శ్లో ॥ అద్యేద్బాలేక్షుజేన్నారీం పొ్రథాం మేఘసుగజఃతి । కాయస్థాంద్రావిడీంగౌరీం రసాలాంనవయౌవనే । శివముష్ణోదకస్నానం ఘృతపానంపరూషకం । సారమజ్జాదనంద్రాక్షాంప్రశంసంతివిచక్షణాః ॥

తా ॥ వర్షర్తువునందు మేఘములురిమినప్పుడు నిజభార్యను గూడవలయు, కరకాయ-పలకలు-పసపు- శిఖరిణియనుభక్ష్యము- ఈపదార్థములను భక్షించవలయు- ఉష్ణోదకస్నానము-ఘృతపానము-పేరీతపండు- సారపప్పు-ద్రాక్ష ఇవివర్షర్తువునందు హితకరంబులు.

శ్లో । భజేచ్ఛివాంగుడేన సైంధవం యథేష్టభోజనం । పటోలమామ్ర్చిదంజలంకపిత్థదాడిమీఫలే । ఉపోదికాపలాండు నారికేళతైలసట్టకాక్షసితోపలామయే శరత్సగోజలోచనేప్రియే ॥

తా ॥ బెల్లముతో గూడిన కరకపొడి- సైంధవలవణము- అట్టుప్పు- యథేష్టభోజనము, పొట్లకాయ- వెలగ-దానిమ్మ - పోలముబచ్చలికూర- ఉల్లిగడ్డలు- కొబ్బెరనూనె- పెలుగుపచ్చళ్లు,కలకండ- వీనినివర్షాకాలము నందుభుజించవలయు.

శరదృతుచర్య.

వా ॥ ఉద్యచ్చండ చండతర కిరణనికర పరిశుష్క కర్దమనిచయ వి గతధారాధర సంరోధ శశధర ధామ ధవళిత సకల భువనతల విరల జల కల్లోల కంపిత కమల కుముద కహ్లార మనోరమ తడాగ భూషిత త ల్లో యస్స శర దితి విజానీయాత్ ॥

తా ॥ ఉదయించి మిక్కిలితీవ్రమునొందిన సూర్యునికిరణములచే నెండినబురదగలస్థలంబును, మబ్బువిడిచినిర్మలంబైనయాకాశంబును, దా నంజేసిసకలలోకములకును తెల్లనివెన్నెలయు, విశేషజలతరంగములచేగద లుచున్నకమల, కుముద (తెల్లకలువ) కహ్లార (ఎఱ్ఱగలువ) పుష్పములచే రమణీయములగుతటాకములునుగలిగియుండునదిశరదృతువనియెఱుంగునది (ఇందు-నల్లపెద్దగోరంట, ఘంకెన, తెల్లు, వేగిస, ఇవిపుష్పించియుండును.)

శ్లో ॥ దర్శయంతి శరన్నద్యః పులినాని శనైశ్శనైః । నవసంగమస వ్రీడా జఘనానీ వ యోషితః ॥

తా ॥ నూతనసంగమమునందు స్త్రీలు తమజఘనములను లజ్జచే ప్రియునికి మెల్లమెల్లగజూపుభంగి, శరత్కాలపునదులు, ఇసుకదిబ్బలను మెల్లమెల్లగ కనబఱచును.

శ్లో ॥ సంశుష్యత్పంకశంకాఖరకిరణరుచా ఫుల్లరాజీవ రాజీరాజ త్కహ్లారవల్లీకుసుమచయమిళద్వాసనా వాసితాశా । దుగ్ధాంభోధేస్త రంగద్యుతి రివవికసత్కాశపుష్ప ప్రకాశం చంచచ్చంద్రాంశు శోభాస కలజనముదే శారదీరాత్రిరేషా ॥

తా ॥ ఎండచే నెండినబురదయు, వికసించినకమల కహ్లార పుష్ప ములవాసనచే బరిమళ యుక్తములగు దిక్కులును, పాలసముద్రపు తరం గముల మాడ్కి తెల్లనితెల్లు పుష్పముల ప్రకాశంబును, చలించుచున్నచం ద్రుని వెన్నెలయుగలిగిన శరద్రాత్రి సకలజనులకు సంతోషము గలుగ జేయును.

శ్లో॥ పిత్తేనసాంద్రం రుధిరంశరత్సు వృద్ధింసమాగచ్ఛతి సూర్యర
శ్మిభిః। తదాశురక్తం పరిమోక్షణీయం పానేజలంసారసముద్ధిశంతి॥
భోజ్యాస్సదా లోహితశాలిముద్గాగవ్యాఘృతంచంద్ర కరాశ్చసేవ్యాః।
ఇక్షోర్వికారా మరిచైశ్చభక్ష్యాః పథ్యాసితాఢ్యా కిలసేవనీయా॥

తా॥ శరదృతువునందు సూర్యకిరణముల చేపిత్తము ప్రకోపమును జెందిదానివలన రక్తము గట్టిపడి వృద్ధియగును, కావున అప్పుడు సిరలను వేధించి రక్తమోక్షణము జేయవలయు, గుంటలనీళ్లు త్రాగవలయు, ఎఱ్ఱబియ్యము, పెసలు, ఆవునెయ్యి, బెల్లము, మిరియాలువేయబడిన భక్ష్యములు, కలకండపొడి కలిపినకరకపొడి వీనిని భక్షించవలయు, వెన్నెలలోనివసించవలయు.

శ్లో॥ భూమాయాన్నరశ్శరది చందనలిప్తగాత్ర స్త్రీసశర్కరాక్వథిత
దుగ్ధయుతాచసేవ్యా। కర్పూరపూగపరిపూర్ణముఖించకాంతామాచుం
బ్య శీతలకుచాం పరిరభ్యశేతే॥

తా॥ శరదృతువునందు మనుజుడు చందనమును బూసికొని కలకండకలిపిన కాచినపాలను త్రాగవలయు, కర్పూరము వక్కలు వీనితో గూడిన తాంబూలమును వేసికొనిన నిజకాంతనాలింగనముచేసికొని శయనించవలయు.

శరదృతువునందుపథ్యము.

శ్లో॥ సితాయుక్తా శివాబాలే సితాయుక్తశ్శివోపిచ। గుడయు
క్తావకాయద్వా ధాన్యాకంసైంధవంశివః॥ గోజిహ్వాపద్మబీజాని మృణా
ళంగోస్తనీఘృతం। నాళికేరంహితాయస్యుశ్శరత్కాలే దివానిశం॥

తా॥ చక్కెరతోగూడిన కరకపొడినైనను, నెల్లికాయనైనను, బెల్లముతోగూడినకరకపొడినైనను భక్షించవలయు. ధనియాలు, సైంధవలవణము, నెల్లికాయ, బరివెంకపట్టు, తామరగడ్డలు, తామరపిత్తులు, ద్రాక్ష, నేయి, కొబ్బెర, ఈపదార్థములుశరత్కాలమునందు హితకరంబులు.

శ్లో॥ రసాలాంతధామం రసాలంకపిత్థం కలింగంతథైవామకంతం

డులీయం । పటోలంపలాండుః సితామూజదుగ్ధం శరద్యాహు రేతాని వైద్యాహితాయ ॥

తా ॥ పెఱుగుపచ్చళ్ళు- మామిడికాయ- వెలగ- పుచ్చకాయ- చిత్రికూర- పొట్లకాయ- ఉల్లిగడ్డలు- చక్కెర- మేకపాలు- ఇవిశరత్కాలమునందు హితంబులు.

శ్లో ॥ వాస్తుకోపోదికానాడికామూరిషాః పానకంపాయసం శాలయష్షష్టికాః । కుండలీఫేనికాజంబురంశాఫలం స్యుశ్శరద్యంగనేమానవానాంముదే ॥

తా ॥ చక్రవతిఁకూర - పొలముబచ్చలికూర - నాడికాశాకము- నీరుచిత్రికూర- పానకము-పాయసము- శాలిధాన్యము - అఱువదిదినములకు ఫలించెడిధాన్యము- జిలేబిభక్ష్యము-పేణీలు- నేరేడుపండ్లు- అరటిపండ్లు- ఇవిశరదృతువునందు హితంబులు.

శ్లో ॥ చంచూకోశాతకీబాలే శృంగాటందాడిమీఫలం । సూతులంగోప్యయేకాంతే శరత్యేతేహితావహాః । కశేరుకంజబంధివ్యం తౌషారంసారసంప్రియే । హంసోదకంచగోధూమా స్సోమాలీహరిణంపలం ।వార్తిరంత్తిత్తిరంమాంసం శాశమాజంచరేచనం । క్షుద్రమత్స్యాశ్శరత్కాలేహితాయస్యురహర్నిశం ॥

తా ॥ చుక్కకూర- బీరకాయ- పరికెగడ్డ- దానిమ్మపండు- మాదీఫలము- నమ్మదుంప- వర్షోదకము- మంచునీళ్లు- గుంటనీళ్లు - హంసోదకము గోధుమలు, ఇత్రి- మీనవల్లంకిపిట్ట- తిత్తిరిపక్షి-కుందేలు - మేకపోతు- వీనిమాంసము- చిన్నచేపలు- ఇవిశరదృతువునందు హితంబులు.

హంసోదకలక్షణము.

శ్లో ॥ తప్తంతప్తాంశుకిరణై శ్శీతంశీతాంశురశ్మిభిః । సమంతాదప్యహోరాత్ర మగస్త్యోదయనిర్విషం । శుచిహంసోదకంనామ నిర్మలంమలజిజ్జలం । నాభిష్యందినవారూక్షం పానాదిష్వమృతోపమ- ॥

తా ॥ సూర్యకిరణములచే పగలంతయు తప్తమయి, రాత్రియం

దు చంద్రకిరణములచే శీతలంబయి, రాత్రింబగళ్లు అగస్త్యోదయముచే స్వచ్ఛములయినవియు, స్వభావముగ నిష్కలము లయినవియునగు జలము హంసోదకమనబడును. ఇదివాతకఫములఁబోగొట్టును చలువ జేయును స్నానపానాదులయం దమృతతుల్యంబుగనుండును.

శ్లో॥ కషాయకంస్వాదురసంచ శీతలంపటుప్రియమేసాబ్జసరోవగాహనం।లఘుప్రియంభోజనమంబుజాక్షీశరద్యయేజాంగలమామిషంహితం॥

తా॥ కషాయ- మధుర- శీతల- లవణరసములు - కమలములుగల గుంటలయందుస్నానము, లఘువయిప్రియంబగు భోజనము, అడవియందలి పక్షులమాంసము ఇవిశరదృతువునందు హితకరంబులు.

శరదృతువునందపథ్యము.

శ్లో॥ శరదుష్ణా పిత్తకర్త్రీ నృణాంమధ్యబలావహా।తస్మాత్పిత్తకరంసర్వంత్యజేన్నిత్యం ప్రయత్నతః। పిప్పలీమరిచంభంగాం శతపుష్పారసోనకం॥ చిర్భటంరామఠంతక్రం వృంతాకంకృసరాదధి॥ క్వథితంసార్షపంతైలం మద్యంచిత్రఫలంతథా। అమ్లంతీక్ష్ణం కటూష్ణం చాతపంవ్యాయామకంగుడం॥ దివానిద్రాతిసురతంనీహారంరాత్రిజాగరం। మత్స్యంక్రోధంత్యజేద్యత్నా చ్ఛరద్యంబురుహేక్షణే ॥

తా॥ శరదృతువు. ఉష్ణమును పిత్తమును కలుగజేసి మధ్యమబలమునిచ్చును కావున పిత్తకర పదార్థములను వర్జించవలయు. పిప్పళ్లు, మిరియాలు గంజాయియాకు, సోపు, తెల్లగడ్డలు, బుడమకాయ, ఇంగువ, మజ్జిగ, వంకాయ, పొంగలి, పెరుగు, మజ్జిగపులుసు, ఆవనూనె, మద్యము, పాపరబుడమకాయ,పులుసు, కారము,ఉష్ణతీక్ష్ణపదార్థములు,ఎండలోతిరుగుట, సాముచేయుట, బెల్లము, పగటినిద్ర, అతిసురతము, మినపపిండి, రాత్రిమేలుకొనుట, మత్స్యములు, క్రోధము, వీనిని శరదృతువునందు వర్జింపవలయు.

శ్లో॥ పక్వంకలింగంత్రపుసంచపక్వం త్యజేత్తథా కర్కటికాంచపక్వాం। మాంసంప్రియమే మేషమయూరయోశ్చ శరద్యయే కుండలశోభితాస్యే ॥

తా ॥ పుచ్చపండు, దోసపండు, నక్క-దోసపండు, మేకపోతు, నెమలి, పీనిమాంసము ఈ పదార్థములను శరత్కాలమందు వర్జింపవలయు.

శ్లో ॥ వర్జనాదృతుసాత్మ్యానాం కృశోనిత్యం సుదుర్బలః ॥ నిత్యం రోగాభిభూతశ్చ పుమాన్ సాత్మ్య విసర్జనాత్ ॥ తస్మాత్సాత్మ్యంనిషేవేత అసాత్మ్యంపరివర్జయేత్ । సాత్మ్యసేవీజితక్రోధీనిత్యంచాపిజితేంద్రియః । జీర్ణభోజీమితస్స్వప్నస్సుఖంజీవత్యనామయః ॥

తా ॥ ఆయాఋతువులకు జెప్పబడిన ప్రకారముగాక, పదార్థములను విరుద్ధముగ భక్షించినయెడ, శరీరమునకు, దౌర్బల్యము, కృశింపు, రోగము మొదలగునవి కలుగును గావున శాస్త్రప్రకారము నిషిద్ధపదార్థముల నువదలి, ఉచితపదార్థములను శరీరాను గుణముగ ననుభవించుచు క్రోధమునువదలి జితేంద్రియుడై పూర్వభుక్తాహారముజీర్ణించినవెనుక మరలభుజించువాడై మితమైన నిద్రగలవాడై యుండువాడు రోగరహితుడై సుఖముగ జీవించును.

ఇ తి శ్రీ మా న వ ధ ర్మ చ ం ద్రి కా యా ం
ఋ తు చ ర్యా క థ న ం నా మ
ష ష్ఠో ధ్యా య ః.

సప్తమాధ్యాయము.

సంస్కార ప్రకరణము.

శ్లో ॥ వైదికైః కర్మభిఃపుణ్యై ర్నిషేకాద్యైర్ద్విజన్మనాం ।
కార్య శ్శరీర సంస్కారః పావనః ప్రేత్యచేహచ ॥

తా ॥ బ్రహ్మక్షత్రియవైశ్యులు వేదోక్తములగు నిషేకాదిపుణ్యకర్మములచే శరీర సంస్కార మొనర్చిన, ఇహమునందును పరమునందును పవిత్రులగుదురు.

నిషేకము.

శ్లో॥ షష్ఠ్యష్టమీం పంచదశీం చతుర్థీంచతుర్దశీమప్యుభయత్రహిత్వా ।
శేషాశ్శుభాస్స్యుస్తిథయో నిషేకే వారాశ్శశాంకార్య సితేందుజానాం ॥

తా ॥ ౪ - ౬ - ౭ - ౮ - ౧౩ - ౧౪ - ౧౫ - ౩౦ ఈతిథులను విడచితక్కినతిథులును, సోమ, బుధ, గురు, శుక్రవారములును, నిషేకకార్యమునందు శుభకరములు.

శ్లో ॥ విష్ణుప్రజే శరవిమిత్ర సమీర పౌష్ణమూలోత్తరావరుణభాని నిషేకకార్యే। పూజ్యాని పుష్యవసు శీతకరాశ్విచిత్రాదిత్యాశ్చమధ్యమ ఫలావిఫలాస్స్యురన్యాః ॥ వృషభమిథునకర్కి సింహకన్యాతుల ఘటచాపఝుషాశ్శుభాభవంతి । యదిశుభబలకారి ణోనుకూలానిధనవిశుద్ధికరా నిషేకకార్యే ॥

తా ॥ శ్రవణము, రోహిణి, హస్త, అనూరాధ, స్వాతి, రేవతి, మూల, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, శతభిషము ఈనక్షత్రములు శుభకరములు, పుష్యమి, ధనిష్ఠ, మృగశిర, అశ్విని, చిత్త, పునర్వసు, ఇవిమధ్యమములు, మిగిలినవిఅధమములు, వృషభము, మిథునము, కటకము, సింహము, కన్య, తుల, కుంభము, ధనుస్సు, మీనము, ఈలగ్నములుమంచివి,

శుభగ్రహములు, కేంద్రాదిస్థానములందు బలవంతులై యుండి, లగ్నమునకు అష్టమ స్థానము గ్రహ వర్జితమై యుండవలయు.

గర్భాధానవర్జ్యకాలము.

శ్లో॥ గర్భాధాన మరిష్టమష్టమవిధౌ పాపగ్రహాక్రాంత భేదస్రా హిద్వయ కాలమూల నిధన జ్యేష్ఠాంత్యజన్మోడుషు। షష్ఠీవిష్టి విషావమాసు పరిఘాద్యర్ధే దివా వైధృతౌ సంధ్యాపర్వచతుర్దశీ వ్రతపితృశ్రాద్ధేషు పాతేభవేత్ ॥

తా॥ స్త్రీపురుషుల నక్షత్రరాశికి ఎనిమిదవయింట చంద్రుడుండునప్పుడును, సూర్యాది పాపగ్రహములున్న నక్షత్రములందును, అశ్వని- భరణి- ఆశ్లేష- మఖ- జ్యేష్ఠ- మూల- రేవతి- స్త్రీపురుషులజన్మనక్షత్రము - దీని కేడవనక్షత్రము వీనియందును, పరిఘనామ యోగ పూర్వభాగమునందును, వైధృతి, వ్యతీపాత యోగములయందును, (భద్రకరణము- షష్ఠి- చతుర్దశి పంచపర్వములు- సంక్రాంతులు- సంధ్యాకాలములు - వ్రత - శ్రాద్ధదినములు- విషగడియలు వీనియందును, ఆషాఢము, భాద్రపదము, ఆశ్వయుజము, పుష్యము ఈ మాసములయందును, అర్ధరాత్రంబునందును, పగటియందును మూఢాది మహాదోషంబులందును,) నిషేకను జేయకూడదు.

పురుషరాసులగు, మేష, మిథున, సింహ, తులా, ధనుః, కుంభ, షడ్వర్గులయందైనను, పురుషగ్రహరాసులైన- మేష సింహ వృశ్చిక ధనుర్మీనముల షడ్వర్గులయందైనను, ఈ రాసులను పురుషగ్రహములు గూడియుండినను జూచినను, బృహస్పతి- లగ్న, పంచమ, నవమస్థానముల యందుండినప్పుడును గర్భాధానము చేసిన పుత్రుడు గలుగును, స్త్రీ రాసులగు వృషభ కర్కాటక, కన్యా, వృశ్చిక, మకర, మీన రాసులయందైనను, స్త్రీగ్రహరాసులగు, వృషభ, కర్కాటక, తులా, రాసుల షడ్వర్గులయందైనను, లగ్నము స్త్రీగ్రహములచే జూడబడినదైనను గూడినదైనను, నుండునప్పుడును, లగ్న పంచమ నవమస్థానములయందు బృహస్పతి లేకయున్నప్పుడును గర్భాధానము చేయ పుత్రిక గలుగును.

పుంసవనము.

శ్లో॥ కుర్యాత్పుంసవనం కరత్రయ విధిశ్రోత్రత్రయార్ద్రోత్తరామిత్రాంత్యాదితిమూలదస్రశశభృత్స్వేష్వాద్యగర్భేస్ఫుటే। లగ్నేపుంగ్రహ

వాసరేరవిగ్రహం త్యక్త్వాశిసద్మాన్యమా । రిక్తాభిద్రవివర్జితేహ్నియుత తౌ మాసేతృతీయేపతిః ॥

తా ॥ గర్భమును ధరించిన స్త్రీకి గర్భమునకు శుభము గలుగుటకై మూడవమాసమున పుంసవనమను కర్మను చేయవలయు. అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణము, ధనిష్ఠ, శతభిషము, ఉత్తరాభాద్ర, రేవతి ఈనక్షత్రములయందును, వృశ్చికసింహరాసులయందును, చవితి, నవమి, చతుర్దశి, అమావాస్యలవిడచి తక్కినశుభదినములయందును లగ్నమునకు పంచమ అష్టమ ద్వాదశములయందు, సూర్యాంగారక శని రాహు కేతు క్షీణచంద్రాది పాపగ్రహములులేనప్పుడును, చంద్రుడు లగ్నమునందు లేనపుడును పుంసవనకర్మ చేయదగినది.

సీమంతము.

శ్లో ॥ చతుర్థషష్ఠాష్టమ మాసభేదే భర్త్రాద్యగర్భే ప్రథమంవిధేయం । సీమంతకర్మద్విజభామినీనాంమాసేష్టమేవిష్ణుబలించకుర్యాత్ ॥

తా ॥ ౪ - ౬ - ౮ మాసములలో దేనియందైనను, పుంసవనమునకు జెప్పిన తిథివారనక్షత్రాదులయందు సీమంతమను కర్మ చేయవలయు - మఱియు బ్రాహ్మణస్త్రీలకు గర్భసంరక్షణార్థము ౮ వ మాసమున విష్ణుదేవతకు బలియొసంగవలయు.

జాతకర్మము.

శ్లో ॥ జాతేపుత్రేపితుస్స్నానం సచేలంతువిధీయతే । దత్వాగోభూహిరణ్యాది పశ్చాల్లగ్నంనిరీక్షయేత్ ॥

తా ॥ పుత్రుడు జనించగానే తండ్రి పుత్రునిముఖమును జూచి సచేలస్నానము చేసి గోభూహిరణ్యాదులను బ్రాహ్మణులకు దానంబొసంగి పిదప జన్మలగ్నమును నిశ్చయింపవలయు.

శ్లో ॥ జాతేజాతదినాదిరాదశదినాత్తజ్జాతకర్మాత్తజే, కుర్యాత్సూద్రదినేధవాస్థిరచరక్షిప్రాఖ్యమైత్రోడుషు । రిక్తామారహితేష్యఖండదివసేల

గ్నేశుభేవాసరేపూర్వాహ్ణేసురపూజితేసురగురౌవ్యక్తేచసౌమ్యాయనే॥

తా॥ పుత్రుడుజన్మించినప్పుడైనను, జన్మముమొదలు ౧౦ దినముల లోనే దినమందైనను ౧౧వ దినముననైనను జాతకర్మముచేయవలసినది. అట్లుచేయనియెడల, అశ్విని, రోహిణి, పునర్వసు, పుష్యమి, ఉత్తర,హస్త,స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణము, ధనిష్ఠ, శతభిషము, ఉత్తరాభాద్ర, ఈనక్షత్రములయందును, ౪-౯-౧౪-౩౦ ఈతిథులుతప్ప తక్కిన తిథులయందును, ఉత్తరాయణమందును, గురుశుక్రమూఢములు లేనికాలమునందును, పూర్ణతిథులయందును, సోమ-బుధ గురు- శుక్రవారములయందును, శుభగ్రహాధిపలగ్నములయందును పూర్వాహ్ణమందు జాతకర్మముచేయవలయు,

నామకరణము.

శ్లో॥ జాతానంతరమేవనామకరణంత్వేకాదశాహేస్ఫుటం ।పుత్రస్యైవసమాక్షరంతుయువతేః కార్యంతతోవ్యత్యయం । శుద్ధిర్జాతకవచ్చనామ్నిసకలైస్సద్వాదశే షోడశే ద్వావింశేప్యథ వింశకేహ్నివిహితం జాతివ్యవస్థాంవినా॥

తా॥ పుత్రుడుకలిగినక్షణంబున, నక్షత్రనామమనగా, రోహిణీనక్షత్రమందుబుట్టినవానికి రౌహిణుడు ఈమొదలగునక్షత్రనామ కరణమును రహస్యముగాజేసి, ౧౧వ దివసమందు కుమారవిషయమైన సమానవర్ణములుగలపేరు, అనగా, కృష్ణః-శివః- మహేశ్వరః- అనువ్యవహార నామములను- పుత్రికావిషయమైన- బేసి అక్షరములుగలనామము అనగా-జానకీ-పార్వతీఅనునట్టినామములను నిశ్చయింపవలయు. ఈనామకరణ విషయమైలగ్నాదిశుద్ధి జాతకర్మమునకువలెనే నిశ్చయింపవలయు. ౧౧ వ దినమునజేయనిపక్షమున బ్రాహ్మణులుమొదలుగాగల ౪ వర్ణములకు ౧౦ దివసముల పర్యంతము జాతాశౌచమని విశేషవచనముండుటవలన జాతిభేదము లేక నాలుగువర్ణములవారును, జన్మదినము మొదలు ౧౨-౧౬ ౨౦-౨౨ వీనిలోనేదినమందైననుక్రమముగ నామకరణమును జేయవచ్చును.

గ్రంథాంతరమునందు.

శ్లో ॥ మిత్రాదిస్యమ ఖోత్తరాశతభిషక్స్వాతీధనిష్ఠాచ్యుత ప్రాజే శాశ్వీశశశాంక పౌష్ణదినకృత్పుష్యేషురా శౌస్థిరే । ఛిద్రాఖ్యంపంచదశీంవిహాయనవమీం శుద్ధేష్టమేభార్గవజ్ఞాచార్యాబ్జసుతవారవాసరదివసే నామాని కుర్యాచ్ఛిశోః ॥

తా ॥ అనూరాధ- పునర్వసు- మఖ- ఉత్తర- ఉత్తరాషాఢ- ఉత్తరాభాద్ర- శతభిషము- స్వాతి, ధనిష్ఠ- శ్రవణము- రోహిణి - అశ్విని- మృగశిర- రేవతి- హస్త- పుష్యమి- ఈనక్షత్రములును- స్థిరరాసులయందున- ఛిద్రతిథులు- పున్నమ- నవమినివిడిచి- అష్టమస్థానము శుద్ధమైయుండగాను- శుక్ర- బుధ- గురు- సోమ- కుజవారములయందు నామకరణము చేయదగినది.

శ్లో ॥ కృష్ణోనంతోచ్యుతశ్చక్రీ వైకుంఠో థజనార్దనః । ఉపేంద్రో యజ్ఞపురుషో వాసుదేవ స్తథాహరిః । గోవిందః పుండరీకాక్షో మాస నామాన్యనుక్రమాత్ ॥

తా॥ చైత్రాదిద్వాదశమాసములయందువరుసగ-కృష్ణ-అనంత-అచ్యుత- చక్రి- వైకుంఠ- జనార్దన- ఉపేంద్ర- యజ్ఞపురుష- వాసుదేవ - హరి- గోవింద- పుండరీకాక్ష- అనినామములు నేర్పుచవలయు.

నిష్క్రమణము.

శ్లో ॥ ద్వాదశేహనికర్తవ్యం శిశోర్నిష్క్రమణంగృహాత్ ॥

తా ॥ పండ్రెండవదినమందు సూతికాగృహమునుండి శిశువును బయలువెడలించవలయు.

డోలారోహణము.

శ్లో ॥ తృతీయేపంచమేమాసి తస్మాసేవాశుభేదినే । ధాన్యసూలోత్తరాత్రీణి తిర్యగ్భేషుద్విదైవభే । చంద్రతారాబలయుతేచాష్టమేశుద్ధిసంయుతే । డోలామారోపయేద్బాలం ద్విజప్రణ్యాంగనావిధిః ॥

తా॥ ౧-౩-౫ ఈనెలలలో దేనియందైననుచంద్రతారాబలములుగల

శుభదినమున, రోహిణి, మూల, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర- రేవతి, పునర్వసు, హస్త, చిత్త, స్వాతి, అశ్విని, మృగశిర, అనూరాధ, జ్యేష్ఠ, విశాఖనక్షత్రములయందును, అష్టమశుద్ధిగల లగ్నమునందు శిశువును ఉయ్యాలయెక్కించి యూచవలయు.

అన్నప్రాశనము.

శ్లో॥ అన్నప్రాశనమర్భకస్య శుభదంమాస్యేవయుగ్మేశుభే, షష్ఠాద్వాపథపంచమాదివిషమేమాసేవధూనాంశుభే । వారేసౌమ్యగృహేవిశుద్ధదశమేసందాష్టమీ ద్వాదశీ, రిక్తామారహితేదినేచర మృదుక్షిప్రధ్రువాఖ్యోడుషు ॥

తా॥ పురుషశిశువునకు, ౬-౮-౧౦ ఈ నెలలయందును స్త్రీ శిశువునకు, ౫-౭-౯- ఈ నెలలయందును, సోమ, బుధ, గురు శుక్రవారములయందును, దశమశుద్ధిగలలగ్నమునందును, వృషభ- కర్కాటక- మిథున కన్యాధనుర్మీన లగ్నములయందును- ౧-౪-౬-౮-౯-౧౧-౧౨-౧౫-౩౦ ఈ దినములవిడిచితక్కిన తిథులయందును. అశ్విని-రోహిణి-మృగశిర- పునర్వసు-పుష్యమి-ఉత్తర-హస్త- చిత్త-స్వాతి- అనూరాధ- ఉత్తరాషాఢ- శ్రవణము- ధనిష్ఠ- శతభిషము- ఉత్తరాభాద్ర రేవతి ఈనక్షత్రములయందును అన్నప్రాశనముచేయదగినది.

శ్లో॥ దేవతాపురతస్తస్యధాత్ర్యాత్సంగగతస్యచ । అలంకృతస్యభూషాభిరన్నపాత్రేచవాంఛితే । మధ్వాజ్యకనకోపేతే ప్రాశయేత్పాయసంశుభం ॥

తా॥ బాలురకు నవీనాన్నప్రాశనము సేయునెడల మేనమామ మొదలగువారు భగవత్సన్నిధియందు శిశువుకుఆభరణాదులచే నలంకరించి తొడమీద కూర్చుండబెట్టుకొని సువర్ణాదివికారంబైన పాత్రమునందు పాయసమునునిచి అందు తేనె నెయ్యి మిశ్రముచేసి ఆపాయసమును సువర్ణాభరణాదులచేత శిశువునకు నాకించవలయు.

శ్లో॥కుష్ఠీలగ్నగతేరవౌతనుకశ్చేచంద్రేదనదాభిక్షుకః।పూర్ణేందౌబహు

సత్రదోషనిసుతే పిత్తాదిరోగజ్ఞానవాన్ । క్షీణే బహుభోగవాన్ భృగుసుతే దీర్ఘాయురరాశ్రత్మజే వాతాంగీతవ సిధ్వజేశ్యనశనీ బాలోన్నభోక్తా భవేత్ ॥

తా ॥ అన్నప్రాశనలగ్నమందు సూర్యుడుండిన- బాలుడుకుష్ఠరోగియు- క్షీణచంద్రుడుండిన దరిద్రుండును- పూర్ణచంద్రుడుండిన అన్నదాతయు- అంగారకుడుండిన పైత్యరోగియు- బుధుడుండినవిశేషజ్ఞానవంతుడును- గురుండుండిన మిక్కిలి భోగవంతుడును- శుక్రుడుండిన దీర్ఘాయువుగలవాడును- శనైశ్చరుమండిన వాతరోగియు రాహుకేతువు లుండిన మిక్కిలిదరిద్రుడును అగును.

కేశఖండనము.

అశ్వీపుష్యపునర్వసూమృగశిరస్స్వాతిరేవత్యావిష్ణుత్రయం-చంద్రజ్ఞామరపూజ్య శుక్రసహితాః పూర్ణాజయాఖ్యాశ్శుభాః । పూర్వాహ్ణేశుభలగ్నహోరాదివసే యస్మిన్మాసే శిశోః కేశచ్ఛేదనమిష్టదమునిపత్రైరుక్తంవరాహాదిభిః ॥

తా ॥ అశ్విని- పుష్యమి- పునర్వసు- మృగశిర-స్వాతి-రేవతి- శ్రవణము, ధనిష్ఠ-శతభిషము- ఈనక్షత్రములయందును- సోమ-బుధ-గురు -శుక్రవారములయందును. ౩-౫-౭_౧౦-౧౩ తిథులయందును, పూర్వాహ్ణమందును- శుభగ్రహాధిపత్యముగల లగ్నమునందును శుభహోరలయందును- సరినెలలయందును- పుట్టువెంట్రుకలు తీయవలయు.

కర్ణవేధనము.

శ్లో ॥ జాతాద్ద్వాదశషోడశేహ్నిసిధనే శుద్ధేష్టమేసప్తమే షష్ఠేమాసిశుభేచవారభవనే కర్ణౌసువేధ్యౌశిశోః । రిక్తాపర్వనిశాదినాని రహితే సంపూర్ణతిథ్యుక్షయోః పౌషాదిత్య కరద్వయోత్తర హరశ్రోణద్వయార్క్యేందుషు ॥

తా ॥ శిశువుపుట్టినది మొదలు ౧౨వ ౧౬వ దివసమందైనను-వగటియందును- లగ్నమునకు ౮ వయింటనే గ్రహములులేక యుండగా తెవు

లుకుట్టవలయు. ఈచెప్పబడిన కాలమునతిక్రమించినయెడల-౬-౭-౮ ఈ నెలలయందును, సోమ- బుధ- గురు- శుక్రవారములయందును, వృషభ- మిథున- కర్కాటక- కన్యా- ధనుర్మీనలగ్నములయందును, ౪-౯-౧౪-౧౫- ౩౦- కృష్ణాష్టమి. కృష్ణచతుర్దశి-సంక్రమణములు- రాత్రికాలముశుక్లపాడ్యమి ఈతిథులనువిడిచి తక్కిన పూర్ణతిథులయందును, మృగశిర- ఆర్ద్ర- పునర్వసు- పుష్యమి- హస్త- చిత్త-ఉత్తర- ఉత్తరాషాఢ- శ్రవణము- ధనిష్ఠ- ఉత్తరాభాద్ర- రేవతి ఈనక్షత్రములయందును శిశువుకు పండ్లురాకమునుపుచు, బాలుని తల్లితొడమీదనునిచికొని దారమును రెండుపేటలుగ సూదియందుగ్రుచ్చి దానితో బాలురకు చెవులుకుట్టవలయు.

చౌలము.

శ్లో॥ పధ్యేషూత్తర వాయుమిత్ర వరుణబ్రహ్మాభిధే పూత్తమే చిత్రాంత్యేందు పునర్వసూష్ణ్వయకరశ్రోత్రద్వయా ద్వేదివా। బాలస్యత్రిశమేధపంచమసమే మాసాదిరిక్తాష్టమీ, పర్వాణ్యాసు శుభాంశవారభవనే చౌలంవిశుద్ధేష్టమే॥

తా॥ పుత్రుడుజనించినది మొదలు మూడవ, లేక, ఐదవ సంవత్సరమందును- ౧-౪-౮-౯-౧౪-౧౫-౩౦ ఈతిథులనుసంక్రమణమును విడిచి తక్కిన తిథులయందును. సోమ, బుధ, గురు, శుక్రవారములయందును-వృషభ-మిథున-కర్కాటక- కన్యాధనుర్మీన లగ్నములయందును- శుభగ్రహనవాంశలయందును- అశ్విని- మృగశిర- పునర్వసు- పుష్యమి- హస్త- చిత్త-శ్రవణము- ధనిష్ఠ- ఈనక్షత్రములయందును. వీనియందువల్ల పడనియెడల మధ్యమములగు రోహిణి, ఉత్తర, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర ఈనక్షత్రములయందైనను, అష్టమశుద్ధిగలలగ్నమునందు బాలునికి క్షౌరము జేయించిశిఖనునచవలయు.

శ్లో॥ సూనోర్మాతరిగర్భిణ్యాం చూడాకర్మనకారయేత్। యది కుర్యాద్విపత్తిస్స్యాద్దంపత్యోశ్చశిశోశ్చవా॥

తా॥ తల్లిగర్భవతియైయుండగా బాలునికి చూడాకర్మ చేయదగదు. చేసినయెడల దంపతులకైనను, శిశువునకైనను ఆపదకలుగును.

* శ్లో ॥ అగ్రతోథప్రవిన్యస్య శిల్పి భాండానిసర్వశః । శస్త్రాణి చైవవస్త్రాణి తతఃపశ్యే త్తులక్షణం ॥ ప్రథమంయత్స్పృశే ద్బాలస్తతో బాధంస్వయంతథా । జీవికాతస్యబాలస్య తేనైవతుభవిష్యతి ॥

తా ॥ అన్నప్రాశనముచేయించినపిమ్మట- శిల్పివస్తువులను- పాత్రసామానులను- ఆయుధములను- వస్త్రములను బాలునిముందరనునిచి- వానిలోదేనిని బాలుడుబాగుగస్పృశించునో దానిమూలముగా బాలునికి జీవనవృత్తియనియూహించవలయు.

క్షౌరకర్మ.

శ్లో ॥ శ్రవణత్రితయేహస్తత్రితయేరేవతీద్వయే । జ్యేష్ఠాయాం మృగశీర్షేచపునర్వసుద్వయేతథా ॥ క్షురకర్మబుధైఃప్రోక్తంత్యక్త్వాభౌమశనీరవిం । అనురాధామఘాంచైవ కృత్తికాంరోహిణీంమఘామ్ ॥

తా ॥ మంగళవారము, శనివారము, ఆదివారము, అనూరాధ, ఉత్తరఫల్గుని, కృత్తిక,రోహిణి,మఘ, వీనినివర్జించి, సోమ,బుధ,గురు, శుక్రవారములయందును, శ్రవణ, ధనిష్ఠ,శతభిష,హస్త,చిత్త, స్వాతి,రేవతి, అశ్విని, జ్యేష్ఠ, మృగశిర, పునర్వసు,పుష్యమి, ఈవారనక్షత్రములయందును, క్షురకర్మప్రశస్తము.

శ్లో ॥ మాతుశ్చతుర్థీ భగినీచతుర్దశీభ్రాతుశ్చషష్ఠీ పితురేవపర్వసు । ఆదౌనవమ్యాంధనధాన్యనాశం కుటుంబహానిః క్షౌరాష్టమీషు ॥ దశమీపుత్రనాశాయస్వనాశాయ త్రయోదశీ॥ ఏవం[illegible]యమతిమాన్ క్షురకర్మచ కారయేత్ ॥

తా ॥ చవితియందు క్షౌరముచేయించికొనిన మాతృహత్యాఫలమును,చతుర్దశియందు భగినీహత్యాఫలంబును,షష్ఠియందుభ్రాతృహత్యాఫలంబును, పర్వములయందు పితృహత్యా ఫలంబును పొందును, పాడ్యమియందు, ధనహానియు, నవమియందు ధాన్యహానియును అష్టమియందు కుటుంబహానియు దశమియందు పుత్రనాశము, త్రయోదశియందు స్వనాశంబునుగలుగును.

శ్లో॥భానుర్మాసంశనిస్సప్తభౌమోష్టౌనాశయేత్సుఖం।వర్ధయేద్బృధనఃపంచమాసాన్సప్తనిశాపతిః॥శుక్రస్త్వేకాదశక్షేమంక్షౌరేవాచాంపతిర్దశ॥

* దీనిని అన్నప్రాశన విధియందు జదువుకొన వలయు.

తా॥ క్షురకర్మ ఆదివారమున జేయించికొన్న నొక మాసములోను, శనివారమున ఏడుమాసములలోను, మంగళవారమున ఎనిమిది మాసములలోను, సౌఖ్యమును నశింపంజేయు, బుధవారమున జేయించికొనిన ఐదుమాసములలోను, సోమవారమున జేయించికొనిన ఏడుమాసములలోను శుక్రవారమున జేయించికొనిన పదునొకండుమాసములలోను, గురువారమున పదిమాసములలోను క్షేమమునుగలుగ జేయును.

శ్లో॥ పంచకృత్వో మఘాయాంచ షట్కృత్వః కృత్తికాస్వపి। త్రివారం చానురాధాయాం రోహిణ్యా మష్టవారకమ్ ॥ ఉత్తరాఫల్గునీ సంజ్ఞే చతుఃకృత్వస్సమాచరేత్ । స వేధసా సమానోపి యావదబ్దం నజీవతి ॥

తా॥ మఘయందైదుమారులు, కృత్తికయందారుమారులు, అనూరాధయందు మూడుమారులు, రోహిణియందెనిమిదిమారులు, ఉత్తరఫల్గునినక్షత్రమున్నందు నాలుగుమారులు, క్షౌరముచేసికొనువాడు బ్రహ్మతో సమానుడైనను ఒకసంవత్సరముజీవింపడు.

అక్షరాభ్యాసము.

శ్లో॥ బాలానాం శుభవాసరేహ్నినిధనేశుద్ధేక్షరస్వీకృతిః కార్యా పంచమవత్సరే ప్రతిపదం రిక్తాష్టమీషష్ఠ్యమాః । హిత్వాపుష్ణిచ రేస్థిరేచర గృహేవ్యక్తే గురౌ భార్గవే మిత్రాంత్యాద్యరవిశ్రయాదితి గురుశ్రోత్రినాసు సౌమ్యాయనే ॥

తా॥ బాలునకు ౫వ సంవత్సరమున, శుభవారములయందును, పగటియందును, అష్టమశుద్ధిగల లగ్నమందును. పాడ్యమి, రిక్తతిథులు, అష్టమి - అమావాస్య ఈతిథులనువిడిచి తక్కిన తిథులయందును- సూర్యుడు, మేష, కర్కాటక, తులా, మకర రాసులయందుగాని, వృషభ, సింహ, వృశ్చిక, కుంభ రాసులయందుగాని యుండునపుడును, చరలగ్నముల యందును, గురుశుక్రుల స్తమయమును పొందకయుండునపుడును, అనూరాధ, హస్త, రేవతి, అశ్విని, చిత్త, స్వాతి, పునర్వసు, పుష్యమి, శ్రవణము, ఈనక్షత్రములయందును, ఉత్తరాయణమందును అక్షరాభ్యాసము సేయదగినది.

శ్లో॥ పూజయిత్వా హరింలక్ష్మీం దేవీంచైవ సరస్వతీం స్వవిద్యా సూత్రకారాంశ్చ స్వాంవిద్యాంచ విశేషతః । ఏతేషామేవ దేవానాం నా

మన్వాంతుజుహుయాద్ఘృతం । దక్షిణాభిర్ద్విజేంద్రాణాం కర్తవ్యంచాత్ర పూజనం ॥ ప్రాఙ్ముఖో గురురాసీనో వారుణాభిముఖంశిశుం । అధ్యాపయేత్తుప్రథమం ద్విజాశీర్భిస్సుపూజితః॥

తా ॥ శ్రీమహావిష్ణువును, లక్ష్మీసరస్వతులను, స్వవిద్యాసూత్రకారులను పూజించి, యాదేవతలనామముల నుచ్చరించి హోమముచేసి, గురువును తూర్పుముఖముగను, బాలుని పశ్చిమముఖముగను కూర్చుండబెట్టి అక్షరాభ్యాసముచేయింపవలయు పిదప బ్రాహ్మణాశీర్వచనములు జరిగించి యథాశక్తిదక్షిణలతో విప్రుల బూజించవలయు.

విద్యారంభము.

శ్లో ॥ విద్యారంభవిధిర్ద్వివైవశుభదోనధ్యాయరిక్తావినా,దస్రార్కత్రయసోమపంచకహరి శ్రవ్యాదపూర్వత్రయే । శాక్షేశార్యకవిజ్ఞసోమజనకృద్వారేషులగ్నేచరే, నోవిద్యాబుధసోమయోః పరమితంశస్త్రంకుజేర్కేభ్యసేత్ ॥

తా ॥ అనధ్యాయ తిథులను రిక్తతిథులను విడిచి పగటియందును, అశ్విని, హస్త, చిత్త, స్వాతి, మృగశిర, ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, శ్రవణము, మూల, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, ఈనక్షత్రములయందును, గురు, శుక్ర, బుధ, సోమ, భానువారములయందును. చరలగ్నములయందును, విద్యాభ్యాసముచేయవలయు. అంగారక- భానువారములయందు శస్త్రవిద్యాభ్యాసము చేయవలయు.

ఉపనయనము.

శ్లో ॥ బ్రహ్మక్షత్రవిశామథోపనయనం వక్ష్యేవసంతేక్రమాద్గ్రీష్మర్త్తౌశరదేహ వర్ణనియతే తత్రాపిసా ధారణాః । మాసామాఘముఖాస్తుపంచజననాద్వాగర్భతోష్టమేనిత్యే విప్రశిశోఃక్రమాన్నృపశిశో రేకాదశేద్వాదశే ॥

తా ॥ బ్రాహ్మణులకు, గర్భసంవత్సరము మొదలుకొనిగాని, జననసంవత్సరము మొదలుకొనిగాని, ౮ వ సంవత్సరమునందు, వసంతఋతువునందును, క్షత్రియులకు - ౧౧ వ - సంవత్సరమునందు గ్రీష్మర్తువునందును, వైశ్యులకు ౧౨ వ సంవత్సరమునందు శరదృతువునందును ఉపనయనముచేయదగినది, మరియు, మాఘ - ఫాల్గున - చైత్ర, వైశాఖ,

జ్యేష్ఠమాసములు శ్రేష్ఠములగుటవలన నీమాసములయందును ఉపనయనము, చేయవచ్చును, (గురువు, బాలుని నక్షత్రరాశికి, ౨ - ౧౧ - ౭ - ౯ - ౫ ఈస్థానముల యందుండినపుడు ఉపనయనముజరుగును.)

శ్లో ॥ ద్వితీయాచతృతీయాచ పంచమీసప్తమీతథా । త్రయోదశీచ దశమీ ప్రశస్తాస్తిథయోవ్రతే ॥

తా ॥ ఉపనయనమునకు, ౨ - ౩ - ౫ - ౭ - ౧౩ - ౧౦ ఈతిథులు ప్రశస్తములైనవి.

శ్లో ॥ శుక్రార్కేందుజ వాసరేర్క-శశినో ర్వారాచ మధ్యాతయో ర్మిత్రాంత్యాదిమృగస్థిరా దితిగురు శ్రోణత్రయార్క-త్రిమే। స్వాంశాదస్త శుభాంశగేహిమకరే శ్రోణాదితి స్వాంశగే లగ్నేచంద్రవివర్జితే శుభదినే పూర్వేష్ణిశుద్ధేష్టమే ॥

తా ॥ బుధ, గురు, శుక్రవారముల యందును, అనూరాధ, రేవతి, అశ్విని, మృగశిర, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, పునర్వసు, పుష్యమి, శ్రవణము, ధనిష్ఠ. శతభిషము, హస్త, చిత్త, స్వాతి, రోహిణి, ఈనక్షత్రములయందును, చంద్రుడు స్వకీయాంశమందుండగా, స్వాంశమగు కర్కాటకమునుండి బుధ గురు శుక్రులయంశమును బొందియుండునపుడును, చంద్రుడులేనిలగ్న మందును- పూర్వాహ్ణ మందును, ఉపనయన లగ్నమున కెనిమిదవయింట నేగ్రహములేనప్పుడును ఉపనయనము చేయదగినది.

శ్లో ॥ వర్ణేశార్క-క వీజ్యవేదపబలం చాబ్దేందుతారాబలం తత్రాచార్యకుమారయోర్గురుబలం తేభ్యోహిముఖ్యంవ్రతే। తేషాంవార్ధకబాల్యమాఢ్యరహితేమూలత్రికోణాలయే స్వోచ్చస్వాలయ మిత్రరాశిసహితేష్వేతేషుకార్యంవ్రతం ॥

తా ॥ బ్రాహ్మణులకు బృహస్పతిబలమును, క్షత్రియులకు సూర్యబలమును, వైశ్యులకు చంద్రబలమును, అందరికిని సూర్య,గురు, శుక్రబలమును తమవేదాధి పతులబలమును, ఉపనయనము జరిగెడి సంవత్సరాధి పతి గ్రహబలమును, చంద్రతారాబలమును, ఈచెప్పినబలములకంటె ఆచార్య వటువులకు బృహస్పతిబలమును ఉండవలయు, మఱియునీచెప్పబడినగ్రహములకు,మాఢ్య, బాల్య, వృద్ధత్వములు లేకుండునప్పుడును, ఈగ్రహములే

తమతమమూల త్రికోణములయందును, ఉచ్చస్థానములయందును, స్వక్షే త్రమిత్రక్షేత్రములయందుండునప్పుడును, ఉపనయనముచేయఁదగినది,

శ్లో॥ ఋగ్వేదప్రభు తీక్ష్ణరాఃగురుభృగుక్ష్మాపుత్రసౌమ్యాప్రవేశేస్వీయం వేదపలగ్నవాసరబలం త్వేత త్రియందుర్లభం । లగ్నేందుఃశుక్రరోగిణంచకురుతే స్వోచ్ఛస్థితో హ్యర్భకం లగ్నాద్ద్వాదశగంరవిం యదికుజః పశ్యేద్గురో ర్నేత్రహా ॥

తా॥ ఋగ్వేదమునకు గురువును, యజుర్వేదమునకు శుక్రుడును, సామవేదమునకు అంగారకుడును, అధర్వణవేదమునకు బుధుడును, అధిపతులు- ఉపనయనవిషయమై, స్వకీయవేదాధిపతిబలమును, వటువుయొక్క జన్మలగ్నాధిపతిబలమును, జన్మవాసరాధిపతి బలమును ముఖ్యముగానుండవలయు, ఈచెప్పబడిన మూడుబలములు నేకకాలమునందు గలుగుటదుర్లభము, మఱియు, చంద్రుడుపనయన లగ్నమందున్నను, స్వకీయమైన ఉచ్చరాశియందున్నను, వటువును క్షయరోగినిగా జేయును,ఉపనయనలగ్నమునకు ౧౨ ఇంటసూర్యుడుండియతనికి అంగారకవీక్షణముకలిగినను ఆచార్యునికి నేత్రనాశముగలుగును.

శ్లో॥ నీచస్థేషుపరాజితేష్వరిగృహేస్థేష్వస్తగేషుప్రవ తే వర్ణాధీశకవీజ్యవేదపతిషు స్యాదంత్య తుల్యోవటుః । అన్యైరప్యఖిలైకవింశతిమహాదోషైర్వియుక్తేఖిలే కేంద్రేపాపవివర్జితేయదిశుభేలగ్నేచ కార్యంవ్రతం ॥

తా॥ వర్ణాధిపతులును- గురుశుక్రులును- వేదాధిపతులును- నీచరాసులయందుండగాను శత్రుగ్రహయుతులైయుండగాను- శత్రుక్షేత్రములయందుండగాను- అస్తమించియుండునప్పుడును- ఉపనయనముచేసిన- వటువు చండాలునితో సమానుడని చెప్పవలయు- మఱియు- ౨౧ మహాదోషములవర్జించి- లగ్న- చతుర్థ- సప్తమ దశమ- కేంద్రములయందు పాపగ్రహములు లేకయుండగాను- శుభగ్రహములు కేంద్రములయందుండగాను- శుభలగ్నమునం దుపనయనము చేయవలయు.

శ్లో॥ లగ్నాత్కేంద్రగతే రవౌ స్ఫుజిత ఇత్యాచార్యశిష్యావ్రతే భౌమేకూజిత నామకస్తు జననీం హంత్యేవ మందేకులం । దోషోయంరుధిరాభిధస్తమసిచే దుగ్రాభిధో బాలకంరంధ్రాఖ్యః పితరంధ్వజే నగదశక్షిత్యబ్ధికేంద్రాభిధాః ॥

తా ॥ లగ్న- చతుర్థ- సప్తమ- దశమ స్థానములయందు సూర్యుడుండిన స్ఫుటిగమను దోషము- దీనివలన ఉపనీతునికి నాని తండ్రికిని మారకముగలుగును. అంగారకుడుండిన కూజిగమను దోషము-దీనివలనవటువునకల్లికిమారకముగలుగును- శనియుండిన రుధిరమను దోషము- దీనివలన గోత్రజులకుమారకము- రాహువుండినను గ్రహమను దోషము- దీనివలన వటువునకు మారకము. కేతువుండిన రంధ్రమను దోషము- దీనివలన వటువు తండ్రికి మారకముగలుగును.

శ్లో ॥ జీవఃకర్కటచాపమీన గృహగస్తద్భాగసంస్థోపివా । జన్మద్వాదశరంధ్రగో గురువటోర్విద్యాఢ్యదస్స్యాద్ధ్రువం । స్త్రీగోయుక్తులామృగాఖ్యగృహగ స్తద్భాగసంస్థోపివా । విద్యాచారసుఖాయురర్థరహితం కుర్యాద్గురుస్తంశిశుం ॥

తా ॥ కర్కాటక ధనుర్మీన రాసులయందైనను, ఈ రాసుల యంశములయందైనను, ఉపనీతుని జన్మరాశి యందైనను, అష్టమద్వాదశముల యందైనను, బృహస్పతియుండగా నుపనయనవటువు సంపూర్ణవిద్యావంతుడగును- వృషభ మిథునకన్యాతులా మకర రాసులయందైనను, ఈయంశములయందైనను, గురువుండగా నుపనీతుడగువాడు, విద్యాచారసుఖాయుర్ధనములలో నొకటియైనను లేకనిర్భాగ్యుడగును.

శ్లో ॥ కుర్యాత్పాతకినంవటుంశశధరస్స్వార్క్యాంశగస్స్వాంశగో, నిస్స్వంభూమిసుతాంశసూర్యో ధభృతం జ్ఞాంశంతువిద్యాయుతం । జీవాంశంక్రతుకారిణంభృగుసుతస్యాంశం వివాహోన్వితం మందాంశంగతఆశుచోపనయనే చండాలసేవాకరం ॥

తా ॥ చంద్రుడుసింహరాశియందుండగా నుపనయనమైనవాడు పాపవంతుడును, కర్కాటకరాశియందుండిన దరిద్రుండును, మేషవృశ్చికరాసులయందుండిన ఆయుధధరుండును, కన్యామిథునరాసుల యందుండినపండితుండును, ధనుమీన రాసులయందుండిన సోమయాజియు, తులావృషభరాసులయందుండిన శీఘ్రముగ భార్యావంతుండును మకరకుంభరాసులయందుండిన చండాలసేవకుండును అగును.

శ్లో ॥ పూర్వేద్యుశ్చపరేహనిప్రతదినా త్తస్మాచ్చతుర్థే దినే, నధ్యాయశ్చరజస్వలాస్వజననీగర్భాన్వితావాశిశోః । పిత్రోశ్చకుటుంబవత్సరోయదిగు

ర్లో స్సంధ్యాభిజిత్సర్వ్మనా, బాలో పంచమది కర్ణవేధరహితో నైతేషు కార్యంవ్రతం ॥

తా॥ ఉపనయనముహూర్తదినమునకు బూర్వదివసమును, పరదివసమును, నాలవదినమును వీనిలోనొకదినము అనధ్యాయ దివసమైయుండునప్పుడును, బాలుని తల్లి నాందీ కర్మము చేయకముందు రజస్వలయైనను ౬ మాసముల గర్భిణియైనప్పుడును, కుమారుని తలిదండ్రులు పితామహీ పితామహులు చనిపోయిన సంవత్సరమందును, సూర్యుడస్త రాశియందును, ఈ రాశికి ౮ వ రాశియందున, బాలునికి చెవులుకుట్టక యుండునప్పుడును నుపనయనము జేయగూడదు.

శ్లో॥ జన్మర్క్షంశుభదం నిషేకమథయో శ్చౌలాన్నభుక్త్యోఃకృషౌ । మౌంజీబంధనపట్టబంధనమహీ ప్రాప్త్యక్షరారంభిషు । పథ్యోన్యేష్వశుభప్రదంచసువనే సీమంతసంగ్రామయోః । గర్భాధానపిత్ర్యక్రియాక్షురభిషగ్యాత్రావివాహేష్వపి ॥

తా॥ నిషేకము, యాగము, చౌలకర్మము, అన్నప్రాశనము, వ్యవసాయము, ఉపనయనము, పట్టాభిషేకము, భూసంపాదనము, అక్షరాభ్యాసము, ఈకార్యములను జన్మనక్షత్రమున జేయవచ్చును - వీనికంటె నితరములగు - పుంసవనము యుద్ధము సీమంతము గర్భాధానము క్షౌరకర్మ ఔషధసేవ ప్రయాణము వివాహము ఇవిచేయకూడదు - స్త్రీలకు మాత్రము జన్మనక్షత్రమున వివాహము చేయవచ్చునని కొన్నిగ్రంథముల యందు జెప్పబడియున్నది.

శ్లో॥ దోషాణాంనియుతంనిహంతిబలవాన్ లగ్నస్థితశ్చేందుజశ్శుక్రస్తద్ద్విగుణంగురుర్దశగుణం లగ్నంచపంచేష్టికం । లగ్నస్యోపచయేస్థితోగృహపతిఃక్రూరోబలీచేద్యది తేలగ్నే ఏకాదశగోరవిశ్చసకలాన్దోషాన్నిహంత్యేవతాన్ ॥

తా॥ బుధుడుస్థానాదిషడ్బలములతోడంగూడి యుపనయనలగ్నమందుండిన లక్షదోషములబోగొట్టును- శుక్రుడులగ్నమందుండిన రెండు

లక్షలదోషములహరించును. బృహస్పతియుండిన,లగ్నముపంచేష్టికబలము గలదైనను (అనగా కాలాధిప- లగ్నాధిప, గురు,సూర్య చంద్రుల బలముగ లది- కాలాధిపులనగా—పూర్వరాత్రియందు చంద్రుడునుఅర్ధరాత్రియం దు శుక్రుడును అపరరాత్రియందు కుజుడును ప్రాతఃకాలమున బుధుడును మధ్యాహ్నమున సూర్యుడును సాయంకాలమున శనియు ఎల్లప్పుడుగురు వును బలవంతులు.) ౧౦ లక్షలదోషములనుపోగొట్టును- లగ్నాధిపతి-౩-౬-౧౧ స్థానములయందుండిన ౨ లక్షలదోషములహరించును. సూర్యాం గారకశనైశ్చరులతో బలయుక్తమై యేగ్రహమైన లగ్న తృతీయ షష్ఠై కాదశ స్థానములయందుండిన ౩లక్షలదోషములను హరించును- సూర్యుం డు లగ్నమున్నకే కాదశంబుననుండిన సర్వదోషములహరించును.

ఉద్వాహవిధి.

శ్లో॥గురుణానుమతస్స్నాత్వా సమావృత్తోయథావిధి । ఉద్వహే తద్విజోభార్యాం సవర్ణాంలక్షణాన్వితాం ॥

తా ॥ బ్రహ్మచారియగు పురుషుడు గురువుచే ననుజ్ఞాతుండై, స్నాతకవ్రతము ను సమావర్తనకర్మను యథావిధిగ సలిపి, సవర్ణురాలును సులక్షణవతియు నగు కన్యకను వివాహమాడవలయు.

కన్యాలక్షణము.

శ్లో ॥ వయోధికాంనోపగచ్ఛే ద్దీర్ఘాంకన్యాంస్వదేహతః । స్వవర్ణా ద్ద్విత్రిపంచాది న్యూనాంకన్యాంసముద్వహేత్ ॥

తా ॥ తనకంటె నెక్కువ వయస్సు పొడవు లేక, ౨-౩-౫-౧౨ సంవత్సరము లు తక్కువగల కన్యకను వివాహముచేసి కొనవలయు.

వరలక్షణము.

శ్లో ॥ కులంచశీలంచవపుర్వయశ్చ విద్యాంచవిత్తంచసనాథతాంచ। ఏతాన్గుణాన్సప్తపరీక్ష్యకన్యా దేయాబుధైశ్శేషమచింతనీయం ॥

తా ॥ వరునియొక్క కులము, స్వభావము, సదాచారసంపత్తి, శరీరసౌందర్య ము, వయస్సు, వేదశాస్త్రవిద్యలు, భాగ్యము,స్వజనముగలిగియుండుట వీనినెక్క గఱిగించి వరునకు కన్య నియ్యవలయు.

పురుష సాముద్రికము.

శ్లో॥ అథపుంసాంప్రవక్ష్యామి లక్షణానిద్విజోత్తమ। యైర్జ్ఞాయతేసదాలోకే ధనధాన్యాయుషాంస్థితిః॥

తా॥ లోకమునందు పురుషులయొక్క ధన ధాన్య యుష్య స్థితులను దెలుపునట్టి పాదాద్యవయవరేఖా లక్షణములు సెప్పబడుచున్నవి.

అరి కాలు.

శ్లో॥ ధ్వజాబ్జవల్లరీకుంభ మీనవజ్రాంకుశాంకితం। అస్వేదంమృదులంస్నిగ్ధం పుంసాంపాదతలంశుభం॥

తా॥ అరికాలు ధ్వజము, పద్మము, పూగుత్తి, కడవ, మత్స్యము, వజ్రము, అంకుశము మొదలగు వానిలోదేనిచేగానిచిహ్నితంబై చెమటలేక మెత్తననునుపుకలిగియుండిన శుభప్రదము.

పాదములు.

శ్లో॥ పద్మాకారౌశుభౌదీర్ఘౌ వసిరాలౌసుకోమలౌ। పాదౌరాజ్యప్రదౌపుంసాంకూర్మాభౌచసమాంగుళీ॥ పరదారరతాఃపాదై రూక్షైర్నిస్వాశ్చమానవాః। స్నిగ్ధాస్తుసూక్ష్మపర్వాణో దీర్ఘాశ్చాంగుళయశ్శుభాః॥ రక్తావృత్తామృదూత్తుంగా స్నిగ్ధాఃపాదనఖాశ్శుభాః॥ సర్పాకారౌవిరూక్షౌచ శుష్కౌపాదౌసిరాలకౌ।సంశుష్కపాండురనఖా నిస్వస్స్యాద్విరళాంగుళీ॥ సూర్గాయఘుటకౌపాదౌ రుక్షావసదృశౌతథా। విచ్ఛిన్నాగౌవంశహరౌ బ్రహ్మఘ్నౌపంకసన్నిభౌ॥

తా॥ పద్మాకారములును, నిడుపలును, నరములు దెలియనివియు, కోమలములునై, కూర్మాకారములును సమములగువ్రేళ్లుగలవియు నగు పాదములు రాజ్యప్రదములు. పాదములు కఠినముగనుండిన ధనహీనులును పరదారరతులును అగుదురు. ఎడములేనివియు, చిన్నగణుపులుగలవియు దీర్ఘములునగువ్రేళ్లు ప్రశస్తములు, ఎఱుపు, వట్రువ, మెత్తన, నునుపుగల కాలిగోళ్లు శుభప్రదములు. సర్పాకారములునుమిక్కిలి కాఠిన్యముగలవియు, ఎండినవియు, నరములుదెలియునవియు, మిక్కిలియెండిన తెల్లనిగోళ్లుగలవియు నగు పాదములుగలవాడు దరిద్రుడగును. కఠినములును, ఎచ్చుతక్కువలునగు పాదములు త్రోవనడిపించును. వ్రేళ్లకొనలుచింపులుకలిగియుండిన వంశమునునశింపజేయును. పాదములుబురదవలె నల్లగనుండిన బ్రాహ్మణ హింసచేయువాడగును.

పిక్కలు.

శ్లో ॥ అగమ్యాగమనేప్రీతి ర్జంఘే విరళరోమకే। నిస్వస్వానమృదులాజంఘా రోమైకైకం చకూపకే ॥ మృదురోమాసమాజంఘా తథా కరికరప్రభా । అసిరాళావిదీర్ఘాచ వృత్తాచానతిమాంసలా ॥ స్నిగ్ధా రాజ్యప్రదాజంఘా దరిద్రాణాంకృశాభవేత్ ॥

తా ॥ పిక్కలు దట్టమైనరోమములు గలిగియుండిన అగమ్యాగమనమునందు ప్రీతియు దారిద్ర్యంబును గలుగును. పిక్కలు మృదువులై రోమకూపములయందొక్కొక్కమృదురోమము గలిగి సమములై యేనుగుతొండమువలెనుండినను, నరములు తెలియక కొంచెముపొడవై గుండ్రనై మిక్కిలిస్థూలములు గాక నునుపుగలిగియుండినను, రాజ్యప్రదములు, కృశించియుండిన దారిద్ర్యముగలుగును.

మోకాళ్లు - తొడలు.

శ్లో ॥ జానునీమృదులేనౄణాం భవతోరాజ్యసంపదే । తోరణ స్తంభసదృశౌ సమావూరూసుశోభనౌ ॥

తా ॥ మోకాళ్లమృదువులైయుండిన రాజ్యసంపదలుకలుగును. తొడలు తోరణస్తంభములవలె మొదటలావు క్రమముగా సన్నముగలిగి సమములైయుండిన శుభకరములు.

ముష్కములు.

శ్లో ॥ సమాదీర్ఘాచవృషణౌ సంపదాయుర్వివృద్ధిదౌ । ఏకాండే నజలాన్మృత్యుర్విషమాభ్యాంచలస్త్రీయః॥ సమాభ్యాం క్షితిపఃప్రోక్తః ప్రలంబేనసదాత్మవాన్ ॥

తా ॥ వృషణములు సమములై దీర్ఘములై యుండిన సంపదాయువ్యములు వృద్ధియగును. ఏకవృషణముగలవాడు నీటియందు మరణించును. ఎచ్చుతక్కువలుగనుండిన చలనుస్త్రీలుగలిగియుండును. సమములుగనుండిన రాజగును. వ్రేలుచుండిన శౌర్యవంతుడగును. రెండును ఊర్ధ్వముగనుండిన దీర్ఘాయువ్యముగలవాడగును.

లింగము.

శ్లో ॥ సూక్ష్మంలక్ష్మీప్రదంశేఫో దీర్ఘందౌర్భాగ్యదంనృణాం। సమపాహోపవిష్టస్యగుల్ఫంస్పృశతిమేహనం । యస్యేశ్వరంవిజానీయాత్స్వఖినంచైనమానినం ॥మేఢ్రేతివామనేచైవ సుతాయూరహితోభవేత్ । వక్రే స్యధాపుత్రవాన్స్యాద్దారిద్ర్యంవినతేత్వధ । నాతిస్థూలంనాతికృశం బహు

పుత్రఫలప్రదం । అపత్యరహితశ్చైవ స్థూలలింగో౽ధనోనరః । కఠిన్యేః కఠినైర్లింగైః పరదారరతస్సదా । రమతేచసదాదాస్యానిర్ధనోభవతిధ్రువం ॥ కృశేనసుగంధేనరక్తేనలభతేచోత్తమాంగనాం। రాజ్యంసుఖంచదివ్యంచకన్యకాయాఃపతిర్భవేత్ ॥ పాండురైర్మణిభిర్నిస్స్వామనైస్సుఖభాగినః ॥

తా॥ లింగము హ్రస్వముగనుండిన సంపదగలుగును. దీర్ఘముగనుండిన దారిద్ర్యముగలుగును. మిక్కిలిపొట్టిగనుండిన సంతానాభావ్యములుకొలదును. పొడముగనుసమముగనుని దిగా తుకుల్పైనిన యెడల లింగము చీలమండమున తాకిన ధనవంతుడును సౌఖ్యవంతుడును మానవంతుడును అగును. కుడిపార్శ్వమునకు వాలియుండిన పుత్రవంతుడును, ఎడమపార్శ్వమునకు వాలియుండినన నిర్ధనుడును అగును. వంగియుండిన దారిద్ర్యముగలుగును. మిక్కిలిస్థూలముగాక మిక్కిలికృశముగకయుండిన ననేకపుత్రులుకలుగుదురు. స్థూలలింగముగలవాడు సంతానరహితుడును నిర్ధనుడును అగును. లింగము కఠినముగను, బరుసుగనుండిన పరదారరతులును దాసీలతో రమించువారును నిర్ధనులునగుదురు. కృశించియెఱ్ఱగనుండినను త్తమ స్త్రీని రాజ్యమును సౌఖ్యమును పొందుదురు. లింగాగ్రమందలిమణి ఎఱ్ఱగనుండినధనవంతుడగును. తెల్లగనుండిన దరిద్రుడగును.

మూత్రము.

శ్లో॥ సశబ్దమూత్రేణసుఖీ నిశ్శబ్దేనదరిద్రతా । వక్రద్విత్రిచతుఃపంచతద్ధారాదిభిరేవచ ॥ దక్షిణావర్తచలితమూత్రాభిశ్చనృపాఃస్మృతాః॥

తా॥ మూత్రించునప్పుడు శబ్దముగలిగియుండిన సుఖియగును. శబ్దములేనియెడ దరిద్రుడగును. మూత్రధారవక్రముగ ౨-౩-౪-౫ ధారలుగ- కుడిపార్శ్వముగ వెడలిన రాజగును.

శుక్లము.

శ్లో॥ నృపాఃపుష్పామోదశుక్లామధుగంధిమహాధనః । పుత్రశ్శుక్లేమత్స్యగంధేతనుశుక్లైచకన్యకా ॥ మహాభోగీమాంసగంధేగదీస్యాన్మదగంధిని। దరిద్రఃక్షారగంధేనదీర్ఘాయుశ్శీఘ్రమైథునీ।అశీఘ్రమైథున్యల్పాయుః॥

తా॥ పురుషునికి శుక్లము పుష్పవాసనగలిగియుండిన రాజగును. తేనె-కల్లువీని వాసనగలిగియుండిన ధనవంతుడును పుత్రవంతుడును అగును. మత్స్యవాసనగలిగియల్పముగనుండిన స్త్రీసంతానముగలవాడగును. మాంసగంధముగలిగిన మహాభోగియగును. మదవాసనగలిగియుండిన రోగిఅగును. క్షారగంధముగలిగియుండిన దరిద్రుడగును. శుక్లస్ఖలనము శీఘ్రముగనగువాడు దీర్ఘాయువగును. ఆలస్యముగనగువాడు అల్పాయువగును.

పిఱుదులు.

శ్లో॥ స్థూలస్ఫిక్స్యాద్ధనాఢ్యకః । మాంసలస్ఫిక్సుఖీస్యాచ్చ సింహస్ఫిక్ నృపతిస్తదా ॥

తా॥ పిఱుదులు స్థూలముగనుండిన ధనాఢ్యుడగును. బలిసియుండిన సుఖియగును. సింగపుపిఱుదులవలెనుండిన రాజగును.

నడుము.

శ్లో॥ భవేత్సింహకటీరాజా నిస్స్వఃకపికటిర్నరః । విశాలాచకటిః పూజ్యా మాంసలా చ సమా ద్విజ ॥

తా॥ నడుము సింగము నడుమువలె నుండినరాజగును. కోతినడుమువలెనుండినదరిద్రుడగును. కటిపశ్చాద్భాగము విశాలమైబలిసియుండిన ప్రశస్తము.

కడుపు-మడతలు.

శ్లో॥ కుక్షిస్సమున్నతస్త్రీవత్ క్లీబస్స్యాత్పరిమండలః । బహ్వపత్యప్రదశ్చైవ వృష్టాన్నసుఖభోగదః ॥ వళిత్రయంతథాదీర్ఘం మాంసలం బహ్వపత్యకం ॥

తా॥ కడుపు మిక్కిలియెత్తుగనుండినన పుంసకుడగును. మండలాకారముగనుండిన విశేషసంతానము మంచిభోజనము, సుఖము, భోగముగలుగును. కడుపుమీది మూడుమడతలు బలిసి దీర్ఘములై యుండిన విశేషసంతానము గలుగును.

బొడ్డు.

శ్లో॥ సమున్నతాచగంభీరా విశాలామృదులాతథా । నాభిస్స్యాద్భాగ్యదానౄణాం పుత్రపౌత్రప్రవృద్ధిదా । వళీమధ్యగతానాభిర్మృదుసేవాంతనోతిహి । వామావర్తమసాధుస్స్యాన్మేధాం దక్షిణతస్తథా॥

తా॥ బొడ్డులోతైవిశాలమై మృదుత్వముకలిగియుండిన సౌభాగ్యము, పుత్రపౌత్రవృద్ధికలుగును. నాభిమడతలనడుమనుండిన సేవకావృత్తిచేయును. ఎడమసుడికలిగియుండిన పాపియగును. దక్షిణపు సుడిగలిగియుండిన బుద్ధిమంతుడగును.

డొక్క.

శ్లో॥ ధనినోవిపులైః పార్శ్వైర్నిస్స్వాశ్చత్రిస్తు నిమ్నకైః। పార్శ్వౌవిశాలౌగూఢాస్థీ బహుసౌఖ్యప్రదౌనృణాం । బహుస్త్రీవల్లభత్వంచ సౌభాగ్యందిశతస్తథా ॥

తా॥ ప్రక్కలు విశాలముగనుండిన ధనవంతుడగును. పల్లములుగ చరా

ఆరముగనుండిన దారిద్ర్యముగలుగును. ఎముకలు తెలియకుండిన సౌఖ్యము - అనేక స్త్రీలు-సంపద కలుగును.

ఱొమ్ము.

శ్లో॥ సమోన్నతంచహృదయం దీర్ఘంచమాంసలంపృథు । నృపాణామధనూనాంతు ఖరరోమసిరాళకం । వక్షోభిర్విషమైర్నిస్వాశ్శస్త్రేణనిధనంతథా ॥

తా॥ ఱొమ్ము సమముగ-ఉన్నతముగ-దీర్ఘముగ పుష్టికలదిగ. విశాలముగ నుండిన రాజులగుదురు. కఠినరోమములు నెరలు ఎముకలు తెలియుచుండిన అధములగుదురు. ఎచ్చుతగ్గులుగనుండిన దారిద్ర్యము శస్త్రముచేమరణముగలుగును.

మెడకొంకులు.

శ్లో॥ విపమైర్జత్రుభిర్నిస్వా అతిసూక్ష్మైశ్చమానవాః । ఉన్నతైర్భోగినోనిమ్నై ర్నిస్వాఃపీనైర్నరాధిపాః ॥

తా॥ మెడకొంకులు ఎచ్చుతక్కువలుగను, అతిసూక్ష్మములుగను, లోతుగను నుండిన దారిద్ర్యము, ఎత్తుగనుండిన భోగము, బలిసియుండిన రాజ్యముగలుగును.

కంఠము,

శ్లో॥ నిస్వశ్చిపిటకంఠస్స్యాత్ స్వరస్థూలగళస్సుఖీ । శూరస్స్యాన్మహిషగ్రీవ శ్శస్త్రాన్తోదీర్ఘకంఠకః । కంబుగ్రీవశ్చనృపతి ర్లంబకంఠోతిభక్షణః ॥

తా॥ కంఠముచప్పికనుండిన దారిద్ర్యము, స్థూలముగనుండిన సౌఖ్యము, మహిషకంఠమువలె నుండిన శౌర్యము, గలుగును. కంఠము పెలుపలికి దెలియకుండిన శస్త్రముచేమరణముగలుగును, శంఖమువలెనుండిన రాజగును, వ్రేలాడుచుండిన తిండిపోతుఅగును,

వీపు.

శ్లో॥ విశాలంచతథాపృష్ఠం దీర్ఘంగూఢాస్థిశస్యతే । అరోమమాభుగ్నపృష్ఠంశుభంచాశుభమేవచ ॥

తా॥ వీపువిశాలముగ, దీర్ఘముగనుండి, ఎముకతెలియక, రోమములు లేకయుండినశుభకరము, వంగియుండిననశుభకరము.

హస్తములు.

శ్లో॥ ఉన్నతౌమాంసలౌకరౌ విశాలౌనాతిరోమశౌ । బహుసౌ

భాగ్యవంతౌ ప్రశంసాం మసిరాళౌ ద్విజోత్తమ ॥ దీర్ఘావిశాలౌ హస్తాభా సుప్రశస్తాకరౌ మతౌ । సూక్ష్మపర్వాంగుళీరక్తనఖా తుంగనఖాశ్శుభా ॥ కపితుల్యకరానిస్స్వ వ్యాఘ్రతుల్యకరా మతాః । కర్తైఃకరతలైశ్చైవ లాక్షాభైరీశ్వరాస్తుతే ॥

తా ॥ హస్తములున్నతములై బలిసినవ్వగలిగి విశాలములై అతిరోమములులేక నరములు తెలియకయుండిన నైశ్వర్యముగలుగును, దీర్ఘములై పద్మాకారములైయుండిన ప్రశస్తములు. సూక్ష్మములగు గణువులుగల వ్రేళ్లును, ఎఱుపు మృదుత్వముగల గోళ్లును, గలిగియున్న హస్తములు శుభప్రదములు. కోతిచేతులవలెను, పులిచేతులవలెను నుండిన దారిద్ర్యముగలుగును. చేతులు అఱచేతులు లక్కవలె నెఱ్ఱగనుండిన ప్రభువులగుదురు.

బాహువులు.

శ్లో ॥ ఆజానులంబినౌ బాహూ వృత్తౌపీనౌ ధనేశ్వరః । నిస్స్వానాం రోమశౌ హ్రస్వౌ శ్రేష్ఠాకరికరప్రభౌ ॥

తా ॥ బాహువులు మోకాలిపర్యంతము దీర్ఘములై వట్రువగలిగి బలిసియుండిన ధనవంతుడగును. రోమములుగలిగియుండిన దారిద్ర్యము, ఏనుగుతొండమువలెనుండిన సౌభాగ్యముగలుగును.

భుజశిరస్సులు.

శ్లో॥ సమున్నతౌ తథైవాంసౌ విశాలౌ విరళౌ సమౌ। దీర్ఘమాయుస్తథైశ్వర్యం శంసతో రిజయం సదా ॥

తా ॥ భుజశిరస్సులు ఎత్తుగలిగి విశాలములై విరళములై సమములైయుండిన దీర్ఘాయువు-ధనము-శత్రుజయము గలుగును.

చేతివ్రేళ్లు.

శ్లో ॥ హస్తాంగుళయ ఏవాస్య శ్లిష్టాశ్చైవాయతాశ్శుభాః । మేధావినాంచ సూక్ష్మాస్స్యుర్భృత్యానాంచిపిటాస్స్మృతాః। స్థూలాంగుళీకానిస్స్వాస్స్యుర్నతాస్స్యుర్బహిరున్నతాః ॥

తా ॥ వ్రేళ్లుకలిసికొని నిడుపులైయుండిన శుభప్రదములు. సన్నగనుండిన ధారణాశక్తిగల బుద్ధిగలిగియుండును. చప్పిగనుండిన సేవకులగుదురు. మొద్దుగనుండిన దరిద్రులగుదురు. పైకిఎత్తుకొనియుండినలాంగియుందురు.

గోళ్లు.

శ్లో ॥ తుషతుల్యనఖాః క్లేశాః కుట్టనైస్స్ఫుటితైర్నరాః । నిస్స్వాశ్శుక్లనఖైస్తద్వద్ద్వివర్ణైః పరతార్భకాః ॥ తామ్రైరూర్ధ్వైః పాధనాఢ్యాశ్చ

అంగుష్ఠైస్సరళైస్తథా । దీర్ఘాంగుళిశ్చదీర్ఘాయు ర్నిర్ధనో విరళాంగుళిః ॥

తా ॥ గోళ్లు వరిపొట్టువలెనుండిన శ్లేష్మము కలుగును - చీలిపుప్పిగలిగి గుండ్రముగనుండిన దారిద్ర్యము - పగ్గిపెంకవలెనుండిన పరులను ఆశ్రయించును. గోళ్లు ఎఱ్ఱగను తెల్లనను. బొటనవ్రేలు సరళముగనుండినను - ధనము భూమి కలుగును - వ్రేళ్లు పొడవుగనుండిన దీర్ఘాయుష్యము - ఎడములు గలిగియుండిన దారిద్ర్యము కలుగును.

అఱచేయి.

శ్లో ॥ అకర్మకఠినం పాణితలంమధ్యేతదున్నతం । దాసినాంకృపణానాంతుభవేదత్యంతనిమ్నగం ॥ పితృవిత్తవిహీనాశ్చనిమ్నైఃకరతలైర్నరాః ॥

తా ॥ అఱచేయి పనిచేయక మెత్తనై పల్లములేకయుండిన ధనవంతులై దానము చేయువారగుదురు. లోతుగనుండిన పితృధనములేనివారగుదురు. మిక్కిలిలోతైయుండిన లోభియగును.

రేఖలు.

శ్లో ॥ పాణ్యోశ్చతస్రోరేఖాశ్చ యస్యతిష్ఠంత్యభంగురాః । రక్తాగభీరాస్స్వచ్ఛిద్రా స్తంభూపాలంవినిర్దిశేత్ ॥

తా ॥ అఱచేతియందు నాలుగురేఖలు దీర్ఘములుగా తెంపులు కత్తెరలు లేక ఎఱ్ఱగలోతుగనుండిన భూపాలుడగును. నాలుగురేఖలనగా — ౧ పురుషరేఖ- ౨ స్త్రీరేఖ- ౩ ఆయుష్యరేఖ. ౪ ధనరేఖ.

[పూర్వముఖముగ గూర్చుని అఱచేతిని చూచునప్పుడు, బొటనవ్రేలికిని చూపుడువ్రేలికిని నడుమజనించి అడ్డముగ ఉత్తరముగ వ్యాపించిన రేఖ పురుషరేఖయనబడును బొటనవ్రేలికి చూపుడువ్రేలికి నడుమజనించి పురుషరేఖతోగలిసి పడమరగ మణికట్టువరకువ్యాపించిన రేఖ స్త్రీయాత్మరేఖయనబడును, ఈరెండునుకలిసియుండిన దాంపత్యానుకూల్యముకలదు. కలియనియెడ అనుకూల్యముండదు. పురుషరేఖ అధికముగానుండిన పురుషసంతానము. స్త్రీరేఖఅధికముగానుండిన స్త్రీసంతానము గలుగును.

చిటికెనవ్రేలికి క్రిందుగా అఱచేతికొనను బుట్టి దక్షిణముగ సాగి నడిమివ్రేలికె చూపుడువ్రేలికె మధ్యవరకుసాగియుండినరేఖ ఆయుష్యరేఖ యనబడును ఇట్లుండిన నూరుసంవత్సరములు జీవించును. ఆరేఖసగముండిన అరువదిసంవత్సరములుబ్రతుకును. అందుకుతక్కువ అయినయెడల తక్కువఆయుష్యముగలుగును. ఈరేఖలకుఅడ్డగీతలున్నను, తెంపులుగలిగియున్నను అపమృత్యువు గండములు సంభవించును.

మణికట్టునందలికంకణరేఖయందుబుట్టి అఱచేతిమధ్యభాగమందు స్త్రీరేఖకుఉత్తరపుప్రక్కగా ఊర్ధ్వముగా వ్యాపించి పురుషరేఖ ఆయుష్యరేఖలకు నడుమగాబోయి

నడిమి[వ్రేలి ఉంగరపు[వ్రేలికిని నడుమ ప్రవేశించిన రేఖ ధనరేఖ అనబడును. ఇది సంపూర్ణముగానుండిన, పుట్టినది మొదలు అంతము వరకు ధనము గలిగియుండును. కత్తెరగీతలు కలిగిన ధనలాభము గలుగకుండును. ౩ - ౪ కత్తెరలు గలిగిన దారిద్ర్యము. ఆరేఖను మూడుగా భాగించిన ఏ భాగమునందు రేఖ కనుపడునో, ఆయుష్యమానమునందు ఆభాగమున ధనము లభించును. ధనరేఖ మధ్యమున తెంపులు గలిగియుండిన అప్పుడు ధనము నష్టము నొందును. ధనరేఖను ఇతర రేఖలు స్పర్శకలిగిన అనగా ధనరేఖకు ప్రక్కన తటాక-ధ్వజ- పత్యాది రేఖలుండిన హానిమూలముగా జీవించును.]

శ్లో ॥ మణిబంధేకంకణాఖ్యా శ్చ స్త్రో భోగలక్షణాః । రాజ్ఞాంతి స్రస్తునారీషు కామినాంద్వే శయంస్మృతం ॥

తా ॥ చేతి మణికట్టున ౪ రేఖలుండిన భోగవంతులగుదురు. ౩ ఉండిన రాజులగు . ౨ ఉండిన స్త్రీసౌఖ్యము గలవారగుదురు.

శ్లో ॥ అంగుష్ఠాగ్రం తు తర్జన్యా స్వేయం పర్వసంస్పృశేత్ । శిల్పే చ లేఖనే శస్త్రే విద్యాయాం వా బలాధికః ॥

తా ॥ బొటనవ్రేలికొన తర్జనీవ్రేలి రెండవ గణుపును తగిలిన యెడ. శిల్పవిద్యల యందును, లేఖనమునందును. శస్త్రవిద్యలయందును నిపుణు

శ్లో ॥ అనామికాతృతీయాచ్చ సముత్తుంగా కని ష్ఠ ... దీర్ఘ ష్ఠ యం ప్రకురుతే ధనాధిక్యం చ పౌరుషం ॥

తా ॥ చిటికెనవ్రేలికొన అనామికాంగుళి యొక్క మూడవ గణుపును అతిక్రమించియుండిన బంధువులలో గౌరవమును, ధనమును పౌరుషమును పొందును.

శ్లో ॥ పర్వాంతరాళే సూక్ష్మం చ పృథుపర్వయదా భవేత్ । సంయోజనే ఛిద్రదర్శీ నిర్ధనో భవితా నరః ॥

తా ॥ వ్రేలిగణుపులు లావుగను, గణుపుల మధ్య సన్నముగను, వ్రేళ్లు చేర్చిన సందులు గనబడినను నిర్ధనుడగును.

శ్లో ॥ అంగుష్ఠస్యతు పర్వాంతా గోధూమయవరేఖకాః ॥ సూచయంత్యపి మృష్టాన్నం ధనధాన్యాదిసంపదః ॥

తా ॥ బొటనవ్రేలి గణుపునకు పైన గోధుమగింజవలెను బియ్యమువలెను యవరేఖ యుండును. (తక్కిన వ్రేళ్లయందును ఉండును.) ఇది గలవానికి మృష్టాన్నభోజనము, ధనధాన్యసంపదలు కలుగును.

శ్లో ॥ శంఖం చక్రం చ కలశ మంగుళ్యగ్రేషు దృశ్యతే । ఏకచక్రస్సదా భోగీ ద్విచక్రో రాజపూజితః । ధనాఢ్యస్త్రిభిశ్చక్రై శ్చతుశ్చక్రో దరిద్రకః ।

విలాసీపంచచక్రేణ షట్చక్రేణచ కాముకః । సప్తచక్రేణశుభవాన్ సప్తచక్రే రోగవాన్ । భూపాలోనవచక్రేణ దశచక్రేణయోగవాన్ ॥

తా ॥ వ్రేళ్ళకొనలయందు శంఖచక్రకలరేఖలుండును. ఒకచక్రముగలవాడు సుఖవంతుడు. రెండుచక్రములుండిన రాజపూజితుడగును. మూడుండిన ధనవంతుడగును. నాలుగుండినదరిద్రుండగును. ఐదుండినస్త్రీలోలుడగును. ఆరుండిన కాముకుడగును. ఏడుండిన శుభముగలుగును. ఎనిమిదగలిగిన రోగవంతుడగును. తొమ్మిదిగలిగిన భూపాలుడును. పదిగలిగినయోగవంతుడును అగును. ఇట్లు కాలివేళ్లయందును దెలిసికొనవలయును.

శ్లో ॥ ఏకశంఖీసుఖీభోగీ ద్విశంఖేనదరిద్రవాన్ । చతుశ్శంఖేనగుణవాన్ త్రిశంఖేనాగుణోభవేత్ ॥ నిర్ధనీపంచశంఖేనషట్శంఖేనప్రతాపవాన్ । సప్తాదిదశశంఖాంతం రాజచిహ్నంప్రదృశ్యతే ॥

తా ॥ ఒకశంఖముగలవాడు సుఖియగును- రెండుశంఖముల్లుగలిగినదరిద్రుడు- నాలుగుశంఖములుండిన గుణవంతుడు- మూడుశంఖములుండిన దుర్గుణవంతుడు- ఐదుశంఖములుండిన నిర్ధనుడు, ఆరుశంఖములుండిన సమర్థుడు, ఏడుమొదలు పదివరకు గలిగినరాజగును.

శ్లో ॥ కనిష్ఠాంగుళిపర్వాంత శ్చతుష్కోణంభవేద్యది । సభూజీవనమాప్నోతి మండలేశ్వరసన్నిభః ॥

తా ॥ చిటికనవ్రేలి పర్వరేఖలనడుమ విమమ చతుష్కోణాకారముగ రేఖయుండిన భూజీవనమును పొందు రాజగును, మిగిలిననాలుగువ్రేళ్ల పర్వరేఖలనడుమ పొడవుగ నాలుగురేఖలుండిన అధికభోగముగలుగును, మూడురేఖలుండిన సమభోగము గలుగును. రెండుండిన అల్పభోగము, ఒకటిగలిగిన వైరాగ్యము గలుగును, రేఖలేలేని యెడల కష్టముగలుగును, ఈరేఖలకు కత్తెరలు మొదలగు వైకల్యము లుండిన, చెప్పిన యోగముఫలించదు, వైకల్యములులేకసంపూర్తిగనుండిన సంపూర్ణ ఫలముగలుగును.

శ్లో॥ క్రీడావిద్యాభోగపుణ్య ఫలమంత్యాదికీర్తితం । సూక్ష్మాభ్యాం చద్విరేఖాభ్యాం తద్భంగేభంగసంభవః ॥

తా ॥ చిటికెనవ్రేలిక్రింద సన్నని పొట్టిరేఖలు రెండుగలిగిన బాల్యమునందుసౌఖ్యము, ఉంగరపు వ్రేలిక్రిందనుండిన విద్యాలాభము, నడిమివ్రేలి క్రిందనుండిన భు

---

౧౪౩ వపుటలో, ౧౯-౨౦-౨౧-౨౯-౩౦ పంక్తులలోనుండు "పురుషరేఖ" అనుపదమునకుస్త్రీరేఖయనియు, "స్త్రీరేఖ" యనుపదమునకు పురుషరేఖ యనియు దిద్దిచదువుకొనవలయు.

చిహ్నము, చూపుడువ్రేలిక్రిందనుండిన కార్యసాఫల్యము గలుగును. వీనికియడ్డగీతలు గల్గినసఫలములు తప్పిపోవును.

శ్లో ॥ యుగమీనాంకితకరో భవేత్సౌఖ్యయుతోనరః । వజ్రాకారా శ్చసనినాం ఫత్స్యపుచ్ఛనిభాస్తథా ॥

తా ॥ హస్తమునందు రథముజోడుకత్తి, మత్స్యము, పీఠయాకారములగు రేఖలుండిన సంపదగలుగును, వజ్రాకారములును, మత్స్యపుచ్ఛము వంటివియునగు రేఖలుండిన ధనవంతులగుదురు.

శ్లో ॥ శంఖాతపత్రశిబిరా గజపద్మసమాన్నృపే । కుంభాంకుశప తాకాభా శ్శూలాభాశ్చకరేశ్వరే ॥

తా ॥ శంఖము - ఛత్రము - పల్లకి - [illegible] రేఖలుండిన రాజులగుదురు. కలశము- అంకుశము- ధ్వజము- శూ[illegible] ధనవంతు డగును. (శంఖమ్ము గజము, అంకుశము- శూలము- [illegible] సంపర్వసంస్థ [illegible] మొదట నుండును. ఛత్రరేఖ- ధనరేఖకును బొటనవ్రేలి[illegible] [illegible]ద్మము-ధన రేఖకు ఎడమభాగముననుండును. ధ్వజము- ఆయురేఖకుపైతట్టుననుండును. కలశము స్త్రీరేఖకును ధనరేఖకునునడుమనుండును.)

శ్లో ॥ దామాభాశ్చగవాఢ్యానాం స్వస్తికాభానృపోత్తమే । చక్రాసితోమరధనుః కుంతాభానృపతేఃకరే ॥

తా ॥ అరచేతియందు పలుపుత్రాడువలె రేఖయుండిన పశుసమృద్ధిగలుగును. స్వస్తికము- చక్రము- ఖడ్గము- చిల్లకోల- ధనుస్సు- ఈ రూపీనియాకారముగ రేఖలుండిన రాజులగుదురు. (స్వస్తికము- స్త్రీరేఖకు పురుషరేఖకు ధనరేఖకును నడుమ నుండును. ఖడ్గరేఖ, స్త్రీరేఖకు ధనరేఖకు నడుమనుండును. ధనూరేఖ-ఆయుష్య- ధన స్త్రీరేఖల నడుమనుండును. మిగిలినవిఅరచేతి మధ్యముననుండును- ఆయుష్యరేఖకు పైతట్టున కిరీట- విద్యా- సింహాసన-వల్లీ చిత్రరేఖలుండును. వీనివలన మంచిపాండిత్యముగలుగును.)

శ్లో ॥ ఉలూఖలాభాయజ్ఞాఢ్యే వేద్యాభాశ్చాగ్నిహోత్రిణి । వాపీదేవగృహాభాశ్చ త్రికోణాభాశ్చధార్మికే ॥

తా ॥ అరచేతియందు, ఉలూఖల (రోలు) రేఖయుండిన సోమయాజి యగును. వేదిక (అరుగు) రేఖయుండిన అహితాగ్నియగును. నడబావి, దేవాలయము, త్రికోణము వీనివలె రేఖలుండిన ధార్మికుడగును. (వాపీ-త్రికోణరేఖలు పురుష- స్త్రీ ధనరేఖలనడుమనుండును. దేవాలయరేఖ, ఆయుష్య-స్త్రీ-ధనరేఖలనడుమనుండును.)

శ్లో॥ అంగుష్ఠమూలగా రేఖాః పుత్రాస్స్యుస్తు దారికాః । స్యాశ్చబహురేఖాస్స్యుస్సంతతం క్లేశభాగినః ॥

తా॥ బొటనవ్రేలి మొదటనుండు రేఖలు పుత్రసంతానమును తెలుపను అవి సూక్ష్మములుగనుండిన స్త్రీసంతానమును తెలుపును. ❊ ఆయుష్యరేఖకు పైగా, చిటికెన వ్రేలిక్రిందుగానుండు రేఖలు భార్యలను సూచించును. దానిక్రిందనుండు రేఖలలో ఎడమవైపు రేఖలు పుత్రసంతానమును, కుడివైపు రేఖలు స్త్రీసంతానమును సూచించును. ❊ ఆరోగ్యరేఖ— పురుష రేఖ దగ్గరనుండి సాగిన రేఖ మీనుగా ఏమను భాగమునకు వ్యాపించియుండును. ఇది దృఢముగనుండిన ఆరోగ్యమును సూచించును. ఇది పురుషరేఖకు అంటియుండిన మంచిదిగాదు. ❊ విద్యారేఖ - ఇది ఉంగరపువ్రేలి క్రిందుగా సాగియుండును. దీనికి మూపుగలిగియుండిన విద్యరానేరదు. దృఢమై విశేషరేఖలతో గూడియుండిన అనేకవిద్యలయందు నిపుణతకలుగును. ❊ భ్రాతృరేఖ— చిటికెనవ్రేలిక్రిందుగా నరచేతియందు చిల్లరగానుండును. ఇది సూక్ష్మముగా-తెంపులుగలిగియుండిన భ్రాతలురోగపీడితులగుదురు. దృఢముగలిగి బాగుగనుండిన ఆ మనుష్యసహోదరులగు భ్రాతలుగలిగియుందురు. ❊ భగినీరేఖ— ఇది భ్రాతృరేఖాస్థానమునందు అల్లికగలిగినట్టుగానుండును. ❊ మాతృరేఖ— ధనరేఖకు కుడిప్రక్కను నరచేతిలోనుండును. దృఢముగనుండిన తల్లివంకవారిని సూచించును. ❊ పితృరేఖ— ధనరేఖకు నెడమప్రక్కగానుండును. ఇది తండ్రివంకవారిని సూచించును. మత్స్యరేఖ— ధనరేఖకు ఆత్మరేఖకునడుమ మణికట్టుకు సమీపమునయుండును, దీనివలన పుణ్యకర్మసిద్ధి- ద్రవ్యము- పురుషసంతతికలుగును. ❊ చిల్లరరేఖలు— చిటికెనవ్రేలిక్రింద సన్ననైకురుచలైన రేఖలు రెండుండిన బాల్యమునందు సౌఖ్యమునుపొందును. ఉంగరపువ్రేలిక్రిందనుండిన విద్యయు,నడిమివ్రేలిక్రిందనుండిన ధనస్త్రీసంతానాదిభోగములును- చూపుడు వ్రేలిక్రిందనుండిన కార్యసిద్ధియుగలుగును. హస్తమునందు రేఖలు పెక్కులుగానుండిన దారిద్ర్యము- కష్టముగలవారగుదురు.

శ్లో॥ ఏవంసామాన్యతః ప్రోక్తం రేఖాణాంలక్షణంబుధః॥ విశేషాద్దక్షిణంపుంసాం స్త్రీణాంవామంపరీక్షయేత్ ॥

తా॥ ఇట్లుసామాన్యముగ హస్తరేఖాలక్షణఫలంబులు సెప్పంబడియె- పురుషులకు కుడిహస్తంబును స్త్రీలకు ఎడమహస్తంబును పరీక్షించి ఫలముజెప్పవలయు- స్త్రీకి కుడిచేతిరేఖలు బాగుగనుండిన దానిఫలము పెనిమిటికని- పురుషుని యెడమచేతియందు బాగుగనుండిన ఆఫలము భార్యకును జెప్పవలయు.

గడ్డము.

శ్లో॥ అనున్నతైశ్చసుఖినో నిర్ద్రవ్యాశ్చబహుకైః కృశైః। మాంసలైశ్చధనోపేతాః ॥

తా ॥ గడ్డము గుండ్రముగనుండిన సౌఖ్యము, కృశించియుండిన దారిద్ర్యము, పుష్టికలిగియుండిన ధనముగలుగును.

పెదవి.

శ్లో ॥ ఆరక్తైరధరైర్నృపాః । బింబబంధూకసదృశో మాంసలో మృదులోధరః ॥ సర్వసౌభాగ్యదో నౄణా మన్యశ్చాశర్మణేమతః ॥

తా ॥ అధరము ఎఱుపుగలిగియుండిన రాజులగుదురు. దొండపండు-మంకెన పుష్పము వీనివలెనెఱ్ఱనైపుష్టిగలిగి మృదువైయుండిన సకలసౌభాగ్యములుగలుగును. విపరీతముగనుండిన సౌఖ్యహీనతగలుగును.

మీసములు.

శ్లో ॥ సంపూర్ణభోగినాంకృష్ణంశ్మశ్రుస్నిగ్ధంసమంమృదు । సంహతంస్ఫుటితాగ్రంచరక్తశ్మశ్రుశ్చచోరకః। రక్తాల్పపరుషశ్మశ్రునరాస్స్యుః పాపమృత్యవః ॥

తా ॥ మీసములు-నునుపుగ-సమముగ-నలుపుగ-మృదువుగనుండిన సంపూర్ణభోగములుగలుగును. గుంపుగను-కొనలుచీలియు-ఎఱ్ఱగనునుండిన దొంగయగును. ఎఱ్ఱగ-అల్పముగ-కఠినముగనుండిన మహాపాపులగుదురు.

శ్లో ॥ చుబుకేయస్యరోమాణినవక్షసిచగండయోః । సత్యాజ్యస్సర్వదాతుష్టో యది నిర్నాసుషంజగత్ ॥

తా ॥ గడ్డమునందు వెంట్రుకలు జనించి, చెక్కిళ్లు, ఱొమ్ము వీనియందురోమములు లేకుండిన, లోకములనన్నింతయు నపకారముచేయువాడగును గావున వానిని విడువవలయు.

కటుమర్లు.

శ్లో ॥ మాంసలౌచహనూయస్య భవతస్త్రీవషదున్నతౌ । సనరో మృష్టమశ్నాతి యావదాయుస్సుఖాన్వితః ॥

తా ॥ కటుమర్లు కొంచెము ఎత్తుగలిగి బలిసియుండిన యావజ్జీవము మృష్టాన్న సౌఖ్యములుగలిగియుండును.

చెక్కిళ్లు.

శ్లో ॥ అసిరాళౌసమౌగండౌ యస్యవైనాతిరోమశౌ । సమున్నతౌ సదాసౌఖ్యందిశతోభృగునందన ॥

తా ॥ చెక్కిళ్లు నరములు తెలియక-సమముగ కొంచెము ఎత్తుగలిగి అధికరోమములులేకయుండిన నెల్లప్పుడు సౌఖ్యముగలుగును.

దంతములు.

శ్లో॥ ఉపస్నసుస్నితాస్స్నిగ్ధా గోక్షీరధవళాస్సమాః। ద్వాత్రింశత్సంఖ్యదశనా మహారాజ్యప్రదాయకాః । త్రింశద్భిర్ధశనైర్యోద్వా నేక త్రింశత్సుఖీభవేత్ । ఊనత్రింశేన దారిద్ర్యం విరళైశ్చనతైఃకుధీః। దంష్ట్రాంకురాశ్చచత్వారో దంతాస్తీక్ష్ణాస్సమున్నతాః । స్నిగ్ధాఃపంక్తౌస్థిరాయోయస్యస్తే మతిమంతో తిభోగినః । తీక్ష్ణాదంతాస్సమాశ్చైవస్థూలాః ॥

తా॥ దంతములు ఇంచుకయెత్తుగలిగి సునుపులై, ఆవుపాలవలె తెల్లనైనుప్పదిరెండుగలిగియుండిన మహారాజ్యముగలుగును. ముప్పదియుండిన పండితుడగును. ముప్పదియొకటియుండిన సుఖియగును. ఇరువదితొమ్మిది గలిగిన దారిద్ర్యము, ఎడములుగలిగివంగియుండిన కుత్సితబుద్ధిగలుగును. నాలుగుకోరలుగల దంతములు తీక్ష్ణములై నిగనిగలై దంతపంక్తికి ఎచ్చులేకుండా కొంచెము ఎత్తుగలిగి వరుస దప్పక సమానముగనుండిన నతిశ్రేష్ఠములై బుద్ధిని,అధికభోగమును ఇచ్చును.

నాలుక.

శ్లో॥ జిహ్వారక్తాసమాశుభా । శ్లక్ష్ణాదీర్ఘా బుద్ధికరీ శ్వేతాకుర్యాద్ధనక్షయం ॥

తా॥ నాలుకమిట్టపల్లములులేక ఎఱ్ఱగనుండిన శ్రేష్ఠము- సన్నమై పొడవుగనుండిన సూక్ష్మబుద్ధిగలుగును. తెల్లగనుండిన ధననాశముగలుగును.

నోరు.

శ్లో॥ వక్త్రంచాపరుషంసౌమ్యం పద్మంసౌభాగ్యసంయుతం। భూపాలానాంసమంశ్లక్ష్ణంవిపరీతంతుదుఃఖదం॥ ఆఢ్యానాంబహుళంవక్త్రంనిర్ధనానాంతుదీర్ఘకం । భీమవక్త్రః పాపకర్మాధూర్తానాంచండవక్త్రకం । నిమ్నంవక్త్రమపుత్రాణాం కృపాళూనాంచ హ్రస్వకం ॥

తా॥ నోరువృత్తమై సౌమ్యమైయుండిన శ్రేష్ఠము - సౌభాగ్యముగలుగును. సమముగ, వలచనగనుండినరాజగును. ఈచెప్పినలక్షణములకు విరుద్ధముగనుండిన కీడుగలుగును. నోరుపెద్దదిగనుండిన ధనవంతుడగును. పొడవుగనుండిన దరిద్రుడగును. భయంకరముగనుండిన పాపకర్ముడగును తీక్ష్ణముగనుండిన ధూర్తుడగును పల్లముగలిగియుండిన పుత్రులుకలుగరు. పొట్టిగనుండిన దయాళువులగుదురు.

చెవులు.

శ్లో॥ నిర్మాంసైశ్చిపిటైర్భిన్నైస్స్వాః కృపణాహ్రస్వకర్ణకాః । దీర్ఘక

ర్ణాశ్చ రాజానో రోమకర్ణాశ్శతాయుషః । బృహత్కర్ణాశ్చ బలినో రాజానః పరికీర్తితాః ॥

తా ॥ చెవులు మాంసరహితములై చప్పిగనుండిన దారిద్ర్యము. పొట్టిగనుండిన లోభియగును. దీర్ఘములుగ - పెద్దవిగనుండిన బలవంతులును రాజులును అగుదురు. చెవులయందు రోమములుండిన నూరుసంవత్సరములు జీవించును.

ముక్కు.

శ్లో॥ శుకనాసస్సుఖీ స్యాచ్చ ఋజునాసోతిజీవనః । ఛిన్నాగ్రకూపనాసస్స్యాదగమ్యాగమనేరతః ॥ దీర్ఘనాసాతుసౌభాగ్యం చోరత్వం కఠినాచయా ॥

తా ॥ ముక్కు చిలకముక్కువలెనుండిన సుఖియగును. సమముగనుండిన అతిజీవనముగలుగును. ముక్కురంధ్రములు తెగియుండిన అగమ్యాగమనమునందు ప్రీతిగలుగును. ముక్కు నిడుపుగనుండిన సౌభాగ్యముగలుగును కఠినముగనుండిన దొంగయగును.

కన్నులు.

శ్లో॥ రక్తాంతైః పద్మపత్రాభైర్లోచనైస్సుఖభోగినః । మార్జారలోచనైః పాపా మహాంతో మధుపింగళైః ॥ క్రూరాః కేకరనేత్రాశ్చ హరిణాక్షాస్సకల్మషాః । జిహ్మైశ్చలోచనైః క్రూరా స్సేనాన్యోగజలోచనాః । గంభీరాక్షా ఈశ్వరాస్స్యుర్మంత్రిణస్థూలచక్షుషః । నీలోత్పలాక్షా విద్వాంస స్సౌభాగ్యం శ్యామచక్షుషాం । మండలాక్షాశ్చ పాపాస్స్యుర్దీనాస్స్యుర్దీర్ఘలలోచనాః । దృక్స్నిగ్ధా విపులా భోగమల్పాయురపిచోన్నతా । విశాలాక్షాశ్చసుఖినః ॥

తా ॥ నేత్రములు తామరరేకులవలె కొనలయందు ఎఱుపుకలిగియుండిన సౌఖ్యము భోగముగలుగును. పిల్లికండ్లవలెనుండిన పాపులగుదురు. తేనెవన్నె, కపిలవర్ణముగలిగియుండిన గొప్పవారగుదురు. మెల్లకన్నుగలవాడు క్రూరుడగును. కన్నులు తెల్లగనుండిన కపటస్వభావులగుదురు. వంకరగనుండిన క్రూరులగుదురు. ఏనుగకన్నులవలెనుండిన సేనానాయకుడగును. గంభీరములుగనుండిన ద్రవ్యవంతులగుదురు. స్థూలములుగనుండిన మంత్రులగుదురు. నల్లకలువరేకులవలెనుండిన పండితులగుదురు. నల్లగనుండిన సౌభాగ్యముగలుగును. గుండ్రముగనుండిన పాపులగుదురు. నీలములుగనుండిన దరిద్రులగుదురు. లోను మెఱుగు గలిగియుండిన భోగము, మిట్టగనుండిన అల్పాయుష్యము, విశాలముగనుండిన సుఖముగలుగును.

కనుబొమ.

శ్లో॥ దరిద్రా విషమభ్రువః । ఘనాదీర్ఘాయుష్యయుక్తా భూపా లాస్స్యుర్నతభ్రువః ॥ అథోన్నిస్స్వాశ్చ ఖండభ్రూ మధ్యేచ విసతభ్రువః॥

తా॥ కనుబొమలు ఎచ్చుతక్కువలుగనుండిన దారిద్ర్యము, దట్టముగనుండిన దీర్ఘాయుష్యముగలుగును. చంద్రునివలె వంగియుండిన ధనవంతులును రాజులునగుదురు. తెగియుండినను నడుమవంగియుండినను దారిద్ర్యముగలుగును.

కణత - లలాటము.

శ్లో॥ ఉన్నతైర్విపులైశ్శంఖై ర్లలాటైర్విషమైస్తథా । నిర్ధనాధన వంతశ్చ అర్ధేందుసదృశైర్నరాః ॥ నిమ్నైర్లలాటైర్వధార్హాః క్రూరకర్మ రతాస్తథా । సంవృతైశ్చలలాటైశ్చ కృపణాఉన్నతైర్నృపాః ॥

తా॥ కణతలు- ఉబ్బియున్నను- మిక్కిలివల్లముగనుండినను- ముఖమునిట్ట పల్లములుగనున్నను నిర్ధనులగుదురు. ముఖము అర్ధచంద్రునిబోలియుండిన ధనవంతులగుదురు. ముఖము పల్లముగలిగియుండిన పాపకర్ములై వధార్హులగుదురు. గుండ్రముగనుండిన లోభియగును. ఉన్నతముగనుండిన రాజగును.

లలాటరేఖలు.

శ్లో॥ లలాటోపహితాస్త్రిస్రో రేఖాస్స్యుశ్శతవర్షిణాం । నృపత్వం స్యాచ్చతసృభి రాయుః పంచనవత్యథ ॥ అరేఖేణానపత్యాయు ర్విచ్ఛి న్నాభిశ్చపుంశ్చలాః । కేశాంతోపగతాభిశ్చ అశీత్యాయుర్నరోభవేత్ ॥ పంచభిస్సప్తభిష్షడ్భిః పంచాశద్బహుభిస్తథా । చత్వారింశచ్చవక్రాభిస్త్రిం శద్భ్రుకుటిగామిభిః । వింశతిర్వామవక్రాభి రాయుఃక్షుద్రాభిరల్పకం ॥

తా॥ లలాటమునందు మూడురేఖలుండిన నూరుసంవత్సరములు జీవించును, నాలుగురేఖలుండిన రాజై ౯౫ సంవత్సరములు బ్రతుకును, రేఖలులేకుండిన సంతానాయుష్యహీనుడగును, తెంపులుగలిగియుండిన జారులగుదురు, రేఖలుకేశాంతమునందుండిన (౮౦) సంవత్సరములు జీవించును. ౫-౬-౭ రేఖలుండిన ౫౦ సంవత్సరములు ఆయుస్సు, బహురేఖలుండిన ౪౦ సంవత్సరములును, వంకరలై కనుబొమ్మలదగ్గరనుండిన ౩౦ సంవత్సరములును. ఆయుస్సు. ఎడమపార్శ్వమునకు వంగియుండిన ౨౦ సంవత్సరములుజీవించును, రేఖలు అల్పముగనుండిన అల్పాయుష్యము.

నవ్వు.

శ్లో॥ అకంపహసితంశ్రేష్ఠం మీలితాక్షమఘావహం । అసకృద్ధసితందుష్టం శ్రేష్ఠందోషవివర్జితం ॥

తా॥ నవ్వునప్పుడు బుడలుకపలక యుండినమంచిది. కన్నులుమూసికొనిపో యినపాపియగును. పలుమారునవ్వుటమంచిది కాదు. ఈదోషములులేకుండినశ్రేష్ఠము,

శిరస్సు.

శ్లో॥ ఛత్రాకారైశ్శిరోభిస్తు నృపోనిమ్నైశ్శిరాధనీ । చిపిటైశ్చపితు ర్మృత్యుర్దారాఘ్నైః పరిమండలైః ॥ ఘటమూర్ధాపాపరుచి ర్ధనాఢ్యఃప రక్షేత్రగః ॥

తా॥ శిరస్సువెడల్పుగనుండిన రాజగును. కొంచెముపల్లముగలిగియుండిన ధనవంతుడగును. చప్పగనుండినతండ్రిమరణించును. గుండ్రముగనుండినభార్యలుదక్కరు. కుండవలెనుండిన పాపమునందాసక్తికలవాడై ధనవంతుడగును.

వెండ్రుకలు.

శ్లో॥ కృష్ణైరాకుంచితైఃకేశైస్స్నిగ్ధైరేకైకసంభవైః ।అఛ్ఛిన్నాగ్రైశ్చమృదుభిర్నచాతిబహుభిర్నృపాః। బహుమూలైశ్చవిషమైః స్థూలాగ్రైఃకపిలైస్తథా । నిస్వాశ్చాతికుటిలైర్ఘోరైరపిచమూర్ధజైః ॥

తా॥వెండ్రుకలువంగినలున్ననున్నగలిగి.కూపములయందొక్కొక్కటిగ మొలిచిమృదువులై కొనలుపగులక యుండినరాజగును.కూపములయందనేక రోమములుగలిగి ఎచ్చుతక్కువలుగను- కొనలులావుగను కపిలవర్ణముగను-మిక్కిలివంకరగను-భయంకరముగనునుండిన దరిద్రులగుదురు.

శరీరము.

శ్లో॥ రోమాంగాత్రంమహారూక్షం సిరాళంమాంసవర్జితం । తత్తు స్యాదశుభంసర్వం శుభంసర్వంతతోన్యథా ॥

తా॥ శరీరముమిక్కిలి బిరుసుగనుండి నరములు వెలియుచు మాంసరహితంబై యుండిన అశుభకరము- ఈలక్షణములులేకుండిన శుభప్రదము.

[శరీరముప్రతిమనుష్యునికి- కాలిద్రెవేళ్లమొదలుకొనివానిజేనతోనేడుజేనలుండును. ఊర్ధ్వకాయముఅధఃకాయము పాడవునందుసమముగానుండును. ఎచ్చుతక్కువలుగానుండినవాడుండును త్వరితముగ నడుచువాడునుఅగును. నాభినుండినాసికాగ్రమువరకునుండుదూరము- స్తనాంతరాళదూరమునకు రెండింతలుండును. శిరస్సుచుట్టుకొలత-నాసికాగ్రమునుండి నాభివరకుగలదూరముండును. కంఠముయొక్కచుట్టుకొలతభుజమధ్యప్రదేశమునకు సమానముగానుండును-గడ్డమునుండి కనుబొమలవరకుగలదూరముఫాలప్రుపొడుగంతయుండును.గడ్డమునుండినాసికాగ్రమువరకుగలదూరమును దుటపొడుగంత యుండును. ఈచెప్పిన విధంబున సర్వావయవము లుండిన

పురుషుండు బుద్ధిమంతుడును - శౌర్యధైర్యవంతుడును, దీర్ఘాయుష్మంతుండును అగును.]

శ్లో ॥ త్రిపురీషోద్విరాహార షణ్మూత్రస్త్వేకసంగమః । [illegible] త్సుతం త్రీణి జీవేద్వర్ష శతం నరః ॥

తా ॥ రెండుమార్లు భోజనంబును. ప్రతిదినము మూడుసార్లు మల విసర్జనంబును - ఆరుసారులు మూత్రవిసర్జనంబులు - ఒక్కసారి స్త్రీసంగమంబును - అయిదుపర్యాయములు అధోవాత విసర్జనంబును - మూడుతుమ్ములునుగల మనుజుడు నిరుపద్రవముగ నూరుసంవత్సరములు జీవించును.

వివాహము.

శ్లో ॥ జాతానాం ప్రథమాబ్దతోథవిషమే ష్వబ్దేషుపుంసాం శుభోగో దానాద్యాయుకర్మలోపకరణే చేత్పంచమాబ్దాదిషు । కన్యానాంసమవత్సరేషువిహితః పాణిగ్రహఃపుత్రకృ జ్జాతాద్ద్వాదశ వత్సరాత్తునియమో నేయంవ్యవస్థాపరే ॥

తా॥ పుట్టిన ౧౭ వ సంవత్సరము నందున అది మొదలుకొని బేసిసంవత్సరములయందును పురుషులకును, స్త్రీలకు సరిసంవత్సరములయందును, వివాహము చేయదగినది స్త్రీలకు ౧౦ వ సంవత్సరమునకుపైన రజోదర్శనమగుటవలన బేసిసంవత్సరములయందును జేయవచ్చును.

శ్లో ॥ జన్మనాజన్మకుర్వీత నామ్నానామైవకారయేత్ । ఉభయం బలహీనంచేత్పుంజన్మస్త్రీషునామతః ॥

తా ॥ పురుషునికి జన్మనక్షత్రముండిన, స్త్రీకిని జన్మనక్షత్రమును బట్టియు, పురుషునకు జన్మనక్షత్రములేక నామనక్షత్రంబైన స్త్రీకిని నామ నక్షత్రముపట్టియు విచారింపవలయు, స్త్రీపురుషులయొక్క జన్మనామ నక్షత్రములు రెండును బలహీనములైనయెడ పురుషుని జన్మనక్షత్రమును స్త్రీనామనక్షత్రముపట్టి ఫలము విచారింపదగినది.

శ్లో ॥ కుంభాజోక్షనృయుక్కతౌళిసదనే ష్వర్కేస్థితే ఫాల్గునే మాఘేమాధవశుక్రయోశ్చశుభద స్త్వాషాఢ్యయేమధ్యమః । చైత్రే మీనగతేర్క నుర్మృగగతే పౌషేచయుగ్మాన్వితే వ్యాసాఢేనశుభో ధనుష్యుషయుతే ప్యర్కేవివాహశ్శుభః ॥

తా॥ మేష వృషభ మిథున తులా కుంభ రాసులయందుసూర్యుడుం డగాను, సూర్యుడుపుష్యమాసమునకంటె నితరమాసములయందు ధనుర్మకరములబొందియుండగాను, వైశాఖ, జ్యేష్ఠ, ఫాల్గున మాసములయందును వివాహముచేయుట మంగళకరము, కార్తీక, మార్గశీర్ష మాసములు మధ్యమములు, సూర్యుడుపుష్యమాసమందు ధనుర్మకర రాసుల యందుండగాను, ఆషాఢమాసమందు మిథునకర్కాటక రాసుల యందుండగాను వివాహముచేయరాదు, సూర్యుడు చైత్రమాసమున మీనరాశియందుండగాకలిగెడి దోషము వింధ్యపర్వతోత్తర దేశమునకేగాని దక్షిణదేశమునకు లేదు గావున దక్షిణదేశస్థులు మీనచైత్రమందు మేషాయన ప్రవేశమైనను వివాహము చేయదగును.

శ్లో॥ అర్కేకర్కటకన్యకా ఘటధనుర్మూర్తేభృగౌ మ్లానితే స్వార్జ్యోతిషిశీతరోచిషిఖలోపే నవిరిక్తేతిథౌ। రోహిణ్యుత్తరరేవతీపితృమరున్మిత్రేందుహస్తాసురే ష్వారార్కార్కిజవాసరైశ్చరహితే షూద్వాహకర్మారభేత్ ॥

తా॥ సూర్యుడు కటకకన్యాకుంభ ధనూరాసులయందు లేకుండగాను, శుక్రుడు, బృహస్పతి వీరుప్రకాశించు చుండగాను, చంద్రుడుబలవంతుడైయుండగాను, రిక్తతిథులుగాకఇతరములగుతిథులయందును, రోహిణి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర- రేవతి, మఖ, స్వాతి, అనూరాధ, మృగశిర, హస్త, మూల ఈనక్షత్రములయందును, సోమ, బుధ, గురు, శుక్రవారములయందును వివాహముచేయదగినది.

శ్లో॥ శ్రేష్ఠాస్త్వాళి యమాంగనాఘటధనుర్లోకర్కటకంఠీరవా మధ్యాస్స్యుర్యుతాస్తదూర్ధ్వరహితాస్స్యుర్వివాహేహితాః। సౌమ్యాః కేంద్రధనాయపుత్రసహితాః పాపాస్త్రిషష్ఠాయగాఃపూజ్యా శ్శుక్రగురూయ్యా ... వశుభదౌ శుద్ధోభవేస్సప్తమః॥

తా॥ వివాహమునకు, తులా మిథునకన్యాకుంభ ధనుర్వృషభ కటకసింహరాసులు శ్రేష్ఠములు, మిగిలినవిమధ్యమములు, సమస్తరాసులును,

శుభగ్రహసహితములై పాపగ్రహ వర్జితములైనయెడ శుభప్రదములు, కేంద్రముల యందును, ౨-౧౧-౫ ఈ స్థానములయందు గురు, శుక్ర, బుధ, పూర్ణచంద్రులును, ౩-౬-౧౧ స్థానములయందు రవ్యంగారక శనిరాహు కేతువులునుండిన శుభము- వివాహలగ్నమునకు సప్తమస్థానముగ్రహ వర్జితంబై యుండవలయు.

శ్లో॥ షష్ఠాష్టద్వాదశరంధ్రజన్మసుగురుర్వైధవ్యదస్స్యాత్ త్రిషట్సుం స్థస్త్రీకుయాన్మృత్యుకృత్ దశమస్థానస్థితో దుఃఖకృత్ । అవశ్యంబలమార్య మార్యశశినాం భానాంవివాహేద్వయో । ర్దుష్టస్థానగతా అమీతువిహితా స్తేషాంచపూజాదినా ॥

తా॥ కన్యకజన్మలగ్నమునకైనను-జన్మకాలచంద్రలగ్నమునకైనను-౮-౧౨- ఈ స్థానములయందునుజన్మలగ్నమునందునుబృహస్పతియుండినక న్యకవిధవయగునువరునిజన్మలగ్నమునకు-౩-౬ స్థానములయందుండినమృత భార్యావంతుడగును.౪-౧౦ స్థానములయందుండినదంపతులుదుఃఖవంతుల గుదురు..౨-౫-౭ ౯-౧౧ స్థానములనున్నశుభకరుడగును.మఱియుదంపతుల కురవి-చంద్ర-బృహస్పతి ..రాబలములవశ్యముగా జూడదగినవి. ఈగ్రహ ము లనిష్టస్థానమందుండిరేని జపహోమ దానాదుల నొనర్చవలయు.

ఏకవింశతిమహాదోషములు.

శ్లో ॥ యః పంచాంగవిశుద్ధిహీనదిన కృత్సంక్రాంత్యహః పాప నాం, షడ్వర్గః కునవాంశకోష్టమకుజష్షట్కంభృగోః కర్తరీ।లగ్నాదష్టమమ ష్టమేందురుభయోశ్చంద్రోష్టరిష్ఫారిగ శ్చంద్రస్సగ్రహపవారజనితస్స్యా ద్దుష్టముహూర్తాభిదః ॥ ఖర్జూరిస్థసమాంఘ్రిభం గ్రహణభం చోత్పాతభం కూరయుగ్ధిష్ణ్యంచాశుభవిద్ధభం విషయుతం లగ్నాస్తదోష స్తథా । గం డాంత్యోవ్యతిపాతవైధృతిమహాయోగాఇతిస్వాభిధాలగ్నస్యాప్యఖిలైకవిం శతిమహాదోషాన్పరిత్యేథతాన్ ॥

తా ॥ పంచాంగశుద్ధిహీనము, సంక్రాంత్యహస్సు, పాపషడ్వ ర్గము, కునవాంశము, కుజాష్టమము, భృగుషట్కము, కర్తరి, లగ్నాష

మయము, చంద్రాష్టమము, షడష్టరిష్ఫచంద్రదోషము, చంద్రసగ్రహ దోషము, వారజనితదుర్ముహూర్తము, ఖర్జూరిస్థగసమాంఘ్రిభము, గ్రహణభము, ఉత్పాతభము, క్రూరయుగ్ధిష్ణ్యము, అశుభవిద్ధము, విషయుత లగ్నము, లగ్నాస్తదోషము, గండాంతము, వ్యతిపాత వైధృతి మహాయోగము అని ఏకవింశతి మహాదోషములు గలవు. వీనిని వివాహాదులయందు వర్జింపవలయు.

ఏకవింశతిమహాదోషవివరణము.

అశుభకరములగు తిథి- వారము- నక్షత్రము- యోగము- కరణము- ఈయైదును గూడినపంచాంగ శుద్ధిదోషమనబడును. (౧) సూర్యసంక్రమణ ప్రవేశకాలంబునకు పూర్వమందును- పరమునందును పదియారు పదియారుగడియలును, మేష-కర్కట-తులా-మకరరాసులయందుమాత్రము ముందురాశియందు ౩౦ గడియలు, వెనుకటిరాశియందు ౩౦ గడియలును సంక్రాంతిదోషమనబడును. (౨) పాపగ్రహ షడ్వర్గమైన యెడల పాపగ్రహషడ్వర్గ దోషమనబడును. (౩) శుభగ్రహ నవాంశముగానియెడల కునవాంశదోషమనబడును. (౪) అంగారకుడు లగ్నమునకెనిమిదవ స్థానమున నుండిన కుజాష్టమదోషమనబడును. (౫) వివాహలగ్నమునకు ఆఱవస్థానమున శుక్రుడుండిన భృగుషట్కదోషమనబడును. (౬) లగ్నమునకు ద్వితీయద్వాదశ స్థానములయందు పాపగ్రహములు వక్రించియుండిన యెడల కర్తరీదోషమనబడును. ఇది దంపతులకు మృత్యుప్రదము (౭) వధూవరులజన్మలగ్నములకును- జననకాలచంద్రరాశికిని ౮ వలగ్నము ముహూర్తలగ్నమైన యెడల లగ్నాష్టమదోషమనబడును. ఆయష్టమాధిపతివివాహలగ్నమును బొందినయెడ దంపతులకు మృత్యుప్రదమగును. చంద్రుడు జన్మరాశికి ౮ రాశిని బొందియున్న యెడ దంపతులకు నిత్యదారిద్ర్యము గలుగును. మఱియు జన్మమునకు ద్వాదశలగ్నమును జన్మలగ్నమును వివాహమునందు అశుభకరము. (౮) చంద్రుడు వివాహలగ్నమునకు ౬-౮-౧౨ ఈస్థానములయందుండిన షష్ఠాష్టరిష్ఫగచంద్రదోషమనబడును (౯) చంద్రుడు క్రూరగ్రహములతో గూడియుండిన చంద్రసగ్రహదోషమనబడును -ఇది నిధనప్రదము. చంద్రుడు-ఏకరాశియందు సూర్యునితో గూడియుండిన వివాహితస్త్రీకి దారిద్ర్యము గలుగును. అంగారకునితో జేరిన మరణము- బుధునితో జేరిన పుత్రహీనతయు- బృహస్పతితో జేరియుండిన దౌర్భాగ్యంబును- శుక్రునితో గూడిన సపత్నీప్రాప్తియు, శనితో గూడిన దారిద్ర్యమును రాహువుతో గూడిన కలహంబును- కేతువుతో గూడిన దుఃఖంబును గలుగును. (౧౦) ప్రతిదివసమందును పగలు ౧౫ ముహూర్తములు- రాత్రి ౧౫ ముహూర్తములు తిరుగుచుండును. పగటి ముహూర్తములు క్రమముగా, రుద్రము-ఉరగము- మిత్రము- పిత్ర్యము, వసువము- వారము విశ్వేదేవము- విధి- బ్రహ్మము- ఇంద్రము ఇంద్రహుతాశనము- దైత్యము- వరుణము- ఆర్యమము- భగము - ఈ ౧౫

ముహూర్తములలో. ఉరగ-దైత్య-పిత్ర్య-రౌద్ర - ఇంద్ర- హుతాశన-భగ-ముహూర్తములు ౬ ను నిషిద్ధములు. మిగిలినవి శుభప్రదములు- రాత్రిముహూర్తములు క్రమముగా- గిరీశ-అజపాదము- అహిర్బుధ్న్యము- పూషము, నాసత్యము-అంతకము వహ్ని- ధాత- అదిత్యము- జీవము- అచ్యుతము- అర్కము-త్వష్ట్రము- సుముహూర్తము ఈ ౧౫ ముహూర్తములలో- అజపాద- అంతక- వహ్ని- గిరీశముహూర్తములు ౪ గును నిషిద్ధములు. మిగిలినవి శుభకరములు. ముహూర్తమనగా రెండుగడియల కాలము. ఇది ముహూర్తదోషమనబడును, (౧౧) ఆదివారమందు అర్యమము- సోమవారమందు బ్రహ్మము-అసురము-మంగళవారమందు పిత్ర్యము అనలము-బుధవారమునందు విధి- గురువారమందు దైత్యము- వారము -శుక్రవారమందు పిత్ర్యము-బ్రహ్మగము-శనివారమందు ఉరగము-రుద్రము ఈ ముహూర్తములు ఆయావారములయందు నిషిద్ధములు (౧౨) ఖర్జూరసమాంఘ్రిభదోషము అనగా- ఖర్జూరపత్రమువలె నూర్ధ్వరేఖయొకటి వ్రాసి దాని మీద ౧౩ అడ్డగీతలుగీచిన సప్తవింశతి రేఖాత్మకమగును, ఈ చక్రముయొక్క శిరస్సున అశ్వినీనక్షత్రమును విష్కంభనామయోగమును వ్రాసియొక్కడనుండి సవ్యముగా వ్రాయుచు రాగా సూర్యచంద్రులొకరేఖయందున్న నక్షత్రములయందుండి యొకరినొకరుచూచిన నదిమృత్యుప్రదము గావున నిషేధము. ఇచ్చట సూర్యచంద్రులకు నేకరేఖాగతనక్షత్రముల యందున్నమాత్రము చేతనే పరస్పరవీక్షణము గలుగదు. మఱియేమనగా- వీరిలో నాలవపాదమున నొకగ్రహమును- మొదటిపాదమున నొక గ్రహమునుండగాను- రెండవపాదమున నొకగ్రహమును మూడవపాదమున నొకగ్రహమునుండగాను పరస్పరవీక్షణము గలుగునని యెఱుంగవలయు - విష్కంభము - వ్యతీపాతము- శూల - పరిఘ- గండము- అతిగండము-వజ్రము- వ్యాఘాతము- వైధృతి- ఈ యోగములును-అశ్విని-ఆశ్లేష-మృగశిర-మఖ-మూల-అనూరాధ- పుష్యమి- పునర్వసు- చిత్త-ఈ నక్షత్రములును క్రమముగా అనగా విష్కంభమునకు అశ్విని - వ్యతీపాతమునకు - ఆశ్లేష - ఇట్లు ప్రదక్షిణముగా లిఖించవలయు (౧౩) గ్రహణోదయంబైననక్షత్రము- భూకంపము- ధూమకేతువు మొదలగు నుత్పాతములు పుట్టిననక్షత్రము-పూర్ణగ్రహణము వీనియందు ఆఱుమాసములవరకు శుభకర్మములు జేయగూడదు - అర్ధగ్రహణమునందు మూడుమాసములుగూడదు. మఱియు ఉత్పాతములును, సూర్యచంద్ర గ్రహణములు గలిగిన ఏడుదినములవరకును, శుభకర్మలుచేయగూడదు. అర్ధగ్రహణమై, గ్రస్తాస్తమయమైన పక్షమునముందు మూడుదినములును అర్ధగ్రహణమై గ్రస్తోదయమైనయెడల అనంతరము మూడుదినములును - కూడదు. సాయంకాలమున గ్రస్తాస్తమయమైనను- సర్వగ్రస్త గ్రహణమందును - ముందు ౭ దివసంబులును - గ్రస్తోదయ సర్వగ్రస్త గ్రహణమందనంతరము నేడు దినంబులును కూడదు. ఇది గ్రహణోత్పాత దోషమనబ

దును. (౧౪) క్రూరగ్రహయుతనక్షత్రమును ఈనక్షత్రమునకు ముందు నక్షత్రంబును వెనుకటి నక్షత్రంబును ఈమూడును శుభకర్మలయందు విడువదగినవి. ఇది క్రూరవిద్ధభదోషము (౧౫) విషనాడీదోషము- ౫౦-౨౪-౩౦-౪౦-౧౪-౨౧-౩౦-౨౦-౩౨-౩౦-౨౦-౧౮-౨౧-౨౦-౧౪-౧౪-౧౦-౧౪-౫౬-౨౪-౨౦-౧౦-౧౦-౧౮-౧౬-౨౪-౩౦- అశ్విన్యాదులగు ౨౭ నక్షత్రములకు క్రమంబుగ పైనవ్రాయబడిన యిరువదియేడు విధముల సంఖ్యగల గడియలకుపైన నాలుగుగడియలు విషఘుటికలుగావున వానినివర్జింపవలయు. (౧౬) గండాంతదోషము— అశ్వినిరేవతులు-జ్యేష్ఠామూలలు- మఘాశ్లేషలు- ఈనక్షత్రముల మధ్యకాలములయందు ౮ గడియలును గండాంతమగును. అనగా— జ్యేష్ఠ- రేవతి- ఆశ్లేష ఈనక్షత్రముల తుదలయందు ౪ గడియలును-మూల- అశ్విని-మఘ ఈనక్షత్రములఆదియందు ౪ గడియలును నక్షత్రగండాంతములగును. వృశ్చికమీనకర్కాటక- రాసులతుదయందర్ధగడియయు- ధనుర్మేష సింహరాసులయాదియందర్ధగడియయు రాశిగండాంతమగును. శుద్ధపాడ్యమిమొదలైదేసి తిథులుక్రమంబుగ- నంద-భద్ర-జయ- రిక్త-పూర్ణఅనుసంజ్ఞగలవైయుండునందు నంద తిథులయాదియందు ౨ గడియలును తిథి గండాంతములనబడును. (౧౭) వివాహాదిశుభ ముహూర్తములలో లగ్నసప్తమములును వాని నవాంశలును తదధిపతులచే జూడబడినను కూడబడినను లేక తదధిపతులు స్వోచ్చమూలత్రికోణ స్వక్షేత్రమిత్రక్షేత్ర శుభక్షేత్రములయందున్నను శుభకరము. అట్లులేకుండిన ఉదయాస్తశుద్ధిదోషమనబడును. (౧౮) అకాలగర్జితవృష్టిదోషము (౧౯) గణితశాస్త్రానుసారముగ దోషతరములుగా నేర్పరచబడిన వ్యతీపాత- వైధృతి దోషములు రెండు (౨౦-౨౧) ఇట్లిరువదియొక మహాదోషములు గలవు. ఇవి వివాహాదులయందతి నిందితంబులు.

శ్లో॥ తల్లగ్నంచశుభైస్త్రిభిర్యుతమపిస్వోచ్చస్థితైస్స్వాలయస్వాంశస్థైర్మిత్రగృహోచ్చమిత్రగ్రైర్గుణశతైర్లగ్నంచపంచేష్టికం । క్రూరేషుత్రిభవారిగేషుయదివా వర్గోత్తమాంశాన్వితం । లగ్నందోషవిదూషితంయదితథా మృత్యుప్రదంస్యాత్తయోః ॥

తా॥ వివాహాదిలగ్నము స్వకీయోచ్చస్థాన, స్వక్షేత్ర, స్వాంశ, మిత్రక్షేత్ర, మిత్రనవాంశముల యందున్న మూడు శుభగ్రహములతోగూడి, పంచేష్టికబలయుక్తమై, ౩-౬-౧౧ ఈస్థానములయందు పాపగ్రహములుగలదై వర్గోత్తమాంశసహితమై యత్యంతాధిక బలముగలదైయున్నను పూర్వము చెప్పబడియున్న యేకవింశతి మహాదోషములలో నొకదానిచే దూషితమైనయెడ వివాహాదులయందు మృత్యుప్రదంబగును.

శ్లో ॥ స్వోచ్ఛస్థానగతో వివాహసమయే మూలత్రికోణస్థిత స్స్వ క్షేత్రేయదిసంస్థితశ్చబలవాన్ మిత్రాలయస్థోపివా । దుష్యానాఖ్యంచవిసృజ్యకేంద్రమితర క్షేత్రేంద్రత్రికోణస్థిత స్సోమ్యోవా గురు రేవవాసురగురు ర్హంత్యేవదోషార్బుదం ॥

తా ॥ వివాహసమయంబున బుధ గురు శుక్రులలోనొకరు స్వోచ్ఛ మూలత్రికోణ- మిత్రక్షేత్ర- స్వక్షేత్రములయందైనను- లగ్నమందైనను- ౪-౫-౯-౧౦ ఈస్థానముల యందైననుండిరేని- యేకవింశతి మహాదోషము లు తప్పనితరములగు నెన్నిదోషములుండినను నశించును.

శ్లో ॥ క్రూరష్షష్ఠభవత్రిగోయదిబలీ హంత్యాశుదోషాయుతం లగ్నేశశ్చబలీయథోక్త గృహగోలగ్నంచపంచేష్టికం। రాత్రావేవనిశాకరో యదిబలీ చైకాదశస్థోపివా లగ్నైకాదశ గోరవిస్తుసకలాన్ దోషాన్ని హంతిస్ఫుటం ॥

తా ॥ బలయుక్తమగు పాపగ్రహము ౩-౬-౧౧ ఈస్థానములయందున్నను, బలవంతుడైన లగ్నాధిపతి లగ్నమునందైనను, ౪-౫-౯-౧౦-౧౧ ఈస్థానములయందైనను ఉండినను, లగ్నముపంచేష్టిక బలయుక్తమైయుండినను ఏకవింశతి మహాదోషములు లేనియెడ పదివేలదోషములైనను నాశమునొందును, ఏకాదశమందు బలయుక్తుడై యున్నచంద్రుడు, రాత్రిలగ్నమునందలి పదివేలదోషములను,లగ్నైకాదశగతుండగు సూర్యుడు పగటిలగ్నమందలి సకలదోషములను నశింపజేయును.

నూతనవధూప్రవేశము.

శ్లో ॥ వివాహమారభ్యవధూప్రవేశోయుగ్మేదినేషోడశవాసరాంతే । తదూర్ధ్వమబ్దేయుజిపంచమేవా శస్తస్తదూర్ధ్వంవిషమేసమేవా ॥

తా ॥ వివాహమైన దినముమొదలు పదియారు దినములలోపల సరిదినములయందు పంచాంగ శుద్ధిలేకపోయినను నూతనవధూప్రవేశము జరిగింపవచ్చును, ఆపదియారుదినంబు లతిక్రమించినయెడ సరిసంవత్సరంబునను, ఐదవ సంవత్సరంబునను, అదియుగడచినయెడ సరిసంవత్సరము

నంబైనను జేసిసంవత్సరమునం దైనను శుభదినంబున నూతన వధూప్రవేశము కావచ్చును.

వధూప్రవేశమునకు నక్షత్రవారాదులు.

శ్లో॥ సింహోరాంశుకసూత్తరాదితిగురు ప్రష్ఠానురాధాశ్వినీ శక్రాహస్కరవాయువారుణ హరిః వ్యష్టేస్త్రిషుశస్తేతిథౌ । కుంభాజాళిగతేతు వాఖరకరే ప్రాప్తోదయేభార్గవే జీవేచైవముదీరితో నవవధూ సద్మప్రవేశశ్శుభః ॥

తా॥ మృగశిర, ధనిష్ఠ, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, పునర్వసు, పుష్యమి, రోహిణి, అనూరాధ, అశ్విని, జ్యేష్ఠ, హస్త, స్వాతి, శతభిషము, శ్రవణము, చిత్త, ఈనక్షత్రములయందును, మంచితిథులయందును, సూర్యుడు, కుంభ, మేష, వృశ్చిక రాసులనుపొందియుండునప్పుడును, శుక్ర మూఢములులేనప్పుడును, నూతనవధూ గృహప్రవేశము జరిగింతేకతగలయు.

నూతనవస్త్రధారణము.

శ్లో॥ హస్తోత్తరానిల పునర్వసుతిష్యమిత్ర త్వష్టృద్విదైవపిధి వారుణపౌష్ణభేషు । రిక్తాఃక్రియాళిహరి చాపఝషారకభౌమవారాస్వ హోయనవవస్త్రముశంతిధార్యం ॥

తా॥ హస్త- ఉత్తర- ఉత్తరాషాఢ- ఉత్తరాభాద్ర- స్వాతి- పునర్వసు- పుష్యమి- అనూరాధ- చిత్త- విశాఖ- రోహిణి- శతభిషము- రేవతి ఈనక్షత్రములయందును రిక్తతిథులను మేష- వృశ్చిక- సింహ- ధనుర్మీనములను- సూర్యఅంగారక వారములను విడిచితక్కిన తిథిలగ్నములయందును నూతనాంబర ధారణము చేయదగిది.

కంచుకధారణము.

శ్లో॥ అశ్వినీత్వష్టృపౌష్ణేజ్య మిత్రోత్తరకరానిలే। సితసౌమ్యేజ్యవారేషు చంద్రతారాబలాన్వితే । సుముహూర్తేచపూర్వాహ్ణే జయేపూర్ణదినేతథా । కేంద్రత్రికోణగాస్సౌమ్యాః పాపాస్త్ర్యాయారిరాశిగాః । శిశూనాంధారయే తత్ర కంచుకంచిత్రవర్ణకం ॥

తా॥ అశ్విని, చిత్త, రేవతి, పుష్యమి, అనూరాధ, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, హస్త, స్వాతి ఈనక్షత్రములయందును, బుధ, గురు శుక్రవారములయందును, పూర్ణ, జయ, తిథులయందును, చంద్రతారాబలముగలిగిన శుభముహూర్తమున పగటి మొదటిభాగమున శుభగ్రహములు కేంద్రత్రికోణములయందును, పాపగ్రహములు తృతీయైకాదశషష్ఠములయందును నుండునట్టిలగ్నమునందు బాలునకు చౌకాను తొడిగింపవలయు.

ఇతి శ్రీ మానవధర్మచంద్రికాయాం
నిషేకాదిసంస్కారతన్ముహూర్త
సాముద్రికాదికథనం నామ
సప్తమోధ్యాయః.

అష్టమాధ్యాయము.

లౌకికకార్యముహూర్తప్రకరణము.

వాపీకూపతటాకాది నిర్మాణము.

శ్లో॥ అనూరాధామఖాహస్తరేవతీషూత్తరాత్రయే । రోహిణీయుగళేపుష్యే ధనిష్ఠాద్వితయేతథా । పూర్వాషాఢాభిధేచైవ శుభేమాసిశుభేదినే । వాపీకూపతటాకానా మారంభః కథితోబుధైః॥

తా॥ అనూరాధ - మఖ - హస్త - రేవతి - ఉత్తర - ఉత్తరాషాఢ- ఉత్తరాభాద్ర - రోహిణి - పుష్యమి - ధనిష్ఠ - శతభిషము - పూర్వాషాఢ ఈనక్షత్రములయందును - శుభమాస శుభదినములయందును - వాపీకూపతటాకాది నిర్మాణమును చేయవలయు.

వృక్షలతాదిరోపణము.

శ్లో॥ హస్తచిత్రోత్తరామూలే నురాధారేవతీద్వయే । విశాఖారోహిణీపుష్యేష్వారామో ప్తిర్మ్యగేశతే॥

తా॥ హస్త,చిత్త,ఉత్తర,ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, మూల అనూరాధ, రేవతి,అశ్విని,విశాఖ,రోహిణి,పుష్యమి,మృగశిర,శతభిషము, ఈనక్షత్రములయందు నానావిధవృక్షములను స్థాపించవలయు.

వృక్షరోపణమంత్రము.

శ్లో॥ ఓం వసుధేతిచశీతేతిపుణ్యదేతిధరేతిచ । నమస్తేసుభగే దేవి ద్రుమోయంవర్ధతామితి ॥

తా॥ భూమినిస్మరిస్తూ ఈమంత్రమునుచదివి వృక్షములను స్థాపించవలయు.

పశువులగొనుట, అమ్ముట.

శ్లో॥ విశాఖారేవతీపుష్యేధనిష్ఠాశతభేశ్విభే । హస్తేపునర్వసౌజ్యేష్ఠే పశూనాంక్రయవిక్రయౌ ॥

తా॥ విశాఖ, రేవతి, పుష్యమి,ధనిష్ఠ, శతభిషము, అశ్విని, హస్త, పునర్వసు, జ్యేష్ఠ, ఈనక్షత్రములయందు పశువులను గొనుటను,అమ్ముటను చేయవలయు.

సర్వవస్తువిక్రయము.

శ్లో॥ విశాఖాకృత్తికాశ్లేషా భరణీపూర్వకాత్రయం। విక్రయస్స్తిథావేషు కర్తవ్యోనక్రయశ్శుభః ॥

తా॥ విశాఖ- కృత్తిక-ఆశ్లేష- భరణి- పుబ్బ- పూర్వాషాఢ.పూర్వాభాద్ర- ఈనక్షత్రములుగల శుభదినంబున వస్తువులను విక్రయించిన శుభకరము. వస్తువులను కొనగూడదు.

సర్వవస్తుక్రయము.

శ్లో॥ శతతారాశ్వినీచిత్రా శ్రవణస్వాతిభేషుచ। రేవత్యాంచక్రయశ్శ్రేష్ఠోవిక్రయోనకదాచన ॥

తా॥ శతభిషము, అశ్విని, చిత్త, శ్రవణము, స్వాతి, రేవతి, ఈ నక్షత్రములయందు వస్తువులను కొనవలయు, అమ్మకూడదు.

గృహక్షేత్రాదిభూమిక్రయవిక్రయములు.

శ్లో॥ జీవేశుక్రేచనందాసు పూర్ణాయాం మూలభేమృగే । పూ

ర్వాశ్లేషామఘాంత్యేషు విశాఖాన్విత్రిభేషుచ । పునర్వసునిభిఃప్రోక్తం క్రయవిక్రయణంబుధైః ॥

తా ॥ నందతిథులయందును, పూర్ణతిథులయందును గురుశుక్రవారములయందును, మూల-మృగశిర-పుబ్బ-పూర్వాషాఢ- పూర్వాభాద్ర-ఆశ్లేష-మఖ- రేవతి- విశాఖ- అనూరాధ- పునర్వసు ఈనక్షత్రములయందును భూమిని అమ్ముటకొనుట శుభకరము.

వాణిజ్యము.

శ్లో ॥ అనూరాధోత్తరాపుష్యరేవతీరోహిణీమృగే । హస్తచిత్రాశ్విభేకుర్యాద్వాణిజ్యందివసేశుభే ॥

తా ॥ అనూరాధ- ఉత్తర-ఉత్తరాషాఢ- ఉత్తరాభాద్ర- పుష్యమి-రేవతి- రోహిణి- మృగశిర-హస్త- చిత్త- అశ్విని- ఈనక్షత్రములయందు శుభదినంబున వర్తకమునారంభించవలయు.

ద్రవ్యప్రయోగము.

శ్లో ॥ శ్రవణాదిత్రిభేచిత్రా చతుష్కే రేవతీద్వయే । పునర్వసుమృగేపుష్యే శుభోద్రవ్యప్రయోగకః ॥

తా ॥ శ్రవణము- ధనిష్ఠ. శతభిషము- చిత్త,స్వాతి- విశాఖ- అనూరాధ- రేవతి- అశ్విని- పునర్వసు- మృగశిర-పుష్యమి- ఈనక్షత్రములయందు ద్రవ్యమునిచ్చుట శుభకరము.

ఋణగ్రహణనిషేధము.

శ్లో ॥ సంక్రాంతౌ వృద్ధియోగేతు హస్తర్క్షరవిభౌమయోః । నచగ్రాహ్యమృణంయస్మాత్తద్వంశేతత్స్థిరంభవేత్ । ఋణచ్ఛేదంకుజేకుర్యాద్ధనందేయంనవాబుధే ॥

తా ॥ సూర్యసంక్రమణదినములయందును, వృద్ధియోగమునందును, హస్తానక్షత్రమునందును, ఆది, మంగళవారములయందును, అప్పుతీయగూడదు-తీసినయెడల ఆ అప్పు ఆవంశమునకు స్థిరముగనుండునుమంగళవారమునందుఅప్పుతీర్చవలయు. బుధవారమునందుద్రవ్యమునియ్యగూడదు

ధాన్యవిక్రయము.

శ్లో ॥ రోహిణ్యాంవిక్రయోన్నస్య ధనిష్ఠాశతభోత్తరే ॥

తా ॥ రోహిణి- ధనిష్ఠ- శతభిషము- ఉత్తర- ఉత్తరాషాఢ- ఉత్తరాభాద్ర ఈనక్షత్రములయందు- అన్నమునకుపయోగించెడిధాన్యములను అమ్మినమంచిది.

హలప్రవాహము.

శ్లో ॥ పునర్వసుద్వయేమూలే త్ర్యుత్తరేరోహిణీద్వయే । హస్తత్రయేనురాధాయాం రేవత్యాంశ్రవణత్రయే ॥ తిథౌవారేశుభేశ్విన్యాం హలప్రవహణంశుభం ॥

తా ॥ పునర్వసు - పుష్యమి- మూల- ఉత్తర- ఉత్తరాషాఢ- ఉత్తరాభాద్ర- రోహిణి- మృగశిర- హస్త- చిత్త- స్వాతి- అనూరాధ - రేవతి- శ్రవణము- ధనిష్ఠ- శతభిషము- అశ్విని- ఈనక్షత్రములయందును- శుభతిథులయందును- శుభవారములయందును- మడకదున్నినశుభకరము- హలచక్రము—సూర్యుడున్న నక్షత్రము మొదలుకొని మూడునక్షత్రములు అశుభకరము- తరువాత ఎనిమిదినక్షత్రములు శుభకరములు- తరువాత తొమ్మిదినక్షత్రములు అశుభకరములు- ఆవలయెనిమిది నక్షత్రములు శుభకరములు.

బీజోప్తి.

శ్లో ॥ హస్తత్రయేమఘాపుష్యే త్ర్యుత్తరేరోహిణీద్వయే । ధనిష్ఠారేవతీయుక్తే తథామూలానురాధయోః । శుభేవారేతిథౌశ్రేష్ఠా బీజోప్తిస్త్వథరాహుభాత్ । అష్టాగ్నీందుత్రయంచైక త్రయేందుత్రిచతుష్టయం । అసచ్ఛుభంక్రమాత్ జ్ఞేయం దినర్క్షంఫణిచక్రగం ॥

తా ॥ హస్త, చిత్త, స్వాతి, మఖ, పుష్యమి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రోహిణి, పునర్వసు, ధనిష్ఠ, రేవతి, అశ్విని, మూల, అనూరాధ, ఈనక్షత్రములయందును శుభతిథి వారములయందును విత్తనములుచల్లినశుభకరము. రాహువున్న నక్షత్రము మొదలుకొని ఎనిమిదినక్ష

త్రములు అశుభములు, తరువాత మూడునక్షత్రములుశుభములు, ఆవల నొకనక్షత్రము అశుభము, తరువాత మూడునక్షత్రములు శుభములు, పిదప నొకనక్షత్రము అశుభము, తరువాత మూడునక్షత్రములు శుభములు, ఆవలనొకనక్షత్రము అశుభము, తరువాత మూడునక్షత్రములుశుభములు, ఆవల నాలుగునక్షత్రములు అశుభములు,

సస్యారోపణము.

శ్లో ॥ హస్తత్రయోత్తరామూలే ధనిష్ఠారోహిణీమృగే । పుష్యే శ్విన్యనురాధాంత్యే మఘాయాంశుభవాసరే । త్యక్త్వారిక్తాంశనింభౌమం సస్యస్యాంకురరోపణం ॥

తా ॥ హస్త, చిత్త, స్వాతి, ఉత్తర, మూల, ధనిష్ఠ, రోహిణి, మృగశిర, పుష్యమి, అశ్విని, అనూరాధ, రేవతి, మఖ ఈనక్షత్రములయం దును, రిక్తతిథులు, శనిభౌమ వారములుతప్ప తక్కినశుభతిధి వారముల యందును మొలకపైరునాటినశుభకరము.

ధాన్యచ్ఛేదనము.

శ్లో ॥ పూర్వోత్తరామఘాశ్లేషా జ్యేష్ఠార్ద్రాశ్రవణద్వయే । భర ణీష్వితయేమూలే మృగేపుష్యేకరత్రయే ॥ ధాన్యచ్ఛిద శుభారక్తాం హి త్వాభౌమశనైశ్చరౌ ॥

తా ॥ పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, మఘ, ఆశ్లేష, జ్యేష్ఠ, ఆర్ద్ర, శ్రవణము, ధనిష్ఠ, భరణి, కృత్తిక, మూల, మృగశిర, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, ఈనక్షత్రములయందును రిక్తతిధులను శనిభౌమ వారములనువిడిచి తక్కినతిధివారములయందును పైరును కోయవలయు.

కణమర్దనము.

శ్లో ॥ అనూరాధాశ్రవోమూలే రేవత్యాంచమఘాభ్రభే । జ్యేష్ఠాయాంచైవరోహిణ్యాం శుభంస్యాత్కణమర్దనం ॥

తా ॥ అనూరాధ, శ్రవణము, మూల, రేవతి, మఘ, పుబ్బ, ఉ

త్తర, జ్యేష్ఠ, రోహిణి ఈనక్షత్రములయందు కంకులురాల్చినశుభకరము.

ధాన్యక్షేపణము.

శ్లో॥ పునర్వసుమృగశీర్షే రేవత్యనురాధాశ్రవణత్రయే। హస్తత్రయేశ్విని పుష్యే రోహిణ్యాముత్తరాత్రయే ॥ గురౌశుక్రేరవీందౌవాస్య సుతి-ష్ఠాదౌ ధాన్యరక్షణం ॥

తా॥ పునర్వసు, మృగశిర, రేవతి, అనూరాధ, శ్రవణము, ధనిష్ఠ, శతభిషము- హస్త, చిత్త, స్వాతి, అశ్విని, రోహిణి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, ఈనక్షత్రములయందును, గురు శుక్ర ఆది సోమవారములయందును కణజము (బొట్టె) మొదలగువానిలో ధాన్యమును పోయుటశుభకరము.

ఔషధకరణము- తత్సేవనము.

శ్లో॥ హస్తత్రయే నురాధాయాం మూలేపుష్యేశ్రవస్త్రయే।మృగభే రేవతీయుక్మే పునర్వసౌవిజన్మభే ॥ జ్ఞేందుశుక్రేజ్యసూర్యాణాం వాసరేసత్తిథావపి । ద్విస్వభావేశుభేలగ్నే శుద్ధేద్యూనమృతివ్యయే॥ భైషజ్యం శుభదంప్రోక్తంరోగేచాయుష్యదాయినీ ॥

తా॥ హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, పుష్యమి,శ్రవణము, ధనిష్ఠ, శతభిషము, మృగశిర, రేవతి, అశ్విని, పునర్వసు, జన్మనక్షత్రము, బుధ-సోమ- శుక్ర, గురు, ఆదివారములు వీనియందు మిధునకన్యాధనుమీనాన లగ్నములలో దేనియందైనను సప్తమాష్టమద్వాదశములు గ్రహవర్జితములై యుండగాను ఆయుష్మాన్నను యోగమునందును,ఔషధము చేయుట- భక్షించుట శుభకరము.

పాత్రయ్యవేయుటమొదలగునవి.

శ్లో॥ పూర్వార్ద్రారోహిణీపుష్యే ఉత్తరాత్రితయేశ్విభే । స్థితిర్మహానసస్యేష్టాగే కూపకరణైస్సహ ॥

తా॥ పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, ఆర్ద్ర, రోహిణి, పుష్యమి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, అశ్విని, ఈనక్షత్రముల

యందు గృహోపకరణములతోడఁ గంటియింటియందు క్రొత్తగాఁప్రాయి వేయుట, వంటచేయుట శుభకరము — సూర్యుఁడున్ననక్షత్రము మొదలు ౫ లక్ష్మీప్రదములు. ౫ ధనప్రదములు. ౫ దారిద్ర్యప్రదములు. ౫ త్రిప్పటచేయును. ౫ మరణమునిచ్చును. ౨ భూమినాసగును.

గృహాంగణమునందు వేయఁదగినవృక్షములు.

శ్లో॥ పున్నాగశ్చంపకోఽశోకః పిప్పలీదాడిమీశమీ । వకుళస్తిలకో ద్రాక్షాపిచుమందో మదోజయా । నారికేళంతథాజాతీ పాటలాగేహమల్లికా । మల్లికాపూగబంధూకాః పనసస్సరసీరుహం । ఏతేగృహాంగణే వృక్షా ఆరోప్యా మంగళప్రదాః ॥

తా॥ సురపొన్న, సంపంగి, అశోకము, అశ్వత్థము, దానిమ్మ, జమ్మి, పొగడ, తిలకము, ద్రాక్షతీగె, వేప, కొబ్బరిచెట్టు, జాజి, పాదిరి, మల్లె, అడవిమల్లె, పోక, మంకెన, పనస, తామర వీనిని ముంగిటియందు పెట్టించిన శుభకరము.

గృహాంగణమున వేయఁదగని వృక్షములు.

శ్లో॥ మాతులుంగం స్నుహీరంభా హరిద్రావమునిద్రుమః । ఏతే దుఃఖప్రదా గేహే సంజాతా రోపితాఅపి ॥

తా॥ మాదీఫలవృక్షము, జెముడు, అరటి, పసపు, అగసిచెట్టు, ఇవిగృహమున మొలిచినను, ఇంటివారుపైరుచేసినను అశుభకరము.

ప్రయాణము.

శ్లో॥ పంచాంగశుద్ధకాలేచ చంద్రతారాబలాన్వితే । వారశూలాదిరహితే రాహుకాలాదివర్జితే ॥ ప్రయాణమాహుర్మునయోలగ్నే పంచక వర్జితే ।

తా॥ పంచాంగశుద్ధి, చంద్రతారాబలములుగలిగి, వారశూల రాహుకాలము మొదలగునవిలేక పంచకరహితంబగు లగ్నమున ప్రయాణము చేయవలయు.

పంచాంగములు.

శ్లో॥ తిథిర్వారశ్చనక్షత్రం యోగఃకరణమేవచ । పంచాంగసంజ్ఞాంలభతే తేషాంసంమేళనంసదా ॥

తా॥ తిథి-వారము- నక్షత్రము- యోగము - కరణము- ఈనైదునుచేరి పంచాంగములనబడును.

చంద్రబలము.

శ్లో॥ జన్మానలబ్ధిత్రౌసప్త దశమైకాదశేశుభః । అష్టమైష్టద్వాదశేకృష్ణే శుక్లేద్వినవపంచమే । యథామాతాసుతాకరక్షే త్తథారక్షతిచంద్రమాః ॥

తా॥ చంద్రుడుజన్మతృతీయషష్ఠములయందును- సప్తమదశమైకాదశములయందును- ఉండినశుభమునిచ్చును- కృష్ణపక్షమున ౪-౮-౧౨స్థానములయందును- శుక్లపక్షమున ద్వితీయ- పంచమ- నవమస్థానములయందును చంద్రుడుండినశుభకరుడు.

తారాబలము.

శ్లో॥ జన్మనక్షత్రమారభ్య నిత్యాభాంతంచగణ్యతే । నవభిశ్చహరేద్భాగం నవతారాఃప్రకీర్తితాః ॥ జన్మసంపద్విపత్క్షేమ ప్రత్యక్సాధననైధనం । మిత్రంపరమమైత్రంచ నవతారాఃప్రకీర్తితాః ॥

తా॥ జన్మనక్షత్రము మొదలుకొని నిత్యనక్షత్రము వరకులెక్కించి తొమ్మిదిచేభాగించిన శేషముతారలగును - ౧ జన్మతార- ౨ సంపత్తార- ౩ విపత్తార- ౪ క్షేమతార- ౫ ప్రత్యక్తార- ౬ సాధనతార- ౭ నైధనతార- ౮ మిత్రతార-౯ పరమమైత్రతార.

శ్లో॥ జన్మభందేహనాశాయ సంపత్సంపదఏవచ । విపచ్చకార్యనాశాయ క్షేమంక్షేమకృతేభవేత్ । ప్రత్యక్చకార్యనాశాయ సాధనంకార్యసాధనే । నైధనంసిధనేపిస్యాన్మిత్రంచసుఖసంపదా । మైత్రంచపరమంసౌఖ్యంవిద్యాత్తారాబలంక్రమాత్ ॥

తా॥ జన్మతార దేహనాశమును, సంపత్తారసంపదను, విపత్తార

కార్యనాశమును, క్షేమతార క్షేమమును, ప్రత్యక్తార కార్యహానిని, సాధన తారకార్యసాధనమును, నైధనతార మరణమును-మిత్ర తారసుఖసంపదలను-పరమమైత్ర తార సౌఖ్యమును చేయును- జన్మతారయందు పదునగడియలును-విపత్తారయందు మూడుగడియలును-ప్రత్యక్-నైధన తారలయందు ఎనిమిదిగడియలును- నిందితంబులు- మిగిలినవిశుభములు- ఈనిందిత తారలదోషపరిహారమగుటకు- జన్మతారయందు శాకమును- విపత్తారయందు బెల్లమును- ప్రత్యక్తారయందుఉప్పును- నైధనతారయందు నువ్వులతోగూడిన హిరణ్యమును బ్రాహ్మణోత్తమునకు దానంబియ్యవలయు - విపత్ప్రత్యక్తారలయందు చంద్రుడు స్వోచ్చస్వక్షేత్ర ములయందుండిన సర్వకార్యములకుశుభముకలుగును.

శ్లో ॥ యాత్రావివాహసీమంత మౌంజీబంధనభుక్తిషు । విద్యారంభేచ తారాయాః ప్రధానంబలమిందువత్ ॥

తా ॥ ప్రయాణ వివాహ సీమంత ఉపనయన అన్నప్రాశన విద్యారంభములయందు తారాబల చంద్రబలములు ముఖ్యముగ జూడదగినవి.

పంచకము.

శ్లో ॥ తిథివారోడుభిర్యుక్తం తత్కాలోదయమిశ్రితం । నవభిశ్చహరేద్భాగం శేషంపంచకమీరితం ॥

తా ॥ తిథివారనక్షత్ర తాత్కాలికలగ్నముల సంఖ్యను మొత్తము చేసి తొమ్మిదిచే భాగింపగా శేషము పంచకమనబడును. (౩-౫-౭-౯మిగిలినయెడపంచకరహితము. కార్యములయందు శుభకరము.)

శ్లో ॥ ఏకోమృత్యుర్ద్వయోవహ్నిశ్చత్వారోరాజపంచకం। షట్చోరళ్చాష్టరోగస్స్యాదిత్యేతత్పంచకంస్మృతం ॥

తా ॥ ౧ మిగిలిన మృత్యుపంచకము. ౨ అగ్నిపంచకము. ౪ రాజపంచకము. ౬ చోరపంచకము. ౮ రోగపంచకము ఇవి మంచివిగావు. (రాజదర్శనమునందు రాజపంచకమును, ప్రయాణమునందు చోరపంచకమును, గృహారంభమునందు రాజాగ్నిపంచకములను, ఉపనయన వివా

హామములయందు రోగ మృత్యుపంచకములను వర్జింపవలయు. రాత్రియం దు చోరరోగపంచకములను, పగటియందు రాజాగ్నిపంచకములను,అర్థ రాత్రియందు మృత్యుపంచకమునువర్జింవవలయు.

ప్రయాణమునకు- తిథులు- తారాశుద్ధి- నక్షత్రములు-వారశూల.

శ్లో ॥ తారాత్రిపంచసప్తాద్యా రిక్తామాపూర్ణిమాష్టమీ । శు క్లాద్యాద్వాదశీషష్ఠీ హిత్వాచంద్రబలేగమః । ధనిష్ఠాశ్రవణౌ హస్తో నురాధా రేవతీద్వయం । మృగఃపునర్వసుఃపుష్యశ్శ్రేష్ఠాన్యేతానిభానిచ। పాశ్చాత్యాంయానేకుజేలాభో మందే దోర్ఘ్నక్షిణేసుఖం । జ్ఞ గుర్వోఃప శ్చిమేసిద్ధిశ్శుభంసౌమ్యేరవి- శుక్రయోః । దిక్శూలంపూర్వదిగ్భాగే జ్యేష్ఠా యాం శనిసోమయోః । పూర్వాభాద్రపదేయామ్యాంతద్దైవగురువాసరే। రవౌశుక్రేచరోహిణ్యాం పశ్చిమాయాంత్యజేద్బుధః । ఉదీచ్యాముత్తరా ఫల్గున్యథిభేమంగళేబుధే ॥

తా ॥ ౧-౩-౫-౭ నగుతారలను, రిక్తతిథులను, అమవస, పున్న మ, అష్టమి,శుక్లపక్షపాడ్యమి-ద్వాదశి షష్ఠి వీనినివిడిచితక్కిన తిథులయం దు, చంద్రబలముగల దినములయందు యాత్రచేయవలయు. ధనిష్ఠ - శ్రవ ణము, హస్త,అనూరాధ, రేవతి, అశ్విని, మృగశిర, పునర్వసు,పుష్యమి మూల ఈనక్షత్రములు యాత్రకు ప్రశస్తములు. తూర్పుదిక్కునకు మంగ ళవారమునందును, దక్షిణపు దిక్కునకు శని సోమవారములయందును, పడ మటిదిక్కునకు బుధ గురు వారములయందును, ఉత్తరదిక్కునకు ఆదిశుక్ర వారములయందును యాత్రచేసిన శుభకరము-తూర్పునకు జ్యేష్ఠానక్షత్రము శనిసోమవారములుదిక్శూల, దక్షిణమునకు పూర్వాభాద్ర,గురువారములు దిక్శూల. పడమటికి,రోహిణి భానుశుక్రవారములు దిక్శూల. ఉత్తరము నకు ఉత్తర, మంగళ బుధ వారములు దిక్శూల.

శ్లో ॥ మేషసింహధనుస్సంస్థే యాత్రాశస్తాంశుమాలిని । కుంభేన క్రేంగనాయుక్తేక్షతౌలిస్థేమతుధ్యమా।కరాశిమీనగేర్కేతు యాత్రా దీర్ఘప్రవాసదా ॥

తా ॥ సూర్యుడు, మేషసింహ ధనుస్సులయందుండగా యాత్రచేయుట శుభము. కుంభ మకర కన్యా మిథునములయందును, వృషభతులలయందును ఉండగా యాత్రచేయుట మధ్యమము. కటకవృశ్చికమీనములయందుండగా ప్రయాణముచేయుట అప్రశస్తమగుటచే సావకాశముగ నిల్లుచేరును,

ప్రయాణమునకులగ్నములు.

శ్లో ॥ చరలగ్నేచగంతవ్యం ద్విస్వభావేనదాన్నృపైః। లగ్నేస్థిరేనగంతవ్యం యాత్రాయాంక్షేమమిచ్ఛతా ॥

తా ॥ చరలగ్నములగు మేష, కటక, తులా, మకరలగ్నములయందుమనుష్యులు ప్రయాణముచేయవలయు, ద్విస్వభావలగ్నములగు, మిథున,కన్యాధనుర్మీనములయందు రాజులుప్రయాణముచేయవలయు. స్థిరలగ్నములగు వృషభ, సింహ, వృశ్చిక, కుంభములయం దెవ్వరును ప్రయాణముచేయగూడదు.

లలాటయోగము.

శ్లో॥ లగ్నస్థోభాస్కరఃప్రాచ్యాం దిశియాతుర్లలాటకః। ద్వాదశైకాదశేశుక్ర ఆగ్నేయ్యాంతులలాటకః । దశమస్థఃకుజోలగ్నా ద్యామ్యాయాంతులలాటకః । నవమాష్టమగోరాహు ర్నైరృత్యాంతులలాటకః ॥ లగ్నాత్సప్తమగస్సౌరిః ప్రతీచ్యాంతులలాటకః ॥ షట్పంచమగతశ్చంద్రో వాయవ్యాంతులలాటకః । చతుర్థస్థానగస్సౌమ్య ఉత్తరస్యాంలలాటకః । ద్విత్రిస్థానగతోజీవ ఈశాన్యాంతులలాటకః ॥

తా ॥ ప్రయాణ లగ్నమునందుసూర్యుడుండిన తూర్పుదిక్కునకులలాటయోగము, శుక్రుడు ప్రయాణలగ్నమునకు ఏకాదశ ద్వాదశములయందుండిన ఆగ్నేయమూలకును, అంగారకుడుదశమస్థానంబుననుండిన దక్షిణపు దిక్కునకును, రాహువు నవమాష్టమముల యందుండిన నిరృతిమూలకును, శనిసప్తమ స్థానమునసుండిన పడమటిదిక్కునకును, చంద్రుడు ఐదు ఆరుస్థానముల యందుండిన వాయవ్యమూలకును, బుధుడు చతుర్థమం

దుండిన ఉత్తరపుదిక్కునకును, గురువు ద్వితీయ తృతీయముల యందుండిన ఈశాన్యమూలకును లలాటయోగము, ఈ యోగములయందు యాత్రచేయగూడదు.

శ్లో ॥ త్రికోణకేంద్రగాస్సౌమ్యాః క్రూరాస్త్ర్యాయారిగాయది । యాత్రాసిద్ధిర్భవేద్దృష్టే శవేరోదనవర్జితే ॥

తా ॥ శుభగ్రహములు ౧-౪-౫-౭-౯-౧౦ ఈ స్థానములయందునను, పాపగ్రహములు ౩-౬-౧౧ ఈ స్థానములయందు నుండినను, రోదనములేకుండా పీనుగ ఎదురుగవచ్చినను యాత్రకుమంచిది.

యోగిని.

శ్లో ॥ శతమఖేందుహుతాశనరక్షసాంయమజలేశసమేరణశూలినాం । దివిభువిక్రమశఃపరివర్తతే సితతిథిప్రథమాదిషుయోగినీ ॥

తా॥శుద్ధపాడ్యమి మొదలుదశమివరకుక్రమముగ,తూర్పు,ఉత్తరము, ఆగ్నేయము, నిరృతి, దక్షిణము, పడమర, వాయవ్యము- ఈశాన్యము, ఆకాశము, భూమి, ఈ దిక్కులయందు యోగిని ఉండును, శుద్ధ కావశి మొదలు అమావాస్యవరకును పైప్రకారమె ఉండును,కావునయోగినియున్నదిక్కుకు యాత్రచేయగూడదు.

లగ్నత్యాజములు.

శ్లో ॥ అజవృషభధనుఃకన్యా కాదౌభుజంగోఝషమ కరకుళీరేవృశ్చికాంతేచరాహుః । మిథునఘట తులానాంసింహమధ్యేతు గృధ్రస్సకలమునిమతం స్యాత్సర్వకార్యేషువర్జ్యం ॥

తా ॥ మేష వృషభ ధనుః కన్యాలగ్నములయందు, లగ్నముదయించినదిమొదలు అరగడియవరకు భుజంగమనేడి వర్జ్యకాలమును,మీన కర్కట వృశ్చికములయందు గడపట నరగడియ రాహువనేడి వర్జ్యకాలమును, మిథున కుంభ తులా సింహరాసులయందు సగభాగమునందు గృధ్రమనేడి వర్జ్యకాలమును ఉండునుకావున ఈ కాలములనుసర్వకార్యముల యందు వర్జింపవలయు.

గౌరిచెప్పినముహూర్తములు.

పగటిముహూర్తములు.							గంటలు.		రాత్రిముహూర్తములు.						
ఆ	సో	మ	బు	గు	శు	శ	మొ	వరకు	ఆ	సో	మం	బు	గు	శు	శ
ఉ	అ	రో	వి	ఉ	రో	వి	౬	౭½	శు	రో	జ్వ	లా	సు	అ	వి
లా	వి	ఉ	అ	వి	జ్వ	అ	౭½	౯	అ	లా	ఉ	రో	రో	జ్వ	ఉ
వి	ఉ	జ్వ	శు	జ్వ	అ	రో	౯	౧౦½	జ్వ	ఉ	క	వి	క	క	శు
అ	లా	లా	ఉ	లా	క	ఉ	౧౦½	౧౨	రో	ధ	లా	ఉ	లా	లా	అ
శు	జ్వ	అ	రో	అ	లా	శు	౧౨	౧½	క	రో	రో	శు	ఉ	శు	క
ధ	అ	ఉ	శు	వి	సు	లా	౧½	౩	లా	అ	లా	లా	జ్వ	ధ	రో
అ	ఆ	వి	ధ	క	ధ	ధ	౩	౪½	ఉ	వి	ఉ	ధ	లా	అ	అ
వి	ధ	లా	అ	జ్వ	అ	లా	౪½	౬	రో	జ్వ	ధ	లా	ఉ	వి	లా

ఉ=ఉద్యోగము.
లా=లాభము.
వి=విషము.
అ=అమృతము.
శు=శుభము.
ధ=ధనము.
క=కలహము.
రో=రోగము.
ఆ=ఆదాయము.
జ్వ=జ్వరము.
సు=సుఖం.

ఈ వారములయందు.	ఈ నక్షత్రములు కూడిన అమృతయోగము.	ఈ నక్షత్రములు కూడిన మరణయోగము.
ఆదివారము.	మూ, శ్ర- రే, హ. ఉఫ, రో, ఉషా, ఉభా.	అనూ, జ్యే, మ, వి, ధ.
సోమవారము.	మృ, స్వా, రే. పున, శ్ర.	మ, వి, కృ, పూభా, ఉషా.
మంగళవారము.	రో, మూ, అశ్వి, ఉఫ, ఉషా, ఉభా,	శ, ఆర్ద్ర, వి, పూభా.
బుధవారము.	పుబ్బ, పూషా, పూభా, కృ, ఉషా, ఉభా.	ధ, మూ, రే, ఆ, హ.
గురువారము.	అశ్వి, పుష్య, స్వా. మ.	మ, రో, శ, ఆర్ద్ర, వి, ఉఫ.
శుక్రవారము.	మూ, హస్త, రే, అశ్వి, అనూ, స్వా, ఉఫ, ఉషా, ఉభా.	పు, రో, జ్యే, శ్ర, ఆ, మ.
శనివారము.	మ, స్వా, కృ, రో, శత.	ఉ, హ, చి, ఉషా, పూ, ఉభా, రే.

రాహుకాలములు. పగలు.

సూ॥ విధుసౌరిభృగుసుతజ్ఞజీవభౌమార్కవారేషుత్రిపాదత్రీణివృద్ధిః॥

తా॥ సోమ,శని,శుక్ర,బుధ,గురు.మంగళ, ఆదివారములందు క్రమముగ సోమవారమునందు ౩౺౫ఘ.శనివారమున ౭౫. ఇట్లు క్రమవృద్ధిగా రాహుకాలముండును.

వారములు.	ఘంట-మొ.	ఘం-వరకు.
అదివారము.	౪౫	౬
సోమవారము.	౭౫	౯
మంగళవారము.	౩	౪౫
బుధవారము.	౧౨	౧౫
గురువారము.	౧౫	౩
శుక్రవారము.	౧౦౫	౧౨
శనివారము.	౯	౧౦౫

ప్రయాణమునందు శుభశకునములు.

శ్లో॥ నిజేష్టమిత్రాద్యనుయానలాభస్సన్నాహసిద్ధిస్త్వనుకూలశబ్దః। ప్రదక్షిణా వేష్టకపోష్య బంధుపుత్రాదియుక్చాండజబంధహీనః ॥

తా॥ యాత్రకువెడలునప్పుడు తనబంధుమిత్రులు కొంతదూరము వెంబడించివచ్చుట, కావలసినపనులుసిద్ధమగుట,అనుకూలశబ్దములవినుట, తనకంటెజిన్నవారైనను స్వజనులు తనకు బ్రదక్షిణముగాదిరుగుట, కాకి-క్షేమకారి-సర్పము మొదలగునవికట్టకుండా అనుకూలములగుట,ఇవిశుభకరములు. మఱియు- కన్యపడుచులు, ముత్తయిదువ-భోగముది-పుష్పములు-ఫలములు- పసపు- కుంకుమమొదలగు మంగళద్రవ్యములు- మంగళవాద్యములు- పాలు-పెఱుగు జ్వాలాదీపములు- గాడిదెఅరచుట- జయశబ్దము-ఘంటాధ్వని వేదఘోషము- అనుకూలమైనగాలి - అమృతగడియ సమీపించుట, జంటబ్రాహ్మణులు- గోవులు- ఏనుగులు- గుఱ్ఱములు- యోగ్యవాహనములు- చేపలు- పీనుగు- మాంసము- ఇవియెదురుగగాని కుడిప్రక్కగానివచ్చుట- వీనివలనప్రయాణము నిర్విఘ్నముగాజరుగును,

ప్రయాణమునందశుభశకునములు.

శ్లో॥ కుత్రగమిష్యసిగమనా త్కింఫలమహామవ్యతాగమిష్యామి। భుక్త్వాగచ్ఛేదానీంమాగచ్ఛ త్వత్ప్రయోజనంనస్యాత్ ॥ మార్గేబహవ

శ్చోరాస్సంతి వ్యాఘ్రాద్యుపద్రవాదుష్టాః । రోగభయంతథాస్త్రీత్యాది విరుద్ధానివాక్యాని ॥ యాత్రాకాలేష్వమీకైరుక్తాని స్వస్థదానగంతవ్యం । వహ్నింసధూమమంధం విధవాంచకుణిం చ తైలఘటం ॥

తా ॥ ఎచ్చటికైన వెడలునపుడు ఇతరులెవరైనను, నీవెచ్చటికిబోవుచున్నావు- ఎందుకేగెదవు - నేనునువచ్చెద కొంచెమునిలువుము నీవొక్కండవేగజనదు- భుజించిపొమ్ము- ఇప్పుడేలపోయెదవు - పనికానేరదు- త్రోవలో దొంగలుండెదరు- పులులున్నవి,అచ్చట రోగభయమున్నది.ఇట్టి విరుద్ధవాక్యములు పలుకినను, ఇతరులు తుమ్మినను, పొగతోగూడిననిప్పు - గ్రుడ్డివాడు- విధవ-కుంటివాడు- నూనెకుండ ఇవియెదురుగ వచ్చినను యాత్రకూడదు. మఱియు- కొత్తకుండ - గొడ్డండ్లు - ఆయుధములు- ముక్కిడివాడు- బోడివాడు- సన్యాసి- జోగి-జంగము-నంబి-పండారము - ఒంటివిప్రుడు-పిచ్చివాడు- దిగంబరుడు- ఇట్టివారెదురుగవచ్చుట- జారిపడుట-తలగుడ్డ క్రిందపడుట- గాలివానవచ్చుట-సొమ్మును మరచుట- వెదకినదిదొరకకపోవుట- బండిపడుట- తన్నులుతగులుట- దెబ్బపడుట - నొప్పిపట్టుట- గాయమగుట- రక్తమువచ్చుట- కష్టవార్తనువినుట- కాకి-పిల్లి- గరుడపక్షి పాము ఇవి అడ్డముగాపోవుట - కోతులు కోళ్లు పిల్లులు జగడమాడుట - ఇత్యాదు లనిష్టసూచకంబులు.

అపశకునశాంతి .

శ్లో ॥ యద్యపశకునైర్భావి న్యనిష్టయోగేపురైవవిజ్ఞాతే । భయశంకాంపరిహర్తుం భగవంతంప్రార్థయేన్మనుజః ॥ స్నానందానంహోమజప పూజాతర్పణాదీని ॥

తా ॥ అపశకునములు గలిగినయెడ భగవంతుండగు శ్రీమన్నారాయణునిస్మరించి స్నానదాన జపహోమ పూజాదులొనర్చిన అపశకునపీడతొలగును.

గృహనిర్మాణము.

[చైత్ర వైశాఖ శ్రావణ కార్తీక మాఘ మాసములును, సూర్యు

దుండడే వృషభ కటక సింహ కుంభ మేష తులా వృశ్చిక మకరరాసులును, వీనిలో స్థిరరాసులును, గృహనిర్మాణమునకు ప్రశస్తములు, గురుశుక్రమూఢములు శూన్యమాసము ఇవి కూడవు, సూర్యుడు సింహరాశియందుండునపుడు పడమరదిక్కునందును, వృషభరాశియందుండునపుడు ఉత్తరదిక్కునందును, కుంభరాశియందుండునపుడు తూర్పుదిక్కునందును, వృశ్చికమునందుండునపుడు దక్షిణమునందును ద్వారము నేర్పఱచవలయు, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, చిత్త, రోహిణి, స్వాతి, మృగశిర, మూల, అశ్విని, హస్త, పుష్యమి- అనూరాధ ఈనక్షత్రములు మంచివి. పరిఘయోగము యొక్క మొదటిసగభాగమును వైధృతిపాతములను సంపూర్ణముగను, గండాతిగండయోగముల మొదట ఆరుగడియలను, శూలయోగమునం దైదుగడియలను, వ్యాఘాతమునందు తొమ్మిదిగడియలను తక్కిన నింద్యయోగములను భద్రనాకరణమును గృహనిర్మాణమునందు వర్జింపవలయు, కేంద్రకోణములయందు శుభగ్రహములును -౩-౬-౧౧ స్థానములయందు క్రూరగ్రహములును, కలిగి అష్టమస్థానము పాపగ్రహవర్జితంబై యుండవలయు.]

గృహప్రవేశము.

శ్లో ॥ నవ్యేగృహేమాధవమాఘయోస్స్యా యాత్రానివృత్తౌ వపిభూమిభర్తుః । ప్రవేశనం ద్వార్థ్యమృదుధ్రువక్షైః లగ్నేస్థిరేచోపచయోదయేసతి ॥ జీర్ణేగృహేగ్న్యాదిభయాన్నవీనే స్యాద్వాసవేజ్యానిలభాంబుపేషు । మానేనభస్యూర్జసహగే ప్రవేశోన మాఘ్యదోషోత్ర సితేజ్యమోస్స్యాత్ ॥

తా ॥ వైశాఖ మాఘ మాసములయందును, యాత్రచేసివచ్చినదినమునందును, మృదు, ధ్రువనక్షత్రములయందును, స్థిరలగ్నములయందును, బలయుక్తలగ్నములయందును, నూతనగృహప్రవేశము చేయవలయు, ప్రాతయిండ్లలోనైనను అగ్నిమొదలగు వానివలన చెడిమరలగట్టబడిన యిండ్లలోనైనను ప్రవేశించుటకు జ్యేష్ఠ, పుష్యమి, స్వాతి, పూర్వాషాఢ ఈనక్షత్రములు మంచివి. శ్రావణ కార్తీక మార్గశిరములు గురుశుక్రమూఢములు కూడవు.

లగ్నశుద్ధి క్రమము.

శ్లో॥ నామ్నిచద్వాదశేశుద్ధి శ్శ్రాద్ధేచైకాదశేతథా। భోజనే దశమేశుద్ధి ర్నవమేచౌలకర్మణి॥ ఉపనీతేష్టమేశుద్ధి ర్వివాహే సప్తమేతథా। షట్శుద్ధిర్నవవస్త్రేతుప్రయాణేపంచమేతథా। విద్యారంభేచతుశ్శుద్ధిః కృష్యారంభేత్రయస్తథా॥ గృహప్రవేశేద్వేశుద్ధిర్లగ్నశుద్ధిస్తుసంగమే॥

తా॥ నామకరణ లగ్నమునకు ద్వాదశశుద్ధియు, నాందీశ్రాద్ధమునకు ఏకాదశశుద్ధియు, అన్నప్రాశనమునకు దశమశుద్ధియు, చౌలమునకు నవమశుద్ధియు, ఉపనయనమునకు అష్టమశుద్ధియు, వివాహమునకు సప్తమశుద్ధియు, నూతనవస్త్రధారణమునకు షష్ఠశుద్ధియు, యాత్రకుపంచమశుద్ధియు, విద్యాభ్యాసమునకు చతుర్థశుద్ధియు, కృషికి తృతీయశుద్ధియు, గృహప్రవేశమునకు ద్వితీయశుద్ధియు, నిషేకమునకు లగ్నశుద్ధియు గలిగియుండవలయు.

ఇతి శ్రీమానవధర్మచంద్రికాయాం లౌకికకార్య
ముహూర్తనిర్ణయకథనంనామ
అష్టమాధ్యాయః.

నవమాధ్యాయము.

ఆశ్రమధర్మసంగ్రహప్రకరణము.

శ్లో॥ జాతమాత్రశ్శిశుస్తావద్యావదష్టౌసమావయః।
సహిగర్భసమోజ్ఞేయశ్శక్తిమాత్రప్రదర్శకః॥

తా॥ శిశువుపుట్టినదిమొదలుకొని ఎనిమిదిసంవత్సరముల వయస్సువరకును గర్భస్థశిశువువంటివాడు - వీనియందు తెలివిగలుగు యోగ్యతమట్టుకుగనబడునుగాని ధర్మాధర్మంబులనెఱుంగుశక్తియుండదు.

శ్లో॥ భక్ష్యాభక్ష్యేతథాఽపేయే వాచ్యావాచ్యేతథానృతే। అస్మిన్బాలేనదోషస్స్యాత్సయావన్నోపనీయతే॥

తా ॥ ఆశిశువు ఉపనయనసంస్కారమును జెందువరకు భక్ష్యములనైనను అభక్ష్యములనైనను భక్షించినను, త్రాగయోగ్యములుగానిమద్యాదులను త్రాగినను, చెప్పదగినవానినిగాని చెప్పరానివానినిగాని చెప్పినను, అబద్ధములాడినను పాపముకలుగదు.

శ్లో ॥ ఉపనీతేస్తుదోషోస్తి క్రియమాణేవిగర్హితే । అప్రాప్తవ్యవహారో సౌబాలష్షోడశవార్షికః ॥

తా ॥ ఉపనయనంబయినపిమ్మట శాస్త్రవిరుద్ధకార్యముల నొనర్చినయెడ పాపముకలుగును, ఇది ధర్మాధర్మంబులదెలిసికొనుటకు మాత్రమె తెలిగినకాలము. పదియాఱేండ్లప్రాయమునకుమును బాలుండనబడును, కావున వ్యవహారమున కుపయోగింపడు.

శ్లో ॥ అనాశ్రమీ నతిష్ఠేత దినమేకమపిద్విజః । ఆశ్రమేణవినాతిష్ఠన్ ప్రాయశ్చిత్తీయతేహిసః ।

తా ॥ బ్రహ్మక్షత్రియవైశ్యజాతులవారొకదినమైనను ఆశ్రమంబులేకయుండగూడదు. అట్లుండినవాడు ప్రాయశ్చిత్తమున కర్హుండగును.

శ్లో ॥ జపేహోమేతథాదానే స్వాధ్యాయేచరతస్సదా । నాసౌఫలమవాప్నోతి కుర్వాణో ప్యాశ్రమాద్చ్యుతే ॥

తా ॥ ఆశ్రమమును విడిచిపెట్టి జపహోమదానస్వాధ్యాయంబుల నాసక్తితోజేసినను వానిఫలంబును జెందడు.

శ్లో ॥ ఋషీణామానులోమ్యంహి ప్రాతిలోమ్యంనవిద్యతే । ప్రతిలోమేనయోయాతినతస్మాత్పాపకృత్తమః ॥

తా ॥ ఋషులు బ్రహ్మచారి గృహస్థాది ధర్మంబుల వరుసగజేయుదురుగాని తలక్రిందుగజేయరు - అనగాపైపైయాశ్రమంబుల నొందుదురుగాని క్రిందియాశ్రమంబులనుజెందరు. అట్లుక్రిందియాశ్రమంబునకువచ్చువాడు న్యాయపథమును తప్పినవాడగును.

శ్లో ॥ మేఖలాజినదండైశ్చ బ్రహ్మచారీతిగీయతే । వేదాదిభిర్గృహస్థశ్చ నఖలోమైర్వనాశ్రమీ ।త్రిదండేనయతిశ్చైవలక్షణానిపృథక్పృథక్ । యస్యైతల్లక్షణంనాస్తి ప్రాయశ్చిత్తీహ్యనాశ్రమీ ॥

తా ॥ మొలత్రాడు- కృష్ణాజినము- దండము మొదలగుచిహ్నములచే బ్రహ్మచారియనబడును-వేదము నావర్తించుట వేదవిహిత కర్మలననుష్ఠించుట మొదలగువానివలన గృహస్థుండనబడును-గోళ్లను వెండ్రుకలను బెంచుట మొదలగు చిహ్నములచేవానప్రస్థుండనబడును. త్రిదండకాషాయాది ధారణము చేయుతియనబడును. ఇవినాలుగాశ్రమంబులకు వేర్వేఱుగ లక్షణంబులు. ఇవిలేనివాడుఆశ్రమరహితుడగునుగావున ప్రాయశ్చిత్తమునకర్హుండగును.

శ్లో ॥ ఉదయాస్తమయంయావన్నావిప్రక్షణికోభవేత్ । నిత్యనైమిత్తికైర్యుక్తః కామ్యైశ్చాన్యైరగర్హితైః ॥

తా ॥ సూర్యోదయము మొదలుకొని సూర్యాస్తమయము వరకు నూరకయుండగూడదు - నిత్యనైమిత్తికకర్మంబులను - అనిషిద్ధంబులగు కామ్యాదికర్మంబులను జేయుచుండవలయు.

శ్లో ॥ స్వకంకర్మపరిత్యజ్య తదన్యత్కురుతేద్విజః । అజ్ఞానాదథవాలోభాత్సతేనపతితోభవేత్ ॥

తా ॥ ద్విజాతిని ఎఱుంగమిచేగాని, లోభముచేగాని వర్ణాశ్రమ ధర్మమునువిడిచి మఱియొకదాని నవలంబించువాడు పతితుండగును.

శ్లో ॥ ఉషఃకాలేచ సంప్రాప్తే శౌచంకృత్వా యథార్థవత్ । తతస్స్నానంప్రకుర్వీత దంతధావనపూర్వకం ॥

తా ॥ ఆఱుగడియలరాత్రి మిగిలియుండుకాలము ఉషఃకాలము, అప్పుడులేచి శౌచకృత్యములం దీర్చికొని దంతధావనము చేసికొని స్నానముసేయవలయు.

శ్లో ॥ అత్యంత మలినఃకాయో నవచ్ఛిద్ర సమన్వితః । స్రవత్యేవ దివారాత్రం ప్రాతస్స్నానం విశోధనం॥

తా ॥ ఈమనుష్యశరీరము మిక్కిలిమలినమైనది, రెండుకన్నులు, ముక్కురంధ్రములు, చెవులు, నోరు, గుదోపస్థంబులు, అనెడి తొమ్మిదిరంధ్రములతో గూడియున్నది, వీనినుండి రాత్రింబగళ్లు మలము గారుచుండును గావున ప్రాతఃకాలస్నానము వానినెల్లశోధించును.

శ్లో॥ క్లిద్యంతి హి ప్రసుప్తస్య ఇంద్రియాణి క్షరంతి వ । అంగాని స
మతాం గచ్ఛం త్యుత్తమా న్యధమైస్సహ ॥

తా.॥ నిద్రబోయినవాని కింద్రియములు ద్రవించి నీరు గారును, ఉ
త్తమములగు నవయవములు కూడ అధమావయవములతో సరిపోలియుండును.

శ్లో॥ గుణాదశ స్నానపరస్య సాధో రూపంచ తేజశ్చ బలంచ శౌ
చం। ఆయుష్య మారోగ్య మలోలుపత్వం దుస్స్వప్ననాశంచ మతిశ్చ మేధా ॥

తా॥ స్నానాభ్యాసము జేసెడి సత్పురుషునకు రూపము- తేజస్సు-
బలము- శుచిత్వము- ఆయుర్వృద్ధి- ఆరోగ్యము- స్థైర్యము- దుస్వప్ననా
శము- బుద్ధి- ధారణాశక్తి అనెడి పదిగుణములు గలుగును.

శ్లో॥ స్నానాదనంతరం తావ దుపస్పర్శన ముచ్యతే ॥

తా॥ స్నానము చేసినపిదప కుడిచేత నుదకమును దీసికొని మూడు
మారులు ఆచమనంబు నొనర్చవలయు.

శ్లో॥ మార్జనం జలమధ్యే తు ప్రాణాయామ స్తతః స్మృతః। ఉపస్థానం
తతః పశ్చా ద్గాయత్రీజప ఉచ్యతే॥

తా॥ జలములో మార్జనము చేసి కొనుటపిమ్మట ప్రాణాయామము
పిదప ఉపస్థానంబును, అటుపిమ్మట గాయత్రీమంత్రజపంబును జేయవలయు.

శ్లో॥ అస్నాతాశీ మలం భుంక్తే అజాపీ పూయశోణితే । అహు
తాశీ క్రిమీన్ భుంక్తే హ్యదత్వా విషమశ్నుతే ॥

తా.॥ స్నానములేక భుజించుట మలమును దినినట్లగును, జపము
లేక భక్షించుట చీమురక్తమును గుడిచినట్లగును, హోమములేకతినుట పు
రుగులదినినట్లగును, దానము చేయుకతినుట విషముగుల దినినట్లగును.

శ్లో॥ సంధ్యాహీనో౽శుచిర్నిత్య మనర్హస్సర్వకర్మసు। యదన్య
త్కురుతే కర్మ నతస్య ఫలభాగ్భవేత్ ॥

తా॥ సంధ్యావందనము నాచరింపనివాడశుచియై యేకర్మంబున
కును అర్హుండుగాడు, దీనినివిడిచి యేకర్మంబు నొనర్చినను సఫలంబుకాదు.

శ్లో ॥ యోనసంధ్యాముపాసీత బ్రాహ్మణోఽపివిశేషతః । జీవ
న్నేవసశూద్రస్స్యాన్మృతశ్శ్వాచాభిజాయతే ॥

తా ॥ సంధ్యావందనము నాచరింపనివాడుబ్రతికినంతకాలము శూ
ద్రుండై చరణించినవెనుక కుక్కయైపుట్టును బ్రాహ్మణునకీ దోషము విశేష
ముగ గలుగును.

శ్లో ॥ దేవకార్యం తతఃపశ్చా త్కుర్యాన్మంగళవీక్షణం ॥

తా ॥ పిమ్మట దేవకార్యమునొనర్చి తరువాత మంగళద్రవ్యముల
జూడవలయు.

శ్లో ॥ దేవకార్యం చపూర్వాహ్ణే మనుష్యాణాం మధ్యందినే । పి
తౄణామపరాహ్ణేతు కుర్యాదేతన్నియంత్రితః ॥

తా ॥ పూర్వాహ్ణంబున దేవకార్యంబును, మధ్యాహ్నంబున మ
నుష్యకార్యంబును, అపరాహ్ణంబున పితృకార్యంబును నియమంబుగ నాచ
రించవలయు.

శ్లో ॥ విపర్యయేతుతత్సర్వంవంధ్యాస్త్రీమైథునంయథా ॥

తా ॥ పూర్వోక్త క్రమమును తప్పి చేసినయెడ- గొడ్రాలితోడిసం
గమమువలెవ్యర్థమగు.

శ్లో ॥ మాతాపితాగురుర్భార్యా ప్రజాదీనస్సమాశ్రితః । అభ్యా
గతోఽతిథిశ్చాపి పోష్యవర్గఉదాహృతః ॥

తా ॥ తల్లి తండ్రి గురువు భార్య సంతానములు తన్నాశ్రయించి
యున్నదీనుడు అభ్యాగతుడు అతిథి (అగ్ని) వీరందరును పోష్యవర్గమన
బడుదురు.

శ్లో ॥ భరణంపోష్యవర్గస్య ప్రశస్తంస్వర్గసాధనం । నరకఃపీడనే
యస్మాత్తస్మాద్యత్నేనతంభరేత్ ॥

తా ॥ పోష్యవర్గమును భరించుట ప్రశస్తమయిన స్వర్గసాధన
మగును- పోష్యవర్గమునకు బీడగలుగ జేసినయెడ నరకముగలుగునుగావున
బోష్యవర్గమును బ్రయత్నముతో భరింపవలయు.

శ్లో ॥ సజీవతియఏవైకోబహుభిశ్చోపజీవ్యతే । జీవంతోపిమృతా స్త్వన్యే పురుషాస్స్వోదరంభరాః ॥

తా ॥ ఒకఁడెవ్వడనేకుల బోషించునో వాఁడే బ్రతికియుండు వాఁడు. తమయుదరమును మాత్రముపోషించుకొనువారు బ్రతికియున్నను చచ్చినవారలేయగుదురు.

శ్లో ॥ జ్ఞాతిర్బంధుజనఃక్షీణస్తథానాథస్సమాశ్రితః । అన్యోపిధనయుక్తస్యపోష్యవర్గఉదాహృతః ॥

తా ॥ జ్ఞాతి - బంధుజనుడు - ధనహీనుడు - ఆశ్రయించినఅనాథజనుడు- ఇతరుండు వీరందరును ధనవంతునికిపోష్య వర్గమనంబడుదురు.

శ్లో ॥ సజీవతిగుణాయస్యయస్యధర్మస్సజీవతి । బహ్వార్థేజీవితంయస్యకుటుంబార్థేతథాపునః ॥

తా ॥ సుగుణములు గలవాఁడును, ధర్మముఁజేయువాఁడును, అనేకులను పోషించుటకును కుటుంబమును భరించుటకును బ్రతుకువాఁడు బ్రతికియున్నవాఁడగును.

శ్లో ॥ దీనానాథవిశిష్టేభ్యోదాతవ్యంభూతిమిచ్ఛతా । అదత్తదోషాజ్జాయంతే పరభాగ్యోపజీవినః ॥

తా ॥ సంపదనుగోరువాఁడు దీనులు అనాథులుశిష్టులునగువారలకు దానముచేయుచుండవలయు- దానముచేయకుండుటవలన పరునిభాగ్యమువలనబ్రతికెడి దరిద్రులై పుట్టుదురు.

శ్లో ॥ దమోలజ్జాదయాక్షాంతి శ్శ్రద్ధాత్యాగః కృతజ్ఞతా । ఏతే యస్యగుణాస్సంతి గృహస్థోముఖ్యఉచ్యతే ॥

తా ॥ ఇంద్రియనిగ్రహము, నిందితకార్యములఁ జేయుటకుసిగ్గు, కనికరము, ఓర్పు, శ్రద్ధ, ఈవి, ఇతరుఁడుచేసిన యుపకారమును మఱువకుండుట, ఈగుణములుగల గృహస్థుఁడు ముఖ్యుఁడనబడును.

శ్లో ॥ సంవిభాగం తతఃకృత్వా గృహస్థశ్శేషభుగ్భవేత్ ॥

తా ॥ కావునగృహస్థుండు తమతోడివారికి దనయాహారమును పంచియిచ్చి మిగిలినదానిని భుజించవలయు.

శ్లో॥ ప్రదోషపశ్చిమౌయామౌ వేదాభ్యాసరతోనయేత్ । యామద్వయంశయానోహి బ్రహ్మభూయాయకల్పతే ॥

తా॥ రాత్రిమొదటిజామును తుదిజామును వేదాభ్యాసముతో గడుపవలయు, రెండు జాములు నిద్రించవలయు, ఇట్లుసేయువాడు బ్రహ్మప్రాప్తికి నుపయోగించును.

శ్లో॥ యథైవాత్మాపర స్తద్వద్ద్రష్టవ్యశ్శుభమిచ్ఛతా । సుఖదుఃఖానితుల్యానియథాత్మనితథాపరే ॥

తా॥ మేలునుగోరువాడు తానెట్టివాడో ఇతరుడును అట్టివాడేయని తలంపవలయు. తనయందు వలెనే యితరునియందును సుఖదుఃఖంబులు సరిగానుండును.

శ్లో॥ సుఖంవాయదివాదుఃఖం యత్కించిత్క్రియతేపరే। తతఃకృతంతుపునఃపశ్చాత్సర్వమాత్మనిసంభవేత్ ॥

తా॥ తాను ఇతరునికి సుఖమునుగాని దుఃఖమునుగాని కలుగజేసినయెడ తాజేసినదంతయునటు పిమ్మటదనకెతటస్థించును.

శ్లో॥ నక్లేశేనవినాద్రవ్యంద్రవ్యహీనేకుతఃక్రియా ।క్రియాహీనేకుతోధర్మోధర్మహీనేకుతస్సుఖం।సుఖంవాంఛతియస్సర్వ స్తస్యక్లేశఃఫలప్రదః

తా॥ ప్రయాసములేక ధనములభింపదు. ధనములేనియెడ సత్కర్మణంబునడువదు. సత్కర్మణంబులేనియెడధర్మణముకలుగదు. ధర్మములేక సుఖములభింపదు. అట్టిసుఖము ప్రయాసమువలన సిద్ధించునుకావునకార్యములయందుబాగుగగష్టించవలయు.

శ్లో॥ దానంచవిధినాప్రోక్తంకాలేపాత్రేగుణాన్వితే। సమమబ్రాహ్మణేదానం ద్విగుణంబ్రాహ్మణబ్రువే । సహస్రగుణమాచార్యే అనంతం వేదపారగే॥

తా॥ తగినకాలమునందు గుణవంతుడును సత్పాత్రమునగువానికి దానముచేయుట విధ్యుక్తము, బ్రాహ్మణుడుగాని వానికిచ్చుట సాధారణము. జాతిబ్రాహ్మణునికి దానముచేయుట దానికి రెండింతల ఫలముగలది.

ఆహ్వానలక్షణముగలవానికి సత్కరించుట సహస్రగుణఫలముగలది. వేదము సంపూర్ణముగాజదివి తెలిసికొనినవానికి దానముచేసిన అనంతఫలము గలుగును.

శ్లో॥ విధిహీనేతథాపాత్రే యోదదాతిప్రతిగ్రహం। నకేవలంహి తద్ద్యాద్విశేష మునునశ్యతి॥

తా॥ విధ్యుక్తముగాని పాత్రమునకుజేయుదానము దానముకాదు, తనపుణ్యమును గూడ జెఱచును.

శ్లో॥ వ్యసనాధికవిప్రేషు ధనాఢ్యేషుకదాచన। ఏవమస్యాప్యదాతవ్యం సర్వదానేష్వయంవిధిః॥

తా॥ జూదము మొదలగు వ్యసనముగలబ్రాహ్మణులకును, ధనాఢ్యులగువారికిని దానమెప్పుడును జేయగూడదు, కావున జక్కగవెదకిదానము చేయవలయు, అన్నిదానములయందు నిదియేవిధి.

శ్లో॥ మాతాపితృవిహీనంహి సంస్కారోద్వాహనాదిభిః। యస్థాపయతితస్యేహ పుణ్యసంఖ్యానవిద్యతే॥

తా॥ తల్లిదండ్రులు లేని వానికి ఉపనయన వివాహాది సంస్కారములుచేయించి స్థాపించినవారి పుణ్యము గణింప శక్యముగాదు.

శ్లో॥ గృహాశ్రమాత్పరోనాస్తిభార్యాయదివశానుగా। తదాధర్మార్థకామాఖ్యం త్రివర్గఫలమశ్నుతే॥

తా॥ భార్యస్వాధీనురాలుగనుండిన గృహస్థాశ్రమమునకంటె నెక్కువదేదియులేదు. అప్పుడుధర్మార్థకామంబులనుమూడునెడి పురుషార్థంబుల నొందును.

శ్లో॥ దుఃఖాగిరః కలిర్భేదశ్ఛిద్రపీడాపరస్పరం। ప్రతికూలకళత్రస్య ద్విదారస్యవిశేషతః॥

తా॥ ప్రతికూలభార్యగలవానికి దుఃఖకరములగు పలుకులు- కలహము- పొరపు- గృహచ్ఛిద్రములవలన పరస్పరముపీడయుగలుగును. ఇవి ఇద్దరుభార్యలుగలవానికి విశేషముగగలుగును.

శ్లో॥ రూపౌదార్యసమాయుక్తా విశాలకులసంభవా । ధర్మపత్నీ సమాఖ్యాతా నిర్దోషాయదిసాభవేత్ । దోషేసతిసదోషాస్యాదన్యథా న్యాగుణాన్వితా ॥

తా॥ సౌందర్యము ఔదార్యము గలదై సద్వంశంబున జనించి నిర్దోషురాలగు నదిధర్మపత్ని అనబడును, ఏనిమిటి సదోషుండయినచో తాను ను సదోషురాలగు నదియు,నట్లుగానిచో గుణవతియగునదియు కేవలభార్యయనబడును.

శ్లో॥ సంతుష్టోభార్యయాభర్తా భర్త్రాభార్యాతథైవచ । యస్మిన్నేతతుకులేనిత్యం కల్యాణంతత్రవైధ్రువం ॥

తా॥ ఏకులంబుననైనను, భార్యవలనభర్తయు, భర్తవలనభార్యయు సంతోషించుచు ప్రేమాతిశయంబులుగల్గి వర్తింతురో వారియందెల్లప్పుడు మంగళంబావహించియుండును.

స్త్రీరక్షణక్రమము.

శ్లో॥ పతిర్భార్యాంసంప్రవిశ్య గర్భోభూత్వేహజాయతే । జాయాయాస్తద్ధిజాయాత్వం యదస్యాంజాయతేపునః ॥

తా॥ భర్తశుక్లరూపముచే భార్యయందుప్రవేశించి గర్భస్థుడైపుత్రరూపముగబుట్టుచున్నాడు,దానంజేసి భార్యకు'జాయ,అనుపేరుగలిగె.

శ్లో॥ యాదృశంభజతేహిస్త్రీ సుతంసూతేతథావిధం। తస్మాత్ప్రజావిశుద్ధ్యర్థం స్త్రియంరక్షేత్ప్రయత్నతః ॥

తా॥ స్త్రీ ఎటువంటి పురుషునిబొందునో అటువంటిపుత్రునిగను ను కావునసంతానపరిశుద్ధికొరకు, భార్యనుపరపురుషసాంగత్యమును జెందనీయక కాపాడుచుండవలయు.

శ్లో॥ నకశ్చిద్యోషితశ్శక్తః ప్రసహ్యపరిరక్షితుం । ఏతైరుపాయయోగైస్తు శక్యాస్తాఃపరిరక్షితుం ॥ అర్థస్యసంగ్రహేచైవ వ్యయేచైతాని యోజయేత్ । శౌచేధర్మేన్నపక్త్యాంచ పారిణేయస్యరక్షణే ॥

తా॥ స్త్రీలను నిర్బంధించి కాపాడుటకెవ్వడును శక్తుండుగానేరడు, కావునద్రవ్యమునుదాచుట, కర్చుచేయుట, గృహభాండాదులశుద్ధి

చేయుట, అగ్నిశుశ్రూష, వంటచేయుట, గృహోపకరణములరక్షించుట అనునీ యుపాయయోగములచే కార్యములయందు వారలనియోగించి హితోపదేశములచేత మంచిమార్గమున జొప్పించి కాపాడవలయు.

శ్లో ॥ అదుష్టాంవినతాం భార్యాం యౌవనేయఃపరిత్యజేత్ । సప్తజన్మభవేత్ స్త్రీత్వం వైధవ్యంచపునఃపునః ॥

తా ॥ దుష్టురాలుకానిదియు అడకువగలదియు నగుభార్యను యౌవనకాలంబున విడిచిపెట్టినవాడు ఏడుజన్మములవరకు స్త్రీయైపుట్టి పలుమారు వైధవ్యమును జెందును.

శ్లో ॥ అనుకూలామవాగ్దుష్టాం దక్షాంసాధ్వీంప్రజావతీం । త్యజన్ భార్యామవస్థాప్యో రాజదండేనభూయసా ॥

తా ॥ అనుకూలురాలును, నోటిగర్వములేనిదియు, దానపూర్వకముగ లభించినదియు, పతివ్రతయు సంతానముగలదియునగు భార్యను అన్యస్త్రీలోలుడై విడిచినవాడు పలుమారు రాజదండనకు పాత్రుడగును.

శ్లో ॥ స్వదారాన్ త్యజతో మోహాన్ స్మరస్యాన్యాయమోచినః । ధర్మవంశపరిత్యక్తుర్నిష్కృతిర్నవిధీయతే ॥

తా ॥ పరస్త్రీసంగమ చౌర్య ద్యూత మద్యపానాద్యాసక్తిగలవాడై, త్రివర్గఫలమునకాధార భూతురాలగు నిజభార్యను అక్రమముగా విడిచినవాడు ధర్మవంశమును విడిచినవాడు గావున నట్టిపురుషాధమునకు ప్రాయశ్చిత్తమేలేదు.

శ్లో ॥ ఆజ్ఞాసంపాదినీందక్షాం వీరసూంప్రియవాదినీం। త్యజన్దాప్యస్తృతీయాంశమద్రవ్యోభరణంస్త్రియాః ॥

తా ॥ పతియాజ్ఞనుజరుపునదియు, సమర్థురాలును, వీరులగనునదియు, ప్రియాలాపములు గలదియునగుభార్యను వదలినయెడ పురుషుండామెకు తనఆస్తియందలి మూడవపాలును, ద్రవ్యములేనివాడు భరణమును, ఇయ్యవలయు.

శ్లో ॥ స్త్రీణాంనాస్తిపరిత్యాగో బ్రహ్మహత్యాదిభిర్వినా। తత్రాపి

గృహమధ్యేతు ప్రాయశ్చిత్తానికారయేత్ । పరిత్యక్తాచరేత్పాపం బహ్వాల్పంవాపికించన । తత్పాపంశతధాభూత్వా బాంధవాననుగచ్ఛతి । యావంతినారీరోమాణి తత్ప్రసూతికులేషుచ । తావద్వర్షసహస్రాణి పరిత్యాగాత్సపచ్యతే । కుంభీపాకేమహాఘోరే జ్ఞాతయఃపాపకర్మిణః । వసంతిస్త్రీపరిత్యాగాద్యావదాభూతసంప్లవం ॥

తా॥ బ్రహ్మహత్యాది ఘోరపాతకంబుల జేసిననేతప్పఇతరస్వల్పపాతకముల జేసినమాత్రమున స్త్రీలనుపరిత్యజింపగూడదు, అప్పుడును ప్రమాదముచే నింటిలోపల జరిగినయెడ ప్రాయశ్చిత్తము చేయవలయు, అజ్ఞానముచేబరిత్యజించినయెడ ఆస్త్రీచేయునట్టి స్వల్పపాపమైనను అత్యధికముగా బెఱిగి, ఆ స్త్రీశరీరమున నెన్నిరోమములుండునో అన్నివేలసంవత్సరములు ఆస్త్రీవంశమువారిని బంధువులను జెందును, స్త్రీపరిత్యాగము చేసినవాడును, వానిజ్ఞాతులును మహాఘోరంబగు కుంభీపాక నరకంబున ననేకవర్షంబులు పడియుందురు.

శ్లో॥ పితృమాతృపరిత్యాగీ సుహృజ్జనసుతత్యజః । అసిపత్రవనంచైవచండాలానాంశతంవ్రజేత్ ॥

తా॥ తండ్రి, తల్లి, బిడ్డలు, మిత్రులు, వీరినివిడుచువాడు అసిపత్ర నరకంబునబడి నూరుపర్యాయములు చండాలజన్మమునొందుచుండును.

శ్లో॥ నాశ్నీయాద్భార్యయాసార్థం నైవామీక్షేతచాశ్నతీం । క్షువతీంజృంభమాణాంవా నచాసీనాంయథాసుఖం ॥ నాంజయంతీంస్వకేనేత్రే నచాభ్యక్తామనావృతాం । నపశ్యేత్ప్రసవంతీంచ తేజస్కామోద్విజోత్తమః ॥

తా॥ పురుషుడేకకాలంబున భార్యతోగూడగూర్చుని భుజింపగూడదు, భార్యభుజించునపుడును, తుమ్ముసపుడును, ఆవలించునపుడును కాటుకపెట్టుకొనునపుడును, అభ్యంగముచేసికొనునపుడును, వస్త్రహీనురాలైయుండునపుడును, ప్రసవించునపుడును తేజస్కాముడగు ద్విజుడు చూడకూడదు.

శ్లో॥ నాన్నముద్యాదేకవాసానగ్నస్స్నానమాచరేత్ । నమూత్రంపథికుర్వీతనభస్మనినగోవ్రజే॥

తా॥ ఏకవస్త్రమునుధరించి భుజింపగూడదు,వస్త్రహీనుడైస్నానము చేయగూడదు, మార్గమునందును, భస్మమునందును, గోసమూహమునందును మూత్రవిసర్జనముచేయగూడదు.

శ్లో॥ ఉపానహౌచవాసశ్చ ధృతమన్యైర్నధారయేత్ । ఉపవీతమలంకారం స్రజంకరకమేవచ॥

తా॥ ఇతరునియొక్క పాదరక్షలను వస్త్రమును యజ్ఞోపవీతమును ఆభరణములను, పుష్పమాలను, ఉదకపాత్రమును, (పరునివాహనమును, పరునిభార్యను) అనుభవించినయెడల సంపదతొలగును.

శ్లో॥ లోష్టమర్దీతృణచ్ఛేదీ నఖఖాదీచయోనరః । సవినాశంప్రజత్యాశు సూచకోశుచిరేవచ॥

తా॥ వ్యర్థముగమట్టిపెళ్లలనునలుపుట, గడ్డిపోచలనుత్రుంచుట,నఖములగొరుకుట, కొండెములజెప్పట, అనాచారము ఈకృత్యముల జేయుటవలన చేటుగలుగును.

శ్లో॥ నాక్షైఃక్రీడేత్కదాచిత్తు స్వయంనోపానహౌహరేత్ । శయనస్థోనభుంజీతనపాణిస్థంనచాసనే । ఆర్ద్రపాదస్తుభుంజానో దీర్ఘమాయురవాప్నుయాత్ ॥

తా॥ ఒకానొకప్పుడును పాచికలు మొదలగువానిచే జూదమాడగూడదు. చెప్పులనుచేతపట్టుకొనిపోగూడదు. పడకమీదనుండియు, కేవలహస్తమునందునిచికొనియు, పీటమీదనునిచికొనియు భుజింపగూడదు,కాళ్లతడియారకమునుపు భుజించుచుండిన దీర్ఘాయుష్యముగలుగును.

శ్లో॥ పరాన్నేనతుభుక్తేన మైథునంయోధిగచ్ఛతి । యస్యాన్నంతస్యతేపుత్రా అన్నాచ్ఛుక్లంప్రవర్తతే ॥

తా॥ ఎల్లప్పుడు పరాన్నముచే జీవించుచు భార్యాసంగమ మొనర్చినపుడు జనించినపుత్రుడు అన్నప్రదాతపుత్రుడనబడును, అన్నముచే శుక్లముజనించునుగావున నిట్లూహించునది-

శ్లో ॥ ఆహితాగ్నిస్తుయోవిప్రో మద్యమాంసానిభక్షయేత్ । కాలరూపీకృష్ణసర్పో జాయతేబ్రహ్మరాక్షసః ॥

తా ॥ శ్రౌతాగ్నిగలిగి సదాచార సంపన్నుడగు బ్రాహ్మణుడు మద్యమాంసాదుల భక్షించినయెడ నల్లనికృష్ణసర్పముగను బ్రహ్మరాక్షసుడుగను జనించును.

శ్లో ॥ ఆహితాగ్నిస్తుయోవిప్రశ్శూద్రాన్నానిచభుంజతే । పంచతస్యప్రణశ్యంతి ఆత్మాబ్రహ్మత్రయోగ్నయః ॥

తా ॥ శ్రౌతాగ్నిగలబ్రాహ్మణుడు శూద్రాన్నమునుభుజించినయెడవానిస్వరూపము- వేదము- మూడు అగ్నులు ఈఐదును నశించిపోవును.

ఇతి శ్రీమానవధర్మచంద్రికాయాం ఆశ్రమధర్మ
సంగ్రహకథనం నామ
నవమోధ్యాయః.

దశమాధ్యాయము.

ఆశౌచప్రకరణము.

ఆశౌచస్వరూపము.

స్మృతిచంద్రికాయాం ॥ సపిండాదిజననేమరణేవాసతి యదప్రాయస్యందానాదికర్మస్వయోగ్యతా పాదకంపాపవిశేషాత్మకంవా తదాశౌచశబ్దేనబోధ్యతే ॥

తా ॥ జ్ఞాతులుమొదలగువారి జననమరణములవలన గలిగెడిమైలగాని, దానాదికర్మంబులయందు అనర్హత్వమునుసూచించెడి పాపవిశేషంబుగాని, ఆశౌచమనబడును.

ఆశౌచవర్జనీయకృత్యము.

శ్లో ॥ ఆశౌచేవర్జయేత్కర్మ నిత్యనైమిత్తికాదికం । ఆశౌచినస్తథాస్పర్శం స్పృష్ట్వాస్నానేనశుధ్యతి ॥

తా ॥ ఆశౌచమునందు నిత్యనైమిత్తికాది క్రియలనుచేయకూడదు, ఇతరులనుతాకకూడదు, ఆశౌచముగలవారినితాకినవారు స్నానముచేబరిశుద్ధులగుదురు.

ఆశౌచభేదములు.

వా॥తచ్చాశౌచంద్వివిధం జాతకంమృతకంచేతి ॥

తా ॥ అట్టియాశౌచము, జాతాశౌచము, (పురుడు) మృతాశౌచము (సూతకము) అని రెండుతెఱగులు.

వా॥తత్రప్రథమంస్రావపాత ప్రసూతిభేదేనత్రివిధం ॥

తా॥ స్రావాశౌచము- పాతాశౌచము- ప్రసూత్యాశౌచము అని జాతాశౌచము మూడువిధంబులు.

శ్లో ॥ ఆచతుర్థాద్భవేత్స్రావః పాతఃపంచమషష్ఠయోః । అతఊర్ధ్వంప్రసూతిస్స్యాద్దశాహంసూతకంభవేత్ ॥

తా ॥ గర్భిణీస్త్రీకి నాలుగు మాసములలోపల గర్భముపోయిన

యెడస్రావమనబడును, ఐదవఆఱవమాసమునందుపోయినయెడలపాతమనబడును, ఏడవమాసము మొదలుకొని ప్రసవమనబడును.

శ్లో ॥ స్రావేమాతుస్త్రిరాత్రంస్యాత్సపిండాశౌచవర్జనం । పాతే మాతుర్యధామాసం పిత్రాదీనాందినత్రయం ॥

తా ॥ మూడు నెలలలోపల గర్భస్రావముగలిగిన, మూడుదినములును, నాలుగవనెలయందుగలిగిన, నాలుగుదినములునుతల్లికిఆశౌచము.తండ్రికిస్నానముమాత్రము. నాలవమాసమున కఠినముగ స్రావమైనయెడతండ్రికి మూడుదినములును, సహోదరభ్రాతలకు స్నానముమాత్రము,జ్ఞాతులకేమియులేదు.మృదుస్రావమైనయెడతండ్రి-సోదరులుజ్ఞాతులువీరిలకు స్నానముమాత్రముచెప్పబడినది,గర్భపాతసమయమునన్నెన్నిమాసములో అన్నిదినములుతల్లికిని, తండ్రికిసోదరులకు జ్ఞాతులకుమూడుదినములునుఆశౌచము, గ్రామాంతరమునందు గర్భపాతముగలిగినయెడ తండ్రిమొదలగువారికిస్నానముమాత్రము-

సపిండాదులజాతాశౌచనిర్ణయము.

శ్లో । ప్రసూతౌతుసపిండానాంపూర్ణాశౌచముదీరితం । ఏకోదకానాంత్రిదినం సగోత్రాణాంనకించన । స్త్రీపుంస ప్రసవేమాతు ర్మాసవింశత్యహఃక్రమాత్ ॥ అస్పృశ్యత్వంతునైవాస్తి సూతకేసూతికాంవినా । శావాశౌచేతుసర్వేషామస్పృశ్యత్వంసదాభవేత్ । సూతకీమృతకీచైవన స్పృశేతాంపరస్పరం ॥

తా ॥ జాతాశౌచము సపిండులకు (జ్ఞాతులకు) పదిదినములును, ఏకోదకులకు మూడుదినములును, ఆశౌచము. సగోత్రులకు ఆశౌచములేదు. స్త్రీనిప్రసవించినపుడు తల్లికొకమాసమును, పుత్రుని ప్రసవించినపుడు ఇరువదిదినములును ఆశౌచము కావున ఆలోపలనగ్నికర్మలజేయజనదు. పురిటియందు,ప్రసవించినస్త్రీనిదప్ప ఆశౌచముగలవారిని ఇతరులుతాకిననుదోషములేదు. (పుత్రుడుజనించినవెనుక సచేలస్నానముచేయువరకు తండ్రినితాకకూడదు.) ప్రసవించినస్త్రీకి దగ్గరకు గూడపోదగన్ని అత్యం

తాశౌచము పదిదినములు. మృతాశౌచముగలవారిని తాకగూడదు-సూతకముగలవాడును పురుడుగలవాడును ఒకరినొకరుతాకగూడదు.

సపిండాదిస్వరూపము.

వా ॥ పితృపితామహప్రపితామహాః దయస్సప్త పూర్వాః పురుషాః, పుత్రపౌత్రాదయస్సప్త పరాఃపురుషాస్సపిండాఇత్యుచ్యంతే । సంతానభేదేపియతః ప్రభృతిద్వౌవా బహవోవాసంతానాః ప్రవృత్తాస్సకూటస్థః । కూటస్థప్రభృతిగణితానానా సంతానవర్తినోప్యేకగోత్రానుప్రవిష్టాస్సప్తపూరుషాః పరస్పరంసపిండాః ॥ అష్టమప్రభృతి చతుర్దశపర్యంతా ఏకగోత్రానుప్రవిష్టాస్సమానోదకాః । పంచదశప్రభృతి ఏకవింశతిపర్యంతాస్సగోత్రాః॥

తా ॥ ఒకపురుషునికి ఇద్దరుగాని బహుమందిగాని జనించినయెడ వారిపరంపరకు ఆపురుషుడుకూటస్థుడగును. అట్టికూటస్థుడు మొదలుకొని పుత్రపౌత్రాదిక్రమమున నేడుగురివరకును, పితృపితామహాదిక్రమముగనేడుగురివరకునుపరస్పరముసపిండులనబడుదురు. ఎనిమిదవపురుషుడు మొదలుకొని పదునాలుగవపురుషునివరకుసమానోదకులనబడుదురు. అటుపిమ్మటఇరువదియొకపురుషునివరకు సగోత్రులనబడుదురు.

వా ॥ అనూఢాస్త్రియస్తుకూటస్థప్రభృతిత్రిపూరుషపర్యంతాస్సపిండాః । తతస్త్రిపూరుషపర్యంతాస్సమానోదకాః । సప్తమప్రభృతి సగోత్రాః॥

తా ॥ పెండ్లికాని స్త్రీలుకూటస్థుడాదిగాగల ముగ్గురివరకును సపిండలనబడుదురు నాలవవాడుమొదలుకొని ముగ్గురివరకును సమానోదకలు. ఆవలసగోత్రలనబడుదురు.

చాతుర్వర్ణ్యాశౌచనిర్ణయము.

వా ॥ బ్రాహ్మణస్యసపిండానాం జననమరణయోర్దశాహమాశౌచం ద్వాదశాహం రాజన్యస్య పంచదశాహం వైశ్యస్యమాసంశూద్రస్య॥

తా ॥ సపిండులలో జనన మరణాశౌచములు వచ్చినప్పుడు బ్రాహ్మ

ణులు పదిదినములును, క్షత్రియులు ౧౨ దినములును, వైశ్యులు ౧౫ దినములును, శూద్రులు ౩౦ దినములును ఆశౌచము నవలంబించవలయు.

పితృగృహమున పుత్రికప్రసవించినపుడు.

వా ॥ పితృగృహేపుత్రికాప్రసూతాచేన్మాతాపితృభ్రాతౄణాం త్రిరాత్రం । జ్ఞాతీనామేకరాత్రం ॥

తా ॥ పితృగృహంబున బుత్రికపుత్రుని ప్రసవించినయెడల తల్లితండ్రి అన్నదమ్ములువీరికి మూడుదినములును వారిజ్ఞాతులకొకదినంబును ఆశౌచము. ఇతరగృహమునందు బ్రసవించినయెడగర్భిణియొక్క తలిదండ్రులకు లేదు. ఇతరగృహమునందుబ్రసవించినపుడు పురిటికయ్యెడివెచ్చమును తండ్రియొసంగినయెడ మూడుదినములు ఆశౌచముకలదు.

వా ॥ కన్యాజననేతుపక్షిణ్యాశౌచం । కిమపినాస్తీతికేచిత్ ॥

తా ॥ స్త్రీప్రజనుగనినయెడల ఒకటిన్నరదినము-అదియులేదనికొందఱుఋషులుచెప్పిరి.

దూరశ్రుతజాతాశౌచము

వా ॥ దూరవృత్తం పుత్రజననం జ్ఞాతిజననంవాదశాహమధ్యేశ్రుతంచేద్దశాహశేషేణైవశుద్ధిః । దశాహాదూర్ధ్వంశ్రుతం చేత్పితు స్సచేల స్నానమాత్రం । భ్రాతౄణాంజ్ఞాతీనాంకిమపినాస్తి । సమానోదకానాం తు త్రిరాత్రమధ్యే జననశ్రవణే త్రిరాత్రశేషేణశుద్ధిః । తదూర్ధ్వంశ్రవణేకిమపినాస్తి ॥

తా ॥ పుత్రజననమునుగాని జ్ఞాతిజననమునుగానిపరదేశమునందుండి పదిదినములలోపల వినినయెడల అందుశేషించినదినములకు పురుడుపట్టవలెను. పదిదినములకుమీద వినినయెడ తండ్రికి సచేలస్నానముమాత్రము. అతనిభ్రాతలకు జ్ఞాతులకును అదియుబనిలేదు. ఏకోదకులుమూడుదినములలోపల వినినయెడ అందుశేషించిన దినములకుమాత్రము ఆశౌచముపట్టవలెను. అటుపిమ్మటవినినయెడ ఆశౌచమేలేదు.

శిశుమరణమునందు.

వా ॥ జాతస్యశిశోర్నాభిచ్ఛేదాత్పూర్వం మరణేమాతుర్దశరాత్రం జాతాశౌచం । పిత్రాదీనాం సర్వేషాం త్రిరాత్రంజాతాశౌచందశరాత్రంవా । మృతకాశౌచంతుస్నానమాత్రాన్నివర్తతే ॥ నాభిచ్ఛేదానూర్ధ్వంమరణే మాతాపితృభ్రాతౄణాం జన్మదినాహశేష పర్యంతం మృతకాశౌచం । జ్ఞాతీనాందశరాత్రంజాతాశౌచమేవ ॥

తా ॥ నాభిచ్ఛేదనమునకు బూర్వము శిశువు మృతిబొందినయెడ తల్లికి పదిదినములు పురుడుండును. పితృసోదరజ్ఞాతులకు మూడుదినములు జాతాశౌచము. పదిదినములని కొందరువచించిరి.మరణాశౌచము స్నానముతోనే నివర్తించును నాభిచ్ఛేదనానంతరము పదిదినములలోపలనేదినమునందు శిశువుమరణించినను శేషించిన దినములకుమాత్రము తలిదండ్రులకుసోదరులకు మరణాశౌచమున్నది. జ్ఞాతులకు పదిదినములు జాతాశౌచము మృతకాశౌచము స్నానముతోవదలును.

వా ॥ మృతప్రసవేమాతుర్దశరాత్రంమృతకాశౌచం।పిత్రాదీనాం సర్వేషాం దశరాత్రంజాతాశౌచమేవ ॥

తా ॥ మృతశిశుజననమునందు పదిదినములు తల్లికిసూతకము. పిత్రాదిజ్ఞాతులకు జాతాశౌచము మాత్రము పదిదినములుండును. మృతాశౌచము స్నానముచే దొలగును.

ద్రావిడులలో.

వా ॥ ద్రావిడానాంతు కన్యాజననేమాతాపితృభ్రాతౄణాం పితృవ్యతత్పుత్రయోః పితామహతద్భ్రాత్రోశ్చాశౌచం అన్యేషాంకిమపినాస్తి । పితృవ్యాభిన్నోదరశ్చేత్తస్యైవాశౌచం । తత్పుత్రస్యాశౌచంనాస్తి । సూతికాయాస్త్రీప్రసవేచత్వారింశద్దినాన్యాశౌచం । పుంప్రసవే మాసమాశౌచం ॥

తా ॥ ద్రావిడులకు స్త్రీసంతానముగలిగినపుడుతల్లితండ్రి అన్నదమ్ములు పినతండ్రివారిపుత్రులు తాతలుపినతాతలు వీరలకుదప్పనితరులకు

జ్ఞాతాశౌచములేదు, భిన్నోదరుడగుపినతండ్రియొక్క కొడుకులకును ఆశౌచములేదు, స్త్రీప్రసవమునందు నలువదిదినములును, పుంప్రసవమునందుముప్పదిదినములునుతల్లికిజాతాశౌచము.

వా ॥ పితృగృహేపుత్రీప్రసూతాచేత్తస్యాతాపిత్రోస్త్రిరాత్రం తద్భ్రాతురేకరాత్రం । జ్ఞాతీనాంకిమపినాస్తి ॥

తా ॥ తండ్రియింటబ్రసవించినయెడతలిదండ్రులకుమూడుదినములును,అన్నదమ్ములకొకదినంబును ఆశౌచముగలదు, జ్ఞాతులకేమియులేదు.

వా॥ దశాహమధ్యే శిశుమరణే మాతాపిత్రోర్దశాహశేషపర్యంతం మృతకాశౌచం । భ్రాతుర్జాతాశౌచమేవ । దశమదినేశిశుమరణేమాతాపిత్రోర్దశాహాదూర్ధ్వంద్విరాత్రం। తస్మిన్నేవదినే అష్టమయామేశిశుమరణేత్రిరాత్రం । అన్యత్సర్వంసమానం ॥

తా ॥ పదిదినములలోపలశిశువుమరణించినయెడ పుట్టినదినముమొదలుకొనిపదిదినములవరకు తలిదండ్రులకుమృతాశౌచము,అన్నదమ్ములకుపురుడుమాత్రముండును. పదియవనాడు శిశువుమరణించినయెడపిదప రెండుదినములాశౌచముపట్టవలయు, పదియవదినమునందెనిమిదవజామున శిశువుమరణించినయెడమూడుదినములాశౌచము,మిగిలినదంతయుసమానము.

అనుపనీతమరణమున.

శ్లో ॥ అర్వాగుపనయాత్పిత్రోర్భ్రాతౄణాంచదినత్రయం । అర్వాగ్దంతోద్గమాచ్చైలాత్తదోపనయనాత్క్రమాత్ । సద్యోదినంత్రిరాత్రంచసపిండానాంప్రకీర్తితం । దహనేతుత్రిరాత్రంస్యాదాశౌచమపిగోత్రిణాం । అజాతదంతదహనే త్యాగేచైకాహముచ్యతే । అతిక్రాంతంతూపనయాదర్వాజ్ఞాస్త్యేవకస్యచిత్ ॥

తా ॥ ఉపనయనముకాకమునుపు బాలుడుమరణించినయెడ మాతాపితృభ్రాతృవులకు జ్ఞాతులకుమూడుదినములు ఆశౌచము - దంతములురాకమునుపుశిశువుమరణించినయెడ జ్ఞాతులకుస్నానముతోసరి, పుట్టువెండ్రుకలుతీయకముందైనయెడనొకదినము, ఉపనయనముకాకముందైనయె

డలమూడుదినములును జ్ఞాతులకాశౌచముగలదు, అనుపనీతమృతశిశువును దహనముచేసినపక్షమున మూడుదినములును,పండ్లురాకమునుపుదహనమునుగాని త్యాగమునుగాని చేసినపుడు ఒకట-దినమును జ్ఞాతులకాశౌచము, అనుపనీతమరణమునందు కాలాంతరాశౌచము పిత్రాదిజ్ఞాతులకందరకు లేనేలేదు, అనుపనీతునికి దహనాదిసంస్కారములను దేశాచారమునననుసరించిచేయవలయు.

కన్యామరణమున.

శ్లో ॥ అనూఢాయా మృతౌపిత్రో ర్భ్రాతౄణాం చదినత్రయం । దినమాదంతజననా ద్రితిధర్మవిదోవిదుః । జ్ఞాతీనాంస్నానమాచౌలా దావాగ్దానాద్దినంభవేత్ । వాగ్దానేతుత్రిరాత్రంస్యాత్పితృభర్తృకులద్వయోః। అనూఢాచేద్రజఃపశ్యే ద్దశాహంతన్మృతౌభవేత్ ॥

తా ॥ పెండ్లిగాని కన్యకమరణించినపుడు మాతాపితృ భ్రాతలకు మూడుదినములాశౌచము, దంతములురాకముందైనయెడనొకట-దినంబని కొందరువచించిరి- దంతములువచ్చినతరువాత చౌలకర్మకాకమునుపు మరణించినయెడ జ్ఞాతులకుస్నానముతోసరి. చౌలకర్మఅయినది మొదలుకొనిగాని, మూడవసంవత్సరము మొదలుకొనిగాని వాగ్దానములోపల మరణించెనేని జ్ఞాతులకొకట-దినంబును, వాగ్దానము మొదలు వివాహములోపలమరణించెనేని తండ్రివంకవారికిని పెనిమిటివంకవారికిని మూడుదినములాశౌచము. పెండ్లికాకమునుపు రజస్వలయై మరణించినయెడల నందరికినిపదిదినములాశౌచము.

ఉపనీతమృతాశౌచము.

శ్లో ॥ ఉపనీతమృతౌపూర్ణం సర్వేషాంమృతకంభవేత్ । సకోదకానాంత్రిదినం సగోత్రాణాంతుమజ్జనం ॥

తా॥ ఉపనీతుడు మరణించినయెడ పిత్రాదులకు సపిండులకుసంపూర్ణాశౌచము- సమానోదకులకు మూడుదినములుసూతకము - సగోత్రులకుస్నానముతోసరి- అనుపనీతుడు మరణించినపుడును వివాహముకాని కన్యకమరణించినపుడును, వివాహముకానివారు మరణించినపుడును సమానోదకులకు స్నానముతోసరి.

మాతామహ్యాదిమరణమున.

వా ॥ మాతామహీ మాతామహ మాతృష్వసృమాతుల మాతులానీదౌహిత్రభాగినేయానాం సన్నిధానమరణేత్రిరాత్రం । అసన్నిధానేపక్షిణీ॥

తా ॥ అమ్మమ్మ, అమ్మతండ్రి, పినతల్లి, పెదతల్లి, మేనమామ, అత్తనికొడుకు, మేనల్లుడు, వీరుమరణించినపుడు మూడు దినములు, దేశాంతరమునందుండి వినినయెడల ౧౺ దినము సూతకము.

శ్వశ్రూశ్వశురమరణమున.

వా ॥ శ్వశ్రూశ్వశురయోస్సన్నిధానే జీవద్భార్యస్యజామాతుస్త్రిరాత్రం, అసన్నిధానేపక్షిణీ । మృతభార్యస్యజామాతుస్సన్నిధానేప్యేకరాత్రం । భార్యాసంతతౌస్థితాయాంతుత్రిరాత్రం ॥

తా ॥ భార్యయుండునపుడు అత్తమామలుమరణించినయెడ మూడుదినములు, దేశాంతరమునవినినయెడల ౧౺ దినము, అత్తమామలుసమీపమునందు మరణించినపుడు అపత్నీకునకు ఒకటి రాత్రిసూతకము, భార్యయున్నను లేకున్నను సంతానముండినయెడల మూడుదినములు సూతకము.

ఆచార్యాదిమరణమున.

వా ॥ ఆచార్యతత్పుత్రతత్పత్నీనాం మరణేసన్నిధానేత్రిరాత్రం అసన్నిధానేపక్షిణీ। శిష్యస్యసన్నిధానమరణే ఆచార్యాదీనామప్యేవమేవ॥

తా ॥ గురువు- గురుపుత్రుడు- గురుభార్యవీరుమరణించినపుడు శిష్యునకుమూడుదినములుసూతకము-దేశాంతరమునవినినయెడ౧౺ దినము-శిష్యునిమరణమునందాచార్యాదులకును పైప్రకారమే సూతకము.

పుత్రీ మరణమున.

వా ॥ వివాహాదూర్ధ్వంపితృగృహేపుత్రీమరణే మాతాపితృభ్రాతౄణాం మసూథభగినీనాంచత్రిరాత్రం । జ్ఞాతీనామేకరాత్రం భ్రాతృపత్నీనాంస్నానమాత్రం ॥ ద్రావిడానాంతుమాతాపిత్రోస్త్రిరాత్రంభ్రాతృభగినీనామేకరాత్రం జ్ఞాతీనాంకిమపినాస్తి ॥

తా ॥ వివాహితస్త్రీ, తండ్రియింటమరణించినపుడు తల్లితండ్రి అన్నదమ్ములు పెండ్లికాని చెల్లెండ్రువీరలకుమూడుదినములు దాయాదులకు ఒకదినమునుసూతకము, అన్నదమ్ముల భార్యలకుస్నానముతోసరి. ద్రావిడులలోతలిదండ్రులకు మూడుదినములు, అన్నదమ్ములకు చెల్లెండ్రకు నొక్కదినము, దాయాదులకేమియులేదు.

వా ॥ యదిమాతాపితృభ్రాతరో విభక్తాభిన్నగృహవాసినశ్చేత్ పితృగృహేమరణేపిత్రోరేవత్రిరాత్రం । భ్రాతృగృహేచేద్భ్రాతురేవత్రిరాత్రం । జ్ఞాతిగృహేచేత్తేషామేకరాత్రం । అన్యత్రమరణేమాతాపితృభ్రాతౄణాంపక్షిణీ ।జ్ఞాతీనాంకిమపినాస్తి ॥

తా ॥ పితాపుత్రులువిభక్తులై వేర్వేరుగృహమునందుండినపుడు ఎవరియింటమరణించునోవారికి మూడుదినములుసూతకము, తక్కినవారికి ఒకదినము, జ్ఞాతులయింటమరణించినపుడు పిత్రాదులకొక్కదినమును జ్ఞాతులకుమూడుదినములును, అన్యగ్రామమునజరిగినయెడ మాతాపితృభ్రాతలకు౧౺దినము, జ్ఞాతులకేమియులేదు.

మాతాపితృమరణమున.

వా ॥ స్వగృహేపరగృహే వా మాతాపిత్రోర్మరణేపుత్ర్యాస్త్రిరాత్రం ॥

తా॥ తలిదండ్రులుఎక్కడమరణించినను కూతురికిమూడుదినములు సూతకము.

సహోదరమరణమున.

వా॥ భగినీగృహేభ్రాతృమరణే భగిన్యాస్త్రిరాత్రంపరగృహే పక్షిణీ । గ్రామాంతరే ఏకరాత్రం ॥

తా ॥ సోదరమరణము చెల్లెలింట జరిగినపుడు చెల్లెలికిమూడుదినములు, ఇతర గృహంబున జరిగినయెడ చెల్లెలికి ౧౺ దినము. దేశాంతరమునందైనయెడ నొక్కదినము సూతకము.

స్యాలాదిమరణమునందు

వా ॥ భగినీపతేస్తు స్వగృహేపరగృహేవా స్యాలమరణే ఏకరాత్రం । స్యాలపుత్రమరణేప్యేకరాత్రం ॥

తా ॥ భార్యయొక్క అన్నదమ్ములమరణమునందును వారిపుత్రులమరణమునందును, ఒక్కదినము సూతకము, గ్రామాంతరంబున జరిగిన యెడస్నానముతోసరి.

అనుపనీతభ్రాత్రాదిమరణమునందు.

వా ॥ అనుపనీత భ్రాతృమరణే సన్నిధానేపి భగిన్యాస్స్నానమాత్రం । భ్రాతృపుత్రమరణేప్యేవమేవ ॥

తా ॥ ఒడుగుకాని తమ్ముడు మేనల్లుడు వీరు ఏకగ్రామంబున మరణించినపుడు స్త్రీకిస్నానముతోసరి.

భగినీమరణమునందు.

వా ॥ భ్రాతృగృహే భగినీమరణే భ్రాతుస్త్రిరాత్రం । పరగృహేపక్షిణీ । గ్రామాంతరే ఏకరాత్రం ॥

తా ॥ చెల్లెలిమరణము అన్నదమ్ములయింటజరిగినయెడవారికిమూడుదినములును, ఇతరునియింట జరిగిన ౧౼ దినమును, ఇతరదేశంబున జరిగిన నొక్కదినంబును ఆశౌచము.

దత్తపుత్రమరణమునందు,

వా ॥ దత్తపుత్ర మరణేపూర్వా పరపిత్రోస్తత్పుత్రాణాంచ త్రిరాత్రం । అసన్నిధానేత్వేకరాత్రం । పితృద్వయజ్ఞాతీనాం సన్నిధానేచైకరాత్రం । అసన్నిధానేస్నానమాత్రం । అనుపనీతదత్తపుత్ర మరణేతు సన్నిధానేపిస్నానమాత్రం । దత్తస్యపుత్రజననే మరణేవా ఉపనయనాత్పరమపి జనకవర్గస్య స్నానమాత్రం । దత్తస్యజనకపితృమరణేత్రిరాత్రం। ప్రతిగృహీతృపితృమరణే దశరాత్రం తన్మరణేప్రతిగృహీతురపిదశరాత్రం। యదిదత్తస్వీకారానంతరం జాతఔరసపుత్రస్సంసర్త్తాతదా దత్తస్యత్రిరాత్రమేవ ॥

తా ॥ అనుపనీత దత్తపుత్రమరణమునందు జనకతండ్రికి పెంపుడు తండ్రికి వానిపుత్రులకును మూఁడుదినము లాశౌచము. దేశాంతరమునందైనయెడల నొకదినము ఉభయజ్ఞాతులకు సమీపమునందొక్క రాత్రి, దూరపుజ్ఞాతులకు స్నానముతోసరి- దత్తపుత్రుఁడుపనయనముగాక సమీపమున మరణమునొందినను జ్ఞాతులకు స్నానమతోసరి, దత్తునకుపుత్రుఁడుపుట్టినను ఉపనీతుఁడైమరణించినను జనకపితృసంబంధిజ్ఞాతులకుస్నానముతోసరి. జనకపితృమరణమునందు దత్తపుత్రునకు మూఁడుదినములు సూతకము. ఉపనీతుడగు దత్తుఁడుగాని ప్రతిగృహీతగానిమరణించినపుడు పరస్పరముపదిదినములాశౌచము, దత్తతజరిగిన పిదప ఔరసపుత్రుఁడు కలిగికర్మలనడుపుచుండునపుడు పితృమరణమునందు దత్తునకు మూఁడుదినములు సూతకము.

ఆత్మబంధ్వాదిమరణమునందు.

వా ॥ ఆత్మబంధూనాం మాతృబంధూనాం పితృబంధూనాంచమరణేసన్నిధానేపక్షిణీ । అసన్నిధానే త్వేకరాత్రం॥

తా ॥ ఆత్మబంధువులు- పితృబంధువులు- మాతృబంధువులు- వీరలు దగ్గఱ మరణించినప్పుడు౧½ దినము--దేశాంతరమునందుజరిగినయెడఒక దినము సూతకము.

సాపత్న్యమాతృవర్గమరణమునందు.

వా॥ సాపత్న్యమాతృవర్గమాతులాదేర్మరణేసన్నిధానే ఏకరాత్రం । అసన్నిధానేస్నానమాత్రం॥

తా॥ సవతితల్లిసహోదరులు మొదలగువారు మరణించినపుడు సమీపమునందొకదినము దేశాంతరమునందైనయెడస్నానముతోసరి.

దత్తప్రతిగ్రహీతృవర్గమాతులాదిమరణమునందు.

వా ॥ దత్తస్య ప్రతిగ్రహీతృ వర్గస్యమాతులాదేర్మరణే దత్తస్యసన్నిధానే ఏకరాత్రం అసన్నిధానేస్నానమాత్రం దత్తజనకవర్గస్యమాతులాదేర్మరణే సన్నిధానే ఏకరాత్రం॥

తా ॥ పెంపుడుతల్లియొక్క అన్నదమ్ములు మొదలగువారు మర

ణించినపుడు దత్తపుత్రునకు సమీపమునందొకదినము, అన్యగ్రామమునందు స్నానముతో సరి, దత్తునకు జనకతల్లిదండ్రులు మరణించినపుడు ఒకటి దినము సూతకము ఇతరగ్రామమునందు స్నానముతో సరి.

సపత్నీపుత్ర్యాదిమరణమునందు.

వా॥ సపత్నీపుత్రీమరణే సాపత్న్యమాతురేకరాత్రం। మాతృసపత్నీమరణే సపత్నీపుత్ర్యా అప్యేకరాత్రం అసన్నిధానే స్నానమాత్రం॥

తా॥ సవతికూతురు మరణించినపుడు సవతితల్లికి ఒకదినము, సవతితల్లి పోయినపుడు సవతికూతునకు ఒకదినము, దూరమునందైనయెడ స్నానముతో సరి.

అసపిండమరణమునందు.

వా॥ దౌహిత్రభాగినేయవ్యతిరిక్తానామసపిండానాముపనయనాత్పూర్వం మరణే సన్నిధానేపి స్నానమాత్రం। దౌహిత్రభాగినేయయోస్తు ప్రాగుపనయనాన్మరణే పక్షిణీ। తదూర్ధ్వం త్రిరాత్రం చౌళాత్పూర్వం తు స్నానమాత్రం॥

తా॥ దౌహిత్రుడు మేనల్లుడు వీరలు దక్క తక్కిన యనుపనీతులగు అసపిండులు సమీపమున మరణించిన స్నానముతో సరి, దౌహిత్రుడు, మేనల్లుడు, వీరు అనుపనీతులై మరణించినపుడు ౧½ దినము, ఉపనీతులైనయెడ త్రిరాత్రము, చౌలముగాక మరణించినపుడు స్నానముతో సరి.

వా॥ మాతృష్వస్రాదీనామసపిండస్త్రీణాం వివాహాత్పూర్వం మరణే సన్నిధానేపి స్నానమాత్రం॥

తా॥ అసపిండలగు పినతల్లి మొదలగుస్త్రీలు అవివాహితలై దగ్గర మరణించినను స్నానముతో సరి.

జామాతృమరణమునందు.

వా॥ జామాతృమరణే సన్నిధానే పక్షిణీ। అసన్నిధానే త్వేకరాత్రం తస్యైవ స్వగృహే మరణే త్రిరాత్రం।

తా॥ అల్లుని మరణము సమీపమున జరిగిన ౧౪ దినములు దూరమున జరిగిన నొకదినము. తనయింటమరణించినయెడ మామకు మూడుదినములు సూతకము.

వా॥ యోనిసంబంధేషు యేయే పురుషాస్తత్పత్నీనాం మరణేసన్నిధానేపి స్నానమాత్రం। మాతులాన్యాస్తు విశేష విధానాత్త్రిరాత్రం। యోనిసంబంధేషు యాస్త్రియస్తద్భర్తృమరణేపి స్నానమాత్రం॥

తా॥ యోనిసంబంధముగల పురుషులయొక్క భార్యలును, అట్టి స్త్రీలయొక్క భర్తలును మరణించినపుడు స్నానముతో సరిపోవును. మేనమామభార్య మరణించినపుడు మూడుదినములుండవలెను.

గురుశిష్యులకు.

వా॥ జప్యమంత్రోపదేష్టరిమృతే సన్నిధానే ఏకరాత్రం। అసన్నిధానే సజ్యోతిః, తచ్ఛిష్యమృతౌ తస్యాపితథైవ॥

తా॥ మంత్రోపదేశము నొనర్చినగురువు సమీపమున మరణించినపుడు శిష్యునకొకరాత్రిసూతకము. దూరమునందైనయెడ విన్నదిమొదలు దీపమును జూచువరకు సూతకము. శిష్యుడుమరణించినపుడుగురువునకు నాప్రకారమెయగును.

వా॥ పరిణీతానాంస్త్రీణాం మాతాపితృభ్రాతృపుత్రాన్వినా పితృవర్గ్యబంధుమరణే స్నానమాత్రమితి ధర్మప్రవృత్త్యనుసారిణ ఆంధ్రాదయః। ఇతరేతుపక్షిణ్యాదికమాచరంతి। ద్రావిడాస్తు సర్వసాధారణ్యేన పరిణీతాస్త్రియస్తత్ప్రతియోగినశ్చపక్షిణ్యాదికమాచరంతి॥

తా॥ పెండ్లిఅయినస్త్రీలు మాతాపితృభ్రాతృపుత్రులకు దప్ప తక్కిన పితృవర్గబంధువుల మరణమునందు స్నానమాత్రము నాచరింపవలయునని ధర్మప్రవృత్తియందు జెప్పబడినది. కొందరు పక్షిణ్యాద్యాశౌచమునవలంబించుచున్నారు. ద్రావిడులలోవిశేషముగా వివాహితస్త్రీలు వారిప్రతియోగినులును ఒకరికొకరు పక్షిణ్యాద్యాశౌచమునుపట్టుచున్నారు.

అతిక్రాంతాశౌచనిరూపణము.

శ్లో॥ తత్రదాశౌచమాఖ్యాత మతిక్రాంతమనేకధా ।

తా॥ జ్ఞాతులమరణకాలమును అతిక్రమించివినినపుడట్టిసూతకమనేకవిధములగును.

వా॥ జ్ఞాతీనాంమరణందశాహామధ్యే శ్రుతంచేద్దశాహశేషేణశుద్ధిః దశాహాదూర్ధ్వంతుమాసత్రయమధ్యేత్రిరాత్రం । తతష్షణ్మాసమధ్యేపక్షిణీ । తతస్సంవత్సరపర్యంతమేకరాత్రం సంవత్సరాదూర్ధ్వంతు స్నానమాత్రం। నవమాసాదూర్ధ్వంస్నానమాత్రమిత్యేకే॥

తా॥ మరణించినదినము మొదలుకొని పదిదినములలోపలజ్ఞాతిమరణ వృత్తాంతమునువినినయెడ శేషించినదినములయందుసూతకముపట్టవలెను. పదిదినములుగడచినవెనుక మూడునెలలలోపల వినినయెడ మూడుదినములును అటుపైని ఆరునెలలలోపల వినినయెడ ౧½ దినము, అటుతరువాత సంవత్సరము ముగియులోపలవినినయెడ నొకరాత్రియు సూతకము, సంవత్సరము అయినపిదప స్నానముతోసరి. మరణించిన తొమ్మిదిమాసములకుపైనవినినయెడ స్నానమాత్రమని కొందరు.

వా॥ త్రిరాత్రాశౌచినాంమరణం త్రిరాత్రమధ్యేశ్రుతంచేత్తచ్ఛేషేణశుద్ధిః। త్రిరాత్రేతిక్రాంతేస్నానమాత్రం॥

తా॥ త్రిరాత్రసూతకముగలవారు మూడు దినములలోపల వినినయెడల శేషించినదినములయందు సూతకముపట్టవలెను, మూడుదినములు అయినపిమ్మటవినినయెడ స్నానముతోసరి.

వా॥ పక్షిణ్యాశౌచినాంతు మరణం పక్షిణీ మధ్యేశ్రుతంచేత్తచ్ఛేషేణశుద్ధిః । పక్షిణీకాలేతిక్రాంతేస్నానమాత్రం । యావజ్జీవం పక్షిణీత్యేకే ॥

తా॥ పక్షిణ్యాశౌచముగలవారు పక్షిణీమధ్యమునవినినయెడమిగిలిన దినములందు సూతకముపట్టవలెను, అటుపిమ్మటవినినయెడ స్నానముతోసరి, ఎప్పుడువినినను ౧½ దినము పట్టవలెనని కొందరు.

తా॥ తల్లిదండ్రులు చనిపోయినపుడు వారికి ప్రేతక్రియలు జరగనియెడ తాను బ్రతికియుండు కాలములో నెప్పుడువినినను ౧౦ దినములాశౌచము పట్టవలెను, ప్రేతకృత్యములు జరిగినయెడ ఇరువదిసంవత్సరములలోపల నెప్పుడువినినను, పదిదినములు సూతకము, అటుపిమ్మట వినినయెడ మూడు దినములు, మరణించిన పదిదినములలోపలే వినినయెడమిగిలినదినములయందు మాత్రమే సూతకము.

అనేకాశౌచ సన్నిపాతాశౌచ నిర్ణయము.

వా॥ సమయోస్సజాతీయ యోశ్చాశౌచయోః పౌర్వాపర్యేణ సన్నిపాతేపూర్వాశౌచకాలేనైవశుద్ధిః। విషమకాలయోస్సజాతీయయోరాశౌచయోస్సన్నిపాతే పూర్వంవా పరంవాయదధికకాలం తేనైవశుద్ధిః అల్పమపిపూర్వాశౌచ ముత్తరాశౌచా ద్దాధికకాలంచేదల్పే నైవశుద్ధిః॥

తా॥సమానకాలముగలవియు, ఒక్కజాతిగలవియునగు ఆశౌచములేకకాలంబున వచ్చినయెడ మొదటిదానిని మాత్రమవలంబించవలయు. రెండవది అక్కరలేదు. ఒక్కజాతిగల సూతకములే యెచ్చు తక్కువ కాలముగలిగియుండిన, ఎక్కువకాలముగల సూతకమును మాత్రమవలంబించవలయు. మొదటవచ్చిన సూతకము కొంచెము కాలముగలదైనను, రెండవసూతకముయొక్క సగముకాలమునకు గొంచెమెక్కువకాలము గలిగియుండిన, మొదటవచ్చిన యల్పాశౌచమునే పట్టవలయు.

వా॥ విజాతీయయోర్యోగే సమేనవాధికేనవాశౌచేనశుద్ధిః। సూతిరధికకాలాచేత్పూర్వాశౌచేనశుద్ధిః॥

తా॥ జాత, మృత సూతకము లొక్కటూరి వచ్చినపుడు, మృతసూతకముసమానతాధిక్యములుగలదైననుమృతసూతకమునేఅవలంబించవలయు, జాతాశౌచమధికకాలముగల్గియుండిన, జాతమునేపట్టవలయు.

వా॥ పూర్ణాశౌచస్యదశమదినేపునః పూర్ణాశౌచాంతరేప్రాప్తే పూర్వస్మాత్పూర్ణాశౌచా దూర్ధ్వముత్తరాశౌచం దినద్వయంకుర్యాత్। దశమదినస్యఅష్టమయామే సూర్యోదయాదర్వాగన్యస్మిన్ పూర్ణాశౌచే

ప్రాప్తేపూర్వస్మాదూర్ధ్వం దినత్రయముత్తరాశౌచం కుర్యాత్ । మాతాపితృమరణాశౌచస్య ఆశౌచాంతరేణయోగే పూర్వేణవాపరేణవా మాతాపిత్రోరాశౌచేనశుద్ధిః ॥

తా ॥ పూర్ణాశౌచముయొక్క పదియవదినంబున వేఱొకపూర్ణాశౌచముకలిగినయెడ, మొదటిదిపూర్తిఅయినవెనుక రెండవదానికిరెండుదినములు సూతకముపట్టవలయు, దశమదినాష్టమయామమునందు సూర్యోదయమునకు బూర్వమింకొకటికలిగినయెడ పిమ్మట రెండవదానికి మూడుదినములుపట్టవలయు, తలిదండ్రులమరణాశౌచ మధ్యమునందైనను, లేకవారిమరణమునకుముందైనను, వేఱొకసూతకముగలిగినయెడ, మాత్రాపితాశౌచమును మాత్రమేపట్టవలయు.

వా ॥ దాహకస్యయద్దహన నిమిత్తమాశౌచం తస్యాశౌచాంతరేణయోగే దహనాశౌచేనశుద్ధిః ॥

తా॥ దహనముచేసినవానికి గలిగియుండుదహనసూతకమధ్యమున నింకొకసూతకముగలిగినయెడ మొదటిదానిచేతనే శుద్ధికలుగుచున్నది

వా ॥ మాతాపిత్రోః పుత్రజన్మనిమిత్తాశౌచస్య ఆశౌచాంతరేణయోగే పుత్రజననాశౌచేనశుద్ధిః ॥ పుత్రీజననేప్యేవమేవ । పితుఃప్రేతసంస్కర్తృత్వేతు పూర్వేణవాపరేణవాప్రేతాశౌచేనైవపుత్రజననాశౌచస్యనివృత్తిః। అసంస్కర్తృత్వేతు మృతాశౌచమపి జననాశౌచేనశుధ్యతి। కేచిత్తుసంస్కర్తురపి పుత్రజననాశౌచమేవ ప్రబలమిత్యాహుః ॥

తా ॥ తల్లిదండ్రులకుబుత్రజనన సంబంధమగు పురుడుకలిగియుండునపుడు వేఱొకటివచ్చినయెడల మొదటిదానినిమాత్రమే అవలంబించవలయు, కూతురిజననమునందును పైప్రకారమే, తండ్రికిప్రేతసంస్కారముజేయునపుడుగాని అంతకుముందుగాని పుత్రజననాశౌచముగలిగినపుడు మృతసూతకమును మాత్రమే అవలంబించవలయు, ప్రేతకృత్యములనొనర్చక ఆశౌచమునుమాత్రము పట్టియుండునపుడు పుత్రుడుగలిగినయెడ మొదటిదానినివిడిచి జాతాశౌచమునుపట్టవలయు, ప్రేతసంస్కారముల నొ

నర్చువానికిని పుత్రజననాశౌచము ప్రబలమనికొందరు వచించెదరు.

వా ॥ పితృమరణాశౌచమధ్యే మాతృమరణే పితుర్ద్వశాహాదూర్ధ్వం మాతుః పక్షిణీంకుర్యాత్ । పితుస్సన్న్యాసేదుర్మరణేవానపక్షిణీ । కింతుమాతృమరణాదారభ్య పూర్ణమేవాశౌచంకుర్యాత్ ॥

తా ॥ తండ్రిమరణించిన సూతకము గలిగియుండునపుడు తల్లిమరణముగలిగినయెడ, మొదటిసూతకముతీరినవెనుక రెండవదానికి ౧౧దినము సూతకముపట్టవలయు, తండ్రిసన్న్యాసియైమరణించినను దుర్మరణమునొందినను, సూతకముపట్టక మాతృమరణదినము మొదలు సంపూర్ణసూతకముపట్టవలయు.

వా ॥ మాతృమరణాశౌచమధ్యే పితృమరణేపితుః పూర్ణమేవాశౌచంకుర్యాత్ । అనుగమనేతుదినాంతరమరణేపి మాతుః పక్షిణీనభవతి । కింతుతత్రతంత్రేణైవశుద్ధిః । అనుగమనంవినాపైవాన్మాతృమరణే పక్షిణీభవతి । సాచదశమదినాత్ప్రాగేవ పితుర్దశమదినేమాతృమరణేతు దినద్వయాధికంభవతి । అత్రపక్షిణీమధ్యేదినద్వయమధ్యేచ పితురేకాదశేహాస్యేవస్వతంత్రైకోద్దిష్టంకుర్యాత్ । కర్తుస్తాత్కాలికీశుద్ధిరస్తి ॥

తా ॥ తల్లిమరణసూతకము గలిగియుండునప్పుడు, తండ్రిమరణము జరిగినయెడ, మొదటిదానినివదలి రెండవదానిని సంపూర్ణముగనవలంబించితండ్రికి క్రియలొనర్చిపిదపతల్లికి ౧౧దినముసూతకముపట్టి క్రియలొనర్చవలయు, తల్లియనుగమనముచేసి తండ్రితోగూడ మృతినొందినను, ఇంకొకదినమునమృతినొందినను, ఈ౧౧దినముగూడ అక్కరలేదు- తంత్రమువలనశుద్ధిగలుగును, పితృమరణమునందనుగమనముచేయక, తొమ్మిదిదినములలోపలదైవయోగమువలన తల్లిమృతినొందినయెడ, తండ్రికిక్రియలొనర్చినవెనుక తల్లికి౧౧దినముసూతకము పట్టిక్రియలొనర్పవలయు, తండ్రిచనినపదియవనాడు తల్లిమరణించినయెడ, రెండుదినములుపట్టవలయు, మాతృవిషయమైచెప్పిన రెండువిధులయందును, తాత్కాలిక శుద్ధిగలదు గనుక, తండ్రికిఏకాదశాహమునందె, ఏకోద్దిష్టమును స్వతంత్రముగనే చేయవచ్చును.

వా॥ పితృమరణాశౌచమధ్యే దేశాంతరగతమాతృమరణశ్రవణే మాతరి కృతక్రియాయాముభయోస్తంత్రేణ శుద్ధిః । అకృతక్రియాయాంతు పితృదశాహాదూర్ధ్వం మాతుః పక్షిణీం కుర్యాత్ ॥

తా॥ తండ్రిమరణ సూతకము గలిగి యుండునపుడు, పరదేశమునందు తల్లిమరణము జరిగినట్లు తెలిసి, యా తల్లికి ప్రేతక్రియలు జరిగియుండిన, రెంటికిని తంత్రములవలన శుద్ధిగలుగును. తల్లికి క్రియలుకాకుండినయెడ, తండ్రియొక్క పదిదినములు తీరిన వెనుక తల్లికి ౧½ దినము సూతకము పట్టవలయును.

వా॥ మాతృమరణాశౌచమధ్యే దేశాంతరగత పితృమరణశ్రవణే శ్రవణప్రభృతి దశాహం పిత్రాశౌచం భవతి ॥

తా॥ తల్లిమరణసూతకము గలిగియుండునపుడు, పరదేశమునందు తండ్రిమరణము జరిగినట్లు వినినయెడ, నది మొదలుకొని పదిదినములు తండ్రికి సూతకము పట్టవలయును.

వా॥ దేశాంతరగతయోర్మాతాపిత్రోర్మరణే యుగపచ్ఛ్రుతే తంత్రేణ శుద్ధిః ॥

తా॥ తల్లిదండ్రులు పరదేశమున నేకకాలంబున మరణించిరని వినినయెడ రెంటికిని తంత్రమువలన శుద్ధిగలుగును.

వా॥ అతిక్రాంతవర్తమానయోస్సన్నిపాతే వర్తమానేనాతిక్రాంతస్య శుద్ధిః । అతిక్రాంతస్య కాలాధిక్యే త్వతిక్రాంతే నైవ వర్తమానస్య శుద్ధిః । ఏవం దాహకస్యాతిక్రాంతాశౌచే నైవ వర్తమానస్య శుద్ధిః । మాతృ విషయే తు నాయం విధిః । కింతు పూర్వోక్తమేవ పూర్ణం ॥

తా॥ అతిక్రాంత వర్తమానాశౌచము లేకకాలంబున గలిగినయెడ, వానిలో నధిక కాలముగలదాని నవలంబించవలయును, దాహకునకు అతిక్రాంతము సంభవించినయెడ, వర్తమాన సూతకము పనిలేదు. తల్లిదండ్రుల విషయమైయట్లుగాక, పూర్వోక్తప్రకారమాచరింపవలయును.

దేశాంతరలక్షణము.

శ్లో॥ దేశాంతరం వదంత్యన్యే షష్టియోజనమాయతం । చత్వారింశద్వదంత్యన్యే త్రింశదన్యే తథైవ చ ॥

తా॥ దేశాంతరమనగా, అరువదియామడ వ్యవధానముగలది

అని కొందరును, నలుపదియని కొందరును, ముప్పదియని కొందరునువచించిరిగావున దేనినైననుగ్రహింపవచ్చును. (కొంచెముదూరముగలిగి మహానదులు పర్వతములు నడుమనున్నను దేశాంతరమని పించుకొనదు.)

ఆత్మబంధువుల వివరణము.

శ్లో॥ ఆత్మపితృష్వసుఃపుత్రా ఆత్మమాతృష్వసుస్సుతాః । ఆత్మమాతులపుత్రాశ్చవిజ్ఞేయా ఆత్మబాంధవాః ॥

తా॥ మేనత్త, ఆమెపుత్రులు, పినతల్లి, పెదతల్లి, వారిపుత్రులు, మేనమామ, ఆయనకొడుకు, వీరు ఆత్మబంధువులు.

పితృబంధువులు.

శ్లో॥ పితుఃపితృష్వసుః పుత్రాఃపితుర్మాతృష్వ సుస్సుతాః । పితుర్మాతులపుత్రాశ్చవిజ్ఞేయాః పితృబాంధవాః ॥

తా॥ తండ్రియొక్క మేనత్త, వారిపుత్రులు, తండ్రిపినతల్లి పెదతల్లులు, వారిపుత్రులు, తండ్రిమేనమామ, ఆయన కొడుకులు, వీరుపితృబంధువులు.

మాతృబంధువులు.

శ్లో॥ మాతుఃపితృష్వసుఃపుత్రా మాతుర్మాతృష్వసుస్సుతాః। మాతుర్మాతులపుత్రాశ్చ విజ్ఞేయామాతృబాంధవాః ॥

తా॥ తల్లిమేనత్త, ఆమెపుత్రులు, తల్లిపినతల్లి, పెదతల్లులు, వారిపుత్రులు, తల్లిమేనమామ, అతనికొడుకులు వీరుమాతృబంధువులు.

ఆశౌచానంతరకృత్యము.

వా॥ ఆశౌచాంతే సంగవేస్నాత్వా బ్రాహ్మణోహస్తాభ్యాముదకంస్పృష్ట్వాశుధ్యతి। క్షత్రియో వాహనమాయుధంవాస్పృష్ట్వాశుధ్యతి। వైశ్యఃప్రతోదంరశ్మింవాశూద్రోయష్టిమితి ॥

తా॥ సూతకదినములు గడచినవెనుక స్నానముచేసి యుదకమును స్పృశించుటచే బ్రాహ్మణుడును, ఆయుధమును తాకుటచే క్షత్రియుడును, కోలనుగాని త్రాడునుగాని తాకుటచే వైశ్యుడును, కఱ్ఱనుదాకుటచేశూద్రుడును పరిశుద్ధులగుదురు.

శ్లో॥ ఆశౌచాంతేతుసంప్రాప్తే గోమయాదివిలేపనైః । గృహశుద్ధిర్విధాతవ్యా పుణ్యాహంచైవవాచయేత్ ॥

తా॥ సూతకదినములు కడచినవెనుక గోమయాదులచే గృహ

మును శుద్ధిచేసి స్నానాదులచే బరిశుద్ధులై పుణ్యాహవాచనమును జరిగింపవలయు.

శ్రాద్ధకర్తృనిరూపణము.

శ్లో ॥ పుత్రః పౌత్రః ప్రపౌత్రశ్చ పుత్రికాపుత్రఏవచ। పత్నీ భ్రాతా చ తజ్జశ్చ పితామాతాస్నుషాతథా । భగినీభాగినేయశ్చ సపిండోధనహారక్యపి ॥ అసన్నిధానేపూర్వేషా ముత్తరేపిండదఃస్మృతః ॥

తా ॥ పుత్రుడు, పౌత్రుడు, ప్రపౌత్రుడు, దౌహిత్రుడు, భార్య, అన్నదమ్ముడు, వానికొడుకు, తండ్రి, తల్లి, కోడలు, చెల్లెలు, ఆమెకొడుకు, సపిండుడు, సొత్తునుపొందినవాడు, వీరలు, మరణించినవానికిశ్రాద్ధక్రియల యందు, ఒకరివెనుకనొకరుకర్తలగుదురు, (అనగా, చనిపోయినవానికిపుత్రుడులేకుండినపౌత్రుడును, పౌత్రుడులేకుండిన ప్రపౌత్రుడును అనియీక్రమంబుననెరుంగునది.)

* మద్యపానగర్హణము.

శ్లో ॥ వైకల్యంధరణీపాతమయథోచితజల్పనం । సన్నిపాతస్య చిహ్నానిమద్యంసర్వాణిదర్శయేత్ ॥

తా ॥ మద్యపానముచేయువానికి సన్నిపాతరోగికివలె శరీరవైకల్యము, భూమియందుదొర్లుట, అప్రస్తుతములగు అతిప్రలాపములు మొదలగుదుర్గుణములుకలుగును.

శ్లో ॥ ఏకతశ్చతురోవేదా బ్రహ్మచర్యంతథైకతః । ఏకతస్సర్వపాపానిమద్యపానంతథైకతః ॥

తా॥ బ్రహ్మచర్య మొకటియేచతుర్వేదములకు సరిపోలియుండును. మద్యపానమొకటియె సకలపాపములతో సరిపోలును.

శ్లో ॥ మద్యపస్యకుతస్సత్యందయామాంసాశినఃకుతః । కామినశ్చ కుతోవిద్యానిర్ధనస్యకుతస్సుఖం॥

తా ॥ మద్యపానముచేయువానికి సత్యమెక్కడిది? మాంసముదినువానికి దయయెక్కడిది? కాముకునికివిద్యయెక్కడిది? ధనహీనునికి సుఖమెక్కడిది?

* ఈవిషయమును ఆశ్రమ ధర్మసంగ్రహ ప్రకరణమున జూచుకొనవలయు.

శ్లో॥ మత్తోహీనస్త్విసర్వం మిథ్యాప్రలపతిహీవికలయాబుద్ధ్యా। మాతరమపి కామయతే సోవజ్ఞం మద్యపానమత్తస్సన్ ॥

తా॥ మద్యపానముచేసినవాడు మదించి సకలమునుహింసించును. బుద్ధివైకల్యముచే తారుమారుగమాటలాడును. మద్యపానమత్తుడై యవజ్ఞతచే దల్లినైనగామించును.

శ్లో॥ చిత్తేభ్రాంతిర్జాయతే మద్యపానాద్భ్రాంతేచిత్తే పాపచర్యాముపైతి । పాపంకృత్వాదుర్గతింయాంతిమూఢాస్తస్మాన్మద్యంనైవ పేయంనపేయం॥

తా॥ మద్యపానమువలనచిత్తమునకుభ్రమముకలుగును. ఆచిత్తభ్రమమువలన పాపకార్యములనొనర్చును-అట్టిపాపకృత్యములవలనమూఢులై నరకమునుపొందెదరు. కావుననెంతమాత్రము మద్యమునుత్రాగగూడదు.

ఇతి శ్రీమానవధర్మచంద్రికాయాం, ఆశౌచ
నిరూపణకథనంనామ
దశమోధ్యాయః.

ఆయుర్వేదచికిత్సాసంగ్రహము.

శ్లో॥ త్రివర్గసాధనం దేహ మగదం తద్భవే ద్యది।
చికిత్సిత మవిజ్ఞాయ నరో రక్షితు మక్షమః॥

శ్లో॥ అయిక్రియార్థంసులభం సమిత్కుశం, అపిస్వశక్త్యాతపః
ప్రవర్తతే। జలాన్యపిస్నానవిధిక్షమాణి, శరీరమాద్యంఖలుధర్మసాధనం॥

తా॥ శరీరము రోగరహితమగునేని తపోధ్యానక్రియాదులచే ధర్మార్థకామమోక్షములనుసాధింపవచ్చును, రోగసహితంబైనయెడలమనుజుడుసత్క్రియలజేయుటకసమర్థుడై పాపమునుబొందును, కావునపురుషార్థములగోరువాడుశరీరమును రోగపూరితముగానీయక ఆయుర్వేదమును బాగుగనెఱింగి చికిత్సలచేశరీరమును రక్షించుచుండవలయు.

సద్వైద్యప్రశంస.

శ్లో॥ గురోరధీతాఖిలవైద్యవిద్యః పీయూషపాణిఃకుశలఃక్రియాసు।
గతస్పృహోధైర్యధరః కృపాళుశ్శుద్ధోఽధికారీభిషగీదృశస్స్యాత్॥

తా॥ శాస్త్రానుభవలోకానుభవములుగలిగిన వైద్యశ్రేష్ఠుండగునాచార్యునొద్దనభ్యసించినవాడును, అమృతహస్తముగలవాడును, చికిత్సాదులయందుసమర్థుడును, ఆశారహితుండును, ధైర్యముగ్గలవాడును, దయాస్వభావుడును, నగునట్టివైద్యుడు చికిత్ససేయుటకుపరిశుద్ధుడైనయధికారి యగుచున్నాడు.

కువైద్యగర్హణము.

శ్లో॥ నధాతోర్విజ్ఞానం నచపరిచయో వైద్యకనయే, నరోగాణాం
తత్త్వావగతిరపినోవస్తుగుణధీః। తథాప్యేతేవైద్యాఇతి తరలయంతోజడజ
నాన్నసూన్మృత్యోర్భృత్యాఇవవసుహరన్తేగదజుషాం॥

తా॥ కొందరుమూఢులునాడీపరీక్షాక్రమమును, వైద్యశాస్త్రమును, రోగతత్త్వమును, పదార్థగుణములను, ఎఱుంగక, వైద్యులనిపేరుపెట్టుకొని తెలియనివారినిభ్రమింపజేయుచు, మృత్యువునకుదూతలైరోగులయొక్కప్రాణములనుధనమును అపహరింతురు.

శ్లో॥ మిథ్యౌషధైర్భ్రాంత మృషాకషాయైరసహ్యలేహ్యైరయథార్థతైలైః। వైద్యాఇమేవంచితరుగ్ణవర్గాః పిచండభాండం పరిపూరయంతి॥

తా॥ కువైద్యులు శాస్త్రమునందు జెప్పనియబద్ధపుమందులచేతను, అబద్ధపుకషాయములచేతను, అసహ్యములగు లేహ్యములచేతను, అబద్ధపుతైలములచేతను చికిత్సలుజేసి రోగులనువంచించిపొట్టనిండించుకొనుచున్నారు, అయ్యో.

కువైద్యబహిష్కరణము.

శ్లో॥ యశ్శాస్త్రమపరిజ్ఞాయ చికిత్సామివనాటయన్। ఉపాచరతితంత్యాజ్యోభిషజంకరళోపమం॥

తా॥ శాస్త్రము నెఱుంగక, తాజేయుచికిత్సలను శాస్త్రోక్తములైనవానివలె నటింపజేయుచు రోగులకు జికిత్సించుకువైద్యుడు విషతుల్యుడు గనుకవానినివిడువవలయు.

శ్లో॥ వైద్యరాజనమస్తుభ్యంయమరాజసహోదర। యమస్తుహరతిప్రాణాన్ వైద్యఃప్రాణాన్ధనానిచ॥

తా॥ యమునితమ్ముడవగునోవైద్యుడా, యముడుప్రాణమును మాత్రము హరించును, నీవన్ననోప్రాణములను ధనమును హరించెదవు నీకొకనమస్కారము.

నాడీపరీక్షాక్రమము.

శ్లో॥ నాడీజ్ఞానంవినావైద్యో నలోకేపూజ్యతాంవ్రజేత్॥ అతశ్చాతిప్రయత్నేన శిక్షయేద్బుద్ధిమాన్నరః॥

తా॥ నాడినితెలియని వైద్యుడు రోగములనెఱుంగజాలడు కావున నట్టివాడులోకమున బూజింపబడడు అట్లగుటంజేసి బుద్ధిమంతుడగు వాడతిప్రయత్నముతో నాడినభ్యసించవలయు.

శ్లో॥ స్థిరచిత్తః ప్రసన్నాత్మామనసాచవిశారదః। స్పృశేదంగుళిభిర్నాడీంజానీయాద్దక్షిణేకరే॥

తా॥ వైద్యుడు, చిత్తమునటునిటుబోనీయక, నిర్మలమనస్కుడై రోగియొక్క కుడిహస్తమున అంగుష్ఠమూలము క్రిందుగా తనతర్జనీమధ్యమానామికాంగుళులనునిచి నాడిని మనస్సుచేబాగుగ నెఱుంగవలయు.

నాడీపరీక్షాసమర్థుడు.

శ్లో॥ పీతమద్యశ్చంచలాత్మా మలమూత్రాదివేగయుక్ । నాడీజ్ఞానే౽సమర్థస్స్యాల్లోభాక్రాంతశ్చకాముకః ॥

తా॥ మద్యపానముచేసినవాడును, చపలచిత్తుడును, మలమూత్రాదిబాధగలవాడును, దురాశాపరుడును, కామాతురుడునునగు వైద్యుడు నాడి నెఱుంగజాలడు కావున వైద్యుడు పరిశుద్ధుడై స్థిరచిత్తము గలిగియుండవలెను.

వైద్యదూతశుభాశుభశకునము.

శ్లో॥ సమాహ్వానాయ వైద్యస్యగచ్ఛతో౽శుభమీరితం । వైద్యగేహేశుభంచైత ద్విపరీతంతువైద్యకే॥

తా॥ వైద్యునిబిలువంబోవుదూతకు ద్వారమున అశుభశకునముమంచిది, వైద్యునిగృహము ప్రవేశించినపుడు వైద్యునియొక్క నిద్రా,కోప, చింతా, కఠినభాషణ, రోదన, శ్రాద్ధదిగంబరత్వాది సమయములుగాక, శుభసమయ శకునములుగలిగిన, రోగికి ఆరోగ్యముగలుగును. చికిత్సచేయుటకై రోగియొద్దకు బోవువైద్యునకు, ఇల్లువెడలునప్పుడు, తుమ్ములు-రోదనము-గద్ద గుడ్లగూబ మొదలగుపక్షుల ధ్వనులు,కలహము-దుర్గంధవస్తువులు- కట్టెలు- బెల్లము- నల్లనిధాన్యములు-తైలాదులు- ఆయుధపాణులగుపురుషులు- అపానవాతము విడుచువాడు-అంధుడు - కుంటివాడు- మొండివాడు - చండాలుడు- ఉన్నట్లుండి ఇండ్లు మేడలు-ధ్వజములు నీళ్లకడవలు ఇవివిరిగిపడుట, పాము,కోతి, ఉడుము,తొండ, పిల్లి ఇవి అడ్డముగాబోవుట,వైద్యునికిద్వారబంధనాభిఘాతముగలుగుట,మొదలగుఅపశకునంబులుగాక, ఆవులు, బ్రాహ్మణులు,వేశ్య,కన్యపడుచు,బాలురు,రాజులు,గుఱ్ఱము,ఏనుగ,పెరుగు,మద్యము,మాంసము,ఛత్రచామరాదులు,గానము, ఇట్టిశుభశకునంబులుగలిగి, రోగియొక్క-ఇల్లుప్రవేశించునప్పుడు ద్వారంబున శుభవస్తుదర్శనముగాకుండిన, రోగికిఆరోగ్యము గలుగును.

దూతలక్షణము.

శ్లో॥ శుక్లాంబరాః ఫలకరాదూతాశ్చప్రియవాదినః। అద్వితీయాశ్చధీరాశ్చవైద్యాహ్వానేప్రపూజితాః॥

తా॥ తెల్లనివస్త్రములధరించినవారును, పండ్లుపుష్పములు మొద

లగువానిని హస్తముననుంచుకొనినవారును, మంచిమాటలాడెడివారును,తనతోకూడ ఎవ్వరునులేక ఒంటరిగవచ్చువారును, వైద్యునియందుభక్తిగలవారునగుదూతలు వైద్యునిబిలచుటకుదగినవారలు. కుంటివాడు - గ్రుడ్డివాడు- ఆయుధపాణి- దండధరుడు-రోగి-రక్తమాల్యాంబరగంధానులేపనముగలవాడు - స్త్రీలు- ముసలివాడు - తడివస్త్రమును ధరించినవారును, దూరమునుండి పలుచువాడును ముక్కును తాకుచుండువాడును, నఖదంతములగొరుకువాడును, గడ్డిమోపును మోసికొనినవాడును, నపుంసకులు సన్యాసులు ఇట్టివారు వైద్యునిబిలచుటకనర్హులు.

నాడీస్థాననిర్ణయము.

శ్లో॥ నాడ్యోష్టౌ పాణిపాదాంతరనాసోపాంతసమాశ్రితాః। పాదయోర్హస్తయోర్ఘ్రాణమూలయోః కంఠమూలయోః ॥

తా॥ మనుష్యునకునాడి యెనిమిదిస్థానములయందుండును,అందు హస్తనాడి, బొటనవ్రేలిక్రిందుగ మణికట్టులయందును, పాదనాడి, చీలమండలక్రిందుగను, కంఠనాడి, మెడకిరుప్రక్కలయందును, నాసానాడి నాసికామూలములయందును, ఉండును, జ్వరమును అజీర్ణమును, వాతపిత్తశ్లేష్మప్రకోపమును, ఆమదోషమును హస్తనాడినిపట్టియు, జ్వరము విడుచుటను, శరీరము తేలికగనుండుటను ఆయుష్యమును పాదనాడినిపట్టియు, ఆగంతుకజ్వరమును, దప్పిని ఆయాసమును, మైథునమును, భయము మొదలగువానిని కంఠనాడినిపట్టియు, చావునుబ్రతుకును, నేత్రశిరఃకర్ణముఖ రోగములనునాసికానాడినిపట్టియు చూడవలయు.

వాతాదినాడీపరీక్ష.

శ్లో॥ వాతపిత్తానిలద్వంద్వ సన్నిపాతాదికానిచ। నాడీగత్యా విజానీయాత్తతఃకుర్యాచ్చికిత్సితం ॥

తా॥ వాత,పిత్త, శ్లేష్మ, ద్వంద్వ,సన్నిపాతాదిరోగములను,నాడీగమనమునుపట్టి తెలిసికొని వైద్యుడగువాడు చికిత్సచేయవలయు, వాతనాడీగమనమువంకరగను, పైత్యనాడిచపలముగను,కఫనాడిస్థిరమై సూక్ష్మముగనుండును, ఈనాడులు ప్రకోపించినపుడు తర్జనివ్రేలిక్రింద వేగముగగొట్టుచుండిన వాతప్రకోపమనియు,మధ్యమాంగుళిక్రింద వేగముగగొట్టిన, పిత్తప్రకోపమనియు, అనామికాంగుళి క్రిందవేగముగగొట్టిన శ్లేష్మప్రకో

పవనియు, ద్వంద్వలక్షణములు గలిగినయెడల ద్వంద్వరోగమనియు, నానా విధలక్షణములుగలిగిదృశ్యాదృశ్యముగనుండిన సన్నిపాతమనియు నెఱుంగవలయు — వాతాధిక్యమున నాడి పామువలెవంకరగను, మిక్కిలి ప్రకోపించినపుడు - బిగించబడిన తంతివలెనునుండును — పిత్తాధిక్యమున నాడిచపలమైకాకివలెనడుచును — శ్లేష్మాధిక్యమున నాడి కప్పవలెను కొంగవలెను, మిక్కిలిప్రకోపించినపుడు కోడివలెను, హంసవలెను మెల్లగ నడుచును— వాతపిత్తద్వంద్వమున కప్పవలెను పామువలెను పలుమారు నాడినడుచును- వాతశ్లేష్మద్వంద్వమున రాయంచ, పామువీనివలె నాడినడుచును— పిత్తశ్లేష్మద్వంద్వమున నెమలి కప్పవీనివలె నాడినడుచును — మృత్యునాడిశిథిలమై మందమై నిలచినిలచియు, క్రమముగనన్నినాడులు స్థానము దప్పినడుచును — అజీర్ణనాడి కఠినమైనిండినట్టుగనాడులు అన్నియుకలసి జడముగానడుచును- నాడిఉదయకాలమున ౧౦ ది గడియలకులోగా శ్లేష్మగతిగలదైయుండును- పిదప ఇరువదిగడియలవరకు పైత్యగమనము గలదియగును. అటుపిమ్మట సాయంకాలమువరకు వాతగమనముగలదియగును- అర్ధరాత్రియందు నాడి పైత్యగమనము గలిగియుండును.

వాతపిత్తశ్లేష్మశరీరస్పర్శవర్ణములు.

వాతరోగిశరీరముకొంచెము వేడిగను, నల్లగను, పిత్తరోగిశరీరము మిక్కిలిఉష్ణముగను, లేకమిక్కిలిశీతలముగను, పసుపువన్నెయు, లేకఎరుపువన్నెయుగలిగియును, శ్లేష్మరోగిశరీరము కొంచెముశీతలముగను, తెల్లగను, ద్వంద్వరోగిశరీరము ద్వంద్వలక్షణములును గలిగియుండును.

వాతపైత్యశ్లేష్మరోగిస్వరభేదములు.

వాతరోగమునమాటలుసమముగను, పైత్యరోగమునప్రలాపము నవ్వువీనితోడను, శ్లేష్మరోగమున హీనస్వరముతోడను, ద్వంద్వరోగమున ద్వంద్వలక్షణములతోడను గూడియుండును.

జిహ్వాపరీక్ష.

వాతాధిక్యముగలరోగినాలుక, పసపువన్నెయుముండ్లుగలిగిపగిలినట్లుండును, పైత్యాధిక్యమున ఎఱుపుకలసినలుపుగలదియగును, శ్లేష్మాధిక్యమున నాలుక తెల్లగను దళముగను, ద్రవముగ్గలదిగనుండును, సన్నిపాతాధిక్యమున నల్లగను లేక తెల్లగనుముండ్లుబారినదిగనుండును.

మూత్రపరీక్ష.

అరుణోదయంబునరోగియొక్క మూత్రము మొదటిధారనువదలిమ ధ్యధారనునొకగాజు పాత్రయందుబట్టుకొని యెండయందుంచిఆమూత్ర మందుగరికిపోచతోనొకనూనెబొట్టునువేసిచూచినరోగసాధ్యాసాధ్యంబు లనెరుగవచ్చును.

గాజుపాత్రయందు బట్టినమూత్రము,ఎరుపువన్నెగలిగియుండినవాతరోగము, పసపువన్నెగలిగియుండిన పైత్యరోగము తెలుపువన్నెబరువు గలిగియుండిన శ్లేష్మరోగము అనితెలియవలయు. పొగవన్నె (లేక) ఎరుపువన్నెగలిగినవాతరోగము. నురుగు ఎరుపుగలసిన తెలుపువన్నెవాత శ్లేష్మము. పసపుగలసిన తెలుపువన్నె నురుగుగలిగిన పిత్తశ్లేష్మము. సర్వలక్షణములుగలది త్రిదోషముఅని తెలియవలయు.

తైలబిందువు మూత్రమునందంతట వ్యాపించిన, వాతరోగము.బుగ్గలుగలేచిన, పైత్యరోగము. చిన్నచిన్నబిందువులై ఆకారముల దాల్చెనేని శ్లేష్మరోగము. అనితెలియవలయు, బిందువుమూత్రమున తేలకమునిగిన యెడలరోగము అసాధ్యంబగును. మునుగక అంతటవ్యాపించిన సాధ్యము. పొడవుగా బుగ్గలుబుగ్గలుగాలేచిన కష్టసాధ్యము అగును.

మూత్రమునందు వైచిన తైలబిందువు ఛత్ర, చామర. పద్మ,శంఖ, వీణా,కుండల, దర్పణ,పీఠాద్యాకారములదాల్చినరోగము సాధ్యంబగును. వృషభ, సింహ, వరాహ,కూర్మ,సర్పవానర,వృశ్చిక,కుక్కుటాద్యాకారములను శస్త్ర ఖడ్గ వజ్రముసలాద్యాయుధాకారములను దాల్చిన రోగి బ్రదుకడు.

మూత్రమందలి తైలబిందువు, తూర్పుప్రక్క విశేషవ్యాప్తిగలిగిన మంచిది. దక్షిణమున విశేషవ్యాప్తిగలిగిన శీఘ్రకాలమునందు జచ్చును. పశ్చిమోత్తరములయందు వ్యాపించిన మాసమునకు పైనమరణించును, చింపులతోగూడి నిర్రుతిమూలను వాయవ్యమునను వ్యాపించిననతిశీఘ్రముగమరణించును. మేడలు హంసాదులతో గూడినతటాకము తోరణము ఛత్ర చామరాదులు వీనియాకారమును దాల్చిన, రోగమునివర్తించి చిరకాలము బదుకును.

రోగాశుభతిథివారనక్షత్రములు.

భరణి- ఆర్ద్ర-ఆశ్లేష-మఖ- పుబ్బ-స్వాతి- విశాఖ-మూల-పూర్వాషాఢ-శతభిషము-పూర్వాభాద్ర- ఈనక్షత్రములును ఆదివారము-మంగళవారము - శనివారము ఈవారములును - పాడ్యమి-చవితి - షష్ఠి-నవమి-ద్వాదశి ఈతిథులును ఒకటిగకలిసియుండుదినమున జ్వరమువచ్చినయెడజీవించుటదుర్లభము.

శుభాశుభనక్షత్రములు.

కృత్తిక-ఆశ్లేష ఈనక్షత్రములయందు వచ్చినజ్వరము ౯ రాత్రులును రోహిణియందు ౩ రాత్రులును-మృగశిర-పునర్వసు-పుష్యమి-హస్త-వీనియందు ౭ రాత్రులును-పుబ్బ-స్వాతి- శ్రవణము-వీనియందు ౨ మాసములును-ఉత్తర-చిత్త-జ్యేష్ఠ-మూల-పూర్వాషాఢ-ధనిష్ఠవీనియందు ౧౫ రాత్రులును-విశాఖ-ఉత్తరాషాఢ-వీనియందు ౨౦ రాత్రులును- అనూరాధ- శతభిషము-రేవతివీనియందు ౧౨ రాత్రులును, పూర్వాభాద్రయందు ౧౯ రాత్రులును, ఉత్తరాభాద్రయందు ౧౪ మాసమును, అశ్వినియందు౧ రాత్రియు,పీడించును. భరణి, ఆర్ద్ర, మఖ ఈనక్షత్రములయందు జ్వరమువచ్చినయెడలమరణముగలుగును.

వాతాదిజ్వరలక్షణములు-చికిత్సలు.

వాతజ్వరమునందు—శరీరమునవేడిమి, గగుర్పాటు, నడుమునసత్వహీనత, శోష,వాంతి, శ్వాసము, దురద, మూత్రమున పసుపువన్నె, నోటియందు తియ్యదనము, ఆవలింతలు, ఒడలువిరుపు, అరుచి, మలమూత్రనిరోధముకలిగియుండును.

వాతజ్వరచికిత్స—తిప్పతీగ కటుకరోహిణి-శొంఠి- అగరుశొంఠి-నేలవేము, దురదగొండివేరు- కచ్చూరములు-కరకపువ్వు. గంటుబారంగి-తామరగడ్డలు- వీనిని సరిపాళ్లగజేర్చి ౮వ పాలు మిగులునట్లు కషాయముకాచియిచ్చినయెడల వాతజ్వరములన్నిమానును.

తెల్లసుగంధిపాలవేళ్లు- రేణుకవిత్తులు- దేవదారుచెక్క- పిప్పళ్లు- పెద్దసోపు- వీనినిసమభాగములుగజేర్చి కషాయముకాచి దానిలోపాతబెల్లమునుగాని చక్కెరనుగాని చేర్చియిచ్చిన,వాతజ్వరముమానును.

పిత్తజ్వరమునందు— తలనొప్పి, హస్తపాదములయందును శరీరమునందును, మంటలు, ఒడలుతిరుగుట- అరుచి,శరీరముఉష్ణముగను మూత్రము ఎఱ్ఱగనునుండుట, ముఖము ఎండుట, అధిక సంభాషణము - అగ్నిమాంద్యము- దుస్స్వప్నములు ఇవికలుగును.

పిత్తజ్వరచికిత్స—పర్పాటకము శొంఠి, రక్తచందనము, వట్టివేళ్లు వీనినిసమభాగములుగ జేర్చికషాయముకాచియిచ్చిన, పిత్తజ్వరముమాన్పును.

పర్పాటకము-నేలవేము- అడ్డసరము - దురదగొండివేరు - కటుకరోహిణి- ప్రేంకణపువేళ్ళు వీనినిసమభాగములుగగ్రహించికషాయముకాచి చక్కెరజేర్చియిచ్చిన, పిత్తజ్వరముమానును.

శ్లేష్మజ్వరమునందు— తలనొప్పి, ఒడలుమెరుగు గలిగియుండుట, నోటియందు తియ్యదనము, తాపము, అగ్నిమాంద్యము, దగ్గు,రొజ్జు,గొంతుమెండుట, గొంతులోగుర్గురుమనుట, శరీరముపచ్చనగుట, అతిసారము ఇవికలుగును.

శ్లేష్మజ్వరచికిత్స—కరకతాండ్రయుసిరికలు, తిప్పతీగ, కటుకరోహిణి, చేదుపొట్ల, అడ్డసరవుఆకు కచ్చూరములు, వీనిని సమభాగములుగ జేర్చి కషాయముకాచి తేనెగలిపియిచ్చిన, శ్లేష్మజ్వరముమానును.

శొంటి- చల్లపిల్లిగడ్డలు, నేలవేము,వాకుడు, వేపపట్ట, తిప్పతీగ,కచ్చూరములు, పిప్పళ్లు, వీనిని సమభాగములుగజేర్చి కషాయముకాచి యిచ్చినశ్లేష్మ జ్వరముమానును.

వాతపిత్తజ్వరమునందు—తలనొప్పి, ముఖము గొంతు ఎండుట, భ్రమము,గగుర్పాటు, కీళ్లనొప్పులు, మూర్ఛ, తాపము,దప్పి, ఆవలింతలు వాంతి ఇవికలుగును.

వాతపిత్తజ్వరచికిత్స—నేలవేము, పర్పాటకము, సొంటి, తిప్పతీగ,తుంగగడ్డలు, వీనినిసమభాగములుగజేర్చి కషాయముకాచియిచ్చిన వాతపిత్తజ్వరముమానును.

శ్లేష్మవాతజ్వరమునందు—కీళ్లనొప్పులు, తలబరువు, తలనొప్పి, తాపము,దగ్గు, పీనసము, కండ్లనీరుగారుట, దేహముబంకగనుండుట,కొంచెముచెమటపట్టుట, వాంతి, సర్వావయవములయందువేదనఇవికలుగును.

శ్లేష్మవాతజ్వరచికిత్స— సొంటి, తామరగడ్డలు,తిప్పతీగ, నేలము

లక, వీనినిసమాంశములుగఁజేర్చి కషాయముకాచియిచ్చిన, శ్లేష్మవాతజ్వరము మానును.

దశమూలములను అనగా, ముయ్యాకుపొన్న, కోలపొన్న, చిన్నములక, పెద్దములక, పల్లేరు, మారేడు, తక్కిలి, దుందిలము, నేలగుమ్ముడు, కలిగొట్టు వీనివేళ్లను, సమాంశములుగ జేర్చి కషాయముకాచి పిప్పలిచ్ఛూర్ణమును జేర్చియిచ్చిన శ్లేష్మవాతజ్వరము మానును.

పిత్తశ్లేష్మజ్వరమునందు—కునుకుపాట్లు, అరుచి, దగ్గు, తాపము, నోరుచేదుగనుండుట, కంఠమునకఫముకట్టుట, నోరుఅంటుకొన్నట్లుండుట వాంతి, నిద్రలేమి, మూత్రము ఎఱ్ఱగతెల్లగవచ్చుట, కన్నులకునల్లగ పచ్చగ గన్పట్టుట ఇవికలుగును.

పిత్తశ్లేష్మజ్వర చికిత్స — సొంటి చేదుపొట్ల, నేలవేము, దురదగొండి, వాకుడు, కొడిశవిత్తులు, శ్రీగంధము, గంటుభారంగి, కటుకరోహిణి, తుంగగడ్డలు, తిప్పతీగ వీనినిసమాంశములుగ గూర్చికషాయము కాచియిచ్చిన, పిత్తశ్లేష్మజ్వరముమానును.

తిప్పతీగె, చేదుపొట్ల, కటుకరోహిణి, రక్తచందనము, అగరుసొంటి, చాగవేరు, వీనినికషాయముకాచియిచ్చిన, పిత్తశ్లేష్మజ్వరముమానును.

ఏకాహికజ్వరమునకు— అడ్డసరపుఆకు, కరక్కాయ, తానికాయ, ఉసిరికవరుగు, చేదుపొట్ల, వేపపట్ట, రేలగుజ్జు, ద్రాక్షపండు వీనిని కషాయమునిచి, చక్కెర తేనెకలిపియిచ్చిన ఏకాహిక జ్వరముమానును.

మహాపాశుపతాస్త్రరసము—శుద్ధిచేసిన కఫరి ౧పాలు, నేపాళములు ౧ పాలు, ఇంగిలీకము౧ పాలు, ఉల్లిపాషాణము ౨ పాళ్లు, వీని నొకయామమునల్లయుమ్మెత్తాకురసంబునమెత్తగనూరి పెసరగింజలంత మాత్రలుచేసి అల్లపురసముతో పూటకొక మాత్రయిచ్చిన, ఐకాహిక ద్వ్యైహిక త్ర్యాహిక జ్వరములుమానును.

త్ర్యాహికజ్వరమునకు—సొంటి, దనియాలు, వట్టివేళ్లు, తిప్పతీగె, రక్తచందనము, తుంగగడ్డలు, వీనినికషాయముకాచి చక్కెరకలిపి యిచ్చిన త్ర్యాహికజ్వరముమానును.

చాతుర్థికజ్వరమునకు— సొంటి, కరకపిందెలు, ముయ్యాకు పొ

న్న, దేవదారుపట్ట, అడ్డసరపుఆకు ఉసిరికవొలుపు వీనిని కషాయముగా చిదించి తేనెశర్కరకలిపియిచ్చినచాతుర్థికజ్వరముమానును.

అస్థిగతజ్వరమునకు—చేదుపొట్ల, కటుకరోహిణి,తుంగముస్తెలు-వెలుమసంధి, సొంటి, పాపరవేళ్ళు, ఇవిసమభాగములుగాగూర్చికషాయముగాచియిచ్చిన అస్థిగతజ్వరముమానును.

రక్తగతజ్వరమునకు— తమలపాకులు, నేలగోలిమిడి, పెన్నేరుగడ్డ, చిత్రమూలము, పెద్దముత్తవపులగము, సొంటి,వస, ఇవిసమభాగములుగా గూర్చి కషాయముగాచియిచ్చిన రక్తగతజ్వరము మానును.

విషమజ్వరములకు—సొంటి, ఉసిరికవొలుపు, తుంగగడ్డలు, తిప్పతీగె, చిన్నములక వీనినికషాయముగాచి పిప్పలిచూర్ణముతేనె కలిపియిచ్చినవిషమజ్వరములుమానును.

శీతజ్వరములకు— సొంటి, దనియాలు, నేలవేము చేదుపొట్ల, వేపచెక్క, అడ్డసరపుఆకు, కొండిశవిత్తులు, ఆముదపువేళ్ళు, కటుకరోహిణి, గంటుభారంగి, పర్పాటకము, రక్తచందనము, తుంగముస్తెలు, చిన్నములక, తామరతూండ్లు, తిప్పతీగె, వీనినికషాయముగాచియిచ్చిన, శీతజ్వరములన్నిమానును.

విషమశీతజ్వరమునకు—దుంపరాష్ట్న, నీలివేరు, వావిలి ఆకు, పెద్దముత్తవపులగము, నాగముత్తవపులగము, చిన్నముత్తవపులగము, కోలపొన్న, నేలపొన్న, వస, సొంటి, వెలుమసంధి.ఇవిసమభాగములుగ జేర్చి కషాయముగాచియిచ్చిన విషమశీతజ్వరముమానును.

విషూచిజ్వరమునకు, అగ్నికుమారరసము— రసము,గంధము, వెలిగారము వీనినిశుద్ధిచేసి సమభాగములుగగూర్చి, ౩పాళ్ళువాభిని,౩ పాళ్ళు గవ్వలభస్మమునుశంఖభస్మమును, ౮పాళ్లు మిరియములపొడిని, చేర్చి నిమ్మపండ్లరసముచేమెత్తగనూరి రెండు గురిగింజలంత మాత్రలుచేసియెండబెట్టి పూటకుఁ మాత్రను తమలపాకు రసములో చాదియిచ్చి పిదప పుడిసెడు వస్త్రెళ్లనుత్రాగించినయెడ విషూచిజ్వరములు, అరుచి, అజీర్ణము సన్నిపాతముఇవిమానును.

పురాణజ్వరములకు, మాలినీవసంతరసము— కఫరి ౨ పాళ్ళు, [illegible] వీనిని వేపచెక్కరసముతో మూడుదినములు మెత్తగ

మర్దించి ఆఱుగురిగింజలయెత్తు మాత్రలుకట్టి జీలకర్రతోగాని పిప్పళ్లతోగాని యిచ్చినయెడ, పురాణజ్వరములు, జీర్ణజ్వరములు అస్థిగత మాంసగతజ్వరము, జ్వరాతిసారము మొదలగునవి యన్నియుమానును.

సర్వజ్వరములకు, స్వచ్ఛందభైరవము — రసము, నాభి, గంధకము ఇవి సమభాగములు, రసములోసగము జాజికాయ, వీనిని కాటుకవలెనగునట్లు మర్దించి, పైవస్తువులకన్నిటికి సగముపిప్పలి చూర్ణమును జేర్చి తమలపాకులరసముపోసి మెత్తగమర్దించి రెండుగురిగింజలంత మాత్రలుచేసి తమలపాకుతోనైనను అల్లపు రసముతోనైనను ఇచ్చినయెడ, శీతజ్వరములు, సన్నిపాతము, విషూచి, విషమజ్వరము, పడిసెము, తలనొప్పిఅగ్నిమాంద్యము, వాంతిఇవియన్నియుమానును.

జ్వరాంకుశము — రసము, గంధకము నాభి, ఇవిసమభాగములు, ఉమ్మెత్తవిత్తులు 3 పాళ్లు, సొంటి, పిప్పళ్లు, మిరియాలు, ఇవి౧౨ పాళ్లువీనినినిమ్మపండ్లరసముననైనను, అల్లపురసముననైనను ఒక్కొకయామము మెత్తగమర్దించి రెండుగురిగింజలంత మాత్రలుచేసి అల్లపురసముతోనిచ్చిన, తాపజ్వరము, చాతుర్థికాదిజ్వరములు, త్రిదోషజ్వరములు మొదలగునవియన్నియుమానును.

సూతరాజీయము — రసము ౧౬ పాళ్లు, తామ్రభస్మము౧౬ పాళ్లు గంధకము౮ పాళ్లు, సైంధవలవణము౮ పాళ్లు, వెలిగారము౬ పాళ్లువీనినినిమ్మపండ్లరసమున మెత్తగమర్దించి యెండఁబెండించి అడ్డగయెత్తుమాత్రలుచేసి, తేనెపిప్పలితోగాని అల్లపురసముతోగాని సేవించినయెడ పురాణజ్వరములు కాసశ్వాసలు, శూలలు, గుల్మము, పాండువు, ఉదరరోగములు ఇవియన్నియుమానును.

జ్వరాతిసారములకు, మేఘనాదరసము, — తామ్రభస్మము ౧పాలు కంచుభస్మము ౧పాలు, వెండిభస్మము ౧పాలు, వీనికిసమముగంధకము, వీనినిచిత్రియాకుకషాయమున మెత్తగమర్దించి, బిళ్లగాతట్టియెండిరిచి, మూకుడునందుబెట్టి, చీలమన్నుపూసిపుటము వేసి, మరల చిత్రిఆకుకషాయముతో మర్దించి౩పుటములు వేసి రెండుగురిగింజలంతనుతమలపాకులో బెట్టియిచ్చినయెడ, విషమజ్వరములుమానును, సొంటి, అతివస, తుంగముస్తెలు, నేలవేము, కొడిసె, తిప్పతీగవీనికషాయముతో పైయౌషధమునభక్షించినయెడ

సకలజ్వరాతిసారములు, తరుణజ్వరము మొదలగు జ్వరములన్నియు మాను ను, దీనియందు పాలుఅన్నముపథ్యము.

సొంటి- కొతిమెర్లు- తుంగముస్తెలుమారేడుపిందెలు వీనినిసమభాగములుగజేర్చి కషాయము పెట్టియిచ్చినజ్వరాతిసారములు-వాంతి- మూర్ఛ దప్పిఇవిమానును.

రక్తాతిసారమునకు—సొంటి- పిప్పలి- ఓమము- మునుగుదామెద్ద- మారేడు- అతివస-విషబొద్ది-వేప కొడిసెపాల- వీనినికషాయముకాచియిచ్చినమెడ- రక్తాతిసారముమానును.

చండభానురసము— రసము ౧ పాలు-గంధకము ౩ పా- తామ్రభస్మము ౩ పా. తాళకము ౪ పా. అభ్రకభస్మము ౨ పా. మిరియాలు అన్నిటికిసమముపీనిని చిత్రమూలరసమున మెత్తగమర్దించిగురిగింజలంతమాత్రలుచేసినీడనెండించవలయు- దీనినిఅల్లపురసముతోబుచ్చుకొనిన సమస్తజ్వరములును-సొంటిపిప్పలిమిరియాలతోబుచ్చుకొనినకాసశ్వాసలును -తేనెపిప్పలితోక్షయరోగములును- జీలకఱ్ఱతో పాండురోగములును-వెల్లుల్లిరసముతోవాతవ్యాధులును- బెల్లముకరక్కాయతో-ఉదరరోగములును - పిప్పలి ఉష్ణోదకముకలపియిచ్చినఅగ్నిమాంద్యమును- నేలదంతిరసముతోమలబద్ధకము- తేనెతోఱొమ్మునొప్పి - కరకతాడిఉసిరికలకషాయముతోమూలవ్యాధులును మానును.

లవంగపుపట్ట ౧ పాలు. నాగకేసరములు ౨ పా- ఏలకులు ౪ పా. మిరియాలు౮పా- పిప్పలి ౧౬ పా. సొంటి ౩౨ పా. పెన్నేరుగడ్డ ౬౪ పాళ్లువీనినిచూర్ణముగొట్టి అంతటికిసమము చక్కెరగలిపి ఉష్ణోదకముతోనిచ్చినపురాణజ్వరములు- మూలవ్యాధి- అరుచి-పాండువు-గుల్మము-ఎక్కిళ్లశ్వాసము మొదలగుననేకరోగములుమానును.

స్వంజీవనీరసము.—ఇంగిలీకము, నాభి, పిప్పళ్లు ఇవిసమభాగములుగాగూర్చి అల్లపురసముననొకదినము మర్దించిపెసరగింజలంతమాత్రలుచేసినీడనెండించిఒకమాత్రనుచన్నీళ్లతో ఇచ్చిన, తాపజ్వరాలుమానును, మఱియువిశేషమైనఅనుపానములతోనొసంగినసకలరోగములుపోవును.

తాళిశచూర్ణము— తాళిశపత్రిపం౧, మిరియాలుప౨, సొంటిప౩, పిప్పళ్లుప౪, వీనినిసమభాగములుగగూర్చిచూర్ణముగొట్టి, పిప్పళ్లకు ౮ దవ

భాగము శర్కరనుగలిపి రేపుమాపు పుచ్చుకొనిన, అరోచకము, దగ్గు, ఉబ్బసము, పురాణజ్వరములు, అగ్నిమాంద్యము,అతిసారములు-పాండువు-పీనస-ముఖపాకము-మూఢవాతము-ఈరోగములు మానును.

తాళిశమాత్రలు—తాళిసపత్రి పగ,మిరియాలు పగ,చవ్యము పగ,పిప్పళ్లుప౨,మోడి ప౨,సొంటి ప౩,లవంగపట్ట పగ,లవంగపత్రి పగ, ఏలకులుపగ,వట్టివేరుపగ,వీనినిదంచివస్త్రగళితముచేసినచూర్ణము ౧పా, బెల్లం ౩ పా, ఈరెండునుకలియనూరి ప్రొయ్యిమీదబెట్టి, రెండు మూడు పొంగులురానిచ్చి దించుకునికలియపిసికి, చేతికి నెయ్యిచరుముకొని, రేగుపండంతవటకములుచేసి, రేపుమాపుపుచ్చుకొనిన వాతశ్లేష్మవాంతులు, గ్రహణి, పాండువు, హృద్రోగము, జ్వరపాండువు, గుల్మము, ఆనాహము ఇవియన్నియుమానును,దీనినిభోజనముఅయినతరువాతపుచ్చుకొనవలయు.

చేదుపొట్ల, కరకతాడి యుసిరికలు, కటుకరోహిణి, నేలవేము, తిప్పతీగె,అగరుసొంటి,వీనినికషాయముబెట్టియిచ్చినత్రిదోషములుమానును

సన్నిపాతజ్వరములకుతైలము— ఇంగువ, సొంటి,పిప్పళ్లు, సైంధవలవణము, చెంగల్వకోష్టు, అతిమధురము, సదాపవిత్తులు, మనశ్శిల, మునగవేళ్లు, గంధము వీనినినూనెలోవేసి కాచి శరీరమునకుబట్టించిన, సన్నిపాతజ్వరములుమానును, చలిశీతులుమానును.

చలిజ్వరములకు—పిప్పళ్ళనునూరి బెల్లముతోఇచ్చి, వేడినీళ్లుత్రాగిన చలిపడికిమానును.

—చిట్టాముట్టివేళ్ళు,నేలయుసిరికవేళ్లు,సొంటి వీనినికషాయముపెట్టిపిప్పలి ప్రతిపాకముబెట్టియిచ్చిన మూడుదినముల చలిజ్వరముమానును.

—అడ్డసరపాకును, పిన్నపాపరఆకును పిట్టుబెట్టి పిప్పలిప్రతిపాకముపెట్టియిచ్చిన చలిశీతులుమానును.

—జీలకర్ర-సొంటి- మిరియాలు-పిప్పలి-వెల్లుల్లి,వీనినికల్కము నూరియిచ్చిన చలిశీతులుమానును.

తైలము—ప్రొద్దుతిరుగుడువేరు, సొంటి, చెంగల్వకోష్టు, వాగిశెల్లు, లక్క,పసపు, కటుకరోహిణి, అతిమధురము ఇవిదినుసుకుప ౧౹ చొప్పునగూర్చి మెత్తగనూరి, నూనె రెండుపళ్లు మజ్జిగ ౧ పడి పోసికాచి తై

లపాకమునదించుకొని,వడియగట్టి శరీరమునకుపట్టించి మూడు దినములుం డనిచ్చి నాలుగవనాడు స్నానముచేయవలయు. ఇట్లునాలుగైదుపర్యాయ ములుచేసిన శీతజ్వరములు, దాహము, తాపజ్వరములుమానును.

తైలము—ఊడుగువేరుచెక్క, నీలివేరు, వావిలివేరు, నల్లఉప్పి, తెల్లఉప్పివేళ్లపట్టలు, ఖాడపత్ర, రేలశెరుపట్ట, పెన్నేరుగడ్డ,సుగంధపా ల,వస, ఉల్లి,ఈశ్వరక్షపుపాడిగాదంచి నూనెకాగబెట్టి అందులో ఆపొడిని వేసి పొంగువచ్చినతరువాత దించికొని లోపలికిఇచ్చి పైకిపట్టించిన చలిజ్వ రములు సాధారణజ్వరములుమానును.

ఘృతము—చేదుపొట్ల, సుగంధిపాలవేళ్లు, తుంగముస్తెలు,అగరు సొంటి-కటుకరోహిణి, వట్టివేళ్లు, మంచిగంధము, పిప్పళ్లు, ఇవి దినుసుకు ౧ పలము. నెయ్యి ౨ప, పాలు ప౨, పెరుగుమీది నీళ్లు ప౨, వీనిలో పైదినుసులపొడినికలిపి పక్వముగకాచి వడియకట్టి, ఆనేతిలో ౮ పలములు చక్కెరగలిపి, పుచ్చుకొనిన, విషమజ్వరములు, అస్థిగతజ్వరాలుమాని దే హమునకు పుష్టికలుగును.

సర్వజ్వరములకు,కషాయము— ముత్తవపులగము, వేపవిత్తులు, నేలవేము, తిప్పతీగవేళ్ల చిగుళ్లు, రేగటిమఃలక, సొంటి వీనిని కషాయము గాచి ఇయ్యవలయు.

శీతజ్వరములకు మాత్రలు — తాళకము ౧ పాలు, సున్నపు రాళ్లు ౨పా, వీనినికలుబందపట్టలోపెట్టి పుటములో సుడికించి ఖల్వమున మదించి, నలగకుండినయెడ, కలబందమట్టను ఉడకబెట్టి దానిరసమున నూరి గురిగింజంత మాత్రను జీలకర్ర అనుపానముతో ఇయ్యవలయు.

సన్నిపాతాది విషమజ్వరములకు— పచ్చిపసపు, శెపాకు, పిప్ప ళ్లు, మిరియాలు, తుంగముస్తెలు, వాయువిళంగాలు, వీనినిసమభాగములు గాగూర్చి అబోతువంచితమునసూరి, మాషమాత్ర ప్రమాణముగామాత్ర లుచేసి శీతజ్వరములయందు, తేనె అనుపానముతోను, గ్రహణికిదల్లతో ను, పైత్యములకునవాతుతోను స్త్రీలదోషములకు సొంటి పిప్పలి మిరియా లతోను ఇయ్యవలయు.

పైత్యపుమంటలకు—బుడ్డకాకరాకునుఆముదములోపొర్లించి, వేయిం

చి కరకతాండ్రయుసిరికెలు, సొంటి పిప్పలి మిరియాలు ఇవి ఆరును సమ భాగములుగగూర్చి పొడిచేసి చక్కెరకలుపుకొని భక్షించవలయు ఇచ్చా పథ్యము.

రాజశేఖరరసము— రసము తు ౧, గంధకము తు ౧, నాభి తు ౧, జాజికాయ తు ౪, అన్నిటికిసమము పిప్పళ్లు, వీనినిమర్దించి కరా టూనబెట్టి రెండుగురిగింజలయెత్తు అల్లపురసమునగాని, తమలపాకురసము నగాని, మిరియపుపొడితోగాని యిచ్చిన, సన్నిపాతజ్వరము,విషూచి,తల నొప్పి, అజీర్ణజ్వరము, మందాగ్నిఇవిమానును. దాహమైనయెడ జీలకఱ్ఱ వేడినీళ్లు ఇయ్యవలెను. పథ్యము,ఉలవగంజికాచిపోయవలయు,

జ్వరమాత్రలు—నాభి ౧వరాలెత్తు,వెలిగారము వ౧,నేపాళము లు వ౮,ఇంగిలీకమువ౮,వీనినినిమ్మపండ్లరసమున రెండుదినములుమర్దించిగురి గింజంతగుళికలుచేసి నీడనెండించి, కరాటూనబెట్టుకొని ఒక్కొకమాత్ర చొప్పున అల్లపురసమున ఇచ్చినవాతజ్వరముమానును. దీనివలన విరేచన ముకూడాఅగును.

ప్రతాపమార్తాండరసము— రసము ౧పాలు,ఇంగిలీకము ౨పా, నేపాళములు ౬పా, వీనిని దంతిచెక్కరసానజాముసేపునూరి గురిగింజం తమాత్రలుచేసి, నీడనెండించి యొకమాత్రను బెల్లముతోనిచ్చిన, నాలుగు జాములకు జ్వరమువిడుచును.

ఉద్దండనామకరసము— రసగంధకములు రెండేస్విమాడలయెత్తు. సొంటి- పిప్పలి, మిరియాలు మూడుమాడలయెత్తు, వీనిని దంతిచెక్కర సానమర్దించి వరిగింజలంతమాత్రలుచేసి, ఒకమాత్రను తేనెతోఇచ్చిన,త రుణ జ్వరముజాముకువిడుచును. అల్లపురసము పిప్పళ్లతోఇచ్చిన త్రిదోష ములుమానును.

మదనసుందరరసము—రసగంధకములుసమభాగములువీనినికలువ దుంపరసమునమర్దించివాలుకాయంత్రిమున పుటముబెట్టితీసి, తిరుగామర్దిం చి,నూవుగింజంతమాత్రలుచేసితమలపాకురసమునఇచ్చిన,ఉర్ధ్వరోగము లుమానును. పిప్పలి పంచదారతోఇచ్చినశీతజ్వరముమానును. పిప్పలిసొం టిరసముతోఇచ్చిన సన్నిపాతములుమానును.

భస్మసున్నికి—కరకకాయ, పర్పాటకము,దేవదారు, ధాన్యాని

వుశ్వ, త్రికటుకములు, కేలపండు, తానికాయ, వీనిని కషాయము పెట్టి యిచ్చిన భ్రమసన్నిమానును,

గండభేరుండరసము— ఇంగిలీకము వ౨, నాభి వ ౧, కటుకరోహిణి వ ౪, వీనిని నీళ్లుబోసి మర్దించి గురిగింజంత గుటికలుచేసి చన్నీళ్లతో నిచ్చిన శీతజ్వరములుమానును.

తరుణజ్వరగజకేసరి— గంధకము వ ౧, వెలిగారము వ౧, రసము వ౧, నేపాళములు వ౬, వీనిని గుంటగలగరాకు రసమున మర్దించి నాలుగుజాములు తమలపాకురసానమర్దించి, పెసరగింజంతమాత్రలుచేసి ఇచ్చిన, పైత్యదాహము, శ్లేష్మవాతము, కడుపునొప్పి, గుల్మశూల ఇవిమానును, పథ్యము పెఱుగన్నము.

బడబానలరసము— రసము ౧పాలు, గంధకము ౧ పా, తాళకము ౧పా. మనశ్శిల ౧పా. వీనిని వజ్రీక్షీరమున ఒకదినము మర్దించి నత్తగుల్లలనుదెచ్చి అందులోని కొమ్మువురుగులను సగముగా ఇరువదియొకటిటి వేసి, నిమ్మవులుసున మూడుదినములు మర్దించిముద్దచేసి, ఆవుచన్నువలె ఆఱు అంగుళాల నిడువున మూసచేసి ఆముద్దను అందులోబెట్టిమూసి చీలచేసి యెండించి ఆమూసను సగమువరకు నేలమీదకొయ్యవలె పాతిపైనయిసుకబోసి నలువదియేరు పిడకలవుటముబెట్టి సాంగశీతలమునదీసి, అందలియౌషధమునుచూర్ణముగునట్లుమర్దించికరాటానపెట్టుకొని, పరిక్షచూడవలసినయెడ,గిన్నెనిండుగనీళ్లుబోసి అందుగురిగింజంత ఔషధమును వేసి పైనమూసి నాలుగుజాములుండనిచ్చి తీసిచూచిన నీళ్ళన్నియింకిపోవును. ఈయౌషధమునుఅల్లపురసముతోగాని,చిత్రమూలకషాయముతోగాని యిచ్చిన, త్రయోదశ సన్నిపాతములుమానును.అనుపానవిశేషములచేత నియ్యవలెను.

జ్వరచికిత్సకు— నల్లతుమ్మఆకు, సొంటి, మిరియాలు,కరకాయ వీనినికషాయముకాచియిచ్చినమానును.

పైత్యజ్వరశాంతికి— బిల్వవేరు,తిప్పతీగ,తుంగగుడు,సొంటి, పెసలు, కొత్తిమిల్లి,కరివేపాకుయీ నెలువీనినికషాయముగాచియియ్యవలయు.

మతిమోక్షక్రియ— నార్ధదపాకు, సొంటి,తులసి, కేగాకు, చేదుపొట్ల,తిప్పతీగ, ములకవేరు, అడ్డసరపాకు, విష్ణుక్రాంతము, తీలకట్టు,వీని

నికషాయముపెట్టియియ్యవలయు. నోరెండినయెడ కలబందను పిడుచూరులురుద్ది కడిగి బెల్లముకలిపియిచ్చినతీరును.

అమోఘాస్త్రరసము—శుద్ధిచేసిన పాలతుత్తము ౧పాలు, తాళకము ౩పా, రాతిసున్నము ౧పా, వీనినికలబందరసమునమర్దించి, కుక్కుట పుటమువేసితీసి తిరుగామర్దించి, అడ్డగమెత్తుతులసిరసముతోయిచ్చిన శీతజ్వరముమానును.

గరుడాస్త్రరసము— ఆరతికర్పూరము ౧పా, నాభి౧పా, ఇంగిలీకము ౪పా, నేపాళములు ౮పా, వీనినిగుంటగలగరాకురసమునను, కజ్జెరాకురసమునను ఒకజాముమర్దించి, గురిగింజంతమాత్రలుచేసి, దేహప్రకృత్యనుగుణముగా అనుపానవిశేషములతో ఇయ్యవలయు.

తాళకమాత్రలు— తాళకము౧పా, మిరియాలు ౧౬పా, సున్నపురాళ్లు౪పా, పాలతుత్తము మిక్కిలికొంచెము, వీనిని నిమ్మపండ్లరసమున నిరువదిదినములు మర్దించి, ఘట్టనస్నముమూసకట్టి, ఆమూసలో పైయౌషధమునుంచి సందులేకుండా చీలమన్నుచేసి, పరుపిడకలచేకుక్కుటపుటముపెట్టి, తీసికలుబందరసమునమర్దించి, గురిగింజమాత్రలుచేసి రెండుపూటల పుచ్చుకొనవలయును. పథ్యము పగలు పచ్చిపెసరకట్టు, రాత్రిళ్లు ఆవుపాలు అన్నము- శీతజ్వరములుమానును.

సుధాకరరసము— రసకర్పూరము, గంధకము, లోహము, అభ్రకము, సొంటి, మిరియాలు, పిప్పళ్లు, అక్కలకర్ర, యష్టిమధుకము, లవంగాలు, జాపత్రి, నల్లజీలకర్ర, కస్తూరి, వీనినిసమభాగములుగగూర్చిమాచిపత్రిరసముతో నొకదినమును, పిల్లిపేంద్రరసముతో నొకదినమును, కేగటిములగవేళ్లరసముతో నొకదినమును, అడ్డసరరసముతో నొకదినంబును, మర్దించి గురిగింజంత మాత్రలుచేసి తేనెతోగాని, దేహప్రకృతినిబట్టి మరిదేనితోగాని, ఇయ్యవలయు. పథ్యము, కందికట్టు, ఆవునేయి, వేడినీళ్లు, పుచ్చుకొనవచ్చును. మజ్జిగ, పులుసు, వర్జ్యము. జ్వరములు, కాసాదికఫరోగములుమానును.

సర్వజ్వరములకు— శుద్ధిచేసినగౌరీపాషాణము ౧పా, మైలుతుత్తము ౧పా, వీనిని నల్లయుమ్మెత్తపువ్వురసమున మర్దించి, గురిగింజంత మాత్రలుచేసి మేకపాలతోగాని, లేకదేహానుగుణముగ మరిదేనితోగాని

ఇయ్యవలయు. పథ్యము- మేక పాలు, పచ్చిపెసరకట్టు, సకలజ్వరములు మానును.

మతియొక క్రియ— మణిశిల, నాభి, గరళము, వీనిని సమభాగములు గ గూర్చి అల్లపురసముతో మదించి, గురిగింజంత మాత్రలుచేసి ఇయ్యవలయు. జ్వరములుమానును. చన్నీళ్ల స్నానము ఇచ్ఛాపథ్యము.

సన్నిపాతజ్వరలక్షణము — రాత్రిళ్లు నిద్రపట్టకయుండుట, కృశించుట, మూర్ఛగలుగుట, వాతప్రకోపము, శ్వాసకాసలు, విదాహముగలుగుట, దేహమున ఒకప్పుడు దాహము, శీతలముగలుగుట, తబ్బిబ్బులాడుట, దేహముచల్లనగుట, జ్వరము, చలి, దప్పి, తొమ్మనమంటనొప్పి, తలనొప్పి-కలుగుట, దేహముగగుర్పొడుచుట, నాలుకమొండికృశించుట, కన్నులెఱ్ఱబారుట, ఏడ్చుట, భ్రమించుట-నవ్వుట-పాడుట మొదలగులక్షణములు సన్నిపాతజ్వరమునందుగలుగును.

సన్నిపాతజ్వరములకు కషాయము — కరక్కాయలు, తాని కాయలు, సొంటి-పిప్పలి, మిరియాలు, కటుకరోహిణి - గంటుభారంగి, నేలవేము - తిపపట్ట -తిప్పతీగె - తెల్లతెగడ - వస - అతివస - అడ్డసరము తుంగగడ్డలు- దురదగొండి - పెద్దపాపర - సన్నరాస్నము- నెల్లి వరుగు, కచ్చూరములు - కొడిశపిత్తులు - తామరగడ్డలు - చేదుపొట్ల- దేవదారు- పసపు-మానిపసపు- కలిగొట్టు- నల్లతుమికి- సరస్వతిఆకులుగోరింట-వాకుడు- పెద్దములక వీనినిసమభాగములుగగూర్చి కషాయముగాచి యిచ్చిన - త్రయోదశసన్నిపాతములు- శూలలు- కడుపుబ్బరము- శ్వాసము - వెక్కిళ్లు - గళరోగము- అరుచి - కీళ్లుబిగపట్టుట మొదలగు రోగములుమానును.

కషాయము— విష్ణుక్రాంతము, తెలిమిరి, జిల్లేడు, చిత్రమూలము, పిప్పలిగడ్డ, ములగవేరు, వెల్లుల్లి, వీనినికషాయముగాచియిచ్చిన, త్రిదోషజ్వరములుమానును.

కషాయము—సొంటి, పిప్పలి, మిరియాలు, కటుకరోహిణి, పోలించవేరు, పాపటవేళ్లు, కరకాయలువీనినికషాయముగాచియిచ్చినదోషజ్వర తాపములుమానును.

చూర్ణము—కరక కాండ్రము యసిరికలు- చిత్రమూలము- అతివస-

చిట్టాముదపుచేరు- గ్రంథితగరము- వాయువిళంగాలు- పసపు- మానిపస పు కోలపొన్న నేలపొన్న నేలములక పెద్దములక- తామరగడ్డలు - అతిమధురము- గంటుభారంగి- మునగవిత్తులు- వస-కావిరాళ్లు- లవంగపట్ట-వట్టివేళ్లు - శ్రీగంధము - తెల్లకొడిశవిత్తులు - నల్లకొడిశవిత్తులు - ఓమము - తుంగగడ్డలు - సూగుదోసవిత్తులు - కానుగవేళ్లు - వేపచెరుపట్ట- తిప్పతీగ- కటుకరోహిణి- పర్పాటకము- దురదగొండి- సొంటి- పిప్పలి మిరియాలు మోడి- కచ్చూరములు- చాగవేళ్లు- లవంగములు-లవంగపత్రి- జాపత్రి- తాళిశపత్రి-దేవదారు- చెవ్యము- చేదుపొట్ల- దీపద్రాక్ష- అడ్డసరము- పెద్ద పిల్లిపీచర - తేలుమణిచెట్టుసమూలము- వెదురుప్పు- తెల్లతామర- వీనిని సమాంశములుగగూర్చి- చూర్ణముగొట్టి- దానికిసగము నేలవేము చూర్ణముకలిపి-చన్నీళ్లతో ఒకతులమెత్తుభక్షించినయెడ-బలిష్ఠములగు వాతపిత్త శ్లేష్మజ్వరములు ద్వంద్వజ్వరములు సకలవిషమజ్వరములు-తంద్ర-భ్రమ- పీనసముశ్వాసకాసములు- పాండురోగము - ఒళ్లునొప్పి - మొదలగు రోగములును కీళ్లనొప్పులునుమానును.

సన్నిపాతభైరవరసము— పాదరసము ౧పా. గంధకము౧పా. మండూరము ౧పా-అన్నిటికిసమమునాభివీనిని - అల్లపురసము - లవంగపట్టకషాయము- మాదీఫలరసము - భంగిఆకురసము గుంటగలగరాకురసము- వావిలిఆకురసము- ఈరసములలో నొక్కొకదినమున కొక్కొకరసమువంతునపోసి మెత్తగమర్దించి- నాలుగుగురిగింజలంతమాత్రలుచేసి నీడ నెండించిఒక్కొకమాత్రవంతున పుచ్చుకొని చన్నీళ్లతాగిన సన్నిపాతములుమానును. పాలన్నమును చక్కెరను భక్షింపవచ్చును.

గండభేరుండరసము— పాదరసము గంధకము - తామ్రభస్మము అభ్రకభస్మము- లోహభస్మము- మైలతుత్తము, పాలతుత్తము: ఉల్లిపాషాణము-తాళకము-గరళము- నాభి వీనిని సమభాగములుగగూర్చి పెన్నేరుగడ్డరసమున అయిదుదినములుమర్దించి-నిమ్మపండ్లరసమున ఏడుజాములు నూరి- మినపగింజలంతమాత్రలుచేసి- అనుపానవిశేషములచేనిచ్చిన ౧౩ సన్నిపాతములుపురాణజ్వరములు-అస్థిగతజ్వరములుమహాదోషములుమానును.

కాలకూటరసము—నాభి ౧౧పా- రసము ౩పా- గంధకము౩పా- మణిశిల ౬పా- తామ్రభస్మము ౪పా- వెలిగారము౬పా- తాళకము౫పా

చిత్రమూలము ౧ పా- కరక తాండ్రియుసికాయలు ౧౦ పా- సొంటి పిప్పలి మిరియాలు ౧౨ పా- ఇంగువ ౧॥ పా- వస ౧ పా- వీనినిఖల్వములో చేసి-అల్లము చిత్రమూలము నిమ్మపండ్లు- తెల్లగడ్డలు బంటిగురిగింజలు- కారుమునగ- జిల్లేడుశేళ్లు- నాగేటిగడ్డలు- హంసపాదిఆకు- వావిలాకు- తమలపాకు- ఉమ్మెత చెక్క-మునగవేళ్లు- వీనిలోనాకొక్కకద్రాసిచే నొక్కొక్కజామునూరి- తరువాత పంచమూలకషాయముతోను- పంచకోలకషాయముతోను మెత్తగ నూరి గురిగింజలంత మాత్రలు చేసి అల్లపు రసముతో పుచ్చుకొనిన అసాధ్యసన్నిపాతములు- దోషములు- సమస్తజ్వరములు మానును. దీనికి పెరుగన్నము- తాంబూలము-చన్నీళ్లలో స్నానము చేయుట మొదలగునవి. హితంబులు.

శీతాంశురసము—నేపాళమణిశిల ౧ పా, తాళకము౧పా, సొంటి పిప్పలిమిరియాలు ౨పా-వీనినివేపచెక్కరసముతో మెత్తగనూరి-గురిగింజలంత మాత్రలుచేసి తేనెకరక్కాయచూర్ణము-కడినీళ్లు-అల్లపురసమువీనిలో దేనితోనైనను పుచ్చుకొనిన- చలిజ్వరములు సన్నిపాతపాండువు- కామిల-గుల్మము- కాసశ్వాసములు- వాతరోగములు- కడుపుబ్బరములు- శూలలు- విషములు మొదలగునవి హరించును. ఈపాశురసములోచాది పైకిపట్టించిన గజచర్మము చర్మరోగములు, మండలకుష్టువు, నాలుకరోగములు, నేత్రరోగములు, దంతరోగములు, కర్ణరోగములకు జిల్లేడాకురసములో చాది చెవిలోపోయవలెను. నేత్రరోగములకు నిమ్మపండ్లరసములోచాదిఆవగింజంత కలికము వేయవలెను.

సమగరళతరుణార్కము—హరితాళము ౧ పా- ఇంగిలీకము ౧పా- నాభి ౨ పా- అన్నిటికిసమము కృష్ణసర్పగరళము వీనినినిమ్మపండ్లరసమున మూడుదినములుమర్దించి, మాషప్రమాణ మాత్రలుచేసినీడనెండించి నారికేళోదకములో కలిపి ఇయ్యవలయు- పథ్యము, కర్పూరము చందనాది శీతలోపచారముల జేయవలయు. నూనెతోదలయంటి స్నానముచేయించవలయు- ఇచ్ఛాపథ్యము. సన్నిపాతములుమానును,

అమృతసంజీవనీరసము—ఇంగిలీకములోనిరసము-నాభి-గంధకము ఇంగిలీకము-కటుకరోహిణి- వీనిని సమాంశములుగకూర్చి గుంటగలగరాకురసమున మూడుదినములుమర్దించి - మినపగింజంత మాత్రలుచేసి ఒక

మాత్రచొప్పున అల్లపురసముతో ఇచ్చిన సన్నిపాతములు మానును,

రసానందభైరవి — శుద్ధిచేసిన నాభి, నేపాళములు, పాదరసము, ఇంగిలీకము, లవంగాలు, అమరసిలగంధకము, మిరియాలు, పిప్పళ్లు, వెలిగారము వీనిని సమభాగములుగ గూర్చి నిమ్మపండ్లరసముతో మూడుజాములు నవనీతమగునట్లు మదించి, చినపగింజలంత మాత్రలుచేసి అనుపాన విశేషములతో పుచ్చుకొనిన, చిరకాలజ్వరములు, మలబద్ధములు, సన్నిపాతములు, అతిసారము మానును.

లంఘనక్రమము.

వాతజ్వరమునందుపవాసంబును, పైత్యజ్వరమునందు లఘుభోజనంబును, శ్లేష్మజ్వరమునందు పలచనిగంజిని త్రాగించుటయు చేయించవలయు.

పథ్యద్రవ్యములు.

ఎన్నియౌషధంబులు పుచ్చుకొనినను, పథ్యము చేయనియెడ నిష్ప్రయోజనంబులుగావున, పథ్యాపథ్యంబుల నెఱింగి పథ్యం బొనర్చవలయు. పొట్లకాయ, లేతవంకాయలు, కాకరకాయలు, ముదురుగుమ్మడుకాయ, నల్లకాచికూర, చిర్రికూర, కొయ్యాదోటకూర, పొన్నగంటికూర, పెసరకట్టు, లేతఅరటికాయలు, లఘుపదార్థములు, అరువదిదినములకు ఫలించిన ధాన్యము, పాతవడ్లు ఇవిజ్వరితులకు పథ్యంబులు.

అపథ్యపదార్థములు.

పచ్చిఆకుకూరలు, ఉష్ణపదార్థములు, విదాహమును గలిగించు వస్తువులు, పగటినిద్ర-స్నానము, అభ్యంగము, స్త్రీసేవ, సంచారము, కోపము, ఇవిజ్వరితులకుదగవు.

అతిసారరోగలక్షణము.

అతిసారము, వాతపిత్తశ్లేష్మద్వంద్వ సన్నిపాతములవలనను, భయశోకములవలనను ఆఱువిధములుగనుండును. వాతాతిసారమువలన మలము, ఎఱ్ఱనై, నురుగుతోను బంకతోనుగూడి, వేడి, నొప్పి, శబ్దముగలిగియుండును. పైత్యమువలన, నల్లగ, పచ్చగ, ఎఱ్ఱగ, చిక్కగనుండి, కంపు వంటగలిగి పసపునీళ్లవలె వెడలును. ఇందు, దప్పి మూర్ఛగలుగును. శ్లేష్మమువలన, తెల్లగ, నల్లగ, దట్టముగనుండి నెత్తురుతోగూడి మెరుపుగలిగి, యించుక నొప్పి

గలిగి, వెడలును, ఇందు దేహమునందు గురుత్వము, అరుచిగలుగును, సన్నిపాతమువలన సన్నిలక్షణములు గలిగియుండును. భయశోకములవలనబుట్టిన యతిసారము, వాతాతిసారలక్షణంబులు గలిగియుండును. అతిసారము, ఆమమనియు, పక్వమనియు రెండువిధములు. ఆమాతిసారమును నీటియందు వేసిన మునుగును. పక్వాతిసారము తేలును. తేనె, వసి, చమురు, పాలు, నీళ్ల, చీము వీనివలెనుండి నానా వర్ణములుగలదై కంపుతో గూడియుండిన అసాధ్యము.

చికిత్స—సొంటి, కోతిమెర్లు, తుంగగడ్డలు, మారేడుపండు, కరువేరు వీనిని కషాయముపెట్టియిచ్చిన, ఆమాతిసారముమానును.

—తిప్పతీగె, నేలవేము, అతివస, సొంటి, తుంగగడ్డలు, కొడిశవిత్తులు, వీనినికషాయముగాచియిచ్చిన, సర్వాతిసారములు, జ్వరాతిసారములుమానును.

—వాయువిళంగాలు, తుంగగడ్డలు, దేవదారు, అతివస, వివబొద్ది, మిరియాలు, కొడిశవిత్తులు, వీనినికషాయముగాచియిచ్చిన శోఫాతిసారములుమానును.

—నేరేడు, వెల్లి, మామిడివీనిచిగుళ్లరసములో నెయ్యి, తేనెకలిపియిచ్చిన రక్తాతిసారములుమానును,

—దానిమ్మ ఫలమునుగాని, చిగుళ్లనుగాను, మూటగట్టి పేడపూసినిప్పులో బెట్టి యుడికినతరువాత రసమునుతీసి తేనెకలిపియిచ్చిన సకలాతిసారములుమానును.

—బొంతజెముడు పువ్వులను ఉల్లిగడ్డలోనదుమబెట్టి, భక్షించిన, నెత్తురుబంకమానును. బాలులకు ౧ యు, పెద్దవారికి ౨ఇయ్యావలయు.

—ఆవాలు, జీలకర్ర కొంచెము వెచ్చజేసి పొడిచేసి మంచిబెల్లము నెయ్యికలిపియిచ్చిన, నెత్తురుబంకమానును.

శిశువుల. అతిసారములకు- జ్వరములకు—వట్టివేళ్లు- నేరేడు యిగుళ్లు- మామిడిచిగుళ్లు - మర్రిఊడకొనలు ఇవిదినుసుకు వరాయెత్తు చొప్పున నెండించి- ౮ ఆళాకులనీళ్లుపోసి- ౧ ఆళాకుగాకాచివడుచుకొని, తేనె అనుపానముతో తాగించిన- జ్వరములు-అతిసారములు- కకరటమూర్ఛ బడలికమానును.

అతిసారములకుమాత్రలు—వెలిగారము, గంధకము, నల్లమందు, జాజికాయ, జీలకఱ్ఱ, వీనినిసరిపాళ్లుగ పొడిచేసి, ఇందుకుతుల్యముగ దానిమ్మవిత్తులనుచేసి మర్దించి ముద్దచేసి దానిని దానిమ్మచిప్పలోనునిచి మూసి పైనగోధుమపిండి మెత్తి నిప్పులోపెట్టియుడికించి చల్లారనిచ్చితీసి ఖల్వమునమర్దించి సెనగగింజంతమాత్రలుచేసి పూటకు ౧-౨మాత్రలచొప్పున నిచ్చిన సర్వాతిసారములుమానును.

అభ్రకపంచామృతము—అభ్రకము, వంగము, నాగము, ఏలకులు, కుంకుమపువ్వు, జాజికాయ, రససిందూరము, ఇవిసమభాగములు, అన్నిటికి తుల్యముగ తిప్పసత్తు, ఇట్లన్నిటినిచేర్చి, తిప్పతీగెరసమున మర్దించి, గురిగింజంతమాత్రలుచేసి అనుపాన విశేషములతో నిచ్చిన, పైత్యాతిసారములు, వాంతులుమానును.

పథ్యాపథ్యములు.

అతిసారరోగులకు జాజికాయ, చక్రవర్తికూర, పొట్లకాయ, మారేడుకాయ, అరటిపండు, వెలగపండు, అరటిపువ్వు, కందికట్టు, ఇవిపథ్యములు. స్నానము, అభ్యంగము, తాంబూలము, అధికజలపానము, స్త్రీసంగమము, శైత్యవస్తువులు, గుమ్మడికాయ-నువ్వులు, బచ్చలికూర, సొరకాయ, అనుములు, పిండివంటలు, మద్యము, మాంసముఇవిఅపథ్యంబులు.

గ్రహణీరోగలక్షణము.

అతిసారము నివర్తించినపిమ్మట అపథ్యముసేయుటవలనవాతపిత్తశ్లేష్మంబులు దుష్టంబులై అగ్నిమాంద్యమునుగలుగజేసి గ్రహణీరోగమును కలుగజేయును. ఇందు అన్నముచక్కఁగ పక్వముగాక, మలరక్తములతోగలిసి బద్ధకించుచు ఆసనముననొప్పికలుగజేయుచు, దుర్గంధయుక్తమైవెడలును. దప్పి, బలహీనత, ఆలస్యము మొదలగు లక్షణములుగలుగును. దీనికి అతిసారచికిత్సలనే చేయవలయు.

చికిత్స—సొంటి. చిత్రమూలము, మారేడుపండు, చవ్యము వీనిని చూర్ణముచేసి మజ్జిగలోగలిపి పుచ్చుకొనిన గ్రహణులు మానును.

—సొంటి, పిప్పలి, మిరియాలు, ఓమము, చిత్రమూలము, మోడి, ఇంగువ, సర్జక్షారము, యవక్షారము, సైంధవలవణము, పాదరలవణము,

ఉప్పు వీనిని సమాంశములుగగూర్చి, మాదీఫలరసమునుగాని, దానిమ్మపండురసమునుగాని పోసినూరి రేగుపండంత వటకములుచేసి నీడనెండించి పుచ్చుకొనిన అగ్నిమాంద్యముపోయి దీపనముబుట్టును,

గ్రహణీకవాటము—జాజికాయ, వెలిగారము, నల్లయుమ్మెత్తవిత్తులు, నల్లమందు, బూరుగుబంక, అతివస, తుంగముస్తెలు, అంకుడువిత్తులు, విరజాజిపువ్వు, మారేడు, సొంటి, మెంతులు, మామిడివిత్తులు, వీనిని సమభాగములుగగూర్చి గంజాయిఆకురసమున మూడుజాములు మదించి మినపగింజంత మాత్రలుచేసి తేనెతోగాని అరటిపువ్వు రసముతో గాని, ఇయ్యవలయు.

కపిత్థాష్టకచూర్ణము—వెలగపండు ౪పా- శర్కర ౩పా - దానిమ్మబెరడు, చింతపట్టు, మారేడుపిందెలు, ఆరెపువ్వు- పిప్పళ్లు ఓమము, ఇవిప్రత్యేకముగ ౧౹పా- జీలకర్ర- మిరియాలు- కొతిమెర్లు- మోడి- కురువేరు- సౌవర్చలవణము- ఓమము- ఏలకులు, లవంగపట్ట-నాగకేసరములు-సొంటి-చిత్రమూలము- ఇవిప్రత్యేకముగ ౹పా- వీనినిచూర్ణముచేసివస్త్రగళితముచేసి యిచ్చిన - అతిసారము- గ్రహణి- గుల్మము - కంఠరోగము మొదలగునవిమానును, లో నెయ్యి, తె సం

—చింతచెక్కలబెరడుపొడి ౧సోల, మా ,
కాచుపొడి ౹సో. బూరుగుబంక ౹సో. నూనె ౧మూటగట్టి పేడపసలసలకాగుచుండ, పైపొడులన్నివేసి దించి చల్లారినవెనుక యిచ్చిన అరచేతిలో వేసికొనిపుచ్చుకోవలయు. గ్రహణులుమానునుసార

—తుంగముస్తెలు ౧తు, వట్టివేళ్లు ౧తు. సొంటి ౨తు. వెలగాకు ౧తు. వేచినజీలకర్ర ౧తు- ఓమము ౧తు. నేరేడుపువ్వు౧తు, మామిడిచిగుళ్లు ౧తు. వీనికషాయములోవరి పేలాలుపోసి. పిప్పళ్లు కొత్తమిల్లివిత్తులు వీని అనుపానముతో నిచ్చిన పైత్యాతిసారములు, గ్రహణి, కడుపుబ్బరము, అరుచి, వాంతిమానును.

—రసము, గంధకము వీనినిసమభాగములుగగూర్చి, నిమ్మపండ్లపులుసున నొకదినముమదించి మినపగింజంతమాత్రలుచేసి, మిరియపుపొడితోను నేయితోనుపుచ్చుకొనిన గ్రహణులుమానును.

గ్రహణీగజకేసరీరసము—రసము, అభ్రకభస్మము, నాభి, ఇంగిలీ

కము, గంధకము, ఉకుకు భస్మము, వెలిగారము, ఉమ్మెత్తవిత్తులు, జాజికాయ, కరకాకుయలభస్మము, త్రికటుకములు, కొడిసెపాల, చిత్రమూలము ఓమము, అతివస, మారేడుగుజ్జు, బూరుగబంక, వెలగపండుగుజ్జు, గచ్చపలుకులు వీనినిసరిపాళ్లుగగూర్చి పొడిచేసి అంతటికిసమముగనల్లమందును కలిపి, ఉమ్మెత్తవేళ్లరసముతో నొకరుపగలు మర్దించి మిరియాలంతమాత్రలుచేసి, తేనెతోబుచ్చుకొనిన, అతిసారములు, గ్రహణులు, అజీర్ణము, గుల్మము, శూల, రక్తాతిసారము, జ్వరములుమానును. (అతిసారరోగమునకు జెప్పినపథ్యాపథ్యంబులే దీనికిని ఆచరింపవలయు.

అర్శోరోగలక్షణము.

వాతపిత్తశ్లేష్మములు ప్రత్యేకముగగాని, ద్వంద్వసన్నిపాత రక్తములవలనగాని దుష్టంబులై యగ్నినినష్టపరచి గుదస్థానమున మాంసపుమొలకలజనింపజేయును. ఈరోగంబున, మలముపలచగ వెడలుట.బలహీనత-అగ్నిమాంద్యము, అరుచి, నడుము, తొడలు, గజ్జలువీనియందు శూల, అన్నద్వేషము, జ్వరము మొదలగునవికలుగును. ఇది, ఏకదోషజనితంబై గుదస్థానంబునవెలపటి మడతయందు మొలిచిన సుఖసాధ్యమగును.

చికిత్స—అడవికందగడ్డకు తడిగుడ్డనుచుట్టి, పైనపేడను మన్నును మెత్తి, కుమ్ములోబెట్టియుడికించి, ఆవనూనెను బెల్లమునుకలిపి కందతోగూడనూరి భక్షించిన మూలవ్యాధులు మానును.

రూకమెత్తు పటికారమును పొడిచేసి,ముల్లంగిగడ్డనుచివ్వి ఆపొడిని పట్టించి, ఊడుగఆకురసమునముంచి ఆసనమునకు ఆమిదముచరిమి పైగడ్డను మూడుదినములెక్కించిన మొలలువీడిపడును. పథ్యము, ముల్లంగిగడ్డలలోగానుగ పిండికలిపిభక్షించవలయు.

కషాయము— మినుములు జీడిగింజలు ఇవిదినుసుకు ౧ వరాయెత్తు వేసి నలియగొట్టి, ౧వరాయెత్తు, చిత్రమూలముకలిపి మేకపాలతోకషాయముగాచిపుచ్చుకొనిన మూలవ్యాధిమానును.

లేపనము— వెలిగారము కంద, పసపు, బెల్లము, చిత్రమూలము-వీనినిపులికడుగుతోనూరిపూసిన ఎట్టిమూలవ్యాధులైనను మానును.

అర్శకుఠారము— నేపాళములు ౧తు, పాదరసము ౧తు, గం

ధకము ౨తు, వీనినిమర్దించి, చెన్నచర్లగడ్డ ౧తు, తెల్లఅడవికంద ౧తు, వీని నిచేర్చి తడిగుడ్డనుచుట్టి, చీలమన్నుయిచ్చి, కుమ్ములోవేసియుడికించి, పైనచెప్పినదినుసులతో జేర్చిమర్దించి, నేయిపూసినభాండమునునిచి పొయ్యిమీదబెట్టి ఆవిరివచ్చునరకువండి, సెనగగింజంత మాత్రలుచేసి నీడనెండించి, ఒక్కొక్కమాత్రను పుచ్చుకొనిన రక్తవాతము, మూలవ్యాధిమొదలగురోగములుమానును-

సూరణగుటికలు — కరకబెరడు, సొంటిపదేసిపలములు, మిరియాలు పిప్పళ్లు ఇవి రెండేసిపలములు, మోడి ౪ప, చెవ్యము ౬ప, చిత్రమూలము ౮ప, యవక్షారము ౬ప, కందగడ్డ ౧౬ప, జీడిగింజలు ౧౬ప, వీనినిచూర్ణముజేసి బెల్లము మిశ్రముచేసి తానిగింజంతమాత్రలుచేసి పులిమజ్జిగతో నొక్క సంవత్సరము భక్షించిన మూలవ్యాధిమానును.

సూరణాదిచూర్ణము — ఊరకంద ౧౬ పా- జీడిగింజలు ౮ పా- సొంటి ౪పా- మిరియాలు- పిప్పళ్లు- జీలకర్ర ఇవి ఒక్కొక్కపాలు, బ్రహ్మమేడి ౨పా- యవక్షారము ౨పా- వీనినిచూర్ణముజేసి దీనికిరెండింతలబెల్లమును పాకముపట్టి- యిందులో ఆచూర్ణమువేసి కలియబెట్టి తానికాయంతయుంటలుచేసి తామ్రభస్మము ౧ చిన్నమెత్తుచేర్చుకొని అల్లపురసముతోగాని, నీళ్లతోగాని- చల్లతోగాని పుచ్చుకొనిన మూలవ్యాధులు- గ్రహణి- గుల్మము, కుష్ఠువులు- భగందరము- మూత్ర దోషములు మొదలగు రోగములుమానును-

బాహుశాలగుడము — కంద ౮ప, వృద్ధదారు ౪ప, కరకపిందెలు వాయువిళంగాలు, చిత్రమూలము, మాలకంగణీవిత్తులు, తుంగగడ్డలు, సొంటి, తెగడ, కచ్చూరములు, చేదుపుచ్చ, నేపాళపువేళ్లు, పల్లెరువేళ్లు ఇవి ప్రత్యేకము రెండేసికర్షములు, జీడిగింజలు ౪ప, వీనిని బాగుగదంచి ౪ తూములనీళ్లుపోసి తూమెడుగకాచి, పైదినుసులకు మూడురెట్లబెల్లమును ఉదకమునందువేసి బాగుగపచనముచేసి, తరువాత, చిత్రమూలము, తెగడ, నేపాళపువేళ్లు, మాలకంగణీవిత్తులు, ఇవిప్రత్యేకము ఒక్కొక్క పలము- సొంటి- మిరియాలు- పిప్పళ్లు- ఏలకులు- ఉసిరికవరుగు- లవంగపట్ట- ఇవిప్రత్యేకము- మూడేసి పలములు, వీనినిచూర్ణముచేసి బెల్లపుపాకములోవేసి కలియబెట్టి చల్లారిన పిదప, ౧౬ పలముల తేనెనుకలిపి, వటకములుచేసి భక్షించి

న, నిఖిల మూలవ్యాధులును, గ్రహణీ, పాండు, ప్రమేహ, గుల్మాది రోగములును మానును.

కొడిశలేహము—కొడిశపట్ట ౧ తు, దీనినినలియగొట్టి, ఒకద్రోణ మునీళ్లలోవేసి నాలవపాలు మిగులునట్లు కాచి వడియపోసి, యీపైని బెల్లమును వేసి, చిక్కనగునట్లు పాకముపట్టి, దానిలో రసాంజనము, బూరుగబంక, సొంటి, పిప్పలి, మిరియాలు, అంతరదామర, చిత్రమూలము, విషబొద్ది, కరకతాడి యుసిరికలు, మారేడుపిండెలు, కొడిశవిత్తులు, వస అతివస జీడిగింజలు, వాయువిళంగాలు, కురువేరు, ఇవిప్రత్యేకము ఒకొక్క కపలము, వీనినిచూర్ణముచేసి పైపాకములోవేసి, ఆవునెయ్యి ౮ పలములుపోసి లేహపాకమునడించి చల్లారినపిదప, ౮ పలములతేనె గలిపి కలియబెట్టి మేకమజ్జిగె పాలు పెరుగు నేయి నీళ్లువీనిలో దేనితోగాని పరగడుపున భక్షించినయెడ, అఖిలమూలవ్యాధులు అతిసారము, గ్రహణీపాండురోగము, భగందరాదిరోగములుమానును.

— మూల వ్యాధిగలవారు, మలమూత్రముల నడ్డగించుట, స్త్రీసంగమము, గుఱ్ఱముమొదలగు వానిపైనెక్కుట ఈమొదలగు పనులను వర్జించవలయు.

అజీర్ణరోగలక్షణము.

విశేషజలపాన, అకాలభోజన, మలమూత్రనిరోధ, అకాలనిద్రాదులవలన, అజీర్ణరోగముగలుగును. ఇందు, పులితేనుపులు, చెమట, భ్రమ, దప్పి-మూర్ఛ కడుపుబ్బరము శూల, ఓకర, నోటనీళ్లూరుట, ఈ లక్షణములుగలుగును.

చికిత్స— కరకాకాయలు ౩ పల, మోడిగప-త్రికటుకములు ౩ ప, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, ఇవిప్రత్యేకము కర్షమెత్తు, వీనినిచూర్ణము చేసి ౩ సేర్లబెల్లమునుగలిపి మదించి ౪ పలముచొప్పున మాత్రలుకట్టి భక్షించిన అశేషాజీర్ణములుమానును.

—ఓమము, కరకాకాయలు, పిప్పళ్లు, సొంటి- ఇంగువ, వాయువిళంగాలు-ఉప్పు- పాదరలవణము- సైంధవలవణము- యవక్షారము- వీనినిసమభాగములుగగూర్చి చూర్ణముచేసి- భోజనమునందు జేర్చికొనినేయి

వేసికొని ఐదుపిడచలుభక్షించిన, సకలాజీర్ణములు- గుదవాతము-కామిల-పాండువు శ్వాసకాసలు నివిమన్నియు మానును.

అజీర్ణకంటకరసము—పాదరసము- వసనాభి- గంధకము- వీనిని సరిపాళ్లగగూర్చి చూర్ణము చేసి దీనికితుల్యముగ మిరియములను కలిపి-వాక్కుడుకాయలరసముతో మెత్తగనూరిమెండించి,ఈప్రకారము ౨౧సార్లు నూరిమెండించి కుంకుడుగింజంత మాత్రలుచేసి - పూటకు ఒకమాత్ర చొప్పున పుచ్చుకొనిన- అజీర్ణములు విషూచిమానును.

క్రవ్యాదరసము—౩పలముల గంధకమును శుద్ధిచేసికరిగించి,అందుశుద్ధపాదరసము ౧పవ, తామ్రభస్మము ౧పవ, లోహభస్మము ౧పవ,వీనిని గంధకములోవేసి కలియబెట్టి, ఆముదపాకులలోజుట్టి పేడగురుగులో అమర్చిన ఆముదపాకులలో బెట్టి చల్లారినపిదప దానిని ఖల్వములోవేసి బాగుగనూరి, యీచూర్ణమును, ఇనుపబాణలిలోచేర్చిపొయ్యిమీదనునిచి,నిమ్మపండ్లరసము ౧ సేరుపోసి యిగురువరకుకాచి, తిరుగా ఖల్వములో వేసి, పొంగించిన వెలిగారము ౫ పలములువేసి, పంచకోలముల (అనగాపిప్పళ్లు, మోడి, చెవ్యము చిత్రమూలము,సొంటి) కషాయముచేతను, పుల్లదానిమ్మపండ్లరసముచేతను, మర్దనభావనలుచేసి, ౫ పలములకాచలవణమును మెత్తగానూరికలిపి, అన్నిటికి తుల్యముగ మిరియాల చూర్ణమును జేర్చి- పిదప సెనగపులుసుతో భావనచేసి, గాజుసీసాలో బెట్టుకొని ౪ గురిగింజలంత ఔషధమును సైంధవ లవణముతోగాని పుల్లని మజ్జిగతో గాని- భక్షించిన-ఎట్టిఅజీర్ణమైననుహరించి అగ్నిదీపనముగలుగును మరియు- దుష్టవాతము- కఫజ్వరము-తాపము- గుల్మము మూలరోగము శూల- గ్రహణి మహోదరము మొదలగు రోగములుమానును.

మహాఫిరంగిలేహ్యము— సొంటి, పిప్పళ్ళు, మిరియాలు, తాడి, కరక, ఉసిరిక, తుంగముస్తెలు, నాగకేసరాలు, దాచినిచెక్క, ఆకుపత్రి, జాజికాయ-జాపత్రి- ఏలకులు- లవంగాలు-ధనియాలు- సోపు- రాస్న- వట్టివేళ్లు- మోడి- జటామాంసి- మరాటీలవంగాలు- కటుకరోహిణి-నేపాళాలు- పచ్చకర్పూరము- ఇవి సమభాగములు వీనికన్నిటికి తుల్యముఫిరంగిచెక్క- వీనినిచూర్ణముగొట్టి దీనికిసమము పంచదారకలిపి- తగుమాత్రము తేనె- ఆవునెయ్యి కలిపి లేహ్య పాకముగా వండి దించి తాడికాయంత

యుంటలుచేసి రెండుపూటలయందును పుచ్చుకొనిన- అజీర్ణములు-శూలలు మలబద్ధవికారములు-క్రిమిరోగము- అరుచి - కఫపైత్యవికారములు ఇవియన్నియుమానును.

విషూచిలక్షణము.

•• వాతము మిక్కిలి దుష్టంబగుటవలన కడుపునసూదులతోబొడుచునటులఅనేకవేదనలతో గూడి, కడుపు నొప్పి-భ్రమ- వణుకు-దేహము స్తంభించుట- దప్పి- అతిసారము-వాంతులు- నిద్రానాశము మొదలగు లక్షణములుగలిగియుండిన విషూచి యనంబడును.

చికిత్స—విషూచి రోగమునందు - మడిమలయందు రక్షవేయుటయు-చిల్లపెంకులను కాల్చి వానిని త్రొక్కించుటయు-గంధకమునుగాని-కుంకుమపువ్వునుగాని నిమ్మపండ్లరసమునమూరి తాగించుటయు-హితకరంబులు.

—సొంటి-పిప్పలి- మిరియాలు- పసపు- కానుగవిత్తులు వీనినిచూర్ణముచేసి నిమ్మపండ్లరసముకలిపి ముక్కులో పిండించినను- లేకకన్నులకు కాటుకగాపెట్టితడిగుడ్డచే శరీరమునుతుడుచుచుండినను విషూచులుమానును

—జీలకర్ర - సైంధవలవణము- పొదరలవణము, సొంటి పిప్పలి- మిరియాలు- వెల్లుల్లి- నేతిలోవేయించిన ఇంగువ వీనిని చూర్ణముచేసి నిమ్మపండ్లరసమునమర్దించి రేగుపండంతమాత్రలుచేసి ఒక్కొకమాత్రచొప్పున పుచ్చుకొనినవాంతి- భ్రాంతిమానును.

అగ్నిముఖరసము—గంధకము- వసనాభి- రసము వీనినిసరిపాళ్లుగగూర్చి అల్లపురసమునమర్దించి- రావి- చింత-ఉత్తరేణివీనిక్షారములను-వెలిగారక్షారము- యవక్షారము- సర్జక్షారము- సొంటి పిప్పలి- మిరియాలు- కరక తాడి యుసిరికలు - జాజికాయ లవంగములు- శంఖ-భస్మము- వీని చూర్ణమును- పుష్కరమూలము మోదుగు-నువ్వులదంటు - యొపలు వీని క్షారములను- సరిపాళ్లుగకలిపి- రెండేసిపాళ్లు ఇంగువను జీలకర్రను కలిపి- నిమ్మపండ్లు- పులిచింత మొదలగు పుల్లనిరసములతోమర్దించి - కందిగింజంత మాత్రలుచేసి పుచ్చుకొనిన- విషూచి- శూలఅజీర్ణము-గుల్మము - ఎక్కిళ్లు- మొదలగునవిమానును.

విషూచికారసయోగము— శుద్ధపాదరసము, నాభి-గంధకము, ఇంగిలీకము-హేమమాక్షికము- అతివస- సొంటి- ఇవిసమభాగములు-ఇంగిలీకము ౭ భాగములు - వీనిని నిమ్మపండ్లపులుసుతో మర్దించి - వ్యాధిబలానుగుణముగ మాత్రలుచేసి అనుపాన విశేషములతో ప్రయోగించిన అతిసారములు విషూచులుమానును. అనుకూలపథ్యము నాచరింపవలయు.

క్రిమిరోగలక్షణము.

ఈరోగంబున- జ్వరము- వాంతి- శూల-ముఖము వెలవెలబోవుట భ్రమ- అన్నద్వేషము- అతిసారము ఈలక్షణములుగలుగును.

చికిత్స— ఇంగువ-వేపవిత్తులు- వాయువిళంగాలు - కొడిశవిత్తులు వీనిని చూర్ణముచేసి ఆవుపంచితముచే బుచ్చుకొనవలయు - లేక - వేప చిగురు ఓమము వీనిని చూర్ణముచేసి తేనెతో బుచ్చుకొనవలయు, సకలక్రిమి రోగములనుమానును.

—మాడవెత్తు వాయువిళంగములను నీళ్లతోనూరి రసముపిడిచి దానికిసరిగ కాకరాకు పసరును నానెబొట్టును గలిపిత్రాగిన కడుపున నున్న సూక్ష్మక్రిములూడిపడును,

కీటమర్దనరసము—రసము ౧పాలు, గంధకము ౨పా, ఓమము ౩ పా,వాయువిడంగములు ౪ పా, విషముష్టిచెక్క ౫పా,మోదుగ విత్తులు ౬పా, వీనినిచూర్ణముచేసి తేనెకలిపి పాకముచేసి మాడవెత్తుమాత్రలుచేసి తుంగముస్తెల కషాయముతో బుచ్చుకొనినజంతురోగమునశించును.

ఆకుకూరలు, తీపిపులుసు పదార్థములు, పాలునెయ్యి మాంసము మొదలగు వానిని జంతురోగులువర్జింపవలయు.

పాండురోగలక్షణము.

నేత్రములు, కనుబొమ్మలు,పాదములు,నాభి, గుదస్థానము,గుహ్యము ఈప్రదేశములయందు వాపుగలిగి, బలము అగ్నిదీపనమునశించికృశించుట, కన్నులుతెల్లగనుండుట, అరుచి,దగ్గు, భ్రమకలుగుట,కాళ్లుచేతులు మండుట ఈలక్షణములుగలది పాండురోగమని తెలిసికొనవలయు. నేత్రములు దంతములు, గోళ్లు, దేహము ఇవిరక్తములేకతెల్లబారియున్నపాండురోగి జీవింపడు.

చికిత్స—కరకతాడి యుసిరికలు, కటుకరోహిణి, నేలవేము, వేపపట్ట, తిప్పతీగ, అడ్డసరము వీనిని సమభాగములుగ గూర్చి కషాయమ పెట్టి తగుమాత్రము తేనెనుగలిపి పుచ్చుకొనిన పాండురోగము, కామిల ఇవి మానును.

తాళీశచూర్ణము— తాళీశపత్రి తు ౧, మిరియాలు తు౨, సొంటి తు ౩, పిప్పళ్లు తు ౪, తవాక్షీరి తు౫, ఏలకులు తు౬, దాచిని చెక్క తు౬, వీనినిచూర్ణముచేసి పిప్పళ్లకు ౮ భాగములుపంచదారనుకలిపిభక్షించిన, కాసశ్వాసములు, ఛర్ది, శూల, పాండు జ్వరములు మొదలగునవి మానును.

లవంగాదిచూర్ణము—లవంగాలు ౧పాలు. నాగకేసరాలు౨పా, ఏలకులు ౨పా, పిప్పళ్లు ౪పా, మిరియాలు ౧౬ పా, సొంటి ౧౦పా. పెన్నేరుగడ్డ ౩౨పా, వీనినిచూర్ణముచేసి ౬౪ పా. పంచదారకలిపిభక్షించిన, క్షయరోగము, పాండువు, అసృగ్దరము, ప్రమేహము, సోమరోగము, కామిల, పురాణజ్వరములు మొదలగునవిమానును.

ఏకోత్తరవృద్ధిలక్ష్మీవిలాసరసము—స్వర్ణభస్మము౧పా, రజత భస్మము ౨పా, తామ్రభస్మము ౩ పా, కాంతభస్మము ౪ పా. ఉక్కు భస్మము ౫పా, మండూరభస్మము ౬పా, అభ్రకభస్మము ౭పా, వంగభస్మము ౮పా, నాగభస్మము ౯ పా, ముత్యభస్మము ౧౦పా, ప్రవాళభస్మము ౧౧పా, రసభస్మము ౧౨పా, రససిందూరము ౧౩పా, ఇట్లు వీనిని కూర్చి, జాపత్రి ౧పా, త్రికటుకములు ౨పా, త్రిఫలములు ౩పా, చతుర్జాతకములు ౪పా, (అనగా దాచినిచెక్క, ఆకుపత్రి ఏలకులు, నాగకేసరాలు) కుంకుమపువ్వు ౫పా, కస్తూరి ౬పా, వీని ప్రత్యేక కషాయముల చేత ౭ దినములు మెత్తగమర్దించి, కడపటిమర్దనలోతగుపాటికస్తూరినికలిపిమర్దించి మినపగింజంతమాత్రలుచేసి అనుపాన విశేషములతో నియ్యవలయు.

అనుపానములు—క్షయరోగమునకు, తేనె, పిప్పళ్లు, శ్వాసరోగమునకు గంటుభారంగి, సొంటి, పాండురోగమునకు బెల్లము, తేనె, మిరియాలకషాయము, వాతమునకు బెల్లము,చనుబాలు, ప్రమేహమునకు,వీర్యవృద్ధికి, పంచదార, నేలగుమ్మడి దుంపరసము, గ్రహణికి,తేనె,సొంటి, ప్రదీరరోగమునకు, తేనె,పంచదార,హైస్యరోగమునకుపిప్పళ్లు,తేనె, మూ

త్రికృచ్ఛ్రమునకు తేనె, వావిలివేళ్లరసము, బెల్లపుపానకము, సొంటి, రేణుకలు, శూలలకు జీలకర్ర, కటుకరోహిణి, శిరస్సునొప్పికి ఖురాసాని వోమము, పార్శ్వశూలలకు సొంటి, మోడి. సమస్తశూలలకు గచ్చపలుకులరసము, క్షయపాండువులకు పంచదార ఆవునేయి, తేనె, ఈఅనుపానములతో బుచ్చుకొనవలయు, మఱియు ఈయౌషధమువలన ఉన్మాదములు, మతిభ్రంశములు, ఉదరరోగములు, మేహములు, మూలరోగములు, భగందరములు, వాతశూలలు, నేత్రదృష్టి మాంద్యములు, కఫవాతవికారములు, దేహకార్శ్యములు ఇవియన్నియుమానును.

సిద్ధమండూరము— సన్నగపొడిచేసిన మండూరము ౮ పలములను, ౬౪ పలముల ఆవుపంచితములో వేసిపచనముచేసి, దానిలో, గలిజేరు సొంటిపిప్పలి మిరియాలు, తెగడ, వాయువిడంగాలు, పసపు, మానిపసపు. చిత్రమూలము, దేవదారు, వృషకరమూలము, నేలదంతి, కరకతాడియుసిరికలు, కొడిసెవిత్తులు, చెవ్యము, తుంగముస్తెలు, అతివస, మోడి, చేదుబీరవిత్తులు, ఇవిప్రత్యేకము ౧ కర్షము చొప్పునగూర్చి చూర్ణము చేసి, దానినిమండూరము పక్వమగునప్పుడు ఆమండూరములో వేసి, రేగుపండంతమాత్రలుచేసి భక్షించిన, సమస్తపాండువులు, వాపులు, గుల్మములు, ఉదరరోగములు మూలవ్యాధులు, క్రిమిరోగముమొదలగునవిమానును.

లఘుఖండాభ్రికలేహ్యము— సొంటి, పిప్పలి మిరియాలు, చెంగల్వకోష్టు, లవంగాలు, జాజికాయ. వట్టివేళ్లు, కురువేరు, ఓమము, జాపత్రి, నల్లజీలకర్ర, తెల్లజీలకర్ర, చవ్యము, చిత్రమూలము, వెదురుబియ్యము, దనియాలు, ఏలకులు, మంచిగంధము కచోరములు వీనిని సమ భాగములుగ గూర్చి చూర్ణముచేసి, ౮ భాగములు అల్లపుముకలలను కలిపి, ఆవునెయ్యి, తేనె, పంచదార వీనినిపోసి లేహ్యపాకముగవండి దించుకొని రేగుపండంతచొప్పున సేవించిన, పైత్యములు, గుల్మములు, ప్రమేహములు, పాండువులు, కాసము, అరుచి ఇవియన్నియుమానును.

పూర్ణచంద్రరసము— రసము, గంధకము, రెండేసికర్షముల యెత్తు, జారణముచేయబడిన అభ్రికభస్మము౧పలం, లోహభస్మము ౧ప, వంగభస్మము ౮ మాడలయెత్తు, వెండిభస్మము ౨ తు, బంగారుభస్మము౧తు, రాగిభస్మము ౧తు, కంచుభస్మము ౧తు, లవంగములు, లవంగపుపట్ట,

ఏలకులు,జాజికాయ, పచ్చకర్పూరము- ప్రేంకణము, తుంగముస్తెలు వీనిని ప్రత్యేకము ౧ పలముచొప్పున జేర్చి కలబందరసమునమర్దించి చల్ల పిల్లి గడ్డలు ఆముదపువేళ్ల వీనిరసములతో వెవ్వేరుగనూరబెట్టిముద్దచేసి ఆముదపుఆకులలోబెట్టి, ఒక్కదినమంతయు ధాన్యరాశిలోనునిచితీసి తిరిగి మర్దించి, రెండుగురిగింజలంత మాత్రలుచేసి ఒక్కొక్కమాత్రచొప్పున తమలపాకులోబెట్టుకొనిభక్షించవలయు. ఇది, సమస్తరోగములను పోగొట్టి, బలమును వీర్యమును వృద్ధిచేయును, కాసశ్వాసలు,అరుచి, శూలలు,అగ్నిమాంద్యము, అజీర్ణము, గ్రహణి భగందరాది వ్రణములు, పాండువుకామిల ప్రమేహము, మొదలగు రోగములను నశింపజేయును. మఱియునిది వాజికరణమునకు గడుశ్రేష్ఠమైనది, మేధ, సంతోషము,పుష్టి, శరీరమునకు మన్మథసదృశకాంతి వీనినికలుగజేయును. ఈయౌషధమును సేవించినవానియందు స్త్రీలు మిగుల ప్రేమగలిగియుందురు. దీనినివంధ్యాస్త్రీలుసేవించినయెడ నిశ్చయముగ సంతానముగలుగును. మఱియు, దుర్బలులకు బలంబును, వృద్ధులకుకామోద్రేకంబునుగలిగించును.

రససిందూరభూషణము—రసము,సిందూరము, వీనినిఒక్కొక్కపలమువంతునగూర్చి అడ్డసరపురసమున నొకజామునుమర్దించి, అరచేతియందు గుండ్రగ బిళ్లచేసి, పండ్రెండంగుళముల పొడవుగలిగినకాల్చని మూసయందు నాలుగు పలముల గంధకమునువేసి దానిమీద ఆబిళ్లను పెట్టి మూతిని రాతిబిళ్లతోమూసి, చీలమన్నుయిచ్చి,లఘుపుటమునువేసి,దానిలోనిబిళ్ళనుతీసి ఖల్వమునందు చూర్ణముచేసి, దీనికిపదిభాగములలోహభస్మమునుగలిపి, దీనికంతటికి పదియవపాలు వెల్లుల్లిరసముగలిపి నూరిసెనగగింజంత మాత్రలుచేసి అనుపానములతో బుచ్చుకొనిన వాత పాండువులుమానును.

శోఫలక్షణము.

దేహముజడముగనుండుట, మనస్సుస్వస్థముగాకుండుట, దేహమునందువాపు, నరములుబ్బియుండుట, శరీరమువర్ణహీనముగనుండుట, ఈలక్షణములు శోఫరోగమునందుగలుగును, శరీరమునకు నడుమనైనను,సమస్తావయవములయందైనను వాపుజనించినగష్టసాధ్యము, అధోభాగంబున

జనించిపాడవుగ వ్యాపించినవాపు అసాధ్యము స్త్రీకిముఖమునందును, పురుషునికి పాదములయందును వాపుపుట్టిన కుదురుటదుర్లభము.

చికిత్స—సొంటి, జీలకఱ్ఱ, వాకుడువ్రేళ్లు, విషబొద్ది, వావిలివిత్తులు, తుంగముస్తెలు, చిత్రమూలము, గజపిప్పళ్లు, పిప్పళ్లు, జటామాంసి, పసపు, వీనిని సరిపాళ్లుగజేర్చి చూర్ణముగొట్టి, ఒక్కొక తులము చొప్పున, కొంచెపువేడినీళ్లతోబుచ్చుకొనిన వాపునివర్తించును.

—మాదీఫలపుపట్ట, జటామాంసి, దేవదారుపట్ట, తక్కిలి పట్ట, సన్నరాస్నము, సొంటి, నల్లయుప్పివేరు వీనిని సరిపాళ్లుగనూర్చి నీళ్ళతో నూరిలేపనము చేసిన వాతశోఫలుమానును.

శోఫారిరసము—ఇంగిలీకము ౩ నేపాళములు. మిరియాలు, పిప్పళ్లు వెలిగారము వీనినిసరిపాళ్లుగనూర్చి చూర్ణముచేసి ఖల్వములోవేసి మర్దించి రెండుగురిగింజలంత నేతితోబుచ్చుకొనిన, వాపులుమానును.

రసధూపతి—రసము-గంధకము-వసనాభి- ఉక్కుభస్మము, తామ్రభస్మము- వీనిని సరిపాళ్లుగ గూర్చి- మూడుదినములు హంసపాది ఆకురసముతోమర్దించి- కుప్పెలోబెట్టి చీలమన్నిచ్చి- వాలుకాయంత్రమునందు ౧½ దినము మెల్లనిమంటతోవండి చల్లారినపిదపతీసి మినపగింజంత చొప్పున అల్లపురసముతోనిచ్చిన సమస్తశోఫలుమానును,

కామిలారోగలక్షణము.

పాండురోగలక్షణములుగలిగి, కన్నులు, ముఖము, మలమూత్రములు ఇవి పచ్చనగుట, దాహము, అజీర్ణము, దుర్బలము అరుచి మొదలగు లక్షణములు గలిగియుండినే కామిలారోగమని యెఱుంగవలయు.

చికిత్స—తుమ్మిపూలరసమునందు, గోరోచనము, మంచి యింగువవీనినికొద్దిగకలిపిగాని, నెల్లివరుగు, కావిరాయి, మ్రానిపసపు వీనిని గంధముదీసినైనను కన్నులకుకాటుకపెట్టిన కామిలలన్నియుహరించును.

లవంగాదిచూర్ణము—లవంగాలు ౧పాలు, నాగకేసరాలు ౨పా. ఏలకులు ౩పా- పిప్పళ్లు ౪పా, మిరియాలు ౧౬పా- సొంటి౧౦పా-పెన్నేరుగడ్డ ౩౨పా- వీనినిచూర్ణముగొట్టి, ౬౪ పాళ్లపంచదారలోకలిపి పాల

తోపుచ్చుకొనిన, పాండువు- క్షయము- అసృగ్దరము, ప్రమేహము- సోమరోగము- కామిలమొదలగునవిమానును.

—లోహభస్మము, మానిపసపు,పసపు,కరకాయ,తానికాయ, నెల్లివరుగు, కటుకరోహిణి వీనిని సరిపాళ్లుగ చూర్ణముచేసి తేనెనెయ్యి కలిపి పుచ్చుకొనిన సమస్తకామిలలుమానును.

కషాయము—చింతాకునీనలియగొట్టి,దానిలో ఇనుపతునకలన్నె నస్సొచిట్టెచూర్ణమున్నైనను వేసి కషాయముపెట్టి వడియబోసి,దానిలోపి ప్పలిచూర్ణమునుకలిపి పుచ్చుకొనిన, సమస్త పాండువులు, శోఫలు, కామిలలుమానును.

పంచాస్యరసము—రసభస్మము, అభ్రకభస్మము,కాంతభస్మము, లోహభస్మము,తామ్రభస్మము, తాళకము హేమమాక్షికభస్మము వీనిని సరిపాళ్లుగగ్రహించి, దేవదారుచెక్కరసముతో నొక్కదినముమర్దించి, కుప్పెలోబెట్టి, వాలుకాయంత్రమునందు మూడుదినములు వండి చల్లారిన పిదప ఖల్వములోవేసి, దానిలో తిప్పతీగె, కలువగడ్డలు, తామర గడ్డలు వీనిచూర్ణమును కలిపి పాలతోను అతిమధురకషాయముతోను ఒక్కజా మమర్దించి, మినపగింజంతమాత్రలుచేసి తేనెపంచదారలతో బుచ్చుకొ నిన కామిలలుమానును.

రక్తపిత్తరోగలక్షణము.

ఉష్ణద్రవ్యములను, పులుసు ఉప్పుపదార్థములను, పైత్యకరపదార్థ ములను మిక్కిలి సేవించుటవలన వాతపిత్తశ్లేష్మములు ప్రకోపించి, రక్త పిత్తరోగమును గలుగజేయును. అందువాతమువలన నెత్తురు నలుపు గలి గి, ఎఱ్ఱపారి సన్నపునురుగుతోగూడి రూక్షముగ అధోముఖములనుండివె డలును. శ్లేష్మమువలన రక్తముఇంచుక తెలుపుగను చిక్కగను బంకగను అధికముగను, నోటనుండి వెడలును.

రక్తపిత్తములకు, సత్వముకొలదిలంఘనముచేయించవలెయు. అధో గతమైనపుడు వాంతికియ్యవలయు. ఊర్ధ్వగతమైనపుడు విరేచనమునిప్పిం చవలయు.

చికిత్స— ఉత్తరేణియాకు రసమునుగాని, అడ్డసరపాకు రసము నుగాని శర్కరలోగలిపితాగిన, ఊర్ధ్వాధోగత రక్తపైత్యము మానును.

—మేడి, గుమ్మడి, అరటి, ఖర్జూరము వీనిపండ్లను ప్రత్యేకముగ తేనెతో సేవించిన రక్తపైత్యములుమానును.

—రక్తము ఆసనమున వెడలినయెడ రక్తాతిసార చికిత్స చేయవలయు, మేఢ్రమందు వెడలిన, పిత్తప్రమేహ చికిత్స చేయవలయు. ముక్కునవెడలిన దానిమ్మపువ్వులనైనను, గరికవేళ్లనైనను, ఉత్తరేణియాకునైనను, చనుబాలతో రసముతీసి నశ్యముచేయవలయు. లేకమఱ్ఱిచిగుళ్ళరసమును శర్కరతో నశ్యముచేయవలయు,

మహాచంద్రకళారసము—రసము, కాంతభస్మము, అభ్రకభస్మము, గంధకము వీనినిసరిపాళ్లుగగూర్చి మెత్తగమర్దించి, భద్రముస్తెలు విరజాజిపువ్వు, తామరతూండ్లు, పిల్లిపీచరవేళ్లు, గరికవేళ్లు, మొగలిచన్ను, కలుబంద, పర్పాటకము, సహదేవి, అడవిసదాప, వీనినివేర్వేరుగ చన్నీళ్ళతో మర్దించిరసముతీసి, ప్రతిదినము ఒక్కొకరసముతో మర్దించి, దానిలో తిప్పసత్తు, వట్టివేళ్లు, పర్పాటకము, పిప్పళ్లు, శ్రీగంధము, సుగంధిపాలవీనిని సరిపాళ్లుగచూర్ణముచేసికలిపి, ద్రాక్షపండు, ఖర్జూరపుపండు, శర్కర, ఇప్పపువ్వు తేనె, యష్టిమధుకము, తవాక్షీరి, వీనికషాయమున నేడుదినము లూరబెట్టి, నీడనెండించి రెండుగురిగింజలంతమాత్రలుచేసి ఒక్కొక మాత్రచొప్పున దీపద్రాక్షపండు తేనె వీనియనుపానముతో సేవించినఅశేష పైత్యరోగములుద్వంద్వరోగములు, అంతర్దాహబహిశ్శీతములు, అగ్నిమాంద్యము, తాపజ్వరము, మొదలగునవిమానును. జాజికాయలపొడివేసికాచిన ఆవునేతిఅనుపానముతో పుచ్చుకొనిన స్త్రీలకుసుమరోగములును, ఖర్జూరపండు తేనె వీనియనుపానముతో పుచ్చుకొనిన ఊర్ధ్వాధోగతరక్తపైత్యములు, రక్తవాంతులు, మూర్ఛ, మూత్రకృచ్ఛ్రములు, మొదలగునవిమానును

అమ్లపిత్తలక్షణము.

అజీర్ణము, బడలికగలుగుట, నోటనీరుస్రవించుట, పులుసుగ, కారముగ తేపులువచ్చుట, నోటఅరుచి, కంఠము, రొమ్ము వీనియందుమంట ఈ లక్షణములుగలది అమ్లపిత్తమనియెరుంగవలయు.

చికిత్స—రేలవేళ్లు, కరక్కాయలు, తెగడ, చంద్రశేకర ఇవిదినసుకుకర్షమెత్తుచొప్పునగూర్చి కషాయముపెట్టి పుచ్చుకొనిన, అనేక వికారములతోగూడిన అమ్లపైత్యములుమానును.

—సీమనేలవేము, కరకతాడియుసిరికలు, వేపపట్ట, చేదుపొట్ల, గుంటగలగర, అడ్డసరము, పర్పాటకము, తిప్పతీగె, వీనినికషాయము పెట్టి తేనెకలిపియిచ్చిన అమ్లపిత్తముమానును.

దుర్గాపటకములు— శుద్ధిచేసినగంధకము, రసము, మణిశిల, ఉమ్మెత్తవిత్తులు, అభ్రకము, సుగంధిపాలవేళ్లు, కాచు, కటుకరోహిణి, కలుబందగుజ్జు, పిప్పళ్లు, వీనినిసమభాగములుగ్రహించి, తులసియాకు రసమునమర్దించి, మినపగింజంత మాత్రలుచేసి పుచ్చుకొనిన, అమ్లపైత్యములుమానును.

ఖండకూశ్మాండలేహము—బూడిదెగుమ్మడిరసము ౫౦పలములు, ఆవుపాలు ౫౦పల, ఉసిరికవరుగుపొడి ౮పల, శర్కర ౮పల, వీనినొక్కటిగా చేసి, మెల్లనిమంటచే లేహ్యపక్వముగ వండిదించుకొని,పూటకు ౪ పలము వంతున పుచ్చుకొనిన అమ్లపిత్తముమానును.

మహాప్రాణేశ్వరరసము— గంధకము, అభ్రకభస్మము, రసము వీనినిసరిపాళ్లుగగూర్చి, నేలతాటిగడ్డలు, హంసపాదిఆకు వీనిరసములతో మూడుదినములుబాగుగమర్దించి, కుప్పెలోబెట్టి, మూతినిమూసి, ౮జాములువాలుకాయంత్రమునవండి, చల్లారినపిదపతీసి, దానిలో,పిప్పళ్లు, మోడి, సొంటి, చిత్రమూలము, చవ్యము,జీలకఱ్ఱ,నల్లజీలకఱ్ఱ, పంచలవణములు, సర్జక్షారము, యవక్షారము,టంకణక్షారము, ఓమము, మిరియాలు,మహిసాక్షీ గుగ్గిలము, నాభి,కరకతాడియుసిరికలు, లవంగములు, లవంగపట్ట, ఆకుపత్రి, ఏలకులు, అతివస దుంపరాస్న పెన్నేరుగడ్డ వీనిప్రత్యేక చూర్ణమునురసమునకు సరిపాలుగకలిపి, గుంటగలగర, అల్లము, నిమ్మపండ్లు వీనిప్రత్యేకరసములతో నేడుదినములుమర్దించి, కందిగింజంత మాత్రలుచేసి అనుపానములతోడ భక్షించిన, సకలసన్నిపాతములు,ధనుర్వాతము, అగ్నిమాంద్యము పాండువు, కామిల, మూలవ్యాధి, క్షయము,గ్రహణి,అమ్లపైత్యము మొదలగు రోగములుమానును,

శీతపిత్తలక్షణము.

దేహమునదురద,పొక్కులు, తాపము, వాపు, జ్వరము అగ్నిమాంద్యము,అరుచి, తబ్బిబ్బుమాటలు, మిక్కిలి పైత్యము ఈ లక్షణములు కలిగియుండిన శీతపైత్యరోగమని యెరుంగవలయు.

చికిత్స—తిప్పతీగె, పసపు, వేపచెక్క, దూలగొండివేళ్లు, వీనిని ప్రత్యేకముగ కషాయములుపెట్టిపుచ్చుకొనిన శీతపైత్యజ్వరములుమానును.

—కరక్కాయలచూర్ణమును తేనెతోగాని, లేక తెగడచెక్కను, పిప్పలి,శర్కరలఅనుపానముతోగాని, లేకచంద్రచెక్కకషాయమును తేనె పిప్పలి అనుపానముతోగానిపుచ్చుకొనినచిరకాలపుశీతపైత్యములుమానును-

శీతారిరసము—రసము ౧ పాలు, గంధకము ౨పా, వీనిని చిత్రమూలరసముతోను, తెల్లగలిజేరురసముతోను, మర్దించి, దానిలోరపాళ్లుపండిన జిల్లేడాకులరసముపోసి బ్రొయ్యిమీదనునిచి, మెల్లనిమంటచేత పక్వముచేసి, రసమునకు అరపాలునాభిపొడికలిపి చిత్రమూల కషాయముతో మరలనుడికించితీసి మర్దించి రెండుగురిగింజలంత మాత్రలుచేసి నీడనెండించిపూటకు ౧ మాత్రచొప్పున, మిరియపు పొడికలిపిన నేతిఅనుపానముతో పుచ్చుకొనిన శీతపిత్తములుమానును- ఇచ్ఛాపథ్యము.

అసృగ్దరలక్షణము.

స్త్రీలకు, రక్తపైత్యమువలన రక్తముయోనినుండి వెడలుచుండిన ప్రదరమనబడును- దీనికిరక్తపిత్తచికిత్సలను చేయవలయు.

చికిత్స—శిలాజిత్తు, మారేడువేళ్లు,వీనినిచూర్ణముచేసిబియ్యపుకడుగులోనుశర్కరలోను కలుపుకొని భక్షించిన ప్రదరరోగములుమానును.

—మంచికావిరాయి నేరేడుచిగుళ్లు-కలువగడ్డ వీనినినూరిబియ్యపుకడుగులోగలిపి కర్షమెత్తుచొప్పున తేనెగలుపుకొనిభక్షించిన ప్రదరరోగములుమానును.

—కలువగడ్డలను పాలతోనూరి పొత్తికడుపున, ఆరగా ఆరగా బట్టించవలయు- కారుపెసరరసము నాలుగుకుంచములు, నూనెకుంచెడు, నూనెకు ౮ పాళ్లు కారుపెసరవేళ్లకల్కము, ఇట్లువీనినన్నిటినికలిపివండిన తైలములోదూదినితడిపి, ఆదూదిని యోనిలోపెట్టిన నెత్తురుమాని యోని మృదువుగనుండును.

ధాత్రీఘృతము—ఉసిరికాయలరసము, నేలగుమ్మడిగడ్డలరసము, గుమ్మడికాయలరసము, ఇవిదినుసుకు నాలుగేసికుంచములు, నెయ్యి కుంచెడు, ద్రాక్షపండు, యష్టిమధుకము, మంచిగంధము ఇవినేతికి ౮వ పాలు

చొప్పునగూర్చి కల్కముచేసికాచిన ఘృతములో శర్కరగలిపిసేవించినప్రదరములు పైత్యపాండువు, పైత్యగుల్మము, రక్తపైత్యము, రక్తస్రావము ఇవిమానును.

ప్రదరనాశనరసము — రసము, గంధకము, వంగభస్మము, వెండి భస్మము, పాలతుత్తము, గవ్వలభస్మము ఇవిప్రత్యేకముపదేసి చిన్నములయెత్తు, లోహభస్మము ౧ | వరాయెత్తు వీనిని కలుబందరసముతో ౪ జాములుమర్దించి మాత్రలుచేసియిచ్చిన ప్రదరరోగములు మానును.

బాలసూర్యోదయము — రసము౧పాలు, గంధకము ౩ పా, నాభి ౩ పా, తామ్రభస్మము, ఉక్కుభస్మము ఇవిప్రత్యేకము౨పా, ఇంగువ ౪పా, అభ్రకభస్మము ౫పా, మిరియాలు అన్నిటికిసమము వీనిని ఖల్వమున వేసి మెత్తగచూర్ణముచేసి, ఆవునేతితోగాని, లవంగాలు జీలకఱ్ఱలతోగాని ౫చిన్నములయెత్తుచొప్పున పుచ్చుకొనిన సకలజ్వరములు, పాండువు, శ్వాసకాసలు, ప్రమేహము, క్షయము, మూలవ్యాధి, లింగరోగములు, యోనిదోషములు, ప్రదరరోగములు మానును. ఆవువెన్నపంచదార వీనితో బుచ్చుకొనిన కుసుమరోగములు మానును.

ఫలఘృతము — మంజిష్ఠి, యష్టిమధుకము, చెంగల్వకోష్టు, కరకతాడియుసిరికలు, శర్కర, ముత్తవపులగము, మేద, పిన్నపాల, కాకోళి, పెన్నేరుగడ్డ, ఓమము, మ్రానిపసపు, పసపు, కటుకరోహిణి, కలువగడ్డలు, తెల్లకలువగడ్డలు, ద్రాక్షపండు, చందనము, రక్తచందనము, వీనినిదినుసుకు ౧ కర్షముచొప్పునగూర్చి కల్కముచేసి ౧ ప్రస్థము నేతిలోగలిపి, నేతికిర పాళ్లగలచల్లపిల్లివేళ్ళరసము, అంతమాత్రముపాలువీనినికూడకలిపి, నీరిగురువరకుకాచి, మిగిలినఘృతమునుదించుకొని, పుచ్చుకొనిన, యోనిరోగము, రక్తస్రావము, గర్భస్రావము మొదలగునవిమానును. సంతానవృద్ధి దీర్ఘాయుష్యముగలుగును, మృతప్రసవము, కన్యాప్రసవముగల స్త్రీలు పుచ్చుకొనిన, మంచిబుద్ధి, రూపముగలపుత్రులు గలుగుదురు. ఈఫలఘృతమునుపురుషుడు పుచ్చుకొనినయెడ, వీర్యవృద్ధిగలిగి, దృఢసంభోగశక్తిగలవాడగును.

క్షయరోగలక్షణము.

విరుద్ధాహారవిహారములవలన వాతాదిదోషములు ప్రకోపించి, మూ

దువిధములగు క్షయరోగములబుట్టించును. మఱియు, ధాతుక్షయమువలనను, మలమూత్రాదివేగనిరోధమువలనను, నాలవదియగు ఆగంతుక్షయముగలుగును. దీనియందు బలము, మాంసముక్షీణించును, పార్శ్వములుతలనొప్పిగలిగియుండును. వాంతి, గొంతురాఁచు, దగ్గు, శ్వాసము, అరుచి, జ్వరము, ఇవికలిగియుండును. రాజక్షయమునందు, కడుపుబ్బరము, ప్రక్కలునొప్పి, నెత్తురుకక్కుట, స్వరభంగము, అతిసారము, దగ్గియుమిసినఁచీమువలెనుండుట ఈలక్షణములుగలుగును. ఇట్టిరోగి జీవించుటదుర్లభము.

చికిత్స—క్షయరోగము ప్రబలముగనుండునపుడు, వమన, విరేచన, ఆసనవస్తి, శిరోవస్తి, నశ్యకర్మలనుచేయించవలయు.

—పెన్నేరుగడ్డకషాయములోగాని, వెన్నలోగాని, శర్కరను తేనెనుకలిపి పుచ్చుకొనిన, క్షయముమాని శరీరమునకు పుష్టికలుగును.

—మేకపాలు కుంచెడు, మేకపంచితము కుంచెడు, మేకపెంటికలరసముకుంచెడు, మేకపెరుగుకుంచెడు, మేకనెయ్యికుంచెడు, పంచలవణములు నేతికిసరిపాలు, ఇట్లువీనినిగూర్చి కాచివడియగట్టి, పుచ్చుకొనిన క్షయమునశించి పుష్టికలుగును.

—వాకుడుపేళ్లు, సొంటి, భారంగి, కసివెందవేళ్లు, నేలయుసిరికవేళ్లు, వీనినికషాయముపెట్టి పిప్పలిపొడి తేనె వీనినికలిపిసేవించినదీపనముగలిగి, పుష్టివచ్చి, క్షయము మానును.

తాళిశచూర్ణము— తాళిశపత్రి ౧ వరాయెత్తు, మిరియాలు౨వ, సొంటి ౩వ, పిప్పళ్లు, ౪వ, తవాక్షీరి ౫వ, లవంగపుచెక్క ౬వ, ఏలకులు ౧వ, వీనినిచూర్ణముచేసి, పిప్పళ్లకు ౮పాళ్లు శర్కరను కలుపుకొని పుచ్చుకొనిన రుచిగలిగి జ్వరమువాంతిగల శ్వాసకాసలు, అరుచి, పాండుగుల్మములుమానును.

ధాత్రీలేహ్యము—నలుతుము ఉసిరికాయలరసములో, ఏబదిపలములశర్కరగలిపి, కుంచెడు ద్రాక్షపండురుబ్బికలిపి, లేహ్య పాకముగా కాచి, అందులో, పిప్పలిపొడి కుంచెడు, తేనెకుంచెడు, సొంటి, యష్టిమధుకము, ముస్తలు, తవాక్షీరి వీనినిసరిపాళ్లగగూర్చిచేసినపొడికుంచెడు, వీనినికలిపిభక్షించిన, మూర్ఛ, శోష, శ్వాస, దప్పి, జ్వరము, గుల్మము, బల్లనక్షతంసకశ్వము, అరుచి, వివర్ణత, స్వరభేదము ఇవిమానును.

అగ్నికుమారరసము — గంధకము, రసము, నాభి, తామ్రభస్మము, ఇవిసమాంశములు. వీనిని హంసపాదియాకు రసముతో ౮ జాములుమర్దించి మాత్రలుకట్టి యెండలోనెండబెట్టి, వానినికుప్పెలోనునిచి, కుప్పెమూతిని బలపపురాయిచేమూసి, గుడ్డచుట్టి చీలమన్నుపూసి, కుండలోమూడు పాళ్లవరకు ఇసుకనుపోసి, దానిమీదకుప్పెనునిచి, పైనఇసుకపోసి ౮ జాములు వాలుకాయంత్రమున వండి, చల్లారినతరువాతతీసి, దానికినాలుగవ పాలు వసనాభి, మిరియపుపొడిని కలిపి పూటకు గురిగింజంతచొప్పున, తమలపాకులోబెట్టుకొని పుచ్చుకొనిన, క్షయములు, పాండువులు, కామిల. శూలసన్నిపాతములు, శ్వాసకాసలు, జ్వరములు ఇవియన్నియుమానును.

పూర్ణచంద్రోదయము — సూక్ష్మముగకత్తరించిశుద్ధిచేయబడిన కుందనపురేకులు౧పలము-శుద్ధిచేసినపాదరసము ౮పలములు-శుద్ధిచేసినఆమ్లసారశిలగంధకము౧౬పలములు వీనిని ఖల్వమందునిచిఎఱ్ఱప్రత్తిపువ్వులరసముతో నొకదినమునూరికలబందరసముచే మఱియొకదినమునూరి-శనగలంతమాత్రలుచేసి ఎండినవెనుక గాజుకుప్పెలోవేసి చీలమన్నిచ్చి వాలుకాయంత్రమున మృదుతీక్ష్ణగాఢాగ్నులచే మూడుదినములు వండిసాంగ శీతలమునదీసి మాత్రలు చిగురుటాకువలె ఎఱ్ఱనైయుండిన పక్వమైనదని తెలిసికొని పచ్చకర్పూరము జాజికాయ పిప్పళ్లు లవంగము ఇవి దినుసుకు ౧ పలము కస్తూరి ౪ మినపగింజలంతను చేర్చి నూరి ఆమాత్రలలో చేర్చి కలిపిన ఔషధము సిద్ధమగును దీనిని మినపగింజంత తమలపాకులో నునిచి పుచ్చుకొనినవాడు వీర్యవృద్ధి కలవాడై రతికాలంబుననూర్గురు స్త్రీలకు గర్వభంగము జేయును ఈయౌషధము తీసికొనినవారలకు శీఘ్రముగ ముసలితనము రాక యౌవనమేగలిగియుండును ఈయౌషధమును భుజించువాడు పేరిననెయ్యి ఆవుపాలు మీగడ మినుములు మధుర భక్ష్యములను అనుభవించిన కామముచే గర్వితుడై యౌవనముచే మదించి యుండు స్త్రీలనైనసురతంబున నోడించును ౧ సంవత్సరము సేవించిన దేహమందలి సకలవ్యాధులు తొలంగి కృత్రిమస్థావరాది విషంబులును అంటవు.

రాజమృగాంకరసము — రసభస్మము- ౩పాళ్లు - స్వర్ణభస్మము ౧ పా- తామ్రభస్మము ౧ పా- మణిశిల ౨పా- గంధకము ౨పా-హరితాళకము౨పా- వీనినిజేర్చి ఖల్వములో ౮ జాములుమర్దించి- యీభస్మము

ను పెద్దగవ్వలయందుబోసి- వెలిగారమును మేకపాలతో నూరిగవ్వలమూతిని పూదిగి- యెండలో బెట్టి- ఒకకుండలో- ఆగవ్వలను వేసి కుండమూతినిమూకుడుచే మూసి చీలమన్నుపూసి- గజపుటము వేయవలయు. పిదప- చల్లారనిచ్చి తీసి- ఖల్వములో వేసి మెత్తగనూరి- ఇరువదితొమ్మిది మిరియాలను కొంచెము వెచ్చచేసి పొడిగొట్టి- దానిలో- పైయౌషధమును నాలుగుగురిగింజల యెత్తుకలిపి నేతితో పుచ్చుకొనిన- క్షయము - శ్వాసకాసలు - పాండువ్యాగ్రహణ్యతిసారములు ఇవియన్నియుమానును.

రక్తగుల్మరోగ లక్షణము.

మిథ్యాహారవిహారములవలన వాతపిత్తశ్లేష్మములు ప్రకోపించి, అయిదువిధములగు గుల్మములను గలుగజేయును. అవిప్రేగులనడుమ గ్రంధిరూపముగనుండును. రెండుపార్శ్వములయందును, హృదయము, బొడ్డు, పొత్తికడుపు వీనియందును ఉండును, ఈరోగమునందు మలమూత్రములు శుద్ధముగజారక, అరుచి, కడుపుబ్బరము, ప్రేగులరచుట, అగ్నిమాంద్యము, ఊర్ధ్వవాతము, ఈలక్షణములు గలుగును.

స్త్రీలకు ఋతుకాలమునందుగాని, గర్భస్రావము కలుగు నపుడుగాని, దాహశూలలతోడ రక్తగుల్మముపుట్టిగర్భిణివలెగనపరచును.

చికిత్స—రక్తగుల్మమునందు దేహమునకు చమురుపట్టించి సెగనకాచి, భేదనద్రవ్యములతో గాచబడిన ఘృతమునుగాని, ఆమిదమును గాని లోనికిప్పించవలయు.

—నువ్వులనుకషాయముపెట్టి, అందు, సొంటి, పిప్పలి, మిరియాలు, భారంగి వీనినినూరికలిపి నేతినిమిశ్రముచేసి పుచ్చుకొనిన, ముట్టునుప్రతిబంధించెడి రక్తగుల్మములు మానును.

—మోదుగచెక్క, మారేడువేళ్లు, వెల్లుల్లి వీనినికషాయముపెట్టి, ఇంగువకలిపి, వెచ్చనికషాయమును త్రాగిన రక్తగుల్మము మానును.

—ఉసిరికాయలరసములో మోదుగచెక్కల బూడిదెనుగాని, సొంటి పిప్పలి మిరియాల పొడినిగాని కలుపుకొని త్రాగిన రక్తముస్రవించి గుల్మము మానును.

—రక్తగుల్మములోన పగిలినయెడ, రక్తమధికముగ కారును. దీనికి అసృగ్దరచికిత్సను చేయవలయు.

రక్తగుల్మము తాబేలువలె పొడవై, నరాలు పగిలి తెలియుచు, చేతులు, కాళ్లు, బొడ్డు ఇవివాచియుండిన జీవింపడు.

—సర్వగుల్మములకును త్రిఫలకషాయములో తెగడచెక్క పొడి నికలిపి భేదికియ్యవలయు. లేక, కంపిల్లకమును తేనెతోనియ్యవలయు.

—గోమూత్రము ౧౨ పలములు, బెల్లము ౨ప, చింతపండు ౩ప, సదాపవిత్తులు ౧ప, సైంధవలవణము ౧తు, మంగపండ్లు ౧ప, వీనినన్నిటి నికలిపి కవ్వముతో మదించి, వడియగట్టి వస్తిచేసినయెడ, భేదించి, గుల్మము, ఉదావర్తము, శూల, మూత్రకృచ్ఛ్రము ఇవిమానును.

గోధుమపిండిపదార్థములు పాలు గుల్మరోగమునకు ప్రశస్తంబులు.

నారంగరసాయనము—నారదబ్బపండ్లనుతరిగి, వానిలో కుంచెడు ఉప్పునుపెట్టి, వెల్లుల్లిపాయలు ౮ప, ఉసిరికకాయలు ౧ప, సొంటి పిప్పలి మిరియాలు ౧ప, ఇంగువ ౧ప, వీనినిమూరికలిపి ధాన్యపాకమునబెట్టి, నేతిఅనుపానముతో ప్రాతఃకాలమునందు సేవించినగుల్మప్లీహములుమానును.

నారాచరసము—పాదరసము - గంధకము, నేపాళములు - కరక్కాయలు- తానికాయలు- ఉసిరికపరుగు- సొంటి- పిప్పలి-మిరియాలు- వీనినిసరిపాళ్లగగూర్చి చూర్ణముచేసి- తేనెతోమర్దించి- రేగుగింజంత మాత్రలుచేసి పూటకొకమాత్ర చొప్పున పుచ్చుకొని వేడినీళ్లను త్రాగవలయు- సకలగుల్మములుమానును.

వజ్రక్షారము—లవణము- సైంధవలవణము- కాచలవణము- సౌవర్చలవణము- వెలిగారము- యవక్షారము- సర్జక్షారము- వీనినిసమభాగములుగగూర్చి చూర్ణముచేసి- జిల్లేడుపాలతోను బొంతజెముడు పాలతోను ప్రత్యేకముగమదించి - దానిని జిల్లెడాకులకుపట్టించి - ఆయాకులను ఒకకుండలోబెట్టి- మూకుడుమూసి చీలమన్నిచ్చి యెండించి మెల్లనిమంట చేతవండిదించి లోపలియౌషధంబునుతీసి మెత్తగమదించి- పిదప ఈయౌషధమునకు అరపాలు- సొంటి, పిప్పలి- మిరియాలు- కరక్కాయ- ఉసిరికలు- జీలకర్ర- పసపు- చిత్రమూలము- వీనిచూర్ణమునుకలిపి బాగుగమర్దించి- అనుపానవిశేషములతో రెండు వరహాలయెత్తు చొప్పున భక్షించిన-

గుల్మములు- ఉదరరోగములు- శూలలు- అగ్నిమాంద్యము- అజీర్ణము-ఇవి మానును.

శంఖద్రావకము— అన్నభేది- నవాసాగరము- సైంధవలవణము- యవక్షారము- సురాకారము- పటిక వీనినిసరిపాళ్లుగగూర్చి యొకగడియ సేపుమర్దించి పాతనాయంత్రమున వండినయెడ శంఖద్రావకముదిగును- ఈద్రావకమును అరతులముచొప్పున ఓమపుపొటుతో పుచ్చుకొనిన కాసములు- శ్వాసములు, క్షయరోగము- గుల్మశూల మొదలగునవిమానును.

ఉదరరోగలక్షణము.

సర్వావయవములుచిక్కి- కడుపుపెరిగియుండిన ఉదరమనబడును, అదియెనిమిదివిధములు- వాతాదిదోషములుప్రకోపించి బొడ్డుక్రింద బద్ధోదరమును, బొడ్డుకుమీద ఛిద్రోదరమును, బొడ్డుకుఎడమదిక్కున ప్లీహోదరమును, బొడ్డుకుసమమున జలోదరమును గలుగజేయును. ఇవినాలుగును, వాతోదరము, పిత్తోదరము, కఫోదరము, దోషయుక్తోదరము ఈనాలుగునుచేరి అష్టోదరములనబడును, ఇందుకడుపుబ్బుట, అగ్నిమందగించుట, వాపు, బడలికగలుగుట, శక్తిలేకుండుట, తాపము తంద్ర ఈలక్షణములుగలుగును. ఏకదోషోద్భవములగునవిసాధ్యములు, మిగిలినవిఅసాధ్యములు.

చికిత్స— అష్టోదరములును, మలాధిక్యమువలన బుట్టునుగనుక, ఈ రోగములయందు తరుచుగవిరేచనమునకియ్యవలయు.

—వ్రాకుడుబూడిదెపిప్పళ్లుఇవిసమముగగ్రహించిపంచకోలకషాయముపోసి నూరి వటకములుచేసి సేవించిన ఉదరములుమానును.

—మిరియాలు ౧ప, సొంటి ౨ప, చిత్రమూలము ౩ప, అడవికందవ ౪ప, వీనినిచూర్ణముచేసి, ఈచూర్ణమునకు రెండింతలు బెల్లముకలిపి యుంటలుచేసి పుచ్చుకొనిన దీపనముపుట్టి, మూలవ్యాధులు, ఉదరములు శూలలుమానును.

—ఆవుపాలలోఆముదమునుగాని,ఆవుపంచితమునుగాని,కలిపిగాని లేక ౩౦ దినములుపుచ్చుకొనిన అష్టోదరములుమానును.

—ఆవుపాలలో అరటియాకును వేసిత్రొక్కి- ముద్దచేసి పుటము పెట్టినభస్మమగును. దానినితీసికొని ఉదకములో గలిపిపుచ్చుకొనినసకలోదరములుమానును.

వంగేశ్వరరసము—రసభస్మము, వంగభస్మము, తామ్రభస్మము, గంధకము, వీనినిప్రత్యేకముగనొక్కొక్కపలము వంతునగూర్చి జిల్లేడు పాలతో నొకదినముమర్దించి, బిళ్ళచేసియూకుడులో బెట్టిమూసి, చీలమన్ను పూసి, ఎండబెట్టి, భూధరయంత్రమున పుటమువెట్టి చల్లారినపిదపతీసి రెండుగురిగింజలంతయెత్తు ఔషధమును తెల్లగలిజేరువేళ్ల చూర్ణముతోను, నేతితోనుపుచ్చుకొనిన ఉదరములు గుల్మములు ఇవిమానును.

త్రైలోక్యడంబరరసము—రసము, గంధకము, తామ్రభస్మము, లోహభస్మము, అభ్రకభస్మము,నాభి, వెలిగారము, సర్జక్షారము,ఇంగిలీకము, గవ్వలభస్మము వీనినిసరిపాళ్లుగగూర్చి, జిల్లేడుపాలు, బొంతజెముడుపాలు, వావిలియాకురసము, గుంటగలగరాకురసము,అల్లపురసము ఈ రసములలో, ఒక్కొక్కదినమున నొక్కొక్కరసముతోమర్దించి, యూరబెట్టి రెండుగురిగింజలంతమాత్రలుచేసి, నీడనెండించి, తగిన యనుపానములతో రెండేసిమాత్రలుచొప్పున పుచ్చుకొనిన,గుల్మము,వాపు,క్షయము,పాండువు,శూల, ఉదరములు, విషూచులు ఇవియన్నియుమానును.

బ్రహ్మవటికములు—శ్రీగంధము, వస,సొంటి,పిప్పలి, మిరియాలు, దేవదారు, పసపు, కరక్కాయలు, రేణుకలు కటుకరోహిణి, తెగడ,పలుకులు, వాయువిడంగములు, వేపపట్ట, చెంగల్వకోష్టు, శిరుబొద్ది,దాడిమవరుగు వీనినిదినుసుకు రెండేసివరాలయెత్తు చొప్పునగూర్చి చూర్ణముచేసి, నేపాళచూర్ణము ౧పల, నేలదంతివేళ్ళచూర్ణము ౧౨ ప, వీనిని బ్రహ్మదండివేళ్ళరసముతోమర్దించి కల్కముగజేసి, ఆచూర్ణములోగలిపి, ౧౬ పలముల పాత నేయిపోసి సూక్ష్మాగ్నిచేవండి, రేగుపండంత చొప్పున పుచ్చుకొనిన సకలోదరములు, గుల్మము,శూల,విద్రధి మొదలగు రోగములు మానును.

విద్రధిరోగలక్షణము.

గుదమునందుగాని, గుదమునకు వెలుపలగాని, నొప్పికలిగి వాచినయెడ, విద్రధి అనబడును. ఈ రోగమునందు, వెక్కిళ్లుశ్వాసముకలిగినయెడ జీవించుట దుర్లభము.

చికిత్స—విద్రధి,లోపలగాని, వెలుపలగాని తెలుపుగనుండినయెడ

దుగవిరేచనమున కియ్యవలయు. బాహ్యవిద్రధికి జలగలనుపట్టించిర క్తము నుదీయవలయు. అగసికూర, ముల్లంగికూర, తోటకూర వీనినిభోజనము నందువిశేషముగ జేర్చికొని భక్షింపజేయవలయు-

—వెలుపలి విద్రధిపక్వమునకు వచ్చినపుడు, వ్రణమునకువలె చికిత్సచేయవలయు-

స్త్రీకి స్తనమువాచినొప్పికలిగిన, బాహ్యవిద్రధిచికిత్సనుచేయవలయు

—అన్నభేది, సైంధవలవణము, శిలాజిత్తు, ఇంగువ, వీనిచూర్ణము చేసి ఉలిమిరిచెక్కకషాయములో కలిపిభక్షించిన, అపక్వమగు లోపలి విద్రధిమానును.

—కానుమునగచెక్కను గాని, మంచిమునగ చెక్కను గాని కషాయముపెట్టి, శిలాజిత్తు భస్మమునుకలిపిసేవించిన, లోపలివిద్రధి పక్వమునకువచ్చిపగిలిమానును.

విద్రధినాభికిపైన జనించిపగిలిన, చీమునోటవెడలును. క్రిందిభాగమునజనించి పగిలినగుదమునవెడలును. నాభియందేయుండిపగిలిన, ఊర్ధ్వాధోముఖములయందు వెడలును.

పక్వమునకువచ్చి చీముకారుచుండెడి విద్రధులకును, నాడీవ్రణములకును, భగందరములకును, గండమాలలకును ఫలత్రికగుగ్గులు యోగమును సేవించవలయు. లఘు భోజనముచేయవలయు.

ఫలత్రికగుగ్గులుయోగము—కరకకాయలు ౧పలము తాడికాయలు ౧ప- ఉసిరికెపప్పు ౧ప- పిప్పళ్లు ౨ప, మహిషాక్షి గుగ్గిలము ౫ ప - వీనినిసూర్చియుండలుచేసి భక్షించిన సకలవ్రణములుమానును.

—యవలు, గోధుమలు, పెసలు, మునగపట్ట, ఆముదపువేళ్లు, నల్లవావిలి ఆకు వీనిని సమాంశములుగగూర్చియుదకముపోసి కొంచెము వెచ్చచేసి లేపనముచేసిన విద్రధులుమానును.

—అతివచధురము వరిపేలాలు వీనిచూర్ణమును, శర్కర నెయ్యిలో కలిపిగాని, లేక పెన్నేరుగడ్డ, రక్తచందనము, వట్టివేళ్లు వీనినిపాలతోనూరిగాని లేపనముచేసిన విద్రధులుమానును.

—ఇనుపచిట్టెము, ఇసుక, ఇటికరాయి, ఆవుపేడ, వీనినాకుపం చితముతోనూరి లేపనముచేసిన విద్రధులుమానును.

—అతిమధురము, రక్తచందనము, పసుపు, మంజిష్ఠ, కావిరాయి వీనిని సరిపాళ్లుగఁ గూర్చి లేపనముచేసిన ఆగంతుక ఛిద్రవ్రణములు మానును.

మూత్రకృచ్ఛ్రలక్షణము.

రూక్ష, తీక్ష్ణ, ఉష్ణపదార్థసేవనమువలన, ఎనిమిది విధములగు మూత్రకృచ్ఛ్రరోగములు గలుగును. వాతమువలన నొప్పికలిగి మూత్రము స్రవించును. పిత్తమువలన, నొప్పి మంటగలిగి స్రవించును. శ్లేష్మమువలన వెల్లనై చిక్కగ స్రవించును. త్రిదోషజము అసాధ్యము, రక్తమువలన బుట్టిన యెడల రక్తము స్రవించును. శుక్లమువలనబుట్టిన శుక్లము స్రవించును. వస్తినబుట్టిన యెడల రాళ్లుపడును. శర్కరాశ్మరి అయినయెడ పగిలిసున్నము ఇసుకవలె స్రవించును.

చికిత్స—సర్వమూత్రకృచ్ఛ్రములయందును ఉత్తరవస్తి విరేచనములు చేయించుట మంచిది.

—శర్కరను యవక్షారమునందు జేర్చి భక్షించిన సకలమూత్రకృచ్ఛ్రములు మానును.

—పల్లేరుకాయలను పాలతో నూరి, ఆరసములో బెల్లముఁగలిపి పుచ్చుకొనిన, కృచ్ఛ్రములు మానును. సకలమూత్రకృచ్ఛ్రములయందును పంచదారముక్కలి హితకరము.

—టెంకాయనీళ్లలో, కొత్తిమెర్లను నూరినముద్దను బెల్లమునుకలుపుకొని త్రాగిన, నొప్పిమంట నెత్తురు వీనితోగూడిన మూత్రకృచ్ఛ్రములు మానును.

—ఏలకులు, శిలాజిత్తు, కొండపిండివేళ్లు, వీనిని చూర్ణముచేసి కడుగులో వేసిపిసికి బెల్లమునుగలుపుకొని సేవించిన, మృత్యువశములైన కృచ్ఛ్రములు సైతము మానును.

చల్లగింజలు, ప్రొద్దుపొడుపువేళ్లు, చల్లగడ్డలు, పల్లేరువేళ్లు, వీనినికషాయముపెట్టి, మైసాక్షిగుగ్గిలమును కలుపుకొని త్రాగిన వాతకృచ్ఛ్రములు మానును.

—గుమ్మడితీగెకషాయములోగాని, రసములోగాని శర్కరనుగలుపుకొని పుచ్చుకొనిన, మూత్రకృచ్ఛ్రములు మానును.

—సుగంధిపాలవేళ్లు, చల్లగడ్డలు, నమ్మదుంపలు, కురువేరు, నేలగుమ్మడిగడ్డ, పల్లేరువేళ్లు, వీనినికషాయముపెట్టి దానికినాలవపాలు శర్కరగలిపి, సేవించినమూత్రకృచ్ఛ్రములుమానును.

—కార్రుమునగవేళ్లనుకషాయముపెట్టి అందులోపిప్పలిపొడినికలుకొని సేవించినను ప్రొద్దుపొడుపువేళ్లను చల్లతో సేవించినను రాళ్లూడిపడును.

—అల్లము, యవక్షారము, కరకాయలు, పీతచందనము, వీనినిచూర్ణముచేసి తేనెతో బుచ్చుకొనిన, ఉష్ణమువలనగలిగినమూత్రకృచ్ఛ్రములుమానును.

—సొంటి, పిప్పలి, మిరియాలు, వస, ఇంగువ, సైంధవలవణము, ఆవాలు, ముల్లంగివిత్తులు, వీనినికలితో నూరి ఉడకబెట్టి వెచ్చగ, పొత్తికడుపునబట్టించిన, కృచ్ఛ్రములుమానును.

—పల్లేరువిత్తులు, ఎలికపెంటికలు, దోసవిత్తులు, వీనినికలితోనూరి పొత్తికడుపునబట్టించిన, మూత్రము జారును.

—ఆవుపాలనుబాగుగకాచి, చల్లార్చి దానిలో జటామాంసిచూర్ణము, శ్రీగంధపుపొడి బియ్యపుకడుగు శర్కరవీనినికలిపి పుచ్చుకొనిన రక్తయుక్తముగ స్రవించెడి మూత్రకృచ్ఛ్రములుమానును.

లఘులోకేశ్వరరసము—రసభస్మము ౧ పాలు, గంధకము౮పా, వీనినొకదినము ఖల్వమున బాగుగమర్దించి బోలుగవ్వలయందునిచి, రసమునకు నాలవపాలు వెలిగారమును ఆవుపాలచేనూరి ఆగవ్వలముఖములకు పొదిగి ఒకపిడతలోనునిచి, ప్రమిదచేమూసి, చీలమన్నిచ్చి మొందించి, గజపుటముళసి చల్లారినపిదప గవ్వలనుతీసి ఖల్వముననున్నగనూరి యాభస్మమును, నాలుగు గురిగింజల యెత్తు చొప్పున నేతితోబుచ్చుకొని తరువాత ౧౫ మిరియాలను, ౧ పలము జాజిపేరును చూర్ణముచేసి కలిపి మేకపాలలో వేసికాచిశర్కరగలుపుకొని త్రాగినమూత్రకృచ్ఛ్రములుమానును.

మేహరోగలక్షణము

విరుద్ధములగు నాహారవిహారములవలన, మూత్రమును అనేకవిధములుగ స్రవింపజేసెడియనేకలక్షణములతోగూడినవింశతి మేహరోగములు జనించును. వానిలో, ఉదకమేహము, ఇక్షుమేహము, సురామేహము,

పిష్టమేహము, సికతామేహము, సాంద్రమేహము, శనైర్మేహము, (ఇదే బహుమూత్రము) శీతలమేహము, శుక్లమేహము, లాలామేహము అను నీపదియు శ్లేష్మసంబంధములు (లక్షణములనువానివాని నామములనుబట్టి అనగా, చెరుకురసమువలెమూత్రముస్రవించుచుండిన ఇక్షుమేహము, అనియిట్లుసర్వమేహములయందును ఎఱుంగవలయు.) హరిద్రామేహము, నీలమేహము, మంజిష్ఠమేహము, క్షారమేహము, రక్తమేహము, అంజనమేహము, ఈయాఱును పైత్యసంబంధములు, సర్పిమేహము, మధుమేహము, హస్తిమేహము, వసామేహము, ఈనాలుగును వాతసంబంధములు.

అన్నముజీర్ణింపకుండుట, కాంతి, జ్వరము, దగ్గు, అరుచి, పడిసెముపట్టుట ఈలక్షణములు కఫజనితమేహరోగములయందుగలుగును. పొత్తికడుపు, శిశ్నము వీనియందుపోట్లు, వృషణములయందు పగుళ్లగలుగుట, తాపము, దప్పి, జ్వరము, పులితేనుపులు, మలముపలుచగవెడలుట, ఈలక్షణములు పైత్యమేహరోగములయందుగలుగును. కంఠము, ఱొమ్ము పట్టుబడినట్లుండుట, శూల, నిద్రరాకుండుట, దగ్గు, ఉబ్బసము, శోష ఈలక్షణములు వాతమేహమునందుగలుగును. కఫజనితమేహములుసాధ్యములు. పైత్యమేహములుకష్టసాధ్యములు. వాతమేహములు అసాధ్యములు. మూత్రపరీక్ష—వాతమేహరోగి మూత్రమునుపట్టి మెల్లనిసెగచేత, కల్కముగకాచినయెడ అయిదవభాగముమిగిలి కల్కముగట్టిన అసాధ్యము, పైత్యమేహరోగి మూత్రము, ఏడవభాగము మిగిలిన అసాధ్యము, శ్లేష్మమేహరోగిమూత్రము తొమ్మిదవభాగము మిగిలిన అసాధ్యము.

చికిత్స—ఉసిరికాయల రసములో పసుపునూరికలిపి, తేనె గలుపుకొని సేవించినను, లేక, తిప్పతీగరసములోగాని, తిప్పసత్తులోగాని తేనె గలుపుకొని పుచ్చుకొనినను మేహములుమానును.

ఏపిచెక్క, మొక్కవుచెక్క, కంపిల్లము వీనినినూరికషాయమెత్తి ఉసిరికాయలరసములోగలిపి, తేనెనుగలిపి పుచ్చుకొనిన సకల మేహములు మానును.

—తంగేడుపంచాంగములను నీడనెండించి పొడిచేసి, దానికిసగము ఉసిరికపప్పుపొడియు, దానికిసగము మ్రానిపసుపు మంచిపసుపుపొడియు గలిపి, తేనెతోగాని చల్లతోగాని పుచ్చుకొనిన సకలమేహములుమానును.

——కరక్కాయ, తాడికాయలు, ఉసిరికపప్పు, వేదురాకు, ముస్తెము, వసదొడ్డకేళ్లు, వీనినికషాయముపెట్టి తేనెతో బుచ్చుకొనిన అగస్త్యునిచేసముద్రమింకినట్లు సకలమేహములుమానును.

——చిల్లగింజలు, చెంద్రశేకర, మానిపసపు, నేలముసిరికవేళ్లు, మరజిష్టి, నీరుపాకిరివేళ్లు, పసపు, విష్ణుక్రాంతివేళ్లు, మామిడిపప్పు, కరక్కాయలు, ముస్తెలు, వీనికషాయము పెట్టి తేనెతో నేడుదినములు పుచ్చుకొనిన సకలమేహములుమానును.

బడబానలచూర్ణము——౧౦౦పలములచంద్రశేకరినుత్రొక్కినతుకుసిళ్లలోవేసి మోసిమిదవభాగముమిగులునట్లుకాచి వడియగట్టి, దానిలో, కరక్కాయలు, తాడికాయలు, ఉసిరికపప్పు, పసపువీనినిదినుసుకుగపలముచొప్పునగూర్చి చూర్ణము చేసికలిపి, భావనచేసి ప్రతిదినముపుచ్చుకొనిన మేహరోగములుమానును.

——మామిడిపప్పు, కరక్కాయ, తాడికాయలు, ఉసిరికపప్పువీనిసమచూర్ణముచేసి దీనికి నాలుగింతలు శిలాజిత్తుకలిపి ప్రతిదినము తులమెత్తు తీసికొని తేనెతో సేవించిన. వింశతిమేహములు మానును.

——ఏలకులు, శిలాజిత్తు, హేమమాక్షికము, యష్టిమధుకము, సొంటిపిప్పలిమిరియాలు, వాయువిళంగాలు, కరక్కాయలు, ఉసిరికపప్పు, తాడికాయలు, ఇవిసమభాగములు. వీనికంతటికి సగము తంగేడువిత్తులు, వీనినన్నిటినిచూర్ణముచేసి కర్షమెత్తుచొప్పున తీసికొనితేనెతో బుచ్చుకొనినసకలమేహములుమానును.

చంద్రకళావతీరసము——ఏలకాయలు, శిలాజిత్తు, పచ్చకర్పూరము, నేల్లివరుగులు, పల్లెరుకాయలు, జాజికాయ, మూషకబంక, వీనినిసరిపాళ్లుగగూర్చి చూర్ణముచేసి దానిలో, రసభస్మము, వంగభస్మము, లోహభస్మము వీనిసరిపాళ్లుగకలిపి ఖల్వమునందుమదించి, తిప్పతీగెబూరుగుపట్ట వీనికషాయముతో ప్రత్యేకముగభావనచేసి, అరవరాగిమెత్తుచొప్పునమాత్రలుకట్టి నీడనెండించి యొక్కొక్కమాత్రచొప్పున తేనెతో బుచ్చుకొనిన సకలమేహములుమానును.

——తిప్పతీగరసముసనుసరిపాలుగతేనెగలిపి,తగుమాత్రముగవంగభస్మమునుగానిసీసభస్మముగానికలిపిపుచ్చుకొనినసమస్తమేహములుమానును.

—వంగభస్మము, పాదరసభస్మము వీనిని సమాంశములుగ గూర్చి తేనెగలిపి యగురుగింజలంత పుచ్చుకొనిన చిరకాలపు మేహములు మానును.

సిద్ధయోగము—కరక్కాయలు, తాడికాయలు, ఉసిరికపప్పు వీనిని సరిపాళ్లుగ గూర్చి చూర్ణము చేసి ఒకకుండలో వేసి యొకకుమారిరసముపోసి, మూడుదినములు, ఎండలో బెట్టి కుండపైని డోలాయంత్రము నమర్చి, ధాత్రీయాకు మండెలలో క్రొత్తలునట్టుల పిడికెడు సెనగలను మూటగట్టి యీ జాముల, డోలాయంత్రమున వండి పిదప తీసి ఆ సెనగలను ప్రతిదినము భక్షించుచుండిన సమాధ్యమేహరోగములు మానును.

వంగేశ్వరరసము—రసము ౧ పాలు, గంధకము ౧పా, వంగభస్మము ౧పా, వీనిని కజ్జలిచేసి శర్కరతేనె వీనిని గలిపి ఖల్వమున మర్దించి, రెండుగురిగింజలంత పుచ్చుకొనిన సకలమేహములు మానును.

ఆనందభైరవరసము—వసనాభి, సొంటి, మిరియాలు, పిప్పళ్లు, వెలిగారము, ఇంగిలీకము, గంధకము వీనిని సమాంశములుగ గూర్చి నిమ్మపండ్లరసముతో నాలుగుజాములు మర్దించి గురిగింజంత మాత్రలు చేసి యొకొక్కమాత్ర చొప్పున పుచ్చుకొనిన, మేహములు అతిసారములు పోవును.

మేహబద్ధరసము—రసభస్మము, లోహభస్మము, కాంతభస్మము, కర్పూరశిలాజిత్తు, పాలతుత్తము, హేమమాక్షికము, మణిశిల, సొంటి పిప్పలి మిరియాలు, కరక తాడియుసిరికలు, వోడుగవిత్తులు, వెలగపండుగుజ్జు, పసుపు పొడి, వీనిని సమభాగములుగ గూర్చి గుంటగలగరాకు రసముతో నిరువది సార్లు ఊరబెట్టి, యెండించి, పూటకు వరాయెత్తు చొప్పున తేనెతో బుచ్చుకొని, వెంటనే ౬ వరాలయెత్తు పెద్దవేపవిత్తులను పలము బియ్యపుకడుగునీళ్లతో నూరి దానిలో రెండువరాలయెత్తు నేయిగలిపి, పుచ్చుకొనిన చిరకాలపు మేహములు మానును.

బహుమూత్రచికిత్స—జాజికాయ, జాపత్రి, పెద్దము అక్కలకర్ర, మందు ఇవి ప్రత్యేకము ఒక్కొక్క తులము, ఖురాసానివాము రషా, గంజాయిదూకు రషా, వీనిని బెంకాయనీళ్లతో మూడుదినములు బాగుగ మర్దించి, రెండు గురిగింజలంత మాత్రలు చేసి ఒకమండలమువరకు రెండుపూటల యొక్కొక్కమాత్ర పుచ్చుకొని, మధురాహారములను పథ్యముగ నాచరించిన బహుమూత్రములు మానును.

వసంతకుసుమాకరము—సువర్ణభస్మము ౨ భాగములు. రజతభస్మము ౨ భాగములు. వంగభస్మము ౩ భాగములు, సీసభస్మము ౩ భాగములు, కాంతభస్మము ౩ భాగములు, రసభస్మము, అభ్రకభస్మము, పగడభస్మము, ముత్తెపుభస్మము, ఇవిప్రత్యేకముగ నాలుగేసిభాగములు, వీనిని ఖల్వమందునిచి ఆవుపాలు, చెరుకురసము, అడ్డసరపురసము, చందనకషాయము, వట్టివేరుకషాయము, కురువేరుకషాయము, పసపు కషాయము, అరటిగడ్డరసము, తామరదుంపలరసము, జాజిమొగ్గలరసము, వీనితో ప్రత్యేకముగ నేడేసిమార్లు భావనచేయవలెను. అనంతరముకస్తూరితోను భావనచేయవలయు. దీనిని ౨ గురిగింజలయెత్తును చక్కెర, తేనె, నేయి వీనియనుపానములతో పుచ్చుకొనిన మేహము, క్షయము మొదలగుసకలరోగములు తొలంగును. ఈయౌషధమును భక్షించిన పురుషుడు పరిశుద్ధమైన ఇంద్రియము గలిగి సంభోగకాలమున నూరుమందినైన నోడించువాడు అగును. ఈయౌషధము మిక్కిలి కామోద్రేకమును గలిగించుటచేసంసారసుఖానుభవజ్ఞులకు మిత్రునివలె హితముజేయునదై యుండుటయే గాక సత్సంతానము గలిగించును.

మేహరోగులు- నువ్వులు- ఆవాలు- ఇంగువ- ఉప్పు- తెల్లగడ్డలు పగటినిద్ర- స్త్రీసంభోగము- పెరుగు- పాలు- మద్యము - మత్స్యమాంసము, బెల్లము- నేయి- పులుసు- సొంటి టెంకాయనీళ్లు పిండివంటలు- పనసపండు- కంద- వీనినివర్జింపవలయు.

ఉపదంశరోగలక్షణము.

హస్తనఖాదులచే బీడించుట, సురతానంతరము క్షాళనము చేయకుండుట- అతిమైథునము- యోనిదోషము ఈకారణములవలనవాతపిత్తాదులుప్రకోపించి- లింగమునందైదువిధములగు ఉపదంశరోగములు గలుగును. అందు వాతమువలన లింగము స్తబ్ధమై నొప్పితోగూడియుండును. పిత్తమువలనను రక్తమువలనను లింగము ఎఱ్ఱనై మంటలు గలిగియుండును. శ్లేష్మమువలన కఠినమైదురదగలిగియుండును. సన్నిపాతము వలన లింగమునకు నాశముగలుగును. మఱియు, వాతమువలన లింగమునందు నల్లనికురుపులుపుట్టి మిక్కిలివేదన పగుళ్లుగలిగియుండును. పిత్తమువలన పచ్చని

కురుపులుగలిగి, మిక్కిలిస్రావము, మంటలుగలిగియుండును. రక్తమువలన మాంససదృశములైన మెత్తనికురుపులు జనించును. శ్లేష్మమువలన దురద వాపుగల తెల్లనికురుపులుజనించి చీముగారుచుండును. సన్నిపాతమువలన నానావిధస్రావములు మిక్కిలి వేదనగలిగియుండును. ఇది అసాధ్యము. (ఉపదంశమనగా, కొరుకుజాడ్యము.)

చికిత్స—ఉపదంశము పక్వమునకు వచ్చిన తరువాత లింగమునందలి దుష్టమాంసమునుచివ్వి వ్రణచికిత్సను చేయవలయు.

—చేదుపొట్ల,కరకతాడియుసిరికలు, వేపపట్ట,సీమనేలవేము,వీనిని సమాంశములుగగూర్చికషాయముగాచిత్రాగిన ఉపదంశములుమానును.

—మఱ్ఱిచిగుళ్లు, కరకాయలు, పసపు, మద్ది, నేరేడు, లొద్దుగు వీనిపట్టలు, వీనిసమాంశములుగ చూర్ణముచేసి బొంతజెముడు పాలుగలిపి మెత్తగనూరి లింగవ్రణమునకు లేపనముచేసిన ఉపదంశ రోగము లన్నియుమానును.

—చెంగల్వకోష్టు, పోకచెక్క,వసవీనినినీళ్లతోనూరిలింగమునందు లేపనముచేసిన ఉపదంశములుమానును.

—తెల్లజీలకఱ్ఱను కలుబందరసముతోనూరి లింగముమీదలేపనము చేసిన, నొప్పి, మంటవీనితోగూడిన ఉపదంశములుమానును.

ఘృతము—ఆవునెయ్యి ౪ వీసె, ఆవుపాలు ౩పళ్లు వీనినికలిపి,నేయి మిగులునట్లుగాచి, తామరగడ్డలు, దానివిత్తులు,తూండ్లు, పువ్వులు కేసరములు, వీనినేమపలములను గూర్చి చూర్ణముచేసి, ఆఘృతములో వేసి దించి పుచ్చుకొనిన సకలోపదంశములు మానును.

వ్యాధిహరణరసము—ఇంగిలీకమునుండి తీసినరసము ౧ పా,రసకర్పూరము ౨ పా, గంధకము ౧ పా, వీనిని ఖల్వమున మూడుదినములు బాగుగమర్దించి, కాటుకజేసి, దానిని కోడిగ్రుడ్డులోబెట్టి దానిమీదసీలమన్నుబుపూసి, ఒకదినమంతయు వాలుకాయంత్రమున మృదుతీక్ష్ణగా గ్నులచేవండి, చల్లారినపిదపతీసి, నాలుగుగురిగింజలంత చొప్పున తమలపాకులోబెట్టుకొని భక్షించిన, ఉపదంశములు, నపుంసకత్వము, మూత్రము, తొమ్మవొప్పి, ఇవిమానును, సంతానములేనివారికి సంతానంబును దీర్ఘాయుష్యంబును గలుగును.

మేహాంతకరసము— రసభస్మము 3 పా, బంగారుభస్మము ౪ పా, రజతము 3 పా, లోహము 3 పా, తామ్రము 3 పా, నాగము 3 పా, వంగము 3 పా, అభ్రకము 3 పా, కర్పూర శిలాజితు భస్మము 3 పా, శుద్ధిగలగంధకము 3 పా, వీనినికూర్చి త్రిఫలకషాయముతో మర్దించిమాత్రలు చేసి నీడనెండించి యామాత్రలను మూడుపుటములు వేసి చల్లారనిచ్చి వట్టివేళ్ళకషాయముతోను చందనపునీరుతోను నాలుగుజాములు మెత్తగామర్దించి మాత్రలుచేసి నీడనెండించి తేనెతోగాని పంచదారతోగాని పుచ్చుకొనిన సకలమేహములు మూత్రదోషము మొదలగునవిమానును.

హేమసుందరరసము—శుద్ధిచేసినవంగము ౧తు, పాదరసము ౧తు, వీనినికలిపి కరిగి బిళ్లనుచేసి దానినినలియగొట్టి మెత్తగకలియనూరిన వాసారము, అమరశిలగంధకము వీనినిపైవానితో సమభాగములుగ కలిపి, మెత్తగానూరి బిళ్లచేసి మట్టిమూకుడులోనునిచి యింకొకమూకుడుమూసి అంచులకు చీలమన్నునిచ్చి యెండనిచ్చి పైమూకుటికి సన్నరంధ్రములుచేసి ప్రొయ్యిమీదనునిచి మృదుతీక్ష్ణగాఢాగ్నులచే నొకజాము వండి, రంధ్రముగుండా పొగపచ్చగ వెడలిన పక్వమైనదని తెలిసికొని దించవలయు. చల్లారినతరువాత ఆబిళ్లను తీసి లవంగాలు జీలకర్ర వీనికలకముతోనూరి నేయి, వెన్న, శర్కరఅనువాని అనుపానములతో బుచ్చుకొనిన సకలమేహములు, కుసుమములు ధాతునష్టము మొదలగునవిమానును.

భల్లాతకీలేహము—సొంటి, పిప్పళ్లు, మిరియాలు, చెవ్యము, చిత్రమూలము, లవంగాలు, లవంగపుచెక్క, ఏలకులు, కురాసాని ఓమము, కురంజిఓమము, రేవులచిన్ని, జాజికాయ, జాపత్రి, ఇవిదినుసుకు ౧ తులము చొప్పునకూర్చిచూర్ణముచేసి, జీడిగింజలు ౫ పలములుతెచ్చి నేయినవేయించి, బెల్లము ౫ పలములుకలిపి రోటవేసి త్రొక్కి యిందులో ఆచూర్ణమునుకలిపి త్రొక్కిముద్దచేసి భక్షించిన, మేహములుమానును.

అండవృద్ధిలక్షణము.

విషమాన్నపానాదులవలన, క్రిందిభాగమునసంచరించుచుండెడివాయువుదుష్టంబై, వృషణములయందు వ్యాపించి శూల, వాపు వీనినికలుగచేసి గజ్జలసందులయందలి నాడులజెరచి యచ్చట గంటువలెనొప్పులుగలు

గజేసిన అండవృద్ధి యనబడును. ఈ అండవృద్ధి, వాతజ,పిత్తజ, శ్లేష్మజ, రక్తజ,మేదోజ, మూత్రజ, ఆంత్రజ (అనగానరములు తొలగుట) ముల నియేడు విధములుగనుండును.

వృద్ధినాశనరసము— రసము, ౧ పాలు, గంధకము ౧పా, స్వర్ణమాక్షికము ౨పా, వీనిని కరక్కాయలకషాయముతో మూడుదినము లూను, ఆముదమున నొకదినమునుమర్దించిసేవించిన,అండవృద్ధినశించును.

పునర్నవాదితైలము— తెల్లగలిజేరువేరు, పెద్దగుమ్ముడుపట్ట,దేవదారుపట్ట, తిప్పతీగ, యవక్షారము, సజ్జక్షారము, వెలిగారక్షారము, ఉప్పు, బిడాలవణము, నల్లఉప్పు, సైంధవలవణము, కాచలవణము, చెంగల్వకోష్టు, తామరగడ్డలు, తుంగగడ్డలు, కచ్చూరములు, సన్నరాష్ట్రము, వస, పిల్లిపీచరవేళ్లు, ఓమము, పెద్దసోపు, ఇంగువ, వాయువిడంగాలు, అతివస, అతిమధురము, సొంటి, పిప్పలి, మిరియాలు, చెవ్యము, చిత్రమూలము, వీనిని సమాంశములుగకూర్చి చూర్ణముచేసి, దీనికంతటికి సమముగ తానికాయలబెరడు పొడికలిపి ఉదకముపోసి కల్కముగజేసి,పిదప, నువ్వులనూనె ౧ పడిపోసి, వీనికన్నిటికి రెండింతలు ఆవు పంచితము, కలిపి వీనినిపోసి మైనముగునట్లు ఆతైలమునుకాచి, రెండుపూటలయందును ఒకతొలకపలముచొప్పున పుచ్చుకొనిదానితోనే వస్తికర్మకూడచేసిన వెడ అండవాయువులు నడుమునొప్పులు, వీపుతొడలు వృషణములు వీనియందలి నొప్పులు మానును.

—క్రొనుగు,జిల్లెడాకు, గజ్జెరాకు వీనినినూరి పట్టించికట్టినను,లేక పాపరతీగనునూరి పట్టించినను సప్తవృద్ధులుమానును.

—చిట్టాముదపువేళ్లు,ములుగోరంటవేళ్లు వావిలివేళ్లువీనినికషాయము పెట్టి దీనిలోసైంధవలవణమును ఆముదమును కలుపుకొని సేవించిన సప్తవృద్ధులుమానును.

—గచ్చవేళ్లు,పులవలు, వెల్లుల్లి వీనిని కషాయముపెట్టి అందులో, ఇంగువనునేతిని కలుపుకొని సేవించిన సప్తవృద్ధులుమానును.

—చాగవేళ్లకషాయములో, ఇంగువ, సొంటి, సైంధవలవణము పిప్పళ్లు,వీనినిసరిపాళ్లగకూర్చి చూర్ణముచేసి, కలిపిసేవించిన సప్తవృద్ధులు మానును.

—సౌవర్చలవణము, సైంధవలవణము, ఇంగువ, జీలకఱ్ఱ, వాముసు గచ్చకాయ, నెమలిచెక్క, బోడతరము, సొంటి, పిప్పలి మిరియాలు, వీనిని చూర్ణముచేసి కర్షమెత్తుచొప్పున వేడినీళ్లతో నిచ్చిన పనుగు వృషణముల వలెనగును.

ఆంత్రజవృద్ధియందు గలిజేరాకునుడికించి ఆరునెలలు కట్టవలయు, లేకరక్షనైన వేయవలయు. మూత్రవృద్ధియందు దానిని శస్త్రముచేసికార్చి ఆసనవృషణములకునడుమ రక్షవేసిన, బుడ్డనివర్తించును.

కష్టపనులనరుకుట, దూరినడచుట, వాతకరపదార్థములను భుజించుట, స్త్రీలగూడుట, అశ్వాదులనెక్కి తిరుగుట ఈపనులను అండవృద్ధిగలవారు వర్జింపవలయు.

వర్ధ్మరోగలక్షణము.

పులుసు- జిగటగల పదార్థముల విశేషముగ భక్షించుటవలనను, బరువును మోయుట, చన్నీళ్ళ నానుట, ఆయుధములద్రిప్పుట, గట్టిగ అరచుట- దూరమునడుచుట మోహమువలన విషమబంధములచే స్త్రీలగూడుట- ఇట్టికృత్యములవలన వాతము ప్రకోపించి సన్ననిప్రేగులు, నరములు, వీనియందు ప్రవేశించి నాడులను స్వస్థానములనుండి తొలగదీసి గజ్జలయందు గ్రంథిరూపశోభనుగలుగంజేసిన వర్ధ్మరోగమనబడును. దీనియందుజ్వరము కృశత్వము, శూల, ఈలక్షణములుగలుగును.

చికిత్స—సైంధవలవణమును ఆవునేతిలోకలిపి ౧ తులమువంతున ఏడుదినములు పుచ్చుకొనుచు ఆగ్రంథులమీద లేపనముగూడజేసిన అదినివర్తించు. కానుగవేరునుగాని గంటుభారంగినిగాని కుడితితోనూరి లేపనము చేసిన నివర్తించును.

—పెద్దపాపరవేళ్ళనునువ్వులనూనెతో మర్దించి ఆవుపాలలోకలిపిపుచ్చుకొనినదివమానును.

సైంధవలవణము అన్నభేది వీనిని సరిపాళ్లగగూర్చి చూర్ణముచేసి కొంచెము ఆముదము కలిపిపుచ్చుకొనుచు వృషణములకు వస్త్రముకట్టుబంధించుచుండినదివినివర్తించును.

రేతోదోషలక్షణము.

కారము- పులుసు- ఉప్పు ఉన్న పదార్థములువీనినివిశేషముగభక్షించుటవలనను- అతిమైథునమువలనను- యోనిదోషములవలనను- ద్వేషయుక్త స్త్రీసంభోగమువలనను -మనస్సంతాపము వలనను-వీర్యమునునిరోధించుటవలనను శుక్రదోషముగలుగును-

చికిత్స—మినప్పప్పును నేతితో వేయించి, ఆవుపాలలోవసి శర్కరగలిపి పాయసమొనర్చిపుచ్చుకొనిన దోషముతొలగి వీర్యవృద్ధిగలుగును.

—తెల్లగురిగింజలను చల్లపిల్లిగడ్డలనుచూర్ణముచేసి ఆవుపాలలో వేసిపుచ్చుకొనిన వీర్యవృద్ధిగలుగును.

—నేలగుమ్ముడుగడ్డలను కల్కముదీసి నెయ్యిపాలుకలిపిలేహ్యపాకమునవండి అగ్నిబలముననుసరించి పుచ్చుకొనిన వృద్ధునికి సహితము వీర్యవృద్ధికలుగును.

—మేకపోతువృషణములనుమర్దించిపాలలోవేసి యుడకబెట్టినువ్వులపిండికలిపి భక్షించుచుండిన-ఎంతమందిస్త్రీలతోనైననురమింపవచ్చును.

—పెద్దపల్లెరుకాయలు చల్లపిల్లిగడ్డలు, దురదగొండివిత్తులు, నీరుగొబ్బివిత్తులు, చిట్టాముట్టివేళ్లు, పేరాముట్టివేళ్లు,వీనినిసమాంశముగకూర్చి చూర్ణముచేసి ఆవుపాలలోగలిపి రాత్రులయందు బుచ్చుకొనిన, ఎందఱుస్త్రీలతోనైననరమింపవచ్చును.

—ఉసిరికవరుగును చూర్ణముచేసి, ఆయుసిరికరసముచేత నేడూరబెట్టి, శర్కర తేనె నెయ్యికలిపి పుచ్చుకొనిపాలు త్రాగుచుండిన వీర్యవృద్ధి గల్గును.

—నేలగుమ్ముడుగడ్డనుచూర్ణముచేసిదానిరసముచేతనే ఊరబెట్టి,ఆవుపాలు,నేయికలిపి త్రాగిననూరుమందిస్త్రీలతోగూడదగిన శక్తికలుగును.

—తంపలములచల్లపిల్లిగడ్డలను పొట్టుతీసిదంచి, ఆవునెయ్యితంపె, ఆవుపాలు తంపె, వీనిని ఒకకుండలోనునిచి- మెల్లనిమంటచేత, పాలిగురువరకుకాచి, వడియగట్టి శర్కర,పిప్పళిపొడి, తేనెవీనినిసమానముగచేర్చి ప్రతిదినముపుచ్చుకొనిన వీర్యవృద్ధికలుగును.

అశ్వగంధతైలము—పెన్నేరుగడ్డ, జటామాంసి, చెంగల్వకోష్టు, పెద్దములకపండు. చల పిలి గడలు వీనిని సరిపా లుగ [illegible]

డలోనునిచి దీనికినాలుగుపాళ్లు ఆవుపాలుపోసి, అన్నిటికిసమముగనువ్వుల నూనెబోసి, మెల్లనిమంటచేవండిదించి, లింగమునకు స్తనములకు లేపనము చేసిన నవిమిక్కిలికఠినంబులగును.

—పెన్నేరుగడ్డనునల్లయుమ్మెత్తాకురసమునబాగుగమర్దించి, బట్టి వెన్నకలిపి, నల్లయుమ్మెత్త కాయలోబెట్టి, ఆవుపేడపొవిగి కొద్ది పుటము వేసి, చల్లారినతరువాతదీసి, నల్లయుమ్మెత్తకాయలరసముచే ఖల్వముఖను దీరించి లింగమునకు లేపనముచేసిన హయలింగముంబోలి దృఢమై సుర తమునందు మిక్కిలి శక్తికలిగియుండును.

—శుద్ధిగలజీడిగింజలు, దానిమ్మపండ్లు, వాకుడుపండ్లు,* వీనిరస ములను క్షీరముచేసి పుచ్చుకొని ఆవనూనెను లింగమునకులేపనముచేసిన హయలింగమువలె దృఢముగనుండును.

—దుష్టపుచెరు, చాగచెరు వీనిని ౭ దినములు మేకమూత్రమునం దు నానబెట్టి నూరి లింగమునకు లేపనముచేసినవీర్యము స్తంభించును.

—తెల్లతామరపువ్వులోనికింజల్కములు, నల్లకలువ గడ్డలు వీనిని సమభాగములుగగూర్చి చూర్ణముచేసి కొంచెము చక్కెర తేనెకలిపి మ ర్దించి, లింగమునకుబూసికొని సంగమంబొనర్చినమిక్కిలిసుఖముకలిగి లిం గముదృఢముగనుండును.

నారసింహచూర్ణము—చల్లపిల్లిగడ్డలపొడి, పెద్దపల్లేరు కాయల పొడి ఇవిరెండును ౧ ప్రస్థము, నేలతాటిగడ్డలపొడి ౪ వీసె, తిప్పసత్తు ౪౽ వీ, శుద్ధిగలజీడిగింజలు ౪౻ వీ, చిత్రమూలచూర్ణము ౹ వీ, తెల్లనువ్వు లపిండి ౧ ప్రస్థము, సొంటి, పిప్పలి, మిరియాలు ఇవి ౩పల, శర్కర ౧౻ వీసె, తేనె ౪౽వీ, ఆవునెయ్యి ౪ వీసె. నేలగుమ్ముడుగడ్డచూర్ణము ౧ప్ర స్థము, వీనినన్నిటినేకముచేసి ఒకకుండలోబోసియుంచి, ప్రాతకు ౪ పల ములపొప్పున శాకమాసము పుచ్చుకొనిన, ముదిమి, మేహములు, పాండువు పన్నిపాతములు మొదలగు రోగములునూనును, శరీరమునకు మంచికాంతి గలుగును. సింహపరాక్రమంబును, అశ్వవేగంబును, గరుడదృష్టియు, నూ ర్గుస్త్రీలగూడదగినశక్తియు, మంచిసంతానమును గలుగును,

గోధుమరసాయనము—౪పడిగోధుమలనుఒకకుండలోబోసి వా నిలోనాకటూము నీళ్లుబోసికషాయముపెట్టి, నాలవపాలు మిగులునట్లు

కాచి, దానిలోగోధుమనూక, మినపప్పు, తెల్లగురిగింజలు, ద్రాక్ష, ఖర్జూరము, చిట్టితపండ్లు, తిప్పసత్తు, అతిమధురము, సొంటి, పిప్పలి, మిరియాలు, పిల్లిపీచర, పెన్నేరుగడ్డ, శుద్ధిగలజీడిగింజలు దూలగొండివిత్తులు, వీనినిసమాంశములుగగూర్చి చూర్ణముచేసికలిపి, ఆవునెయ్యి ౧ వీసె, కష్టాయమునకునాలుగింతలు ఆవుపాలు వీనినిపోసి చెలుకుదంటుతో కలియబెట్టి మెల్లనిమంటచేవండి, ఏలకులు, లవంగపట్ట, పచ్చకర్పూరము, పిప్పళ్లు, మిరియాలు, నాగకేసరములువీనినిసరిపాళ్లుగగూర్చి చూర్ణముచేసి వస్త్రగాలితముచేసి దానిలోవేసి కలియబెట్టి లేహ్యపాకమున దించుకొని ప్రతిదినము పలమువంతునబుచ్చుకొనిన, సురతసమయంబున లింగమునకు శైథిల్యము శుక్రనష్టముగలుగకబలము వీర్యవృద్ధికలుగును. ౨ పలములవంతున ౧౨దినములుతప్పక బుచ్చుకొనినయెడ నూర్గురు స్త్రీలతోరమింపదగిన శక్తిగలుగును, మఱియువాతములు, మూత్రకృచ్ఛ్రములునుమానును.

గుడకూశ్మాండలేహము — నువ్వులనూనె ౧వీసె, ఆవునెయ్యి ౧ వీసె వీనినిబాగుగ కాగబెట్టి, వానిలో బెరడుతీసిన బూడిదగుమ్మడుపండు బద్దలను ౧౦౦ పలములువేసి పక్వముచేసి, లవంగపట్ట, ఆకుపత్రి, సొంటి, పిప్పలి, మిరియాలు, దనియాలు, జీలకఱ్ఱ, పిన్నయేలకులు, పెద్దయేలకులు, మోడి, చెవ్యము, చిత్రమూలము, దురదగొండివిత్తులు, పరికెగడ్డలు, తుంగముస్తెలు, నేలతాటిగడ్డలు, చిట్టాముట్టి, వీనినిప్రత్యేకము ౧తులముచొప్పునగూర్చి చూర్ణముచేసివేసి, ౨౪ వీసె పాతిబెల్లముసుకలిపి లేహపాకమునవండిదించి చల్లారినతరువాత ౧ సేరు తేనెకలిపి పుచ్చుకొనిన, సన్నిపాతములు, మందాగ్ని, కాసశ్వాసలు, జ్వరములు, వాంతులు, వెక్కిళ్లుమానును కృశించినవారికి పుష్టికలుగును మిక్కిలి స్త్రీ వ్యాపారము వలన క్షీణించిన రేతస్సుగలవారికి వీర్యవృద్ధినిచ్చును.

నవాయసాదిచూర్ణము — కరక తాడియుసిరికలు, సొంటి, పిప్పలి, మిరియాలు, చిత్రమూలము, తుంగముస్తెలు, వాయువిళంగాలు, వీనిని సమాంశములుగగూర్చి దీనికితొమ్మిదవపాలు లోహభస్మమునుజేర్చి, తేనె, నెయ్యి, వీనితోగాని, ఆవుమజ్జిగతోగాని, ఆవుపంచితముతోగాని పుచ్చుకొనిన పాండురోగములు, శోభములు, భగందరము, మూల వ్యాధులు, ఉదరములుమాని ధాతువృద్ధికలుగును.

మాషాదిమోదకములు—మినపప్పులు, పొట్టుదీసినగోధుమలు,పొట్టుదీసినయవలు, బియ్యము, పిప్పళ్లు, వీనిని ప్రత్యేకము ౧ పలము వంతున గూర్చి చూర్ణముచేసి దీనికంతటికి సగపాలు ఆవునెయ్యిపోసి వేయించి దానికిసరిపాలు పంచదారగలిపి అరపడి నీళ్లుపోసి మెల్లనిమంటచే వండి బాగుగగలియబెట్టి, యుండలుచేసి సాయంకాలమునందు బుచ్చుకొనుచు అర్ధసేరుపాలను త్రాగి, పులుసుకారములవర్జించిన, మిక్కిలివీర్యవృద్ధిగలుగును.

మదనకామదేవరసము— రజతభస్మము ౧ పాలు, వజ్రభస్మము ౨పా, స్వర్ణభస్మము ౩పా, తామ్రభస్మము ౪పా, పాదరసము ౫ పా, గంధకము ౬ పా, లోహభస్మము ౭పా, వీనిని ఖల్వమునకలుబందరసముతో బాగుగమర్దించి, గాజుకుప్పెలోబెట్టి, దానిమూతికి చీలమన్నుచ్చె యొండించి, ఒకకుండలోదానిగొంతువరకు సైంధవలవణమునుపోసి దానిమీదకుప్పెనునిచి, కుండపైన మఱియొకకుండను బోర్లించి, చీలమన్నుపూసి పొయ్యిమీదబెట్టి మెల్లనిమంటచే ౮ జాములువండి, చల్లారినపిదప, ఔషధమునుతీసి, జిల్లెడుపాలు, పెన్నేరుగడ్డ, దురదగొండివిత్తులు, నేలతాటిగడ్డలు, పెద్దపల్లేరు, చల్లపిల్లిగడ్డలు తుంగముస్తెలు,తామరదుంపలు,సెల్లు వీనిరసముతో బ్రత్యేకముగ మున్నూరుమర్దించి యారబెట్టి, ఈయౌషధమున కెనిమిదవపాలు, కస్తూరి,సొంటి, మిరియాలు, పిప్పళ్లు, పచ్చకర్పూరము, ఏలకులు, లవంగములు, వీనిచూర్ణముచేసి కలిపి ఒక్కొక్కకర్షము చొప్పున ఔషధమునుతీసికొని అంతమాత్రము శర్కరనుగలిపి రెండుపలముల ఆవుపాలనుకలిపి పుచ్చుకొనిన, కాంతి,బలముకలిగి, యనేకస్త్రీలతో రమింపదగిన వీర్యపుష్టికలుగును. దీనికి పులుసు పదార్ధముల వర్జించవలయు, మధురాహారంబుల భక్షించవలయు.

శృంగారాభ్రకరసయోగము—శుద్ధిగలపాదరసము ౨ పా, అష్టశుద్ధులుగలగంధకము ౧ పా, తామ్రభస్మము ౩ పా, నాగభస్మము ౧౪ పాలు, వంగభస్మము ౧౪పా, లోహభస్మము ౪పా మండూరము౪పా, స్వర్ణభస్మము ౪పా, హేమమాక్షికము, చెంగల్వకోష్టు, లక్కజటామాంసి, తాళీశపత్రి పచ్చకర్పూరము,జాజికాయ, కస్తూరి, ఇంగిలీకము, మంజిష్టి, దేవదారుచెక్క, లవంగాలు,మణిశిల [illegible]పాలు,అభ్రకభస్మము ౬౪పా, బోరిరీమము ౩। పా, నల్లకలువదుంపలపొడి [illegible],

వీనిని జేర్చి, తమలపాకుల రసముతో నవనీతమగునట్లు మర్దించి, సెనగగింజంతమాత్రలుచేసి నీడనెండించి, పూటకు ౧ మాత్రచొప్పున, లవంగాల అనుపానముతో బుచ్చుకొనిన, అగ్నిమాంద్యము- అజీర్ణము- శూలలు- మేహములు, ఉదావర్తము- మూత్రకృచ్ఛ్రాదులు ఇవి యన్నియు మానును- దేహమునకు కాంతి- దీర్ఘాయుష్యము, గలుగును వీర్యమును వృద్ధిచేయును స్త్రీసంభోగముచేసిన పిదప ఈయౌషధమును భక్షించినవారలకెప్పటికిని బలముతగ్గకయుండును. పాలుఅన్నము- నెయ్యి మినుముపదార్థములు- మధురపదార్థములు వీనినిపథ్యముగ జేర్చుకొనవలయు.

మహాభల్లాతకీలేహము——మానెడునల్లజీడిగింజలను ఇటికపొడిచే రుద్ది ముక్కలనుతీసివేసి నీళ్లచేగడిగి గాలినఆర్చి- ఒక్కొక్కదానిని రెండుగాకోసి- నాలుగుమానికలనీళ్లలోవేసి నాలుగోవంతు మిగులునట్లుకాచిచల్లారనిచ్చి- మానెడునెయ్యి, ౪పడి శర్కర వీనినివేసికలిపి- కాది కృష్ణాగరు- కరక్కాయ- సొంటి- పిప్పళ్లు- మిరియాలు- వాయువిళంగాలు వీనిని సమభాగములుగ్రహించి- చూర్ణముచేసి ౧ ఆళాకుకలిపి- ౨ఆళాకులు ఉసిరికపప్పుపొడి, ౨ఆళాకులుతేనె వీనినికలిపికాచి- పదుదినములుధాన్యపుటమునగాని-భూమియందుగానియునిచి-తానికాయంతచొప్పున బుచ్చుకొనినస్త్రీసంబంధరోగములన్నియు మాని వీర్యవృద్ధికలుగును.

శ్వాసలక్షణము.

శ్వాసరోగము అయిదు భేదములు గలిగి యుండును. అందు మహాశ్వాసమునందు గొప్పమోతగలిగియుండును. ఊర్ధ్వశ్వాసమునందుఊర్ధ్వదృష్టిగలిగియుండును. ఛిన్నశ్వాసమునందుశ్వాసమునిలిచినిలిచిపుట్టును- తమశ్వాసమునందు కన్నులుగానరాకభ్రమసినట్లుండును-క్షుద్రశ్వాసమునందు అల్పవేదనగలిగియుండును. క్షుద్రశ్వాసము- సాధ్యము. తమశ్వాసము యాప్యము- తక్కినమూడును అసాధ్యములు.

చికిత్స——మిరియాలు-మణిశిల- లక్క- పిప్పళ్లు- వీనినిచూర్ణముచేసి దీనికిసరిబెల్లముకలిపి నూనెతో కర్ష మెత్తుచొప్పున పుచ్చుకొనిన క్షుద్రశ్వాసముమానును.

—వట్టివేళ్లు- దిరిసెనపుచెక్క- పిప్పళ్లు- బెల్లము వీనిని సమభాగములుగగలిపి- తరిగడుగులొసిచ్చిన శ్వాసములుమానును.

—సరళదేవదారు- పసపు- రాస్న- కరకాయలు - ఉసిరికపప్పు- తాడికాయలు- సొంటి- పిప్పలి- మిరియాలు- పద్మపువేళ్లు- వాయువిళంగాలు- వీనినిసమభాగములుగ చూర్ణముచేసి- సరిభాగముపంచదారనుగలిపియిచ్చిన శ్వాసకాసములుమానును.

—దూలగొండివేళ్లు- పిప్పళ్లు- ద్రాక్షపండు- కర్కాటకశృంగి-కరకాయలు వీనినిసమాంశములుగచూర్ణముచేసికర్షమెత్తుచొప్పునతేనెతోబుచ్చుకొనిన- శ్వాసము- కాసము-ఊర్ధ్వవాతము ఇవిమానును.

—కచ్చూరములు- సైంధవలవణము- సొంటి- పిప్పళ్లు-మిరియాలు వాయువిళంగాలు- చెంగల్వకోష్టు, ఇంగువవీనిని సమాంశములుగ గూర్చి సరిపాలు శర్కరకలుపుకొని కర్షమెత్తు వేడినీళ్లతోబుచ్చుకొనిన శ్వాసము- కాసము- వెక్కిళ్లుమానును.

—ఉత్తరేణినడిమికాడలుకాల్చినమసి- తేనె - నెయ్యి వీనినికలిపియిచ్చిన శ్వాసకాసములుమానును.

శ్వాసకాశేశ్వరరసము—రసము - గంధకము - సువర్ణమాక్షికము- ఇంగిలీకము- నాభి- వంగభస్మము- లోహభస్మము- తామ్రభస్మము- అభ్రకభస్మము జాజికాయ - లవంగపుచెక్క - లవంగాలు - ఏలకులు- నాగకేసరాలు ఉమ్మెత్తవిత్తులు- నేపాళములు- కచ్చూరములు- పసపు- ఇవిసరిపాళ్లు, మిరియాలు మూడుపాళ్లు వీనినికల్వమున ఇనుపదండముతో మర్దించి- కొడిసెరసముచే ౨౦ ఒక్కసారియూరబెట్టి- రెండుగురిగింజలయెత్తుగాని ఒకగురిగింజయెత్తుగాని అల్లపురసముతో పుచ్చుకొనినఅయిదువిధములైనశ్వాసములు కాసములు మానును.

కాసరోగలక్షణము.

కాసరోగంబులైదు విధంబులు - వాతకాసంబున పొడి దగ్గుగలుగును. పైత్యకాసమున తాపముగలిగియుండును. శ్లేష్మకాసమున పీనసగలిగియుండును. అభిఘాతకాసమువలన ఱొమ్మునందలిరక్తముచెడిదగ్గుపుట్టు

ను. క్షయకాసము క్షయరోగముతో గూడియుండును. వీనిలో అభిఘాతకాసము యాప్యము- క్షయకాసము అసాధ్యము.

చికిత్స —కసివెంద-తిప్పతీగె- వాకుడు-అడ్డసరము-గుంటగలగర- ఈ అయిదును సమభాగములుగ గూర్చి- త్రొక్కి-తీసినరసము ౪ భాగములు- నేయి ౧భా- వీనినికలియబోసి- కాచినఘృతమును పుచ్చుకొనిన పంచకాస్లములుమానును.

—భారంగి- వాకుడు వీనిని కషాయముగాచి తేనె అనుపానముతో బుచ్చుకొనిన పంచశ్వాసకాసములుమానును.

శ్వాసచికిత్సలు కాసమునకును- కాసచికిత్సలు శ్వాసమునకును ఉపయోగించును.

క్షుద్రాదిలేహ్యము —వాకుడువేళ్లు ౧౦౦పలములు- కరకాయలు ౧౦౦ప- వీనినినలుతుమునీళ్లలోబోసి తూమెడుగ కాచి- వడియబోసిఆ కషాయములో ప్రాతబెల్లమును ౧౦౦ పలములుగలిపి - లేహ్యపాకముగ కాచి- చల్లారినవెనుక అందులో- సొంటి ౧ప - పిప్పలి ౧ప- మిరియాలు ౧ప- లవంగపట్ట ౧ప- ఆకుపత్రి ౧ప-ఏలకులు ౧ప- నాగకేసరాలు ౧ప- వీనిని చూర్ణముచేసి కలిపి తేనె ౬ ప- కలపవలయు. ఈలేహమును సేవించిన- కఫవికారములు- శ్వాసకాసములు- పంచగుల్మములు - వెకుళ్లు- హృద్రోగము- అరుచి- మందాగ్ని ఇవి అన్నియు మానును.

భార్గ్యాదిలేహ్యము —మారేడువేళ్లు- గుమ్ముడువేళ్లు- తక్కిలివేళ్లు- దుందిలపువేళ్లు- కోలపొన్నవేళ్లు- ముయ్యాకుపొన్నవేళ్లు- ములకవేళ్లు- వాకుడువేళ్లు-పల్లెరువేళ్లు-ఇవిఅన్నియుచేరి ౧౦౦ పలములు. భారంగి ౧౦౦ ప- కరకాయలు ౧౦౦- వీనిని ఎనిమిదితూముల నీళ్లలో వేసి నాలుగవభాగముమిగులునటుల కషాయముగాచి - వడియగట్టి- దానిలో౧౦౦పలముల బెల్లమును కలిపి - లేహ్యపాకముగా కాచి - దానిలో సొంటి ౧ప- మిరియాలు ౧ప- పిప్పళ్లు- ౧ప- ఏలకులు ౧ప- లవంగపుచెక్క ౧ ప- ఆకుపత్రి ౧ ప- నాగకేసరాలు ౧ప- వీనిని చూర్ణముచేసి కలిపిచల్లారినపిదప- తేనెను ౮ పలములు కలపవలయు. ఈలేహమును సేవించిన శ్వాసకాసములు- క్షయరోగములు- వెక్కిళ్లు-శ్లేష్మము-ఛర్ది- హృద్రోగము- అరుచి- మేహము ఇవిమానును.

స్వర్ణభూపతి—రసము ౧ పాలు, గంధకము ౧ పాలు, తామ్ర భస్మము ౨ పాళ్లు, అభ్రక, లోహ, కాంత, స్వర్ణ, రజతభస్మములు, నాభి, ఇవిప్రత్యేకము ఒకొక్కొక్క భాగము వీనినన్నిటిని హంసపాది ఆకుర సమున ఒకదినముమర్దించి ముద్దచేసి యెండబెట్టి, గాజుకుప్పెలో బెట్టిచీలమన్నుయిచ్చి యెండినతరువాతవాలుకాయంత్రములో బెట్టి, మెల్లనిమంటతోవండి చల్లారినతరువాతతీసి నాలుగుగురిగింజలయెత్తు చొప్పున, పిప్పళ్లు అల్లపురసము వీనితోపుచ్చుకొనిన, సన్నిపాతములు, సర్వవాతరోగములు శూలలు, మేహములు, గ్రహణులు, శ్వాసకాసములు, కామిల, పాండు రోగము, శిరోరోగము మూత్రకృచ్ఛ్రములు, ఇవిమానును.

తాళిశచూర్ణము— తాళిశపత్రము ౧ తు౹ మిరియాలు ౨ తు, సొంటి ౩ తు, పిప్పళ్లు ౪ తు, తవాక్షీరి ౫ తు౹ ఏలకులు ౪ తు, దాచిని చెక్క ౪తు, వీనినిచూర్ణముచేసి, ౩౨ తులముల శర్కరగలిపి పుచ్చుకొనిన, కాస, శ్వాస, జ్వర, ఛర్ది, శూల, పాండురోగములు మానును.

హిక్కాలక్షణము.

ఎక్కిళ్లువేగముగలిగి జంటగవచ్చినయెడయమళ హిక్కయనియు, గొప్పధ్వనితోగూడివచ్చిన మహాహిక్కయనియు, నాభినుండివెడలి గంభీర శబ్దముతోగూడినది గంభీరహిక్కయనియు, మందవేగముగలిగి వెంటవెంట వచ్చుచుండిన క్షుద్రహిక్కయనియు, అన్నపానాదులవలన బుట్టినది అన్నజహిక్కయనియు, హిక్కలు ౫ విధంబులు, వానిలో మొదటిమూడును అసాధ్యంబులుమిగిలినవి సాధ్యంబులు.

చికిత్స—శ్వాసకాసచికిత్సలు వెక్కిళ్లకును ఉపయోగించును.

—నేతిలోయవక్షారమునుగలుపుకొనిసేవించిన వెక్కిళ్లుమానును.

—సొంటి బెల్లమునుగాని, పిప్పళ్లు శర్కరనుగాని, వేడినీళ్లలోగలుపుకొనిసేవించిన హిక్కలుమానును.

—దశమూలములను కందులనుకలిపి కషాయముబెట్టిగాని, లేకసరళదేవదారు కషాయమునుగాని ఇచ్చిన వెక్కిళ్లుమానును.

—వెలగపండుగుజ్జు, వరిపేలపిండి, తేనెవీనినిగలిపిసేవించిన వెక్కిళ్లు౹ ఛర్దీ, అరోచకము మానును.

—రేగుగింజలపప్పు, రసాంజనము, లాజలువీనిని చూర్ణము చేసి తేనెతో బుచ్చుకొనినను, లేక పిప్పళ్లు, ఖర్జూరపుగింజలు, ద్రాక్షపండు వీనినినూరి తేనెతోబుచ్చుకొనినను హిక్కలుమానును.

ఛర్దిలక్షణము.

వాతపిత్తశ్లేష్మములవలనను, సన్నిపాతమువలనను,భీతిజనకపదార్థావలోకనమువలనను అయిదు విధములగు ఛర్దిరోగములు గలుగును. ఇవిగాక, ఇతరములగు అజీర్ణఛర్దులయందు లంఘనముచేయించవలయు.

చికిత్స—అడ్డసరపుపువ్వులరసములోగాని,తిప్పతీగెరసములోగాని, పిప్పళ్లు, లాజలు, వెలగపండు, రేగుగింజలలోనిపప్పు, ఏలకులు,లవంగాలు, ఆకుపత్రి, వీనినిచూర్ణముచేసి, వరాయెత్తుచూర్ణమును తేనెలో గలిపి సేవించిన సకలఛర్దులుమానును,

—మారేడువేళ్లు, కొతిమిరివిత్తులు, సొంటి, లాజలు, పెసలువీనినికషాయముపెట్టి,శర్కరగలిపిసేవించిన సకలమైనవాంతులుమానును.

—నెమలియీకలమసి, చెంగల్వకోష్టుమసి, గవ్వలమసి, తేనెవీనినిగలిపినాకించిన, వాంతులుమానును.

బిల్వాదిలేహము—౩౦పలములమారేడువేళ్లను తూమెడు నీళ్లలో వేసికషాయముపెట్టి, ౮ వభాగము మిగులునట్లుకాచి, ౩౦పలముల బెల్లమును సాంద్రపాకముగాకాచి, దించి అందులోసొంటి ౩ప, మిరియాలు ౪ప, పిప్పళ్లు ౧ప, చెవ్యము ౧ప, తాళిశపత్రి ౧ప, నాగకేసరాలు ౧ ప, మోడి ౨ప, చిత్రమూలము ౧ప, ఏలకులు ౧ కర్షము, లవంగాలు ౧క, ఆకుపత్రి ౧క, జీలకర్ర ౨ప, వీనినిచూర్ణముచేసి కలిపి తేనెపోసి అనువుగాకలిపి సేవించిన సకలఛర్దులుమానును. హృద్రోగము, కామిల, గుల్మము,గ్రహణి,అరుచి,పీనస,వెక్కిళ్లు, కాసము,శ్వాసము, క్రిములు,కడుపుబ్బరము,గళరోగము,పాండువు,శూలలవ్యాధి,ఇవియన్నియు మానును.

తృష్ణారోగలక్షణము.

నాలుకవెలికివచ్చుట, బిరుసుగనుండుట, కాంతిచెడుట, మాటలుడుగుట, ముఖమువాడుట,జలాభిలాషగలుగుట, పంచేంద్రియములు సత్వము మనస్సుచెడుట,దగ్గుత్తికపడుట యీలక్షణములుతృష్ణారోగమునందుగలుగును

చికిత్స—టెంకాయనీళ్ళలో లాజపొడికలిపిత్రాగిన తృష్ణమానును.

—నాగకేసరములు, నేలగుమ్మడిగడ్డ, పిప్పళ్లు, జీలకర్ర, దాడిమకాయ, తేనె వీనినికలిపినూరి శర్కరనుజేర్చి సేవించినతృష్ణమానును.

—మట్టిచిగుళ్లు, పల్లేరువేళ్లు, లాజలు, తెల్లకలువగడ్డలు, వీనినినూరి తేనెకలిపి యుంటలుచేసి నోటనునిచికొనిన తీవ్రతృష్ణమానును.

—ద్రాక్షపండు, యష్టిమధుకము, తెల్లకలువగడ్డ వీనినిసరిపాళ్లగగూర్చినూరి, చెఱకురసము, తేనెవీనిలోగలిపి నోటనునిచికొనిన తృష్ణమానును. పాలువంటకముపథ్యము.

—ద్రాక్షపండు-చెఱకురసము, వీనినిపాలలోగలుపుకొని పుక్కిటబెట్టుకొనిన నోరెండుటమానును. లేక, బెల్లపుపానకములోచింతపండు సైంధవలవణము- తేనెవీనినికలిపి గండూషముచేసినను సెలవులు ఎండుటమానును- నోరు నాలుక-బాగుగనుండును.

హృద్రోగలక్షణము.

విరుద్ధాహారవిహారములవలన వాతాదిదోషములుప్రకోపించిఐదువిధములగు హృద్రోగముల గలుగజేయును. వాతమువలన ఱొమ్మునొప్పిగలిగియుండును. పైత్యమున ఱొమ్మునందు తాపము గలిగియుండును- శ్లేష్మమున ఱొమ్ము బరువై స్తంభించియుండును. త్రిదోషమున-పైలక్షణములన్నిగలుగును. క్రిమిహృద్రోగమున మిక్కిలితీటగలుగును, దోషహృద్రోగము అసాధ్యము.

చికిత్స—నిమ్మపండ్లపులుసు సైంధవలవణము నూనెవీనినికలిపిత్రాగినవాతహృద్రోగముమానును.

—సొంటి- సౌవర్చలవణము- ఇంగువ- దానిమ్మకాయ - పుల్లప్రబ్బలి వీనినిసమభాగములుగగూర్చి చూర్ణముచేసి కషాయమెత్తుచొప్పునపుచ్చుకొనిన వాతహృద్రోగముమానును.

—చెఱకురసము నాలుగుకుంచములు- నెయ్యికుంచెడు-కోలపొన్నమఱియొకటి పొన్నలకల్కము నేతికి లా వపాలు - ఇట్లువీనినిజేర్చికాచి ఆఘృతమును పుచ్చుకొనిన పైత్యహృద్రోగముమానును.

—పిప్పళ్లు- కచూరాలు- అతివస-రాస్న-కరక్కాయలు-పుష్కరాల

మూలము వీనిని సమభాగములుగ చూర్ణముచేసి కషాయమెత్తు చొప్పునగో మూత్రముతో బుచ్చుకొనిన శ్లేష్మహృద్రోగముమానును.

—చెంగల్వకోష్టు- వాయువిళంగాలు వీనిచూర్ణమును కర్షమెత్తు గోమూత్రముతోసేవించిన క్రిమిహృద్రోగముమానును.

—నీళ్లనాలుగుకుంచములు- నెయ్యికుంచెడు, నేలికినాలవపాలుకర క్కాయలు- సౌవర్చలవణము వీనిని కల్కముచేసి పైఘృతాదులలోబోసి కాచియాఘృతమును సేవించిన సకలహృద్రోగములుమానును.

రసాయనము— రసభస్మము- గంధకభస్మము- అభ్రికభస్మము వీనినిసరిపాళ్లుగగూర్చియెండలోనునిచి- మద్దిచెక్కరసమున నిరువదియొక మారు ఊరబెట్టి- మినపగింజలంతచొప్పున తేనెతో బుచ్చుకొనిన, సకల హృద్రోగములుమానును.

—ఇంగువ ౧ పాళ్లు, వస ౨ పా, చెంగల్వకోష్టు ౬పా, సౌవ ర్చలవణము ౮పా, వాయువిళంగాలు ౧౦పా, వీనినిచేర్చి చూర్ణముచేసి వేడినీళ్ళతోబుచ్చుకొనిన హృద్రోగములు గుల్మములు, శూలలు, వాయువు లు మానును.

శూలలక్షణము.

వాతశూలయందు కడుపునొచ్చును పైత్యమునందుబొడ్డునొచ్చును. శ్లేష్మమునందు గుండెనొచ్చును - త్రిదోష శూల అన్నిలక్షణములు గలిగి యుండును.

చికిత్స—తమలపాకురసములో ఆముదమునుగలుపుకొని సేవించిన అసాధ్య శూలరోగులైనను బ్రతుకుదురు.

—వేడికలినితాగించినను యిసుకపొట్లమునకాచినను తీవ్రశూల లుమానును.

హింగ్వష్టకచూర్ణము — సొంటి, పిప్పలి-మిరియాలు- ఓమము - జీలకర్ర- నల్లజీలకర్ర, సైంధవలవణము- ఇంగువ- వీనిని సమభాగములుగ చూర్ణముచేసి- కషాయమెత్తుచొప్పున వేడినీళ్లతో ఇచ్చిన హృదయశూల- ఉదరశూల- గుల్మము- మూలవ్యాధి- గ్రహణిఇవిమానును.

—కొత్తిమెర్లు- పుష్కరమూలము-కరక్కాయలు- పుల్లగోట్బలి,ది

డాలవణము-వస- ఇంగువ- సైంధవలవణము వీనినిసమభాగములుగ చూర్ణముచేసి కర్షమెత్తుచొప్పున తరికడుగుతో బుచ్చుకొనిన శూలలు మానును.

అన్నభేదిమాత్రలు—అన్నభేది, జీలకఱ్ఱ, ఓమము, కరకతాడి ఉసిరికలు,పిప్పళ్లు,మిరియాలు, సొంటి, ఇవిసమభాగములు,సైంధవలవణము ౨ పాళ్లు వీనినికలిపి నిమ్మపండ్లరసముతో మర్దించికందిగింజలంతమాత్రలు చేసి రెండుపూటల నొక్కొకమాత్ర చొప్పునపుచ్చుకొనినశూలలుమానును.

శూలకుఠారరసము—రసము, గంధకము, కరకతాడి ఉసిరికలు సొంటి, పిప్పలి, మిరియాలు, శుద్ధతాళకము, నాభి, తామ్రభస్మము నే పాళములు వెలిగారము వీనిని సరిపాళ్లగగూర్చి గుంటగలగరాకురసము చేజక్కగమర్దించి, రెండుగురిగింజలంత మాత్రలుచేసి, ఒక్కొకటిచొప్పున మిరియాలపొడితోగాని, అల్లపురసముతోగాని పుచ్చుకొనిన సకలశూలలుమానును.

శూలారిరసము—రసము, గంధకము, తామ్రభస్మము, సొంటి, మిరియాలు, ఇంగువ,వస, చిత్రమూలము, జాజికాయలు, వీనినిగుంటగలగరాకు రసముతో ౮ జాములు చక్కగమర్దించి రేగుపండంత మాత్ర చొప్పున ౩ మండలములు పుచ్చుకొనిన సకలశూలలు, ఉదావర్తము,గుల్మములు, అగ్నిమాంద్యము ఇవిమానును.

నృపతివల్లభరసము—పాదరసము, అమరశిలగంధకము, అభ్రకభస్మము, వంగభస్మము, తామ్రభస్మము, లవంగాలు, ఏలకపండ్లవిత్తులు, ఇంగువ, ఆకుపత్రి, సొంటి,సైంధవలవణము, ఓమము,దాచినిచెక్క, జీలకర్ర, శుద్ధిగలహేమమాక్షికము, గజపిప్పళ్లు, పిప్పళ్లు, మిరియాలు, దుంపపసపు, వీనినిసమభాగములుగగ్రహించి నల్లమేకపాలతో నవనీతముగునట్లు మర్దించి, రేగుగింజలంతమాత్రలుచేసి అనుపాన విశేషములతో బుచ్చుకొనిన, హృదయశూల, పార్శ్వశూల, మొదలగు సకలశూలలు మానును.

ఉదావర్తలక్షణము.

రూక్షద్రవ్యములచేతను- నీచధాన్యభక్షణముచేతను- వాయువు ప్రకోపించి - మలమునుబంధించి - మలమూత్రములతో జేరుకొని, ఊర్ధ్వ

గతంబై హృదయము-వీపు- పొత్తికడుపు- తలలనియందు నొప్పినికలుగజేసిన ఉదావర్తరోగమనబడును. ఇందుశ్వాసము- కాసము, జ్వరము- ఇవి కూడకలుగును.

చికిత్స—ఈరోగమునందు దేహమునకు చమురుపట్టించి కాచవలయు. ననేకప్రకారములుగా విరేచనమునకిచ్చి మలమును తీయవలయు.

—మ్రంగపండు- దంతిచెక్క- ఇంగువ- కంకుష్ఠము- సైంధవలవణము- బిడాలవణము- బెల్లము- కరుధూపము- ఇవిసమానములుగగూర్చిమూరిగోమూత్రమున మర్దించి గుడ్డలోబెట్టివత్తిచేసి ఆసనమున ఎక్కించిన ఉండగట్టిన మలమువెడలును.

—తెగడచెక్క 3 పాళ్లు పిప్పళ్లు ౪ పా- కరక్కాయలు ౫పా- వీనినికలయబోసినూరియుంటలుచేసిఆసనములోబెట్టినబద్ధమలమువిడుచును

—కరక్కాయలు, తెగడ, ఉలవలు వీనినికషాయముపెట్టి ఆముదముగలుపుకొనిసేవించిన ఉదావర్తముమానును.

—గోమూత్రము ౧పలములు, పెరుగునీళ్లు౧ప, కడుగు౧ప, ఆముదము, ౧ప, వీనినిజేర్చికలిపిదానిలోరెండుకర్షములయెత్తుఆవాలునూరికలిపివస్తినగట్టిన ఆనాహము, మలబద్ధము, ఉదావర్తముమానును.

అగ్నిముఖచూర్ణము—చిత్రమూలము, అతివస, వస, చెంగల్వకోష్టు, సౌవర్చలవణము, ఇంగువ, పిప్పళ్లు, నేలములకవేళ్లు, గంటుభారంగి, ఓమము, సొంటి, వాయువిళంగాలు, మిరియాలు, మోడి, గజపిప్పళ్లు, యవక్షారము, వీనినిసరిపాళ్లగజేర్చి చూర్ణముచేసి, దానికి సమభాగము కరక్కాయలపొడికలిపి, ఆచూర్ణమును రెండుమాడలయెత్తుచొప్పున సొంటిరసముతోగాని, ఆవునేతితోగాని పుచ్చుకొనిన, ఆనాహము ఉదావర్తము, పురాణజ్వరములు, వెక్కిళ్లు, శ్వాసకాసములు, హృద్రోగములు మొదలగునవిమానును.

ఆనాహచికిత్స.

విరుద్ధాన్నపానాదులవలన వాయువు ప్రకోపించిమలమూత్రము

ననుబంధించి ప్రేగులరచుట.కడుపునొప్పివీనినికలుగ జేసిన ఆనాహమనబడు ను. ఈరోగమునకుఉదావర్తచికిత్సనుచేయవలయు. మఱియు అగ్నిము ఖచూర్ణమును కూడనిచ్చిన ఆనాహముమానును.

అశీతివాతరోగములు.

విరుద్ధాహార విహారములవలన వాతము ప్రకోపించి,పోట్లు,నొప్పి, పగుళ్లుగలుగుట,ముడుచుకొనుట,ఎండుట,వాచుటమొదలగు లక్షణములుగ ల ఎనుబది వాతములను బుట్టించును.

౧—మఱియు, కీళ్లు, గణుపులు, చేతులు, వీపు, శిరస్సు తొడలు మొదలగునవయవములీడ్చిపట్టుట, ఎముకలసంధులయందును గణువులయం దును మెటికలువిరుగుట, దేహముగగుర్పొడుచుట, అవయవము లెండుట, స్తంభించుట, శిరస్సు, నేత్రములు, నాసిక ఇవిసంకోచమును జెందుట,వణ కుగలుగుట, దేహమునందు పగుళ్లుగలుగుట నిదుర బట్టకుండుట, ప్రజ్ఞలే కుండుట, ఆయాసముగలుగుట, స్త్రీలకుబహిష్ఠురక్తమువెడలకుండుట, ఈ లక్షణంబులు వాతరోగంబునగలుగును- మఱియువాతము మిగులదుష్టంబై నయెడ సర్వాంగవాయువు, పక్షవాయువు, ఊర్ధ్వవాయువు, అధోవా యువు, కుంభకవాయువు, సంధివాయువు, కటివాయువు,శిరోవాయువు, మొదలగునసేకవాతరోగములను గలుగజేయును.

చికిత్స—వాతరోగములయందు, అభ్యంగము,వస్తికర్మ,నస్యము, అంజనము చెమటదీయుట, తైలమర్దనము విరేచనమునకిచ్చుట,పుష్టినిచ్చె డిపదార్థములభక్షింపజేయుట ఈమొదలగుక్రియల నొనర్చవలయు.

—చిత్రమూలము, అగరుసొంటి, కొడిశవిత్తులు, అతివస,కటుక రోహిణి, కరకాయలు వీనినిసమాంశములుగగూర్చి చూర్ణముచేసి తేనె తోబుచ్చుకొనిన, మహావాతరోగములుమానును.

—వావిలిఆకు, కానుగాకు, కానుగుచెక్క వీనిలోదేనినైనను వె చ్చచేసికట్టుకట్టిన వాతరోగములుమానును.

—దేవదారుపట్ట, ఇంగువ, చెంగల్వకోష్టు, పెద్దసోపు, వస, సైంధవలవణము వీనిని సరిపాళ్లుగ గూర్చి చూర్ణము చేసి జిల్లేడుపాలతో నూరి రేపనము చేసిన, అస్థిగతవాయువులు సైతము మానును.

—తిప్పతీగ, రాస్న, సొంటి, దేవదారుపట్ట, ఆముదపువేరు వీనిని సరిపాళ్లుగ గూర్చి కషాయము పెట్టి పుచ్చుకొనిన సమస్తవాతములు మానును.

—ఆముదపువేళ్లు మారేడువేళ్లు, ములక, వాకుడు, పాదరలవణము, సొంటి, పిప్పలి, మిరియాలు, సైంధవలవణము, ఇంగువ, మాదీఫలపు బెరడు వీనిని సమాంశములుగ గూర్చి కషాయము పెట్టి పుచ్చుకొనిన ధనుర్వాతము మానును.

అర్కాదితైలము—జిల్లేడుపాలు, వావిలాకురసము, చింతాకురసము, మేకపాలు, నూనె వీనిని సరిపాళ్లుగ కలిపి, తైలపాకముగ గాచి, దేహమునందు మర్దించిన, సకలవాతములు మానును.

ప్రసారిణీతైలము—౧౦౦ పలములుగల గొంతెమగొమరుతీగ నలియగొట్టి నాలుగుతూముల నీళ్లలో వేసి తూమెడుగ కాచి వడియబోసి, ఆ కషాయమునకు సరిపాలు నూనె, పెరుగు, పులికడుగు వీనిని వేసి, నూనెకు నాలుగుపాళ్లు పాలుబోసి, అతిమధురము, సైంధవలవణము, గొంతెమగొమరుతీగె, దేవదారు, సన్నరాస్నము, గజపిప్పళ్లు, పెద్దసోపు, జటామాంసి, చిత్రమూలము, మోడి, శుద్ధిగల జీడిగింజలు వీనికల్కమును నూనెకు లావపాలు వేసి, నీరిగురువరకు కాచి, వడియపోసి, బాధగలచోట మర్దనము చేసిన, వాతకఫవికారములు, కుబ్జ, పంగు, అర్దిత, గృధ్రసీ, ఖంజాదివాతములు, శిరస్సు, చెక్కిళ్లు వీపునడుము వీనిని ఈడ్చిపట్టెడివాతములు, ఇతరములగు విషమవాతములును మానును.

మాషాదితైలము—మినుములు, యవలు, తీటకసివెందవిత్తులు, అగసివిత్తులు, చిన్నములక, గోరింట, వల్లెరు, దుందిలపువేళ్లు వీనిని ప్రత్యేకము, పదేసిపలములవంతున గూర్చి దీనికి నాల్గింతల నీళ్లుపోసి, నాలవపాలు మిగులునట్లు కాచి, వడియబోసి, ప్రత్తివిత్తులు, జనపవిత్తులు, ఉలవలు, రేగు

చెండ్లు, వీనినిప్రత్యేకముగ పదునాలుగేసి పలములవంతునగూర్చి, దానికినాలుగుపాళ్లనీళ్లబోసి, నాలవపాలుమిగులునట్లుకాచి వడియబోసి, ౧ ప్రస్థముగల మొగమేకమాంసములో, ౬౪ పలములనీళ్లపోసి నాలవపాలుమిగులునట్లుకాచివడియబోసి, ౧ ప్రస్థమునువ్వులనూనెపోసి పైకషాయములనన్నిటెనికలిపి, సొంటి, పిప్పళ్లు, పెద్దసోపు, ఆముదపువేళ్లు, చిట్టాముదపువేళ్లు, గొంతెమగొమరుతీగ, జటామాంసి, కటుకరోహిణి, చెంగల్వకోష్టు, తిప్పతీగ, సన్నరాష్ట్రము, గలిజేరువీనినిప్రత్యేకముగకల్కముచేసి౪పలముచొప్పునవేసి మెల్లనిమంటచే నీరిగురువరకుకాచి, వడియబోసి, బాధగలచోట మర్దించిన, గ్రీవాస్తంభ, అపబాహుక, అర్ధాంగ, ఆక్షేపక, ఊరుస్తంభ, హస్తపాదకంపన, శిరోగతాది సకలవాతములు మానును.

నారాయణీతైలము—చల్లపిల్లివేళ్లు, కోలపొన్న, నేలపొన్న, చిట్టాముట్టి, పేరాముట్టి, పెన్నేరుగడ్డ, పల్లేరు, మారేడువేళ్లు, గోరింట, రెల్లు, వీనినిప్రత్యేకముగ ౧౪ పలమువంతున గూర్చి కల్కముచేసి, దానికినాలుగుపాళ్ల నీళ్లపోసి, నాలవపాలు మిగులునట్లుగ, కాచివడియబోసి, నువ్వులనూనె ౧ ప్రస్థము, ఆవుపాలు ౧ ప్ర, చల్లపిల్లివేళ్లరసము౧ప్ర, నీళ్లు౧ప్ర, ఇట్లన్నిటిని జేర్చి. మరల, చల్లపిల్లివేళ్లు, దేవదారుచెక్క, చెంగల్వకోష్టు, చిట్టాముట్టి, పెద్దసోపు, జటామాంసి, శ్రీగంధము, గ్రంధితగరము, ఏలకులు, జాతిపువ్వు, నల్లకలువగడ్డలు, నేలతాటిగడ్డలు, అతిమధురము, ఇప్పపట్ట, పెన్నేరుగడ్డ, గుమ్ముడుగడ్డలువీనికల్కము నాల్గుకర్షములవంతునవేసి, ఆవుపేడపిడకలచేత మెల్లనిమంటవేసికాచి, వడియబోసి, దేహమునందుమర్దించిన, కామోద్దీపనముగలిగి, నిత్యము స్త్రీలరమించుట యందు మిగులసమర్థులయ్యెదరు స్త్రీలు, దేహమునందు బూసికొనినయెడ, యోనిశూలములు మాని మంచిసంతానముగలుగును. మరియు, తలనొప్పులు, ఒడలునొప్పులు, పాండువు, కామిల, విషబాధలు, మేహవాయువులు, స్త్రీలరక్తస్రావరోగములు మొదలగునవిన్నియుమానును.

భృంగామలకతైలము — గుంటగలగరాకురసము ౮౪ తు, ఉసి

రికొకాయలరసము ౮౫ తు, నువ్వులనూనె ౮౫ తు, ఆవుపాలు ౧౬౦ తు, వీనినికలిపి పొయ్యిమీదబెట్టి పొంగువచ్చుచుండగా యష్టిమధుకము ౫ తు, మంచిగంధము, రక్తచందనము, కటుకరోహిణి, దుంపరాస్నము, వట్టివేళ్లు, కురువేరు, తుంగముస్తెలు ఇవిదినుసుకు ౧౪ తు వీనినిఅన్నిటిని పొడిచేసి, పై తైలాదులలో వేసిదించివడియగట్టి శిరమునకభ్యంగముచేసికొనినను, నస్యముచేసినను, శిరోవాయువులు, నేత్రరోగములు, పీనస, వాంతులు, పైత్యరోగములు, తలత్రిప్పుడు, తలవణుకు, చెవిపోట్లు, ఇవిమానును. దేహము నకుకాంతికలుగును- ముఖము చంద్రబింబమువలెనుండును.

మహావాతరాక్షసము—రసము- గంధకము- అభ్రకము-రజతము కాంతము- ఇనుము- లోహము- ఇత్తడి- కంచు- తాళకము- తామ్రము- ఉల్లిపాషాణము- వెలిగారము- సువర్ణము- నాగము- వీని భస్మములు- మైలుతుత్తము- రసుసిందూరము- నాభి- వంగభస్మము- నవాసారము - మణిశిల- ఇంగిలీకము- వైక్రాంతభస్మము- వీనినిసమభాగములుగకూర్చి-కుంకుమపువ్వు- చిత్రమూలము- సొంటి- పిప్పలి- మిరియాలు- కురువేరు - సీమము- కొండబలరక్కిసిదుంప వీనికషాయములతో ప్రత్యేకముగ రెండేసి జాములు మర్దించి- వజ్రమూసలోవేసి- రెండుజాములువండి- పిదప, అల్లపురసము- పోతుఆగాకరరసము- ఎర్రఉల్లిగడ్డలరసము వీనితో క్రమముగ మర్దించి-ఘుటికలుచేసి- పూటకు వడ్లగింజయెత్తుచొప్పున అనుపాన విశేషములతోనిచ్చిన- దేహమువణకుట- ధనుర్వాతము- ఆమవాతము-మొదలగు సర్వవాతరోగములుమానును-

మహావాతవిధ్వంసిని—స్వర్ణభస్మము ౧ తు- రజతము ౧తు- గంధకము ౧౦తు- అభ్రకము ౪తు- ప్రవాళము ౪తు- ముత్యభస్మము ౪తు-నాగభస్మము ౧తు- వంగభస్మము ౧తు- లోహము ౪తు- తామ్రము ౪తు- పాదరసము ౧౦తు- నాభి ౧౪తు- మణిశిల ౧౪తు- వెలిగారభస్మము ౧౪ తు- కాంతము ౪తు, ఇంగిలీకము ౧౪తు- శంఖభస్మము ౧౪తు- బిడాలసీసము ౫తు- వీనినన్నిటిని నిమ్మపండ్లరసము- జిల్లేడుపాలు- తులసిరసము

ళ్లపురసము- త్రిఫలకషాయము- వీనితో ప్రత్యేకముగ మెత్తగ మర్దించి- ఘుటికలుచేసి అడ్డగమెత్తుచొప్పున పుచ్చుకొనిన సకలరోగములు- సకల వాతములుమాని దేహమునకుబలము- పుష్టికలుగును.

వాతగజసింహారి సాయనము—శుద్ధి జేసినమైలుతుత్తము-రసకర్పూరము- రససిందూరము- మృదారుసింగు- వీనినిసమభాగములుగకలిపి - చింతాకురసముతో మెత్తగమర్దించి- వంకాయనుతొలిచి-దానిలోని గుజ్జుదుతీసి- అందులో ఔషధమునిమిడ్చి వంకాయముక్కను తొడిమచేతమూసి పలుచగా చీలమన్నిచ్చి లఘుపుటముచేత పచనముచేసి - చల్లారినపిదప- జాజికాయ- కురాసానివామము లవంగాలు వీనినిసమభాగములుగా కలిపి- అవునేతితో నవనీతముగామర్దించి- ఇందుపగింజంతమాత్రలుచేసి- పూటకొకమాత్రచొప్పున- యిచ్చిన- వాతరోగములు సకలజ్వరములుమరణశూలలుఇవియన్నియుమానును.

కాలాగ్నిరుద్రరసము—— శుద్ధిగలరసము, వసనాభి, గంధకము,ఓమము, కరకతాడి ఉసిరికలు, సజ్జక్షారము, యవక్షారము, సైంధవలవణము, సౌవర్చలవణము, చిత్రమూలము, జీలకర్ర, వాయువిడంగాలు, వెలిగారము,సొంటి- పిప్పలి, మిరియాలు, వీనినిసమాంశములుగగూర్చిచూర్ణముచేసి, విషముష్టివిత్తులను మూడుదినములుకలిలోనానబెట్టితీసి చూర్ణము చేసి యీచూర్ణమును, పైదానికి సమముగకలిపి, నిమ్మపండ్లరసముతోనాలుదినములు మెత్తగ మర్దించి, కందిగింజంతమాత్రలుచేసి, నెయ్యి మిరియాలపొడి వీనియనుపానముతో బుచ్చుకొనిన, కుక్షివాతము మొదలగు సకలవాతములు, అగ్నిమాంద్యము, గుల్మములు ఇవియన్నియుమానును.

ద్రాక్షాదిఘుటికలు — శ్రీగంధము, తంగేడువిత్తులు, నేలతాటిగడ్డలు, ఏలకులు, లవంగపుచెక్క, ఆకుపత్రి, నాగకేసరములు, ఖర్జూరపపండ్లు, అతిమధురము, ద్రాక్షపండ్లు, తేనెమొరటిబంక వీనిని సరిపాళ్లుగ గూర్చి, వీనికన్నిటికిసమముగ, జాజియాలు, అంతటికి లవ పాలు సింధూరమును చేర్చి మర్దించి పూటకుచిన్నమెత్తుచొప్పున ఆవువెన్నతో పుచ్చుకొను

చుండిన వాతము వలనగలిగెడి నష్టవీర్యదోషముహరించి శుక్రవృద్ధిని,లింగ వృద్ధినికలుగజేసి నూర్గురుస్త్రీలతో రమింపగల శక్తినిగలుగ జేయును- అవ నూనె పులుసు, స్త్రీసంగమము ఇవివర్జ్యములు.

వాతాంతకరసము—స్వర్ణము,రజతము, తామ్రము, కాంతము-లోహము, అభ్రకము వీనిభస్మములు, గంధకము, వైక్రాంతభస్మము, పగడభస్మము, తాళకభస్మము, వీనినిసమాంశములుగగూర్చి చిత్రమూలర సముతో నాలుగుజాములుమర్దించి, బిళ్ళచేసి, యెండించి, కుక్కుట పుటమునందువేసి, చల్లారినపిదప, సన్నగచూర్ణముచేసి, దానికి అరపాలు, రసభస్మము, తాళకభస్మము, వీనినికలిపి, అల్లము, చిత్రమూలము, నిమ్మకాయ, అడ్డసరము వీనిరసములతో ప్రత్యేకముగ నేడేసిసార్లు మర్దన భావనలుచేసి గురిగింజంతమాత్రలుచేసి తేనెతోగాని, నేతితోగాని పుచ్చుకొనిన, పక్షవాతాది సకలవాతములుమానును- వంధ్యాస్త్రీలు పుచ్చుకొనిన సంతానముగలుగును, పురుషులకు వీర్యవృద్ధికలుగును.

వాతవిధ్వంసనరసము—శుద్ధిగలరసము, గంధకము,సీసభస్మము, వంగభస్మము, లోహము,తామ్రము, అభ్రకభస్మము, సొంటి,పిప్పళ్లు,మిరియాలు శుద్ధిగలవెలిగారము, ఇవిసరిపాళ్లు,వసనాభి, ౨౪ పాలు, వీనిని సొంటి పిప్పలి మిరియాలకషాయముతో మూడుసారులును, నేలతాటిగడ్డలు, చిత్రమూలము, గుంటగలగరాకు వీనిరసములతోను, చెంగల్వకోష్టుకషాయముతోను మూడుసారులును,వావిలి, అల్లము,నిమ్మపండ్లు,అడ్డసరము, గంజాయియాకు వీనిరసములతో వెవ్వేరుగమర్దనభావనలుచేసి గురిగింజంతమాత్రలుచేసి, రెండేసిమాత్రలుచొప్పున అనుపానవిశేషములతో నిచ్చిన, వాతరోగములు, శూలలు, కఫవికారములు, సన్నిపాతములు, అగ్నిమాంద్యము, కుష్టువు ఇవిమానును.

స్పర్శవాతమునకుచికిత్స—పాదరసము ౧పాలు- హరితాళము ౪పా- ఎండినగంజాయియాకు ౮పా- బెల్లము ౧౬పా- వీనిని బాగుగమర్దించి రెండుమినుములంత మాత్రలుచేసి పూటకు ౧ మాత్రచొప్పున రెండుపూ

టలయందును రెండుమాసములు పుచ్చుకొనిన,పోట్లుపోవుచుస్పర్శజ్ఞాన ములేని స్పర్శవాతముమానును.

—రసము ౧పాళ్లు, విషముష్టిగింజలు ౧౦పా,గంధకము౧౨పా, సొంటి, పిప్పలి, మిరియాలు, కరక తాడి యుసిరికలు, జీడిగింజలు, తుంగగడ్డలు, రేణుకలు, మోడి,చెంగల్వకోష్టు, పెన్నేరుగడ్డ, వసనాభి, నాగకేసరములు, ఇవిప్రత్యేకమొక్కొక పాలు, వీని నన్నిటిని చూర్ణముచేసి ౧౨పాళ్లు పాతబెల్లముకలిపిమర్దించి రేగుపండంతమాత్రలుచేసిఒకొక మాత్రచొప్పున భక్షించినయెడ స్పర్శవాతము మానును.

స్వరభేదచికిత్స.

వాకుడువేరు సమూలమునుత్రొక్కి రసముతీసి కాగబెట్టి ఆవు నేయికలిపి పుచ్చుకొనినను- సన్నరాస్న- చిట్టాముదపువేళ్లు-పల్లేరుకాయలు- సొంటి- పిప్పలి- మిరియాలు- వీనినిసరిపాళ్లుగగూర్చికషాయముపెట్టి నేయి కలిపి పుచ్చుకొనినను స్వరభేదము- శ్వాసకాసలు మానును.

—సైంధవలవణము- పిప్పళ్లు- తానికాయలు వీనిని సరిపాళ్లుగగూర్చి చూర్ణముగొట్టి వస్త్రగళితముచేసి పుల్లనికలికలిపి త్రాగిన స్వరభేదము మానును- ఉసిరికకాయల పప్పును పొడిచేసి పాలలోగలిపి పుచ్చుకొనినను మానును- శ్వాసకాసచికిత్సలుస్వరభేదమునందును ఉపయోగించును.

అరోచికచికిత్స.

సొంటి- పిప్పలి-మిరియాలు- వీనినిసరిపాళ్లుగగూర్చి చూర్ణముచేసి- శర్కర- వెలగపండుగుజ్జు- తేనె- వీనినికలిపి- పక్వముచేసి - నెల్లికాయంత తీసుకొని నోటిలోబెట్టుకొని రసమునుమ్రింగుచుండిన- అరుచిమానును.

—మాదీఫలపుకింజల్కములు- సైంధవలవణము- వీనినిచూర్ణము చేసి-రేగుమాత్రము నేయికలిపి రెండుపూటలయందును భక్షించినను పుల్లదానిమ్మగింజలనుగాని- తియ్యదానిమ్మగింజలనుగాని నమిలిమ్రింగినను అరుచి మానును.

మేదోరోగచికిత్స.

దివానిద్ర - సంచారములేమి- శీతల మధుర స్నిగ్ధ పదార్థభక్షణము మొదలగువానివలన మేదస్సు వృద్ధియైశరీరముస్థూలింపజేయును-అందువలన నరు డేకార్యము జేయుటకును అసమర్థుడగును.

చికిత్స—కరక తాడి ఉసిరికలు-సొంటి- పిప్పలి-మిరియాలు- సైంధవలవణము-వీనినిచూర్ణముచేసి తగుమాత్రము నువ్వులనూనెబోసి-మర్దించిరేగుగింజంతమాత్రలుచేసి- ఆరుమాసములు పుచ్చుకొనిన-మేదోరోగము మానును.

—కరకతాడియుసిరికలు- భాగవేళ్ల-అతివస- చిత్రమూలము-చెంగల్వకోష్టు- సొంటి- పిప్పళ్లు- ఆవాలు-కొడిశెవిత్తులు-తిప్పతీగె-పసపు- తెల్లతెగడ- ఏడాకులరటి- వస- అడ్డసరము- తెలపట్ట- వేపపట్ట- వీనినిప్రత్యేకముగ ఒకొ-కర్షతులము వంతునగూర్చి చూర్ణముచేసి ఒకపీసెనువ్వులనూనెపోసి- పొయిమీదబెట్టిమెల్లనిమంటచేపక్వముగవండిదించుకొనిపూటకు ౧ పలమువంతున పుచ్చుకొనుచుండినను - అభ్యంగముచేసికొనినను-నస్యవస్తికర్మలనొనర్చినను- శరీరస్థౌల్యము బద్ధకముమొదలగు వికారములుమానును.

విసర్పి విస్ఫోటక లక్షణములు.

వాతాది ప్రకోపముచే, రక్తము, మేదస్సు, మాంసము చర్మము ఇవిచెడి, ధాతువులయందు వ్యాపించి, జ్వరము, వాంతి, అతిసారము, తాపము, ఇడలిక, అరుచి-అగ్నిమాంద్యము, మాంసము శీర్ణించుట ఈ లక్షణములుగల, విసర్పిరోగమును గలుగజేయును. మఱియు, జ్వరము, బొబ్బలుగలిగినరౌద్ర విస్ఫోటకమనబడును.

చికిత్స—కరకతాడియుసిరికలు - అడ్డసరము - నేలవేము - చేదుపొట్ల- కటుకరోహిణి - తెలపట్ట శ్రీగంధము వీనిని సగిపాళ్లగగూర్చి కషాయముగాచియిచ్చిన - విసర్పి విస్ఫోటకములు - తాపము- జ్వరము - దురద. వాపు ఇవియన్నియుమానును.

—నాగవల్లివేరు - జాజి ఆకు - రేణుకలు - నల్లఉమ్మెత్తవేరు - భాగవేళ్ల - చెంగల్వకోష్టు - మణిశిల వీనిని సమాంశములుగగూర్చి చూర్ణముచేసి- ఆచూర్ణమున కుసరిపాలు తిలతైలముకలిపి కొంచెము పాకరసముచేసి కల్వములందు బాగుగమర్దించి

దేహమునకు బూసికొనిన - దురద - కుష్టువు- కాలుసేతులపగుళ్లు - విసర్పి మొదల గునవిమానును.

మసూరికా లక్షణము.

జ్వరము - దురద- అరుచి- భ్రమ- తీవ్రవేదన మొదలగు లక్షణములతోగూడి - చిరు సెనగలవంటి బొబ్బలుజనించిన మసూరికా రోగమనబడును.

చికిత్స—శ్రీగంధము- నాగకేసరములు- పసుపు- మ్రానిపసుపు - తిరిసెనపువిత్తులు- వట్టివేళ్లు- తుంగముస్తెలు- తామరగడ్డలు- చేదుపొట్ల- లొద్దుగపట్ట - వాయువిళంగాలు- వీనిని సమాంశములుగ గూర్చి కషాయముగాచి- దానిలో పసుపు చూర్ణమును - ఉసిరికవరుగు చూర్ణమును కొంచెముగ వేసి త్రాగించిన- మసూరిక- విసర్పి- విస్ఫోటకము- జ్వరము- వాంతి ఇవిమానును.

ముంగుకులేపనము—శ్రీగంధము- లొద్దుగపట్ట- చెంగల్వకోష్టు - మ్రానిపసపు- పండిన మఱ్ఱిఆకులు- ప్రేంకణపువ్వు వీనిని సమాంశములుగ గూర్చి - కల్కముచేసి- తినికిసరిపాలు తిలతైలముపోసి తైలపాకముగాచి - ముఖమునకుబూసికొనిన - ముఖమునందలి నలుపు - మంగు ఇవిమాని ముఖముచంద్ర బింబమువలెనుండును.

మొటిమెలకు—మద్దిపట్ట- మంజిష్టి - ఆక్షసరము వీనిని అవుకాలలోను - తేనెతోమనూరి ముఖమునందు బూసికొనిన- యౌవనమునందు బుట్టెడి మొటిమలుమంగు ఇవి మానును.

పేనుకొరుకుటకు— వాకుడుపండ్లరసములో తేనెను కలిపిగాని - తీడిగింజల నూనెలో గురిగింజలను చాదిగాని లేపనముచేసిన - పేనుకొరుకుట మాని వెంట్రుకలుమొలచును.

పేలునశించుటకు—పాదరసమును నల్లయుమ్మెత్తాకు రసముతో మర్దించి దానిని వస్త్రమునకుబూసి యావస్త్రమును శిరస్సుకుకట్టి మూడుజాములునిచిన పేలన్నియు మాడి రాలిపోవును.

వెంట్రుకలు మొలచుటకు— అతిమధురము- చెంగల్వకోష్టు- పారపప్పు-మినప్పప్పు- తెల్లగురిగింజలు- సైంధవలవణము వీనిని సరిపాళ్లుగగూర్చి చూర్ణముచేసి - దానిలో కొంకాయపాలుపోసికలిపి- తలకు పట్టించిన- బట్టతలయందు గూడ వెంట్రుకలు మొలచును.

—అతిమధురము- లక్క- నాభి- గురిగింజాకు వీనిని పులికడుగుతో నూరి-మంచినూనెను ఎక్కువగబోసి తైలపాకముగగాచి - బట్టతలకు లేపనముచేసిన- నిస్సంశయముగ వెంట్రుకలు మొలచును.

వెంట్రుకలునల్లనగుటకు— కరకకాయ తానికాయ ఉసిరికలు- ...

వీనిని సరిపాళ్లగ గూర్చి- గుంటగలగరాకు రసముతోను- గొర్రెమూత్రముతోను బాగుగ మదించి- వెండ్రుకలకు బూసిన- అకాలపలితముపోయి వెండ్రుకలు నల్లనగును.

కరక్కాయలు ౨ పల, తానికాయ ౧ప- ఉసిరికవరుగు ౨ ప. మామిడివిత్తులు ౫ ప- ఇనుముపొడి ౧ తు- వీనిని చూర్ణముచేసి యినుపగిన్నెలోవేసి దానిలో ఉంచి నూనెపోసి మర్దించి యొకదినము నాననిచ్చి తరువాత వెండ్రుకలకు లేపనముచేసిన- అకాలమునందు నెరసిన వెండ్రుకలు నల్లబడును.

నీలికాదితైలము— నీలిఆకు- గుంటగలగరాకు- మొగలిగడ్డలు- పచ్చపూలగోరింట- మద్దిపూలు- తెగిసపూలు- తామరస్వరూలము- గ్రంధితగరము - నల్లనువ్వులు- ఇనుముపొడి- ప్రేంకణపువేళ్లు- దానిమ్మబెరడు-తిప్పతీగె - కరకతాడియుసిరికలు- వీనిని ప్రత్యేకము ౧ కర్షము చొప్పున గూర్చి కల్కముచేసి- ఆకల్కమునకు నాలుగింతలు మంచినూనె- నూనెకు నాలుగుపాళ్లు త్రిఫలకషాయము- అంతమాత్రముగుంటగలగరాకురసము వీనినిపోసి తైలపాకముగగాచి- వడియగట్టి వెండ్రుకలకుబూసిన- వెండ్రుకలమొదళ్లు స్థిరమైరాలక బలముగనుండును. అకాలపు నెరపు పోయి వెండ్రుకలునల్లనగును.

భృంగరాజతైలము— కరకతాడియుసిరికలు- సుగంధిపాల- ఇనుపచిట్టెము వీనినిసమభాగములుగ గూర్చి వీనికన్నిటికి నాలుగింతలు మంచినూనె- నూనెకునాలుగుపాళ్ల గుంటగలగరాకురసము వీనినికలిపి తైలపాకముగగాచి దించుకొని శిరమునమర్దించిన- అందలిపోట్లు, పేనుకొరుకుడుహాని-అకాలమునందునెరసినవెండ్రుకలునల్లనగును.

వెండ్రుకలురాలుటకు— నేపాళపువేళ్ల- చేదుబీరపండ్లు - తెగడ- వాడగన్నేరువేళ్లు - వీనినినూరి కల్కముచేసి- నాలుగింతలమంచినూనె - నూనెకునాలుగింతలునిమ్మ వీనినిపోసి - దానిలో అరటియాకులమసినివేసి తైలపాకముగగాచి వడియబోసి - వెండ్రుకలుండెడి స్థలంబునబూసిన నవి రాలిపోవును.

గజ్జికురుపులకు— పాదరసము- మానిపసుపు- పసపు- మిరియాలు- గంధకము- మణిశిల- గంగిసిందూరము- నల్లజీలకర్ర- పెద్దజీలకర్ర వీనిని సరిపాళ్లగగూర్చి నేతిన నూరి మూడుదినములు దేహమునబూసిన గజ్జి కురుదమానును.

—రావిపట్టమసి- కొత్తరాతిసున్నము వెన్న వీనిని కలిపి మర్దించి పూసికొనిన రొండిమొదలగు స్థలములయందలి దురద తీట మానును.

—జిల్లేడాకులరసములో పసపుపొడిని- ఆవతైలమును కలిపి వెచ్చచేసి పూసికొనిన- దురదగజ్జిమానును.

అగ్నిదగ్ధమునకు— యుపలకుసిలో పెద్దకాయనూనెకలిపి బొబ్బలపైన పూసిన కాలినబొబ్బ మానును.

—లొద్దుగపట్ట- అందుగుబంకతో జేసిన ధూపద్రవ్యము- శ్రీగంధము- మంజిష్ఠ- చాగపేళ్లు- అతిమధురము వీనిని సరిపాళ్లుగ కూర్చి చూర్ణము చేసి- నేయి- తేనె- మైనము వీనిని వేసి కలిపి బాగుగ కాచి చల్లారిన పిదప వ్రణంబులుగలచోట పూసిన నయమగును.

ముఖదంతాదులయందలి రోగములకు చికిత్సలు.

పెదిమెలయందలి రోగమునకు— దేవదారుబంక- అందుగుబంక వీనితో జేయబడిన ధూపద్రవ్యములు- దేవదారుపట్ట- అతిమధురము- గుగ్గిలము వీనిని సమాంశములుగ కూర్చి జలముచే నూరి పెదిమెలయందు బూసిన నందలి పగుళ్లు మొదలగు రోగములు మానును.

నోటిపుండ్లకు— తిప్పతీగ- దీపద్రాక్ష- మానిపసుపు- కరకకాయ ఉసిరికలు- దుడదగొండివేరు- జాపత్రి వీనిని కషాయముపెట్టి దానిలో తేనెనుగలిపి పుక్కిలించి యుమిసిన నయమగును.

కంఠరోగమునకు— అతివస- అగరుసొంటి- దేవదారు- కటుకరోహిణి- కొడిసెపట్ట- తుంగముస్తెలు వీనిని సమాంశములుగ కూర్చి గోమూత్రముచే కషాయము పెట్టి పుచ్చుకొనిన కంఠరోగములు మానును.

—పసుపు- మానిపసుపు- రసాంజనము- పిప్పళ్లు- అగరుసొంటి- చాగపేళ్లు- యవక్షారము వీనిని సరిపాళ్లుగ కూర్చి చూర్ణము చేసి దానిలో తేనెగలిపి రేగువంకంత మాత్రలు చేసి నోటనునిచికొని రసమును మ్రింగుచుండిన కంఠరోగములన్నియు మానును.

ముఖపాకమునకు— సొంటి- నువ్వులు- అతిమధురము- వీనిని సమాంశములుగ కూర్చి కషాయము పెట్టి పుక్కిలించి యుమియుచు- పెసరపప్పు పులగము భక్షించిన ముఖపాకరోగము మానును.

—పోకచెక్క- ఎరిపేలాలు- జాజికాయ వీనిని సరిపాళ్లుగ కూర్చి చూర్ణముచేసి అరపలము చొప్పున చన్నీళ్లలోవేసి పుచ్చుకొనిన ముఖరోగములు మాని నాలుకకు రుచిగలుగును.

నోటిదుర్వాసనకు— చెంగల్వకోష్టుము- పొడిచేసి దానిని తేనెతో నూరి దంతధావనము చేసిన నోటిదుర్గంధము మానును.

పండ్లనొప్పికి— వేపచిగుళ్లు- చేదుపొట్ల- మర్రి- మామిడి- అత్తి- జువ్వి- రావి- జాజిఆకులు- జాజికాయ- వీనిచిగుళ్లను సరిపాళ్లుగ కూర్చి కషాయముపెట్టి పుక్కిలించి యుమిసిన దంతములనొప్పి నోటి అరుచి మానును.

చెంగల్వకోష్టు- మానిపసుపు- పసుపు- మంజిష్ఠ- తుంగముస్తెలు- అగరుసొంటి లొద్దుగపట్ట కటుకరోహిణి- చాగపేళ్లు- గాజుప్పు వీనిని సరిపాళ్లుగ కూర్చి పొడిచేసి

నితో ప్రతిదినము పండ్లుతోమికొనినయెడ- దంతములగుండా స్రవించెడి రక్తము, దుర్గంధము, చీము, తిమ్మిరులు, వాపు, నొప్పి, పోటు మున్నగు బాధలన్నియు హరించును. దంతములు మరల వాల్పి మానును.

—శుద్ధిగలమైలుతుత్థము- సొంటి పిప్పళ్లు- కరక్కాయలు- ఉప్పు- లొద్దుగపట్టు వీనిని సమాంశములుగ నూర్చి చూర్ణముచేసి- దానితో నిత్యము దంతధావనముచేసి న- కదలెడి దంతములు గట్టిపడి పటుత్వముగలిగియుండును.

చిలునాలికపడినందుకు— శుద్ధిగల వెలిగారపు పొడిని నాలుకపైరాచి - కరక్కాయలు- యవక్షారము- చిత్రమూలము- సొంటి- పిప్పళ్లు - మిరియాలు - వీనినిసరిపాళ్లుగ నూర్చి చూర్ణముచేసి నాలుకపైనొత్తిన- చిలునాలుక సరిగా నుండును.

కర్ణరోగచికిత్స.

సైంధవలవణము కలిపిన మేకపోతుమూత్రమును కొంచెము వెచ్చచేసి దానిని చెవిలోపోసిన చెవియందలి తీవ్రమైనధ్వని- చీముకారుట- పోటు- ఇవిమానును.

—చెంగల్వకోష్టు- చల్లపిల్లిగడ్డలు- ఇంగువ- సొంటి- వస- సైంధవలవణము- దేవదారు- వీనిని సరిపాళ్లుగనూర్చి మేకపోతు మూత్రముతో నూరి కల్కముచేసి దాని లోమంచినూనెకలిపి- మెల్లనిమంటతో తైలము పక్వమగునట్లుకాచి చల్లార్చి చెవిలో బోసిన కర్ణరోగములన్నియు మానును.

—మాదీఫలము- మామిడిచిగుళ్లు- అల్లము, వెలగకాయ- వీనిరసముతీసికొంచె ము వెచ్చచేసి చెవిలోబోసిన చెవియందలి శూలలుమానును.

—మారేడుపండును ఆవుపంచితముతో నూరి కల్కముగావించి దానిలో మంచినూనెకలిపికాచి- తైలముపక్వమగునపుడు - అందులో సర్జక్షారము- యవక్షారము- వెలిగారక్షారము- వీనినిపొడిచేసివేసి చల్లారినపిదప వడియగట్టి చెవిలోపోసిన చెవుడునివర్తించును.

—సైంధవలవణము- పిప్పళ్లు - కుంగముస్తెలు- వస- సొంటి- ఇంగువ-వెల్లుల్లి వీనినిసరిపాళ్లుగ నూర్చి చూర్ణముచేసి అందులో పండుజిల్లేడుఆకులు - లొద్దుగపట్టు- వీనిరసమును పోసినూరి దానితోనే కల్కముచేసి ఆకల్కమునకు సమభాగముగ మంచినూనె పోసి - తైలపక్వమగు వరకుకాచి చెవిలోపోసిన కర్ణరోగములు-చెవుడు నివర్తించును.

నాసారోగచికిత్స.

జాజిపువ్వులు- మల్లెపువ్వులు- ఎర్రగన్నేరుపువ్వులు- వీనిరసముతీసి ఆరసము నకు సమముగ మంచినూనెకలిపి తైలము పక్వమగునట్లుకాచి ముక్కులో పోసిన - ముక్కునుండి కారెడురక్తము మానును.

—తెల్లజిల్లేడుఆకును పొడిచేసి దానిలో పంచదారనుకలిపి నస్యముచేసిన- చీము కారుట- దుర్వాసన- మొదలగువానితో గూడిన నాసికారోగములు మానును.

—దాల్చిన-మారేడుపండు- సొంటి - చెంగల్వకోష్టు - పిప్పళ్లు - వీనిని సరిపాళ్లుగగూర్చి కల్కముచేసి- ఆకల్కమునకు సమానముగ నేతినికలిపి తైలముపక్వముగువఱకు కాచి ముక్కునందుపోసిన- మిక్కిలితుమ్ములతోగూడిన నాసికారోగములుమానును.

—కుంకుమపువ్వును- నేతితోనూరి కొంచెము వెచ్చచేసి నస్యముచేసిన నాసికారోగములు మానును.

నేత్రరోగచికిత్స.

ఈరోగములయందు ముందుగ- కరక- తాడి-యుసిరికలు-కావిరాయి-మానిపసపు- లొద్దుగపట్ట- వీనినిసరిపాళ్లుగమాదిరికషాయముపెట్టి ఆకషాయముతో నేత్రములను కడిగి తరువాత రసాంజనము- శ్రీగంధము-కావిరాయి- వీనినిగంధముతీసి నేత్రములకు చుట్టులేపనము చేసిన- నేత్రరోగములుమానును.

నారికేళాంజనము— మానిపసపు. కరకతాడి యుసిరికలు యష్టిమధుకము వీనిని ప్రత్యేక మొక్కొకపలమువంతున మాదిరిదంచి ౧౬ నారికేళోదకములోవేసి- అష్టభాగావశిష్టముగ కషాయముకాచి - దానిని ఒకకుండలోబోసి మెల్లనిమంటచేత కలగాచి ౫ పలములుగా దించుకొని చల్లారినతరువాత- పచ్చకర్పూరము- సముద్రపునురుగు- రసాంజనము- కావిరాయి-శుద్ధిగలతాలుతుత్తము-సైంధవలవణము-మిరియాలు వీనిని చూర్ణముచేసి దినసుకు పాతికనిష్కముచొప్పున పైయౌషధమునందు వేసి తేనె ౧౪ తులమువేసికలిపి నేత్రములకు పెట్టిన- సకలనేత్రరోగములుమానును.

—సొంటి- కరక్కాయ-శంఖము-పసపు- తెల్లగంటెనవేరు. దానివిత్తులు - దానిపూలు. వీనినిసరిపాళ్లుగగూర్చి గంటెనవేరు రసముచేతనూరించి నేత్రములందు రాచిన, గఱించిన నేత్రములుకూడసుకలుచ్చును.

—సొంటి- పిప్పలి- మిరియాలు- శర్కర- రసాంజనము. సముద్రపునురుగు- చిల్లగింజలు- శంఖము- సైంధవలవణము- వాయువిడంగములు - మణిశిల - జాజికాయ- కోడిగుడ్డుపెంకులు వీనిని సరిపాళ్లుగగూర్చి దంచి తేనెపోసినూరి- దానిని ఒకగుడ్డకు పట్టించి వత్తులుచేసి కన్నులకురాచిన - చీకట్లు కమ్ముట- పొరలునీరుగారుట-పుసులు మొదలగునవిమానును.

—శుద్ధిగలపాలతుత్తము- తాలుతుత్తము హేమమాక్షికము-కురువేరు- సైంధవలవణము- సొంటి- పిప్పలి- మిరియాలు- వెలిగారము- వీనిని సరిపాళ్లుగగూర్చి చూర్ణముచేసి తేనెచేర్చి బాగుగ నూరిండి వత్తులుచేసి నీడనెండించి నీళ్లలోనానిచి కన్నులకురాచిన- కంటిపువ్వులు మొదలగు నేత్రరోగములుమానును.

—తిప్పతీగను- అల్లపురసముతో గంధముదీసిగాని- మిరియాలను పెరుగుతో గంధముదీసిగాని నేత్రములకువేసిన రేచీకటిమానును. •

తిలపుష్పాంజనము— మిరియాలు ౧ పాళ్లు,శుద్ధిగలపాలతుత్తము ౭ పా - మువ్వపూలు ౮ పా - వీనిని నిమ్మపండ్లరసముతో నూరి కణికలుచేసి - నేత్రములకురాచిన- తిమిరములు- పొరలు- కంటి పొలుపు- దుర్మాంసముదురద మొదలగునవిమానును

నయనామృతము— శుద్ధిగల మైలుతుత్తము- సౌవీరాంజనము- రసాంజనము- మానిసిపసపు - పచ్చకర్పూరము- కటుకరోహిణి- గవ్వలు- సముద్రపునురుగు -త్రిగంధము. యష్టిమధుకము- శంఖము- సైంధవలవణము - సొంటి - పిప్పలి - మిరియాలు - వీనిని సరిపాళ్లుగకూర్చి మాదీఫలరసములో మర్దించి కణికలుచేసి తేనెతోఅరగదీసి నేత్రములకు వేసిన సకలనేత్రరోగములుమానును.

నృపవల్లభతైలము—సొంటి- సైంధవలవణము- యష్టిమధుకము-వాయువిడంగములు- గ్రంథితగరము- సదాప,ఆముదపువేరు- మనుబాల- దుంపరాష్ట్రము-గురుగుగలగర- వీనినిసరిపాళ్లుగకూర్చి చూర్ణముచేసి దానిలో నల్లనువ్వులనూనె-శిలాజిత్తు-మేకపాలు- నూనెకు నాలుగుపాళ్లు గుంటగలగరాకురసము వీనినికలిపి చిక్కగనుండునట్లుకాచిబిందువులను ముక్కులోవిడిచిన నేత్రరోగములుమాని గరుడునిదృష్టివంటి దృష్టిగలుగును- శిరోరోగములుమానును- వెంట్రుకలూడినచోట మరలమొలుచును నెరసినవెంట్రుకలునల్లనగును.

శిరోరోగచికిత్స.

కఠకరాడియనుసిరికలు- తిప్పతీగ- తేపపట్ట - పసపు-నేలవేము- వీనినిసరిపాళ్లుగకూర్చికషాయముకాచి,దానిలోనారవపాలు బెల్లముగలిపి సేవించిన-కనుబొమలనొప్పి-నుదుటిశూల- చెవులసంధులయందలి పోట్లు ఒంటితలనొప్పి- రేచీకటి- నేత్రశూల- దంతశూల ఇవిమానును.

—ఆవాలు - లవంగపట్ట - తాళీశపత్రి - మునగవిత్తులు- వామువిత్తులు వీనిని చూర్ణముచేసి నస్యముచేయించిన- శిరోరోగములన్నియుమానును.

—కుంకుమపువ్వును నేతితోవేయించి చూర్ణముచేసి దానిలో చక్కెరకలిపి నస్యముచేసిన- కనుబొమలు- నుదురు- నేత్రములు- కర్ణములు వీనియందలిశూలలు- ఒంటితలనొప్పి- సూర్యావర్తము ఇవిమానును.

—ఆముదపువేరుపట్ట- శొంఠిపుట్టకోష్టు వీనినికలితోనూరి- శూలగలస్థలమున పట్టించిన మానును. తెల్లగంటెనపువ్వులను-నీళ్లతోనూరి పట్టించినను- శిరశ్శూలమానును.

—మిరియాలు- హరిదళ్యము- వీనిని గుంటగలగరాకు రసములోనూరి పట్టించిన- ఒంటితలనొప్పిమానును.

—తెల్లగంటెనవిత్తులు- దానివేరు- వీనిని నీళ్ళతోనూరి నస్యము చేసిన-ఒంటితల నొప్పి మానును.

—చెంగల్వకోష్టు- శొంఠి- వట్టివేళ్ళు- గ్రంథితగరము - దేవదారుపట్ట - వీనిని సరిపాళ్లుగనూర్చి కలితోనూరి దానిలో మంచినూనెకలిపి తైలము పక్వముగునటుకాచి శిరస్సుకుపట్టించిన తలనొప్పిమానును.

గర్భిణీరోగచికిత్స.

తిప్పతీగ- చిన్నపల్లేరుకాయలు- సన్నరాష్ట్ర వీనిని సరిపాళ్లుగనూర్చి కషాయముపెట్టి గర్భిణీస్త్రీలకు త్రాగించిన గర్భశూలలు మానును.

—కరకతాడి యమసింకలు- తిప్పతీగ- నేలవంతివేరు వీనిని సమాంశములుగ గూర్చి కషాయముగాచి- మిరపప్పు- మిరియాలు- పిప్పళ్లు- చల్లపిల్లివేళ్లు - చెంగల్వకోష్టు- సైంధవలవణము వీనిని పైకషాయముచేనూరి, ఒకగుడ్డకుపట్టించి దానిని లావుగవత్తిచేసి యోనియందునిచిన గర్భశూలలు- రక్తస్రావరోగములు మానును.

—ఆముదపువేరు- పల్లేరువేరు- దర్భవేళ్లు- రెల్లువేళ్లు-వీనిని సరిపాళ్లుగగూర్చి కషాయముపెట్టి దానిలో ఆవుపాలు శర్కర వీనినికలిపి త్రాగించిన గర్భశూలలు మానును.

—తేవయీనెలు- చేదుపొట్ల- యష్టిమధుకము- మిరియాలు- శొంఠి-గంటుభారంగి- వెల్లుల్లి- పిప్పళ్లు- వీనినిసమభాగములుగ కషాయముపెట్టి తేనెతోనిచ్చిన గర్భశూలలుమానును.

గర్భిణీజ్వరాదులకు ప్రతిమాసమునందు నియ్యవలసినకషాయములు.

ప్రథమమాసమునందు— తుంగముస్తెలు- దానిమ్మవేరు - దానిచెక్క- శొంఠి వీనిని కషాయముపెట్టియియ్యవలయు.

ద్వితీయమాసమునందు—తుంగముస్తెలు- పర్పాటకము- రెడ్డినానబ్రాలు- మోడి - శొంఠి - వీనిని సమభాగములుగకూర్చి రెండుమానికెల నీళ్లుపోసి కషాయము పెట్టినోరెడుగదించిమందుగ గరిటెడుపాలను త్రాగించి తరువాత ఆకషాయము నియ్యవలయు.

తృతీయమాసమునందు—నేలవేము- గ్రంథితగరము- పాఠవేళ్లు- చెంగల్వకోష్టు శొంఠి- విరజాజిపువ్వు- సహదేవి వీనిని సమాంశములుగా గూర్చికషాయము పెట్టి ముందుగ అరగంటెడు తేనెను త్రాగించి తరువాత కషాయమునియ్యవలయు.

చతుర్థమాసమునందు — ద్రాక్షపండు - రెడ్డినానబ్రాలు- పాలవేళ్లు - చెంగల్వకోష్టు - అతివస - వేపవేరుపట్ట వీనిని సమాంశములుగ కషాయము పెట్టి యియ్యవలయు.

పంచమమాసమునందు— ఉత్తగుంజా, ద్రాక్షపండు, పల్లేరు, సహదేవి, సొంటి, తామరతూండ్లు, నేలవేముచెక్క, వీనిని సమభాగములుగ కషాయముపెట్టి ఇయ్యవలయు.

షష్ఠమాసమునందు— తుంగముస్తెలు, చెంగల్వకోష్టు, రెడ్డినానబాలు, ఆవుదువేళ్లు, సొంటి, నల్లకలువదుంప, కటుకరోహిణి, మారేడువేళ్లు, వీనిని కషాయముగాచి ఇయ్యవలయు.

సప్తమమాసమునందు— సొంటి, ద్రాక్షపండు, ఖర్జూరము, తిప్పతీగ వీనిని సమభాగములుగా గూర్చి కషాయముకాచి ముందుగా గంటెడు పాలను త్రాగించి కషాయమునియ్యవలయు.

అష్టమమాసమునందు— యష్టిమధుకము, ఇప్పచెక్క, మనుబాలవేళ్లు, ధనియాలు, పల్లేరు, తుంగముస్తెలు, పుష్కరమూలము, సొంటి, వీనిని సమభాగములుగా కషాయముపెట్టి, ముందుగా తేనెను పాలను త్రాగించి తరువాత కషాయము నియ్యవలయు.

నవమమాసమునందు— యష్టిమధుకము, ఇప్పచెక్క, లొద్దుగచెక్క, మనుబాలతీగె, పాలవేళ్లు, సొంటి వీనిని సమభాగములుగ కూర్చి కషాయముపెట్టి, ముందుగ గంటెడుపాలను త్రాగించి పిదపసోలెడు కషాయము నియ్యవలయు.

దశమమాసమునందు— మనుబాలతీగె, పాలవేళ్లు, సుగంధిపాలవేళ్లు, చల్లవిల్లివేళ్లు, సొంటి వీనిని సమాంశములుగా కూర్చి కషాయముపెట్టి ఇయ్యవలయు.

సుఖప్రసవమునకు— అతిమధురము, మాదీఫలపు వేరుపట్ట, వీనినిసమభాగములుగ కూర్చి చూర్ణముచేసి దానిలో, తేనె నేయి వీనినికలిపి పుచ్చుకొనిన, గర్భిణీస్త్రీ సుఖముగ ప్రసవించును.

సూతికాజ్వరమునకు— సొంటి- ఓమము- జీలకఱ్ఱ- పెద్దజీలకఱ్ఱ- మోడి- పిప్పళ్లు- పసపు- మానిపసపు- బిడాలవణము- సౌవర్చలవణము వీనిని సరిపాళ్లుగ గూర్చి చూర్ణముచేసి ఆచూర్ణములో కలిపోసి పక్వముచేసి తరువాత కల్వములో వేసి మర్దించి మాత్రలుకట్టి నీడనెండించి- శరీరతత్వము ననుసరించి యిచ్చిన- సూతికారోగము - ఆమవాతము- శూల- కఫరోగము- ఇవిమాని అగ్నిదీపనముగలుగును. స్తనములయందు పాలను కలుగజేయును.

—సొంటి, పిప్పళ్లు, చెంగల్వకోష్టు - వస, అతివస, దేవదారు, పెద్దగుమ్ముడు, తుంగముస్తెలు, ధనియాలు- నేలవేము, కటుకరోహిణి, కరక్కాయలు, గజపిప్పళ్లు, మరదగొండివేరు, పల్లేరుకాయలు, వాకుడు, పెద్దములకి, తిప్పతీగ - నల్లజీలకఱ్ఱ, మారేడువేరు, వీనిని సరిపాళ్లుగకూర్చి కషాయముపెట్టి, అష్టభాగావశేషముగ దించుకొని దానిలో సైంధవలవణము, నేయివేసి పొంగించిన యింగువ వీనినికాంచె

ముగ కలిపి బాలింతలకు ఇచ్చిన, జ్వరము, వణుకు, తలనొప్పి, భ్రమమాటలాడుట, తాపము, శూల, సన్నిపాతము మొదలగు వానితో గూడిన సూతికారోగము మానును.

మఱియు సూతికారోగములయందు వాతరోగములకు జెప్పిన యౌషధంబుల బ్రయోగింపదగును.

స్తనరోగములకు— వెఱ్ఱి పుచ్చ వేరును జలముతో నూరి గోంచెము వెచ్చచేసిగాని. అడవిప్రత్తివేళ్లు, చేదుసొరవేళ్లు వీనిని గోధుమకడుగుతో నూరిగాని స్తనములకు పూసిన, స్తనరోగములు మానును.

పాలువృద్ధిబొందుటకు— సొంటి, సుగంధిపాలవేళ్లు, తిప్పతీగె, అగరుసొంటి, చాగవేళ్లు, తుంగముస్తెలు, కొడిశవిత్తులు, దేవదారు, నేలవేము, కటుకరోహిణి వీనిని సరిపాళ్లగ గూర్చి కషాయముపెట్టి బాలింతకు త్రాగించిన స్తనములయందు పాలు వృద్ధిబొందును.

బాలరోగచికిత్స.

తుంగముస్తెలు, పిప్పళ్లు, చిత్రమూలము, కరకపువ్వు, వీనిని సరిపాళ్లగ గూర్చి చూర్ణముచేసి తగినంత తేనెనుగలిపి శిశువులకు నాకించిన, అతిసారము, శ్వాసకాసలు వాంతులు మానును.

—చెంగల్వకోష్టు- వస- వాయువిడంగాలు వీనిని నీళ్లలో వేసి కాచి యాసీటితో శిశువులకు స్నానముచేయించిన, పుండ్లు దద్దులు మొదలగునవి మానును.

—చెంగల్వకోష్టు- కొడిశవిత్తులు- ఆవాలు- పసపు- కరుధూపము వీనిని చూర్ణముచేసి దానిలో మజ్జిగకలిపి బాలుర దేహమునకు బూసిన- గజ్జి - దురద - పుండ్లు ఇవి మానును.

—లోహభస్మము- కావిరాయి- రసాంజనము- రక్తచందనము వీనిని సరిపాళ్లగ గూర్చి తేనెపోసి మదించి శిశువుల నాలుకకు రాచిన ముఖపాకరోగము- నోటిపుండ్లు మానును.

—మిరియాలు- పిప్పళ్లు- సన్నయేలకులు- సైంధవలవణము వీనిని చూర్ణము చేసి- తేనె పంచదార వీనినికలిపి శిశువులకు నాకించిన- మూత్రకృచ్ఛ్రములు మానును.

ధూపము—ఆవాలు- వేపఆకులు- వెల్లుల్లి- చాగవేళ్లు- పాముకుబుసము- మేకవెంట్రుకలు- మేకకొమ్ము-వస- వీనిని చూర్ణముచేసి దానిలో తేనెకలిపి బాలురకు ధూపము వేసిన- ప్రబలజ్వరములు- గ్రహబాధలు తొలగును.

విషలక్షణములు.

వసనాభి మొదలగువాని విషములు స్థావరములనియు - సర్పాదివిషములు జంగ

షములనియు చెప్పంబడును- జ్వరము- వెక్కిళ్లు- వాంతి- అరుచి- శ్వాస- మూర్ఛ- పండ్లు కొరుకుట- నోటనురుగుపడుట ఈలక్షణంబులు స్థావరవిషమువలన గలుగును- దాహము- నిద్ర- కనుకుపాట్లు- అజీర్ణము- అతిసారము- గగుర్పాటు- వాపు- ఈలక్షణములు జంగమ విషమువలన గలుగును.

సర్వవిషములకుచికిత్స—సర్పాక్షి సమూలమును తెచ్చి కషాయముగాచి పుచ్చుకొనిన సకలవిషములుమానును.

—మర్రిఊడలు-పసపు-చిర్రివేరు-కరుధూపము - చెంగల్వకోష్టు-వీనినిసరిపాళ్లగ గూర్చి నూరి ఒకకర్షముచొప్పున నేతిలోగలిపి పుచ్చుకొనిన విషములుమానును.

—చేదుబీరవేళ్లు- నేలతాడి గడ్డలు వీనిరసముదీసి పుచ్చుకొనిన సకలవిషములు మానును.

—సైంధవలవణము- మిరియాలు- వీనినిసరిపాళ్లగ చూర్ణముచేసి- దీనికి సమ భాగము వేపవిత్తులచూర్ణమునుకలిపి- కొంచెముగ తేనెను- అధికముగనేతిని చేర్చి కల్వమునందుమర్దించి పుచ్చుకొనిన సకలవిషములు మానును.

—సిరిశరుసు చూర్ణముచేసి దానిలో తగుమాత్రము సైంధవలవణము-నెయ్యి తేనె వీనినికలిపి బాగుగనూరి భక్షించిన- స్థావరవిషములును-దేహముపైనవ్యాపించిన విషములునుమానును.

—చెన్నచర్మగడ్డను జలముచేనూరి నస్యముచేసినను- తుంగముస్తెలు- వెలిగారము వీనినినూరి ఆఘ్రాణించినను విషములుమానును.

వృశ్చికవిషచికిత్స—ఇంగువను జలముచేనూరి- లేక జిల్లేడువేరును గంధముదీసిగాని తేలుకుట్టినచోట పట్టువేసిన విషముమానును.

మూషకాదివిషచికిత్స— అగాకరగడ్డను జలముచేనూరి లోపలికి పుచ్చుకొని- కాటుగలచోట గూడరాచిన- ఎలుక- పిల్లి- పాము- తేలు వీని విషములు మానును.

—చెంగల్వకోష్టు- ప్రియంగకాయలు- చేదుబీర- వస వీనిని చూర్ణముచేసి ఆవు పంచితము కలిపి పుచ్చుకొనిన- ఎలుకలుమొదలగు వాని విషంబులుమానును.

—చింతపండు ౧ పల- కరుధూపము ౪ ప- వీనిని పాతనెయ్యితోనూరినిత్యము ౧ తులమువంతున ౭ దినములు పుచ్చుకొనిన- ఎలుకవిషముమానును-

—మణశిల- హరితాళకము- చెంగల్వకోష్టు- వీనినిసరిపాళ్లగ గూర్చి వానిని అకురసముచే మర్దించి జలమునందు వేసి కొంచెమువెచ్చచేసి పుచ్చుకొనినను- కాటుగలస్థలంబున రాచినను మూషకవిషములు శీఘ్రముగమానును.

—అరతికర్పూరము- పాదరసము- గంధకము - దిరిసెనవిత్తులు - కరుధూపము వీనిని సరిపాళ్లుగగూర్చి జిల్లేడుపాలతోనూరి కాటుగలస్థలమునందు రాచిన ఎలుక.

తేలు మొదలగువాని విషములు మానును.

శ్వానవిషచికిత్స — కఱచిన చోట కోడిమలమును గాచిన కుక్కవిషము మానును.

— ఉత్తరేణివేళ్లను జలముచే నూరి ఒకకర్షమంత చొప్పున తేనెలో కలిపి త్రాగుచు- సైంధవలవణము సన్నకలబండపెట్టి వీనిని నూరి కాటుగల స్థలమునందు కట్టుగట్టిన కుక్కకాటు మానును.

వెఱ్ఱికుక్కకాటుకు — నువ్వుపిండి- నువ్వులనూనె- జిల్లేడుపాలు- బెల్లము వీనిని సరిపాళ్లగ కలిపి పుచ్చుకొనిన వెఱ్ఱికుక్కవిషము మానును.

సర్పవిషచికిత్స.

పాదరసము- కొత్తసున్నము- కరుధూపము- వీనిని దినుసుకు రెండుధరణముల యెత్తు చొప్పున గూర్చి నల్లయుమ్మెత్తాకురసమున ౨ జాములు మర్దించి దానిలో, నేపాళముల పప్పు ౧౦౦, మిరియాలు ౨౦౦, ఆముదపుపప్పు ౬౦, వీనిని నిమ్మపండ్లరసముచే బాగుగ మర్దించి, కందిగింజంతమాత్రలు చేసి నీడనెండించి, నీళ్లలో చాది కన్నులకు వేసిన, సర్పవిషములు- గ్రహములు- రేచీకటి మానును.

— చేదుసొరవిత్తులు, తాడినుగువిత్తులు, చేటిబీరవిత్తులు- దిరిసెనవిత్తులు; వీనిని సరిపాళ్లగ గూర్చి ఆవుపంచితముతో నూరి- ఆవుపంచితములో కలిపి పుచ్చుకొనిన సకల సర్పవిషములు మానును.

ధూపము — ప్రత్తివిత్తనములు, యవలపొట్టు, ధనియాలపొట్టు, నెమలిజుట్టుయీకెలు, ఆవుకొమ్ము- నరులవెండ్రుకలు, పాతురాయిపిట్ట మలము వీనిని జేర్చి యింటిలో ధూపము వేసిన, సర్పములు పాఱిపోవును- మఱియు దీనిని సర్పములు కఱచిన భాగమున ధూపముగాని, పట్టుగాని వేసిన సర్పవిషములు మానును.

[పంచగుల్మములకు — ఉత్తరేణి సమూలమును దెచ్చి భస్మము చేసి- తూమెడు భస్మములో మూడుతూముల నీళ్లుబోసి చిలికి మూడుదినములూరనిచ్చి వడబోసుకొని- అందులో, సొంటి- పిప్పళ్లు, మిరియాలు, వాము, నల్లజీలకఱ్ఱ సన్ననాగకేసరములు, ఓమము, కటుకరోహిణి, చెంగల్వకోష్టు- జటామాంసి- అతిమధురము పంచలవణములు వీనిని దినుసుకు ౧ పలము చొప్పున గూర్చి చూర్ణముచేసి, ఉత్తరేణి నీళ్లలో కలిపి, పొయ్యిమీదపెట్టి అడుగంటకుండునట్లు కలియబెట్టి, పక్వమునకు వచ్చునపుడు, ఇంగువ ౧ పల, ప్రాతబెల్లము ౧ ప, వీనిని నూరి కలిపి, బెల్లము కరిగి పక్వమునకు రాగానే దించి చల్లారిన పిదప నెల్లికాయంత చొప్పున పుచ్చుకొనిన, పంచగుల్మములు, పంచశూలలు- వాయువులు మానును.

అర్శలకు — మారేడుపండ్లు- గాలిమిరి విత్తులు, సొంటి - వెలగవిత్తులు - చేశా

ముట్టివేరు- వట్టివేళ్లు- శర్కర-వీనిని సమభాగములుగా గూర్చి చూర్ణము చేసి- తేనెలో కలిపియిచ్చిన- ఛర్దులుమానును.

—వత్తిగింజలపొడి, ఏలకులు పిప్పళ్లు- బొరుగులపొడి- చక్కెర వీనిని సమభాగములుగ చూర్ణముచేసి పుచ్చుకొనిన సర్వఛర్దులు మానును.

శ్వాస, పీనసలకు— బలురక్కసిగడ్డ- అల్లము వీనిని చూర్ణముచేసి రెండుమాషలమొత్తు చూర్ణమును తేనెలో కలిపి పుచ్చుకొనిన - శ్వాసము - పీనస మొదలగునవి మానును.

రక్తపైత్త్యాదులకు— చల్లపిల్లిగడ్డలు- సుగంధిపాల - శ్రీగంధము - వట్టివేళ్లు కురువేరు- చిర్రివేళ్లు- దాడిమపండు- మునుగుదామరవేళ్లు- నల్లకలువదుడ్డు - అతిమధురము- వీనిని సమభాగములుగా గూర్చి కషాయముపెట్టి- ౮వ పాలు మిగులునట్లు చిక్కగకాచి- వడిచి- తేనె చక్కెర వీనినికలుపుకొని పుచ్చుకొనిన- రక్తపైత్త్యములు- ఆసనమున నెత్తురుపడుట- రక్తప్రదరములుమానును.

ముక్కున నెత్తురుపడుటకు—దానిమ్మపువ్వురసమునుగాని- గరికవేళ్లనలియగొట్టిగాని నస్యముచేసిన- నాసారక్తముమానును.

రక్తప్రదరములకు—బుడ్డకాకరఆకును- ఆవుపెరుగుతోనూరి త్రాగిన-ప్రదరరోగములుమానును.

—గోధుమలు ౧ పల- చక్కెర ౧ పల- జాజికాయ మూడువరహాల యెత్తు- జాపత్రి ౧ తు - వీనినిచూర్ణముచేసి ఆవుపాలతోనూరి పుచ్చుకొనిన - రక్తప్రదరములుమానును.

మేహవ్యాధికి—ఖర్జూరపండు- ఉసిరికెవిత్తులు- పిప్పళ్లు- పటికారము- ఏలకులు- కొండపిండి - అతిమధురము- శ్రీగంధము - దోసవిత్తులు- కొత్తిమెరివిత్తులు- వీనినిదినుసుకు వరహాయెత్తు చొప్పున గూర్చి చూర్ణముచేసి- పెసరకడుగుతోగాని - ఎళనీరుతోగాని పుచ్చుకొనిన- దేహముమంటలు- మూత్రద్వారపుమంటలు- ఆసనముమంట- శుక్లప్రమేహము- శుక్లముపడుట యోనిశూల- ఇవియన్నియుమానును- వీర్యవృద్ధికలుగును.

—తిప్పతీగె చూర్ణమును తేనెతోబుచ్చుకొనిన పసపుమేహముమానును.

నీరుకట్టుకు—సద్యక్షారము ౧ వరాయెత్తు- ఆవువెన్న- గచ్చపలుకులు వీనినేకముగానూరి వేడినీళ్లలో కలిపియిచ్చిన నీరుధారాళముగా వెడలును- రాళ్లుఅడ్డపడినను ఊడిపడును.

నెత్తురుబంకకు—ఆవాలు- జీలకర్ర వీనిని కొంచెము వెచ్చచేసి- చూర్ణముచేసి- మంచిబెల్లము- నేయి వీనినివేసి లేహ్యముగ జేసియిచ్చిన-నెత్తురుబంకమానును.

జలశోషమునకు—గాడిదెగడపఆకు ౨ తు- పసపు ౧ తు- లవణము పాతు

యొత్తు మిరియాలు ౧ తు. వీనిని చూర్ణముచేసి మూడువ్రేళ్ల ప్రమాణముతీసికొని తేనెతో బుచ్చుకొని పెరుగన్నము భుజించిన జలదోషము నివర్తించును.

కూతవలిగి మూర్ఛవచ్చుటకు—వెఱ్ఱిచెరుకు కొనదంటునుకుమ్ములోబెట్టి యుడికించి రసము పిండుకొని అరసములోదూదినితడిపి నస్యముచేసిన- మూర్ఛ - చెవిపోట్లు ఇవిమానును.

సొమ్మ కారకముపోవుటకు — చింతచెక్కల భస్మము - చింతపండు వీనిని నీళ్లపోసిపిసికి వడియగట్టి పుచ్చుకొనిన కలకండవలెయుండును కారకము పోయిచలువగలుగును.

నిద్రరానందుకు—జాజికాయ ౧ వరాయెత్తు- జాపత్రి ౧వ పిప్పళ్లు ౧వ- వీని లోసగము పచ్చిదిగను సగము వేచినదిగను చేసి చూర్ణము చేసి నేయికలిపి భోజనసమయమందుమంచిగ భక్షించిపిమ్మట భుజించవలయును. ఇట్లొనరించిన చక్కగనిద్రవచ్చును.

ఉన్మాదపైత్యమునకు—భూనాగమును నిమ్మపండు పులుసుననూరి యేడుదినము లిచ్చిన- ఉన్మాదపైత్యము అనగా రాత్రుల యువ్వుట- పిచ్చిమాటలాడుట మొదలగుగుణము లుమానును.

కడుపునొప్పికి—సొంటి ౧ ప - అప్పడాలకారము ౧౪ ప - వీనిని పొడిచేసి- మంచిబెల్లమును పాకముపట్టి అందులో ఆపొడివేసి నెయ్యిపోసి లేహ్యముగాకలిపి రేగుపండంత పుచ్చుకొనిన- కడుపునొప్పిమానును.

దగ్గుఉబ్బసమునకు—వెఱ్ఱిపుచ్చకాయను తొలిచి లోపలిగుజ్జునుతీసి పలిమెడు మిరియాలుపోసి పొయ్యిలోజానెడు గుంటత్రవ్వి- దానిలో ఆకాయనుపూడ్చి ఎనిమిదిదినములు తాళితీసి మూడేసి మిరియాలచొప్పున వేడినీళ్లతోగాని- మజ్జిగతోగానిపుచ్చుకొనిన- దగ్గు- ఉబ్బసము మానును.

వింశతిమేహములకు — పల్లేరువేళ్లుతెచ్చి రోటవేసిపిండిగాకొట్టి ఆపిండిని తగినంతతీసికొని ౫ సోలలనీళ్లలోవేసి- సోలెడుగాకాచిదించి- అందులో పిల్లిపీచర వేళ్లరసముసోలెడు- ఆవుపాలు సోలెడు- ఆవునెయ్యి ౪ సోలెడు- వీనినికలిపి- పాల గుమ్మడిగడ్డ ౧వరాయెత్తు శ్రీగంధము ౧వ - తవాక్షీరి ౧వ - ద్రాక్షపండు ౧వ-అతి మధురము ౧వ - గొట్టెవేళ్లు ౧వ- పోసత్తులు ౧వ - ఏలకులు౧వ- మావేలగచెక్క ౧వ- కలువగడ్డ ౧వ- పద్మవేళ్లు ౧వ- పొన్నగంటివేళ్లు ౧వ- తుంగముస్తెలు౧వ-వీనిని చూర్ణముచేసి పైకషాయములోకలిపి నెయ్యిపోసి పొయ్యిమీదబెట్టి సన్ననిమంట వేసి నేయిమిగులునట్లు కాచి దించి వడియకట్టి నిత్యము గరిటెడునెయ్యి చొప్పున తేనె- చక్కెరవీనినికలిపి పుచ్చుకొనిన-మూత్రరోగములు ప్రమేహములు మంటలు మొదలగునవిమానును.

ఖర్జూరాదిచూర్ణము — ఖర్జూరపుకాయ- నెల్లిపప్పు- పిప్పళ్లు- కర్పూరము- శిలాజిత్తు- ఏలకులు- ఇప్పపువ్వు- గొండపిండికొళ్లు- ద్రాక్షపండు- మంచిగంధము- అతిమధురము- పల్లేరు- భూచక్రగడ్డ- దోసవిత్తులు- పెద్దగుమ్మడివిత్తులు- చల్లపిల్లిగడ్డలు- కొత్తిమెరివిత్తులు- లవంగాలు- వీనిని సమభాగములుగాకూర్చి చూర్ణముచేసి- చూర్ణమునకు సమముగ పంచదారకలిపి ప్రొద్దుటిపూట మూడువేళ్లకు వచ్చినంత పసికరుగులో పుచ్చుకొనిన- మూత్రకృచ్ఛ్రములు- వాంతి- శర్కరామేహము- మంటలు- తలమంటలు- కండ్లుమంటలు - అరకాళ్లు అరచేతులమంటలు- అరోచకము- నాలికపొక్కుట ఇవియన్నియుమానును. వీర్యవృద్ధికలుగును- సంతానములేనివారికిసంతానముకలుగును.

సర్వపైత్యములకును దాడిమాదిచూర్ణము — దాడిమపండు- వరిపేలాలు- తెల్లకలువగడ్డలు- అతిమధురము- ఖర్జూరపండు- సుగంధిపాలవేరు- తవాక్షీరి- కురువేరు- నెల్లిపప్పు- తుంగముస్తెలు- మంచిగంధము- గ్రంథితగరము- తక్కోలములు- జాజికాయ- లవంగాలు- లవంగపత్రి, నాగకేసరాలు- ఏలకులు- దనియాలు- పిప్పళ్లు- వీనిని సమభాగములుగ చూర్ణముచేసి- చూర్ణమునకు సమముగ శర్కరకలిపి- ప్రొద్దుటిపూట- మూడువ్రేళ్లకువచ్చినంత చూర్ణమును చన్నీళ్లతోగాని- ఆవుపాలతోగాని పుచ్చుకొనిన- నలువది పైత్యములుమానును. పాండువు- కామిల- జ్వరము- అరోచకము- క్షయము- ప్రమేహము ఇవియన్నియుమానును.

శిశువులకుబ్బసమునకు — లవంగము- పిప్పళ్లు- జాజికాయ- జాపత్రి- చక్కెర పెద్దగుమ్మడికాయరసము- వీనిసేకముచేసి ఆవునేతితోనాకించిన- పసిబిడ్డలయుబ్బసములుమానును-

శిశువులకుగలిగెడి పక్షిదోషమునకు — నూనెగిద్దెడు- ఆవునెయ్యి ౧ గి- అప్పుడువడిపిన ఆముదము ౧ గి- చిత్రివేళ్లరసము ౧ గి- గుమ్మడిపువ్వులు ౮ వీనిని ఒకటిగాకలిపి దీపాగ్నిచే మాడకుండ కావంచి- దించిదానిలోగద్దెడుతేనెనుకలిపిబాలుకు ప్రొద్దుటిపూటయిచ్చిన- పక్షిదోషము- ముట్టుదోషము తొలగును.

ఆర్తవములేనిస్త్రీలకుచికిత్స — దాడిమపండు- నువ్వులు- బెల్లము- గంటుభారంగి- చిత్రమూలము వీనిని సరిపాళ్లగకూర్చినువ్వులకషాయములోగలుపుకొని పుచ్చుకొనిన- ముట్టులేనివారికి ముట్టుకలుగును.

—తెప్పెడు ఉలవలను పడిసెళ్లలోబోసి కాచి దించి ౧ ఆళాకులో ౨ వరాలయెత్తు చిత్రమూలమును నూరి కలిపి- ఆకషాయమునిచ్చిన- ౧, ౨ దినములలో దూరస్త్రీయగును- గర్భముకూడనిలుచును- పద్ది అన్నముకూడదు.

ముట్టుకట్టుకు — గారపండ్లు- గారవేళ్లు- ఈశ్వరివేరు వీనినిచూర్ణముచేసి- బెల్లమువేసి త్రొక్కి- గుటికలుచేసి ఋతువైన మూడుదినములు పుచ్చుకొనవలయు. ఇట్లు నాలుసార్లు సేవించిన ముట్టుకట్టుమానును.

దగ్గులకు — నేలములకను సమూలముగ దెచ్చి రోటవేసి త్రొక్కి రసముపిండి సోలెడుతీసివడియగట్టి - దానిలో - పదిమిరియాలను చూర్ణముచేసివేసి - వెల్లుల్లిగడ్డలనునూరికలిపి ప్రొయ్యిమీదపెట్టి - ఒకపొంగురానిచ్చి దించి చక్కెరగలిపి - సోలెడుచొప్పున మూడుపూటలపుచ్చుకొనిన సకలవిధములైన దగ్గులుమానును - మిరియపుచారు అన్నము పథ్యము.

— ఈడుగచెట్టుదగ్గరకుపోయి దానికి ప్రదక్షిణ నమస్కారము లొనర్చి మూడుకొనలనుతీసికొని - యీప్రకారము పదిదినములు - దినమునకొకటిచొప్పున తెచ్చి నంచితీసికొని భక్షించుచుండవలయు. అట్లుతినుటకశక్యంబైనయెడ దానినినూరి ముద్దచేసి మ్రింగవలయు. పదిదినములకు - దగ్గుఉబ్బసముమానును. ఒకమండలముపుచ్చుకొనిన దివ్యదేహమగును - రోగములుమానును - కరచినపాముచచ్చును.

వాంతులకు, భేదులకును — ౧౧ వరాయెత్తు మిరియాలను తెల్లగుడ్డలోమూటగట్టి కాల్చి భస్మముచేసి - యీభస్మమును వేడినీళ్ళతో ఇచ్చిన - వాంతులు భేదులుమానును.

తేలువిషమునకు — చింతకాయపిప్పలో జిల్లేడుపాలుపోసి సైంధవలవణము వేసినానసిచ్చి నూరి కోపులుచేసి - కలిలోచాది కుట్టినచోట రాచిన విషము దిగును.

గర్భమునిలుచుటకు — ఋతువైననాడు - నాగకేసరాలపొడిని ఆవునేతితో పుచ్చుకొనిన గర్భమునిలుచును. తక్కిలిఆకును మూడుదినములు పుచ్చుకొనినను సాంబ్రాణి ఆకుపసరు - మిరియపుపొడి - నూనె వీనినికలిపి పుచ్చుకొనినను - గంటుపురుగు చచ్చి గర్భమునిలుచును.

— తగిరిశవిత్తులు - కరక్కాయలు - వరిబియ్యము - వీనినిసమాంశములుగకూర్చి చూర్ణముచేసి పసికడుగుతోనిచ్చిన - గొడ్డురాలుకు గర్భమునిలుచును.

గర్భస్రావములకు — మాడయెత్తు జాజికాయను మేకపాలతో మెత్తగనూరి యాపాలతోగూడ త్రాగించిన గర్భస్రావములుమానును.

ఆడుశిశువులనించుటకు — వేలెడుపసపుకొమ్మును సన్నగపొడిచేసి - మూడువెల్లుల్లిగడ్డలను మెత్తగనూరి - నిడుపుకాకరాకు కొనలనుకూడతెచ్చినూరి వీనినన్నిటిని కలిపి - ముట్టుఅయిన మూడుదినములుఇచ్చిన - ఆడుశిశువులగును - పెసలగంజి పాలు అన్నము పథ్యము.

మొగశిశువులగుటకు — పుత్రజీవివిత్తులను - లోపలిపప్పునలగకుండునట్లు పగలకొట్టియాగింజలనుమూటినిఆవుపాలతోనొకదినముపుచ్చుకొనిన మొగశిశువులగును

గర్భిణీశూలకు — మారేడుఆకును ఉప్పువేయించి - సమముగకలిపి వేడినీళ్ల తో నొసంగిన - గర్భశూలలు మానును.

శిశువుల అతిసారములకు జ్వరములకును — వట్టివేళ్లు - నేరేడుచిగుళ్లు - మామిడి

చిగుళ్లు- మద్రికొనలు- వీనినిదినమునకు ౧ వరహాయెత్తుచొప్పున గూడఁబెట్టియెండించి దాని మీద గిద్దెడునీళ్లుపోసి గిద్దెడుగాకాచి వడియగట్టి తేనెతో శిశువులకులోపలికిచ్చిన- జ్వరము- అతిసారము- కక్కుట- మూర్ఛబడలిక ఇవిమానును.

జిహ్వావిరేచనము—రసము- గంధకము- నేపాళములు- వెలిగారము- చిట్టాముదపువేరు - అడవి ఆముదపువిత్తులు- నెల్లివేరు- కరక్కాయ- తానికాయ - మోదుగవిత్తులు- తంగేడువేరు వీనినిసమభాగములుగగూడ చూర్ణముచేసి జెముడు పాలుపోసి మూడుదినములు నూరి పాత టెంకాయ చిప్పలోబెట్టి యెండలోబెట్టిన- తైలముదిగును- ఆతైలమును సూదిగింజంతతీసికొని నాలికెమీద చరిమిన యెడల పది మార్లు భేదియగును. పిదప స్నానముచేసి మజ్జిగఅన్నమును భుజింపవలయు.

పాదవిరేచనము—పచ్చినేపాళములను ఆవుపాలతో నూరి ఆవుపాలలో కలిపి తోడుపెట్టి- మరునాడు చిలికి వెన్నదీసికొని- ఆవెన్నను అరికాళ్లకు చరుముకొని పాదములు భూమినంటకుండునట్లు పావుకోళ్లు వేసికొని తిరిగిన- విరేచనము లగును.

నేపాళములను భేదికిచ్చువిధము— నేపాళపుగింజలను వొలిచి పేడలో కలిపి ఉడకబెట్టి- పప్పుతీసియెండించి లోపలినాలికెలు తీసివేసి- ఆవుపేడగలిపి వాసెనగట్టి- అగుడుమీద - నేపాళపు పప్పును పోసినెరపి పైనబెద్దచట్టనిమూసి - జాముసేపు మంటవేసి ఆరనిచ్చి తీసి నీడనారబెట్టి- సున్నపునీళ్లు చింతాకురసము- గుంటగలగరాకురసము- కలుబందరసము- కాడినీళ్లు- ఆవుపెరుగు- టెంకాయనీళ్లు- ఎర్రవుల్లిగడ్డల రసము- తాటిబెల్లము వీనితోప్రత్యేకముగశుద్ధిచేసి- మంచినీళ్లతోగడిగి- నీడనారనిచ్చి యాపప్పును నేతిలోవేయించి - దానిని నవిలిమ్రింగిన ముంతమామిడిపప్పువలె నుండును గొంతున ఆసనమున మండదు. తాంబూలమువేసికొని- ఒకపప్పులో నాలుభాగమును వేసికొని నమిలిరసమునుమ్రింగి తమ్మనుమియవలయు - ఎనిమిదిసార్లు విరేచనమగును-

రాజయోగ్యవిరేచనమునకు—అముదము ౧¼ ప - తేనె ౧¼ ప - ఈరెంటిని కలిపిత్రాగిన భేదియగును- భేదఅధికమైనయెడ పెరుగన్నమును భక్షింపవలయు.

—కుప్పింటాకును నేయిబోసివాడ్చి నమిలి మ్రింగిన పదిమార్లుభేదఅగును.

ఇచ్ఛాభేదికి—రసము ౧పాలు- గంధకము ౨పాలు- మిరియాలు౩పా- పొంగించిన వెలిగారము ౪పా- సొంటి ౫ పా- కరక్కాయ ౬పా- వీనికన్నిటికి సమము నేపాళములు- వీనికిసమానము బెల్లము ఈప్రకారము వీనినన్నిటినిజేర్చి కల్వమునమూరి కొమ్ముబరిణెలోనునిచికొని- నాలుగుమిరపగింజలంతచొప్పున- దేహమునకు దగినట్లుగా- వేడినీళ్లలో గలిపియిచ్చిన- పదిమార్లు భేదియగును- దీనివలన- కడుపుకట్టి- గుల్మములు- శోషలు- శూలలు- మహోదరాలు- పైత్యభ్రమలు, తీట- పాండురోగములు-

మేహములు- సర్వవిషములు మానును. రాత్రిభోజనము సాయంకాలమే చేసి- రాత్రి పూట సొంటి మిరియాలను కషాయముపెట్టి పుచ్చుకొనవలయు.

ఉసిరికకాయలభేదిక్రమము—నేపాళములు ౧ పల - సైంధవలవణము ౧౦ ప. టెంకాయ ౧- దెబ్బతగులని యుసిరికకాయలు ౧ పడి- వీనిని తెచ్చి- సైంధవలణమును నీళ్ళలో వేసికలిపి అందులో యుసిరికకాయలనువేసి - నీరిగురునట్లు ఉడకబెట్టి దించి- టెంకాయనుతురిమి పాలుపిండుకొని- ఆపాలలో నేపాళములను నూరికలిపి బాగుగ కాగనిచ్చి- చమురిగురు సమయమున ఆకాయలను ఇందులోవేసి - వానికిఆ చమురు బాగుగపట్టియిగిరిన తరువాత దించి జాడీలోవేసిపెట్టుకొని ప్రొద్దుటిపూట నొకకాయనుభక్షించిన- ఆయాసములేక పదిమార్లుభేదియగును. పిదపస్నానముచేసి చక్క గభుజింపవచ్చును.

తీవ్రముగభేదియగుటకు—శుద్ధిచేయబడిన నేపాళములు. సైంధవలవణము వీని ని సమభాగమ్ములుగగూర్చి- నీళ్ళతోనూరి తేనెలోకలిపి తైలపక్వమున కాచి వడియగ ట్టి యాఘృతమును సీసాలోనునిచికొని- వేడినీళ్ళలో నాలుగుబొట్లు విడిచిపుచ్చుకొనిన తీవ్రముగ భేదియగును. కడుపునొప్పి తత్క్షణమునహరించును.

అన్నముసహించక వాంతియగుటకు—పత్తివిత్తులపప్పును వేయించి పొడిచేసి పెట్టుకొని- వడ్లబొరుగులు. పిప్పళ్లు- జీలకర్ర- ఈమూడుదినుసులను పొడిచేసి రెంటిని చేర్చి చక్కెర తేనె వీనినికలిపియిచ్చిన అన్నముచక్కగ హితవగును.

మూలవ్యాధికి—గంజాయిపొడి- శొంఠి- గజపిప్పళ్లు- జటామాంసి- దాల్చినచెక్క- ఓమము- యవక్షారము- ఇందుప్పు- మల్లివేరు- ములకవేరు వీనిని సమభాగములుగగూర్చి చూర్ణముచేసి వేడినీళ్ళతో ఇచ్చిన - మూలము - ప్రమేహము - నీరుకట్టు- మూత్రద్వారమున రాళ్లుతగులుకొనుట- అండవాయువు- పాండురోగము- ఇవియన్ని యుమానును.

—అరటిగడ్డను తెచ్చి మూడుభాగములుగాకోసి మూడురాత్రిళ్లు మంచులోనునిచి ప్రొద్దుటిపూటదంచి రసముతీసి వడియగట్టి - కలుబంద పెరుగు వెల్లుల్లి కొంచెముగ జీలకర్ర వీనినివేసి మూడురోజులుత్రాగిన- లోమూలము - వెలిమూలము రక్తమూలము మొలలు మానును-

చమ్పకతైలము—మిరియాలు । పల- అతిమధురము । ప - తుంగగడ్డలు । ప- ఉసిరికపప్పు ౧ప- పెద్దలవంగపట్ట । ప- శ్రీగంధపుచెక్క । ప- వట్టివేరు ౪ప - కురు వేరుపచ్చాకుఖడి ౪పల- కస్తూరిపసపు । ప- కిచ్చిలిగడ్డ । ప- సోపు । ప- వాయువిడంగాలు । ప, మంజిష్టి । ప- కుంకుమపువ్వు ౪వరహాయెత్తు- గోరోచనము । ప- పచ్చకర్పూరము । ప- నూనె ౧పడి వీనినిచేర్చి తైలపక్వముగా కాచి వడియగట్టి-త

టుగాని స్నానము చేసిన- తాపకములునశించి దేహము చల్లబడును.

దాడిమాదిచూర్ణము—ద్రాక్షపండు- ఖర్జూరపుకాయలు కలువగడ్డలు-అతిమధురము- తక్కోలములు- సుగంధిపాల- వట్టివేరు- కురువేరు- గంధపుచెక్క-లవంగపట్ట-ఏలకులు- లవంగపత్రి- నాగకేసరాలు- తవాక్షీరి- ఉశిరికపప్పు- తుంగగడ్డలు - నేలయుసిరికె- భూచక్రగడ్డ- జాజికాయ- లవంగాలు- పిప్పళ్లు-ధనియాలు- వరిపేలాలు-కర్పూరశిలాజిత్తు వీనినిసమభాగములుగా గూర్చి చూర్ణముచేసి దీనికిసమముగచక్కెరనుగలిపి ప్రాతఃకాలమున ఆవుపాలతో పుచ్చుకొనిన- అరోచకములు- మేహతాపకములు, కండ్లు- కాళ్లు- చేతులు వీనిమంటలు ఇవియన్నియుమానును- అగ్నిదీపనము కలుగును- అవనాని గుమ్మడి ఇవికూడవు.

అండవాయువులకు—జిల్లేడుపువ్వులను తెచ్చి దోరగిలవేయించి- జీలకఱ్ఱను కొంచెము వెన్నచేసి- ఆపువ్వులను- జీలకఱ్ఱను కాచువక్కలను ఒకటిగాకలిపి కషాయము పెట్టియిచ్చిన అండవాయువులుమానును- తోటకూర-కందిపప్పు - పెసలపప్పు నేయి- ఇవి పథ్యము.

శిరోవాయువులకు—మేకపాలు- ఆవునెయ్యి- చిట్టాముదము - మంచినూనె- చేమబీరాకురసము - గుంటగలగరరసము- ఇవి సమభాగములు చేర్చి ప్రొయ్యిమీదపెట్టి తైలపక్వముగునప్పుడు-లవంగపట్ట-లవంగపత్రి- నాగకేసరాలు - ఏలకులు- శ్రీగంధము-రక్తచందనము - మంజిష్ఠి- వీనిని దినుసుకు ౧౪ వరాలయెత్తు చొప్పునగూర్చి చూర్ణముచేసివేసి దించివడియగట్టి- సీసాలోనునిచికొని తలయంటుకొనుచువచ్చిన- శిరోవాతమువలని నొప్పులు- పార్శ్వపునొప్పి- కపాలశూలయిత్యాదులు మానును.

చెవులోచీముకారుటకు—రసకర్పూరమును కొంచెపుమంచినూనెలోవేసివక్కవూగకాచి చెవిలోపోసిన చీముకారుట మానును.

కర్ణశూలలకు—వ్రేలిపొడపుగలసొంటిని నూనెలోముంచి దీపమున వెలిగించి అదిమండునప్పుడు- ఒకపాత్రములో అరపలమునూనెనునిచికొని గరిటెతో- మండుచున్న సొంటిమీద కొంచెముకొంచెముగా పలుమారు వేయుచుండిన - కొమ్మునుండి బొట్లుగా తైలముపడును. దానిని చెవిలోపోసిన చెవిపోట్లుమానును, మఱియు-మేహవాయువు నొప్పులుగలచోట మర్దించిన నవిగుణమగును.

నేత్రరోగములకు- చెవుడునకును— గుంటగలగరాకు రసము ౨ అ- గలయెత్తు కలబందరసము ౩ అ- ఆవునెయ్యి ౨ అ- ఆవుపాలు ౩ అ -వీనినన్నిటిని కలయబోసి- ౧౦ వరాలయెత్తు అతిమధురమును మెత్తగానూరి వానిలోకలిపి ఘృతపక్వముగదించి వడియగట్టి అభ్యంగము చేయుచువచ్చిన- కండ్లరోగములు- చెవుడుమానును.

చెవుడునకు—పచ్చసుగంధిపాలవేరుపట్ట ౧పల- అతిమధురము ౧ప- వీనిని ఆవు

పాలతోనూరి నూనెలోవేసికాచి పైన పక్వమునకువచ్చిన తరువాత దించి వడియగట్టి- తలకుఅంటుకొని స్నానము చేయుచుండిన చెవుడుమానును.

——చేదుబీరాకురసము- ఉసిరికకాయలరసము- కన్యాకుమారిగడ్డ- ఆడవిమినుములు- గంజాయియాకు - దొండవేళ్లు- అడ్డసరవేళ్లు- వావిలివేళ్లు- పొన్నగంటివేళ్లు- కాకరవేళ్లు-వీనిని సమభాగములుగ గూర్చి కషాయముపెట్టి ౧ వ శాలుమిగులునట్లు కషాయముకాచిదించి మంచినూనె- ఆముదము- ఆవునెయ్యి - ఈమూటిని కషాయమునకు సమభాగముగా వేసి, అంతమాత్రము మేకపాలనుపోసి- శొంటి- పిప్పలి మిరియాలు- కరకతాడి- ఉసిరికవరుగు- ఏలకులు- లవంగపట్ట- లవంగపత్రి-చెంగల్వకోష్టు- వాయువిళంగాలు- మునగవిత్తులు- అక్కలకర్ర - సైంధవలవణము - వీనినిదినుసుకు ౧ వరాయెత్తు చొప్పునగూర్చి మేకపాలతోనూరి పైకషాయములోగలిపి తైలపక్వమునదించి వడియగట్టి నాలుగుదినముల కొకసారి అభ్యంగముచేసి కొనుచుండిన- నేత్రశూలలు- తలనొప్పులు- శిరోవాయువులు- చెవుడు- చెవిపోట్లు- పీనస - శిరస్సునబుట్టెడి సకలరోగములునుమానును.

మేహకారకమునకు తైలము—— వల్లారిఆకు పసరు ౧ ఆశాకు- తిప్పతీగెరసము- ౧ ఆ- చెంగల్వకోష్టు ౪ వ- అతిమధురము ౪ వ- ఏలకులు ౪ వ- ధనియాలు ౪ వ- మంచినూనె ౧౪ ఆ- ఆముదం ౧౪ ఆ- నెయ్యి ౧౪- ఆవుపాలు ౮౪ ఆ - వీనినన్నిటిని ఒకటిగా జేర్చి పృధ్వాగ్నిచేవండి - తైలపక్వమున దించి వడియగట్టి - తలకు మాత్రము అంటుకొని స్నానముచేయుచువచ్చిన మేహకారకము మానును.

చలవఆముదము——ఆముదము ౧పడి- ఉసిరికకాయలరసము ౧పడి-ఒలిచిన తెల్లపాయలు ౧౦ వ- సన్నగతరిగిన ఎఱ్ఱగడ్డలు ౧౦పల- వీనినేకముచేసి కాచి పైనపక్వమునదించి వడియగట్టి- పూటకు అరపలముచొప్పున యిచ్చిన మూడుసార్లు భేదియగును - ఈయాముదము శరీరమునందిమిడి- కండ్లు కాళ్లు చేతులు దేహమువీనియందుగలి మంటలు- తెల్లమచ్చలు- మేహకారము ఇవియన్నియు మాని దేహమునకు పుష్టినిచ్చును - అగ్నిదీపనముకలుగును.

——౧ వీసె కొత్తిమెగ్లను, వాచికనగంజిలోపోసి నానవిచ్చి తీసి ఆరవేసి,తిరిగి గంజిలో వేసి నానబెట్టితీసి యీప్రకారము మూడుమార్లుచేసి ఆరనిచ్చి పిదపవానినిరోటదంచి చూర్ణముచేసి వస్త్రగాలితముచేసి, పూటకు తులమెత్తు చొప్పున పుచ్చుకొని మంచినీళ్ళను మ్రింగవలయు. ఇట్లు ఇరువదిదినములు రేపుమాపు పుచ్చుకొనిన, వెంట్రుకలు నల్లనై మొలచును - ఈచూర్ణమునునిమ్మపండ్లపులుసుతో ౧౦దినములుపుచ్చుకొనిన- చిక్కినశరీరములకు పుష్టికలుగును- మఱియు- తలదిమ్ముగుట, తొమ్మలోమంట, అస్థిగతములైనకారకములు, నోటనీళ్లువచ్చుట ఇవియన్నియుమానును.

తలనొప్పి తైలము—సోమింతాకు- జిల్లేడాకు- ఆముదొండాకు, నావిలాకు- నుష్టిపాకు- వెర్రిపీరాకు- మేకమూత్రము, పచ్చిబలరక్కసిగడ్డ- పచ్చి మంపరాస్నము- పచ్చిపసపు- ఈదినసులరసము ౧ తక్కెడు- చెన్యము, చిత్రమూలము- పలుకు సాంబ్రాణి- మిరియాలు- ఓమము- వస- కస్తూరిపసపు- మావిలింగపట్ట - మానకపట్ట-నల్లతుమ్మపట్ట- వీనినిసగము కషాయముము- సగము చూర్ణమునుచేసివేసి - మంచినూనె- కొబ్బరాయనూనె- వేపనూనె వీనిని తగుమాత్రముపోసి- అన్నిటినికలిపి తైలపక్వమునదించి వడియగట్టి తలకుఅంటుకొనుచుండిన తలనొప్పులు- తలపోట్లు- తలదిమ్ములు- స్త్రీలసూతికా వాయుసంబంధములైన జలుబు ఒళ్ళునొప్పులు మొదలైనవి మానును.

వాసనతైలము—౧ వీసె గరికవేళ్ళను కషాయముపెట్టి ౮ వశాలు మిగులునట్లు కాచి వడియగట్టి మంచినూనె ౨ పళ్లు- పైకషాయమును ౧ కఁలు- వీనినికలియబోసి కాచి-లవంగపట్ట- కురువేరు- వట్టివేరు వీనిని దినుసుకు ౧ పలమునంతున గూర్చి చూర్ణముచేసివేసి తైలపక్వమున దించివడియగట్టి- తలకు అంటుకొనుచువచ్చినకండ్లకుచలువగలుగును.

—శ్రీగంధపుచెక్క, కారుబోగవిత్తులు, కిచ్చిలిగడ్డ సుగంధపాలవేళ్లు, బిల్వపుమగుజ్జు, పొగడపువ్వులు- లంజసవరము, గాదంగిరేకులు, కురువేరు, వట్టివేరు వీనిని సమభాగములుగ గూర్చి మంచినూనెలో వేసి వాసనగట్టి, ఎండపుటమున ౮ దినములునిచి తరువాత వడియగట్టి, బుడ్డిలోబోసి యుంచుకొని, స్త్రీలు తలయంటుకొని స్నానముచేసిరేని వెండ్రుకలు మొలిచి కోమలముగ వృద్ధిజెందివాసనగలిగియుండును

రోమనాశనమునకు— ఉసిరికెత్తులను-గంగరేణపత్రులను సిక్కచేనూరిపూసినను. హరిదళము- సంపంగినూనె వీనిననూరి- రోమములయందు చెమటగలిగి యుండనివపుడు పూసినను వెండ్రుకలన్నియురాలి మొలవకయుండును.

దూరదృష్టికి—పిప్పళ్లు 3, మిరియాలు ౫, కరక్కాయలోనిపప్పు ౧౨, వీనిని ఉసిరికకాయలరసముచే మర్దించి మాత్రలుచేసి నీడనెండించి, చనుబాలలో రాచి కంటికివేసిన, ఒకమండలములో దూరదృష్టి బాగుగకలుగును.

నేత్రాంజనము—గుంటగలగర, పొన్నగంటి, తమలపాకు, కర్పూరవల్లి, కృష్ణతులసి, రామతులసి, భూతులసి, హంసపాది ఆకు, వల్లారి ఆకు, సాంబ్రాణిఆకు, నల్లేరు, అగసియాకు, నూగుదోసాకు, పల్లేరాకు, వసఆకు, అల్లపుఆకు, పసుపుఆకు, కాకరాకు, తురకవేపాకు, వెర్రిచెరుకాకు, నందివర్ధనపాకు, మారేడుఆకు, ఉత్తరేణిఆకు, ఆరెకూర, కుప్పెంటాకు, మునగాకు వీనిపసరులను సమాంశములుగాదీసి రాత్రిచట్టిలోబోసి, గుడ్డగట్టి నీడను ఆరనిచ్చి, అందులోవెన్నకలిపి కన్నులకువేసినసమస్తనేత్రరోగములుమానును.

— కంఠనాదముకలుగుటకు — జీలకఱ్ఱ, లవంగాలు, పిప్పళ్లు, తాళిసపత్రి, చిల్లగింజలు, దేవదారుచెక్క, అతిమధురము, వీనిని సమాంశములుగ గూర్చి వేయించి, పొడిచేసి, పూటకు పావెత్తుచొప్పున తేనెతో బుచ్చుకొనిన, కఫముహరించి కంఠమునకు మంచినాదముగలుగును, కాకమీదిదగ్గులు మానును.

— సరస్వతిఆకు, బోడతరము, వస, సొంటి, పిప్పళ్లు. వీనిని సమభాగములుగ గూర్చి చూర్ణముచేసి పూటకు కర్షమెత్తుచొప్పున తేనెతో ౪౦ దినములుపుచ్చుకొనిన వాక్కుకు స్ఫుటత్వంబును, కంఠమునకు నాదంబునుగలుగును.

సత్త్వ, కంఠనాదమునకును — వస ౨ పల- పిప్పళ్లు ౨ప- సొంటి ౧ ప, జీలకఱ్ఱ అరప, ఏలకులు అరప, లవంగాలు ౧ ప, జాజికాయ ౨ప, బోడతరము ౧౦ ప, వల్లారాకు ౧౨ ప, వీనిని నీడను ఆరనిచ్చి చూర్ణముచేసి, చక్కెర ౧౦ప, తేనె ౧౫ప, వీనిని ఆచూర్ణములోపోసి సిసికి లేహపక్వముగాచేసి, రేపు మాపు పోకంత పుచ్చుకొనుచుండిన సత్త్వ అపస్వరముమాని, మంచిజ్ఞానము, కంఠమునకు కోకిల స్వరమువంటి స్వరముకలుగును.

పండ్లనొప్పికి — పిప్పళ్లు- ఓమము- లవంగాలు- ఉప్పు, కరక్కాయలు, మోడి వీనిని సమభాగములుగా గూర్చి జిల్లేడుపాలుపోసి బాగుగతడిపి- చట్టిలోపెట్టి- నిప్పసెగయందునిచి ఆపొడితో పండ్లుతోముకొనిన పండ్లనొప్పులుమానును.

— బాదముకాయచిప్పలు ౨౦ తెచ్చికాల్చి పటికెను పచ్చిదిగానే పొడిచేసి రెంటినికలిపి- దీనితో ప్రతిదినము పండ్లుతోముకొనిన, పండ్లనొప్పి - సందులలో నెత్తురుకారుట- కదులుట ఇవియన్నియు మానును.

చిగురువాచినందుకు — కంది ఆకునైనను బెల్లపుగడ్డనైనను, జిల్లేడుపాలచే తడిపిన దూదినైనను - ఆదూదినడుమ ఇంగువనునిచిగాని - పంటిమీద అద్దిన రెండుగడియలకునొప్పితీసును.

— సెనగలు ౨ ఆళాకులు- గోధుమలు ౧½ అ- వీనిని- వెచ్చచేసి - మైలుతుత్తము ౧ప- పోస్తుకాయ ౧ప- వీనినన్నిటిని గూర్చి పొడిచేసి దుత్తలో నునిచికొని ఆపొడితో నిత్యముపండ్లుతోముకొనిన- ఎట్టినొప్పులైనను మానును.

పీనసకు — పండుజిల్లేడాకుపసరు, మంచినూనె వీనిని సమభాగములుగ గూర్చికాచి, దించబోవునపుడు, కొంచెముగోరోచనము, కుంకుమపువ్వు వీనినివేసి తైలపక్వమున దించి వడియగట్టి, తలయంటికొని వేడినీళ్ళతోస్నానముచేసిన, ముక్కులు అడుచుకొనుట- ముక్కులనీళ్లుగారుట తలబరువుగానుండుట - తుమ్ములు- పీనస ఇవియన్నియుమానును.

— నీరుల్లిగడ్డలను నలియగొట్టి గుడ్డలోకట్టి ముక్కుననస్యముచేసిన- పీనస

తలనొప్పి, తలదిమ్ముగానుండుట. వాసన తెలియకుండుట- దృష్టిమందముగనుండుటదృష్టిపొగకమ్మినట్లుండుట ఇవియన్నియు మానును.

అండవాయువులకు—సీసము- అఫీని- గవ్వపప్పు- సొంటి యివి సమభాగములుగా ... కోడిగుడ్డురసముననూరి ... బీజములోనివాయువులు - వాపులు- నొప్పులు మానును.

మేహవాయువునకు లేహ్యము:— మైలాఫీ ౧౦ ప - ... ౧౩ ప- సొంటి ౧౯ ప- మిరియాలు ౧౫. పిప్పళ్లు కరకతాడియుసిరికలు చేరి ౩ ప- ఇంగువ - ఓమము- సద్యక్షారము, యవక్షారము- వెకిగారము పంచలవణాలు- అతివస- వస- దాల్చిన-మిరియాలు. మోడి- నాగకేసరము- చెవ్యము- చెంగల్వకోష్టము- వాయువిడంగాలు ఇవి దినుసుకొక్కొక పలము- తాటిబెల్లము ౫౦ ప- ఆముదము ౧౧ ప- ఇట్లుండగా నెయ్యి- మహిషాక్షిని శుద్ధిచేసి (శుద్ధియెట్లంగా- వేపపట్టాకురసము - వీనిరసముతో మహిషాక్షిని దోలాయంత్రమున వుడికించి- జామునేపు కాచి దించి నీళ్లతో బాగుగ కడిగి యెండబెట్టవలయు) తక్కిన ద్రవ్యములన్నిటిని చూర్ణముచేసి-బెల్లమునకు పొట్టు తీసివేసి - అన్నిటిని రోటియందువేసి లేహ్యపక్వముగ త్రొక్కితీసి- ప్రాతకు ఉసిరికకాయంత చొప్పున- రేపుమాపు ఇరువదిదినములు పుచ్చుకొనిన- మేహవాయువులు- మేహసంబంధములైనపట్లు- లొమ్ముకొప్పి దేహము- కాలుచేతులు పీనియుండలిపోట్లు ఇవియన్నియు మానును లఘుపథ్యము.

పైత్యవాయువులకు—నీడను ఆరవేసి కొట్టి వస్త్రగాలితము చేయబడిన వల్లారాకుచూర్ణము ౮ ప- జీలకర్రపొడి ౩ ప- నాటుసొంటిపొడి ౩ ప- పటికబెల్లము చేసినాటుపచక్కెరను ౮ పలములనుకలిపి ప్రాతకు మూడువ్రేళ్ళకు వచ్చువంత చూర్ణమును రేపుమాపు ౧౧ దినములుపుచ్చుకొనిన- కడుపుబ్బరము- త్రేనులరచుట- పైత్యవాయువు- ఉష్ణవాయువు - గొంతులో ఉండబెట్టినట్లుండుట నోటనీరూరుట-అజీర్ణము-మలము జారకుండుట- కండ్లమంటలు ఇవియన్నియుమాను.

భుజించినతరువాత వాంతియగుటకును- నెత్తురుబంక పడుటకునుచికిత్స— ఉప్పునూరి వసకొమ్మకు కవచముచేసి బొగ్గుఅగునట్లుగా కాల్చినది ౧ వరాయెత్తు అభిని ౧వ- ఈరెంటిని మెత్తగనూరి పెసరగింజంత మాత్రలుచేసి యుంచుకొని- నెమలియీకెలు- జీలకర్ర, మిరియాలు- పిప్పళ్లు- సొంటి- పచ్చిపెయ్యము అతిమధురము వీనిని సమభాగములుగ మార్చి దానిలో నీళ్లుపోసి కాచి ఆకషాయములో నొకమాత్రనైనను రెండుమాత్రలనైనను కాచియిచ్చిన- పిల్లలకును - పెద్దలకును- భోజనోత్తరమున గ్రక్కుట- నెత్తురుబంకపడుట ఇవిమానును. ఇచ్ఛాపథ్యము.

వాతులకు—కరక్కాయ- పచ్చకర్పూరము- సొంటి- వెలిగారము- పటిక- వెల్లుల్లి-

తేనె వీనినినిమ్మపండ్లపులుసు నమర్దించి నాలుకకురాచిన- వాంతులు నిలుచును.

—దొండాకుపసరు నొసంగినవాంతులు మానును.

—తీగె బచ్చలి ఆకురసము- జీలకఱ్ఱ వీనినికలిపియిచ్చినవాంతులు మానును.

—శొంటి- పిప్పలి- కరియాలు- ఇవి 3 వరాలయెత్తు- మాడి ౧ వ- శ్రీగంధము 3వ వీనినికషాయముపెట్టి- వడియగట్టి అందులో జీలకఱ్ఱనునూరి కలిపి పుచ్చుకొనిన నెట్టివాంతులైననుమానును.

ద్రవ్యశుద్ధులు.

పాదరసశుద్ధి—దీనినికల్వమునవేసి కలబందరసము - పసపుపొడి - ఇటికపొడి వీనిచేప్రత్యేకముగనొక్కొక్కదినముమర్దించి కడిగినశుద్ధమగును.

—ఇంగిలీకములో రసముతీయువిధము—ఇంగిలీకమును వేపవేరుచెక్కరసముతోగాని నిమ్మపండ్లరసముతోగాని జాముసేపు మర్దించి డమరుకయంత్రములో నునిచిక్రిందమంటవేసిన రసముపైకుండకువ్యాపించును- ఆరసమును ఔషధములయందుపయోగించుకొనవచ్చును.

గంధకశుద్ధి—కుండకుసగమువరకు పాలుపోసి దానికితగలకుండ వ్రేలునటులకుండ మూతికినొకవస్త్రమునుగట్టి దానిపైన నెల్లికాయగంధకమునువేసి మూకుడునుమూసి చీలమన్నుపోసి ఆకుండనుగొంతువరకు పల్లములోపూడ్చి పుటమువేసిన గంధకము శుద్ధమగును.

ఇంగిలీకశుద్ధి—ఇంగిలీకమును నిమ్మపండ్లరసముతో - ఒకదినముమర్దించిన శుద్ధమగును.

తాళకశుద్ధి— దీనినిసన్ననిరేకులుగ కత్తిరించి రెండుమూడు మడతలుగలగుడ్డలోమూటగట్టిఒకకుండలో అవుపంచితము-కలి-పోసి-వీనిచేతను-బూడిదగుమ్మడు రసముచేతను- నువ్వులనూనెచేతను, త్రిఫలకషాయముచేతను - ప్రత్యేకముగ నొక్కొక జాము డోలాయంత్రమున వండినశుద్ధమగును.

మణిశిలశుద్ధి—దీనిని రెండుమడతలుగల సన్ననిబట్టలోమూటగట్టి మేకపంచితముతోగాని - గుంటగలగరాకు రసముతోగాని డోలాయంత్రమున నొక్కదినము వండిన శుద్ధియగును.

గౌరీపాషాణశుద్ధి— దీనిని నిమ్మపండురసమున మర్దించిదానిని మడతగుడ్డలో మూటగట్టి సున్నపునీళ్లలో డోలాయంత్రముచే అరదినమువండిన శుద్ధమగును.

ఉల్లిపాషాణశుద్ధి—దీనినిపొడిచేసిపైదానివలెనేఒకదినమువండినశుద్ధమగును.

దాడ్డిపాషాణశుద్ధి—దీనినిపొడిచేసి పైదానివలెనేచేసి- అవుపంచితముతో డోలాయంత్రమున మూడుదినములువండిన శుద్ధమగును.

హేమమాక్షికశుద్ధి—దీనిని ఎఱ్ఱగి కాల్చి నిమ్మపండురసములో నెఱ్ఱగనగువరకుముంచుచుండిన శుద్ధమగును.

వెలిగారము మొదలగువానిశుద్ధి—వెలిగారము, శంఖము, గవ్వలు, కావిరాయి, అన్నభేది, ఘూనాగము, సౌవీరాంజనము, పుష్పాంజనము, నీలాంజనము, స్రోతోంజనము, రసాంజనము వీనిని నిమ్మపండ్లపులుసున నాననిచ్చి యొకదినము ఎండలో నునిచిన పరిశుద్ధములగును.

శిలాజిత్తుశుద్ధి— దీనిని ఆవుపాలు, కరకతాడి యుసిరికలకషాయము, గుంటగలగరాకురసము, వీనిచేప్రత్యేకముగ నొక్కొకదినముమర్దించి యెండలోనెండించిన శుద్ధియగును.

కంబిల్లశుద్ధి—కంపిల్లమునుపొడిచేసిగుడ్డనుమూటగట్టి, కరకాయలరసముతోనైనను, కలితోనైనను, డోలాయంత్రమున నుడికించిన శుద్ధియగును.

బోళశుద్ధి—దీనినికలితోమర్దించి జామునేపు ఎండలోనునిచిన శుద్ధియగును.

మైలుతుత్తశుద్ధి— దీనికిసమముగా వెలిగారమునుజేర్చి నీళ్లగాని, లేక, తేనెనుగాని, పోసిమర్దించి, బిళ్ళచేసి ప్రమిదెలోబెట్టి యింకొకప్రమిదెను పైనమూసి. చీలమన్నుపూసి యెండించి లఘుపుటమును వేసిన పరిశుద్ధమగును.

కఫరిశుద్ధి—దీనినినూరి పొడిచేసి మడతబట్టలోమూటగట్టి, ఆవుపంచితముతో ౩ జాములును, నరమూత్రముతో ౭ జాములును డోలాయంత్రమునం దుడికించినను, లేక, ఆవునేతిలోకలిపి యుడికించినను శుద్ధియగును.

సర్జక్షారశుద్ధి— దీనిని ఆవుపంచితముతోగాని కలితోగాని రెండుగడియల సేపు మర్దించిన శుద్ధియగును.

యవక్షారశుద్ధి—దీనినిపసికడుగుతోమర్దించియెండలోబెట్టినశుద్ధియగును.

పంచలవణములశుద్ధులు—సైంధవలవణమును కలితోను, సౌవర్చలవణమును నిమ్మపండ్లరసముతోను, బిడాలవణమును పులిచల్లతోను, కాచలవణమును చింతాకురసముతోను, ఊరబెట్టి యెండలోనెండించిన పరిశుద్ధములగును, సముద్రలవణమును మూకుట్లోపోసి మూడుజాములువేయించిన శుద్ధియగును.

సొంటి పిప్పలి మిరియాలశుద్ధి—సొంటిని బెరడువొలిచిక్రొత్తసున్నమునుపట్టించి, జామునేపు ఎండలోనెండించినను, పిప్పళ్ళను చిత్రమూలరసముతోనూరబెట్టియెండనెండించినను, మిరియాలను పులిచల్లలోనూరబెట్టి మూకుటిలోబోసివేయించినను శుద్ధములగును.

గజపిప్పళ్ళశుద్ధి—దీనినికలితోజామునేపుఊరబెట్టియెండలోబెట్టినశుద్ధియగును

నల్లమందుశుద్ధి—దీనినిబలరక్కసి ఆకులోబెట్టి మూటగట్టి ఆవుపాలలో డోలాయంత్రముచే నొకజాము ఉడికించినశుద్ధియగును.

ఇంగువశుద్ధి— దీనిని తాటాకురసముతో ఎండలోనొకజాము ఊరబెట్టిన శుద్ధియగును.

జీలకఱ్ఱశుద్ధి— నల్లజీలకఱ్ఱను, జీలకఱ్ఱనుకలితో ఎండలో రెండుజాములసే పునిచిపిదప కొంచెము వెచ్చచేసిన శుద్ధములగును.

ఆముదపువిత్తులు, నేలదంతివిత్తులు వీనిశుద్ధి— ఈవిత్తులపై పొట్టునువొలిచిజామసేపు టెంకాయనీళ్ళతోనుడికెంచిన శుద్ధములగును.

నేపాళములశుద్ధి— వీనిపైపొట్టును, లోపలియాకులనుతీసి పారవైచి, ఆవుపాలలోను, వెల్లపునీళ్ళతోను, కలుబందరసముతోను ప్రత్యేకముగ డోలా యంత్రమున నుడికించినశుద్ధియగును.

విషముష్టివిత్తులశుద్ధి— వీనిని తునకలుగ కత్తిరించి చిఱ్ఱివేళ్ళరసముతో వండిన శుద్ధియగును.

నాభిశుద్ధి— నాభిని తునకలుగజేసి గుడ్డనమూటగట్టి, ఒకకుండలోవేసి యందు ఆమూటమునుగునటుల ఆవుపంచితముపోసి మూడుదినము లెండలోనునిచి నాలవదినమునదీసి యెండించినశుద్ధియగును. గోమూత్రమును ప్రతిదినము క్రొత్తదిగాపోయుచుండవలయు.

కంకుష్ఠశుద్ధి— దీనిని సొంటిరసముతో 3 సార్లు ఊరబెట్టిన శుద్ధియగును, ఇది మ్రొముదారుసింగు అనిచెప్పబడును.

భస్మాదులుచేసెడిక్రమము.

స్వర్ణశుద్ధి— బంగారు మీద ఎఱ్ఱమన్నుపూసి కొలిమిలోబెట్టి యూదినది శుద్ధమగును.

స్వర్ణమారణము— బంగారమును సన్ననితునకలుచేసి శుద్ధిచేసి దానికి సరిపాలు సీసభస్మమును నిమ్మపులుసుచేతమర్దించి బంగారుకుపూసి, దానిని ప్రమిదెలో నునిచి చీలమన్ను ఇచ్చియెండించి మూడుగజపుటములువేసిన, బాగుగభస్మంబగును.

స్వర్ణసిందూరము— స్వర్ణభస్మమును జిల్లేడు పాలు, రావిచెక్కలరసము వీనితో మర్దించి, ఆభస్మమునకు సరిపాలు, శుద్ధిమొనర్చిన ఇంగిలీకమునుకూడజేర్చి దురగొండి- హంసపాదియాకు వీనిరసముచే నొకదినముమర్దించిఅయిదుగజపుటములువేసిన, సిందూరించును.

స్వర్ణభస్మగుణము— కటుకరోహిణి చూర్ణము, నేయి వీనిలో రెండుగురిగింజలయెత్తు భస్మముకలిపి పుచ్చుకొనిన, క్షయము, అగ్నిమాంద్యము, శ్వాసము, పాండువు అరుచిమొదలగు రోగములును విషదోషములును మానును- బలము- కాంతి ధాతువృద్ధికలుగును.

రజతశుద్ధి—వెండినితునకలుగకత్తిరించి గొట్టుకాకరగడ్డరసముతో నేడుమార్లు కడిగినశుద్ధియగును.

రజతభస్మము—హేమమాక్షికము, ఇంగిలీకము వీనిని నిమ్మపండురసముచే మర్దించి, దీనినివెండితునకలపైనపూసి యెండించి ౨ - ౩ గజపుటములువేసిన వెండి భస్మమగును.

రజతసిందూరము—పూర్వోక్తరజతభస్మమునకు సమాంశముగ ఇంగిలీకమును జేర్చి- మఱ్ఱిపాలు- జిల్లేడుపాలు- దురదగొండెవేళ్ళరసము-హంసపాదియాకురసము తుమ్మచెట్టుకషాయము వీనిచే ప్రత్యేకముగ నొక్కొకదినము మర్దనచేసి ౭ గజపుటములువేసిన, సిందూరించును.

రజతభస్మగుణము—దీనిలోతామ్రమును అభ్రకమునుకలిపి అన్నిటికి సమానముగ సొంటి పిప్పలి మిరియాలపొడిని నేతినికలిపి పుచ్చుకొనిన, శ్వాస కాసములు, పాండువు- క్షయము- మూలవ్యాధి- నేత్రరోగము పైత్యరోగము ఇవిమానును.

తామ్రశుద్ధి—రాగినాణ్యములనుగాని- రాగిరేకుచెంబులనుగాని సన్నగ కత్తిరించి- అవుపంచితములో వేసి తీక్ష్ణాగ్నిచే జాముసేపుకాచిన శుద్ధమగును-లేక- రాగిరేకులను ఏడుసార్లుకాచి- కలుబందరసముతోను- పొన్నగంటిరసముతోను ఏడేసిమార్లు కడిగినశుద్ధియగును.

తామ్రభస్మము—శుద్ధిజేసినతామ్రమునకు సమానముగ- రసమునుగంధకమును జేర్చి జిల్లెడుపాలతోమర్దించి రాగిరేకులకు పూసి ఒక గజపుటమువేసినది భస్మంబగును- దానిని పంచామృతముతో మర్దించి మూడుపుటములువేసిన సకలదోషములుమానును.

తామ్రసింధూరము—మేకపాలు- జిల్లెడుపాలు- మఱ్ఱిపాలు- హంసపాదిఆకు- దూలగొండివేళ్లు- వీనిరసములు- రావిచెక్క- జువ్విపట్ట వీనికషాయము వీనిలో ప్రత్యేకముగ నొక్కొకదానిచేమర్దించి యేడేసిగజపుటములువేసినసెత్రగసిందూరించును.

గుణము—తామ్రమును అనుపానవిశేషములతో పుచ్చుకొనిన- వాంతి భ్రాంతులును-జ్వరము- కుష్టువు- పాండువు- శూల- అగ్నిమాంద్యము- మేహరోగము మొదలగునవియు మానును.

కాంస్యశుద్ధి—దీనినికాచి- చింతాకురసములోను, ఉలవకట్టులోను మూడేసి మార్లుకడిగిన శుద్ధమగును— (కాంస్యమనగా-కంచు.)

కాంస్యభస్మము—కంచును సన్నగకత్తిరించి దీనికి తుల్యముగ గంధకమును జేర్చి జిల్లెడుపాలలోనూరి రేకులకుపట్టించి యెండించి మూసలోనునిచి పిరుపిడకలతో భూపుటముచేయవలయు- ఇట్లేడుమార్లు పుటమువేసిన భస్మంబగును.

కాంస్యసిందూరము—కంచుభస్మమునకు అరపాలు ఇంగిలీకము- దానికరపాలు గంధకమును దానికిసగము పాదరసము ఇట్లువీనినిజేర్చి- నిమ్మపండురసము - హంస

పాదిఆకురసము- మఱ్ఱిపాలు-రావిచెక్క- తుమ్మపట్ట వీనికషాయము- మోదుగుచెక్కరసము- దూలగొండివేళ్ళరసము వీనిలోనొక్కొకదానిచే ప్రత్యేకముగమర్దించి- ప్రతిరసముతోనొక గజపుటమువంతున నేడుపుటములువేసినను-లేక- రసములతో మర్దనచేసి- కొలిమిలోబెట్టియూదినను నెర్రగసిందూరించును.

కంచుభస్మగుణము—ఇది వగరుగను- ఉష్ణముగను- లఘువుగనునుండును-కఫపైత్యవ్యాధులను హరించును. ఆయుర్బలములనొసంగును.

ఇత్తడిభస్మము— ఇత్తడినికంచుకువలెనేజేసి పుటమువేసిన భస్మమగును— ఇది, కారముగను తీక్ష్ణముగనునుండును- విరేచనమును చేయించును - గుల్మము-మేహము- పాండువు- క్రిములు- వాతములు వీనినిబోగొట్టును.

కాంతశుద్ధి—కాంతమును నిమ్మపండుపులుసు- కలి- పులిజ్జగవీనిలోప్రత్యేకముగ నొక్కొకసారివేసి యేడేసిగడియలు ఎండలోబెట్టిన శుద్ధమగును- (కాంతమనగా సూదంటురాయి.)

కాంతభస్మము—శుద్ధిచేయబడిన కాంతమునకు జతుర్థాంశము గంధకమును జిల్లేడుపాలు- మోదుగచెక్కరసము కొండపిండివేళ్ళరసము ఈ మూడింటిచేతను ప్రత్యేకముగమర్దించి ఆకాంతమునకుబట్టించి 3 గజపుటములువేసిన భస్మమగును.

కాంతసిందూరము— కాంతభస్మము-దానికిఅరపాలు ఇంగిలీకము వీనిని జేర్చి దురదగొండివేళ్ళరసమున మూడుదినములుమర్దించి యెఱ్ఱమన్నుతోజేసిన వజ్రమూసలోబెట్టి 3 చీలమన్నులుమెత్తి 3 గజపుటములువేసిన కాంతము సిందూరించును.
కాంతభస్మగుణము—ఇది- దీర్ఘాయుష్యమును- దేహమునకు కాంతిని ఇచ్చును. కుష్ఠువు- ప్రమేహము- శూల-మూలము-గుల్మము- క్షయము, పాండువు - ఉదరరోగము మొదలగువానిని హరింపజేయును.

లోహశుద్ధి—ఉక్కుపొడిని నూనెలో వేసియుడికించి తరువాతనూనెవిడుచునట్లు కడిగి పిదప తుమ్మచెక్కలరసముతో వండి యొకజాముసేపు ఎండలోబెట్టిన లోహముశుద్ధియగును.

లోహభస్మము—లోహపుపొడిని చక్కగనూరి నేరేడుచెక్క రసముతో- ఒకదినము ఉడికించి తిరిగిమర్దించి తరువాత చింతాకురసము- ఉసిరికరసము - మునగపట్టరసము- ఆవుపంచితము వీనిచేప్రత్యేకముగనుడికించి మర్దించి మూసలోబెట్టి-చీలమన్నుపూసి గజపుటమువేసిన భస్మంబగును.

లోహసిందూరము—లోహభస్మమును కరక్కాడియుసిరికలరసము- జిల్లేడుపాలు- మఱ్ఱిపాలు వీనిచే నేడుదినములుమర్దించి గజపుటమువేయవలయు- ఈప్రకారముమర్దించుచు- ఏడుగజపుటములువేసిన సిందూరించును.

గుణము—లోహభస్మము ఆయుష్యమును బలమును- వీర్యమును- ఇచ్చును. పాండువు- మేహము- కుష్ఠువు- ఆమవాతము మొదలగువానినిబోగొట్టును.

కిట్టశుద్ధి—చిట్టెమును తానికట్టెలనిప్పులోవేసి తిత్తిచే ఊది యెఱ్ఱగ కాల్చిన

తరువాత- తాటిలొట్టిలో అపుపంచితమును పోసి అందు చిట్టెము నేడుమార్లు చల్లార్చిన స-
నదిచిల్లిపోయి శుద్ధంబగును.

కిట్టమండూరము — చిట్టెమును అపుపంచితమునందును కరకతాడి యుసిరికల కషాయమునందును వేసి- సిరిగురువారకు మెల్లగి వండి- పిదప దానిని గోమూత్రముతోను- కరకతాడి యుసిరికల కషాయముతోను ౨౦ సార్లుబ్బి యేబది సార్లుపుటము వేసిన మండూరమగును.

మండూరగుణము — మండూరము- ఉష్ణముగను క్షారముగనునుండును- క్రిములు- క్షయము- పాండువు వాపు పురాణజ్వరము మొదలగు రోగములనుమాన్పును.

ఇనుపభస్మగుణము — ఇనుముభస్మము - నేత్రములకు హితమును చేయును- కుష్టు- ప్రమేహము- కామిల- గుల్మము - పాండువు మొదలగురోగముల మాన్పును.

పరీక్ష — భస్మములనుగాని- సిందూరమునుగాని- అగ్నిమీదవేసి పొగలేకయుండుట- వన్నెమారకుండుట- వాసన- ధ్వనిలేకుండుట- నీళ్ళలోవేసిన తేలుట ఇట్టిలక్షణములుగలిగియుండిన నిర్దుష్టములని యెఱుంగునది.

సీసశుద్ధి — వావిలివేళ్ళచూర్ణమును జిల్లేడుపాలతో నూరి సీసపురేకులకుపట్టించి యెండించి తరువాత ఆసీసమును కరిగించి వావిలి ఆకురసములో వేయవలయు ఇట్లేడుమార్లొనర్చిన సీసము శుద్ధమగును,

సీసభస్మము — సీసమును మూకుటిలోబోసి అందులో అడ్డసరపాకురసము- ఓమపురసము వీనినిపోసి అడ్డసరపుపుల్లచే వేయించుచుండిన సీసము భస్మమగును.

రససిందూరము — అడ్డసరము - బోడతరపాకు- ఓమము- వీనిరసములతో సీసభస్మమును అనేకపర్యాయములు మర్దించి ప్రమిదెలోబెట్టి శీలమున్నపూసి- పదిగజపుటములను వేయవలయు. తరువాత తమలపాకులరసముతో పదిమార్లుమర్దించి పదిగజపుటములు వేసిన సీసము సిందూరించును.

సీసభస్మగుణము — ఇది- దేహమునకు మంచిబలమును ఆయుర్వృద్ధిని- కాంతిని వీర్యవృద్ధిని కలుగజేయును- సమస్తరోగముల హరింపజేయును.

వంగశుద్ధి — జిల్లేడు- కానుగ- ఉమ్మెత్త- ప్రత్తిఆకు- బొంతజెముడు - చిత్రమూలము- నల్లేరు- వెన్నేరు వీనివ్రేళ్ళను ఆకులను కాయలను తెచ్చి మజ్జిగపోసి తొక్కి రసముతీసి మజ్జిగకలిపి వడియగట్టి అందులో తగరమును కరిగించి పోయవలయు ఇట్లయిదుదినములు కరిగించుచు పోయుచుండిన శుద్ధమగును.

వంగభస్మము — శుద్ధతగరమును మూకుటిలో వేసి కరగించి దానిమీద ఉత్తరేణుచూర్ణమును వేసి కలియబెట్టుచుండిన తగరము భస్మమగును- లేక - తగరముపైన కషరినినూరిపట్టించి నిప్పులో కాచినను భస్మమగును.

వంగసిందూరము — పైభస్మమును నిమ్మపండుపులుసులో మర్దించి 3 గజపుటములు వేసిన సిందూరమగును.

వంగభస్మగుణము — ఇది చేదుగ- ఉష్ణగనుండును- క్రిమిరోగము- పాండువు-

వాతములు మేహవ్రణములు- మొదలగు వానినిన్నియును-కొంచెముపిత్తమును జేయును.

అభ్రకపరీక్ష—అభ్రకమును నిప్పులో వేసియూదినయెడల రూపము మారకుండినది కృష్ణాభ్రకమని తెలియగునది - ఇట్టిదానినే ఔషధములయందు జేర్చవలయును.

అభ్రకశుద్ధి—కృష్ణాభ్రకమును మూకుటిలోవేసి బొగ్గులలోనునిచి యెఱ్ఱగ నగువరకు ఊదిపాలనుచల్లి చల్లార్చి రేకులుగవ్రాలిచి - చింతాకు- చిత్రమూలకు- తిప్పతీగె ఆకు వీనిరసములలో నొకదినమంతయు నానబెట్టిన శుద్ధమగును.

ధాన్యాభ్రకవిధి—శుద్ధిచేసిన కృష్ణాభ్రకమును కలితోనుమర్దించి ముద్దచేసి- కుండకు వాసెనగట్టి దానిపైన అముద్దనునిచి దానిమీద- రెండుపాళ్లు వడ్లను- కలిసి పోసి బాగుగరుద్దిన- అభ్రకము చూర్ణమై కుండకడుగున జేరును - పిదపఆ చూర్ణము ను దీసియుంచవలయును- దీనిపేరు ధాన్యాభ్రకము.

అభ్రకభస్మము— ధాన్యాభ్రకమును జిల్లేడుపాలచేనైనను, జిల్లేడుపేళ్ళ రసము చేనైనను నూరి బిళ్ళచేసి ఒకగజపుటము వేయవలయును - ఇట్లు ౯ పుటములు వేసినని ర్దుష్టంబైనభస్మంబగును.

మఱియొకవిధము— పొన్నగంటి- కలుబంద- గలిజేరు- వాకుడు- తులసి-గొలిమిడివేళ్లు- తెల్లచాగ- వీనిరసములచే వేర్వేరుగమర్దించి ధాన్యాభ్రకమును వడియములుచేసి ఎండనెండించి మూకుడులోబెట్టి మూసిచీలమన్ను పూసి-పైజెప్పినరసములలో ఒక్కొక్కరసమున కొక్కొక్కపుటమువంతున ఏడుగజపుటములు వేసితీసి తరువాత దానిని పంచామృతముతో మర్దించుచు ఏడుగజపుటములు వేసిననిశ్చంద్రికముగ భస్మంబగును.

అభ్రకసిందూరము—ధాన్యాభ్రకమును తుంగముస్తెలకషాయముతో మర్దించి ౨౧ పుటములును- అవుపంచితము- కరకతాడి ఉసిరికలకషాయము వీనిచే మర్దించి ౨౧ పుటములును- కసివెందాకురసముతో మర్దించి ౨౧ పుటములును, పాలతో మర్ద నచేసి మూడుపుటములునువేసి తరువాతమరల మర్దించి వడియములుచేసి యెండనెండించిజిల్లేడాకులలోబెట్టికట్టి మూకుటిలోనునిచి కెంపువన్నెనగువరకుగజపుటములు వేసిన-నిశ్చంద్రకముగసిందూరించును.

అభ్రకభస్మగుణము—ఇది- ముదిమినిమృత్యువును సకలరోగములను బోగొట్టును. శరీరమునకు దృఢశక్తిని- వీర్యమును-కాంతినిఇచ్చును.

రసభస్మము— ఉత్తరేణివిత్తులను తెచ్చి నూరి రెండుమూసలుగ జేసి- ఒకదానిలోతుమ్మిపూలు- వాయువిళంగములు- నల్లతుమ్మ- ట్ల వీనిచూర్ణమును వేసి- శుద్ధిచేయబడినరసమును జిల్లేడుపాలచే మర్దనచేసి దానిని అమూసలోని చూర్ణముపైన వేసి దానిమీదతుమ్మిపూలు మొదలైనవాని చూర్ణమును వేసి రెండవమూసనుమూసి సంధులకు చీలమన్ను పట్టించి- ఇంకొకమట్టిమూసలోనునిచి- దానిమీద మరియొకమట్టిమూసను మూసి సంధులకు చీలమన్ను పట్టించి ఎండినతరువాత గజపుటము వేసిన రసము భస్మమగును.

రససిందూరము— శుద్ధిచేసిన రసము- గంధకము- వీనిని సరిపాళ్లగగూర్చి కల్వ

మునటాము సేపు మర్దించి- మఱ్ఱిపూడల రసములో మూడుసార్లూరబెట్టి తరువాత గాజుకుప్పెలోవేసి- ఆకుప్పెకు చీలమన్నును ఏడుమార్లు పట్టించి ఎండించి- తరువాత ఒకకుండలో మూడంగుళముల ఎత్తుగ ఇసుకనుపోసి దానిమీదఆకుప్పెనునిచి కుప్పెగొంతువరకు మరల ఇసుకనుపోసి- నాలుగుజాములుక్రమముగ మెల్లమంటచేత వండి మరునాడు చల్లారనిచ్చి తీసి కుప్పెనుపగలగొట్టి అందు ఉదయకాలపుసూర్యుని వంటికాంతిగల రససిందూరమునుగ్రహించవలయు.

రసభస్మగుణము—జాజికాయ ౧తు- జాపత్రి౧తు-లవంగములు ౧తు-పిప్పలి ౧తు-వాయువిళంగాలు ౧తు- ఓమము ౧తు- బెల్లము ౮ తు- వీనినిమర్దించి చూర్ణముచేసి-వస్త్రగాలితముచేసి ఆచూర్ణములో ౪ తులము రసభస్మమునుగలిపి అవునేతితోబుచ్చుకొని చప్పిడిపథ్యముగనుండిఆవుమజ్జిగనుపుచ్చుకొనుచుండిన సకలరోగములుమానును

రససిందూరగుణము— దీనిని తేనెతోగాని- పిప్పలిపొడితోగాని పుచ్చుకొనిన- సర్వరోగములుమానును మరియు- అగ్నిమాంద్యము- క్షయము-పాండువు- గుల్మము- ప్రమేహము- మూలవ్యాధి- జ్వరము - వాంతి మొదలగునవిమానును. ఈ రససిందూరమును క్రమముగననుభవించిన పురుషునికి - రతికాలంబున స్త్రీలయొక్కమదము నణగించునట్టి వీర్యశక్తిగలుగును.

నవరత్నాదులశుద్ధులు—తద్భస్మములు.

కెంపులశుద్ధి— వీనినిగుఱ్ఱపుమూత్రమున ౩ దినములునుంచి కుండలోబెట్టి-వేడినీళ్ళతోకడిగిన శుద్ధములగును. భస్మము—కెంపులను జిల్లేడుపాలతో ౩ దినములూరబెట్టిమూకుడులోనునిచిచుట్టుచీలమన్నుపట్టించి ౩పుటములువేసిన భస్మమగును— ఇది శీతలముగ- మధురముగనుండును- అగ్నిదీపనమునుజేయును- ఆయుష్యమును-కాంతిని ఇచ్చును- వీర్యమును వృద్ధిపరచును- గ్రహపీడలనుబోగొట్టును.

ముత్యములశుద్ధి— వీనినితెల్లఉప్పిపండ్లరసముతోనైనను-చింతపండుపులుసుతోనైనను మూడుదినములునానవేసిన శుద్ధియగును- భస్మము— శుద్ధిచేయబడిన ముత్యములను తెల్లములకపండ్లరసములో నానవేసి మూకుళ్ళలోనునిచచీలమన్నుపట్టించి భూపుటమును వేసిన- భస్మమగును- ఇదిశీతలముగనుండును-అగ్నిదీపనమును చేయును- స్వరభంగమును వస్తిశూలనుమాన్పును.

వజ్రశుద్ధి—వజ్రములను నిమ్మపండులోనునిచి- వావిలిఆకు - ఎలుకచెవియాకు- ప్రబ్బలి - ఐబ్బి-తెగడ - చిర్రి - మ్రంగ - కర్కాటకశృంగి - ఉలవలు - అల్లు వీనికషాయములుపోసి ౩ దినములు డోలాయంత్రమున వండిన వజ్రము శుద్ధియగును. భస్మము—ఈవజ్రములను నల్లేరురసములో నొకదినము నాననిచ్చి పిదపవజ్రమూసలో నునిచి చీలమన్ను పట్టించి యెరుపిడకలతోగజపుటము వేసిన భస్మమగును — ఇదిసకలరోగములనుమాన్పును. ఆయువు- బలము-కాంతినినిచ్చును.

వైక్రాంతశుద్ధి— వైక్రాంతపురాళ్ళను వజ్రములవలెశుద్ధి చేయవలయు. లేక - ఆరాళ్ళను ఇరువదియొకసార్లు - ఎఱ్ఱగకాచి - గుఱ్ఱపుమూత్రములో ౨౧ సార్లు

చేసి చల్లార్చిన శుద్ధమగును. భస్మము — దుష్టుపుచెట్టును సమూలముగ దెచ్చి నూరి ముద్దచేసి దానిలో - ఆవైక్రాంతపురాళ్ళనునిచి - మూసలో బెట్టి మరియొక మూసను మూసి చీలమన్నుపట్టించి గజపుటము వేయవలయు - ఇట్లేడుసార్లు గజపుటములు వేసిన వైక్రాంతములు భస్మమగును. ఇది ఆయుర్వ్యారోగ్యవృద్ధిని, అగ్నిదీపనమును జేయును. త్రిదోష- విషదోషములను, సకలరోగములను మాన్పును.

వైడూర్యశుద్ధి— వైడూర్యమును అశ్వమూత్రమున నొక దినంబును, గుమ్మడిపండురసమున నొకదినంబును నానబెట్టిన శుద్ధియగును. భస్మము—శుద్ధిచేయబడిన వైడూర్యమును కొండపిండి వేళ్లరసమున నానబెట్టి- తరువాత కొలిమిలో నునిచి యూది వజ్రమూసలోనునిచి చీలమన్నుపట్టించి గజపుటము వేసిన-వైడూర్యముభస్మమగును- ఇదివజ్రముయొక్క-గుణముగలిగియుండును.

నీలశుద్ధి—నీలములను గాడిదెమూత్రమునందు వేసి - మంచికుండలో నొకదినము నానబెట్టిన శుద్ధియగును- భస్మము—ఆనీలములను అక్షీపంజాకురసమున ౮ జాములు నాననిచ్చి తరువాత మూసలోనునిచి- కొలిమిననూదిన భస్మమగును. ఇది శీతలముగను- మధురముగనునుండును. పైత్యమును బోగొట్టును.

గోమేధికశుద్ధి— దీనిని అశ్వమూత్రమున మూడుదినములు నాననిచ్చి యటుపిమ్మట నేలగుమ్ముడుగడ్డరసమునందు నానబెట్టిన శుద్ధిజెందును. భస్మము—దానినివల్లయూప్పాత్రాకురసమున మూడుదినములు నానబెట్టి తీసిమూసలోనునిచి కొలిమిననూదిన భస్మమగును. గోమేధికభస్మము అగ్నిదీపనమును చేయును-కఫమునుహరించును - బలమునిచ్చును.

ప్రవాళశుద్ధి— పగడములను నిమ్మపండుపులుసున జామునేపు - నాననిచ్చి వెడినీళ్ళగడిగిన శుద్ధిజెందును- భస్మము— ఆపగడములను జిల్లేడుపాలయందు 3 దినములు నాననిచ్చి పిదప మూకుడులో బోసి మూసి చీలమన్ను వ్రాసి గజపుటము వేసిన - భస్మమగును- ఇదిరక్తపిత్తము- నేత్రరుజ్జేదులు - కుసుమరోగము రక్తశూలలు పైత్యము వీనిని మాన్పును.

పుష్యరాగశుద్ధి— దీనిని మేకమూత్రమున జామునేపునిచిన శుద్ధియగును. భస్మము—ఆపుష్యరాగములను కొండపిండి వేళ్లరసమున నానబెట్టి- మూకుడులో నునిచి చీలమన్నుపూసి కొలిమిననూదినభస్మమగును- ఇదిపుష్టినిచ్చును. కఫమునుశైత్యమును జేయును.

మరకతశుద్ధి— నేలగుమ్ముడుగడ్డనుతొలిచి అందులోపచ్చరాళ్లనునిచి - ఆగడ్డ మూతికి చీలమన్నుపూసి జానెడుచదరము, జానెడులోతుగల పల్లమునందు పుటము వేసిన శుద్ధిజెందును. భస్మము — ఆపచ్చలను- వాకుడురసమున నానబెట్టి కొండపిండి వేళ్లరసముతో మర్దనచేసి బిళ్లచేసి యెండబెట్టి మూకుడులోనునిచి మూసి చీలమన్నుపట్టించి గజపుటము వేసిన భస్మమగును—ఈభస్మము త్రిదోషములహరించును - విషోహరముగను లఘువుగను నుండును.

www.mohanpublications.com

మోహన్ పబ్లికేషన్స్‌లో లభించు

పుస్తకముల పట్టిక
(Book List)

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద, మంత్రశాస్త్రాది
అనేక విషయాలు తెలుసుకోండి...

ఫేస్‌బుక్ **మోహన్ పబ్లికేషన్స్** పేజ్ లైక్ చేయండి.

Like us to follow :
MOHAN PUBLICATIONS
Rajamahendravaram

0883 - 246 2565
903 246 2565

MOHAN PUBLICATIONS

మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదుట, కోటగుమ్మం, రాజమహేంద్రవరం - 533101.

WWW.MOHANPUBLICATIONS.COM

మావద్ద లభించు గ్రంథములు

1. వ్రతకథలు - పూజలు

1.	శ్రీ వినాయక వ్రతం	వెల రూ.10-00
2.	శ్రీ విఘ్నేశ్వరపూజా-పుణ్యాహవాచనం	30-00
3.	శ్రీ విఘ్నేశ్వరపూజ (కాణిపాకక్షేత్రమాహాత్మ్యంతో)	10-00
4.	సంకష్టహరచతుర్థి శ్రీమహాగణపతి వ్రతం	30-00
5.	వరలక్ష్మీ వ్రతం	10-00
6.	కేదారేశ్వర వ్రతం	10-00
7.	త్రినాథ వ్రతం(కలర్)	10-00
8.	త్రినాథవ్రతం(సాదా)	5-00
9.	క్షీరాబ్ధి వ్రతం	12-00
10.	మంగళ గౌరీవ్రతం	10-00
11.	వైభవలక్ష్మీ వ్రతం ఫోటో యంత్రంతో	25-00
12.	శ్రీలక్ష్మీ కుబేర వ్రతం (ఫోటో యంత్రంతో)	25-00
13.	కనకమహాలక్ష్మీ వ్రతం (కామేశ్వరీపాటతో)	25-00
14.	సంతోషీమాతా వ్రతం	25-00
15.	ఏడు శనివారాల వ్రతం	25-00
16.	సత్యనారాయణవ్రతం	25-00
17.	శ్రీ సువర్చలాహనుమద్దీక్ష	30-00
18.	శివదీక్ష	10-00
19.	కాత్యాయనీ వ్రతం	20-00
20.	సౌభాగ్య గౌరీవ్రతం	20-00
21.	తిరుప్పావై (ధనుర్మాసవ్రతం)	36-00
22.	స్త్రీల వ్రతకథలు	36-00
23.	స్త్రీలవ్రతకథలుస్థూలాక్షరి (నేదునూరిగంగాధరరావుగారి)	54-00
24.	పెళ్ళి పాటలు - స్త్రీలపాటలు (కామేశ్వరిపాటతో)	36-00
25.	సర్వదేవతా పూజావిధానం	25-00
26.	ఆరువ్రతాలు	30-00
27.	రాహుకాలంలోదుర్గాదేవీపూజా	10-00

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

28.	తులసి నిత్యపూజ, తులసీఉపయోగాలు	10-00
29.	శ్రీ చక్ర రహస్య విజ్ఞానమ్	36-00
30.	శ్రీచక్ర పూజావిధానం(పెద్దది)	36-00
31.	లక్ష్మీ - గౌరీ నిత్యపూజ	10-00
32.	శ్రీ సరస్వతీ నిత్యపూజ	10-00
33.	శ్రీ దుర్గానిత్యపూజ	10-00
34.	కాలభైరవ నిత్యపూజ	10-00
35.	శివపూజ	10-00
36.	వీరభద్ర పూజ	10-00
37.	ఆంజనేయ నిత్యపూజ	10-00
38.	నాగేంద్ర స్వామి పూజ	10-00
39.	సుబ్రహ్మణ్య నిత్యపూజ	10-00
40.	రామదేవుని కథ	10-00
41.	శివదేవుని కథ	10-00
42.	లక్ష్మీనరసింహపూజ	10-00
43.	వేంకటేశ్వరపూజ	10-00
44.	బ్రహ్మంగారి నిత్యపూజ	10-00
45.	సూర్య నిత్యపూజ	10-00
46.	నవగ్రహ నిత్యపూజ	10-00
47.	రుక్మిణీ కల్యాణం	25-00
48.	ఉమామహేశ్వర వ్రతం	36-00
49.	శ్రీ కామేశ్వరీ వ్రతం	36-00
50.	16 సోమవారముల వ్రతము	25-00
51.	పార్వతీకల్యాణం	25-00
52.	సహస్రకమలవర్తి వ్రతము	25-00
53.	పంచముఖ ఆంజనేయ పూజావిధానము	36-00
54.	అష్టనాగపూజ	36-00
55.	పూజలు ఎందుకుచేయాలి ?	36-00
56.	ఏ దేవునికి ఏపుష్పాలతో పూజించాలి?	36-00
57.	ఏ దేవునికి ఏప్రసాదం నైవేద్యం పెట్టాలి?	36-00
58.	ఏదేవునికి ఏవిధముగాదీపారాధనచెయ్యాలి?	36-00
59.	ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణలుచేయాలి ?	36-00
60.	హనుమద్ వ్రతం	36-00
61.	పంచాయతన పూజ	63-00
62.	28 వ్రతములు	120-00

63.	కలశపూజలు (9ఒకేసారి)	150-00
64.	కలశపూజలు (విడివిడిగా) (ప్రింటులో)	....
65.	హ్రీంకార మహాయజ్ఞం (ప్రింటులో)	....
66.	గోమాత	40-00

2. స్తోత్రాలు-సుప్రభాతములు సహస్రనామములు

1.	శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు పురాణపండ రాధాకృష్ణమూర్తిగారి సంకలనం	45-00
2.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (హిందీ) ,,	50-00
3.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (ఇంగ్లీషు) ,,	50-00
4.	స్థూలాక్షరిలలితావిష్ణుసహస్రనామస్తోత్రములు(పత్రికసైజ్)	99-00
5.	లలితావిష్ణు (కేస్ బైండ్) 1/8 డెమ్మి	63-00
6.	స్థూలాక్షరీ లలితావిష్ణు (క్రౌన్‌సైజు)కేస్‌బైండ్	108-00
7.	సర్వదేవతా స్తోత్రమంజరి	120-00
8.	సకలదేవతా అష్టోత్తరశతనామావళిః (63)	24-00
9.	విష్ణుసహస్రనామస్తోత్రమ్ (క్రౌన్)	25-00
10.	లలితా సహస్రనామ స్తోత్రమ్ (క్రౌన్)	36-00
11.	లలితా సహస్రనామములు	24-00
12.	లక్ష్మీ సహస్రనామములు	24-00
13.	దుర్గా సహస్రనామములు	24-00
14.	ఆంజనేయ సహస్రనామములు	24-00
15.	శివ సహస్రనామములు	24-00
16.	విష్ణు సహస్రనామములు	24-00
17.	గణపతి సహస్రనామములు	24-00
18.	సుబ్రహ్మణ్య సహస్రనామములు	24-00
19.	గాయత్రి సహస్రనామములు	24-00
20.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రాలు	24-00
21.	శ్రీరామా సహస్రనామములు	24-00
22.	సరస్వతి సహస్రనామములు	24-00
23.	సూర్యసహస్రనామములు & ఆదిత్యహృదయం	24-00
24.	శ్రీవేంకటేశ్వరసహస్రనామములు	24-00
25.	మణిద్వీపవర్ణన (పెద్దది)	24-00
26.	సంధ్యావందనం	24-00
27.	మంత్రపుష్పమ్	....
28.	త్రిభాషా హనుమాన్‌చాలీసా	15-00
29.	హనుమాన్ చాలీసా	10-00

30.	మణిద్వీపవర్ణన (పాకెట్)	10-00
31.	ఆరు చాలీసాలు	10-00
32.	శివారాధన (శివస్తోత్రాలు)	10-00
33.	వేంకటేశ్వర సుప్రభాతం (పాకెట్)	10-00
34.	ఆరుదండకాలు	5-00
35.	వేంకటేశ్వర గోవిందనామములు	5-00
36.	అష్టలక్ష్మీ స్తోత్రమ్ కనకధారాస్తోత్రమ్	10-00
37.	దేవీఖడ్గమాలాస్తోత్రమ్ (మహిషాసురమర్దనీస్తోత్రంతో)	10-00
38.	సుందరకాండ (పాకెట్)	10-00
39.	భగవద్గీత మూలం	27-00
40.	రామరక్షాస్తోత్రమ్	15-00
41.	స్తోత్ర రత్నావళి	36-00
42.	పురాణపండ లలితా-విష్ణు సహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
43.	పురాణపండ లలితాసహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
44.	పురాణపండ విష్ణు సహస్రనామస్తోత్రమ్	10-00
45.	పురాణపండ ఆదిత్య హృదయం	10-00
46.	మంత్రపుష్పం (మినీ)	10-00
47.	శివానందలహరి-సౌందర్యలహరి	36-00
48.	కుజదోషం	10-00
49.	కాలసర్ప దోషం	10-00
50.	మీ అప్పులు తీరాలా?	10-00
51.	దృష్టిదోషాలు నివారణ	10-00
52.	పంచసూక్తములు	10-00
53.	సంధ్యావందనం	10-00
54.	రుద్రనమకమ్-చమకమ్	10-00
55.	గాయత్రీమంత్రాలు	10-00
56.	హయగ్రీవ స్తోత్రమాల	10-00
57.	దక్షిణామూర్తి స్తోత్రమాల	10-00
58.	ద్వాదశ జ్యోతిర్లింగాలు - పంచారామాలతో	10-00
59.	శ్రీసూక్తం పురుష సూక్తం	10-00
60.	నవగ్రహస్తోత్రమాల	36-00
61.	మహాన్యాసమ్	36-00
62.	సుందరకాండ గానామృతం	36-00
63.	గోమాతపూజావిధానము	10-00
64.	ఆనందసిద్ధి - 1 శ్రీదేవీ స్తోత్రమాల	108-00

65.	ఆనందసిద్ధి - 2 ఏ సమస్యకు ఏ స్తోత్రమ్ పారాయణచేయాలి	108-00
66.	ఆనందసిద్ధి-3 మానసదేవీ స్తోత్రమాల	108-00
67.	శ్రీ కాలభైరవ రక్షా కవచమ్	63-00
68.	అర్చన	40-00
69.	నిత్యదేవతార్చన	40-00
70.	సర్వదేవతా స్తోత్ర నిధి	99-00
71.	శ్రీచక్ర నవవరణార్చన	63-00
72.	చండీ సప్తశతి పారాయణ క్రమం	99-00
73.	శ్రీదేవి స్తోత్ర రత్నావళి 32 దేవి స్తోత్రాలకు తాత్పర్యంతో	99-00
74.	వనదుర్గా మంత్రానుష్ఠాన క్రమమ్	63-00
75.	శ్రీ కాలభైరవ వ్రతము	63-00

3. శ్రీ సాయి దత్త గ్రంథములు

1.	శ్రీ సాయిబాబా సచ్ఛరిత్ర	120-00
2.	సంపూర్ణ శ్రీ గురు చరిత్ర	120-00
3.	శ్రీ సాయిఆరాధన-షిర్డివైభవం	120-00
4.	శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర (క్రౌన్)	63-00
5.	శ్రీ గురుచరిత్ర (క్రౌన్)	63-00
6.	నవనాథ చరిత్ర	99-00
7.	శ్రీసాయిచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
8.	శ్రీగురుచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
9.	సత్యదత్తవ్రతం దత్తాత్రేయపూజాకల్పం,సహస్రంతో	30-00
10.	అనఘాదేవీ వ్రతం	30-00
11.	భక్తుల ప్రశ్నలకు బాబా జవాబులు	30-00
12.	శ్రీ సాయిపూజాకల్పం (సహస్రంతో)	25-00
13.	శ్రీ సాయిభజనమాల	20-00
14.	శ్రీ సాయి భజన్స్	20-00
15.	శ్రీ సాయిభక్తి గీతాలు	20-00
16.	శిరిడిహారతులు (భావంతో)	20-00
17.	"శ్రీసాయి"కోటి	27-00
18.	"శ్రీసాయిరామ్"కోటి	20-00
19.	శ్రీ సాయినాథ స్తోత్రమంజరి	10-00
20.	శ్రీ సాయివేయినామాలు	8-00
21.	శ్రీ సాయి హారతులు (పాకెట్)	15-00
22.	శ్రీ సాయి స్తవనమంజరి	10-00
23.	హిందీ శ్రీ సాయి హారతులు	15-00

24. శని సింగణాపూర్ క్షేత్రమాహాత్మ్యం 63-00
25. ఇంగ్లీషు శ్రీ సాయిహారతులు 15-00
26. షిరిడి దర్శనం-శ్రీసాయి వైభవం 99-00
27. సాయిసత్యవ్రతం 30-00
28. సాయి అనుగ్రహమ్ 120-00
29. నవగురువారాల వ్రతకల్పము 15-00
30. శ్రీదత్తలీలామృతము 99-00
31. హృదయంలో సాయి 15-00
32. శ్రీషిరిడీసాయి లీలామృతం(శ్రీసచ్ఛరిత్ర) 120-00
33. గజాననమహరాజ్ చరిత్ర 99-00

4. జ్యోతిషాలు

1. 'కాలచక్రం' గంటలపంచాంగం (గార్గేయ) 72-00
2. గ్రహభూమి పంచాంగము (గార్గేయ) 108.00
3. ఆనందసిద్ధి పంచాంగం (వై.వి.శాస్త్రి) 63.00
4. ములుగు వారి రాశిఫలితాలు (12రాశులువారికి) 50.00
5. ములుగు వారి రాశిఫలితాలు విడివిడిగాఒక్కొక్కటి 12.00
6. కాలచక్రంజ్యోతిషక్యాలండర్ 25.00
7. గ్రహబలం క్యాలండర్ (శ్రీనివాసగార్గేయ-భక్తిటివి) 25.00
8. శుభమస్తు (పిడపర్తి) క్యాలండర్ 25.00
9. సాదా క్యాలండర్ 5.00
10. పాకెట్ క్యాలండర్ 15.00
11. తాజకనీలకంఠీయమ్ 100-00
12. కేరళ జ్యోతిష రహస్యాలు 180-00
13. జ్యోతిష బ్రహ్మ రహస్యాలు 180-00
14. మానసాగరి జాతకపద్ధతి 180-00
15. వరాహమిహిర జాతకపద్ధతి 180-00
16. వధూవర వివాహమైత్రిద్వాదశకూటములు 99-00
17. సింపుల్ రెమిడీస్ 180-00
18. శంభు హోరప్రకాశిక 250-00
19. పూర్వ పరాశరి 100-00
20. పరాశర జ్యోతిషవిజ్ఞాన సర్వస్వం 200-00
21. ప్రశ్న సింధు 99-00
22. నక్షత్ర విశేష ఫలితాలు 63-00
23. సూర్యసిద్ధాంతపంచాంగగణితంచేయడంఎలా? 180-00
24. దృక్సిద్ధాంతపంచాంగగణితం చేయడంఎలా? 180-00

25.	ఆయుర్దాయ నిర్ణయం	63-00
26.	జాతక గణిత ప్రవేశిక	63-00
27.	జ్యోతిషమర్మబోధిని	63-00
28.	జ్యోతిష ప్రశ్నోత్తరమాల	63-00
29.	ముహూర్తం నిర్ణయించడంఎలా?	63-00
30.	జాతక మకరందం	63-00
31.	జ్యోతిష సరస్వతి	63-00
32.	మీజననకాల విశేషాలు	63-00
33.	ముహూర్త విజ్ఞాన భాస్కరం	63-00
34.	జ్యోతిష స్వయంబోధిని	63-00
35.	శుభముహూర్త శిరోమణి	63-00
36.	నక్షత్ర ఫలమంజరి	36-00
37.	పంచాంగం చూసే విధానం	36-00
38.	సర్వార్థ జ్యోతిషం	36-00
39.	ప్రాథమిక జ్యోతిషం	36-00
40.	నవరత్నములు శుభయోగములు	36-00
41.	శుభశకునాలు	30-00
42.	హస్తరేఖాఫలితాలు	36-00
43.	సంఖ్యల్లో భవిష్యత్	36-00
44.	ముహూర్త దీపిక	99-00
45.	పుట్టుమచ్చలు ఫలితాలు	30-00
46.	కలలు ఫలితాలు	30-00
47.	జాతక చక్రం వేయడం ఎలా?	36-00
48.	మానసాగరి (ప్రాచీనజ్యోతిషగ్రంథం) -పుచ్చాశ్రీనివాసరావు	250-00
49.	జ్యోతిషశాస్త్ర చిట్కాలు	120-00
50.	గుప్తా శతాబ్ది పంచాంగం (1940-2050)	999-00
51.	ప్రశ్నచండేశ్వరమ్	63-00
52.	ద్వాదశభావ ఫలచంద్రిక	250-00
53.	జ్యోతిష శతయోగరత్నావళి (నూరుయోగాలఫలితాలు)	120-00
54.	అంగసాముద్రికం	36-00
55.	హస్త సాముద్రికం	63-00
56.	లాల్ కితాబ్	99-00
57.	శకునశాస్త్రం	63-00
58.	ఆధునికప్రశ్నశాస్త్రం	120-00
59.	పరాశరజ్యోతిష ప్రశ్నజ్యోతిషం	180-00

60.	అష్టకవర్గు (కొండపల్లి)	63-00
61.	బృహత్‌జాతకం (ప్రాచీనప్రతికిపునర్ముద్రణ)	250-00
62.	లగ్నరత్నాకరం	63-00
63.	షట్పంచాశిక	120-00
64.	40 రోజుల్లో జ్యోతిషంనేర్చుకొనండి	270-00
65.	40 రోజుల్లో సాముద్రికంనేర్చుకొనండి	180-00
66.	40 రోజుల్లో సంఖ్యాశాస్త్రం	180-00
67.	40 రోజుల్లో నక్షత్ర (నాడీ) ఫలితములు	270-00
68.	40 రోజుల్లో వైద్యజ్యోతిషం నేర్చుకోండి	250-00
69.	మీ పుట్టినతేదీ అద్భుతరహస్యాలు (సాయిగణపతిరెడ్డి)	270-00
70.	కె.పి.జ్యోతిషం (పరిచయం)	63-00
71.	ముహూర్తచింతామణి	99-00
72.	సూర్యచంద్ర గ్రహణములు	63-00
73.	ప్రసిద్ధవ్యక్తుల జాతకాలు (వేరేకొండప్ప)	180-00
74.	అదృష్టరెమెడీస్	144-00
75.	గ్రహసంచార ఫలనిర్ణయదీపిక	63-00
76.	జ్యోతిష రెమిడీస్	300-00
77.	జాతకమార్తాండం పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
78.	జ్యోతిషవిద్యాప్రకాశిక పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
79.	నాడీజ్యోతిషం	63-00
80.	నక్షత్రపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00
81.	లగ్నపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00
82.	గౌతమసంహిత	63-00
83.	హోరరత్నమాల	63-00
84.	జాతకఫల మణిమంజరి	200-00
85.	పుష్కర పంచాంగం (2013-14నుండి 2024-25)	560-00
86.	దశాభుక్తిఫల నిర్ణయం	250-00
87.	వింత జోస్యములు	63-00
88.	షోడశవర్గులు	200-00
89.	రవిగ్రహ సమస్త ప్రభావములు	99-00
90.	చంద్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00
91.	కుజ గ్రహ సమస్త ప్రభావములు	99-00
92.	బుధ గ్రహ సమస్త ప్రభావములు	99-00
93.	గురు గ్రహ సమస్త ప్రభావములు	99-00
94.	శుక్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00

95. శని గ్రహ సమస్త ప్రభావములు	99-00
96. రాహు & కేతు గ్రహముల సమస్త ప్రభావములు	99-00
97. ఆధునిక గ్రహములు-ఉపగ్రహములు సమస్త ప్రభావములు	99-00
98. ముహూర్తమార్తాండం	63-00
99. లఘుజాతకం	63-00
100. జాతకాలంకారము	63-00
101. మేషలగ్న ఫలితములు	99-00
102. వృషభ లగ్న ఫలితములు	99-00
103. మిధున లగ్న ఫలితములు	99-00
104. కర్కాటక లగ్న ఫలితములు	99-00
105. సింహలగ్న ఫలితములు	99-00
106. కన్యలగ్న ఫలితములు	99-00
107. తుల లగ్న ఫలితములు	99-00
108. వృశ్చిక లగ్న ఫలితములు	99-00
109. ధనుస్సు లగ్న ఫలితములు	99-00
110. మకర లగ్న ఫలితములు	99-00
111. కుంభ లగ్న ఫలితములు	99-00
112. మీన లగ్న ఫలితములు	99-00
113. నారద సంహిత	200-00
114. పంచాంగపీఠికలేఖకాగణితం	250-00
115. తారాబలం - చంద్రబలం (వేరే కొండప్ప)	99-00
116. సులభలగ్న సాధన (చిత్రాలగురుమూర్తిగుప్తా)	200-00
117. రాహు కేతువుల యోగము	99-00
118. ఛాయాగ్రహములు	99-00
119. జ్యోతిషవిజ్ఞాన దీపిక	63-00

బి.వి.రామన్ గారి గ్రంథములు

120. జ్యోతిష విద్యారంభం	50-00
121 గ్రహభావ బలములు	50-00
122. కాలచక్రదశ	50-00
123. అనుభవ ప్రశ్నాజ్యోతిషం	50-00
124. జ్యోతిషశాస్త్రంలో వాతావరణ భూకంపాలు	50-00
125. పురోగామి జాతకం	50-00
126. భావార్థరత్నాకరం	75-00
127. భారతీయజ్యోతిష సర్వస్వం	75-00
128. అష్టకవర్గ పద్ధతిః	75-00

129.	జ్యోతిషశాస్త్రంలో సందేహాలు,సమాధానాలు	75-00
130.	ప్రశ్నతంత్ర	75-00
131.	ముహూర్తం	75-00
132.	విశిష్ట జాతకములు	125-00
133.	భారతీయఫలితజ్యోతిషం	125-00
134.	300 ముఖ్యమైన యోగములు	125-00
135.	జాతకంపరిశీలించడంఎలా ?	300-00

రాష్ట్రపతి అవార్డుగ్రహీత, మహామహోపాధ్యాయ, వాచస్పతి
శ్రీ మధురకృష్ణమూర్తిగారి గ్రంథములు

136.	బృహత్పరాశరహోరాశాస్త్రము-1	200-00
137.	బృహత్పరాశరహోరాశాస్త్రము-2	200-00
138.	బృహత్పరాశరహోరాశాస్త్రము-3	200-00
139.	బృహత్పరాశరహోరాశాస్త్రము-4	200-00
140.	భావార్థరత్నాకరము	100-00
141.	ముహూర్త చింతామణి	100-00
142.	ముహుర్త చింతామణి-పార్టు2	200-00
143.	స్వప్న శాస్త్రము	36-00
144.	శతయోగమంజరి	50-00
145.	వ్రతనిర్ణయకల్పవల్లి	250-00
146.	దైవజ్ఞవల్లభం	75-00
147.	వసంతరాజశకునమ్ (బృహత్శకునశాస్త్రం)	250-00
148.	వాస్తుశాస్త్రవివేకము-1	100-00
149.	వాస్తుశాస్త్రవివేకము-2	200-00
150.	వాస్తుశాస్త్రవివేకము-3	100-00
151.	వాస్తుశాస్త్రవివేకము-4	200-00
152.	అనుభవసులభవాస్తు - 1	50-00
153.	అనుభవసులభవాస్తు - 2	100-00
154.	పంచాంగ వివేకము	99-00
155.	వశిష్ఠ సంహిత	360-00
156.	పంచపక్షి శాస్త్రం (కేస్బైండ్)	200-00

5. వాస్తులు

1.	40 రోజుల్లో "వాస్తువిద్య" నేర్చుకొనండి	180-00
2.	వాస్తుశాస్త్ర రహస్యములు	200-00
3.	వాస్తునుబట్టి మీ ఇల్లు	63-00
4.	మీరూ మీ వాస్తు	63-00

5.	గృహవాస్తు చిట్కాలు	63-00
6.	వాస్తు పూజ	63-00
7.	వాస్తు సూత్రములు	63-00
8.	వాస్తుశాస్త్ర రహస్యాలు	63-00
9.	గృహవాస్తు వర్గులు	99-00
10.	విశ్వకర్మవాస్తు శాస్త్రరీత్యా మీ ఇంటి ప్లానులు	63-00
11.	విశ్వకర్మ వాస్తుశాస్త్రరీత్యా మీఇండ్లఆయములు	99-00
12.	విశ్వకర్మ వాస్తు శాస్త్రం(చిత్రాలగురుమూర్తిగుప్తా)	180-00
13.	ఆధునిక గృహవాస్తు	99-00
14.	శుభవాస్తు	270-00
15.	వాస్తుయంత్ర రత్నావళి	120-00
16.	వాస్తుశాస్త్రం	120-00
17.	హౌస్ ప్లాన్స్	63-00
18.	గృహనిర్మాణ వాస్తు	63-00
19.	వాస్తు రెమెడీస్	63-00
20.	గృహవాస్తు దర్పణం	63-00
21.	జ్యోతిష-గృహవాస్తుచంద్రిక	200-00
22.	వాస్తురత్నాకరం (కొండపల్లి)	63-00
23.	వాస్తుశిరోమణి ,,	120-00
24.	వాస్తుసంగ్రహమ్ ,,	63-00
25.	పంచవాస్తు పారిజాతం ,,	120-00
26.	వాస్తుడిండిమమ్ ,,	63-00
27.	వాస్తుదుందిభి ,,	120-00
28.	విశ్వకర్మవాస్తుప్రకాశిక (కేస్‌బైండ్)	250-00
29.	కృష్ణవాస్తుశాస్త్రము	63-00
30.	జలవాస్తు,శల్యవాస్తు (దంతూరిపండరీనాథ్)	99-00
31.	మయవాస్తు (గోరసవీరభద్రాచార్య)	120-00
32.	వాస్తు జ్యోతి	63-00
33.	మన ఇల్లు-మనవాస్తు	99-00
34.	వాస్తవ వాస్తుపూజావిధానము	108-00
35.	వాస్తు దర్పణం	120-00

6. మంత్రశాస్త్రాలు

1.	మంత్రసాధన	63-00
2.	తంత్రజాలం	63-00
3.	మంత్రశక్తి	63-00

4.	దత్తాత్రేయ తంత్రవిద్య	63-00
5.	దత్తాత్రేయ మూలికాతంత్రమ్	63-00
6.	తాంత్రిక పంచాంగం	63-00
7.	యక్షిణీ తంత్రం	63-00
8.	మంత్రానుష్ఠాన చంద్రిక	63-00
9.	సర్వదేవతా మంత్రకవచములు	63-00
10.	మంత్రాక్షరాలరహస్యం (బీజాక్షరనిఘంటువు)	63-00
11.	సర్వదేవతా మంత్రరత్నావళి	63-00
12.	సదాచార దీపిక	63-00
13.	యోగినీ-వామకేశ్వరతంత్రం	63-00
14.	ప్రపంచసారతంత్రం	63-00
15.	బదనిక తంత్రమ్	63-00
16.	ఉచ్ఛిష్ట గణపతి తంత్రమ్	63-00
17.	గుప్త సాధన తంత్రం	63-00
18.	గంధర్వ తంత్రమ్	63-00
19.	సౌందర్యలహరి (మంత్రయంత్రరత్నావళి)	63-00
20.	యంత్ర మంత్ర తంత్ర	63-00
21.	పాశుపత తంత్రం	99-00
22.	పంచదశ మహాఖడ్గ తంత్రం	99-00
23.	రుద్రాష్టాధ్యాయః	99-00
24.	మంత్రసిద్ధి	120-00
25.	పరశురామతంత్రమ్	108-00
26.	శ్రీలలితావిలోమ పంచదశీ	108-00
27.	శ్రీ గురు తంత్రం	108-00
28.	గాయత్రీ తంత్రమ్	108-00
29.	మహాశక్తి మంత్ర తంత్ర రహస్యాలు	150-00
30.	శ్రీ దుర్గ తంత్రమ్	200-00
31.	మహామృత్యుంజయఅమృతపాశుపతమ్	200-00
32.	సర్ప (నాగ)తంత్రం	250-00
33.	హవన తంత్రం	250-00
34.	షోడశనిత్యతంత్రం	250-00
35.	శాక్తేయతంత్రం	250-00
36.	రుద్రయామళతంత్రం	250-00
37.	లక్ష్మీప్రత్యంగిరా తంత్రమ్	250-00
38.	హిరణ్యశూలినీ తంత్రమ్	250-00

39.	మాయాప్రత్యంగిరా తంత్రమ్	250-00
40.	శ్రీ విశ్వరూప ప్రత్యంగిరా తంత్రమ్	250-00
41.	స్వర్ణాకర్షణభైరవతంత్రం	250-00
42.	కాశీవిశాలాక్షి తంత్రం	250-00
43.	శాంతితంత్రమ్	250-00
44.	యంత్రసిద్ధి	360-00
45.	శ్రీ లక్ష్మీతంత్రమ్	360-00
46.	మంత్రమహోదధి (స్త్రీదేవతాఃకల్పమ్)	360-00
47.	మంత్రమహోదధి (పురుషదేవతాఃకల్పమ్)	360-00
48.	మంత్రశాస్త్రం (గ్రంథము)	360-00
49.	ప్రత్యంగిరాకృత్యాతంత్రం	360-00
50.	కామధేనువు తంత్రం	360-00
51.	శూలినీదుర్గాతంత్రం	360-00
52.	శ్రీవిద్య రహస్యం	290-00
53.	కులార్ణవ తంత్రమ్	150-00
54.	ఆచార్య సిద్ధ నాగార్జునతంత్రం (ఒరిజనల్)	390-00
55.	సిద్ధమూలిక రహస్యం (మంత్ర,యంత్రసహితం)	63-00

7. గ్రంథాలు - ఆరాధనలు

1.	భగవద్గీత శ్లోక తాత్పర్య సహితం	54-00
2.	భగవద్గీత (వచనం)	99-00
3.	భగవద్గీత శ్లోకతాత్పర్యం-కేసుబైండింగ్	72-00
2.	గణేశ ఆరాధన 1	99-00
3.	గణేశోపాసన 2	99-00
4.	నవగ్రహవైభవం	99-00
5.	నవగ్రహ రెమెడీస్	99-00
6.	నవగ్రహ వేదం	99-00
7.	శనిగ్రహారాధన	99-00
8.	ఆదిత్యారాధన	99-00
9.	సుబ్రహ్మణ్యారాధన	99-00
10.	శ్రీ శివ ఆరాధన	99-00
11.	లక్ష్మీ ఆరాధన	99-00
12.	హనుమదారాధన	99-00
13.	లలితారాధన	99-00
14.	శ్రీ చక్రారాధన	99-00
15.	గాయత్రీ ఆరాధన	99-00

16.	వీరభద్రారాధన	99-00
17.	కుజగ్రహారాధన	99-00
18.	భైరవారాధన	99-00
19.	దైవారాధన	99-00
20.	గీతారాధన (భగవద్గీత శ్లోకతాత్పర్యసహిత)	99-00
21.	శ్రీవేంకటేశ్వరాధన	99-00
22.	హయగ్రీవారాధన	99-00
23.	లక్ష్మీనరసింహారాధన	99-00
24.	శ్రీ బాలాత్రిపురసుందరీ స్తోత్ర కదంబం	99-00
25.	దేవీ లీలామృతం	99-00
26.	పురాణపండ సుందరకాండ వచనం	99-00
27.	పురాణపండ రామాయణం	99-00
28.	పురాణపండ భారతం	99-00
29.	పురాణపండ భాగవతం	99-00
30.	(సూరి) వాల్మీకి రామాయణం	99-00
31.	కాలసర్ప యోగం	99-00
32.	నిత్య జీవితములో రుద్రాక్షలు	99-00
33.	నిత్య జీవితములో నవరత్నాలు	99-00
34.	వేదసూక్తములు	99-00
35.	వేమన పద్యసారామృతం	99-00
36.	పండగలు పర్వదినాలు	99-00
37.	సూక్తిరత్నాలు	99-00
38.	హనుమచ్చరిత్ర	99-00
39.	నవగ్రహ దర్శనమ్	99-00
40.	నిత్యజీవితంలో నవగ్రహాలు	99-00
41.	సాలగ్రామములు	99-00
42.	గురుశుక్ర ప్రభావము చంద్రకళానాడీ	99-00
43.	శనిగ్రహరెమిడీస్	99-00
44.	జాతకసుధాసారము-జాతకమోక్షప్రదాయిని	99-00
45.	వివాహజ్యోతిషమంజరి-మ్యారేజ్‌మ్యాచింగ్‌గైడ్ (సాయిగణపతిరెడ్డి)	99-00
46.	మీపుట్టినతేదీనిబట్టి మీజీవితరహస్యాలు (న్యూమరాలజీ లైఫ్‌గైడ్) ,,	99-00
47.	మీఅదృష్టానికి (పేరు) నేమ్‌కరక్షన్ ,,	99-00
48.	న్యూమరాలజీ రెమిడీస్	99-00
49.	మూకపంచశతీ	99-00
50.	శ్రీరామకర్ణామృతం	99-00

51.	రహస్యకుక్కుటశాస్త్రం	300-00
52.	ఉపాసన విధానం	99-00
53.	పంచమవేదం మహాభారతం	99-00
54.	దేవుళ్ళు డాట్ కామ్	99-00
55.	గణపతిభాష్యం	99-00
56.	యజుర్వేద ఉపనయనవివాహప్రయోగమంజరి	99-00
57.	నవయోగులు	99-00
58.	ఆంధ్రప్రదేశ్‌లోనిదర్శించవలసిన ప్రముఖదర్గాలు	99-00
59.	సకలదేవతాఅష్టోత్తరాలు(పెద్దది)-(180అష్టోత్తరశతనామావళులతో)	99-00
60.	సకలదేవతా అష్టోత్తరశతనామావళులు (కేస్‌బైండింగ్)	216-00
61.	సకలదేవతా సహస్రనామములు	99-00
62.	ఆధ్యాత్మిక సూక్తి నిధి	99-00
63.	బ్రాహ్మణులు గోత్రాలు,ప్రవరలు	99-00
64.	సర్వదేవతాస్వరూపుడు శ్రీ వేంకటేశ్వరుడు	99-00
65.	శ్రీ లక్ష్మీసన్నిధి	99-00
66.	శ్రీలక్ష్మీగణపతి హోమకల్పం	99-00
67.	మార్షల్‌ఆర్ట్ స (కరాటే,కుంగ్‌ఫూనేర్చుకోండి)	99-00
68.	మ్యాజిక్‌గైడ్	99-00
69.	చదరంగం	99-00
70.	పంచముఖ హనుమత్ వైభవం	63-00
71.	గరుడపురాణం	40-00
72.	మాఘపురాణం	36-00
73.	శివపురాణం	36-00
74.	వైశాఖపురాణం	36-00
75.	కార్తీక పురాణం	36-00
76.	కార్తీక పురాణం (చిన్నది)	25-00
77.	సర్వకార్యసిద్ధికి రామాయణపారాయణ	63-00
78.	పెద్దబాలశిక్ష	50-00
79.	గాయత్రీ మహిమ	36-00
80.	వృక్షదేవతలు	63-00
81.	యాజుష స్మార్త సంస్కార చంద్రిక	200-00
82.	సనాతనవైదిక బ్రాహ్మణస్మార్తాగమకల్పమ్	150-00
83.	చతుర్వేదములు	120-00
84.	నవగ్రహారాధన	120-00
85.	తాళపత్ర సమాహార గోపురం	120-00
86.	మనుధర్మ శాస్త్రం (వచనంలో...) (కేస్‌బైండు)	250-00

87.	మానవధర్మములు		120-00
88.	వేదమంత్ర సంహిత		120-00
89.	సహస్రలింగార్చన		120-00
90.	శ్రీ శివగీత		120-00
91.	ద్వాదశఉపనిషత్తులు		120-00
92.	పురాణపండవారి సౌందర్యలహరి	(కేస్‌బైండ్)	250-00
	(శ్లోకతాత్పర్యసహిత విపులవ్యాఖ్యతో)	సాదా	120-00
93.	బృహత్ శివ స్తోత్ర రత్నాకరము		200-00
94.	బృహత్ దేవీ స్తోత్రరత్నాకరము		200-00
95.	బృహత్ విష్ణు స్తోత్రరత్నాకరము		200-00
96.	కేదారనాధ్ బదరీనాధ్ యాత్రాగైడు		63-00
97.	దక్షిణావృత శంఖములు		63-00
98.	108 దివ్యదేశాల విష్ణుక్షేత్రదర్శని		36-00
99.	ధర్మసింధువు(కేస్‌బైండింగ్)		270-00
100.	భారతీయ శైవక్షేత్రయాత్రాదర్శిని		99-00
101.	చిలుకూరి బాలాజీచరిత్ర		36-00
102.	భగవత్‌స్తుతి		63-00
103.	సూర్యోపాసన		36-00
104.	కాశీఖండం		250-00
105.	దేవీభాగవతం		360-00
106.	శ్రీ ఆంజనేయం		216-00
107.	ధర్మసందేహాలు		216-00
108.	ఆధ్యాత్మిక దైవిక వస్తువులు		250-00
109.	రామాయణం		600-00
110.	పోతన భాగవతం		900-00
111.	శివమంత్రములు		63-00

8. వైద్య గ్రంథాలు

1.	ఆహారం ఆరోగ్యం	36-00
2.	మూలికావైద్య చిట్కాలు	36-00
3.	ఆయుర్వేద వైద్య చిట్కాలు	30-00
4.	గృహవైద్య రహస్యాలు	36-00
5.	గృహవైద్యసారం	36-00
6.	హోమియోవైద్యం (ద్వాదశలవణచికిత్స)	63-00
7.	ప్రకృతివైద్యం	36-00
8.	ఆహారం-వైద్యం	99-00

9. సంపూర్ణ ఆయుర్వేద-చిట్కా వైద్యం 99-00
10. ఆయుర్వేదమ్ 36-00
11. ఆయుర్వేద మూలికావైద్యదీపిక 99-00
12. దుంపకూరలు, ఆకుకూరలు, కాయగూరలు (వాడకం - ఉపయోగాలు) 99-00
13. ఏకమూలికావైద్యం 99-00
14. అష్టాంగ హృదయం (4భాగాలు) 1200-00
15. రహస్యసిద్ధయోగవైద్యసారమ్ 99-00
16. ప్రాథమిక హోమియోవైద్యం 99-00
17. ఒబెసిటి 99-00
18. హెల్త్‌గైడ్ 99-00
19. ఆయుర్వేదం-జీవనవేదం 99-00
20. ఫుడ్‌థెరపి 63-00
21. న్యాచురల్‌థెరపి 99-00
22. సంపూర్ణఆరోగ్యానికి 20ని॥ 63-00
23. కీళ్ళనొప్పులు మీ సమస్యలైతే... 99-00
24. యోగామంత్ర 63-00
25. యోగా మండే టు సండే 63-00
26. హెర్బల్ మెడిసిన్-హెల్త్‌టుడే 99-00
27. హెల్త్‌ఫైల్ 108-00
28. వస్తుగుణపాఠం 250-00
29. రసాయన వాజీకరణ తంత్రం 150-00
30. వస్తుగుణ మకరందం 400-00
31. నాటువైద్యం -(కేస్‌బైండ్) 360-00
32. నాటువైద్యం (చిన్నది) 99-00
33. ప్రాణాయామము-యోగ 63-00

9. అయ్యప్ప - భవానీ రకాలు

1. శ్రీ అయ్యప్ప లీలామృతం 30-00
2. శ్రీ అయ్యప్ప భజనపాటలు 63-00
3. శ్రీ అయ్యప్ప పూజాకల్పం 20-00
4. శ్రీ అయ్యప్ప భక్తి గీతాలు 20-00
5. హారతిగైకొనుమా 40-00
6. శ్రీ అయ్యప్ప దీక్ష F 10-00
7. శ్రీ అయ్యప్ప భజనమాల F 10-00
8. శ్రీ అయ్యప్ప నిత్యపూజ P 10-00

9.	శ్రీ అయ్యప్ప నిత్యనియమావళి P	10-00
10.	భవానీదీక్ష (శ్రీ భవానీ లీలామృతం)	36-00
11.	దేవీలీలామృతం	99-00
12.	శ్రీ దేవీ పూజాకల్పం	20-00
13.	దేవీ భక్తిగీతాలు	20-00
14.	భవానీదీక్ష P	10-00
15.	దేవీ భక్తిమాల F	10-00
16.	శ్రీ అయ్యప్ప భజనావళి	120-00
17.	అయ్యప్పపూజావిధి (జేసుదాసుసాంగ్స్‌తో)	24-00

10. భజనలు - కీర్తనలు

1.	అన్నమయ్య కీర్తనలు	20-00
2.	శ్రీరామదాసు కీర్తనలు	20-00
3.	సర్వదేవతా మంగళహారతులు	20-00
4.	వసుంధర మంగళ హారతులు	25-00
5.	సౌభాగ్య దేవతా మంగళహారతులు	36-00
6.	సర్వదేవతా భజనలు	36-00
7.	చిట్టి పొట్టి పాటలు	10-00
8.	జాతీయ గీతాలు	10-00
9.	దేశభక్తి గీతాలు	36-00
10.	పండుగలు-పుణ్యక్షేత్రాలు భక్తిగీతాలు	36-00
11.	గొబ్బిళ్ళపాటలు,లాలిపాటలు,కోలాటపాటలు	36-00
12.	అన్నమయ్య సంకీర్తనలు	99-00
13.	పెళ్ళిపాటలు-స్త్రీలపాటలు	36-00
14.	భక్తానంద భజనకీర్తనలు(ఓల్డ్‌సినీస్టైల్)	36-00
15.	సర్వదేవతాభక్తిమణిమాల	36-00
16.	బతుకమ్మ ఉయ్యాల పాటలు	36-00
17.	అన్నమయ్య సంకీర్తనానిధి(1000కీర్తనలు)	270-00

11. హిట్స్ సాంగ్స్

1.	ఘంటసాల భక్తిగీతాలు-భగవద్గీత	36-00
2.	ఎస్.పి.బాలు భక్తిగీతాలు	36-00
3.	ఘంటసాల సుమధురగీతాలు	99-00
4.	పి. సుశీల సుమధురగీతాలు	99-00

5.	ఎస్.పి. బాలు సుమధురగీతాలు	99-00
6.	ఎస్.జానకి సుమధురగీతాలు	99-00
7.	వేటూరి సుందరరామమూర్తిహిట్స్	99-00
8.	సర్వదేవతా సినీభక్తిగీతాలు	99-00

12. స్త్రీలకు ఉపయుక్త పుస్తకములు

1.	శ్రీకాంతామణి వంటలు (వెజ్)	63-00
2.	శ్రీకాంతామణి వంటలు (నాన్‌వెజ్)	63-00
3.	శాకాహార వంటలు	30-00
4.	మాంసాహారవంటలు	30-00
5.	చిట్టిచిట్కాలు	30-00
6.	అందానికి చిట్కాలు	30-00
7.	పిల్లల పేర్లు (పెద్దది)	30-00
8.	పిల్లల పేర్లు (చిన్నది)	10-00
9.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ శారీబోర్డర్స్	36-00
10.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ డిజైన్స్	36-00
11.	చిన్నారులకు చిరుతిళ్ళు	30-00
12.	పసందైన ఫాస్ట్‌ఫుడ్ వంటలు	30-00
13.	పలావ్‌లు, ఫ్రైడ్ రైస్‌లు, వెరైటీరైస్‌లు	30-00
14.	వేపుళ్ళు-ఇగుర్లు	30-00
15.	బ్రేక్‌ఫాస్ట్ వంటలు	30-00
16.	పండుగలలో చేసుకొనే పిండివంటలు	30-00
17.	మైక్రోవోవెన్ వంటలు	99-00
18.	సర్వదేవతాభక్తిమాల	36-00
19.	పిల్లలపేర్లు (బాబు)	36-00
20.	పిల్లలపేర్లు (పాప)	36-00
21.	మోడ్రన్ మెహంది (గోరింటాకు డిజైన్స్)	36-00
22.	మోడ్రన్ పిల్లలపేర్లు	99-00
23.	నోరూరించే నాన్‌వెజ్‌వంటలు	99-00
24.	మోడ్రన్ టైలరింగ్ (లేడీస్ & జంట్స్)	99-00

వివిధ రకాలు

ఎందరోమహానుభావులు	270-00
యోగాసనాలు	36-00
సూర్యనమస్కారములు	36-00
పొడుపు కథలు (చిన్నవి)	10-00

హిందీ-తెలుగు-స్వబోధిని	20-00
ఇంగ్లీషు-తెలుగు-స్వబోధిని	20-00
జనరల్ నాలెడ్జ్	20-00
నూరు ఎక్కాలు	10-00
1-100 టేబుల్ బుక్	10-00
1-100 టేబుల్‌బుక్ (క్రౌన్‌సైజు)	4-50
శ్రీరామకోటి	27-00
శ్రీశివకోటి	27-00
మేజిక్	30-00
అంకెలతో గారడీ	30-00
హృదయస్పందన (కవితలు)	30-00
వాత్స్యయన కామసూత్రాలు	36-00
ఎ.పి.టూరిస్ట్ గైడు	36-00
ఇంద్రజాల రహస్యాలు	30-00
మహేంద్రజాల రహస్యాలు	30-00
శరీరభాష (బాడీ లాంగ్వేజ్)	99-00
క్రియాయోగం	36-00
ఆనందంగా జీవిద్దాం	99-00
హరిశ్చంద్ర నాటకం	50-00
వాత్సాయనకామసూత్రాలు	99-00
పంచసాయకం	99-00
రతిరహస్యాలు	99-00
అనంగరంగం (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
శృంగారకేళి (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
గాయత్రీవిజ్ఞాన్	99-00
చింతామణి (నాటకం)	50-00
బాలనాగమ్మ	50-00
కాళహస్తి స్త్రీల వ్రతకథలు	36-00
కాళహస్తి రామాంజనేయ యుద్ధం(బదిరెడ్డి)	50-00
కాళహస్తి గోవింద నామాల భగవద్గీత	36-00
కాళహస్తి గృహవాస్తు చింతామణి	99-00
కాళహస్తి గృహవాస్తు మర్మాలు (బైండు)	63-00
రామరాయవాస్తుశాస్త్రం(ముద్రగడరామారావు)	90-00
ఎం.ఎస్.ఆర్.హనుమాన్‌చాలీసా	10-00
ఎం.ఎస్.ఆర్.సుందరకాండ	80-00
బ్రహ్మంగారిజీవితచరిత్ర (జవంగుల)	125-00
శ్రీ ఆదిశంకరాచార్య దివ్యచరితామృతం	40-00

కాశీరామేశ్వర మజిలీ కథలు	63-00
శ్రీలలితాసహస్రనామము(భాస్కరభాష్యం)	600-00
ప్రకృతిసిద్ధాంతములు-వేదవిజ్ఞానము-ఫలితజాతక సూత్రములు	595-00
ముదుండి విశ్వనాథరాజుగారి గ్రంథములు	
విశ్వకర్మ ప్రకాశము	80-00
ప్రాచీనవాస్తుశాస్త్రాలు-ఆధునికవాస్తుపరిశీలన ,,	250-00
నారద సంహిత ,,	150-00
వాస్తురాజవల్లభము-మూలానువాదము ,,	60-00
మయమతము - వచనము ,,	80-00
బృహత్సంహిత - వచనము ,,	160-00
వాస్తువిజ్ఞానజ్యోతి	......
పురోహిత దర్శని (గోరసవీరభద్రాచార్య)	....
విశ్వకర్మవాస్తువిద్యారహస్యములు ,,	....
వాస్తు విజ్ఞాన చంద్రిక ,,	....
మహాదశా పారిజాతం ,,	....
వాస్తు నారాయణీయం ,,	120-00
యోగావళీఖండం ,,	120-00
ముహూర్తసింధువు	150-00
సర్వార్థచంద్రిక (4భాగాలు)	1208-00
మీరే న్యూమరాలజిస్ట్ (దావూద్)	370-00
నిర్ణయసింధు (2భాగాలు)	590-00
సాయి... ,,	45-00
శ్రీ దుర్గానందలహరి ,,	200-00
ఆరతిసాయిబాబా ,,	11-00
ప్రతిష్ఠకల్పః(సాగి నరసింహమూర్తి)	500-00
తాజుద్దీన్‌బాబా సచ్చరిత్ర	100-00

సుమారు 100 సం॥రాలునాటి ప్రాచీన ప్రతులు తిరిగి ఈ క్రింది గ్రంథములు ప్రచురించబడినవి.

శ్రీరామ మంత్రానుష్ఠానము	300-00
శ్రీరామనవరాత్రోత్సవకల్పః	300-00
సీతారామ కథా సుధ అయోధ్యకాండ	200-00
సీతారామ కథా సుధ బాలకాండ	150-00
అరణ్యకాండ	100-00
శ్రాద్ధము ఎందుకు పెట్టాలి ? షోడశ సంస్కారములు	200-00
స్మార్త కాపర్ది కారికలు	200-00
నపుంసక సంజీవనము, వైద్య శిరోమణి	200-00
విషవైద్య చింతామణి	200-00

హేమాద్రి సూరిణా ప్రాయశ్చిత్తాధ్యాయః	300-00
సర్వమూలికా గుణరత్నాకరం	300-00
ఆపస్థంబీయ ధర్మసూత్రాలు	300-00
సర్వశాంతి దర్పణం - అపర ప్రయోగ దర్పణం	200-00
గణకరంజని	200-00
సంతాన దీపిక	200-00
తిథినిర్ణయ కాణ్డః	250-00
ముహూర్త దర్పణం	200-00
జ్యోతిష శాస్త్ర రత్నము (శ్రీపతిజాతక పద్ధతి)	250-00
లఘుతాచకము	200-00
శ్రీ వైఖనస పైతృమేదిక ప్రయోగః	300-00
స్మృతి రత్నాకరము (ధర్మశాస్త్రం)	400-00
జాతకామృతతసారం	300-00
జాతక బోధిని	300-00
సంగీత విద్యాదర్పణం	300-00
సంగీత సర్వార్థసారసంగ్రహం	300-00
ముహూర్త మార్తాండం(టీకతాత్పర్యం)	450-00
జాతకరహస్యం	200-00
రాజమార్తాండం	200-00
ఆయుర్దాయదీపిక	200-00
వైద్యామృతం	200-00
అనుపానమంజరీ	200-00
నవగ్రహశాంతి విధానం-ఉదకశాంతి విధిః	200-00
చికిత్సరత్నము	200-00
స్వరచింతామణి	200-00
ద్వాదశలోహ భస్మవిధానం	200-00
దైవజ్ఞయశో విభూషణం	200-00
అనుపాన రత్నకరము	200-00
కాలామృతము	250-00
దైవజ్ఞకర్ణామృతము	300-00
రసేంద్ర చింతామణి	300-00
రసరత్న సముచ్చయం	300-00
వస్తుగుణరత్నాకరము	300-00
హోరానుభవదర్పణము	360-00
విశ్వకర్మ ప్రకాశిక వాస్తుశాస్త్రము	250-00
స్త్రీజన కల్పవల్లి	450-00
సంగీత సర్వార్థ సంగ్రహం	300-00
సంగీత సుధాసంగ్రహము	250-00
అర్క ప్రకాశము	200-00
సంగీత మార్తాండము	200-00
సంగీత ప్రథమబోధిని	200-00

వైద్యకల్పతరువు	200-00
రసప్రదీపిక	250-00
గణకానందము	250-00
శ్రీ లలితాసహస్రనామావళిః-వివరణాత్మక భావంతో	200-00
నవచండీ వేదోక్త శ్రీ దేవీ పూజాకల్పం	200-00
శ్రీ గాయత్రీ అనుష్ఠాన తత్త్వప్రకాశిక	360-00
సంగీతమార్తాండము	250-00
సారావళి	360-00
భేషజకల్పము	200-00
గురుశిష్య ఆయుర్వేద వైద్యచింతామణి	360-00
జాతకమణి	200-00
సర్వశకున ప్రకాశిక	200-00
యాజుష ప్రయోగ చంద్రిక	250-00
శిక్షావల్లీ-ఆనందవల్లీ-భృగువల్లీ	300-00
వసంతరాజ శకునము	250-00
తొట్టి వైద్యం	450-00
జ్యోతిష సిద్ధాంత సంగ్రహము (పంచాంగ గణితం)	300-00
సహస్ర యోగప్రకాశిక	300-00
శ్రీవిద్యారహస్యం	290-00
మహర్షుల చరిత్ర 1,3 300+300	
వేంకట సోమయాజీయం అను ధర్మశాస్త్రకాండము	250-00
శ్రీఆంజనేయం	216-00
రాశితుల్యవత్సర ఫలితం	200-00
నాడి జ్యోతిష విశ్లేషణ	400-00
రహస్యకుక్కుటశస్త్రం	300-00
స్త్రీ ధర్మరత్న బాండాగారము	200-00
శైవోత్సవరత్నాకరం	300-00
యాజుషప్రయోగ చిన్తామణి	300-00
సుస్వర ఋగ్వేద ప్రయోగదర్శిని	300-00
ఆయుర్వేద వైద్య సంగ్రహం	300-00
వశిష్ఠ సంహిత	360-00
హోమియోపతి గృహవైద్యం	200-00
వ్రతచూడామణి	300-00
వైశ్యధర్మప్రకాశిక	300-00
ఆలయ నిత్యార్చన పద్ధతి	200-00
స్మృతిముక్తాఫలం	300-00
ఆపస్థంబయల్లాజీయమ్	300-00
జ్యోతిషశాస్త్రసంగ్రహము	200-00
కర్మవిపాకాఖ్యయం	360-00
ముహుర్త రత్నావళి	250-00
సుదివిలోచనం	300-00
ఉత్తర కాలామృతం	200-00
సర్వవిషయ సర్వస్వసంగ్రహం	200-00

అరుదైన పాత పంచాంగములు, వ్రతకథలు,
పురాణములు,ఆరాధన గ్రంథములు,
సుప్రభాతములు,మహోత్స్యములు, సహస్రనామములు,
పూజావిధానములు, స్తోత్రాలు, ప్రామాణిక గ్రంథములు,
కథలు, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది ఆధ్యాత్మిక
గ్రంథములకు

మోహన్ పబ్లికేషన్స్

ఆధ్యాత్మిక గ్రంథనిలయం

కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట,
రాజమహేంద్రవరం.

www.mohanpublications.com

From : ☎ : 0883-246 25 65

MOHAN PUBLICATIONS

Fort Gate, Opp : Ajanta Hotel
Rajahmundry-533 101 (a.p.)

mohan
PUBLICATIONS
ఆధ్యాత్మిక గ్రంథనిలయం

ఉచిత Pdf బుక్స్ కై : - www.granthanidhi.blogspot.in

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద,
మంత్రశాస్త్రాది అనేక విషయాలు
తెలుసుకోండి... ఫేస్‌బుక్
MOHAN PUBLICATIONS
పేజ్ లైక్ చేయండి.

grantha nidhi
THE TREASURE OF PAGES
FIRSTEVER TELUGU FREE E-BOOKS
DOWNLOADING WEB PORTAL
www.granthanidhi.com

Kinige.com

మా ఇ-బుక్స్ కినిగె ద్వారా కొనుగోలు
చేసుకొన వచ్చును.

dailyhunt

మా ఇ-బుక్స్ డైలీహంట్ ద్వారా
అత్యధిక డిస్కౌంట్ ఆఫర్‌లో లభించును.